గురువులు

# హేమాడ్ పంత్ విరచిత శ్రీ సాయి సచ్చరిత్ర



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని మోహన్ పబ్లికేషన్స్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్: www.mohanpublications.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో మోహన్ పబ్లికేషన్స్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/Whatsapp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సహస్రాధిక ఉచిత తెలుగు
ఇ - గ్రంధములకు
వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

============================

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,
మంత్రశాస్త్రాది గ్రంథములకు

**మోహన్ పబ్లికేషన్స్,**

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి - 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ - ఇండియా.

హరిః ఓమ్

శ్రీ హేమాడ్‌పంత్ విరచిత

# శ్రీ సాయీ సచ్చరిత్ర

## నిత్య పారాయణ గ్రంథము

**వివరణాత్మక పరిచయంతో మూల మరాఠి గ్రంధానికి చేసిన సంపూర్ణ అనువాదానికి సంక్షిప్త రూపం**

తెలుగుసేత సంక్షిప్తంగా

**శ్రీ స్వామి అచలానంద సరస్వతి**

(సంపూర్ణ అనువాద రచయిత)



ప్రతీవారు భద్రపరుచుకోదగిన బాబావారి ఒరిజినల్ ఫోటోలు, పేయింటింగ్స్, వాడిన వస్తువుల, వారిశిష్యుల, భక్తుల (137) ఫోటోలతో

ప్రకాశకులు : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి -1.

కాపీరైట్

2012 వెల : 100-00

వేలాది ఫ్రీ ఇ-బుక్స్‌కై వీక్షించండి.... www.mohanpublications.com

శ్రీ హేమాడ్‌పంత్ విరచిత

**శ్రీ సాయీ సచ్చరిత్ర**

(నిత్య పారాయణ గ్రంథము)

తెలుగుసేత సంక్షిప్తంగా

**శ్రీ స్వామి అచలానంద సరస్వతి**

C/o జి.యమ్.నాగేంద్రరావు, S.R.M.T ఆఫీసు
13-7-4 గుప్తాస్ బిల్డింగ్, బ్యాంక్ స్ట్రీట్
పాలకొల్లు, ప॥గో॥జిల్లా. సెల్ : 9848 474 111

© పబ్లిషర్స్

ప్రకాశకులు :

**మోహన్ పబ్లికేషన్స్**

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101.

ముద్రణా పర్యవేక్షణ, బాబా ఫోటో సేకరణ:
ఓం శ్రీ సాయిరామ్ ఆధ్యాత్మిక మాసపత్రిక రథసారధులు :

**శ్రీ ఆదిపూడి వేంకట శివసాయిరామ్**

(గురుదేవులు ఆదిపూడి మోహన్‌రావుగారి కుమారులు)
కొరిటెపాడు, గుంటూరు. సెల్ :9440262421

Curtesy by Sri Siridi Sai Samstaan - SHIRDI.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



హరిః ఓమ్

## శ్రీ సాయిబాబాకు వందనాలు

శ్రీ సాయి గణేశునికి వందనాలు
నమోసాయీ కమలాసనా
నమో సాయీ మధుసూదనా
పంచవదన సాయీ నమో నమః

బ్రహ్మస్వరూప సాయీ, నీకు వందనాలు
శ్రీ విష్ణు రూప సాయీ, నీకు వందనాలు
శ్రీ శివ స్వరూప సాయీ నీకు నమతులు
శ్రీ దత్తాత్రేయ సాయీ, నీకు ప్రణతులు

శ్రీ సాయి దేవేంద్రా, నీకు నమస్కారాలు
శ్రీ సాయి రాఘవా నీకు ప్రణామాలు
శ్రీ సాయి సూర్యదేవా నీకు మొక్కులు
శ్రీ సాయి విఠల నీకు దండాలు
శ్రీ సాయి అగ్నిదేవా నీకు ప్రణతులు
శ్రీ వైరాగ్య రూపసాయి నీకు నమస్కృతులు
శ్రీ భక్తి స్వరూప సాయి నీకు ప్రణామాలు
శ్రీ ప్రేమరూప సాయి నీకు నమతులు
శ్రీ సాయీ జ్ఞానసాగరా నీకు వందనాలు
సర్వాంతర్యామి శ్రీ సాయి, నీకు వందనాలు
నా హృదయవాసి సాయీ, నీకు వినమ్ర ప్రణామాలు

సద్గురువు సచ్చిదానంద స్వరూప సాయీ
శ్రీ సాయినాథ మహారాజా, యోగిరాజా
మా యందు ప్రసన్నుడవుకా, ప్రసన్నుడవుకా
మాయందు కరుణ వహించు, కృప వహించు
మమ్ములనీ భవ సాగరం నుండి ఉద్ధరించు

ఓం నమో భగవతే శ్రీ సాయి నాధాయ
ఓం నమో భగవతే శ్రీ సాయి నాధాయ
ఓం నమో భగవతే శ్రీ సాయి నాధాయ

హరిః ఓమ్ తత్సత్

MOHANPUBLICATIONS.COM









హరిః ఓమ్

## అంకితం

నన్ను
ఆధ్యాత్మికంగా
సంపూర్ణంగా
సమగ్రంగా
జాగృతం చేసిన
**శ్రీ జిడ్డు కృష్ణమూర్తి గారికి**
హృదయపూర్వక ప్రణామాలతో
దివ్యమైన ఈ సంక్షిప్త తెలుగు
**శ్రీసాయీ సచ్చరిత్రను**
పరమ ప్రేమ - భక్తి - శ్రద్ధ వినయాలతో
అంకిత మిస్తున్నాను
హరిః ఓమ్ తత్సత్

జ్ఞాన సేవలో
మీ
**స్వామి అచలానంద సరస్వతి**
అమృతధామం ఆశ్రమం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ విధానం

### (7 రోజుల పారాయణం)

ముందుగా అంతకరణాన్ని శుద్ధిచేసుకోవాలి గురువారంనాడు పారాయణాన్ని ప్రారంభించాలి. ఉదయమే స్నానసంధ్యాది నిత్యకర్మలను అనుష్ఠించాలి. పవిత్ర ఆసనంలో కూర్చోవాలి.

సుందర విశాల మండపాన్ని నిర్మించాలి. అరటిబోదెలు, వస్త్రాలతో అలంకరించాలి. మండపం మధ్యలో ఉన్నతాసనాన్ని ఏర్పాటు చేయాలి. ముచ్చటైన రంగుల ముగ్గులు వేయాలి. ఉన్నతాసనం పైన శ్రీ సాయి సద్గురువు ప్రతిమను లేదా పటాన్ని శ్రద్ధ-భక్తులతో ప్రతిష్ఠించాలి. ప్రేమతో వినమ్రంగా నమస్కరించాలి.

శ్రీ సాయి సచ్చరిత్ర గ్రంథాన్ని పట్టు వస్త్రంతో (కాషాయం) చుట్టి, దానిని సద్గురువు సన్నిధిలో పెట్టాలి. శ్రీ సాయిని శ్రీ సాయిసత్ చరిత్రను పంచోపచారాలతో పూజించాలి.

తర్వాత పారాయణం మొదలుపెట్టాలి.

పారాయణం ముగిసే వరకూ ప్రతీరోజూ ఈ పూజా కార్యక్రమం చేయాలి.

ఎనిమిది రోజులు వ్రతదీక్షితులు కావాలి. రోజుకు ఒకేపూట పాలుపండ్లు వేపుడు ధాన్యం గ్రహించాలి.

తూర్పువైపు శ్రీ సాయి ముఖం ఉండాలి.

శ్రీ సాయి స్వరూపాన్ని ధ్యానించాలి.

శాంతంగా స్పష్టంగా అర్థవంతంగా గ్రంథాన్ని పఠించాలి.

**ఏడు రోజుల పారాయణ క్రమం**

| | | |
|---|---|---|
| మొదటి రోజు గురువారం | - | 1 నుండి 5 అధ్యాయాలు |
| రెండవ రోజు శుక్రవారం | - | 6 నుండి 11 అధ్యాయాలు |
| మూడవ రోజు శనివారం | - | 12 నుండి 19 అధ్యాయాలు |
| నాల్గవ రోజు ఆదివారం | - | 20 నుండి 28 అధ్యాయాలు |
| ఐదవ రోజు సోమవారం | - | 29 నుండి 35 అధ్యాయాలు |
| ఆరవ రోజు మంగళవారం | - | 36 నుండి 45 అధ్యాయాలు |
| ఏడవ రోజు బుధవారం | - | 46 నుండి 52 అధ్యాయాలు |
| ఎనిమిదవరోజు గురువారం | - | వ్రత సమాప్తి |

**వ్రతసమాప్తి :-** శ్రీ సాయి దేవునికి నైవేద్యం సమర్పించాలి. బంధుమిత్ర పేద భిక్షకులకు ఇతర ప్రాణులకు సాధు సన్యాసులకు తృప్తిగా భోజనం పెట్టాలి. సాధువులకు ప్రత్యేకంగా ముందు భోజనంపెట్టి ఆ తర్వాత ఇతరులు గ్రహించాలి. ప్రతీ సాధువు శ్రీ సాయి ప్రత్యక్ష స్వరూపం అని మరచిపోకూడదు.



## శ్రీ సాయి సచ్చరిత్ర గ్రంథకర్త

### శ్రీ హేమాడ్ పంత్ సంగ్రహ పరిచయం



శ్రీ సాయిబాబా అద్భుత లీలలను బోధనలను "శ్రీ సాయిసచ్చరిత్ర" పేరిట మరాఠిలో ఓవీ పద్య కావ్యంగా సంకలనంచేసిన కవి, రచయిత, శ్రీ హేమాడ్‌పంత్. హేమాడ్ పంత్ పేరుమీదనే ఈ గ్రంథం ప్రసిద్ధిలో ఉంది. అయినా 'హేమాడ్‌పంత్' అనేది అతని నిజమైన పేరుకాదు. శ్రీ సాయిబాబా అతనికిచ్చిన బిరుదు నామం అది. అతని అసలుపేరు "శ్రీ గోవిందరావు రఘునాథ దాబోల్కర్. ఇతన్ని అణ్ణా సాహెబ్" అని కూడా పేర్కొంటారు.

అణ్ణాసాహెబ్ దాబోల్కర్ 1859లో జన్మించాడు. కన్నతల్లిని చిన్నప్పుడే కోల్పోయాడు. పేదరికం మూలంగా ఐదవ తరగతి కన్నా ఎక్కువ చదువుకోలేదు. తర్వాత స్కూలు టీచరుగా పనిచేశాడు. కొంతకాలం తర్వాత అకౌంటెంట్‌గా గుమాస్తాగా, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఉద్యోగిగా చివరికి 1901లో మామ్లేదారు అయ్యాడు. 1916లో మేజిస్ట్రేట్‌గా రిటైరయ్యాడు.

MOHANPUBLICATIONS.COM

1910లో శ్రీ సాయిబాబాను మొదటిసారిగా దర్శించాడు. 1922లో అతను శ్రీసాయి సచ్చరిత్రను రాయటం మొదలుపెట్టి 1929, జూన్‌లో పూర్తిచేశాడు. అంటే దాదాపు 7 సంవత్సరాలు పట్టింది ఈ మరాఠి రచనకు 1911లోనే అతనికి ఈ సచ్చరిత్ర రాయాలన్న ప్రేరణ కలిగింది.

1929, జులై 15 అతను పరమపదించాడు. అప్పటికీ అతని వయసు 70 సంవత్సరాలు. చివరి రోజుల్లో అతను శిరిడీ సంస్థాన్‌కు, శ్రీసాయిలీలను చక్కగా నిర్వహించాడు.

### స్వభావ పరిచయం

అణ్ణాసాహెబ్ ఔదార్యుడు. తెలివిపరుడు, ప్రేమాళువు, పేదలయడల సాను భూతి గలవాడు, వారిని యథాశక్తిగా ఆదుకునేవాడు. కర్తవ్య దీక్షాపరుడు.

అతను నిత్యం నియమనిష్ఠలతో భగవత్సేవ చేసేవాడు. శ్రీ గురుచరిత్ర విష్ణు సహస్రనామం, ఏకనాథ భాగవతం, జ్ఞానేశ్వరీ, రామాయణం పఠించేవాడు. ఉపనిషత్తులను భగవద్గీతను అధ్యయనం చేసేవాడు. ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను కూడా చదువుకునేవాడు.

నిత్యం డైరీ రాసుకునేవాడు. పేదలను శ్రీమంతులను అందరినీ సమానంగా ప్రేమతో ఆదరించేవాడు. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండేవాడు.

అతను చాలా పొదుపరి. అన్నింటికీ తగినంత విలువ ఇచ్చేవాడు. ఇలా అతను ప్రాపంచిక వ్యవహారాలు చేస్తూనే పరమార్థాన్ని కూడా సాధించాడు. మనందరికీ అమూల్యమైన "శ్రీ సాయిసత్‌చరిత్రను" ప్రసాదంగా ఇచ్చి, చిరస్మరణీయుడు, చిరవందనీయుడు అయ్యాడు. (శ్రీ నాగేశ ఆత్మారాం సావంత వ్యాసంనుండి)

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## శ్రీ సాయి సచ్చరిత్రను తెలుగులోకి మొదటిసారిగా అనువదించిన
## శ్రీ అచలానంద సరస్వతి స్వామివారి
## పరిచయం



MOHANPUBLICATIONS.COM

శ్రీ అచలానంద సరస్వతి స్వామీజీ 1950 జూలై 11న ఆంధ్రప్రదేశ్‌లోని హైదారాబాద్ రాజధాని నగరంలో జన్మించారు. తల్లిదండ్రులకు వీరు 3వసంతానం. అప్పుడు వీరి పేరు "ఓం ప్రకాశ్" చురుకైనవారు, తెలివైనవారు, చదువులో అత్యంత ఆశక్తచిత్తులు. హైస్కూల్ వరకూ ప్రతీ క్లాసులోనూ ఫస్ట్‌రాంక్‌లో ఉండేవారు. అయితే నిగర్వి. మెత్తని స్వభావం. సాటి విద్యార్థులకు తమపూర్తి సహాయ సహకారాలందించే వారు. విద్యార్థులందరికీ వీరంటే ఎంతో ప్రీతిగా ఉండేది.

చిన్నప్పటినుండే వీరు అంతర్ముఖులుగా ఉండేవారు. బహిర్గత జీవితంలో వీరికి ఆసక్తి ఎంతమాత్రం ఉండేదికాదు. చదువును కేవలం చదువుకోసమే చదివే వారు. చదువు ప్రయోజనం జ్ఞానార్జనే అని భావించేవారు. వీరికి ఉద్యోగం గూర్చిన, వివాహం గూర్చిన ఆలోచన అసలుండేదికాదు. ఏదో తెలియని జిజ్ఞాసతో దేనినో అన్వేషిస్తూ ఉండేవారు. కాలేజీ చదువులు కొనసాగుతున్నా, వీరిని ఈ అంతర్గత తపన అనుక్షణం బోధిస్తూ ఉండేది. దానితో ప్రాపంచిక జీవితం విషయంలో పూర్తి నిర్లక్ష్యం ఏర్పడింది. తల్లిదండ్రులు మిత్రులు వీరి భవిష్యత్తుగూర్చి తెగ ఆందోళన చెందేవారు.

కాలేజీచదువులు అయిపోయినా వీరు ఉద్యోగంలో చేరలేదు. తల్లిదండ్రులు గతించిన తర్వాత వీరికి కష్టాలు ఎదురయ్యాయి. అన్నదమ్ములెవ్వరూ వీరిని ఆదరించ లేదు. ఒంటరిగానే ఈ జీవిత రణరంగంలోకి దుమికారు. అప్పటికే వీరుస్వామి వివేకానందను జీర్ణంచేసుకున్నారు. రమణ మహర్షిని అధ్యయనం చేశారు. తమ జీవితాన్ని ఆధ్యాత్మికతకు సమర్పించి వేయటానికి కృతనిశ్చయులయ్యారు. ఇక అప్పటి నుండి వీరికి భగవంతుని పరీక్షలు ఎదురయ్యాయి.



వీరివద్ద, తమకు వాటాగా వచ్చిన కొంత పైకం ఉండేది దానితో వీరు ఎలాగో జీవిస్తూ, అధ్యయనం, రచనలు, సాధనలు చేసుకుంటూ ఉండేవారు. అయితే ఒక వంచకుడు ఆ పైకాన్ని అపహరించివేశాడు. వీరు నిరాధారులయ్యారు.

దాదాపు 6మాసాల వరకూ ఎలా జీవించారో వీరికే అంతుపట్టలేదు. చివరికి శ్రీచిన్మయానంద స్వామి శిష్యవర్గంలోని శ్రీ తేజోమయానందగారి శిష్యులైన శ్రీ మధుసూదన సరస్వతి స్వామి వారి వద్ద 1993లో వీరు సన్యాస దీక్ష గ్రహించారు. స్వామి అచలానంద సరస్వతిగా తురీయాశ్రమంలో నాటినుండీ జీవిస్తున్నారు.

సన్యాసం వీరి జీవితంలో అనేక మంచి మలుపులను త్రిప్పింది. వీరిలో జీవితం గూర్చిన భయం తగ్గిపోయింది. జీవితాన్ని స్వీకరించటం అలవడింది.

వీరు మంచి ఆధ్యాత్మిక రచయిత. దాదాపు అన్ని ఆధ్యాత్మిక పత్రికలలో వీరి వ్యాసాలు, కథలు, పడుతూ ఉండేవి, పడుతున్నాయి కూడా. వీరిప్పుడు భగవంతుని నీడలో సాధనామయ జీవితం గడుపుతున్నారు.

వీరు అద్వైత వేదాంత మందు అనురక్తులు, ముఖ్యంగా జ్ఞానులు, వీరికి శ్రీ సాయిబాబాతో ఎలాంటి పరిచయం, సంబంధం ఉండేదికాదు. మామూలుగా అన్ని పుస్తకాలతోపాటుగా శ్రీసాయి పుస్తకాలను కూడా చదువుతూ ఉండేవారు. వీరిది భక్తి ప్రపత్తుల హృదయం కాకపోవటం వల్ల, జ్ఞాన హృదయం అవటంవల్ల, వీరి దృష్టి శ్రీసాయిబాబాపైన అసలుండేదేకాదు.

కాని శ్రీ సాయిబాబా అన్నట్లు తనవారు ఎక్కడున్నా ఎలాంటి పరిస్థితిలో ఉన్నా బాబా వారిని తనవైపు లాక్కుంటాడన్నది వీరి విషయంలో అక్షరాల సత్యమైంది.

స్వామీ అచలానంద సరస్వతిగారు నిరంతరం వేదాంత అధ్యయన విచారణలోనే ఉండేవారు. హఠాత్తుగా ఒకరోజు ఒకసాయిభక్తుడు వీరినిచేరి "స్వామీజీ మీరు సాయిసత్ చరిత్రను తెలుగులోకి వ్రాసి ఇవ్వండి" అని అర్థించాడు. మొదట్లో స్వామీజీ తనవల్లకాదని, ఎవరైన సాయిభక్తులను ఆశ్రయించమని నిరాకరించారు. కాని ఆ భక్తుడు పదే పదే పోరుపెట్టగా, స్వామీజీ అంగీకరించారు. దాదాపు ఒక సంవత్సరకాలం రాత్రీపగలూ, నిద్రాహారాలను నిర్లక్ష్యంచేసి, స్వామీజీ ఈ అమూల్య రత్నాన్ని "శ్రీ సాయి సచ్చరిత్రను" తెలుగు వారమైన మనకందించి, శ్రీసాయి భక్తులకు మహోపకారం చేశారు. కాని స్వామీజీ ప్రతిఫలం ఏమీ ఆశించక, నిరాడంబరంగా, నిరాసక్తంగా, తమ సాధనామయ జీవితాన్ని గడుపుతున్నారు. స్వామి అచలానంద సరస్వతిగారికి, శ్రీసాయి భక్తులంతా ఎప్పటికీ ఋణపడియే ఉంటారు. ఓం నమో శ్రీసాయి నాథాయ.

**- స్వామీజీ ఆత్మీయ భక్తుడు**

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



హరిః ఓమ్

ఓం శ్రీ సాయిరామ్

# శ్రీసాయి ప్రస్థానం

## శ్రీసాయి సచ్చరిత్ర తెలుగు సంక్షిప్త

## అనువాదం గూర్చి నా అనుకంపన

**శ్రీ పరబ్రహ్మణే నమః**

**శ్రీ జీవన్ముక్త సాయినాథాయ నమః**

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై**

ప్రస్థానత్రయం గూర్చి హిందువులమైన మనకందరికీ తెలుసు. ఉపనిషత్తులు– బ్రహ్మసూత్రము– భగవద్గీత ఈ మూడు పవిత్ర గ్రంధాలను కలిపి 'ప్రస్థాన త్రయ' మంటారు. ముక్తికి దారి చూపే దానిని ప్రస్థాన మంటారు. పై మూడు కూడా ముక్తికి మనకు మార్గర్శనం చేస్తాయి.

'శ్రీసాయిసచ్చరిత్ర' కూడా మనందరి, ముఖ్యంగా సాయి భక్తులందరి ముక్తికి ఆయా భక్తుల మనస్తత్త్వానికి తగినట్లుగా మార్గదర్శనం చేస్తుంది. కాబట్టి శ్రీసాయి చరిత్రను 'శ్రీసాయి ప్రస్థానం' అన్నాను.

ఉపనిషత్తులలోని బ్రహ్మ గూర్చిన అంశాల క్రోడి కరణయే బ్రహ్మసూత్రము, అలాగే ఉపనిషత్తల సారభూతమే శ్రీభగవద్గీత కాబట్టి, ఇవి స్థూలదృష్టికి మూడుగా కనిపిస్తున్నా, వాస్తవానికి ఇవన్నీ ఉపనిషత్తులే.

భారతీయ సంస్కృతికి, భారతీయ ఆధ్యాత్మిక జీవితానికి ఏకైక ఆధారమైన శాస్త్రాలు ఈ *ఉపనిషత్తులు, కాబట్టి ఉపనిషత్తులకు విరుద్ధమైన విషయాలు– సిద్ధాంతాలు–శాస్త్రాలు– వాదాలు– నిర్ణయాలు– నియమనిష్ఠలు– ఆచారవ్యవహారాలు మొదలగునవి ఏవీ ప్రమాణం కావు మనకు. శృతియే మనకు పరమ ప్రమాణం. ఉపనిషత్తులనే శృతులు– వేదాంతాలు– శాస్త్రాలు– అంటారు.

ఈ ఉపనిషత్ భావాలనే రామాయణ– మహాభారతాలనే ఇతి హాసాలు సామాన్యులకు భోధిస్తాయి. ఈ ఉపనిషత్భావాలనే శిశు మనస్తత్వం గల అతిసామాన్యులకు 'పురాణాలు'రసభరితంగా, కథలతో, స్తుతులతో, భక్తిమార్గంలో మనోహరంగా కథనం చేస్తాయి, ఈ ఉపనిషత్ భావాలనే మన కావ్యాలు– హరికథలు– బుర్రకథలు–నృత్యం– సంగీతం– కీర్తనలు– చిత్రాలు మొదలైనవన్నీ చెబుతాయి. మన కళలు కూడా ఉపనిషత్ భావాలపైన ఆధారపడియే వికసితమయ్యాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే, మన భారతీయ సంస్కృతి, ఉపనిషత్ సంస్కృతియే ఉపనిషత్తులు లేకపోతే, మన భారత దేశమే లేదంటాడు స్వామి వివేకానంద. ఉపనిషత్తులు భారతీయ సంస్కృతికి వెన్నుముక అంటాడు స్వామీజీ.

* (ఉపనిషత్తులు దాదాపు 230కిపైగా ఉన్నాయి. కాని ఆదిశంకరాచార్యులవారు 10 ఉపనిషత్తులనే పరమప్రమాణంగా పేర్కొన్నారు. 1.కేన, 2. కఠ, 3. ఐతరేయ, 4.తైత్తిరీయ, 5. ప్రశ్న, 6. ముండక, 7. చందోగ్య, 8. బృహదారణ్యక, 9. శ్వేతాశ్వతర,10. మాండుక్య వీటికి వారు భాష్యాలు రాశారు.)



మనకు తెలిసో తెలియకో, మన నిత్యజీవితంలోని ప్రతీ క్రియాకలాపం వెనకాల ఉపనిషత్ సత్యాలే ఉంటాయి. మేలుకోవటం, కాలకృత్యాలు తీర్చుకోవటం, స్నానం, పూజ, ఆహారం, వస్త్రధారణ, విధినిర్వహణ, వివాహాది క్రియాకలాపాలు, చివరికి నిద్రించడం కూడా ఉపనిషత్ భావాలతో నిండి ఉంటాయి. కాబట్టి ఉపనిషత్తులను కాదని మనం జీవన యాత్ర చేయలేము.

"శ్రీ సాయిసచ్చచరిత్ర" కూడా ఉపనిషత్ సారమే సుమా!శ్రీ సాయి జీవితం ఉపనిషత్తులకు ప్రతిరూపం. ఈ శ్రీసాయిసచ్చరిత్రను శ్రీ హేమాడ్‌పంత్ ఉపనిషత్ సారంగా మరో భగవద్గీతగా రచించారు. కాబట్టి శ్రీ సాయి భక్తులకు మరో భగవద్గీత అవసరంలేదు. మరో ఉపనిషత్తు అవసరం లేదు. ఈ సాయిసచ్చరిత్రయే వారికి భగవద్గీత– వారికి ఉపనిషత్తు అనిపిస్తుంది.

కాని మనదౌర్భాగ్యం కొద్దీ శ్రీసాయి చరిత్ర పేర వెలువడిన చాలా తెలుగు గ్రంధాలలో ఈ ఉపనిషత్ భావాలు కనిపించటంలేదు. శ్రీసాయిని ఉపనిషత్ స్వరూపునిగా కాక, ఒక సూపర్‌మాన్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇంకా చాలామంది అలా చేస్తూనే ఉన్నారు. శ్రీసాయి నిజతత్త్వం, నిజస్వరూపం, అర్ధంకావాలంటే, ముందుగా మనకు ఉపనిషత్ భావాలు జీర్ణంకావాలి. అందుకే శ్రీ హెమాడ్ శ్రీ సాయి సచ్చరిత్రను వేదాంతంతో పరిపుష్టం– పరిపూర్ణం చేశారు. మనం ఆ వేదాంతాన్ని తొలగిస్తే శ్రీ హేమాడ్‌పంత్‌ను అవమానించినట్లు, తద్వారా శ్రీసాయి పరమాత్మను అవమానించినట్లు అవుతుంది.

## శ్రీసాయి సత్ చరిత్ర వల్ల మనం ఏమిపొందాలీ?

శ్రీసాయి సత్‌చరిత్రను మనం 'సాయిప్రస్థానం' అన్నాం. అంటే ప్రస్థానత్రయం ద్వారా మనం ఏం పొందాలో శ్రీసాయి సచ్చచరిత్ర ద్వారా కూడా అదే పొందాలి. శ్రీసాయిబాబా కూడా పదే–పదే ఈ విషయమే చెబుతుంటారు. "మీరు ప్రాపంచిక అన్నవస్త్రాదుల గురించి చింతించకండి. ప్రారబ్ధానుసారం అవన్నీ ఎవరికీ ఎలా ప్రాప్తించాలో అలా ప్రాప్తిస్తాయి. కాబట్టి మీరు పరమార్ధంగురించి చింతించండి, ప్రయత్నించండి"అని అంటారు.

భారతీయ సంస్కృతి ఒక విలక్షణమైన సంస్కృతి ఇతర సంస్కృతులన్నీ జీవితాన్ని కేవలం భౌతిక దృష్టితోనే చూస్తాయి. శారీరిక– మానసిక జీవనానికే అవి ప్రాధాన్యం ఇస్తాయి. శరీర రక్షణ– పోషణ– మానసిక ఒత్తిడి– ఆహ్లాదం– ఆ సంస్కృతులకు ముఖ్యం. వాటి నీతి– ధర్మ– న్యాయసూత్రాలు కూడా శారీరక– మానసిక సుఖ జీవనానికే ఉద్దేశింపబడియుంటాయి. వారికి శారీరక భోగం– మానసికసుఖమే చరమధ్యేయం– పరమపదం. కాబట్టి ఇతర సంస్కృతుల జనులంతా శరీరగత ప్రాణులై– మృత్యు–రోగ–జరా బాధపీడితులై, అనుక్షణం భయం–భయంగా జీవిస్తుంటారు. శరీరానికి ఈ జరారోగ మృత్యువులు రాకుండా ఉండాలని కలలు కంటుంటారు. దైవ ప్రార్ధనలు– ఆరాధనలు కూడా ఈ మూడింటి కోసమే చేస్తుంటారు.

శరీరం బాగా ఉంటే, శరీరంద్వారా మానసిక కోరికలు భోగిస్తూ, సుఖంగా– తృప్తిగా ఉండవచ్చుననే వారి అభిప్రాయం.

కాని భారతీయ సంస్కృతికి లక్ష్యం ఈ శారీరిక భోగాలు– మానసిక సుఖాలుకావు. ఈ శరీరాన్ని జరారోగ మృత్యువులకు అతీతం చేయటంకాదు. భారతీయ సంస్కృతి ఈ శరీరాన్ని చక్కగా వినియోగించుకుని, స్వస్వరూపాన్ని దర్శించాలని చెబుతుంది. ఆత్మసాక్షాత్కారం చేయాలని ప్రభోధిస్తుంది. " నువ్వు శరీరానివి – మనసువు– ఇంద్రియాలు కావు. నువ్వు ఈ శరీర మనోఇంద్రియాలకు అతీతుడవు. సాక్షీమాత్రుడవు. ఇదే నీ నిజస్వరూపం. ఇదే నీ ఆత్మస్వరూపం. ఈ ఆత్మసాక్షాత్కారం కోసమే ఈ ఉపాధిని– ఈ శరీరమనే పరికరాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఉపయోగించుకోవాలి. ఈ శరీర- మనో పంజరం నుండి బయట పడాలి, విహంగం మాదిరి సర్వబంధ విముక్తుడవై స్వేచ్ఛగా విహరించాలి. జీవన్ముక్తుడవు కావాలి" అని ఆదేశిస్తుంది.

శ్రీసాయిసచ్చరిత్రం లేదా శ్రీసాయి బాబా ఆదేశం కూడా ఇదే- ఆత్మ సాక్షాత్కారమే.

కాని సాయిభక్తులు చాలామందిఈఆదేశాన్ని గ్రహించక పోవటం మన దురదృష్టం. సాయిభక్తులు చాలామంది కూడా ఈభౌతిక జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ శారీరక భోగాలకోసం - ఈ మానసిక సుఖాల కోసం బాబాను- బాబా సచ్చరిత్రను ఆశ్రయిస్తున్నారు. తమ శరీరానికి రోగాలు రాకూడదని, వృద్ధాప్యం రాకూడదని తమ శరీరం అన్ని విధాలుగా సురక్షితంగా- ఆరోగ్యంగా - బలంగా ఉండాలనే కోరుకుంటున్నారు. అలాగే తమకు ఎలాంటి ఆపదలు- దుఃఖాలు, కష్టాలు, నష్టాలు, సంకటాలు, క్లేశాలు, బాధలు, వృధలు, మొదలైనవి కలగ కూడదని ఆశిస్తున్నారు.తమ మనసు ఎల్లప్పుడూ తృప్తిగా ఆనందంగా,శాంతిగా, ఉల్లాసంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. ఇతరుల విషయం ఎలా ఉన్నా ఫర్వాలేదు. కనీసం తమ కుటుంబ సభ్యులంతా సురక్షితంగా ఉండాలని వాంఛిస్తున్నారు.

నిజానికి ఇవన్నీగొంతెమ్మ కోరికలు. అసహజమైన కామనలు. మానవ జీవితం దుఃఖమయం "లోకం శోకహతం సమస్తం- ఇదం దుఃఖాలయం" అని చెబుతాయి. మన శాస్త్రాలు మనం పరిశీలించి చూస్తే కూడా, మనకీసత్యం అవగతమవుతుంది. ఈ మానవ జీవితంలో నిజంగా సుఖమనేది లేదు. ఈ శరీరం సహజంగానే రోగమయం, దీనికి వృద్ధాప్యం తప్పదు. మరణం తప్పదు. ఈ మనసు స్వభావం అతృప్తి- అసంతోషం - అశాంతి ఈ మనసును తృప్తిపరచటం-ఆనందింపజేయటం అసాధ్యం కాబట్టి సాయిభక్తులు ఈ శరీర- మనసుల కోసం తమ అమూల్య జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని, శ్రీసాయిబాబా వీలయినప్పుడల్లా చెబుతుంటారు.

ఈ శారీరిక మానసిక జీవితాన్ని స్వీకరించి- ఈ శరీర- మనసులను దాటి, స్వస్వరూపాన్ని పొందటానికే మనం శ్రీసాయిసచ్చరిత్రను సద్వినియోగం చేసుకోవాలి. మనం భారతీయులం, హిందువులం, మనది భౌతిక సంస్కృతికాదు, వేదాంత సంస్కృతి మనం సాధించవలసింది ఈ శారీక మానసిక మిధ్యాసుఖభోగాలు కాదు. ఈ శారీరక - మానసిక బంధాలనుండి శాశ్వతంగా బయట పడుటకు జనన్మరణ చక్రాన్నుండి విముక్తులం కావటం. కాబట్టి శ్రీసాయిభక్తులు ఇకనుండి అయినా, ఈశారీరిక దృష్టిని వదలి, శరీర భయాలను అధికమించి, అభయ స్థితి అయిన ఆత్మను పొందేందుకే ప్రయత్నించాలి. ఈ శారీరిక జీవితాన్ని- ఈ మనసును బాబాకు అర్పించివేసి, ఆత్మపరాయణులై జీవించాలి. బాబా ఆశయం కూడా ఇదే. శ్రీ హేమాడ్ శ్రీ సాయి సచ్చరిత్రను రచించింది కూడా ఈ పరమార్ధ లక్ష్యంతోనే సుమా!

### శ్రీసాయి సత్ చరిత్రలో ఈ పరమార్ధ సాధనకు ఏమైనా ఉపాయాలున్నాయా?

ఉన్నాయా అని కాదు అసలు ఈ ఉపాయాలను చెప్పటానికే శ్రీసాయిబాబా మన మధ్యలోకి వచ్చారు. ఈ ఉపాయాలను బోధించడానికే శ్రీసాయిబాబా శ్రీ హేమాడ్‌పంత్ చేత తన సచ్చరిత్రను రాయించారు. శ్రీసాయిసచ్చరిత్ర ప్రధాన ఆశయం ఈ ముక్తి ఉపాయాలను తెలియజేయటమే సుమా!

పరమార్ధానికి లేదా ముక్తికి చాలా ఉపాయాలు- మార్గాలున్నాయి. వాటినే యోగాలు అంటారు. శ్రీభగవద్గీత లోని ప్రతీ అధ్యాయం ఒక యోగం స్వామి వివేకానంద "ఎంత మంది మానవులున్నారో, అన్ని యోగాలున్నాయని" అంటారు.



అయితే మన తత్త్వజ్ఞులైన సాయిబాబా లాంటి ఋషులు స్థూలంగా నాలుగు ముక్తి ఉపాయాలను తెలియజేశారు. 1. జ్ఞానయోగం, 2. కర్మయోగం, 3. భక్తియోగం, 4. ధ్యానయోగం, ఈ నాలుగు యోగాల గురించి శ్రీసాయిబాబా చెబుతూంటారు. శ్రీసాయిసచ్చరిత్ర వివరిస్తూ ఉంటుంది.

**ముందుగా జ్ఞానయోగం గురించి:-** జ్ఞానయోగం అంటే విచారణ ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొందటం, సత్యమేమిటో- అసత్యమేమిటో, నిత్యమేమిటో- అనిత్యమేమిటో, ఆత్మఏమిటో ఆత్మకానిది ఏమిటో, నేను ఎవరో నేను కానిది ఏమిటో ఇలాంటి జ్ఞానవిచారణ చేయటం జ్ఞానయోగం దీనిని "నేతి- నేతి" మార్గమంటారు. న+ఇతి, న+ఇతి అంటే ఇది ఆత్మకాదు, ఇది ఆత్మకాదు అంటూ ఆత్మకాని "నేను" కాని వాటినన్నింటినీ, నాది అనబడే వాటినన్నింటినీ తొలగిస్తూ పోవటమే జ్ఞానయోగం. అన్నీ తొలగిన తర్వాత శేషించేదే 'నేను' -'ఆత్మ'- 'భగవంతుడు' ఆ నేనులో ఉండిపోవటమే జ్ఞానం. నాదిగా, దేహంగా ఉండటం అజ్ఞానం. శ్రీసాయిబాబా నిరంతరం ఈ జ్ఞానస్థితిలోనే జీవించేవారు. వారు పరమజ్ఞాన స్వరూపులు, ఈ ఆత్మసంబంధ జ్ఞానాన్ని బాబా దాదాపు ప్రతీ అధ్యాయంలో బోధిస్తూ ఉంటారు. ముఖ్యంగా 16-17-18 అధ్యాయాల్లో, గీతాశ్లోకార్ధవివరణలో, 52వ అధ్యాయంలో విపులంగా వివరిస్తారు. హేమాడ్ పంత్‌కూడా, అవకాశం లభించినప్పుడల్లా శ్రీసాయి సచ్చరిత్రలో ఈ జ్ఞానవిషయాలను మనకు బోధిస్తూ ఉంటారు.

**కర్మయోగం గురించి:-** మనం కర్మచేయకుండా, పనిచేయకుండా క్షణం కూడా ఉండలేము. శారీరక- వాచిక- మానసిక- కర్మలు అనేకం చేస్తుంటాం. ఆలోచనలు - మాటలు, చేష్టలు ఇలా స్థూలంగా మూడురకాల కర్మలుచేస్తాం. అయితే ఫలితాన్ని ఆశించే- కామనలతోనే చేస్తాం. అందుకే కర్మలు మనలను బంధిస్తాయి. దుఃఖాలు కలిగిస్తాయి. మరు జన్మలకు దారితీస్తాయి. ఈ కర్మను యోగంగా మార్చుకుంటే, ఈ సంసారబంధం తొలగుతుంది. దానికోసం మనం నిష్కామంగా - కుశలంగా కర్మచేయాలి. ఫలితాన్ని ఆశించకూడదు. భగవదర్పణగా కర్మలు చేయాలి అప్పుడు కర్మలు పవిత్రమౌతాయి. యోగంగా మారతాయి. ముక్తి హేతువు లౌతాయి.

బాబా జీవితమంతా కర్మయోగమే సుమా! బాబా తన పనులన్నింటినీ యోగంగా నిర్వహించేవారు. బాబా ఎప్పుడూ సోమరిగా- బద్ధకస్థుడుగా ఉండేవారు కాదు. తాను కర్మలను యోగంగా చేయటమేకాక, ఇతరులందరికీ భగవదర్పణగా పలును చేయమని చెబుతుండేవారు. శ్రీసాయి సత్ చరిత్రలో ఈ కర్మయోగ సూత్రాలు- బోధలు- వర్తనలు మనకెన్నో కనిపిస్తాయి.

**భక్తి యోగం గురించి:-** భక్తి అంటే కేవలం భగవంతుడ్నే సంపూర్ణంగా ప్రేమించటం. ఈ ప్రేమ ఎలా సిద్ధిస్తుంది? మిగతా ఇతర ప్రేమలన్నీ నశించినప్పుడే సిద్ధిస్తుంది. తన దేహంపైని - తన భార్యాబిడ్డలపైని- తన వస్తువులపైని- తనవారిపైని ప్రేమలన్ని నశించాలి. కేవలం భగవంతుడినే ప్రేమించాలి భగవంతుడిని తప్పించి, భగవంతుడు ధరించిన శరీరాలను భగవంతుని ఐశ్వర్యాదులను ప్రేమించకూడదు. మీకు కనిపించే ప్రతీరూపం వెనకాల భగవంతుణ్నే దర్శించాలి.ఆ నామరూపాలను విస్మరించాలి. అప్పుడే భగవద్భక్తి ఏర్పడుతుంది. ఈ భక్తి మిమ్ములను తరింప జేస్తుంది.

భక్తిలో అనన్యచింతన ఉండాలి. భగవంతుని తప్ప మరోచింత- మరోస్మరణ ఉండకూడదు. ఉంటే అది ప్రాపంచిక ప్రేమ అవుతుంది. భగవత్ ప్రేమకాదు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భక్తియోగంలో మూడవసూత్రం ఆత్మార్పణం- సంపూర్ణ శరణాగతి తనను- తన జీవితాన్ని మొత్తం భగవంతునికి అర్పించివేసి, తాను భగవంతుని చేతిలో పనిముట్టుగా జీవించాలి. ఇక తన జీవితం గూర్చి పట్టించుకోకూడదు. పిర్యాదులులేక నిశ్చింతగా ఉండిపోవాలి.

ఈ భక్తియోగాన్ని బాబా స్వయంగా జీవించి చూపారు. అల్లామాలిక్‌కు తనను తాను సమర్పించి వేసుకున్నారు. తాను స్వయంగా జీవించటయే కాక, తన భక్తులనందరినీ అలా జీవించమని సచ్చరిత్రలో పదే-పదే చెబుతూంటారు.

కాని మనమే ఈ భక్తి సూత్రాలను- ఈ భక్తి యోగాన్ని పాటించటం లేదు. భక్తిపేరుతో కోరికలు పెంచుకుంటున్నాం.భయాలు పెంచుకుంటున్నాం. మనల్ని మనం అర్పించుకోవటానికి బదులు, మనల్ని మనం సంరక్షించుకునే ప్రయత్నం చేస్తున్నాం. బాబాను ఆశ్రయించడానికి బదులు బాబాను అర్థిస్తున్నాం వాడు కొంటున్నాం.

శ్రీసాయి సత్‌చరిత్ర చెప్పే భక్తియోగం- మనం జీవిస్తున్న భక్తి ప్రపంచం ఎంత మాత్రం కాదు. మనం భగవంతుణ్ని- బాబాను ప్రేమించటానికి బదులుగా మన దేహాలనే ప్రేమిస్తున్నాం. ఈ దేహసంరక్షణ కోసమే జీవిస్తున్నాం. ఇది శ్రీసాయిబాబా చెప్పే భక్తి కాదు. భక్తియోగముకాదు.

**ధ్యానయోగం గురించి:-** మనసును నేరుగా లయం చేయటం, భగవంతునిలో ఐక్యం చేయటం ధ్యానయోగం. ఇది సగుణధ్యానం నిర్గుణధ్యానంఅని రెండురకాలు. ఇష్టదేవతను ధ్యానించడం సగుణ ధ్యానం నిరాకారతత్వాన్ని ధ్యానించటం నిర్గుణ ధ్యానం భక్తులు సగుణ ధ్యానం ద్వారా నిర్గుణ ధ్యానంలోకి వెళ్ళాలి. అప్పుడు వారు యోగులు అవుతారు. ఈ ధ్యానయోగంలోనే యోగశక్తులు- మానసిక శక్తులు లభిస్తాయి. ధ్యానయోగి వాటిని నిరాకరించి, ఆ పరమాత్మలో ఐక్య కావటానికి ప్రయత్నించాలి.

బాబాస్వయంగా యోగీశ్వరుడు. ఈ యోగ రహస్యాలను శ్రీసాయి సచ్చరిత్ర అక్కడక్కడ వివరిస్తుంది. అయితే ఎక్కువగా సగుణ ధ్యానం గురించి చెబుతుంది. అయితే నిర్గుణ ధ్యానమే చరమలక్ష్యం అని బోధిస్తుంది.

**శ్రీసాయి సత్ చరిత్రలో ఉన్న విషయాలు:-** శ్రీసాయి సచ్చరిత్రలో మనకు కావలసిన విషయాలు.మన దైనందిన జీవితానికి అవసరమైన అంశాలు, బాబాకు సంబంధించిన విషయాలు నిలా ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే శ్రీసాయి సచ్చరిత్ర మన ఆధ్యాత్మిక జీవితానికి, మన శ్రేయస్సుకు, మన మోక్షానికి సంబంధించిన ఒక 'ఎన్ సైక్లోపేడియా- సర్వ విజ్ఞాన సంహిత" అని చెప్పవచ్చు. ఇందులో నీతి-ధర్మం-న్యాయం-లౌకికజీవన సూత్రాలు- లౌకికజీవన వ్యవహారాలు-ముక్తి ఉపాయాలు అన్ని ఉన్నాయి. వెతికితే దొరకనిదంటూ దీనిలో ఏదీ లేదు. హాస్యం- రౌద్రం-వీర్యంలాంటి నవరసాలు కూడా దీనిలో లభిస్తాయి. అయినా స్థూలంగా మనం ఈ క్రింది విషయాలు పేర్కొనవచ్చును.

1. శ్రీసాయి జీవితం
2. శ్రీసాయి బోధలు
3. శ్రీసాయి ప్రార్థనలు
4. శ్రీసాయి వర్తనలు
5. శ్రీసాయి మహిమలు
6. శ్రీసాయి ఆదేశాలు
7. శ్రీసాయి చెప్పిన కథలు
8. శ్రీసాయి గురించిన కథలు
9. అన్నదానాలు- ఉత్సవాలు పుణ్యకర్మలు, వ్రతాలు
10. శ్రీసాయికి పూజలు, ఊరేగింపులు-సేవలు



11. శ్రీసాయిని సేవించిన భక్తులు; దర్శించిన భక్తులు
12. శ్రీసాయి చేసిన దానలు, ధర్మాలు, ఉపకారాలు
13. శ్రీసాయికి సర్వార్పణ మైన ఉన్నతాధికారులు- విద్వాంసులు, శ్రీమంతులు,మహిళలు
14. శ్రీసాయి మననుండి ఆశిస్తున్న విషయాలు

ఇంకా-ఇంకా ఎన్నెన్నో విషయాలున్నాయి. జాగ్రత్తగా అధ్యయనం చేస్తే మీకే తెలుస్తాయి.

ఇలా శ్రీసాయి సచ్చరిత్ర మనిషి ప్రేయస్సుకు- శ్రేయస్సుకు అలవాలమైఉంది. ఒక యూనివర్సిటీ విద్యార్థి శ్రీసాయి సచ్చరిత్రను తన డాక్టరేట్‌కు విషయంగా గ్రహించి, ఒక సిద్ధాంత వ్యాసం సమర్పించు కోవచ్చు.

## ఈ సంక్షిప్త అనువాదం గురించి

మూల మరాఠీ గ్రంధానికి నేను సంపూర్ణ అనువాదం చేశాను. అది చాలా విపులంగా ఉంది. ఆ అనువాదాన్నే నేను ఈ గ్రంథంలో సంక్షిప్తం చేశాను. అద్దంలో కొండను చూపించే ప్రయత్నంచేశాను. మూలానువాదాన్ని ఎంతమాత్రం మార్చలేదు. కాకపోతే విషయం (Matter) తగ్గించాను.మూలానువాదంలో పద్యాల (ఒవీల) నెంబర్లిచ్చాను. ఈ సంక్షిప్తంలో వాటిని తీసివేశాను. వేదాంతవిషయాలు రిపీట్ కాకుండా చేశాను. మొత్తం మీద ఈ సంక్షిప్తంకూడా మూల విపుల అనువాదం లాగే మనోరంజకంగా ఉంటుంది.

ఈ సంక్షిప్తంలో చాలా ఉపశీర్షికలు (సబ్ హెడింగ్స్) ఇచ్చాను. ఇవి పఠనంలో సౌలభ్యంగా ఉంటుంది. రిఫరెన్సుకు పనికివస్తుంది. ఈ విపులమైన పీఠిక లేదా పరిచయం శ్రీసాయి సచ్చరిత్రను అర్థం చేసుకోవడానికి, శ్రీసాయితత్వాన్ని అవగాహన చేసుకోవటానికి ఉపకరిస్తుందని భావిస్తున్నాను.

పాఠకులు, శ్రీసాయిభక్తులు మూలానువాదాన్ని చక్కగా ఆదరించారు. ఈ సంక్షిప్త అనువాదాన్ని కూడా వారు హృదయపూర్వకంగా ఆదరిస్తారని తద్వారా తమ ఆహ్లాదాన్న తెలియచేస్తారని ఆశిస్తున్నాను. సహృదయులైన శ్రీసాయి భక్త పాఠక మహాశయుల ప్రోత్సాహమే మాలాంటి రచయితలకు వరంగా- కానుకగా పరిణమిస్తుంది.

శ్రీసాయి భకులారా, ఈ సంక్షిప్త అనువాదం మీ మనోరథాలను తీర్చటమే కాక, మీకు శ్రేయస్సును- బాబా సాన్నిధ్యాన్ని ప్రసాదించునుగాక!

ఈ సంక్షిప్త అనువాదాన్ని డి.టి.పి చేసినవారికి, ముద్రించినవారికి శ్రీసాయి కృప నిండుగా లభించునుగాక!

## మూలాను వాదానికి నేను రాసిన పీఠికలోని కొన్ని ముఖ్యాంశాలు

ప్రతీ అధ్యాయంలో వేదాంతం, లీలలు, కథలు, బాబాబోధనలు కలసి ఉంటాయి. ఇది ధర్మశాస్త్రం- తత్త్వశాస్త్రం ఆధ్యాత్మిక శాస్త్రం కూడా శ్రీసాయి భక్తులు దీనిని పుస్తకరూపంలో ఉన్న శ్రీసాయిమహారాజ్ గానే నమ్ముతారు. భక్తి ప్రపత్తులతో రోజు కనీసం ఒక అధ్యాయాన్నయినా పారాయణం చేస్తారు. ఇది సాయిపూజలో వారికో అంశం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇందులోని కథలు నీతి- ధర్మ- ఆధ్యాత్మసాధనా రహస్యాలను- తేలికగా వివరిస్తారు. బాబా అద్భుతశక్తులను- మహిమలను వ్యక్తపరుస్తారు. అయితే అన్నీ కూడా మనిషిని ప్రేయస్సునుండి శ్రేయస్సువైపు నడిపిస్తాయి. శ్రీసాయి భక్తులు కోరికలతో ఈ సాయి సచ్చరిత్రను చేరినా, క్రమంగా కోరికలకు అతీతంగా వెళ్లటం నేర్చుకోవాలి. చివరికి నిష్కామ తత్త్వాన్ని, పూర్ణకామాన్ని, అద్వైత స్థితిని సాధించాలి.

శ్రీసాయి దేవుని పరమాశయం కూడా ఇదే. శ్రీసాయి సచ్చరిత్రను పరమోద్దేశం కూడా ఇదే. సంసారంలో ఉంటూ, సచ్చరిత్రను ఆశ్రయించిన వారు, సంసారంలోనే కూరుకుపోకుండా, సంసారం నుండి శాశ్వతంగా బయటపడాలన్నదే రచయిత హేమాడ్ లక్ష్యం సాయి భోదకూడా ఇంతే. అనువాదకుడనైన నా (స్వామి అచలానంద సరస్వతి) ఆశయం కూడా ఇదే.

శ్రీసాయి సచ్చరిత్రను పారాయణ చేయటం మంచిదే. కాని పారాయణం చేస్తూ కూడా ఇంకా సంసారంలోనే రమించకూడదు. సంసారాన్ని దాటి పరమాత్మను చేరాలి, కాబట్టి పారాయణ తర్వాత అధ్యయనం చేయాలి. అర్థాన్ని మననం చేయాలి. తెలిసిన వారితో చర్చించాలి. సాయిని హృదయ గతం చేసుకోవాలి.

శ్రీసాయి హృదయాన్ని, హేమాడ్ ఉన్నదున్నట్టు సాయి చరిత్రలో ప్రదర్శించాడు. కాబట్టి సాయివేరు, సాయిచరిత్ర వేరుకాదు. సాయియే సాయి సచ్చరిత్ర, సచ్చరిత్రయేసాయి.

## ఓవీ బద్ధకావ్యం

ఈ సాయి సచ్చరిత్ర 'ఓవీ' బద్ధమైన నవరస భరిత దృశ్యకావ్యం 'ఓవీ' అనేది మరాఠీ ఛందోబద్ధ పద్యం. అధ్యాయాలన్నీ 98-256 మధ్యలోనే ఓవీలు కలిగి ఉంటాయి. 98 పద్యాలున్న అధ్యాయం 52. 256 పద్యాలున్న అధ్యాయం 19.

మొత్తం సచ్చరిత్ర కావ్యంలో మొత్తం ఓవీల సంఖ్య 9,309. శ్రీసాయి సచ్చరిత్రలో ప్రతీఅధ్యాయం నమస్కారాలతో ప్రారంభమై శరణాగతితో ముగుస్తుంది.

మూల రచయిత సంస్కృత భూయిష్ఠ మరాఠినే ఎక్కువగా ఆశ్రయిస్తాడు. మన తెలుగు కావ్యాలు అంతేకదా. హేమాడ్ సంస్కృత పదాలను సరళంగా అందంగా చాలా అర్థవంతంగా ఎంతో గాంభీర్యంగా ప్రయోగిస్తాడు. కథనం కూడా అత్యంత ఆకర్షణాయంగా చేస్తాడు. నాటకీయతను అనుసరిస్తాడు. పూర్తిగా చదివిస్తాడు.

హేమాడ్ వినయశీలి. తాను రచయితను కానంటాడు. అసలు రచయిత శ్రీసాయియే అని చెబుతాడు. ఇది శ్రీసాయి స్వయంగా రచించిన సాయి భాగవతమంటాడు. సాయిచేతిలో తాను ఒక కలం(పెన్) లాంటి వాడంటాడు.

హేమాడ్ శైలి అలంకార- ధ్వనియుక్తం, ఉపమలు ఎక్కువ. హేమాడ్ సాయి కథలను ఆధ్యాత్మిక సందేశాలుగా మార్చివేస్తాడు. అప్రమత్తులై శ్రోతలను వినమంటాడు.

ఈ సాయిసచ్చరిత్ర ప్రధానంగా భక్తియోగానికి సంబంధించిన దర్శనం. అయినా హేమాడ్ జ్ఞానానికే ప్రోత్సాహం ఇస్తాడు. జ్ఞానమేముక్తికదా!

## శ్రీసాయి జీవిత చరిత్రలపైన నా అభిప్రాయాలు

నేను మూలమరాఠి గ్రంథం చూడకముందు అనేక తెలుగు- హిందీ- ఆంగ్ల గ్రంథాలు చూశాను. కాని వాటిలో శ్రీసాయిబాబా జీవన్ముక్తస్థితి- బ్రాహ్మీస్థితి కనిపించలేదు. అందుకే బాబాయెడల నాకు శ్రద్ధ కలగలేదు. బాబా ఒకమామూలు సిద్ధపురుషుడనే



అనుకున్నాను. శ్రీరామకృష్ణ- రమణ మహర్షి స్థాయిలో పెట్టలేక పోయాను. శ్రీహేమాడ్ గ్రంథం చదివిన తర్వాత నాకు బాబా నిజతత్త్వం అర్థమయింది. అందుకే తెలుగువారికి ఈ మూల గ్రంథాన్ని అనువదించి ఇచ్చాను.

## నా అనువాద ధోరణి

1. శ్రీ హేమాడ్ పంత్ మూలరచయిత, కాబట్టి అతని శైలిని, అతని కథనాన్ని 80% తెలుగు వారికి అందించే ప్రయత్నం చేశాను.
2. శ్రీ హేమాడ్ వాడిన పదాలనే తెలుగతనంతో రంగరించి ఇచ్చాను.
3. చిన్నచిన్న వాక్యాలనే రచించాను.
4. బాబా మనకు అత్యంత సన్నిహితుడు, ఆత్మీయుడు కాబట్టి బాబాను ఏకవచనంలోనే సంబోధిస్తూ బాబాన మనవాడుగా ప్రదర్శించే ప్రయత్నం చేశాను.
5. శ్రీహేమాడ్ మరాఠి గ్రంథాన్నే తెలుగులో చదువుతున్న భావన కలిగించే ప్రయత్నం చేశాను. ఈ నా ప్రయత్నం పాఠకులను అలరిస్తే అదే నాకు శ్రీ సాయి ప్రసాదం; అదే నాకు శ్రీ సాయి అనుగ్రహం.
6. అనువాదం సరళంగా, వ్యవహారిక భాషలో సాగుతుంది. మూల రచయిత భావాన్ని యథాతథంగా చెప్పే కృషి చేశాను.

శ్రీసాయితత్త్వం మీకు ఏమాత్రం అవగాహన అయినా సరే, నేను కృత కృత్యుడను అయినట్లే. బాబా కృపకు పాత్రుడనైట్లే భావిస్తాను.

స్వస్తి

హరిః ఓమ్ తత్సత్ శుభం భవతు

సర్వం శ్రీసాయి నాథార్పణమస్తు

సర్వేభక్తాః సుఖినోభవంతు

తేదీ
11-7-2005
(స్వామీజీ జన్మదినం)
పాలకొల్లు-ప॥గో॥జిల్లా.

శ్రీసాయి సేవలో
మీ
**స్వామి అచలానంద సరస్వతి**
అమృతధామం ఆశ్రమం

---

**గమనిక :-** ఈ సంక్షిప్త పవిత్ర సాయిసచ్చరిత్ర పైన మీ భావాలను, స్పందనలను, ప్రతిస్పందనలను, విమర్శలను, మొదటిపేజీలో ఇచ్చిన చిరునామాకు రాయగలరు. -స్వామీజీ.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## విషయ సూచిక


**1వ అధ్యాయము**

మంగళాచరణము (దేవ, ఋషి, మాహాత్మ్య
గురు, వృద్ధ శ్రోతాదులకు వందనం) 25
గణపతి ప్రార్థన 25
సరస్వతీ ప్రార్థన 26
సాయీ ప్రార్థన 26
ఇతరుల ప్రార్థన 26
వక్త-శ్రోత-రచయిత స్వగతం 27
సద్గురుశరణు-సాయి ప్రార్థన 28
సద్గురు ఉపాసన - సాయి ఉపాసన 28
మీకందరికి ఒక విజ్ఞప్తి 29
మన పరమార్థం 30
సాయి శరణాగతి 30
ప్రాణులకు వందనం 30
సాయీ చింతనం 31
భక్తి లక్షణాలు-రకాలు 31
బాబా ప్రథమ దర్శనం -
గోధుమలు విసరుట 32

**2వ అధ్యాయము**

గ్రంథ ప్రయోజనం -
'హేమాడ్‌పంత్' నామకరణం 35
బాబా లీలలు - కథలు 35
సాయి కథాయజ్ఞం 36
రచనకు బాబా అనుమతి 36
సాయి ఉపదేశం 36
సాయి కథల ఫలం 37
హేమాడ్ నామకరణం 37
గురువుపై అపనమ్మకం 37
రచయిత శిరిడీని చేరుట 38
రచయితకు సాయి దర్శనం 39
నిజమైన బంధువులు 39
సాయి దర్శన మహిమ 39
గురువు అవసరమా? 39
ప్రారబ్ధం-పురుష ప్రయత్నం 40
రచయితనుబాబా హేమాడ్‌పంత్అనటం 40
హేమాద్రిపంత్ - హేమాడ్‌పంత్ 41
హేమాడ్‌కు మేలుకొలుపు 41
సద్గురువు తప్పక కావాలి 42

**3వ అధ్యాయము**

గ్రంథ ప్రయోజనం - బాబా అనుజ్ఞ 43
సాయిబోధ - సాయి కథల మహిమ 43
సాయిలీలా కథనం-శ్రవణం 44
పుణ్యాత్ములు మాత్రమే ఈ కథలను
వినగలరు 44
సాయిబోధ - హేమాడ్ కథ 44
సాయి గురుపూజ-సాయిబోధ-
సాయి ఎవరు? 45
రోహిల కథ 46
సాయి రోహిలుని సమర్థించుట 47
బాబాకు హరినామం ప్రియం 47
సాయిబోధ 48
సత్కథాశవణ ఫలం 48
శ్రవణానికి ఆటంకాలు 49

**4వ అధ్యాయము**

శిరిడీలో శ్రీసాయినాథుని అవతరణ 50
సాధువుల అవతరణ సద్గురువు కారణాలు 50
శ్రీసాయి - సాయిచరిత్ర 51
శిరిడీ వర్ణన 51
సాధువులు - వారి కార్యాలు 52
సాయి స్థితి - విశిష్టత 52
సాయిని గుర్తించటం 52
సాయి నిత్యప్రవర్తన 53
శిరిడీ ధన్యం 53
సాయి సమాధి దర్శనం 53
గౌలీబువా 54
నామ సప్తాహాలు 55
విఠల దర్శనం 55
దాసగణుకు ప్రయాగ తీర్థస్నానం
- సాయిస్తుతి 56
బాబా వివరాలు 57
సాయి తపో స్థానం 58
గురుస్థానం 58
సాఠేవాడా (భవనం) 59
దీక్షిత్‌వాడా (భవనం) 59
దీక్షిత్ కుంటితనం 59
దీక్షిత్ సాయి దర్శనం-రాత్రి ఆరతి 60

బూటీవాడాయే సమాధి మందిరం
- పూదోట 60

**5వ అధ్యాయము**

శిరిడీ నుండి సాయిబాబా మాయం కావడం
మరల హఠాత్తుగా తిరిగి రావడం 61
చాంద్‌పాటిల్ గుర్రం కథ 61
సాయిని చూచుట-సాయి మహిమ 61
'సాయి' శిరిడీలో ఉండిపోవటం 62
మ్హాల్సాపతి పెట్టిన పేరు 'సాయి' 63
సాయి ఆత్మీయులు 63
సాయి శ్రేష్ఠరత్నం - గంగాగీర్ వాక్కు 63
సాయి వజ్రం - ఆనందనాథవాణి 63
సాయి పూదోటను పెంచుట 64
సాయియే అక్కల్‌కోట మహారాజు 64
సాయి పహిల్వాన్‌తో ఓడిపోవుట 64
సాయి వేషంలో మార్పు 65
సాయి కాలయాపన-సాయి అనుగ్రహం 65
సాయి కీర్తి పెరుగుట 65
మశీదులో సాయి దర్శనం 66
ధుని వెలిగించటానికి కారణం 66
బాబా నృత్యగానాలు -
దీపాలు వెలిగించుట 67
నీటితో దీపాలు 67
బాబా స్వరూపం 68
జవహర్ అలీకి శిష్యుడు సాయి 68
శిష్యునిగా సాయి సేవ 68
సాయి శిష్యుడెందుకయ్యాడు? 69
బాబాను తీసుకువచ్చే యత్నం 69
గురుశిష్యుల శిరిడీ రాక 69
దేవీదాసు 70
జవహర్అలీ ఓటమి 70
గుణపాఠం - జ్ఞానిస్వరూపం 70

**6వ అధ్యాయము**

శ్రీరామనవమి ఉత్సవం 72
సద్గురువు సాయికి శరణు 72
భక్తిమార్గం ఒక అడవి లాంటిది 72
సాయిబోధ సారం 73
శ్రీరామ ఉత్సవం విఘ్నం 73
హేమాడ్ చూసిన శ్రీరామ ఉత్సవం 74
మొదటి ఉత్సవం 74
బాబా అంగీకారం 75
బాబాకు కోపం రావటం 75
సాఠేకరుకు బాబా కానుక 76
దాసగణుకు అప్పగింత 76
మశీదును బాగు చేయుట 76
సభా మంటప నిర్మాణం 77
తాత్యాపై బాబా విజృంభణ 77

**7వ అధ్యాయము**

బాబాఎవరు? హిందువా? ముసల్మానా?-
దేవాలయాలజీర్ణోద్ధరణ-బాబా దానాలు-
ఖండయోగం- ధౌతీపోతీ-బాబావైద్యం-బాబా
చేయి కాలుట 78
బాబా స్వభావం 79
బాబా ఎవరు? బాబా వర్తనం 79
బాబా సర్వభేదాతీతుడు 80
బాబా స్వభావం-సంసారం! 81
బాబా చెంతన రచయిత సుఖం 81
శ్రీసాయి లక్షణాలు 81
బాబా దివ్య కర్మలు 82
బాబా దర్శన లాభం 82
బాబా చికిత్స 82
ధౌతీ - పోతీ 83
ఖండయోగం 83
బాబా నిస్వార్థ సేవలు 83
కొలిమి నుండి పిల్లను కాపాడుట 84
అల్లాయే బాబా వైద్యుడు 84
భాగోజీ సేవలు-బాబా కృప 85
ప్లేగు రోగిని కాపాడుట 85
భక్తుని వెంట బాబా 86

**8వ అధ్యాయము**

నరజన్మ మాహాత్మ్యం-భిక్షాన్నసేవనం- బాయ
జాబాయి భక్తి-తాత్యా మ్హాల్సాపతీ శయనం -
ఖుశాల్‌చంద్ స్నేహం 88
మనిషి దేనికోసం బ్రతకాలి? 88
మనిషి ముక్తుడు కావాలి 89
ఈ శరీరం ఒక పరికరం 89
దేహాభిమానం వలదు 89
శరీరం అశాశ్వతం 89
మరణం ఏ క్షణమైనా రావచ్చు ! 90
మానవజన్మ దుర్లభం 90


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




జ్ఞానం - అజ్ఞానం 90
మహాత్ములు 91
సాయి తత్త్వం - భిక్షాగ్రహణం 91
బాబా ఆహారం అందరిది 91
బాయిజాబాయి సేవలు 92
తాత్యా, మ్హాళ్సాపతీ, బాబా 92
బాబా సఖుడు - బాబా అనుమతి 93

**9వ అధ్యాయము**

భక్త తర్ఖడ్ కథలు - బాబా భిక్షావృత్తి -
పంచసూనాలు - ఇతర పాపకృత్యాలు 94
విఘ్నాలు - బాబా అనుజ్ఞ 94
తాత్యాకు విఘ్నం 95
ఆంగ్లేయునికి విఘ్నం 95
రచయితకు విఘ్నం 96
గృహస్థుని ధర్మం 96
భిక్షాన్నానికి అర్హులు 96
పంచయజ్ఞాలు-పంచసూనాలు 97
చిత్తశుద్ధి ద్వారానే ముక్తి 97
సాయి కర్పించిన నైవేద్యం-తర్ఖడ్ కథ 98
బాబాను ఆరాధించే పద్ధతి-
అన్నదానం కథ 99
వంకాయల కథ 100
పాలకోవా కథ 100

**10వ అధ్యాయము**

శ్రీ సాయి సమర్థుని మహిమలు 102
ప్రార్థన 102
బాబా శయనం 102
బాబా వర్తనం 103
ఈషణాతీతుడు బాబా 103
బాబా నిర్వాణం 104
బాబా ఉపదేశసారం 104
దొంగ గురువులు 104
సద్గురువుల కార్యం 104
బాబా వర్తనం 105
మహిళల భక్తి 105
సాయిని దర్శించాలంటే 105
బాబా బ్రహ్మచర్యం 106
బాబా ముక్త స్థితి 106
బాబా చెప్పిన సాధనలు 106
బాబాకు వందనం ఎలా చేయాలి 106
బాబా ఎప్పుడనుగ్రహిస్తాడు? 106
సత్సంగ మహిమ 107

**11వ అధ్యాయము**

శ్రీసాయి మహిమ 108
గురుపూజ - ఆంతరిక వికాసం 108
బాబా శిక్షణ 109
బాబా అసలు ఎవరూ? 109
బాబాతో భక్తులు 109
బాబాకు గంధం బొట్టు కథ 109
భక్తికి తగిన అనుభూతి 110
బాబా విచిత్ర వర్తనం 110
హాజీ అహంకారం కథ 111
బాబా మబ్బులను శాసించుట 112
బాబా అగ్నిని శాసించుట 114
పారాయణం ఎలా చేయాలి? 114

**12వ అధ్యాయము**

గురు ఘోలప - శ్రీరామదర్శనం 115
ప్రార్థన 115
మహాత్ములు 115
మన సాయి 116
బాబాలో స్వగురు దర్శనం కథ 116
బాబా సంకల్పం - కాకా కథ 116
వకీలు కథ 117
ఒక భక్తురాలి కథ 117
ముళే కథ 118
బాబా స్వభావం 118
ఇక ముళే కథ 119
సాయిలో శ్రీరాముడు కథ 122

**13వ అధ్యాయము**

భీమాజీ క్షయ నివారణ కథ
గమనిక : ఈ అధ్యాయంలో మలేరియారోగి -
విరేచనాలరోగి-చెవిరోగి-అజీర్ణరోగి- కడుపు
నెప్పిరోగి కథలు కూడా ఉన్నాయి 125
బాబా పలుకులు 125
ఒక క్షయరోగి కథ 126
దుఃఖాలు - మనిషి స్వాతంత్ర్యం 126
కథా ప్రారంభం 127
మలేరియా రోగికథ 131
బుట్టీ విరేచనాల కథ 132
చెవి రోగి కథ 132
అజీర్ణరోగి కథ 133
కడుపునెప్పి రోగి కథ 134
భీమాజీకథ - 2వ భాగం 134
సాయివ్రతం మొదలు 135

**14వ అధ్యాయము**

నాందేడ్‌లో ఉన్న రతన్‌జీ-మౌళీ
సాహెబ్‌ల దక్షిణ వృత్తాంతం 137
ప్రార్థన 137
రతన్‌జీ కథ 138
బాబాకు దక్షిణ 138
బాబా బోధ-బాబా వర్తనం 138
ఎందుకు దక్షిణ ? 139
ధన సంచయం 139
బాబాకు పూజ మొదలు 140
త్యాగం-సేఠ్‌జీ కథ 140
మౌళీ మరియు బాబాలు ఒకరే 141

**15వ అధ్యాయము**

దాసగణూ సంకీర్తనోపదేశం-
చోళ్‌కర్ మొక్కు-బల్లి పలుకు 142
నిరాడంబరత 142
సాయిభక్తి ప్రచారకులు 143
శ్రవణం-చోళ్కర్ కథ 143
చోళ్కర్ మొక్కు 143
సాయి బోధ 144
బల్లి చెల్లెలు కథ 144

**16వ అధ్యాయము**

ఒక పరమలోభి బ్రహ్మజిజ్ఞాస-
బ్రహ్మ స్వరూప వర్ణన 146
ప్రార్థన 146
సద్గురువు 147
బ్రహ్మజిజ్ఞాసి కథ 147
బ్రహ్మజ్ఞానం 147
5 రూపాయలు కావాలి 148
బహ్మజ్ఞానం-త్యాగం 148
ఆత్మజ్ఞానం 149
బ్రహ్మము కోసం సాధనలు 149
లోభికి బ్రహ్మము ప్రాప్తించదు 149

**17వ అధ్యాయము**

బ్రహ్మజ్ఞాన కథనం 150
శ్రేయం - ప్రియం 150
లోభికి బాబా బోధ 151
సాయి స్వభావం 151
సాధనా మార్గం 152
సాయిబోధ 152
స్వయంగా బంధించుకున్నాం 152
బాబా బోధనారీతి 153

**18వ అధ్యాయము**

సాఠే వృత్తాంతం - రాధాబాయి
ఉపవాసం-హేమాడ్‌కు సమాధానం 154
ప్రార్థన 154
బాబా మార్గం 154
సాఠేకథ 155
హేమాడ్ పారాయణ కథ 155
హేమాడ్‌కు బోధ 156
నియమభంగం 156
బాబా విధానం 156
హేమాడ్‌కు సంశయ నివారణ 157
రాధాబాయి ఉపవాసం కథ 157

**19వ అధ్యాయము**

హేమాడ్ పంత్‌కు బాబా
అనుగ్రహ ప్రాప్తి 159
జ్ఞానం - భక్తి 159
రాధాబాయి కథ 159
సాయిబాబా గురువు తీరు 160
సాయిబోధ - సబూరి 160
హేమాడ్ కథ 160
బాబాకు పూజ 160
పూజా సమయంలో బాబా-వర్తనం 161
సాయి బోధ - ధ్యానం 161
సాయీ వర్తనం - బోధ 161
సాయిబోధ - బాబా ఎలా
తృప్తుడౌతాడు? 162
సాయిబోధ - పరనింద వద్దు 162
బాబా నిచ్చెన ఎక్కటం 163

**20వ అధ్యాయము**

ఈశావాస్య ఉపనిషత్ సారం 164
మధ్యాహ్నం బాబావర్తనం 164
దాసగణూ - ఈశావాస్యం కథ 164
సాయి సంబోధనలు 165
ఈశావాస్య కథ 165


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### 21వ అధ్యాయము


భాగ్యం కొద్దీ మహాత్ముల దర్శనం
-సాంగత్యం-ఒక మామ్లత్ దార్ కథ
అనంతరావుకథ - ఒక లాయర్ కథ 167
మహాత్ముల దర్శనం 167
మామ్లత్‌దార్ కథ 167
పారాయణం ఎలా చేయాలి ? 169
అనంతరావు కథ 169
లాయరు కథ 170


### 22వ అధ్యాయము


అపమృత్యు నివారణం 171
మిరికార్ సంకట నివారణ కథ 171
బుట్టీ ప్రమాద నివారణ కథ 173
అమీర్ షక్కర్ విపత్తు నివారణ కథ 173
అమిర్‌శక్కర్‌కు మరో విపత్తు కథ 175
బాబా బోధ 176
హేమాడ్ ఆపదనివారణ కథ 176
హేమాడ్ మరో కథ 177


### 23వ అధ్యాయము


గురు భక్త లీలా దర్శనం 179
బాబా వర్తనం 179
యోగసాధకునికి ఉపదేశం 179
శ్యామాకు పాము కాటు 180
మూఢనమ్మకాల ఖండన 181
బాబా స్వభావం 182
మేకను చంపే కథ 182
బాబా అతిథి మర్యాద 183
దీక్షిత్‌కు పరీక్ష 184
గురుభక్తి పరాకాష్ఠ 185
గురువాక్కు విలువ 185


### 24వ అధ్యాయము


బాబా వినోద విలాసం 187
బాబా హాస్యం 187
కోటులో గింజల కథ 187
సాయిబోధ 188
ముద్దు పెట్టుకునే కథ 189
బాబా వర్తనం 189
బాబాను చూసి జాలిపడిన భక్తుని కథ 190


### 25వ అధ్యాయము


భక్తాభీష్ట సంపాదనం 192
దాము అణ్ణా కథ 192
సాయి ప్రతిన 193
దామూకు సంతాన ప్రాప్తి 194
ప్రార్థన 195


### 26వ అధ్యాయము


అపస్మార, ఆత్మహత్యల నివారణం -
నిజగురు పద స్థిరీ కరణం 196
ప్రార్థన 196
బాబాను పంత్ స్వగురువుగా
చూచుట అనే కథ 197
మూర్ఛరోగి కథ 197
గోపాళ్ ఆత్మహత్య కథ 198


### 27వ అధ్యాయము


శ్యామాకు విష్ణు సహస్రనామం - ఖాపర్డే భార్యకు
శక్తిపాతం రామదాసుకు గుణపాఠం
- జోగ్‌కు గీతారహస్యం 201
బాబా ప్రసాదం 201
శ్యామాకు కాకా భాగవతం కథ 202
పవిత్ర గ్రంథాల అధ్యయనం 202
శ్యామాకు విష్ణుసహస్రనామం కథ 202
రామదాసు కోపం 203
చిత్తశుద్ధి ముఖ్యం - బాబాబోధ 203
తిలక్ గీతారహస్యం కథ 204
ముగ్గురు మౌనపండిత భక్తులు - కథ 204
ఖాపర్డే భార్యకు సాధనామార్గం - కథ 204
రాజారామ్ మంత్రోపదేశం 205
బాబా మనలను కోరుకునేది - బోధ 205


### 28వ అధ్యాయము


కలల కథలు 1. లక్ష్మీచంద్ కల
2. మహిళ ఖిచడీ కల 3.
మేఘా భక్తి కల 206
లక్ష్మీచంద్ కథ 206
ఒక మహిళ ఖిచడీ కథ 209
మేఘుని కథ 209
మేఘా త్రిశూల కథ 212


### 29వ అధ్యాయము


బాబా దానధర్మం - పాపకు రూపాయి -
మద్రాసు భజనమండలి-స్త్రీకి రామదర్శనం -
పురుషునిలో మార్పు - మెడికో జాతకాల పిచ్చి
-తెందూల్కర్ పెన్షన్ - హోటే దక్షిణ హోటేకు
రూపాయి - రామలక్ష్మణ జానకీ
హనుమాన్ నాణెం కథ 213
బాబా ఉదారత - దానం 213
మద్రాసు భజనమండలి కథ 213
ఆమనితో బాబా 214
ధనమోహం 214
లోభంతో కూడిన భజన 215
మనిషిలో మార్పు 217
వైద్య విద్యార్థి మూఢనమ్మకం కథ 217
నీతి నిజాయితీలు బాబా కిష్టం - కథ 219
హోటే కానుక కథ 220
రామలక్ష్మణ ఆంజనేయ నాణెం కథ 221


### 30వ అధ్యాయము


కాకాజీ స్వప్నం - శ్యామా తల్లి మొక్కుబడి -
ఖుశాల్ బాపూ స్వప్నం -
రామ్‌లాల్ స్వప్నం 223
సప్తశృంగీదేవి ఉపాసకుని కథ 223
ఖుశాల్‌బావూ కథ 225
రాంలాల్ కథ 225


### 31వ అధ్యాయము


సన్యాసికి మోక్షం-మాన్కర్ సాధన -
వ్యాఘ్రానికి విముక్తి -నూల్కర్ కథ -
మేఘా కథ 226
సన్యాసి కథ 226
సన్యాసం-సాయిబోధ - పారాయణ 227
మాన్కర్ విరక్తి కథ 228
సంన్యాసం 229
ఒక పెద్దపులి కథ 231


### 32వ అధ్యాయము


బాబాకు స్వగురు దర్శనం కథ -
ఒక స్త్రీ ఉపవాస వ్రత కథ 233
బాబా సాధన కథ 233
ఒక స్త్రీ ఉపవాసం కథ 236
సాయి బోధ 236
సాయి స్వకథ 237
సాయి బోధ 237


### 33వ అధ్యాయము


ఊది మహిమ 239
సాయి వర్తనం-ఊది
వితరణ-ధుని పరమార్థం-సాయిబోధ 239
నారాయణరావు కథ 240
తేలు కాటు-ఊది కథ 241
ప్లేగు-ఊదీ కథ 241
ప్రసవవేదన-ఊదీ కథ 241
పదిరూపాయల కథ 243
రూపాయి కథ 244


### 34వ అధ్యాయము


ఊది మహిమకు సంబంధించిన కథలు 246
ఎముకలవ్రణం కథ 246
నారి కురుపు కథ 247
ప్రారబ్ధం 248
ప్లేగు కథ 249
కర్మగతి 249
మూర్ఛరోగం కథ 250
కిడ్నీలో రాయి కథ 250
ప్రసవవేదన కథ 250


### 35వ అధ్యాయము


సంశయాల నివారణ, ఊది మహిమ,
నేవాస్కర్ భక్తి, రాధాకృష్ణ బాయి 252
బాబాలో తండ్రి కంఠం-కథ 252
బాబా బోధ 253
ద్రాక్షపళ్ళ కథ - బాబా బోధ -
ప్రవర్తన 254
ధనం 256
నిద్రలేమివ్యక్తి కథ 256
సేవస్కర్ కథ 257
పాము రూపంలో సాయి 258


### 36వ అధ్యాయము


ఇద్దరు గోవా పెద్ద మనుషుల కథ - సంతానం
లేని ఒక ఇల్లాలి కథ 259
గోవా మనుషుల కథ 259
మ్హాల్సాపతి కథ - బాబా స్వభావం 261
రెండవ వ్యక్తి కథ 261
ప్రార్థన 262
ఒక గొల్లారాలి కథ 263


### 37వ అధ్యాయము


చావడీ వర్ణన 264
చావడి ఉత్సవం 264
శ్యామాకర్ణ హయనృత్యం 266
రచయిత చూసిన ఊరేగింపు 266


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మహాళ్సాపతి నృత్యం 267

**38వ అధ్యాయము**

హుండీ వర్ణన 271
బాబా అన్న సంతర్పణ 271
బాబా స్వయంగా వండి-తినిపించడం 271
బాబా భక్తుల మనసును
నిర్వికారం చేయడం 272
బాబా వర్తనం 273
చేతితో వేడి వంటకాన్ని కలపటం 274
మూర్ఖ ఆచారాలు-బాబా వ్యతిరేకత 274
దాసగణూ ప్రచారం 274
యాత్రీకుల రాక 275
ఇష్టదేవత అనాదరణ కథ 275
బాబా వర్తనం 276

**39వ అధ్యాయము**

గీతా శ్లోక వివరణం -
సమాధి మందిర నిర్మాణం 278
గీతకు బాబా చెప్పిన అర్థం 278
ప్రార్థన 279
సమాధిమందిర నిర్మాణం 279

**40వ అధ్యాయము**

ఉద్యాపన కథ 281
సాయికి భోజనం కథ 281
గో సంరక్షకుని కథ 282
బాబాను దేవ్ గుర్తించలేదు 282
బాబా మాట తప్పడు 282
రచయిత ఇంటికి భోజనానికి బాబా కథ 283

**41వ అధ్యాయము**

భోజన వేళకు సాయి రావటం -
దేవ్ జ్ఞానేశ్వరీ పారాయణం 285
అలీ చెప్పిన కథ 285
జ్ఞానేశ్వరి కథ 287

**42వ అధ్యాయము**

శ్రీ సాయినాథుని మహా సమాధి 290
శ్రీ సాయి అవతార సమాప్తి - కథ 290
రెండు సంవత్సరాలకు ముందే సూచన 291
బాబా అసలు ఎవరూ? 291
రామచంద్రా దాదా జబ్బు 292
తాత్యాకు జబ్బు 292
తాత్యా బ్రతకటం-బాబా వెళ్ళిపోవటం 292
దాసగణూకు దర్శనం 292
లక్ష్మీకి దానం-నిర్యాణంలో
బాబా వర్తనం 293
లక్ష్మీ, బాబాకు అనన్య భక్తురాలు 293
జీవులన్నింటి ఆకలే, బాబా ఆకలి 293
లక్ష్మీకి తొమ్మిది రూపాయలు 294
అందరినీ పంపివేసి, వెళ్ళినబాబా 294

**43వ అధ్యాయము**

అంత్యక్రియల సమస్య, లక్ష్మణ్ మామ
స్వప్నం, పూజ 295
బాబా అంత్యక్రియల గురించి తగాదా 295
లక్ష్మణ్ మామ పూజ 296

**44వ అధ్యాయము**

బుట్టీవాడాలో మహాసమాధి -ఇటుక
విరుగుట -మూడురోజుల యోగసమాధి -
బాబా అసలు ఎవరు? 297
బుట్టివాడాలో బాబా సమాధి 297
ఇటుక విరుగుట 298
మూడు రోజుల బాబా సమాధి 298
సాయిబాబా అసలు ఎవరు? 299
సాయికి ఏం కావాలీ? 299
మసీదులో బాబా ఫోటో 299
జోగ్ వైరాగ్య కథ - బాబా బోధ 300
బాబా బోధ 300

**45వ అధ్యాయము**

శ్రీ గురు చరణ మహిమ 302
సాయి భజన-భక్తి-పూజ 302
పారమార్థిక సాధన 303
నవనాథులు 303
కాకా ఆవేదన - శ్యామ సమాధానం 303
ఆనందరావు కల 303
కలలో బాబా 304
చీటీలతో నిర్ణయం 304
గురువచనాలు 305
చెక్కబల్ల కథ 305
మహాళ్సాపతి స్వభావం 306

**46వ అధ్యాయము**

బాబా కాశీ - గయాల యాత్ర - మేకల
పూర్వజన్మ కథ 307
బాబాకు ఆహ్వానం 307



శ్యామా యాత్ర 308
శ్యామాతోపాటు అప్పాకోతే 308
గయలో ప్లేగు 309
గయలో వ్యక్తి వృత్తాంతం-సాయిపటం 309
సాయి పటం కథ 310
ఏనుగు మీద శ్యామా 310
మేకల పూర్వజన్మల కథ 311
బాబాను తప్పుపట్టటం 311
ధనమే అంతా కాదు 311
డబ్బును ఎందుకు దాచాలి? 311
నరజన్మ నుండి పతనం 312
మనిషి మేకజన్మ ఎత్తాడు 312

**47వ అధ్యాయము**

వీరభద్రప్ప - చెన్నబసవప్పల కథ 314
శ్రీ సాయీ కథనం 314

**48వ అధ్యాయము**

సందేహగ్రస్త భక్తుడిని అనుగ్రహించుట 319
సపట్ణేకర్ కథ 319

**49వ అధ్యాయము**

సాధుపుంగవుల పరీక్ష-మనోనిగ్రహం 322
హరిభాఊ కథ 322
పాదరక్షల ధ్యానం 323
సోమదేవ స్వామి కథ 324
నిశానాలు - అనుమానాలు 324
నానాకు కనువిప్పు 325
సాయి బోధ 325

**50వ అధ్యాయము**

అజ్ఞాన నిరసనం -
గీతాశ్లోకార్థ వివరణం 326
గీతా శ్లోకానికి వివరణ 326
అజ్ఞానం 327
అజ్ఞానం నుండి ముక్తి 327
జ్ఞానం 327
ముక్తి 327
అహంకారమే అజ్ఞానం 327
సాయీ సచ్ఛరిత్ర ముగింపు 328

**51వ అధ్యాయము**

భక్తత్రయ వృత్తాంతము 329
కాకాసాహెబ్ దీక్షిత్ కథ 329
శ్రీసాయి 331
దీక్షిత్‌కు ముక్తి 331
పుండరీకరావు కథ 332
సాయి బోధ 333
ఈ కథాసారం 333
ధురంధర్ సోదరుల కథ 333
సాయి బోధ 334

**52వ అధ్యాయము**

ఉపసంహారము - గ్రంథ సమాప్తి 335
శ్రీసాయి సచ్ఛరిత్ర సమాప్తం -
ఎలా చదవాలి? 335
సగుణ ధ్యానం 335
సాయిని ఏమి కోరాలీ? 336
అసలు ప్రార్థన 336
పారాయణం ఎలా చెయాలీ? 336
మౌనం 337
ప్రార్థన 337
సాయియే రచయిత 337
అందరికీ వందనాలు - ఫలశృతి 337
సమాప్తో అయం గ్రంథాః 338



MOHANPUBLICATIONS.COM
మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## శ్రీ సాయి స్మరణం

నమో సాయి శివనందనా (గణపతి)
నమో సాయి కమలాసనా (బ్రహ్మ)
నమో సాయి మధుసూదనా (విష్ణు)
పంచవదనా సాయినమో (శివుడు) 1

నమో సాయి అత్రినందనా (దత్త)
నమో సాయి పాకశాసనా (ఇంద్ర)
నమో సాయి నిశారమణా (చంద్ర)
వహ్నినారాయణా సాయి నమో (అగ్ని) 2

నమో సాయి రుక్మిణీవరా (కృష్ణ)
నమో సాయి చిత్ భాస్కరా (సూర్య)
నమో సాయి జ్ఞానసాగరా (దత్తాత్రేయ)
జ్ఞానేశ్వరా శ్రీ సాయి నమో (పరబ్రహ్మ) 3

ఓం శ్రీ సాయినాథాయ నమః హరిః ఓం తత్సత్

## శ్రీ సాయి మంగళాచరణమ్

స్వామి సాయినాథాయ - శిరిడీ క్షేత్రవాసాయ
మామకాభీష్టదాయ - మహిత మంగళం ॥స్వామి॥

లోకనాథాయ భక్త - లోక సంరక్షకాయ
నాగలోకస్తుత్యాయ - నవ్యమంగళం ॥స్వామి॥

భక్తబృంద వందితాయ - బ్రహ్మ స్వరూపాయ
ముక్తిమార్గ బోధకాయ - పూజ్య మంగళం ॥స్వామి॥

సత్యతత్త్వబోధకాయ - సాధువేషాయతే
నిత్యమంగళ దాయకాయ - నిత్య మంగళం ॥స్వామి॥



## శ్రీ సాయి నాథుని ఏకాదశ సూత్రములు

MOHANPUBLICATIONS.COM

1. శిరిడీ ప్రవేశమే సర్వదుఃఖ పరిహారము
2. ఆర్తులయిననేమి, నిరుపేదలైన నేమి, ద్వారకామాయి ప్రవేశమొనరించినంతనే సుఖసంపదలొందగలరు.
3. ఈ భౌతిక దేహానంతర సైతము నే నప్రమత్తుడనే
4. నా భక్తులకు రక్షణము నా సమాధినుండియే వెలువడును.
5. సమాధినుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును.
6. సమాధినుండి నా మానుష శరీరము మాట్లాడును.
7. నన్నాశ్రయించువారిని, నన్ను శరణుజొచ్చిన వారిని నిరంతరము రక్షించుటయే నా కర్తవ్యము.
8. నా యందెవరి దృష్టిగలదో, వారియందే నా యొక్క కటాక్షము గలదు.
9. మీ భారములను నాపైబడవేయుడు; నేను మోసెదను.
10. నా సహాయమునుగాని, సలహానుగాని కోరినచో తక్షణమే యొసంగెదను.
11. నా భక్తుల గృహములయందు "లేమి" యను శబ్దము పొడసూపదు.

ఓం శాంతి శాంతి శాంతిః

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

శ్రీ హేమాడ్‌పంత్ విరచిత

# శ్రీ సాయీ సచ్చరిత్ర

**(నిత్య పారాయణ గ్రంథము)**

తెలుగుసేత సంక్షిప్తంగా

**శ్రీ స్వామి అచలానంద సరస్వతి**

C/o జి.యమ్.నాగేంద్రరావు, S.R.M.T ఆఫీసు

13-7-4 గుప్తాస్ బిల్డింగ్, బ్యాంక్ స్ట్రీట్

పాలకొల్లు, ప॥గో॥జిల్లా. సెల్ : 9848 474 111

©సర్వహక్కులు ప్రకాశకులవి :

ముద్రణ :

**కోలా ఆఫ్‌సెట్**

కుమ్మరశెట్టివారి వీధి, రాజమండ్రి.

ముఖచిత్ర ముద్రణ :

**మహేశ్వర ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

గొల్లమారెమ్మ గుడివద్ద, రాజమండ్రి.

ముఖచిత్రం, ఫోటోలు :

**ఎన్.లోకేశ్ & ఎ. అమరనాథ్**

రాజమండ్రి.

ప్రకాశకులు :

**మోహన్ పబ్లికేషన్స్**

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101.

ముద్రణా పర్యవేక్షణ, బాబా ఫోటో సేకరణ:

ఓం శ్రీ సాయిరామ్ ఆధ్యాత్మిక మాసపత్రిక రథసారథులు :

**శ్రీ ఆదిపూడి వేంకట శివసాయిరామ్**

(గురుదేవులు ఆదిపూడి మోహన్‌రావుగారి కుమారులు)

కొరిటెపాడు, గుంటూరు. సెల్ :9440262421

Curtesy by Sri Siridi Sai Samstaan - SHIRDI.



## మీ కందరికీ ఒక విజ్ఞప్తి

మనకు చాలా దగ్గరి వారిని, చాలా క్లోజుగా ఉండేవారిని, ఏకవచనం లోనే సంబోధిస్తాం. చెల్లెలు "ఏరా, ఓరే" అంటూ అన్నయ్యను పిలుస్తుంది. మరి ఆ పిలుపును స్వీకరిస్తున్నాం కదా! మీరాభాయి, త్యాగయ్య, అన్నమయ్య, క్షేత్రయ్య మొదలైన భక్తులందరూ భగవంతుడును ఏకవచనంలోనే సంబోధించారు. భగవంతుని కనీసం పిలుపుతోనైనా దూరంగా ఉంచటం భక్తునికి ఇష్టం ఉండదు.

అందుకని నేనుకూడా (మరాఠీలో హేమాడ్‌కూడా) బాబాను ఏకవచనం లోనే సంబోధించాను. బాబా మనకు భగవంతుడు, అత్యంత సన్నిహితుడు, ప్రాణసఖుడు కాదా? "త్వమేవ మాతా చ పితా త్వమేవ" అంటాం కదా! మరి 'త్వం' అంటే నీవు అనే గాని, మీరు అనికాదు.

భగవంతుడ్ని మనం ప్రేమిస్తున్నాం. తల్లిని ప్రేమించినట్లు, ఇంకా ఎక్కువగానే ప్రేమిస్తున్నాం. తల్లిని 'మీరు' అనటం చాలా కృత్రిమంగా ఉంటుంది. ఆమె మనకు చుట్టమా? రాచరికపు, శ్రీమంతపు ఇండ్లలో కొన్నిచోట్ల 'మీరు' అని అంటారు. అంటే, తల్లితో అంత సన్నిహిత సంబంధం ఉండదన్నమాట.

'మీరు' 'తమరు' అన్నది మర్యాదవాచక సంబోధనం. అది కృత్రిమం. క్రొత్తవారిని పిలచేపిలుపు. కాని బాబా మనకు చిరపరిచితుడు. నూతన ఆగంతకుడు కాడు. మన కుటుంబపు నావికుడు. అతనికి 'మర్యాద' ఇవ్వటం అతన్ని దూరం చేసుకోవటమే. ప్రేమవేరు, 'మర్యాద' వేరు 'మర్యాద'లో ప్రేమ ఉండదు. మనకు వారు దూరస్థులు అయితే అప్పుడు మర్యాద వాచకం వాడతాం. ఇద్దరు వ్యక్తులు కొత్తగా కలుసుకొన్నప్పుడు 'మీరు మీరు' అనుకుంటారు. మిత్రులుగా పాతబడితే 'నీవు-నీవు' అని చాలా సన్నిహితులు అవుతారు.

బాబాను మన సన్నిహితునిగా ఆత్మీయునిగా మన సఖునిగా మన తండ్రిగా చూడాలని లేదా? ఉంటే ఈ ఏకవచన సంబోధనను అభ్యంతరం ఎందుకూ?

**-మీ స్వామి అచలానంద సరస్వతి**

MOHANPUBLICATIONS

శ్రీ సాయిసచ్చరిత్ర పారాయణము చేసినచో
అద్భుతఫలితములు లభించును.

## ఈ గ్రంథము పారాయణ ఎవరు చేయాలి?

**1. శ్రీ దత్త భక్తులు 2. శ్రీ సాయి భక్తులు 3. సజీవముగా గురువును సేవిస్తున్న భక్తులు 4. సద్గురువును సేవిస్తున్న భక్తులు 5. నిరాకారములో వున్న గురువును సేవిస్తున్న భక్తులు 6. అవధూతల దర్శిస్తున్నవారు, సందర్శించదచినవారు 7. అవధూతలు సేవిస్తున్న భక్తులు 8. నాధ సంప్రదాయములో వున్నభక్తులు 9. దత్త సంప్రదాయములో వున్నభక్తులు 10. గురు సంప్రదాయములో వున్నభక్తులు 11. గురువు కోసం అన్వేషిస్తున్నవారు**

## శ్రీ సాయి సచ్చరిత్ర
## గ్రంథ పారాయణ విధానము

### 7 రోజుల (సప్తాహ) పారాయణము :

| | | |
|---|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి | 5వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 6వ అధ్యాయం నుండి | 11వఅధ్యాయం వరకు |
| మూడవరోజు | 12వ అధ్యాయం నుండి | 19వఅధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 20వ అధ్యాయం నుండి | 28వఅధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 29వ అధ్యాయం నుండి | 35వఅధ్యాయం వరకు |
| ఆరవ రోజు | 36వ అధ్యాయం నుండి | 45వఅధ్యాయం వరకు |
| ఏడవ రోజు | 46వ అధ్యాయం నుండి | 52వఅధ్యాయం వరకు |

(గమనిక :- 114పేజీ, 169 పేజీలు చూడగలరు.)

పారాయణముగా ప్రారంభించినది మొదలు లేచేవరకూ ఒకే ఆసనం వేసి కదలకుండా మధ్య మధ్య మాట్లాడకుండా ఒకే ధ్యాసలో పారాయణ పూర్తిచేయాలి.

ఒకవేళ అలా జరుగదనునప్పుడు ఉదయం కొన్ని అధ్యాయములను పూర్తిచేయవలెను. అలాంటప్పుడు గ్రంథానికి తప్పకుండా రెండుమార్లు పూజ చేసితీరాలి. కొందరికి ఆరోగ్యములు సరిగా లేక పోయినచో స్నానం చేయనక్కరలేదు. అటువంటివారు.

శ్లో॥ అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాన్ గతోపివా
**యస్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః॥**

అనుశ్లోకాన్ని భక్తిభావంతో పఠించి తీర్థాన్ని శ్రీ గురుపాదతీర్థముగా తీసికొని కొంచెం శిరముపై చల్లుకొని పారాయణగావించాలి. మనఃపద్మంలో నున్న చైతన్యం తన నేత్రంగా గల భగవానుని జపిస్తే ఏస్థితిలో నున్నవారికైనా బయట – లోపల కూడా శుచి యౌతారు. అని యీశ్లోక తాత్పర్యం.



## 11రోజుల పారాయణ
## (గురువారం మొదలు)

| | | |
|---|---|---|
| 1. | 1 అధ్యాయం నుండి 4 అధ్యాయం వరకు | గురువారం |
| 2. | 5 అధ్యాయం నుండి 7 అధ్యాయం వరకు | శుక్రవారం |
| 3. | 8 అధ్యాయం నుండి 11 అధ్యాయం వరకు | శనివారం |
| 4. | 12 అధ్యాయం నుండి 15 అధ్యాయం వరకు | ఆదివారం |
| 5. | 16 అధ్యాయం నుండి 22 అధ్యాయం వరకు | సోమవారం |
| 6. | 23 అధ్యాయం నుండి 27 అధ్యాయం వరకు | మంగళవారం |
| 7. | 28 అధ్యాయయం నుండి 32 అధ్యాయం వరకు | బుధవారం |
| 8. | 33 అధ్యాయం నుండి 37 అధ్యాయయం వరకు | గురువారం |
| 9. | 38 అధ్యాయం నుండి 43 అధ్యాయం వరకు | శుక్రవారం |
| 10. | 44 అధ్యాయం నుండి 49 అధ్యాయం వరకు | శనివారం |
| 11. | 50 అధ్యాయం నుండి 52 అధ్యాయం వరకు | ఆదివారం |

## 14 రోజుల (ద్విసప్తాహ) పారాయణము

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 2వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 3వ అధ్యాయం నుండి 6వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 7వ అధ్యాయం నుండి 10వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 11వ అధ్యాయం నుండి 13వ అధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 14వ అధ్యాయం నుండి 18వ అధ్యాయం వరకు |
| ఆరవ రోజు | 19వ అధ్యాయం నుండి 23వ అధ్యాయం వరకు |
| ఏడవ రోజు | 24వ అధ్యాయం నుండి 27వ అధ్యాయం వరకు |
| ఎనిమిదవ రోజు | 28వ అధ్యాయం నుండి 30వ అధ్యాయం వరకు |
| తొమ్మిదవ రోజు | 31వ అధ్యాయం నుండి 35వ అధ్యాయం వరకు |
| పదవ రోజు | 36వ అధ్యాయం నుండి 39వ అధ్యాయం వరకు |
| పదకొండవ రోజు | 40వ అధ్యాయం నుండి 41వ అధ్యాయం వరకు |
| పన్నెండవ రోజు | 42వ అధ్యాయం నుండి 45వ అధ్యాయం వరకు |
| పదమూడవ రోజు | 46వ అధ్యాయం నుండి 49వ అధ్యాయం వరకు |
| పదునాల్గవ రోజు | 50వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

## 21 రోజుల (త్రిసప్తాహ) పారాయణము

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 2వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 3వ అధ్యాయం నుండి 4వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 5వ అధ్యాయం నుండి 6వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 7వ అధ్యాయం నుండి 8వ అధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 9వ అధ్యాయం నుండి 11వ అధ్యాయం వరకు |
| ఆరవ రోజు | 12వ అధ్యాయం నుండి 13వ అధ్యాయం వరకు |

| | |
|---|---|
| ఏడవ రోజు | 14వ అధ్యాయం నుండి 16వ అధ్యాయం వరకు |
| ఎనిమిదవ రోజు | 17వ అధ్యాయం నుండి 19వ అధ్యాయం వరకు |
| తొమ్మిదవ రోజు | 20వ అధ్యాయం నుండి 22వ అధ్యాయం వరకు |
| పదవ రోజు | 23వ అధ్యాయం నుండి 25వ అధ్యాయం వరకు |
| పదకొండవ రోజు | 26వ అధ్యాయం నుండి 28వ అధ్యాయం వరకు |
| పన్నెండవ రోజు | 29వ అధ్యాయం నుండి 30వ అధ్యాయం వరకు |
| పదమూడవ రోజు | 31వ అధ్యాయం నుండి 32వ అధ్యాయం వరకు |
| పదునాల్గవ రోజు | 33వ అధ్యాయం నుండి 35వ అధ్యాయం వరకు |
| పదునైదవ రోజు | 36వ అధ్యాయం నుండి 38వ అధ్యాయం వరకు |
| పదహారవ రోజు | 39వ అధ్యాయం నుండి 40వ అధ్యాయం వరకు |
| పదిహేడవ రోజు | 41వ అధ్యాయం నుండి 42వ అధ్యాయం వరకు |
| పదునెనిమిదవ రోజు | 43వ అధ్యాయం నుండి 45వ అధ్యాయం వరకు |
| పందొమ్మిదవ రోజు | 46వ అధ్యాయం నుండి 48వ అధ్యాయం వరకు |
| ఇరువదవ రోజు | 49వ అధ్యాయం నుండి 50వ అధ్యాయం వరకు |
| ఇరువది ఒకటవ రోజు | 51వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

## శ్రీసాయీ సచ్చరిత్ర ఎన్నిరోజులలో పారాయణ చేయాలి?

**1. మొత్తము 52 అధ్యాయములు ఒక్కరోజు పారాయణ చేయవచ్చును.**

**2. రెండు రోజులలో పారాయణ చేయవచ్చును.**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 26వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 27వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**3. మూడు రోజులలో పారాయణ చేయవచ్చును.**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 17వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 18వ అధ్యాయం నుండి 34వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 35వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**4. నాలుగు రోజులలో పారాయణ చేయవచ్చును**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 13వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 14వ అధ్యాయం నుండి 26వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 27వ అధ్యాయం నుండి 29వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 30వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**5. ఐదు రోజులలో పారాయణ చేయవచ్చును.**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 10వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 11వ అధ్యాయం నుండి 20వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 21వ అధ్యాయం నుండి 30వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 31వ అధ్యాయం నుండి 40వ అధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 41వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**6. ఆరు రోజులలో పారాయణ చేయవచ్చును.**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 8వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 9వ అధ్యాయం నుండి 16వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 17వ అధ్యాయం నుండి 24వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 25వ అధ్యాయం నుండి 32వ అధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 33వ అధ్యాయం నుండి 40వ అధ్యాయం వరకు |
| ఆరవ రోజు | 41వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**7. ఏడు రోజులలో పారాయణ చేయవచ్చును.**

| | |
|---|---|
| మొదటి రోజు | 1వ అధ్యాయం నుండి 7వ అధ్యాయం వరకు |
| రెండవ రోజు | 8వ అధ్యాయం నుండి 15వ అధ్యాయం వరకు |
| మూడవ రోజు | 16వ అధ్యాయం నుండి 22వ అధ్యాయం వరకు |
| నాలుగవ రోజు | 23వ అధ్యాయం నుండి 30వ అధ్యాయం వరకు |
| ఐదవ రోజు | 31వ అధ్యాయం నుండి 36వ అధ్యాయం వరకు |
| ఆరవ రోజు | 37వ అధ్యాయం నుండి 44వ అధ్యాయం వరకు |
| ఏడవ రోజు | 45వ అధ్యాయం నుండి 52వ అధ్యాయం వరకు |

**8. 14 రోజులలో పారాయణ చేయవచ్చును.** (ద్విసప్తాహ పారాయణ)

**9. 21 రోజులలో పారాయణ చేయవచ్చును.** (త్రిసప్తాహ పారాయణ)

**10. మేడిచెట్టు (ఔదుంబర వృక్షము) లేదా రావిచెట్టు క్రింది ఈ పారాయణ చేసిన చాలా శ్రేష్ఠం**

**11. వీలైనచో దత్త క్షేత్రములలో ఈ పారాయణ చేసిన విశేష ఫలితములు పొందగలరు.**

**12. శ్రీసాయి, శ్రీదత్త, దేవాలయ ప్రాంగణములందు ఈ పారాయణ చేయగలరు**

## శ్రీ సాయీ సచ్చరిత్ర పారాయణ చేయవలసిన ప్రదేశములు

**1. దత్త క్షేత్రములు (పిఠాపురం, వర్సోబావాడీ, గాణ్గాపూర్, కరంజా)**

**2. శ్రీ సాయిబాబా దేవాలయముల ప్రాంగణములు.**

**3. షిరిడీ పుణ్యక్షేత్రము, (పారాయణ మండపము నందు)**

4. దత్తాత్రేయ అవతార పరంపర క్షేత్రములు
(మాణిక్యనగర్, అక్కల్‌కోట, షేగాం, నాగపూర్, సాకోరి)
5. దత్తాత్రేయ దేవాలయముల ప్రాంగణములు
6. మీ పూజా మందిరము వద్ద పారాయణ
7. ప్రయాణములలో కూడ చదవవచ్చును.
8. పుణ్యక్షేత్రములలో పారాయణ.
9. మీకు అనువైన ప్రదేశములలో పారాయణ
10. ఔదుంబర వృక్షము వద్ద (మేడిచెట్టు) పారాయణ
11. రావిచెట్టు వద్ద పారాయణ
12. పుణ్య నదీతీరముల వద్ద పారాయణ
13. సజీవ అవధూతల, యోగుల, సిద్ధుల సన్నిధానమున పారాయణ
14. అవధూతల, యోగుల, సిద్ధుల సన్నిధానమున పారాయణ
15. గురుస్థానముల వద్ద, గురుపీఠముల వద్ద పారాయణ
16. ముఖ్యముగా, శైవ, వైష్ణవ, శక్తి క్షేత్రముల వద్ద పారాయణ

## శ్రీ సాయిసచ్చరిత్ర
## పారాయణ చేయవలసిన పర్వదినములు

**1. జనవరి 1వ తేదీ (ఆంగ్లసంవత్సరాది) 2. మకర సంక్రాంతి 3. మహాశివ రాత్రి 4.ఉగాది 5.శ్రీ రామనవమి 6.శ్రీ హనుమజ్జయంతి 7.తొలిఏకాదశి 8. గురుపూర్ణిమ 9. వినాయక చవితి 10. విజయదశమి 11. విజయదశమి మరుసటితిథి ఏకాదశి (శ్రీ సాయిపుణ్యతిథి) 12. దీపావళి 13. దత్తజయంతి 14. ముక్కోటి ఏకాదశి 15. సుబ్రహ్మణ్య షష్ఠి 16. రథసప్తమి 17. అనఘాష్టమి తిథి 18. గురువారంతో అమావాస్య 19. గురువారంతో పూర్ణిమ 20. గురువారంతో ఏకాదశి 21. గురువారంతో మాస శివరాత్రి 22.శని త్రయోదశి 23. మొహరమ్ 24. బక్రీద్ 25. క్రిస్టమస్**

## శ్రీ సాయిసచ్చరిత్ర
## సప్తాహ పారాయణ నియమములు

1. ఒక గురువారం ప్రారంభించి బుధవారంతో ముగించవలెను.
2. గురు పూర్ణిమ 6 రోజులు ముందుగా ప్రారంభించి గురు పూర్ణిమ నాడు ముగించవలెను.
3. శ్రీరామనవమి 6 రోజులు ముందుగా ప్రారంభించి శ్రీరామనవమి నాడు ముగించవలెను.
4. విజయదశమి మరుసటి తిథి ఏకాదశి ముందుగా దేవీనవరాత్రులతో ప్రారంభించవలెను.
5. దత్తజయంతి 6 రోజులు ముందుగా ప్రారంభించి దత్తజయంతి నాడు ముగించవలెను.



## శ్రీ సాయిసచ్చరిత్ర పాటించవలసిన నియమములు

1. ఏ వయస్సులో ఉన్నవారైనా స్త్రీలు, పురుషులు ఈ పారాయణ చేయవచ్చును.
2. పారాయణ ఆచరించే రోజు శిరస్నానం చేయాలి.
3. పగలు నిద్రపోరాదు.
4. మధ్యాహ్నం 12 గంటలు లోపుగా పారాయణ ప్రారంభించాలి. ఉదయం నుండి ఉపవాసం చేయాలి.
5. పారాయణ చేసే రోజున మద్య, మాంసాదులు ముట్టరాదు.
6. ప్రతిసంవ్సరం గురు పూర్ణిమ రోజన పారాయణచేయవచ్చును.
7. ప్రతి మాసములో ఒక గురువారం నాడు గాని, ఏకాదశి తిథి యందు గాని పూర్ణిమ తిథి యందు పారాయణ చేయవచ్చును.
8. కనీసం సం॥లో ఒకసారి అయినా శ్రీ సాయిబాబా పుణ్యతిథి యందు యీ పారాయణ చేసిన చాలా అద్భుత ఫలితములు ఇచ్చును.
9. ప్రత్యేకముగా ఒక సంకల్పాన్ని సాధించదలచుకున్న వారు ప్రతి గురువారం 5 వారాలు వరుసగా పారాయణ చేయాలి.

(ఆటంకం కలిగిన యెడల ఆ వారము మినహాయించి తదుపరి వారము కొనసాగించ వచ్చును.)

## శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ విధులు

1. శ్రీసాయి ఫోటోగాని, శ్రీసాయి విగ్రహం వుంటే చాలా మంచిది.
2. తూర్పు దిక్కుగా (ఈశాన్యం వైపు) కూర్చుని పారాయణ చేసిన చాలా మంచిది.
3. పసుపు వస్త్రాలు ధరించి పారాయణ చేసిన చాలా శ్రేష్ఠము.
4. పారాయణ శ్రద్ధతో జాగ్రత్తగా చేయాలి.
5. పారాయణ కాగానే నైవేద్యం సమర్పించాలి.
6. పారాయణ కాగానే రూ. 11/- దక్షిణ తప్పక సమర్పించాలి.
7. శ్రీ సాయిని మీద ధ్యాసవుంచి చదవాలి. వేరే ఆలోచన చేయరాదు.

8. "అన్యధా శరణం నాస్తి" అను భావనతో చేసిన విశేష ఫలితములు వుండును.
9. సాయి,దత్త క్షేత్రముల ప్రయాణపు సామాగ్రిలో ఈ పుస్తకము తప్పనిసరిగా వుంచవలెను.
10. ఇతర ప్రయాణాలలో ఈ పుస్తకము తీసుకొని వెళ్ళవలెను.
11. ఎల్లవేళలా, ఈ గ్రంథమును మీవద్ద ఉంచుట మంచిది.



## శ్రీ సాయి సచ్చరిత్ర ఎన్నిమార్లు పారాయణ చేయాలి?

**ఫలితములు - నైవేద్యములు**

| | ఫలితములు | నైవేద్యం |
|---|---|---|
| 1. 1మారు | మానశ్శాంతి | టెంకాయ |
| 2. 3 మార్లు | భయాలు తొలగును | ద్రాక్షపండ్లు |
| 3. 5 మార్లు | కార్యసిద్ధి | దద్ధోజనం |
| 4. 11 మార్లు | సంతానప్రాప్తి | శెనగలు |
| 5. 14 మార్లు | విద్యాప్రాప్తి | శెనగలు |
| 6. 21 మార్లు | నవగ్రహదోష నివృత్తి (వివాహమునకు) | పులిహోర |
| 7. 27 మార్లు | ఆరోగ్యము కొరకు (వివాహమునకు) | గోధుమ హల్వా |
| 8. 54 మార్లు | ప్రత్యేక సంకల్పం కొరకు (ఋణపీడానివారణ) | ప్రతిగురువారం పొంగలి |
| 9. 108 మార్లు | శ్రీ గురు దర్శనము | పాలకోవా |
| 10. 7 మార్లు | కుజదోషనివృత్తి (సంతానం, వివాహం) | కందిపప్పుతో వంటకాలు |
| 11. 19 మార్లు | శనిదోషనివృత్తి (ఏలినాటి శనిమహర్దశ) | నువ్వుండలు, నువ్వు జీడీలు |
| 12. 18 మార్లు | సర్పదోష నివృత్తి | మినపగారెలు |
| 13. 9 మార్లు | ధనలాభము కొరకు | నేతితో పాయసం |

## మావద్ద లభించు శ్రీ సాయిబాబా - దత్తాత్రేయ గ్రంథములు

| | |
|---|---|
| శ్రీ సాయిసచ్చరిత్ర | 63-00 |
| సంపూర్ణ శ్రీ గురు చరిత్ర (దత్తాత్రేయ అవతార పరంపర) | 63-00 |
| బాలలబాబా శ్రీ సాయిచరితం | 6-00 |
| శ్రీ సాయిఆరాధన-షిర్డీవైభవం | 63-00 |
| శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర | 30-00 |
| శ్రీ గురుచరిత్ర | 30-00 |
| శ్రీ సాయిచరిత్ర (బైండు) ప్రయాణపు పారాయణ గ్రంథం | 29-00 |
| శ్రీ గురుచరిత్ర (బైండు) ప్రయాణపు పారాయణ గ్రంథం | 29-00 |
| శ్రీ సత్యదత్తవ్రతం దత్తాత్రేయ పూజాకల్పం, సహస్రంతో | 11-00 |
| శ్రీ అనఘాదేవీ వ్రతం | 11-00 |
| శ్రీ సాయిసచ్చరిత గానామృతం | 12-00 |
| శ్రీ గురుచరిత్ర గానామృతం | 32-00 |
| భక్తుల ప్రశ్నలకు బాబాజవాబులు | 18-00 |
| మనసులోని ప్రశ్నకు శ్రీ సాయిబాబాజవాబు | 18-00 |
| అక్షరక్రమములో శ్రీ సాయిసూక్తులు | 18-00 |
| శ్రీ సాయి అష్టోత్తరశతనామావళి మాహాత్మ్యం | 15-00 |
| శ్రీ సాయి పూజాకల్పం (సహస్రంతో) | 10-00 |
| శ్రీ సాయిభజనమాల | 10-00 |
| శ్రీ సాయి భజన్స్ | 10-00 |
| శ్రీ సాయిభక్తి గీతాలు | 10-00 |
| శ్రీ సాయిగానమాధురి | 10-00 |
| శిరిడిహారతులు భావంతో | 10-00 |
| ప్రతిగురువారం సాయినిత్యపూజ | 6-00 |
| "శ్రీసాయి"కోటి | 10-00 |
| ద్వారకామాయి భక్తిగీతాలు | 5-00 |
| సాయిబాబా సుమధుర సంకీర్తనారవళి (ప్రింటులో) | 15-00 |
| శ్రీ సాయిబాబా భక్తిమాల | 5-00 |
| శ్రీ సాయినాథస్తోత్రమంజరి | 5-00 |
| శ్రీ సాయివేయినామాలు | 3-00 |
| శ్రీ సాయి సహస్ర నామావళి (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి చాలీసా-సుప్రభాతం (పోకెట్) | 5-00 |
| శ్రీసాయినాధ చాలీసా (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి హారతులు (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి నిత్యపూజ (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి సూక్తులు (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి స్తవనమంజరి (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి నక్షత్రమాల (పోకెట్) | 5-00 |
| శ్రీ సాయి (హిందీ లిపిలో) ఆరతులు (పోకెట్) | 5-00 |
| శని సింగనాపూర్ క్షేత్రమాహాత్మ్యం (శాంతివిధానాలతో) | 25-00 |
| భక్తుల సందేహాలు బాబా సమాధానాలు | 25-00 |
| దాసగణుకృత సాయిచరిత్ర - స్తవనమంజిరి - తాత్పర్యంతో | 20-00 |
| బొమ్మలతో సంక్షిప్త శ్రీ గురుచరిత్ర | 30-00 |
| శ్రీ సాయి పూజావిధి | 20-00 |

ఏ గ్రంథములు కావలసిన **మోహన్ పబ్లికేషన్స్,**
రాజమండ్రి-1, ఫోన్ : 246 2565

...్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 1

## మంగళాచరణము (దేవ, ఋషి, మాహాత్మ్య గురు, వృద్ధ శ్రోతాదులకు వందనం)

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### గణపతి ప్రార్థన

ఓ గణనాథా! గజాననా, నేను నీకు సాష్టాంగ వందనం చేస్తున్నాను. దేవా, నువ్వు నీ బుద్ధి, సిద్ధి పత్నుల సహితంగా, నన్ను అనుగ్రహంతో చూడు. జయ, జయ మూషికవాహన! నేను చేపట్టిన ఈ మహత్కార్యం నిర్విఘ్నంగా పరిసమాప్తం కావాలని, శుభం జరగాలని ప్రార్థిస్తున్నాను. శ్రీసాయియే స్వయంగా గజాననుడు, గణపతి తన కథకు ఏర్పడే సర్వ విఘ్నాలను శ్రీసాయియే స్వయంగా తొలగిస్తాడు.

ఓ సర్వమంగళ మాంగళ్యా, లంబోదరా, గణరాయా, నువ్వు మరెవ్వరవో కాదు, స్వయంగా శ్రీసాయివే!



### సరస్వతీ ప్రార్థన

బ్రహ్మపత్ని అయిన సరస్వతీదేవికి నమస్కరిస్తున్నాను. అమ్మా! నా జిహ్వను నీ హంసగా చేసుకుని, నీ విద్యల చాతుర్యంతో దానిపై అధిరోహించు. హంసవాహినీ, శుభ్ర ధవళ వస్త్రధారిణీ, లలాటంలో కుంకుమను ధరించిన సరస్వతీ, బ్రహ్మవీణాపాణీ, అమ్మా! నన్ను అనుగ్రహించు తల్లీ! వాగ్దేవతా, జగన్మాత అయిన సరస్వతీ మాత ప్రసన్నం కాకపోతే, ఆ తల్లి కృపలేనిదే, నేనీ సాయి కథను వ్రాయగలనా? జగజ్జననీ, వేదమాతా, విద్యా వైభవగుణ సరిత అయిన సరస్వతీ మాత, ఈ సాయీ సమర్థ చరితామృతాన్ని నేను అందరిచేత త్రాగించేలా దీవించు! సాయియే స్వయంగా భగవతి సరస్వతియై, ఓంకార వీణను చేత ధరించి, తన చరిత్రను గానంచేస్తున్నాడేమో తానే భక్తుల ఉద్ధరణ కోసం పాడుతున్నాడేమో ననిపిస్తున్నది. బ్రహ్మ సృష్టి కర్త, విష్ణువు స్థితికర్త. శంకరుడు లయకర్త. ఈ త్రిమూర్తులకు నా నమస్కారాలు.

### సాయీ ప్రార్థన

స్వప్రకాశుడవైన సాయినాథా, నీవే మాకు గణాధీశుడవు, సావిత్రీశుడవు[1] (బ్రహ్మ), రమేశుడవు[2] (విష్ణువు, ఉమేశుడవు[3] (శంకరుడు). సాయినాథా, నీవే మా సద్గురుడవు, నీవే మమ్ములను భవసాగరాన్ని తరింప చేసే నావవు. నీ భక్తులమైన మేము ఈ నావలో ప్రయాణీకులము. నీవే మాకు మార్గదర్శనం కావాలి. మమ్ములను సురక్షితంగా తీరానికి చేర్చాలి. సాయినాథా, నీ పవిత్ర పాదాలే మాకు శరణాగతి స్థానం. మేము పూర్వజన్మల్లో చేసుకున్న సుకృతం కొద్దీ, నీ ఈ పాదపద్మాల చెంతకు చేరగల్గాము. లేకపోతే నిన్ను చేరటం అంత సులభమా?

### ఇతరుల ప్రార్థన

నారాయణ ఆదినాథుడుయే మా కులదైవం. ఆ మా కులదైవానికి నేనిప్పుడు నమస్కరిస్తున్నాను. నారాయణుడే సర్వభూత హృదయాల్లో అంతర్యామియై ఉంటాడు. సర్వప్రాణులనూ నియంత్రిస్తుంటాడు. తన కృపాకటాక్ష వీక్షణాలతో సంరక్షిస్తూంటాడు. ఆ నారాయణుని నుండే నేను ప్రేరణను పొందాను. భార్గవుడు, యజ్ఞ నిర్వహణ కోసం గౌడ దేశం (బెంగాల్) నుండి కొంకణి దేశానికి, ఒక మహామునిని తీసుకుని వచ్చాడు. ఆ మహామునే మా మూలపురుషుడు. ఆ మహామునికి నేను ప్రణామం చేస్తున్నాను. ఋగ్వేద శాఖ 'శాకల' పూర్వజుడు భారద్వాజుడు. మా గోత్రస్వామి, ఆద్యగౌడ ద్విజాతిని స్థాపించిన వాడు. ఆ ఋషిరాజుకు వందనం చేస్తున్నాను. బ్రాహ్మణులు, పరబ్రహ్మఅవతారాలు, భూదేవతలు. వారికి నా నమస్కారాలు. యాజ్ఞవల్క్య, భృగు పరాశర నారద మొదలైన యోగీశ్వరులందరికీ నా నమస్సుమాలు.

1. సావిత్రి = సరస్వతి = ఆమె భర్త బ్రహ్మ (ఈ ముగ్గురమ్మలు ఆదిశక్తి మూడు స్వరూపాలు.)
2. రమ = లక్ష్మీ = ఆమె భర్త విష్ణువు = క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి.
3. ఉమ = పార్వతి = ఆమె భర్త శంకరుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వేదవ్యాస, పారాశర, సనక, సనందన, సనత్సుజాత సనత్కుమారులు, శుకుడు, గురు యోగీంద్రులైన తొమ్మండ్రు మునులు[1] – వీరందరూ మహర్షులు. ఈ మహాత్ము లందరికీ నా వందనాలు. నివృత్తినాథుడు, జ్ఞానేశ్వరుడు, ముక్తాబాయి, సోపానుడు, ఏకనాథుడు, స్వామి జనార్ధనుడు, తుకారామ్, కన్హోబా, నరహరి మొదలైన మహాత్ములందరికీ నా నమస్కారాలు. ఈ మహాత్ములు అనేకమంది ఉన్నారు. మహానుభావులైన అందరికీ వందనాలు. వారి ఆశీస్సులకై ప్రార్థిస్తున్నాను.

శ్రీ సదాశివుడు, మా పితామహులు,వారికి వందనం చేస్తున్నాను. శివోపాసకుడైన మా తండ్రికి ఆదరంతో నమస్కరిస్తున్నాను. నన్ను కని, ఈ లోకంలోకి తెచ్చిన మా అమ్మను నేనెలా మరచిపోతాను? మా అమ్మకు పాదాభివందనం చేస్తు న్నాను. కాని మా అమ్మ నా బాల్యంలోనే దివంగతురాలైంది. నేనింకా అప్పటికి పసివాడినే. నన్ను మా మేనత్త పెంచి, పెద్ద చేసింది. ఆమె కడు భక్తురాలు. నా కోసం ఎంతో కష్టం సహించింది. నిరంతరం హరిస్మరణ చేసే ఆ పూజ్యురాలి చరణాలకు నా ప్రణామాలు. మా పెద్దన్నకు నా యందు సాటిలేని ప్రేమ-వాత్సల్యాలుండేవి. అతని ప్రేమకు బదులుగా నేను ఏమీ చేయలేను. కృతజ్ఞుడనై, వినమ్రంగా మా పెద్దన్న పాదాలకు వందనం చేస్తాను.

## వక్త-శ్రోత-రచయిత స్వగతం

శ్రోతల్లారా, మీ కందరికీ నా వినమ్ర నమస్కారాలు. మీరు ఏకాగ్ర చిత్తులై ఉండాలని ప్రార్థిస్తున్నాను. మీరు సావధానులుగా ఉండకపోతే, నా మనసు ఎలా సమాధాన పడుతుంది? శ్రోత ఎంతగా గుణజ్ఞుడు, చతురుడై ఉంటాడో, కథా శ్రవణంలో ఆత్రుతతో ఉంటాడో, అంతగా వక్త కూడా ఉత్సాహవంతుడై, ప్రసన్నుడై కథనం చేస్తాడు. శ్రోతలు అయిన మీరు సావధానులుగా లేకపోతే, ఇక ఈ కథనం చేసి లాభం ఏమిటీ? అందుకని నేను మీ కందరికీ సాష్టాంగ వందనం చేస్తున్నాను. మీరు ప్రసన్నచిత్తంతో ఈ కథను వినాలని ప్రార్థిస్తున్నాను. నాకు వ్యుత్పత్తి జ్ఞానం లేదు. నాకు గ్రంథ పరిజ్ఞానం లేదు. నేను సత్కథా శ్రవణం చేయలేదు. నా అవగుణాలు నాకు బాగా తెలుసు. నేను అనధికారిననే నాకు తెలుసు. గురువు ఆజ్ఞ ఇచ్చాడు కాబట్టి, గురువాక్పాలన కోసం, నేను శ్రీ సాయి చరిత్రను గ్రంథస్థం చేయటానికి పూనుకున్నాను. అంతే! మీ ముందు నేనెంతటివాడినీ? తృణం కంటే హీనం కదా! నా హృదయం ఈ నిజాన్ని నాకు చెబుతూనే ఉన్నది. అయినా, మీరంతా నన్ను అనుగ్రహించాలని, నాలోని లోపాలను విడిచిగుణాలను సహృదయంతో స్వీకరించాలని అంగీకరించాలని, మిమ్ములను వేడు కుంటున్నాను.

1. తొమ్మండ్రుమునులు – కవి, హరి, అంతరిక్ష, ప్రబుద్ధ, పిప్పలాయన, అవిర్హోత్ర, ద్రమిల, చమస, కరభజనులు



## సద్గురుశరణు-సాయి ప్రార్థన

ఇక మనం సద్గురువును స్మరించుకుందాం. అతని చరణాలను ప్రేమతో పూజించుదాం. మనం త్రికరణ యుక్తంగాను మనోవాక్కాయాలతో సద్గురువును శరణు పొందుదాం. సద్గురువు జ్ఞానస్రోతస్సు. మనకు బుద్ధి స్ఫురణ దాత. ఓం నమో సద్గురురాయ. చరాచర ప్రాణులన్నింటికీ ఆశ్రయమైన నీకు వందనము. ఓ దయామయా, ఈ విశ్వాన్ని శాశ్వతంగా నీవు మాత్రమే పరిపోషిస్తున్నావు. సద్గురువు మహాభ్రాంతికి అతీతంగా ఉంటాడు. ఆ భ్రాంతినే మాయ అని, అవ్యక్తం అనీ అంటారు. సద్గురువు మహిమను వర్ణించటంలో వేద-శాస్త్రాలు కూడా, మూగపోతాయి. యుక్తులు-తర్కాలు ఇక్కడ ఎంత మాత్రమూ పనికిరావు. ఓ సద్గురువర్యా! నీవు ఏ ఉపమానాలకూ అందవు. దేనిని నీకు ఉపమానంగా చెప్పినా, అది నీవే అయి ఉంటున్నావు కదా! ఏ వస్తువుపైన చూపు నిలిపినా, అది నీ స్వరూపమే అయి ఉన్నది కదా! సాయినాథా, నువ్వు అలాంటి వాడవు. కరుణాసాగరుడవు. సమర్థ సద్గురువువు. స్వసంవేద్యుడవు. సర్వాతీతుడవు. నువ్వు అనాదివి, అనంతుడవు. నీకు వందనము. గురువర్యా, నువ్వు సర్వోత్తముడవు. నిత్యానందుడవు, పూర్ణకాముడవు, స్వప్రకాశుడవు, మంగళధాముడవు, ఆత్మారాముడవు. నీకు అనేక ప్రణామాలు. నిన్ను స్తుతించటం సాధ్యం కాక వేద-వేదాంతాలు కూడ మౌనం వహించాయి. ఇక అల్పాతి అల్పజ్ఞుడనైన నేను నీ మహిమను ఎలా గ్రహించగలను? జయ జయ సద్గురురాయ, కరుణాసాగరా, జయ జయ గోదావరీ తీరవిహారా, జయ జయ బ్రహ్మేశరమావరా, జయ జయ దత్తావతారా, నీకు నమస్సుమాలు.

## సద్గురు ఉపాసన – సాయి ఉపాసన

సద్గురువు నుండే బ్రహ్మలోని బ్రహ్మత్వం ప్రాప్తిస్తుంది. సద్గురువు అనుగ్రహం వల్లనే అది తెలుస్తుంది. అనన్య శరణాగతితో పంచప్రాణాలను సద్గురువు పాదాలకు సమర్పించాలి. సద్గురువుకు తలవంచి అభివందనం చెయ్యాలి. నీ చేతులతో సద్గురువు పాదాలను సేవించు, నీ నయనాలతో సద్గురువు వదనాన్ని తిలకించు. నీ నాసికతో, సద్గురువు పాద తీర్థాన్ని ఆఘ్రాణించు. నీ చెవులతో నిరంతరం సాయి గుణాలను శ్రవణం చేయి. నీ మనస్సుతో సాయి మూర్తిని ధ్యానించు. నీ చిత్తంతో నిరంతరం సాయి చింతనచేయి. నీవు సంసారబంధం నుండి ముక్తిని పొందుతావు. సద్గురువుకు నీ తను-మన- ధన-సర్వస్వాన్ని సమర్పించు. నీ ఆయువునంతా గురుసేవలో వినియోగించు. గురునామం, గురు సహవాసం, గురుకృప, గురుచరణాల్లో భక్తి గురుమంత్రం, గురుగృహవాసం, ఇవన్నీ మహాప్రయాసతో గాని లభించవు. ఇవి అన్నీ ప్రచండ శక్తి గలవి. ఇవి భక్తులను వారికి తెలియకుండానే మోక్ష ద్వారం వైపుకు తీసుకుని వెళతాయి. అనన్య భక్తి గలవారు ఈ విషయాన్ని నిరూపించి ఉన్నారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## మీకందరికి ఒక విజ్ఞప్తి

మనకు చాలాదగ్గర వారిని చాలాక్లోజ్‌గా ఉండేవారిని ఏకవచనంతోనే సంభోదిస్తాం. చెల్లెలు ఏరా! ఒరే అని అన్నను అంటే స్వీకరించటంలేదా? మీరాభాయి, త్యాగయ్య, అన్నమయ్య, క్షేత్రయ్య మొదలైన భక్తులంతా భగవంతుడుని ఏకవచనంతోనే సంబోధించారు. అది మరువద్దు. భగవంతుణ్ని దూరంగా ఉంచటం, కనీసం సంబోధనతోకూడా భక్తునికి ఇష్టం ఉండదు. కాబట్టి భక్తులను ఏకవచనాన్ని మార్చాలంటే పుస్తకమంతా మార్చాలి. భగవంతుడు క్లోజ్ అయివుంటాడు. ప్రాణ స్నేహితుడు ప్రాణనాధుడు, ప్రాణంకన్న మిన్న. కాబట్టి ఖర్చులు భగవంతుని 'మీరు' 'తమరు' 'వారు' అంటూ బహువచనంతో ఎప్పుడూ సంబోధించారు.

భగవంతునికి భయపడేవారు, భగవంతునితో వ్యాపారం చేసేవారు మాత్రమే భగంతుణ్ని బాస్‌గా అధికారిగా మర్యాద పూర్వకంగా సంబోధిస్తారు. ఈ 'మర్యాద' లన్నీ కృత్రిమమైనవని మనకు తెలుసు. లోకంలో 'మర్యాద'పూర్వక సంబోధన కేవలం ఆ వ్యక్తితో స్వార్థప్రయోజనం నిమిత్తమయ్యే ఉంటుంది. నిజంగా హృదయంలో గౌరవం ఏమీ ఉండదు.

MOHANPUBLICATIONS.COM

శ్రీసాయి మనకు అందరికన్నా అత్యంత సమీపస్తుడు. ఎవన్నివదిలినా, అతన్ని ఖర్చులు వదలరు. అంతటి సన్నిహితుడి 'తమరు' 'మీరు' అనడం కొత్తగా ఉంటుంది. నిజానికి మనం భయపడటంలేదు. మనం ప్రేమిస్తున్నాం. మామూలు ప్రేమకాదు, ప్రగాఢంగా ప్రేమిస్తున్నాం. మనం సాయికి భక్తులమేకాని, కష్టమర్‌ముకాము. సాయి దుకాణాదారుడుగానీ, ఆఫీసర్‌గాని, అధికారిగానీకాదు. అతను మనము చాలా ప్రియమైనవాడు.

ప్రియమైన వారిని బహుమానించి సంబోధించటం కుదరదు. అలా సంబోధన చేస్తే ఆ 'ప్రేమ' మయి 'నటన' కనిపిస్తుంది. నిజమైన భక్తుడు భగవంతుణ్ని 'మీరు' అనడు సుమా! హనుమంతరావుగారి పుస్తకంలో కూడా 'అతడు' అన్న ఏకవచనం ప్రయోగంలో ఉంది. ఏ భక్తుల చరిత్రలు చూసినా భక్తుడు 'నువ్వు' అంటాడు తప్ప 'మీరు' అనడు భగవంతుణ్ణి అది అసహజం కాబట్టి నా రచనలో నా అనుమతి లేకుండా అవును 'వారు'గా మార్చవద్దు. 'ఆయన' అనండి. తప్పులేదు ఇకనైనా 'భక్తుని' ఆత్మీయతతో ఆయన్ని ఎప్రోచ్‌కండి.

గురు సాంగత్యం గంగాజలం లాంటిది. మన మలినాన్ని కడిగేసి, నిర్మలం చేస్తుంది. ఈ లోకంలో మనస్సు కన్నా చపలమైనది మరేం ఉంటుంది? ఇలాంటి చంచల మనసును కూడా గురువు హరిచరణాల్లో నిశ్చలం చేస్తాడు. మా వేద శాస్త్ర పురాణ పారాయణలు అన్నీ శ్రీ సద్గురువుకు పాదసేవనం. సద్గురువుకు పాదాభివందనం చేయటమే, మాకు యోగం, యాగం, తపస్సు, సాధనలన్నీ. శ్రీ



సద్గురు నామం మాకు పవిత్ర వేదం. 'సాయి సమర్థ' అనేది మాకు మంత్రం. అదే మాకు యంత్రం[1]. అదే మాకు తంత్రం.

## మన పరమార్థం

**సాయికి ప్రపత్తి చేసిన భక్తులకు 'బ్రహ్మమే సత్యం' అన్న అనుభూతి కలుగుతుంది. అదే సమయంలో 'జగత్తు మిధ్య' అన్న నిజం కూడా అవగత మవుతుంది. మనకు నిజంగా కావలసినది ఈ ఆనందస్థితే! చిత్తం ఇలాంటి ఆనంద స్థితిలో లీనమై పోతే, సదా సర్వదా ఈ స్థితిలోనే ఉంటే, సుఖం-శాంతి-సమాధానం అన్నీ ప్రాప్తిస్తాయి. ఇదే మనమందర పొందవలసిన పరమపురుషార్థం.**

## సాయి శరణాగతి

శ్రీసాయి ఇలాంటి ఆనంద ఖని, సముద్రంలా ఆయన పరిపూర్ణుడు. ఆయన భక్తులు సౌభాగ్యవంతులు. వారికి ఈ పరమానందాన్ని కోరవలసిన అవసరమే లేదు. శుద్ధబ్రహ్మ స్థితిలో, ప్రకృతి లేదు, పురుషుడూ లేదు. దివాకరుడు ప్రకాశిస్తున్నప్పుడు రాత్రి ఉంటుందా? దినముంటుందా? సాయిబాబా నిజంగా గుణాతీతుడు. మూలతః నిర్గుణుడు కాని, భక్త కళ్యాణం కోసం ఆపన సగుణుడయ్యాడు. నేనా విమలగుణుడైన సాయికి అనన్య శరణాగతుడ నౌతున్నాను. సాయి సమర్థుని శరణాగతి పొందినవారు, అనేక అనర్థాల నుండి బయట పడ్డారు. నేను కూడా ఇదే స్వార్థ ప్రయోజనం కోరి, సాయి పాదపద్మాలకు శిరసా నమస్కరిస్తున్నాను. తత్త్వ దృష్ట్యా సాయి ఏకం - కాని భక్తుల సుఖాన్ని అనుభవించటం కోసం ద్వైతాన్ని-రూపాన్ని స్వీకరిస్తాడు. భక్తులకు తనలీలలు ప్రదర్శిస్తాడు. అట్టి ప్రేమసాయికి నమస్కారం. సర్వజీవుల్లో చిత్కళా రూపంలో ఉంటాడు సాయి. సంవిత్ స్ఫురణ అధిష్ఠానం సాయి (బ్రహ్మతత్త్వానికి ఆధారం). జడచేతన జీవుల రూపంలో వ్యక్తమయ్యేది సాయియే. ఆ సాయికి ప్రేమ పూర్వకంగా నమస్కరిస్తున్నాను. గురురాయా, ఆనందమూర్తీ! నీవే నా పరమగతి. నీవు నాకు విశ్రాంతి. నువ్వు మాత్రమే ఆర్తుల దుఃఖాలను కడతేరుస్తావు.

## ప్రాణులకు వందనం

సర్వభూతాల్లో భగవంతుడే ఉంటాడనేది పరమసత్యం. కాబట్టి చివరగా నేను ఆ ప్రాణులన్నింటికీ నమస్కరిస్తున్నాను. నన్ను ఆ ప్రాణులన్నీ అనుగ్రహించమని వేడుకుంటున్నాను. సర్వప్రాణులకు నా నమస్కారాలు. విశ్వభర్త అయిన ఆ

1. యంత్రం : ఇవి విశిష్ట రేఖా చిత్రాలు. తంత్రంలో వీటి వర్ణనలుంటాయి. బిందువు-రేఖ-వర్తులంతో కూడి ఉంటాయి. యంత్రాలు, దేవీ దేవతల శక్తులకు ప్రతీకలంటారు. ధనాకర్షణ, జనాకర్షణ లాంటి యంత్రాలు అనేకం మనకున్నాయి. తంత్రం: తన్-విస్తరించుట, త్ర=విముక్తి, మనసు వికసించి ముక్తి చెందుట తంత్రం. మంత్రం : మననాత్ త్రాయతి ఇతిమంత్రః. ఈ ప్రాపంచిక బంధం నుండి తరించటానికి మనము చేయువారి రక్షణకై దోహదం చేసేది మంత్రం.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భగవంతునికి ఆనందం కలుగును గాక! అతను అంతర్గతంగాను, బాహ్యంగాను విశ్వంభరుడై ఉన్నాడు. అతను ఏకాత్ముడు, అభేద స్వరూపుడు. ఇక్కడితో ఈ నమస్కార పర్వం ముగుస్తుంది. ఈ నమస్కార ఆచరణను ప్రతీకార్యానికి ఆరంభంలోనూ, ముగింపులోనూ అనుష్ఠించాలి. ఇదే ఈ గ్రంథానికి మంగళా చరణం. ఇక నేను ఈ గ్రంథ ప్రయోజనాన్ని నివేదిస్తాను.

### సాయీ చింతనం

ఎంతో దయతో సాయి నన్ను అనుగ్రహించాడు. ఆ క్షణం నుండి నేను అహర్నిశలూ సాయీచింతనే చేస్తున్నాను. ఆ చింతన ఒక్కటే భవభయాన్ని నిర్మూలిస్తుంది. ఇతర మంత్రజపం నాకిక అవసరంలేదు. ఇతర తపస్సాధనలు నాకిక అక్కరలేదు. నేను సర్వకాల – సర్వావస్థల్లో సగుణ శుద్ధ స్వరూప సాయినే అవలోకిస్తున్నాను. సాయీ ముఖాన్ని దర్శిస్తున్న నాకు ఆకలి దప్పికలు అన్నీ విస్మరణమౌతున్నాయి. ఈ దర్శనానందం ముందు ఏ ఇతర విషయ సుఖం నిలుస్తుందీ? నాకు భవదుఃఖ విస్మృతి కల్గింది. బాబా నేత్రాలలోకి చూస్తూ, మనం మనల్ని మరిచి పోతాం. మనలో నుండి ప్రేమ ఉప్పొంగి, మనసు ఆనందసాగరంలో మునిగి పోతుంది. కర్మ–ధర్మ–శాస్త్ర–పురాణ–యోగ–యాగ–అనుష్ఠాన–తీర్థయాత్ర–తపస్సాధనలు అన్నీ నాకు సాయీచరణ సేవలోనే ఉన్నాయి. ఇలా నా పూర్వకృత సుకృతం కొద్దీ, నాకు సాయి పాదాల్లో శ్రద్ధాసక్తులు ఏర్పడ్డాయి. ఆ శ్రద్ధలో అనంత శక్తి దాగి ఉంది. ఆ శక్తిని నేనెలా వర్ణించగలను? ఆ శక్తినుండే సాయీ చరణాల్లో భక్తి–రక్తి ఏర్పడుతాయి. దాని వల్ల సంసారంలో ఉండగానే వైరాగ్యం కలుగుతుంది. ఆనందానుభూతి కలుగుతుంది.

### భక్తి లక్షణాలు-రకాలు

భక్తి నానా రకాలు. స్వస్వరూపాను సంధానం అనేది భక్తికి ప్రధాన లక్షణం. పూజాదుల ద్వారా భక్తి ప్రేమలను వ్యక్తం చేయటాన్ని **అర్చనాభక్తి** అంటారని వేదవ్యాస మహర్షి నిర్వచించారు. ప్రేమ–శ్రద్ధ–భక్తి– విశ్వాసాలతో దేవపూజ చేసినప్పుడు, అది **అర్చనాభక్తి** అవుతుంది. గర్గాచార్యుని ప్రకారం భగవంతుని గుణకీర్తనం చేయటమే భక్తి. అఖండ ఆత్మానుసంధానం, కథాకీర్తనం, విహితమైన ఆచరణ–ఇవి భక్తి లక్షణాలని శాండిల్య ముని నిర్వచించారు. మనసు కర్తృత్వ–భోక్తృత్వ భావాల నుండి రహితమైనప్పుడు, అది నిరహంకారం అవుతుంది. బ్రహ్మార్పణ మవుతుంది. అలా యోగం సిద్ధిస్తుంది.కర్మఫలాసక్తి లేకపోవటమే, నిష్కామ కర్మ. అదే కర్మయోగ రహస్యం. సర్వకర్మలను భగవంతునికి అర్పించాలి. క్షణం కూడా భగవంతుని విస్మరించకూడదు. ఇతర విషయచింతన వదలి, మనసును నిర్విణ్ణం (నివృత్తం–విరక్తం) చేసుకోవాలి. వీటినే భక్తి లక్షణాలుగా నారదమహర్షి పేర్కొన్నారు. ఇలా భక్తిని గూర్చి రకరకాల నిర్వచనాలున్నాయి. మనం మాత్రం ఈ భవసాగరాన్ని



తరించటానికి, కేవలం గురుకథనే నిరంతరం స్మరించుకుందాం. అనుభవ సిద్ధమైన – సందేహ రహితమైన ఈ కథలను ఒక గ్రంథంగా వ్రాయాలన్న సంకల్పం నాకు ఇలాంటి అనవసర వాక్యాలు రాయద్దు. ఇది హేమాడ్‌రాస్తున్న గ్రంథం. మీరు రచయితకాదు, గమనించండి.

### బాబా ప్రథమ దర్శనం – గోధుమలు విసరుట

ఒకసారి నేను శిరిడీ వెళ్లటం జరిగింది. బాబా దర్శనం కోసం నేను మశీదుకు వెళ్లాను. నేను వెళ్లేసరికి, బాబా తిరుగలితో గోధుమలను విసరుతున్నాడు. అది చూసి విస్మితుడనయ్యాను. ఈ సంఘటన సాయీచరిత్ర రచనకు దారితీసింది. ఉత్తమ శ్లోకుడైన అతని గుణగణాలను వర్ణిస్తుంటే అతని ప్రేమకథలను చెప్పుకుంటూ ఉంటే చిత్తం శుద్ధి చెందుతుంది. బుద్ధి వికసిస్తుంది. పుణ్యశ్లోకుడైన అతని గుణాలను కీర్తిస్తూ ఉంటే, అతని లీలలను, కథలను వింటూ ఉంటే, భగవంతుడు ప్రీతుడౌతాడు. క్లేశాలన్నీ నివారణ మౌతాయి. త్రితాపాలూ నశిస్తాయి. ఇక సావధానులై పై సంఘటనను వినండి. బాబా కరుణను, వాత్సల్యాన్ని చూసి మీరు ఆశ్చర్యపోతారు.

MOHANPUBLICATIONS.COM

ఒకరోజు ఉదయం, బాబా దంతధావనం–ముఖప్రక్షాళనం ముగించుకుని, తిరుగలి ముందు విసరటానికి కూర్చున్నాడు. ఒక చాట తీసుకున్నాడు. గోధుమలున్న సంచీ వద్దకు వెళ్లాడు. పిడికిళ్లతో గోధుమలను తీసుకుని చాటలో వేసుకున్నాడు. ఒక ఖాళీ సంచీ నేలపై పరిచాడు. దానిపై తిరుగలి పెట్టాడు. విసురు కర్రను, దాని రంధ్రంలో పెట్టి, కొట్టి, గట్టిగా కదలకుండా బిగించాడు. తర్వాత తన కఫినీ చేతులను పైకి ముడుచుకున్నాడు. కాళ్లు రెండూ బార్లా చాపి, తిరుగలిని విసరటానికి సిద్ధ మయ్యాడు. అది చూసి, “బాబాకు ఈ పిచ్చేమిటి? గోధుమలు ఎందుకు విసురుతున్నాడు?’ అని ఆశ్చర్యపోయాను.నా కసలేమీ అర్థం కాలేదు. “అపరిగ్రహుడు – ఆకించనుడు అయిన ఈ బాబాకు ప్రాపంచిక చింతన ఎందుకో?” అని విస్తుపోయాను.

బాబా తిరుగలి గుంజ పట్టుకుని త్రిప్పసాగాడు. తలవంచుకుని గోధుమలు ఎడమచేత్తో వేస్తూ, వేగంగా త్రిప్పుతున్నాడు. నిజానికి బాబా గోధుమలను పిండిచేస్తున్నట్లుగా లేదు, మనుషుల్లోని ద్వేష వైరాలనే పిండి చేస్తున్నాడేమో ననిపించింది. జనులంతా విభ్రాంతులై చూస్తున్నారు ఈ తతంగాన్ని. కాని “ఏం చేస్తున్నావు బాబా?” అని అడగటానికి ఏ ఒక్కరికీ ధైర్యం చాలదు. ఈ కబురు ఊరంతా వ్యాపించింది. స్త్రీ పురుషులు పరుగుల మీద వచ్చి అక్కడ గుమిగూడారు. వారిలో నలుగురు స్త్రీలు మశీదుపైకి పరిగెత్తారు. బాబా చేతిని బలవంతంగా తీసివేసి, తిరుగలి గుంజను తాము పట్టుకున్నారు. వారి దురుసు చేష్ట చూసి, బాబా వారితో పోట్లాడసాగాడు. తిట్టసాగాడు. కాని ఆ స్త్రీలు అవేమీ పట్టించుకోలేదు. తామే తిరగలిని త్రిప్పుతూ పిండి విసరసాగారు. అలా విసురుతూ విసురుతూ వారు బాబా లీలలను–మహిమలను పాడసాగారు. ఆ స్త్రీల ప్రేమాను రాగాలను చూసి,

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బాబా కోపం చల్లారింది. సంతోషంగా, మృదువుగా మందహాసం చేస్తూ ఉండిపోయాడు.

గోధుమలన్నింటినీ పిండి చేశారు. నాలుగు శేర్ల పిండి తయారైంది. అప్పుడు, ఆ స్త్రీల మనసుల్లో అనేక ఆలోచనలు తిరగసాగాయి. "బాబా గోధుమ రొట్టెలు చేసుకోడుకదా! బాబా భిక్షా వృత్తితో జీవిస్తాడు కదా. మరి ఇంత పిండి బాబా కెందుకూ? ఏం చేసుకుంటాడు?" అంటూ ఆ స్త్రీలు లోలోపలే తర్కించుకోసాగారు. "బాబాకు పెండ్లామా, బిడ్డలా? ఏకాకీ, ఇల్లూ వాకిలీ సంసారం లేనివాడు. మరి ఇంత పిండి బాబాకు ఏమవసరం?" అనుకున్నారు. "బాబాకు మన యందు ఎంతో దయ! ఈ లీలా అంతా మన కోసమే. చూస్తూ ఉండండి. ఈ పిండినంతా బాబా మనకే ఇచ్చివేస్తాడు" అన్నది ఒకావిడ. "ఇక బాబా ఈ పిండిని నాలుగు భాగాలు చేస్తాడు. ఒక్కొక్కటి మన నలుగురికీ పంచిపెడతాడు" అని వారు కలలు కనసాగారు. బాబాకు మాత్రమే తెలుసు. బాబా లీలలు. ఆ లీలల అంతరార్థం మరెవ్వరూ తెలుసుకోలేరు. కాని ఆ స్త్రీల ఆశ, బాబాను దోచుకోవటానికే సిద్ధమైంది. పిండిని తమ చేటల్లో నింపుకున్నారు ఆ స్త్రీలు. ఆ పిండిని తమ ఇండ్లకు తీసుకు వెళ్లటానికి సిద్ధమయ్యారు. బాబా వారి చేష్టలన్నీ చూస్తున్నాడు. చూస్తూ మౌనంగా ఉన్నాడు. ఒక్క మాట కూడా అనలేదు. అయితే వారు పిండిని నాలుగు భాగాలు చేస్తున్నప్పుడు మాత్రం, ఇక బాబా ఊరుకోలేదు. "మీకు బుద్ధీ, జ్ఞానం ఏమైనా ఉందా? ఈ పిండిని ఎక్కడికి తీసుకు వెళ్తున్నారు? ఇదేమైనా మీ అబ్బసొమ్మా? చెప్పకుండా తీసుకు వెళ్తున్నారేం? ఊరి పొలిమేరల్లోకి వెళ్లండి. అక్కడున్న వాగు తీరంలో ఈ పిండిని చల్లండి. అన్నీ వట్టి పుణ్యానికే కావాలేం? అబ్బో, అబ్బో, నన్ను దోచు కోవటానికి ఎలా పరుగు పరుగున వచ్చారో చూడండి?! ఏం? నేను మీకేమైనా గోధుమలు బాకీ ఉన్నానా? ఈ పిండిని తీసుకెళ్తామంటారేం?" అన్నాడు బాబా. ఆ మాటలు విని ఆ స్త్రీలు కంగారు పడిపోయారు. తమలోని ఆశకు సిగ్గుతో తలవంచుకున్నారు. తమలో తామే గుసగుసలాడుకున్నారు. తర్వాత బాబా చెప్పినట్లు చేయటానికి సిద్ధమయ్యారు. పిండిని తీసుకుని గ్రామ పొలిమేరల వైపు వెళ్లారు. మొదట్లో బాబా మనసులో ఏముందో ఎవరికీ తెలియలేదు. అతని పనుల వెనకాల ఉన్న కారణమేమిటో వారి కసలు అర్థం కాలేదు. ఓపికగా నిరీక్షిస్తూ ఉండిపోయారు. అప్పుడు బాబా అద్భుతలీల వారికి అవగతమైంది. తర్వాత నేను గ్రామవాసులను, "బాబా అలా ఎందుకు చేశాడు?" అనడిగాను. బాబా అలా చేసి, గ్రామం నుండి రోగాన్ని తరిమి వేశాడని వారు చెప్పారు.

బాబా గోధుమలను పిండి చేయలేదు. గోధుమల రూపంలో కలరా వ్యాధిని విసిరాడు. గ్రామంలో కలరా వ్యాధి వ్యాపించింది. బాబా ఈ పిండిని వాగు వెంట చల్లించి, ఆ వ్యాధిని నిరోధించాడు. పిండిని చల్లిన తర్వాత, వ్యాధి తగ్గు ముఖం పట్టింది. గ్రామస్థుల భయాందోళనలు తగ్గాయి. బాబా శక్తి సామర్థ్యాలు ఇలాంటివి



సుమా! కలరా వ్యాధి గ్రామాన్ని తుడిచిపెట్టడానికి పూనుకొంది. దాన్ని నివారించటానికి బాబా ఈ అద్భుతమైన చికిత్సను చేశాడు. ఆ వ్యాధి పూర్తిగా తగ్గిపోయింది. గ్రామం మరల సుఖశాంతులతో ఊపిరి పీల్చుకుంది. బాబా తిరుగలి ముందు కూర్చుని పిండి విసరటం, అనే దృశ్యం నా మనోఫలకంపై ముద్రించుకు పోయింది. దీని గురించి నేను ఒక పుస్తకం రాస్తే బాగుంటుందని అప్పుడు నా కనిపించింది. హేమాడ్ శ్రీసాయి చరణాల్లో శరణు వేడుకుంటున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనుదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
"మంగళాచరణం"
అనే మొదటి అధ్యాయం 1 (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

...వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 2

## గ్రంథ ప్రయోజనం - 'హేమాడ్‌పంత్' నామకరణం

శ్రీ హేమాడ్‌పంత్ రాయని దాన్ని మనం రాసే హక్కులేదు.
ఇది మన రచనకాదు అని గమనించాలి.

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### బాబా లీలలు - కథలు

ఈ గ్రంథ ప్రయోజనం గురించి ఈ అధ్యాయంలో చెప్పుకుందాం. బాబా లీలలు ధన్యత కలిగిస్తాయి. ఈ లీలలు భక్తులకు బోధనామార్గం అవుతాయి. వారి పాపాలన్నీ ఉపశమిస్తాయి. అందుకే పవిత్రం-శ్రేయస్కరం అయిన శ్రీసాయి బాబా చరిత్రను రచించ నడుం కట్టాను. ఈ కథలు ఇహంలోనూ పరంలోనూ సుఖశాంతులనిస్తాయి. సాధువుల చరిత్రలు సన్మార్గ దర్శకాలు.

ఓ సాయీ, నేను నీ నిజతత్త్వాన్ని ఎలా తెలుసుకోగలనూ? సాధువుగా రూపాంతరం చెందిన వారికే, సాధు మహాత్ములు సంపూర్ణంగా అర్థం అవుతారు.



బాబా చెప్పిన కథలు రకరకాలుగా ఉన్నాయి. కొన్ని వ్యావహారిక ఉపదేశకాత్మకాలు. కొన్ని అందరి సామాన్య అనుభవాలకు సంబంధించినవి. కొన్ని బాబా దివ్య కర్మలను వివరించేవి.

బాబాను ప్రత్యక్షంగా దర్శించని వారెంతో మంది ఉన్నారు. వారు ఈ కథలను వింటే, మానసికంగా బాబాను దర్శిస్తారు. నిజంగా అదృష్టవంతుడైన భక్తుడు ఈ కథలను చదవాలని అభిలషిస్తాడు. ఈ కథలను చదివితే అతనికి పరమానందం-ఆంతరిక సమాధానం లభిస్తాయి.

### సాయి కథాయజ్ఞం

నాకు షష్టిపూర్తి అయిపోయింది. ఇతరత్రా నా మనోదేహబుద్ధి శక్తులను వెచ్చించటం కన్నా, అర్థరహితం-పనికి రాని దాని యందు నా ప్రయత్నాలను వ్యర్థం చేసే దానికన్నా, శ్రీసాయి సేవార్థం, వినియోగించటంలో ఎంతో శ్రేయస్సుంటుంది కదా! తద్వారా ఎంతో కొంత ఆధ్యాత్మిక వికాసం జరుగుతుంది కదా! అందుకే ఈ 'యజ్ఞం' చేయదలచుకున్నాను. అదే నిరంతర ధ్యానంగా మారుతుంది. తద్వారా నా మనసుకు శాంతి-సౌఖ్యాలు లభిస్తాయి. స్వానుభవంపై ఆధారపడి, బాబా అనేక విషయాలు చెప్పేవాడు. మనం ఈ కథల నన్నింటినీ, సగౌరవంగా మన శ్రవణేంద్రియంలో సంగ్రహం చేసి పెట్టుకుందాం. ఈ బాబా లీలలను మరల మరల మనసులో స్మరించుకుందాం.

### రచనకు బాబా అనుమతి

బాబా కథలను గ్రంథస్థం చేయాలన్న నా ఆశయాన్ని మాధవరావుకు చెప్పాను. "బాబా, ఇదిగో ఈ అన్నాసాహెబ్ నీ జీవితచరిత్ర వ్రాయాలనుకుంటున్నాడు. మరి దీనికి నీ అనుమతి కావాలి కదా! అప్పుడు బాబాగారు 'నేనో ఫకీర్ను, భిక్ష గాడిని-ఇలాంటి నా గురించి రాసేదేముంటుంది? అని మాత్రం, బాబా నువ్వు అడ్డు చెప్పవద్దు. నువ్వు తప్పక అనుమతిని ఇవ్వాలి. నీ అనుగ్రహమే గనుక లేకపోతే, ఎలాంటి రచన కూడా సరళంగా కొనసాగదు" అని మాధవరావు బాబాకు చెప్పాడు.

### సాయి ఉపదేశం

బాబా ప్రేమతో అనుమతి నిచ్చాడు. దీవించాడు. "ప్రామాణికమైన కథలను-అనుభవాలను, సంభాషణలను-ఉపదేశాలను మొదలైన వాటినన్నింటినీ సంకలనం చేయి. నువ్వు కేవలం నిమిత్తమాత్రుడవు. నా కథను నేనే వ్రాయించుకుంటాను. నువ్వు నీ అహంకారాన్ని త్యాగం చేసిరాయి. అహంకార రహితులై వర్తించే, వారికి నా పూర్తి సహకారం లభిస్తుంది. నీలో అహం మమతలు సంపూర్ణంగా తొలగిపోవాలి. వాటి మచ్చలు కూడా ఉండకూడదు. అప్పుడే నేను నీలో నివసిస్తాను. నువ్వు శ్రవణం, మననం చేస్తూ, రచన ప్రారంభించు. నన్నే కర్తగా భావించి కార్యానికి పూనుకో" అన్నాడు.

MOHANPUBLICATIONS.COM
మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## సాయి కథల ఫలం

"నా కథలను శ్రవణం కీర్తనం కథనం, మననం, ధ్యానం చేస్తే, నా యడల భక్తి-ప్రేమలు ఏర్పడతాయి. అవి వారి అజ్ఞానాన్ని తక్షణమే నిర్మూలిస్తాయి. శ్రద్ధ-భక్తి ఎక్కడుంటాయో, నేనక్కడ సదా బంధీనై ఉంటాను. ఇవి మాత్రం లేకపోతే, నేను అలాంటి వారికి, ఎప్పటికీ అందకుండానే పోతాను. నా కథలను సద్భావంతో వినాలి. నిష్ఠతో వినాలి. అప్పుడు భక్తుల చిత్తాల్లో భక్తి ఉదయిస్తుంది. ఆత్మానుభూతి కలుగుతుంది. ఆత్మానందం ఏర్పడుతుంది. ఇంతకన్నా మనిషికి మరేం కావాలి?" అని చెప్పాడు బాబా.

## హేమాడ్ నామకరణం

ముందుగా నాకు 'హేమాడ్' అన్న బిరుదు (పేరు) ఎలా వచ్చిందో, తెలియ జేస్తాను. ఈ రచయిత మొదట్లో అల్లరివాడుగా-వాచాలుడుగా ఉండేవాడు. ఇతరులను నిందించటం, అవహేళన చేయటం ఇతని స్వభావంగా ఉండేది. ఇతనికి ఎలాంటి జ్ఞాన విజ్ఞానాలు ఉండేవి కావు. సద్గురువు మహిమగాని-గొప్పదనం గాని-ప్రాముఖ్యత గాని ఇతనికి తెలియదు. కుబుద్ధి-కుతర్కానికి ఇతను ప్రతిరూపమై ఉండేవాడు. తనకున్న తెలివితేటలను చూసుకుని గర్వించేవాడు. వాద వివాదాల్లో అనవసరంగా తల దూర్చేవాడు.

MOHANPUBLICATIONS.COM

కాకాసాహెబ్ నన్ను శిరిడీకి రమ్మని ఒకటే పోరుపెట్టేవాడు. అతని ఒత్తిడి భరించలేక శిరిడీకి వెళ్లటానికి ఒప్పుకున్నాను. కాని బయలు దేరే సమయానికి, హఠాత్తుగా నిర్ణయం తారుమారయింది. నాకు ఒక ప్రాణస్నేహితుడున్నాడు. అతను గురుదీక్షపొంది గురుపుత్రుడయ్యాడు. అతను కుటుంబంతో పాటు లోణావాలలో ఉండేవాడు. అతని ఏకైక కుమారునికి తీవ్రమైన జబ్బు చేసింది. చేయవలసిన చికిత్సలన్నీ చేయించారు.గురువు కూడా వచ్చి, పిల్లవాని ప్రక్కన కూర్చున్నాడు. కాని ఎన్ని చేసినా ఏమీ లాభం లేకుండా పోయింది. ఆ గురువు కూడా ప్రక్కన కూర్చున్నాడు. కాని ఏమీ చేయలేకపోయాడు. ఆ అబ్బాయి చనిపోయాడు.

## గురువుపై అపనమ్మకం

మానవ జీవితం విచిత్రాతి విచిత్రమైనది. ఎవరు కొడుకూ? ఎవరు భార్యా? అంతా కర్మతంత్రమే. కర్మానుసారమే అన్నీ జరుగుతుంటాయి. మన ప్రారబ్ధ కర్మను అనుభవించకతప్పదు. నాకా విషాద వార్త తెలిసింది. దానితో, నా మనసు వికలం చెందింది. గురువు వల్ల జరిగే ప్రయోజనం ఇంతేనా? గురువు కూడా అతని కొడుకును రక్షించలేకపోయాడే? ప్రారబ్ధం చాలా బలమైనది. ఆ సంఘటన నా మనసును బలహీనం చేసి వేసింది. సాయి దర్శన కాంక్షను నష్టం చేసింది. నేను శిరిడీ వెళ్ళకుండా ఆపివేసింది. అసలు శిరిడీకి ఎందుకు వెళ్లాలీ? ప్రారబ్ధం ముందు గురువేం చేయగలడు? ప్రారబ్ధానుసారం ఏది ఎలా జరగాలో అది అలా జరిగి తీరుతుంది. అలాంటప్పుడు ఇక గురువు అవసరం ఏముందీ? - ఇలాంటి ఆలోచనల



మూలంగా శిరిడీ వెళ్లటం మానుకున్నాను. ప్రారబ్ధానుసారం ఏది సంభవించినా దానిని మనం అనుభవిద్దాం. అది సుఖకరం అయినా, దుఃఖకరం అయినా సరే. ప్రారబ్ధ కర్మను తొలగించ లేనప్పుడు, ఇక గురువు అవసరమేముందీ? అని నిర్ణయించుకొన్నాను.

మనిషికి అతను పూర్వజన్మల్లో సంపాదించుకున్న సంస్కారాలను బట్టి, సంఘటనలు ఎదురౌతాయి. అవి అతనికి ఇష్టం లేకున్నా, అతనా సంఘటనల ప్రకారం జీవించక తప్పదు. ప్రారబ్ధకర్మను ఎవరూ-ఏదీ తప్పించలేరు. ఈ ప్రారబ్ధమే చివరికి నన్ను శిరిడీకి లాక్కెళ్లింది. నానాసాహెబ్ చాందోర్కర్ ప్రాంతాధికారి. అతను సబ్-డివిజనల్ ఆఫీసర్ "అతను సాయి మహారాజ్ దర్శనం కోసం నువ్వెప్పుడు వెళుతున్నావ్?" అని అడిగాడు.

## రచయిత శిరిడీని చేరుట

నేను నా మనసులో ఉన్న విషయాన్ని స్పష్టంగా చెప్పేశాను. నా ప్రాణమిత్రుని కొడుకు మరణం, గురువు ప్రయోజన రాహిత్యం, నా నిర్ణయం అన్నీ చెప్పేశాను. అంతా విని నానా నన్ను సానుభూతి పూర్వకంగా చూశాడు. ప్రేమతో ఆత్మీయభావంతో నాకో మంచి సలహా ఇచ్చాడు. అతని సలహా విన్న తర్వాత శిరిడీ వెళ్లటానికి నా మనసు సంతోషంగా అంగీకరించింది. నేను శిరిడీకి బయలు దేరాను. సాయంకాలపు మెయిల్ దాదర్లో ఆగుతుందని అనుకున్నాను. అందుకే దాదర్ వరకూ టికెట్ కొన్నాను. రైలు రాగానే ఎక్కేశాను. అంతలో ఒక ముస్లీం కూడా (బాబాయే!) వేగంగా నా కంపార్ట్మెంటు (బోగి)లోకి ఎక్కేశాడు. ఆ ముస్లీం నన్ను "ఎక్కడికి వెళుతున్నావ్?" అనడిగాడు. "నేను" దాదర్ వెళ్లాలి. అక్కడి నుండి మన్మాడ్ రైలు పట్టుకోవాలి" అని చెప్పాను అది విని అతను వెంటనే హెచ్చరించాడు. "దాదర్లో దిగకు. ఈ మెయిల్ అక్కడ ఆగదు. విక్టోరియా టర్మినస్కు నేరుగా వెళ్లు" అని సలహా ఇచ్చాడు.

సరి అయిన సమయానికి అతను వచ్చి, ఇలా హెచ్చరించకపోతే, నేను దాదర్లో రైలును పట్టుకోలేక పోయేవాడిని. అప్పుడిక అదివరకే చంచలంగా ఉన్న మనస్సు, ఇంకా ఎన్నెన్ని వెర్రిమొర్రి ఆలోచనలు చేసేదో! మరునాడు ఉదయం 9-10 గంటల ప్రాంతంలో నేను శిరిడీకి చేరుకున్నాను. బాపుసాహెబ్ దీక్షిత్ నా కోసం ఎదురు చూస్తూ ఉన్నాడక్కడ. ఈ సంఘటన 1910వ సంవత్సరంలో జరిగింది. అప్పుడు యాత్రికులకు సాఠేవాడాలోనే వసతి సౌకర్యం ఉండేది. నేను టాంగా నుండి దిగీ దిగగానే, నా మనసు బాబా దర్శనం కోసం ఉరుకులెత్తింది. ఆ క్షణంలో తాత్యాసాహెబ్ నూల్కర్ అప్పుడే మశీదు నుండి అక్కడికి తిరిగి వచ్చాడు. అతను బాబాకు గొప్ప ప్రియమైన ఆత్మీయ భక్తుడు. నన్ను చూసి అతను "త్వరగా వెళ్లు. బాబా దర్శనం చేసుకో" అని తొందర పెట్టాడు. "బాబా భక్తులతో కలిసి వాడా మూలలోకి వచ్చేశాడు. నువ్వెలా ఉన్నావో అలా ఉన్న ఫళానా వెళ్లు. దర్శనం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చేసుకో. బాబా ఇటునుండి లెండికి వెళ్లిపోతాడు మరి! తర్వాత స్నానం చేసుకుని తయారుగా ఉండు. అప్పటికీ బాబా మశీదుకు తిరిగి వస్తాడు. అప్పుడు నువ్వు తీరికగా వెళ్లి మశీదులో మరల ఒక్కసారి బాబా దర్శనం చేసుకోవచ్చు. ఇప్పటికైతే, ముందు వెళ్లి బాబాను చూడు" అని హెచ్చరించాడు.

## రచయితకు సాయి దర్శనం

అది విని నేను బాబా ఉన్న చోటికి పరిగెత్తుకుని వెళ్లాను. బాబా పాదాల నంటి నమస్కరించాను. ఆ క్షణంలో నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## నిజమైన బంధువులు

వారి ఋణం అపారమైనది. నేను వారి పాదాల యందు లితమస్తకుడిని అవుతున్నాను. సాయి దర్శనంతో నేను అనుగ్రహీతుడనయ్యాను. నా మనసులోని సంశయా లన్నీ సమసిపోయాయి.

## సాయి దర్శన మహిమ

సాయి దర్శన మొక్కటే చాలు, మనిషిని అది సంపూర్ణంగా మార్చి వేస్తుంది. ఇంద్రియ విషయ విరక్తి క్రమంగా పెరుగుతుంది. సాయి, ఆచార్యుడు, మహాయోగి, పరమహంస. సాధువులందరిలో అత్యంత వరిష్ఠ సాధువు. సాయి సర్వ పాప హర్త. సర్వ దుఃఖనాశకుడు. సర్వక్లేశ నివారకుడు. ఇలాంటి సాయి దర్శనం–సత్సాంగత్యం – నన్ను పరమ పావనం చేశాయి. మన దృష్టి ఒక్కసారి సాయితో నిండి పోతే, మనకీ లోకమంతా సాయి మయంగానే గోచరిస్తుంది.

## గురువు అవసరమా?

నేను శిరిడీకి వచ్చిన ఆ మొదటిరోజే, నాకూ బాలాసాహెబ్ భాటేకు మధ్య ఒక వాదం బయలుదేరింది. సాధకునికి గురువు అవసరమా? కాదా? అని. ఒక వ్యక్తి తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఎందుకు త్యాగం చేయాలీ? స్వచ్ఛందంగా మరొకరికి ఎందుకు లొంగిపోవాలి? పరతంత్రుడు ఎందుకు కావాలీ? స్వధర్మ నిర్వహణలో శక్తిసామర్థ్యాలున్నప్పుడు ఇక గురువు అవసరమెందుకూ? ప్రతీ వ్యక్తీ చివరికి తన ప్రయత్నం తాను చేసుకోవలసిందే. అలా స్వప్రయత్నం చేయకపోతే గురువు మాత్రం ఏం చేయగలడు? తన చేతులను కాళ్లను తానే చాపుకోవాలి. అలా కాక, తన వ్రేలిని సైతం కదిలించలేని వానికి ఎవరు మాత్రం ఎలాంటి సహాయం చేయగలరు? నేను ఈ చిన్న అంశాన్ని అతని ముందు పెట్టాను. నన్ను వ్యతిరేకించే వారు నా అంశానికి పూర్తి విరుద్ధమైన తర్కాన్ని చేపట్టారు. ఇరువైపులా వాద వివాదాలు బలంగానే కొనసాగాయి. అలా ఈ 'వాదం' మరింత పెద్దదయింది. నా ప్రతివాదులు, "ఒక విద్వాంసుడు ఎంతగా సర్వశాస్త్ర పండితుడైనా సరే, గురువనుగ్రహం లేకపోతే, అతనికి ముక్తి అసంభవం. అతను పుస్తకాలకే బంధీ అయిపోతాడు" అని వాదించాడు.



## ప్రారబ్ధం-పురుష ప్రయత్నం

అలా ఒక తీవ్ర వాదం చెలరేగింది. ప్రారబ్ధమా పురుష ప్రయత్నమా? దైవమా–స్వేచ్ఛయా? ఏది గొప్పదీ? అన్న వివాదం తీవ్రమైంది. ప్రారబ్ధమే–దైవమే గొప్పదంటావా?–అయితే అప్పుడేమౌతుందీ? అని నేనడిగాను. "మనకు ఏది ఎలా జరగాలో, అదలా జరిగే తీరుతుంది. దానిని ఎవరూ తప్పించలేరు. ప్రారబ్ధాన్ని అనుభవించక తప్పదు. అహంకారులంతా తలలు వంచుకోక తప్పదు" అని నా ప్రతివాదులు జవాబిచ్చారు. "విధికి విరుద్ధంగా ఎవరు జీవించగలరు? ఎవరు కర్మలు చేయగలరు? నువ్వో పని చేస్తావు. కాని ఫలితం వేరుగా ఉంటుంది. నీ బుద్ధి చాతుర్యాల నన్నింటినీ ప్రక్కన పెట్టేయి" అన్నారు వారు. కాని నా లోని అహంకారం, అంత సులువుగా ఓటమిని అంగీకరించలేకపోయింది. "సరే, ఇలా అని ఎలా చెప్పగలవు? పురుష ప్రయత్నమే అత్యంత శక్తివంతమైనది కదా! పురుష ప్రయత్నంచేయకుండా, ఓ మూల కూర్చున్న వానికి, విధి మాత్రం ఎలాంటి సహాయం చేయగలదూ? స్వప్రయత్నం ద్వారానే తనను తాను ఉద్ధరించు కోవాలని స్మృతులు చెబుతున్నాయి. స్వప్రయత్నం లేకుండా ఈ భవసాగరాన్ని సుఖంగా ఎవరు కూడా తరించలేరు. ఈ లోకంలో ఎవరి శ్రేయస్సును వారే సాధించుకోవాలీ. అలాంటప్పుడు ఇక గురువుల వెంట పరుగులు పెట్టటం దేనికీ? ఒక్క గురువు మాత్రం ఉంటే సరిపోతుందా? స్వప్రయత్నం అసలు అక్కర లేదా?" అని నేను వాదించాను. "యుక్తాయుక్త వివేకంలేని మూర్ఖునికి, గురువు మాత్రం ఎలాంటి సిద్ధిని–ఇవ్వగలడూ? ఈ వివేకమే కదా ఏదైనా సిద్ధిని లేదా ఆత్మశుద్ధిని సాధించటానికి సాధనం?" అని నేను వారి వాదాన్ని ఖండించాను.

## రచయితను బాబా హేమాడ్‌పంత్ అనటం

మా వాద వివాదాలు చివరికి ఎటూ తేల లేదు. మేము ఏ తీర్మానానికి రాలేకపోయాం. ఈ వాదం మూలంగా మాకేం ఫలితం కలగలేదు. పోతే నేను మనశ్శాంతిని కోల్పోయాను. తర్వాత అందరితో పాటు మేము కూడా మశీదుకు వెళ్లాం. అప్పుడు బాబా కాకా సాహెబును ఏదో అడిగాడు. "ఔనూ, వాడాలో ఏం జరుగుతోందీ? ఆ వాదోపవాదాలు దేనికోసం? మరి ఈ 'హేమాడ్ పంత్' అంటున్న దేమిటీ?" అని అడిగాడు. అలా అడుగుతూ బాబా నా వైపు సూటిగా చూశాడు. వాడాకు, మశీదుకు చాలినంత దూరం ఉంది. మరి, బాబాకు మా వాదోపవాదాల విషయం ఎలాతెలిసిందీ? నేను పరమాశ్చర్యంలో మునిగి పోయాను. అంతేకాదు, బాబా అన్న మాటలు నా హృదయాన్ని సూటిగా వాడిగా గ్రుచ్చుకున్నాయి. నా తల సిగ్గుతో వంగిపోయింది. మొదటి దర్శనంలోనే నేను ఇలా అపసవ్యంగా ప్రవర్తించా నేమిటీ? అన్న బాధ కల్గింది. బాబా నన్ను 'హేమాడ్ పంత్' అని పిలిచాడు. ఆ ఉదయం నేను చేసినతీవ్రవాదం ఫలితమే నాకీ పేరు రావటానికికారణం అని అనుకున్నాను. ఈ సంఘటనే బాబాకు 'హేమాడ్'ను జ్ఞాపకం తెచ్చిందని మనసులో గ్రహించాను.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## హేమాద్రిపంత్ – హేమాడ్‌పంత్

దేవగిరికి చెందిన యాదవ రాజులు గొప్పవారు. వారినే దౌలతాబాద్‌లో జాధవ్ లంటారు. వారు 13వ శతాబ్దానికి చెందిన రాజులు. ఆ రాజుల్లో మహాదేవన్ రాజు ఒకరు. అతనికి 'హేమాద్రి' అనే మంత్రి ఉన్నాడు. అతను బహుగుణ శాలి, సర్వసులక్షణుడు. ఆతని మంత్రియైన 'హేమాద్రి' ధర్మశాస్త్ర రచయిత కూడా. సంస్కృతంలో 'హేమ్రాదిపంత్' అన్న పేరు 'హేమాడ్ పంత్'గా ప్రాకృతంలో రూపాంతరం చెందుతుంది. ఆ రోజుల్లో అతను మంచి రాజకీయ నిష్ణాతుడుగా విఖ్యాతుడయ్యాడు. (మరాఠిలో కూడా హేమాడ్ పంత్‌గానే వికృతి చెందింది ఆ పేరు). కాని అతనిది 'వత్స' గోత్రం. మాది 'భారద్వాజ' గోత్రం. అతను పంచ ప్రవరుడు. మేము మూడు ప్రవరులము. అతను యజుర్వేది. మేము ఋగ్వేదులం. అతను ధర్మశాస్త్ర పారంగతుడు. నేను మూఢమతిని. అతను యజుర్వేదీయ మాధ్యందిన శాఖకు చెందినవాడు. మేము ఋగ్వేదీయ 'సాఖల' శాఖకు చెందినవారం. అతను ధర్మజ్ఞుడు. నేను వాచాలుడను. అతను పండితుడు. నేను మూర్ఖుడను, అకుశలుడను. ఇలాంటప్పుడు నాకు తగని ఈ బిరుదు నాకెందుకో మరి!?

అతను రాజకీయ దురంధరుడు. నేను అల్పమతిని, మందబుద్ధిని, అతను 'రాజ్యప్రశస్తి' రచయిత. అదొక సంస్కృత మహాకావ్యం. నేను ఒక్క పద్యాన్ని (ఓవిని) కూడా రాయలేని అసమర్థుడను. అతను రచనా కళాభిజ్ఞుడు. నేనొక అజ్ఞానిని. మూఢుడను. అతను ధర్మశాస్త్ర విశారదుడు, జ్ఞాని. నేను అల్పజ్ఞుడను. గోరా కుంభార్, చోఖా సాంవతా మాలీ, నివృత్తి, జ్ఞానేశ్వర, నామదేవ ఇలాంటి భాగవత ధర్మ ప్రవర్తకులు ఉదయించిన కాలం అతనున్న కాలం. పండిత బోపదేవుడు లాంటి విద్వన్మణులు వెలిగే సభా మండపంలో హేమాడ్‌పంత్ తన ఆసనం గ్రహించేవాడు. ఆ రాజకీయ చతురుడు, పండితులు–విద్వాంసులు– మేధావుల మధ్య పేరుగాంచాడు. అయితే ఈ బిరుదు ప్రయోజనం లేకుండా నాకు రాలేదు. నా వాదవివాద స్వభావాన్ని తెలియజేయటానికి, నా అభిమానాన్ని అహంకారాన్ని త్రుంచటానికే బాబా నోట ఈ హేమాడ్‌పంత్ అన్నమాట వెలువడింది. ఇందులో సందేహం ఏ మాత్రం లేదు.

## హేమాడ్‌కు మేలుకొలుపు

నేను నా అల్పజ్ఞత్వంతో విర్రవీగుతూ ఉన్నాను. నేనొక శుష్క వాదిని, వాచాలుడను. సరి అయిన సమయంలో బాబా హెచ్చరిక అనే అంజనం పెట్టి, అల్పజ్ఞత్వంతో మూసుకుపోతున్న నా కన్నులను తెరిపించాడు. (హేమాడ్‌పంత్ అన్న పిలుపుతో వ్యంగ్యం చేసి, నా అల్పజ్ఞత్వాన్ని నాకు తెలిపాడు). ఏది ఏమైనా, సందర్భోచితంగా సమయానికి బాబా నోటి నుండి విలక్షణమైన ఈ పేరు బయటకు వచ్చింది. దీనిని నేను భూషణంగా గ్రహిస్తున్నాను. సరే, నేను దీని మూలంగా గుణపాఠం నేర్చుకోవాలి. వాదం పెట్టుకోవటం అనే దుర్లక్షణాన్ని వదిలి పెట్టాలి.



అది నన్నిక స్పృశించ కూడదు. క్షణకాలమైనా సరే, దానిని దరికి చేర్చుకుంటే, పరమ అహితం జరుగుతుంది. నేను నా వాదాభిమానం అనే దుస్స్వభావాన్ని త్యాగం చేసుకోవటానికే, నా కీ బిరుదు వచ్చింది. నేను జీవితాంతం నిరభిమానంగా వినమ్రుడనై ఉండాలన్న విషయాన్ని నిరంతరం నాకు జ్ఞాపకం చేయటానికే నాకీ పేరు వచ్చింది.

## సద్గురువు తప్పక కావాలి

శ్రీరాముడు భగవంతుని అవతారం. పరిపూర్ణజ్ఞాని. విశ్వరక్షకుడు. అఖిల ఋషిగణ మానస విహారి. అంతటి అవతారపురుషుడే గురువు వశిష్ఠుని చరణాలను సేవించేవాడు. శ్రీకృష్ణుడు స్వయంగా పరబ్రహ్మ. అయినా అతను కూడా గురువును సేవించవలసి వచ్చింది. ఈ అవతార పురుషులతో పోలిస్తే, నేనెంతటివాడినీ? మరి ఇక వాదం ఎందుకూ? తర్కం ఎందుకూ? గురువు లేనిదే జ్ఞానం లేదు. మోక్షం లేదు. ఈ శాస్త్ర వచనాలు నా మదిలో పదిలంగా ఉండిపోయాయి. వాదం పెట్టుకోవటం అంత మంచిది కాదు. ఇతరులను వాదనలోకి దింపటం కూడా వాంఛనీయం కాదు.

మనిషికి శ్రద్ధ–సబూరి–ధైర్యం లేకపోతే, అతను పరమార్థాన్ని ఆవగింజంత కూడా సాధించలేడు. కాలాంతరంలో నాకీ సత్యం స్వానుభూతమైనది. ఇలా ప్రేమతో సద్భావంతో శుద్ధ హృదయంతో, నేను ఈ పేరును సవినయంగా, గౌరవప్రదంగా స్వీకరించాను. సాయియే మన సుఖసంపత్తి. సాయియే మన సుఖ సంవిత్తి (ఆనందం). సాయియే మన పరమ నివృత్తి. శ్రీసాయియే మన అంతిమ గతి. సాయి కథలకే మీ చెవులను అప్పగించండి. సాయి కృప వల్ల దుస్తర భవ భయం నుండి తరించండి. ఈ కలిమలంను నిర్మూలనం చేసుకోండి.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
"కథా ప్రయోజనం–నామకరణం"
అనే రెండవ అధ్యాయం (2) 'సంక్షిప్తం' సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష. వాస్తు. వేద. మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం -౩

## గ్రంథ ప్రయోజనం - బాబా అనుజ్ఞ

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### సాయిబోధ - సాయి కథల మహిమ

శ్యామా! నేను నీ కో విషయం చెబుతాను. నా నామాన్ని భక్తి ప్రేమ శ్రద్ధలతో ఉచ్ఛరించే వారి కోరికలన్నీ నేను తీరుస్తాను. ఈ జపం క్రమంగా వారికి నాయెడల భక్తి భావాన్ని పెంపొందిస్తుంది. నా కథలను భక్తితో గానం చేసేవారు, కథనం చేసేవారు నన్ను సదా తమ ముందూ, వెనకాల దర్శిస్తూ ఉంటారు. తమ చుట్టూతా నేనుండటం చూస్తారు. తమ హృదయ ప్రాణాలను నాయందర్పించిన భక్తులంతా, నా ఈ కథలను విని, సహజంగానే ఆనంద పూర్ణులౌతారు. కీర్తనలో నా మహిమలను గానం చేసేవారికి నిత్యం పరిపూర్ణ సుఖశాంతి తృప్తులను నేనిస్తాను. ఇది నా వాగ్దానం. నాకు అనన్య శరణు చేసేవారిని, నన్ను విశ్వాసయుక్తంగా భజించేవారిని, నా చింతన చేసేవారిని, నిత్యం నా స్మరణ చేసేవారిని, నేను తప్పక ఉద్ధరిస్తాను. ఇది నా మాట. నా నామం, నాయడల భక్తి, నా లీలల సంపత్తి, నా గ్రంథం, నిత్యం నా ధ్యానం ఎవరి హృదయంలో ఉంటాయో, వారిలో విషయ వాసనలు ఎలా కలుగుతాయి? నా లీలా కథలను అలా అలవోకగా విన్నా సరే, సర్వరోగాలు నివారణమౌతాయి. నేను వారిని మృత్యు దంష్ట్రాల నుండి బయటికి లాగేస్తాను. నా ఈ కథలను శ్రద్ధగా ఆదరభావంతో వినండి. వాటిని పూర్ణంగా లోతుగా మననం చేయండి. అలా మననం చేసింతర్వాత, వాటి గూర్చి నిదిధ్యాస చేయండి. ఇలా చేస్తే మీకు పూర్ణ సమాధానం చేకూరుతుంది. అప్పుడు మనసు 'అహం, సోహం' అన్న భావాలను దాటిపోతుంది. అనన్య పరిపూర్ణ శ్రద్ధతో చిత్తం చైతన్య ఘనం అవుతుంది. సాయీ, సాయీ అన్న నామస్మరణం, సకల కలిమలాన్ని దహించి వేస్తుంది. నాకు చేసిన సాష్టాంగ దండ ప్రణామం వాణి- శ్రవణగత పాపాల నన్నింటినీ నాశనం చేస్తుంది" అని బాబా వివరించాడు.

### సాయిలీలా కథనం-శ్రవణం

సమర్ధసాయి నిజస్థితిని యధార్థంగా ఎవరు మాత్రం వర్ణించగలరు? సాధువుల కథలు ధన్యాతిధన్యాలు. శ్రవణ ద్వారాల ద్వారా ఇవి హృదయంలో ప్రవేశిస్తాయి. దేహాభిమానాన్ని తొలగిస్తాయి. ద్వంద్వమనే ప్రశ్న ఇక ఉండదు. ఈ కథలు హృదయంలో చేరతాయి. మదిలోని వికల్పాలన్నీ దూరమవుతాయి. జ్ఞాన సంచయం అవుతుంది. పరమార్థ సాధనకు సోపానాలు ఏర్పడతాయి.

### పుణ్యాత్ములు మాత్రమే ఈ కథలను వినగలరు

ఈ సాయికథామృతం అందరినీ విషయ నిర్ముక్తులను చేస్తుంది. సాయి కథ నిర్మలమైనది, పావనమైనది. సజ్జనులు-ప్రేమాళువులు అయిన శ్రోతలు ఈ కథను విందురు గాక! వారి ప్రబల పంచ మహాపాతకాలు[1] కూడా దహించి నశించిపోతాయి. మనం భవపాశంలో బంధితులమై ఉన్నాం. ఈ పాశంలో మన నిజరూపం దాగి ఉంది. సాయీ కథాశ్రవణం వల్ల ఈ బంధం వదులౌతుంది. నిజస్వరూపం బయట పడుతుంది. మనం ఈ కథలను ఆమరణం (జీవితాంతం) విందుము గాక! అనునిత్యం వీటిని అధ్యయనం చేయుదుము గాక!

సాయి కథలను చదువుతూ ఉంటే, భక్తి భావంతో వింటూ ఉంటే, సహజంగానే సాయి ధ్యానం కుదురుతుంది. కనుల ముందు సాయి సగుణ స్వరూపం ప్రత్యక్షమౌతుంది. సంసార విరక్తి ప్రాప్తిస్తుంది.

### సాయిబోధ - హేమాడ్ కథ

1916లో నేను ప్రభుత్వ ఉద్యోగం నుండి విరమించాను. నాకు పెన్షన్ ఏర్పాటయింది. శిరిడీకి వెళ్లే సమయం కూడా ఆసన్నమైంది. అది గురుపూర్ణిమ. గురుపూజ చేయటానికి భక్తులంతా సమకూడారు. అప్పుడు హఠాత్తుగా అణ్ణాచించనీకర్‌లో ఏదో ప్రేరణ కలిగింది. అతను నా గురించి బాబాతో నొక్కి మరీ చెప్పాడు. "బాబా, ఇతని కుటుంబం పెద్దదౌతోంది. ఇతనిపై నీ కరుణ చూపించు. ఇతనికి మరొక ఉద్యోగాన్ని ఏర్పాటు చేయి. ఇప్పుడతనికి వచ్చే పెన్షన్, ఇతని కుటుంబ పోషణకు ఎలా సరిపోతుందీ? ఇతని చింత దూరమయ్యేందుకు

---

మహాపాతకాలు :

1. బ్రాహ్మణ హత్య - మద్యపానం - సువర్ణ చౌర్యం - గురుపత్నీ గమనం - ఈ నలుగురిలో ఏ ఒక్కరితోనైనా సహవాసం - ఇవి పంచమహా పాతకాలు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





నువ్వే ఏమైనా చేయాలీ" అని అతను నా గురించి బాబాకు చెప్పాడు. "అలాగేలే, ఇతనికి మరొక ఉద్యోగం దొరుకుతుంది. అయితే ఇక నుండి ఇతను నా సేవలోనే జీవించవలసి ఉంటుంది. తద్వారా అతనికి కూడా సుఖశాంతులు లభిస్తాయి. ఇతని విస్తళ్లు ఎప్పుడూ నిండుగా ఉంటాయి. ఇతను జీవించి ఉన్నంత వరకూ, అవి ఎప్పుడూ ఖాళీగా ఉండవు. ఇతను శ్రద్ధ-భక్తి- విశ్వాసాలతో నన్నే పూర్తిగా ఆశ్రయిస్తే, ఇతని కష్టాలన్నీ దూరమై పోతాయి. మా ఇష్టం వచ్చినట్లు మేం ప్రవర్తిస్తాం. దానివల్ల మాకేమిటి నష్టం? అని అనేవారు పథభ్రష్టులౌతారు.

ధర్మాచరణాన్ని వదలి వేసిన వారిని మనం దూరంగా ఉంచాలి. వారికి మనం దూరంగా ఉండాలి. వారు మన ముందు వస్తూ కనిపిస్తే మనం మరోదారిని పట్టుకోవాలి. వారిని చాలా ప్రమాదకరమైన వ్యక్తులుగా మనం భావించాలి. వారి నీడ కూడా మనలను స్పర్శించకూడదు. కాస్త కష్టమైనా సరే, మనం సహించి, వారికి సాధ్యమైనంత దూరంగా ఉండాలి, ఆచార హీనులు, శీలభ్రష్టులు, వివేకహీనులు, కర్మనష్టులు, ఇష్టానిష్టాలు ఎరగనివారు-ఇలాంటి వారు తమ అభీష్టాన్ని ఎలా పొందగలరు? మనం ఎవరిని కూడా నిరాదరించకూడదు. నిరాకరించరాదు. కుక్క-పంది-ఈగ-ఏదైనా కావచ్చు. మన పూర్వజన్మలో మనకు వాటితో ఉన్న సంబంధ బాంధవ్యాలను బట్టే, అవి మన వద్దకు వస్తుంటాయి.

MOHANPUBLICATIONS.COM

### సాయి గురుపూజ-సాయిబోధ-సాయి ఎవరు?

కాబట్టి ఇతను (హేమాడ్‌పంత్) ఇక నుండి భక్తి శ్రద్ధలతో నన్ను సేవిస్తాడు. భగవంతుడితణ్ణి అనుగ్రహిస్తాడు. ఇతనికి అక్షయ స్వర్గసుఖాలు లభిస్తాయి. మరి ఈ గురుపూజను ఎలా చేయాలీ? నేను ఎవరినో నిజంగా నిశ్చయంగా మీరెలా తెలుసుకుంటారు? ఈ శరీరం మర్త్యం-పార్థివం. బ్రహ్మం మాత్రమే అమర్త్యం. అవినాశి. బ్రహ్మమునే నిజంగా మనం పూజించాలి. అదే **నిజమైన గురుపూజ.** నేను అష్టవిధ ప్రకృతి[1] రూపంలో, నలువైపుల నుండీ, ఈ విశ్వాన్నంతా వ్యాపించి ఉన్నాను. స్థావర జంగమాత్మకమైన ఈ జగత్తులో నామరూపాత్మక ప్రకృతి అంతా, అష్టవిధ ప్రకృతి రూపంలోఉన్నది నా స్వరూపమే. ఇది నా అద్భుత సృష్టి. 'ఓం' ప్రణవ వాచకం నేనే. దాని వాచ్యార్థం కూడా నేనే. ఈ విశ్వంలో అనేకానేక వస్తువులున్నాయి. అవన్నీ నాతోనే నిండి ఉన్నాయి. ఆత్మకు భిన్నంగా వస్తువు ఏదీ లేనే లేదు. ఇక కామనకు అవకాశం ఎక్కడుంది?

---

అష్టవిధ ప్రకృతి :

1. భూమి రాపోఽనలో వాయుః ఖం మనోబుద్ధి రేవ చ ।
   అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా ॥ (గీత 7-4)
   పృథ్వీ - జలం - అగ్ని - వాయువు. ఆకాశం - మనసు
   బుద్ధి-అహంకారం - ఇవి ఎనిమిది రకాల నా ప్రకృతి.



ఈ విశ్వంలో దశదిశల్లోనూ నేనే సంపూర్ణంగా వ్యాపించి ఉన్నాను. మనోబుద్ధి ఇంద్రియాలతో కూడిన స్థూలదేహాన్ని నేను కాదు. నేను ఈ విశ్వాన్ని కాను. నేను అవ్యక్త హిరణ్యగర్భ బ్రహ్మాండాన్ని కాను. నేను సాక్షిని. సనాతనుడను. అనాదిని. ఇలా నేను గుణేంద్రియాలకు పరుడనై ఉంటాను. నాకు విషయ తత్పరత లేదు. నేను లేని ప్రదేశమే లేదు. నేను కర్తను కాదు, కారయితను (చేయించేవాడిని) కాదు. మనో బుద్ధ్యాది ఇంద్రియ గణాలు ఈ స్థూల దేహానికి కేవలం ఉపకరణాలన్న సత్యం అవగతమైనప్పుడు నిజమైన విరక్తి ఏర్పడుతుంది. జ్ఞానానికున్న అజ్ఞాన ఆవరణ తొలగిపోతుంది. స్వరూప విస్మరణమే మాయా అవతరణం. శుద్ధ పూర్ణానంద స్మరణమే చైతన్యఘనమైన నా స్మరణము. మనోవృత్తులన్నీ అంతర్ముఖం అయిపోవటమే నన్ను భక్తితో సేవించటం. చిదానందానుభూతియే జ్ఞానమనే శుద్ధ స్థితిలో ఉండటం.

నేను బ్రహ్మమును. 'అహంబ్రహ్మాస్మి' నేను నిత్య శుద్ధ బుద్ధ ముక్తుడను, నేను వాసుదేవుడను. నేనే ఓంకారాన్ని, నన్ను శ్రద్ధా భక్తి సహితంగా పూజిస్తే చాలు. శ్రేయస్సులను పొందుతారు. ఇలా **నన్ను నిజంగా తెలుసుకుని, నన్ను సరిగా పూజించాలి.** నన్ను అనన్య శరణు పొంది, నాతో ఏకం కావాలి" అని సాయిబాబా బోధ చేశాడు. 'అల్లా మాలిక్'నే తప్ప మరో చింతనలేని చైతన్య ఘనుడైన-శాంత నిరపేక్ష సమదర్శనుడైన సాయి, పరమాత్మకు వేరుగా అహంభావాన్ని ఎలా కలిగి ఉంటాడు? నిర్మమత్వం-నిరహంకారం-నిర్ద్వంద్వత్వం- నిష్పరిగ్రహం-అనే నాలుగు గుణాలు కలిగిన సాయి, పరమాత్మకు భిన్నంగా అహంభావాన్ని ఎలా కలిగి ఉంటాడు? ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ అష్టగుణాలున్న శ్రీ సాయిలో అహంభావానికి తావెక్కడుంటుంది? నా అహంను సాయిపాదాలపై సంపూర్ణంగా సమర్పించటమే, అతనికి నేను పూర్ణసేవ చేసినట్లు సుమా!

### రోహిల కథ

ఒక కథనిప్పుడు మీకు చెబుతాను. ఒక రోహిల (పఠాన్) ఉన్నాడు. అతను సాయిబాబా దివ్యగుణ గణాలను-కీర్తిని విని ఆకర్షితుడైనాడు. ఒకరోజు అతను శిరిడీ వచ్చాడు. వచ్చి చాలా దినాలు శిరిడీలోనే ఉండిపోయాడు. అతని హృదయంలో బాబా యెడల భక్తి ప్రేమలు వికసించాయి. అతని శరీరం బలం - ఆరోగ్యం-పుష్టిగల దున్నపోతు మాదిరిగా బలంగా ఉండేది అతను విశృంఖలంగా ప్రవర్తించేవాడు. స్వేచ్ఛగా విహరించేవాడు. ఎవర్నీ లక్ష్యపెట్టేవాడు కాదు. అతను మశీదులో ఉండిపోయాడు. దినం-రాత్రీ అనకుండా, అతనికెప్పుడు ఇష్టమైతే, అప్పుడు మశీదులో గాని, చావడీలోగానీ, గొంతు చించుకుని మరీ పెద్ద పెట్టున ఖురాన్‌లోని కల్మాలను చదివేవాడు. మహా ఆవేశంతో ఊరు ఊరంతా మారుమ్రోగేలా గొంతెత్తి పఠించేవాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్రీ సాయి మహారాజ్ శాంతి విగ్రహం కదా! కాని గ్రామస్థులుకీ మోత కంటక ప్రాయమై పోయింది. మధ్యరాత్రి కూడా ఇతని ఘోష మిన్నుముట్టేది. గ్రామస్థుల నిద్రలనన్నింటినీ చెదరగొట్టేది. దినమంతా పాపం, వారు పొలాల్లో శ్రమించే వారు. అడవుల్లో తిరిగేవారు. మండుటెండలో కష్టపడి చెమటలు కక్కుతూ చాలా అలసిపోయేవారు. ఇతని మోత కారణంగా, పాపం వారు రాత్రుళ్లు కూడా సుఖంగా, శాంతంగా నిద్రించలేక పోసాగారు. వారు పూర్తిగా సహనం కోల్పోయారు. ఆ మోత బాబాను బాధపెట్టక పోవచ్చు. కాని మామూలు ప్రజలకా కేకలు చెవులు బ్రద్దలయ్యేలా ఉండేవి. కనీసం, రాత్రుళ్లయినా వారు సుఖంగా, ప్రశాంతంగా నిద్రించలేక పోయేవారు. రోహిలతో వారు మహా విసుగెత్తి పోయారు. దెయ్యానికి, సముద్రానికి మధ్య వారు చిక్కుకు పోయారు. ఎంతకాలమని వారు బాధను భరించగలరు? ఆ గ్రామస్థులంతా సాయిని చేరారు. కరుణాస్వరంతో తమ బాధలు చెప్పుకున్నారు.

## సాయి రోహిలుని సమర్థించుట

MOHANPUBLICATIONS.COM

కాని బాబా వారి మాటలు లక్ష్యం చేయలేదు. పైగా గ్రామస్థులకే బుద్ధి చెప్పసాగాడు. "రోహిలను బాధపెట్టకండి. అతని భార్య నిరంతరం ఇతనితో పోట్లాడుతూ, తిడుతూ ఉంటుంది. ఆమెను ఇంటినుండి తరిమి వేసినా, మరల బలవంతంగా ఇంట్లోకి దూసుకు వస్తుంది. అయితే ఇతను ఇలా అరుస్తూ ఉంటే మాత్రం, ఆ అరుపులకు భయపడి ఆమె రావటం మానుతుంది. అరుపులను ఆపి వేస్తే మాత్రం, ఆ అవకాశాన్ని చూసుకుని, ఈ కలహాలమారి వెంటనే ఇంట్లోకి వచ్చేస్తుంది. మరల పోట్లాట పెట్టుకుంటుంది. అతను మరల కల్మాలను జోరుగా పాడే సరికి, ఆమె ఎగిరి పారిపోతుంది. ఇతని కల్మాల పఠనం నా హృదయానికెంతో శాంతిని-సుఖాన్ని ఇస్తున్నది. కాబట్టి ఇతని దారికి అడ్డురాకండి. అని బాబా గ్రామస్థులకు చెప్పాడు.

సాయి మహారాజే ఇలా చెప్పేసరికి, గ్రామస్థులకు మరో గతి లేకుండా పోయింది. వారుకూడా సహిస్తూ ఉండిపోయారు.

## బాబాకు హరినామం ప్రియం

హరినామమంటే గిట్టని వారిని బాబా దరికి చేరనిచ్చేవాడు కాడు. అందుకే, "భగవంతుని స్తుతిగానం చేయటంలో ఇంతగా అనురక్తుడై ఉన్న రోహిలుడిని అనవసరంగా ఎందుకు తరిమి వేయాలి?" అని అనేవాడు. "మద్భక్తా యత్ర గాయంతి= నా భక్తులు నా స్తుతి గానం ఎక్కడ=చేస్తూంటారో, అక్కడ నేనుంటాను. సదా పూర్తిగా జాగురూకుడనై ఉంటాను" అన్న భగవత్ వాక్యాన్ని సత్యంగా ఋజువు చేయటానికే, బాబా ఈ అనుభవాన్ని అందరికీ ప్రసాదించాడు.



రోహిలుడు బీదవాడు. ప్రతీ పైసా అతనికి పదివేలతో సమానం. ఇక అతనికి పెండ్లి ఏమిటీ? పెండ్లాం ఏమిటీ? పోతే బాబా ఆజన్మ బ్రహ్మచారి. చూస్తుంటే, ఇదంతా బాబా కల్పితం అని స్పష్టంగా తెలుస్తోంది. బాబా ఆ కల్మాలను దివారాత్రులు వింటూ ఆనందించేవాడు. వారిద్దరికీ నిద్ర అనేది విషప్రాయం అయింది. కల్మాలలోని ప్రబోధం ఎక్కడ? గ్రామస్థుల పనికిరాని ఫిర్యాదులెక్కడ? వారి బుద్ధులను సరిచేయటానికే బాబా ఇదంతా చేశాడేమో! 'నాకు రోహిలుడంటేనే ఇష్టం. ఎందుకంటే, అతను భగవన్నామాన్ని ప్రేమిస్తున్నాడు, స్మరిస్తున్నాడు' అని బాబా ఈ రీతిగా గ్రామస్థులకు స్పష్టం చేశాడు.

## సాయిబోధ

ఒకరోజు మధ్యాహ్న ఆరతి అయిపోయింది. భక్తులంతా తమ తమ గృహాలకు వెళ్లటానికి సిద్ధమయ్యారు. అప్పుడు బాబా మధురంగా ఇలా చెప్పాడు. "మీ రెక్కడున్నా, ఏమి చేస్తున్నా, నాకన్నీ తెలుస్తాయి. మీరు ఎలాంటి వ్యవహారాలు చేస్తున్నా, ఎల్లవేళలా నాకన్నీ స్పష్టంగా తెలుస్తాయి. ఈ విషయాన్ని మీరంతా జ్ఞాపకం పెట్టుకోండి. నన్నిలా తెలుసుకోండి. నేను మీకు అన్నింటికన్నా ఎంతో సమీపస్థుడను. నేను అందరి హృదయాల్లో ఉంటాను. నేను అంతటా ప్రయాణం చేస్తాను. నన్ను సర్వాంతర్యామిగా- సర్వగామిగా, సర్వస్య స్వామిగా తెలుసుకోండి. నేనే అందరి ప్రభువును, యజమానిని, ఈ చరాచర జీవులన్నింటిలో బాహ్యాభ్యంతరంలో నేనే నిండి ఉన్నాను. నేను త్రిగుణాల సామ్యావస్థను. నేనే సర్వేంద్రియాల ప్రవర్తకుడను. నేనే కర్తను-ధర్తను- సంహర్తను. నావైపు లక్ష్యం ఉంచిన వారికి సంకటాలు ఏమీ ఉండవు. నన్ను విస్మరించిన వారు మాత్రం మాయ చేతిలో కొరడా దెబ్బలు తింటారు. ఈ దృశ్య ప్రపంచమంతా నా స్వరూపమే. చీమలు-కీటకాలు- పేదవారు-రాజులు అంతా నా వ్యక్త స్వరూపాలే. ఈ స్థావరజంగమాత్మక విశ్వమంతా నా ఆత్మస్వరూపమే" అని బాబా ఉపదేశించాడు.

## సత్కథాశవణ ఫలం

బాబా మధుర వచనాలు విన్న తర్వాత, నేనొక నిశ్చయానికి వచ్చాను. ఇక నుండి మానవులను సేవించటం మానివేసి, కేవలం గురుసేవలోనే నా జీవితం గడుపుతాను -అని తీర్మానించుకున్నాను. కాని నా మనసులోపల ఒకరకమైన అశాంతి ఉంది. "ఏదో ఒక ఉద్యోగం అతనికి దొరుకుతుందిలే' అని బాబా అన్నాడు కదా! నిజంగా ఆ మాటలు సత్యమవుతాయా? బాబా పలుకులు వ్యర్థమవుతాయన్నది జరగని విషయం. కాబట్టి నేను మరల మానవుల దాస్యం చేయాల్సి ఉంటుందేమో! కాని అది నాకు మాత్రం ఎలాంటి నిజమైన హితం చేకూర్చదు.

అదృష్టవశాత్తు నాకో ఉద్యోగం దొరికింది మరల. ఆ ఉద్యోగం ఎక్కువకాలం ఉండలేదు. అది ఎలా వచ్చిందో, అలాగే పోయింది. బాబా నన్ను మరల నాస్థానంలో పెట్టాడు. నాకెంతో ఆనందం కలిగింది. ఈ సాయి కథలు పరమ పవిత్రాలు. ఈ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చరిత్రను శ్రవణం చేసే వారు కూడా పావనులౌతారు. వారి అంతరంగం శుద్ధమౌతుంది.

### శ్రవణానికి ఆటంకాలు

అశ్రద్ధ-చిత్త విక్షేపం-విషయాసక్తి-విషయలౌల్యం-బుద్ధిమాంద్యం-ఇవన్నీ శ్రవణంలో రసాస్వాదాన్ని పొందటానికి ఆటంకాలు. ఈ ఆటంకాలను దూరం చేసుకోవాలి. అప్పుడు శ్రవణం సుఖదాయక మౌతుంది. మనకు వ్రతాలు, ఉద్యాపనాలు అవసరం లేదు. ఉపవాసాలు, శరీర శోషణాలు మనకు అక్కరలేదు. తీర్థయాత్రా పర్యటనలను కూడా మనం చేయనవసరం లేదు. ఈ సాయి సమర్థుని చరిత్రను శ్రవణం చేయండి అది చాలు. మన ప్రేమ అకృత్రిమంగా-స్థిరంగా ఉండాలి. మనం నిజమైన భక్తి భావాన్ని కలిగి ఉండాలి. అప్పుడే మనం పరమ పురుషార్థమైన పరమార్థాన్ని సహజంగా పొందగలం. అప్పుడే అవిద్య అనే విఘ్నం నశిస్తుంది. సాయి మన హృదయాల్లో అహర్నిశలు కనిపిస్తూ ఉండునుగాక!

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
"గ్రంథప్రయోజనం-బాబా అనుజ్ఞాపనం"
అనే మూడవ అధ్యాయం (3) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM



## శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 4

### శిరిడీలో శ్రీసాయినాథుని అవతరణ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### సాధువుల అవతరణ సద్గురువు కారణాలు

ధర్మ వచనాలను ఎవరూ ఆచరించనప్పుడు, ఎవరికివారే అంతా తమను విద్వాంసులుగా తలచుకొంటున్నప్పుడు, ప్రతీ ఒక్కరు మరొక్కరిని మించిపోయి, -వారిని అణచే ప్రయత్నం చేసినప్పుడు, ఎవరూ మరొకరి మాటను వినటానికి సిద్ధంగా లేనప్పుడు, యుక్తాయుక్తాలను మరచిపోయి, భక్ష్యా భక్ష్యాలను విస్మరించి, ఆచార విచారాలను నిర్లక్ష్యం చేసి, మద్యమాంసాదులను గ్రహిస్తున్నప్పుడు, 'ధర్మం' ముసుగులో అత్యాచారాలు -దుర్మార్గాలు చేస్తున్నప్పుడు, జనులందరూ భయాందోళనలకు లోనవుతున్నప్పుడు; అప్పుడు "సాధు మహాత్ములు" భువిపై అవతరించే సమయం ఆసన్నమవుతుంది. జనులు, ధన,మాన,పుత్ర, దారాదులనే సుఖ సర్వస్వంగా భావించినప్పుడు, పరమార్థ పథం నుండి విముఖులైనప్పుడు సాధు మహాత్ములు ఈ ధరిత్రిపై అవతరించ వలసి వస్తుంది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



జనులు ధర్మగ్లాని కారణంగా ఆత్యంతిక-శ్రేయస్సు నుండి పతనమై పోతున్నప్పుడు, ధర్మాన్ని మరల ఉద్ధరించి కాపాడటానికి సాధు మహాత్ములు ఈ పృథ్విపైన అవతారం గ్రహించవలసి వస్తుంది. జనులు శిశ్నోదరపరాయణులై తమ ఆయురారోగ్య ఐశ్వర్య బలాదుల నన్నింటినీ, ఈ ఇంద్రియ సుఖాలకై వ్యయం చేస్తున్నప్పుడు, ఆత్మోద్ధరణను విస్మరించినప్పుడు సాధుమహాత్ములు అవత రిస్తుంటారు. అధర్మాన్ని నాశనం చేయటానికి, దీనదరిద్ర దుర్బలులను కాపాడటానికి సాధు మహాత్ములు ఈ పృథ్విలో అవతరిస్తుంటారు. సాధుమహాత్ములంతా స్వయంగా ముక్తపురుషులే. వారు సదా దీనులను ఉద్ధరించే కార్యమందే ఉద్యుక్తులై ఉంటారు. పరార్థం కోసమే వారి అవతారం ఉంటుంది. వారికి స్వయంగా స్వార్థం అంటూ ఏమీ ఉండదు. ధర్మకార్యాన్ని-ధర్మ జాగృతిని కలిగించటమే వారి అవతార కార్యం. సద్గురువు నిరతిశయ ప్రేమాస్పదుడు. అతను నిత్యనిరంతర అభేద స్వరూపుడు. అతను దేశకాల వస్తుభేద రహితుడు. అతను పరిచ్ఛేదాతీతుడు (అవిభాజ్యుడు). అతన్ని తెలుసుకోవటానికి ఒకే ఒక ఉపాయం ఉంది. అతనికి నమస్కరించి సంపూర్ణ శరణాగతి చెంది, మనోవాక్కాయ కర్మలన్నింటినీ అతనికి సమర్పించి వేయటమే ఆ ఉపాయం.

MOHANPUBLICATIONS.COM

## శ్రీసాయి - సాయిచరిత్ర

ఇలాంటి సాధుమహాత్ముడు శ్రీ సాయి. సాయి చరిత్ర అత్యంత విచిత్ర లీలలతో కూడి ఉంటుంది. పవిత్ర కథలతో నిండి ఉంటుంది. వాటిని వింటే, మన చెవులు పవిత్రమవుతాయి. సకలేంద్రియాల సంచాలకుడు శ్రీసాయి. సాయి సర్వాంతర్యామి. సాయి బాహ్యాంతర సర్వగామి. సాయి గుణాలను ఒక్కటొక్కటిగా లెక్కిస్తూ ఉంటే, మనోవృత్తులు నిశ్చలమవుతాయి. (మనసు నిశ్చలం అవుతుంది). సాయిని శబ్దాలు ఎలా వర్ణించగలవు? పూర్ణమౌనం ఒక్కటే అతన్ని వర్ణించ గలదు.

## శిరిడీ వర్ణన

గాణగాపూర్ నృసింహవాడి, ఔదుంబర్ భిల్లవాడి లాగానే శిరిడీ కూడా ప్రసిద్ధ పవిత్ర క్షేత్రం. ఇది కూడా గోదావరి తీరంలోనే ఉంది. గోదావరి మహిమ ఇంతా అంతా కాదు. ఒకరికన్నా మించిన ధురంధరులైన సాధు మహాత్ములు ఎందరో ఇక్కడ అవతరించారు. ఈ గోమతీ తీర ప్రాంతాల్లో అనేక పుణ్యక్షేత్రాలు వెలిశాయి. ఈ గోదావరియే కోపర్‌గాంవ్ నుండి ప్రవహిస్తుంది. ఈ గ్రామం అహమద్ జిల్లాలోని కోపర్‌గాంవ్ తాలుకాలో ఉంది. ఈ గ్రామం గుండా ప్రవహించే గోదావరి యాత్రికులను శిర్డీకి మార్గదర్శనం చేస్తుంది. గోదావరిని దాటి, ఆవలి తీరం చేరిం తర్వాత, టాంగా; నిమోగాంవ్‌కు చేరుకుంటుంది. అది గోదావరి తటానికి ఆరుమైళ్ల దూరంలో ఉంటుంది. ఆ గ్రామం చేరగానే శిరిడీ అల్లంత దూరంలో మన కన్నుల ముందు పండగ చేస్తుంది.



## సాధువులు - వారి కార్యాలు

నివృత్తి, జ్ఞానదేవ, ముక్తాబాయి, నామదేవ్, జనాబాయి, గోరా, గోణాయి, తుకారాం, నరహరి, నరసీభాయి, సజన్‌కసాయి, సాంవతామాలి- వీళ్లంతా పూర్వమున్న సాధు మహాత్ములు. ఈ పవిత్రాత్ములందరూ వసుధనంతా ఒకే ఒక కుటుంబంగా భావించారు. దీనులకు, దుఃఖితులకు ఆశ్రయమిచ్చి ఆదుకున్నారు. సాధు వరిష్ఠుడైన రామదాసు (సమర్థ) గోదావరి తీరాన్ని వదలి, కృష్ణా తీరంలో స్థిర జగత్తును ఉద్ధరించే నిమిత్తం శ్రమించాడు. అలాగే యోగీశ్వరుడైన సాయి శిరిడీ గ్రామపు పుణ్యం కొద్దీ, గోదావరి ప్రాంతంలో, జగత్తును ఉద్ధరించటంకోసం ప్రత్యక్షమయ్యాడు. సాధు మహాత్ముల కర్మలు దివ్యమైనవి. వారు తమ భక్తులను ఆత్మస్వరూపు లుగా జాగృతులను చేస్తారు. వారు సర్వభేద భావాల నుండి అతీతులవుతారు. వారు చరాచరాల్లో సర్వత్రా బ్రహ్మమునే దర్శిస్తారు. ఈ విశ్వవిభవాన్నంతా వారు అఖండ బ్రహ్మ వైభవంగా గ్రహిస్తారు. ఇలా 'విశ్వమంతా నా స్వరూపమే-నేనే' అన్న ప్రబోధం కలిగినప్పుడు, అప్పటి ఆనందాన్ని ఎవరు వర్ణించగలరు?

## సాయి స్థితి - విశిష్టత

మంగళవేఢిలో దామాజీ, సజ్జనగఢిలో సమర్థ రామదాసు, వాడిలో నృసింహ సరస్వతి ప్రసిద్ధ సాధు మహాత్ములు. అలాగే శిరిడీలో శ్రీ సాయినాథుడు ప్రసిద్ధ సాధుమహాత్ముడు. శ్రీ సాయినాథుడు వైష్ణవులకు వైకుంఠధామం; ఉదారుల్లో ఉదారుడు. పరమార్థాన్నివ్వడంలో కర్ణుడు, సారాల్లో సారం. క్షణ భంగురమైన ఈ ప్రపంచాసక్తి నశించనిదే, ఆత్మస్వరూపంలో విలీనం కానిదే, పరమార్థ ప్రాప్తియే లక్ష్యం కానిదే- ఇలాంటి సాయి స్థితిని ఎలా వర్ణించగలం? ఈ ఐహిక జీవితం అతనికి ఉత్కర్షను (సంపదను) గాని అపకర్షను (దరిద్రాన్ని) గాని కలిగించవు. ఆముష్మికం (పరలోక భోగాలు) అతనికి హర్షాన్నిగాని, అమర్షాన్ని (శోకం)గాని ఇవ్వవు. అతని అంతరంగం దర్పణంలా నిర్మలం. అతని వాక్కు సదా అమృతాన్నే వర్షింప చేస్తూ ఉంటుంది. అతని దృష్టిలో రాజు-పేద-దరిద్రుడు-దీనుడు అందరూ సమానులే. అతను తన మానావమానాలను గణించడు.

## సాయిని గుర్తించటం

అతను జనుల మధ్య తిరుగుతాడు. వారితో ఆత్మీయంగా మాట్లాడుతాడు. వారితో పాటు నృత్యం చేస్తాడు, మురళీగానం వింటాడు. గజల్స్‌ను విని మెచ్చుకుంటున్నట్లు తల ఊపుతాడు. అయినా అతని సమాధి మాత్రం చెదరదు. నిశ్చలంగానే ఉంటుంది. అతని పెదవులపై నిరంతం 'అల్లాహ్' నామ ముంటుంది. అదే అతన్ని గుర్తించటానికి చిహ్నం. జగత్తు నిద్రించే సమయంలో అతను జాగృతుడై ఉంటాడు. జగత్తుకు దినం అయితే అతని కది రాత్రి. అంతర్గతంగా అతను సముద్రంలా పరమ శాంతుడై ఉంటాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### సాయి నిత్యప్రవర్తన

శ్రీసాయి ఏ ఆశ్రమానికి చెందినవాడో, ఎవరూ నిశ్చయించలేదు. అతను ఏ ఒక్క ఆశ్రమ ధర్మాన్ని-కర్మలను నిశ్చితంగా పాటించలేదు. చాలా వరకూ అతను తానున్న చోటును వదలి పెట్టి వెళ్లేవాడు కాదు. అయినా ఎక్కడ ఏమి జరిగినా అతను తెలుసుకునేవాడు. బాహ్యంగా సాయి నిత్యం గొప్ప దర్బారు (సభ)ను ఏర్పాటు చేసేవాడు. అనేకానేక కథలూ- కబుర్లూ చెప్పేవాడు. అయినా అంతర్గతంగా అతను మౌనమే వహించేవాడు. శ్రీసాయి గోడను ఆనుకుని నిలిచేవాడు. ఉదయం- సాయం కాలం అతను లెండీకి- చావడీకి వెళ్లి వచ్చేవాడు. అయినా అతని ఆత్మస్థితి అఖండంగా ఉండేది. శ్రీసాయి స్వయంగా సిద్ధుడు. అయినా సాధకునిలా వ్యవ హరించాడు. స్వాభావికంగా అతను నిరభిమానుడు; అతి వినమ్రుడు. అందరినీ ఆనందపరిచేవాడు. ఏకనాథుడు పైఠణ్‌ను మహిమీకరించాడు. జ్ఞానేశ్వరుడు ఆళందిని గొప్ప చేశాడు. అలాగే శ్రీసాయి శిరిడీ ప్రాంతాన్ని మహిమాన్వితం చేశాడు.

### శిరిడీ ధన్యం

శిరిడీలోని రాళ్లూ రప్పలు, గడ్డీగాదం ధన్యమైనవి. అవి అప్రయత్నంగా అనుదినం బాబా పాదపద్మాలను ముద్దు పెట్టుకునేవి. బాబా పాదాల పవిత్రధూళిని తమ శిరస్సులలో ధరించేవి. శిరిడీయే మనకు పండరీపురం. శిరిడీయే మనకు జగన్నాథపురి క్షేత్రం. శిరిడీయే మనకు ద్వారకా. శిరిడీయే మనకు గయాక్షేత్రం. శిరిడీలోనే రామేశ్వరం ఉంది మనకు. శిరిడీయే మనకు బద్రీ కేదార్లు, నాసిక్ త్ర్యంబకేశ్వర్లు, ఉజ్జయినీ మహాకాళేశ్వర్లు. శిరిడీయే మనకు మహాబలేశ్వర గోకర్ణక్షేత్రాలు. శిరిడీలో శ్రీసాయి సాంగత్యమే మనకు ఆగమ నిగమాలు.[1] శిరిడీయే మనకు సంసార ఉపశమనం. శిరిడీయే మనకు అత్యంత సుగమ పరమార్థ మార్గం. శ్రీ సమర్థసాయి దర్శనమే మనకు యోగసాధన. అతనితోడి సంభాషణయే మనకు సర్వపాప ప్రక్షాళనం. శ్రీసాయి చరణ సంవాహనమే మనకు త్రివేణి సంగమ[2] పవిత్రస్నానం. అతని చరణ తీర్థ సేవనమే మనకు సర్వపాపవాసనా నిర్మూలనం.

### సాయి సమాధి దర్శనం

శ్రీసాయి ఆజ్ఞయే మనకు వేదమంత్రం. అతని ఊదిప్రసాద సేవనం అన్ని విధాలుగా మనకు పుణ్య పావనం. శ్రీ సాయియే మనకు పరబ్రహ్మ, అతనే మనకు పరమార్థం (మోక్షం). అతనే మనకు శాశ్వత ఆశ్రయం. సాయి స్వయంగా ద్వంద్వాతీతుడు. అతనెప్పుడూ ఉద్విగ్నుడు కాడు, ఉల్లసితుడు కాడు. సదా తన స్వస్వరూపంలోనే స్థితుడై ఉంటాడు. అతను సదా సన్మాత్ర స్వరూపుడై ఉన్నాడు. శిరిడీ క్షేత్రం బాబాకు కేంద్రస్థానం. అక్కడి నుండే బాబా మహిమ సర్వదిశల్లో

ఆగమనిగమాలు :

1. ఆలయ నిర్మాణ- పూజాదులకు సంబంధించినవి ఆగమశాస్త్రాలు. ధర్మశాస్త్రాలు, నిగమాలు.
2. గంగాయమునా సరస్వతీసంగమస్థానం త్రివేణి



విస్తరించింది. పంజాబ్, కలకత్తా, గుజరాత్, దక్కన్, కర్నాటక, మొత్తం భారత దేశమంతా బాబా పేరు ప్రతిష్టలు శిరిడీ నుండే వ్యాపించాయి. శిరిడీలోని సాయి సమాధి, సాధుమహాత్ములందరికీ సమావేశ స్థలమైంది. అక్కడికి వెళ్లిన వారి భవబంధాలు అడుగడుగునా తెగిపోతుంటాయి. ఈ సాయి సమాధిని దర్శిస్తే చాలు, మానవజన్మ సార్థకమౌతుంది.

ఇక సాయిబాబాతో తమ జీవితాలను గడిపిన వారి భాగ్యాన్ని నేనేమని వర్ణించగలను? మశీదుపైన-వాడా (సమాధిమందిరం) పైన, సుందర పతాకాలు, వరుసగా ఎగురుతుంటాయి. ఆకాశాన్నంటుతుంటాయి. భక్తులనందరిని తమ చేతులు ఊపుతూ రమ్మని పిలుస్తున్నట్లుగా ఉంటాయి. బాబా మహంత్ (గొప్ప సాధు మహాత్ముని)గా ప్రసిద్ధి కెక్కాడు. అతని కీర్తి గ్రామ గ్రామాన వ్యాపించింది. కొందరు శ్రద్ధా భక్తులతో మ్రొక్కుకుని సాయిని ప్రార్థించేవారు. కొందరు సాయిని దర్శించి, మానసిక శాంతిని పొందేవారు. సాయిని దర్శించిన వారి మనసులు శుద్ధంగా ఉన్నా, కుస్తితంగా (కన్నింగ్‌గా) ఉన్నా, ఎలా ఉన్నాసరే, సాయి దర్శన మాత్రంతో వారు తమలో శాంతిని-సుఖాన్ని పొందేవారు. పండరీపురంలో విఠల్ రఖుమాయిాల అద్భుత దర్శనానుభూతిని బాబా తన భక్తులకు శిరిడీలోనే ప్రసాదించేవాడు. గౌళీబువా విఠల భక్తుడు. అతను పండరిలో వార్కరి[1]. అతను ప్రతి సంవత్సరం పండరిపురం వెళ్లేవాడు. అదే మాదిరిగా బాబాపైన ఉన్న ప్రేమ భక్తి కారణంగా అతను సంవత్సరానికి ఒకసారి శిరిడీకి కూడా వచ్చేవాడు.

### గౌళీబువా

ఒక గాడిదను తోడుగా ఒక శిష్యుడిని వెంటబెట్టుకొని, నిరంతరం 'రామకృష్ణహరి' మంత్రం ఉచ్చరిస్తూ గౌళీబువా యాత్ర చేసేవాడు. అతనికి 95 ఏండ్ల వయసు. అతను గంగానదీ తీరంలో 'చాతుర్మాస్యం' చేసేవాడు. మిగతా ఎనిమిది మాసాలను అతను పండరీపురంలో గడిపేవాడు. ఈ ప్రయాణంలో అతను సంవత్సరానికి ఒకసారి శిరిడీకి వచ్చేవాడు. బాబా ముఖంలోకి చూస్తూ అతను పులకితుడయ్యేవాడు, ఇతను మూర్తీభవించిన పండరీనాథుడే. అనాథనాథుడు, దయాళువు. సిల్కు అంచు కలిగిన ధోవతి కట్టుకున్నంత మాత్రానా, ఎవరైనా సాధు మహాత్ముడౌతాడా? అదేం కాదు. ఎముకలు కరిగేలా, రక్తం మంచినీరుగా మారేలా తపస్సాధన చేయాలి. వట్టి పుణ్యానికే ఎవరైనా దైవం అవుతాడా? కాని, నిజంగా ఈ సాయి మాత్రం తప్పక ఆ పండరీ రావే! ఈ జగత్తంతా పెద్ద భ్రమ అన్న దృఢ భావంతో, ఈ జగత్తు కావలసున్న దైవాన్ని దర్శించాలి" అని అనేవాడు.

1. వార్కరిపంత్ ఒక భక్తి సంప్రదాయం. అది దాదాపు 600 సంవత్సరాల క్రితంది. దీని అనుయాయులే వార్కరీలు. విఠల భక్తులు, వీరు సంవత్సరానికి రెండు యాత్రలు చేస్తుంటారు. యాత్రలనే 'వారీ' అంటారు. ఈ యాత్రలన్నీ పాదయాత్రలే ఆళంది నుండి పంఢర్‌పుర్‌కు నడిచి వెళుతుంటారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## నామ సప్తాహాలు

అత్యంత ప్రీతితో బాబా 'అల్లాహ్ మాలిక్' అంటూ అఖండంగా నామస్మరణ చేసేవాడు. భక్తుల చేత నామ సప్తాహాలు తరచుగా చేయించేవాడు. పగలూ–రాత్రీ ఆ ఏడు దినాలు తన ముందే వారు అఖండ నామస్మరణ చేస్తుంటే, విని ఆనందించే వాడు. బాబా, ఒకసారి నామసప్తాహం చేయమని దాసగణుకు చెప్పాడు. 'సరే, అలాగే చేస్తాను. కాని నాకు విఠలుడు ప్రత్యక్ష దర్శనమివ్వాలి' అని దాసగణు షరతు పెట్టాడు. బాబా తన హృదయంపై చేయిపెట్టి "ఓ, అలాగే, విఠలుడు ప్రత్యక్షంగా దర్శనమిస్తాడు. భక్తులకు విశ్వాసం ఉంటే చాలు" అన్నాడు. "డాకుల్‌నాథ్‌ని డంకపురి (గుజరాతీలో డకోర్), విఠలరాయని పండరీపుర్, రణ్‌ఛోడ్‌ని ద్వారకానగర్ – అన్నీ ఈ శిరిడీలోనే ఉన్నాయి. వీటి కోసం నువ్వు మరెక్కడికో దూరంగా వెళ్లవలసిన అవసరం లేదు. అయినా, విఠలుడు ఏమైనా ఒక రహస్యస్థానం నుండి ప్రత్యక్షం అవుతాడా ఏమిటి? భక్తుల తీవ్ర భక్తి భావానికి కరిగిపోయి అతను ఇక్కడే; నీ కోసం అవతరిస్తాడు. తన ముసలి తల్లిదండ్రులను సేవిస్తూ, పుండరీకుడు దేవాదిదేవుడిని తన వశం చేసుకున్నాడు. పుండరీకుని భక్తి ప్రేమలకు వశుడై ఆ భగవంతుడు, కేవలం ఒక ఇటుక మీద నిలుచున్నాడు" అని బాబా చెప్పాడు.

MOHANPUBLICATIONS.COM

## విఠల దర్శనం

'సప్తాహం' అయిపోయింది. శిరిడీలో దాసగణుకు విఠల దర్శనమైందని చెబుతారు. ఒకసారి కాకాసాహెబ్ దీక్షిత్ ప్రాతఃస్నానం ముగించుకుని, నియమాను సారంగా ఆసనం వేసుకుని ధ్యానానికి కూర్చున్నాడు. అప్పుడతనికి విఠల దర్శనమైంది. తర్వాత అతను బాబా దర్శనం కోసం మశీదుకు వెళ్లాడు. అప్పుడు బాబా "అయితే విఠల్ పాటిల్ నీ వద్దకు వచ్చాడన్నమాట. ఔనా?! నువ్వతన్ని కలుసుకున్నావు కదా!" అన్నాడు. "కాని జాగ్రత్త. విఠలుడు చాలా చపలుడు నీ కన్నుగప్పి క్షణంలో మాయమై పోతాడు. అతన్ని గట్టిగా పట్టుకో. అతన్ని ఒక్కచోటనే పెట్టుకో. లేకపోతే అతను చల్లగా జారుకుంటాడు. నువ్వు ఏ మాత్రం, ఒక్క క్షణం కూడా అసావధానంగా ఉన్నా సరే, అతను మాయమై పోతాడు" అని బాబా దీక్షిత్‌ను హెచ్చరించాడు.

ఇది ఉదయం జరిగిన సంఘటన. తర్వాత సూర్యుడు నడి నెత్తిమీదికి వచ్చి నప్పుడు, మధ్యాహ్న సమయంలో మరొకసారి అపూర్వ విఠల దర్శన భాగ్యం కలిగింది. మరొక గ్రామం నుండి శిరిడీకి ఒక వ్యక్తి వచ్చాడు. పండరిపురి విఠలుని చిత్రాలను కొన్నింటిని తెచ్చాడతను. వాటిని అమ్ముదామని అతని ఆశయం. దీక్షిత్ ఆ చిత్రాలను చూశాడు. చూసి పరమ చకితుడయ్యాడు. తాను ఉదయం ధ్యానంలో చూసిన విఠలుని స్వరూపాన్ని అవి అచ్చు గుద్దినట్లు పోలి ఉన్నాయి! వెంటనే అతనికి బాబా మాటలు జ్ఞాపకం వచ్చాయి. అతను ఎంతో భక్తి ప్రేమలతో ఆ చిత్రాల్లో ఒక పటాన్ని కొనుక్కున్నాడు. భక్తిప్రపత్తులతో దానిని తన పూజకు పెట్టుకున్నాడు.



సాయికి విఠల పూజలో ఎంతో ఆదరం ఉంది. దానికి సంబంధించిన ఒక అందమైన కథను వినండి. భగవంతరావు క్షీరసాగర్ అనే విఠల భక్త ప్రవరుడుండే వాడు. అతని తండ్రి కూడా అనన్య విఠల భక్తుడు. అయితే తండ్రి మరణానంతరం, విఠలునికి పూజా నైవేద్యాదులు ఆగిపోయాయి. ప్రతీ సంవత్సరం పండరిపుర యాత్ర చేయటాన్ని కూడా, ఆ కుటుంబం వారు పూర్తిగా మరచి పోయారు. భగవంతరావు శిరిడీ వచ్చినప్పుడు, బాబా అతని తండ్రిని జ్ఞాపకం చేసుకున్నాడు. "ఇతని తండ్రి నాకు మంచి మిత్రుడు. ఇతను అతని కుమారుడు.మరల ఇతను నిత్యపూజలు చేసేలా చేస్తాను" అని అన్నాడు. అలా చేయించాడు.

## దాసగణుకు ప్రయాగ తీర్థస్నానం – సాయిస్తుతి

ఒక పర్వ విశేష సందర్భంలో, దాసగణు తీర్థస్నానం కోసం ప్రయాగ వెళ్ళదలిచాడు. అప్పుడు బాబా "ఆ తీర్థస్నానం కోసం అంత దూరం ప్రయాసపడి వెళ్లనవసరం లేదు. **శిరిడీయే ప్రయాగ.** ఈ విశ్వాసాన్ని దృఢంగా కలిగి ఉండు" అన్నాడు. నిజంగా అప్పుడు అద్భుతాల్లో కెల్లా అద్భుతం జరిగింది. దాసగణు బాబా పాదాలను చేతులతో స్పర్శించాడు. అప్పుడు బాబాపాదాల బొటనవ్రేళ్ల నుండి నీటిధార వెల్వడింది. అవి గంగాయమునలు! ఈ అద్భుతాన్ని చూసి, దాసగణు ఆశ్చర్యా నందాలతో పులకరించి పోయాడు. అతనిలో కవిత్వ ధార ఉప్పొంగి ప్రవహించింది. బాబా అగాధశక్తిని అగ్రాహ్యలీలలను కవిత్వంగా అతను గానం చేశాడు.

అగాధశక్తి అఘటిత లీలా నీది సద్గురు రాయా ।<br>
జడజీవుల భవతరణానికి నువ్వు నౌకవు సదా ॥ (పల్లవి)<br>
వేణీ మాధవుడవై ప్రయాగను తెచ్చావు నీ పాదాల్లో<br>
గంగా యమునలను ప్రవహింప చేశావు నీ అంగుష్టాల్లో ॥ (1)

కమలోద్భవుడవు – కమలావరుడవు – శివహరుడవు త్రిగుణాత్మక మూర్తివి ।<br>
నువ్వే అయి సాయి సమర్థ విచరిస్తున్నావు ఈ ధరిత్రిని ॥ (2)

నీ శ్రీముఖం నుండి జాలు వారును బ్రహ్మజ్ఞానం కొన్నిసార్లు ।<br>
రుద్రరూపం ధరించి చూపుతావు తమసును నువ్వు కొన్నిసార్లు ॥ (3)

శ్రీకృష్ణుని మాదిరి బాల లీలలు చేస్తావు కొన్నిసార్లు నువ్వు ।<br>
భక్తమానస సరస్సులో ఉంటావు మరాళమై కొన్నిసార్లు నువ్వు ॥ (4)

నువ్వు ముస్లీంవా, మరి చందనమంటే ప్రియం నీకెందుకూ ? ।<br>
మరి హిందువువా, అయితే మశీదులో సుఖంగా ఉన్నావెందుకు? ॥ (5)

ధనికుడవా నువ్వు – మరి భిక్షాటనం ఎందుకు చేస్తావు?<br>
కాదు ఫకీరువా – నీ దానధర్మాలు కుబేరుడినే సిగ్గిల చేస్తాయి ॥ (6)

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మశీదు నీ వాసమా! మరి ధుని ఎందుకు సదా ।
ధునిలో కర్రలు కాల్చి, లోకుల కందిస్తావు ఊదిని సదా ॥ (7)

ఉదయం నుండీ భక్తులందరూ చేరతారు నిన్ను పూజించ ।
రవి నెత్తిపైకి వచ్చేదాకా ఉండి, చేస్తారు మధ్యాహ్న ఆరతి ॥ (8)

పార్షదగణం మాదిరిగా నీ చుట్టూ మూగుతారు భక్త సమూహం ।
చౌరి చామరాలను ధరించి, ఊపుతారు నీ తలపై మృదువుగా ॥ (9)

వాయిద్యాలు మ్రోగుతాయి, సన్నాయిలు ఆలాపన చేస్తాయి, గంటలు నాదమొనరిస్తాయి।
నడుంపట్టాలు ధరించి వెండి బెత్తాలవారు నీ మహిమను కీర్తిస్తారు ॥ (10)

ఆరతి సమయంలో దివ్యాసనంలో ఉండే విష్ణువువే నువ్వు ।
ప్రదోషకాలంలో ధునివద్ద అవుతావు మదన దహనుడవు నువ్వు ॥ (11)

త్రిమూర్తుల లీలలను నీయందు చూస్తాము అనుదినం ।
అవన్నీ మాకెంతో ఆనందకరాలు ఓ బాబా సాయీ ॥ (12)

అయినా నా మనసు విచ్చలవిడిగా తిరుగుతూనే ఉంటుంది ।
దీనిని స్థిరం చేయమని వినీతుడనై ప్రార్థిస్తున్నాను నేను ॥ (13)

అధమాధముడను, మహాపాతకుడను నీ శరణు జొచ్చాను ।
ఈ దాసగణు త్రితాపాలను నివారించుము ఓ గురు రాయ ॥ (14)

సాయి పాదాలను వదలి, మనం గంగా, గోదావరి తీర్థాలకు యాత్ర చేయనవసరం లేదు; సాధు మహిమను తెలిపే ఈ కీర్తనను వింటే చాలు, అద్భుతమైన సాయీ సచ్చరిత్రను భక్తి చిత్తంతో శ్రవణం చేస్తే చాలు ధన్యులమౌతాం.

## బాబా వివరాలు

శ్రీ సాయినాథుడు మొదటిసారిగా శిరిడీ గ్రామంలో, ఒక వేప చెట్టు క్రింద, పదహారు సంవత్సరాల యువకునిగా కనిపించాడు. ప్రథమ దర్శనంలోనే సాయిబ్రహ్మజ్ఞానిగా కనిపించాడు. స్వప్నంలో కూడా అతనికి విషయ వాసనలు లేవు. మాయను అతను పూర్తిగా త్యాగం చేశాడు. మోక్షం అతని పాదాల ముందు పొర్లుతుంటుంది. **బాబా ఏ దేశంలో జన్మించాడు? ఏ పవిత్ర వంశంలోనివాడు? అతని తల్లిదండ్రులెవరు? ఈ విషయాలు ఎవరికీ తెలియవు. అతని పూర్వీకులు ఎవరు? అతని తండ్రి ఎవరు? అతని తల్లి ఎవరు? ఈ విషయాల గురించి బాబాను అడిగి అడిగి అందరూ అలసిపోయారు. కాని ఎవరు కూడా తగిన సమాధానాలు పొందలేకపోయారు. అతను తల్లిదండ్రులను, ఆప్తులను, బంధువులను, జాతిని, వంశాన్ని, సర్వసంసారాన్ని త్యాగం చేశాడు.**



మొదట్లో ఈ యువకుడు (బాబా) ఎర్రగా–అందంగా–పుష్టిగా ఉండేవాడు. ఒక వేప చెట్టు క్రింద ప్రశాంతంగా, ధ్యాన మగ్నుడై కూర్చుని ఉండేవాడు. ఆ కుర్రవాడు అంత కఠిన తపస్సు చేయటం చూసి గ్రామస్థులంతా విస్మయం చెందేవారు. అంత లేతవయసులో అతను చలిని–వేడిని కూడా సమానంగా గ్రహించేవాడు. ఇరుగు పొరుగు గ్రామాల నుండి కూడా జనం శిరిడీకి వచ్చి, ఈ యువకుని దర్శనం చేసుకునే వారు. దినంలో అతను ఎవరితోనూ సాంగత్యం చేసేవాడు కాడు. రాత్రి అతను ఎవరికీ దేనికీ భీతి చెందేవాడు కాడు 'ఈ కుర్రవాడు ఎక్కడి నుండి వచ్చాడో?' అన్న ప్రశ్న ఒక్కటే అందరినీ చింతకు లోను చేసింది. అతని రూపం సుందరం. అతన్ని చూస్తే చాలు హృదయంలో ప్రేమ ఉప్పొంగేది.

## సాయి తపో స్థానం

అతను ఎవరివద్దకూ వెళ్లేవాడు కాదు. రాత్రింబవళ్లూ వేపచెట్టు వద్దే ఉండేవాడు. ఈ అబ్బాయి నిజంగా సామాన్యుడు కాడని అందరూ అనుకునేవారు. బాహ్యానికి అతను కుర్రవాడే! కాని వర్తనంలో అతను గొప్ప గొప్ప వారిని కూడా మించిపోయి ఉన్నాడు. పూర్ణ వైరాగ్య అవతారమే అతను! ఒకరోజు ఒక వింత జరిగింది. కొందరిని ఖండోబా పూనాడు. జనం వారిని ప్రశ్నించారు. ఈ అబ్బాయి తల్లిదండ్రులైన ఆ పుణ్యాత్ములు ఎవరు? ఇతను ఎక్కడి నుండి ఎలా ఇక్కడికి వచ్చాడు? అని ఒకరడిగారు. అప్పుడా దేవుడు, "గునపం, పార తీసుకుని రండి. నేను చూపించిన చోట త్రవ్వండి. ఈ బాలుని గూర్చిన వివరాలు మీకు తెలుస్తాయి" అని చెప్పాడు. అలాగే వారు గ్రామసరిహద్దు గోడవద్ద, ఆ వేపచెట్టు క్రింద గునపాలతో త్రవ్వారు. చివరికి వారికి ఇటుకలు కనిపించాయి. ఆ ఇటుకలను తొలగిస్తే, వారికో భూగర్భ గృహం కనిపించింది. దానిలో నాలుగు లోహపు ప్రమిదలు వెలుగుతున్నాయి. ఆ భూగర్భ గృహద్వారాన్ని ఒక పెద్ద బండ మూసి ఉంది. ఆ భూగృహంలో సున్నంతో వేసిన గచ్చుంది. అందులో ఒక పీట, గోముఖి, జపమాలలున్నాయి. పన్నెండు సంవత్సరాలు ఈ బాలుడు ఇక్కడ తపస్సు చేశాడని ఆ ఖండోబా తెలిపాడు.

## గురుస్థానం

కాని సాయి మాత్రం వారితో ఆటలాడుకున్నాడు. వారికి వేరే ఒక కథను చెప్పాడు. "ఇది మా గురుస్థానం" ఇది పవిత్రమైనది. దీనిని మునుపటి లాగే మూసివేయండి" అని చెప్పాడు. బాబా స్వాభావికంగానే వినోద ప్రియుడు. ఆ భూగృహం అతని నివాసమే కావచ్చు. అయినా అది అతని గురుస్థానం అని చెబితే మాత్రం వచ్చే నష్టమేముందీ? ఆ స్థానం మహిమ ఏమైనా తగ్గుతుందా? బాబా ఆజ్ఞతో, ఆ భూగృహాన్ని మరల మూసివేశారు. అది బాబా గురుస్థానంగా నిలిచిపోయింది. బాబాకు వేపచెట్టు, అశ్వత్థంలా ఔదుంబరంలా పరమ పవిత్రమైనది. బాబా కది అత్యంత ప్రియమైనది. అతను దానిని ఎంతో గౌరవించేవాడు. మ్హాళ్సాపతీ,

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇతరులు కొందరు అప్పటి శిరిడీ వాసులు, అది బాబా గురుస్థానమని, సమాధి అని దానికి వందనం చేస్తుంటారు. ఈ సమాధి సన్నిధిలో బాబా 12 సంవత్సరాలు మౌనంగా ఉంటూ తపస్సు చేశారని ఈ గ్రామస్థులు భావిస్తూ ఉంటారు.

## సాఠేవాడా (భవనం)

సాఠే సాహెబ్ బాబా భక్తుడు. అతను ఈ సమాధి స్థానం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని వేపచెట్టుతో సహా కొనేశాడు. అక్కడ ఒక పెద్ద భవంతిని కట్టాడు. సమాధిని కేంద్రంగా చేసి, చుట్టూ నాలుగు వరండాలు నిర్మించాడు. మొదట్లో ఈ భవంతి, ఈ వాడా యాత్రికులకు వసతి స్థానంగా ఉండేది. వేపచెట్టు చుట్టూ సాఠే ఒక గోడను కట్టించాడు. దక్షిణోత్తరంగా అతను పై అంతస్థు నిర్మించాడు. ఉత్తరంగా మెట్ల నిర్మాణం జరిగినప్పుడు, అతను ఆ భూగృహాన్ని చూపించాడు. ఆ మెట్ల క్రింద దక్షిణాభిముఖంగా ఒక అందమైన గూడు ఉంది. దాని ముందు ఉత్తరాభిముఖంగా భక్తులు కూర్చునే వారు. "గురు శుక్రవారాల్లో సూర్యాస్తమయంలో వేపచెట్టు క్రింద స్థలాన్ని ఆవుపేడతో కల్లాపి చల్లి శుభ్రం చేసి, అగరువత్తులు వెలిగిస్తే, ధూపం వేస్తే శ్రీహరి ప్రసన్నుడై సుఖాలనిస్తాడు". ఇవి సాక్షాత్తుగా బాబా నోటివెంట వెలువడిన వచనాలే సుమా!

## దీక్షిత్‌వాడా (భవనం)

తర్వాత దీక్షిత్ వాడా నిర్మాణమైంది. దానికి ముందు ఒక రాతి భవంతిని నిర్మించారు. శ్రీ బూటి దానిని కట్టాడు. ధర్మకార్యాలు చేయడంలో దీక్షిత్ ప్రసిద్ధుడై ఉన్నాడు. అతను భక్తి విశ్వాసాలకు ప్రతిరూపం. అతను ఇంగ్లాండ్ వెళ్ళినప్పుడు అతనిలో పారమార్థిక బీజాలు నాటుకున్నాయి. మధుర, కాశీ, ద్వారకా లాంటి పుణ్యక్షేత్రాలు కాకుండా, హిందువులు బహిష్కరించిన ఇంగ్లాండ్ అతని పారమార్థిక జీవన యాత్రకు ఆరంభం ఎలా అయిందని, శ్రోతలు ప్రశ్నించవచ్చు. కాశీ, ప్రయాగ, బదరీ, కేదార్, ప్రారబ్ధవశాన అతనికి ఏర్పడిన కుంటితనం, సాయి దర్శనానికి మూల కారణమైంది.

## దీక్షిత్ కుంటితనం

అతను ఇంగ్లాండ్‌లో ఉండగా, అతని కాలు జారింది. అది కుంటిదైంది. అదే శ్రీసాయితో కలవటానికి దారితీసే సుయోగంగా మారింది! చాందోర్కర్‌ను దీక్షిత్ ఒకసారి కలిశాడు. అతని ద్వారానే దీక్షిత్‌కు సాయి గురించి తెలిసింది. "నువ్వొక సారిసాయి దర్శనభాగ్యాన్ని పొందు. వెంటనే, నీ కుంటితనం పోతుంది" అని చాందోర్కర్ చెప్పాడు. కాని తన అంగవైకల్యాన్ని పెద్ద లోపంగా దీక్షిత్ భావించలేదు. తన మనో వైకల్యాన్నే లోపంగా భావించాడు. దాన్ని చక్కదిద్దుకోవటానికే అతను సాయిని దర్శించ దలిచాడు.



## దీక్షిత్ సాయి దర్శనం-రాత్రి ఆరతి

1909 సంవత్సరం, నవంబరు 25 తేదీన, దీక్షిత్ శ్రీసాయి పవిత్ర దర్శనాన్ని మొదటిసారిగా పొందగల్గాడు. అదే సంవత్సరం, డిసెంబర్‌లో అతను మరొక్కసారి సాయి దర్శనానికి శిరిడీ వెళ్లాడు. ఈ మారుమాత్రం అతనికి అక్కడే చాలాకాలం ఉండాలనిపించింది. ఆ మరుసటి సంవత్సరం 1910లో అతను 'వాడా' కోసం పునాది వేశాడు. బాబా అనుమతి ఇచ్చాడు. ఆ రోజు డిసెంబరు 10. ఈ రోజుకు మరో విశిష్టత కూడా ఉంది. ఈ రోజునుండే బాబాకు భక్తి ప్రేమయుక్త రాత్రి ఆరతి మొదలైంది. అతను చావడికి పడుకోవటానికి వెళ్లే ముందు ఈ ఆరతిని ఇవ్వటం మొదలు పెట్టారు.

## బూటీవాడాయే సమాధి మందిరం - పూదోట

1911లో, శ్రీరామనవమి రోజున దీక్షిత్ గృహప్రవేశం జరిగింది. తర్వాత ఎంతో ఖర్చుపెట్టి బూటి కూడా ఒక వాడాను నిర్మించాడు. మహా సమాధి తర్వాత బాబాను అందులోనే సమాధి చేశారు. ఈ బూటివాడా ప్రాధాన్యత మరొకటి కూడా ఉంది. ఆ వాడా ఉండే స్థలంలో, మొదట్లో ఒక అందమైన పూదోట ఉండేది. బాబా స్వయంగా దానిని పెంచాడు.

శ్రోతలతో పాటుగా హేమాడ్ శ్రీసాయి చరణాలకు ప్రణామం చేస్తున్నాడు. అతని చరణాల్లో శరణు వేడుకుంటున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,<br>
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,<br>
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,<br>
"సాయి సమర్థ అవతరణం'<br>
అనే నాల్గవ అధ్యాయం (4) (సంక్షిప్తం) సంపూర్ణం ॥<br>
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు॥<br>
॥శుభం భవతు॥ హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

...మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 5

## శిరిడీ నుండి సాయిబాబా మాయం కావడం మరల హఠాత్తుగా తిరిగి రావడం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### చాంద్‌పాటిల్ గుర్రం కథ

ఔరంగాబాద్ జిల్లాలో 'ధూప్‌ఖేడ' అనే గ్రామంలో చాంద్‌పాటిల్ అనే ఒక ముసల్మానున్నాడు. ఔరంగాబాద్‌కు ప్రయాణం చేస్తూ, అతను మధ్య మార్గంలో తన గుర్రాన్ని పోగొట్టుకున్నాడు. రెండు నెలలుగా దాని కోసం వెదుకుతూ తిరుగుతున్నాడు. కాని అది దొరకనే లేదు. "ఇక అది దొరికే ఆశ లేదు" అని నిరాశ చెందాడు.

### సాయిని చూచుట-సాయి మహిమ

చివరికి మరేమీ చేసేది లేక తన గుర్రం జీనును వీపుపై వేసుకుని, తాను వచ్చిన మార్గంలో తిరుగుముఖం పట్టాడు. అతను నాలుగున్నర కోసులు (తొమ్మిది మైళ్లు) నడిచాడు. అతను వస్తున్న మార్గంలో ఒక మామిడి చెట్టు ఉంది. ఆ చెట్టు క్రిందే అతను ఈ రత్నాన్ని (సాయిబాబాను) చూశాడు. ఆ రత్నం (బాబా) తలపై టోపీ ఉంది. శరీరమంతా పొడవైన కఫినీ (చొక్కా) ఉంది. పొగాకును పొడి చేస్తూ,



ఆ పొడిని చిలుంలో అతను నింపుతున్నాడు. అప్పుడొక అద్భుత సంఘటన జరిగింది. చాంద్‌పాటీల్ ఆ మార్గంలో వెళుతున్నాడు. అప్పుడు అతను ఆ ఫకీరు తనను పిలవటం విన్నాడు. "ఓ పెద్దమనిషీ, ఇలా రా, ఇటు రా, ఈ చిలుంత్రాగు. ఆ తర్వాత వెళ్దువుగానిలే. ఇటు వచ్చి, కాసేపు ఈ చెట్టునీడ కూర్చో. విశ్రాంతి తీసుకో. ఔనూ, నీ వీపుపైన జీనుందేమిటి? అది దేని కోసం?" అని ఆ ఫకీరు అడిగాడు. "నా గుర్రం తప్పి పోయిందయ్యా" అని చెప్పాడు పాటీల్. "అలాగా, ఈ కాలువ వెంట వెళ్లి వెదికి చూడు. దొరుకుతుంది" అన్నాడు ఆ ఫకీరు.

నిజంగానే వెంటనే పాటిల్‌కు తన గుర్రం దొరికింది! చాంద్‌పాటిల్ విస్మితుడయ్యాడు. "నిజంగా నేనొక అవలియాను (సిద్ధుడిని) కలిశాను. ఈ అద్భుతకృత్యం సాటిలేనిది. ఇతను మానవమాత్రుడు కాదు సుమా!" అనుకున్నాడతను. అతనప్పుడు గుర్రంతో సహా తిరిగి వచ్చాడు. ఆ ఫకీరు అతన్ని కూర్చోమని చెప్పాడు. తన చేత్తో చిమ్టాను పైకి తీశాడు. దాన్ని నేలలోకి గుచ్చాడు. గుచ్చి ఆ చిమ్టాతో, ఆ నేల నుండి ఒక నిప్పు కణాన్ని పైకి తీశాడు. ఆ నిప్పును తన చేతిలోని చిలుంలో పెట్టాడు. తర్వాత సట్కాను తీసుకున్నాడు. చిలుంను కప్పి చుట్టటానికి తడిబట్ట కావాలి. అప్పుడక్కడ బట్టను తడపడానికి నీరు లేదు. ఆ ఫకీరు తన సట్కాతో నేలపైన కొట్టాడు. అంతే నీరు ఉబికిపైకి వచ్చింది. ఆ ఫకీరు బట్టను ఆ నీటిలో తడిపాడు. తర్వాత పిండాడు. ఆ తడిబట్టను చిలుం గొట్టం చుట్టూ చుట్టాడు. తాను స్వయంగా చిలుం పీల్చాడు. పాటీల్‌కు ఇచ్చి అతనితోనూ త్రాగించాడు. ఇదంతా చూస్తున్న పాటీల్‌కు మతి పోయింది. పాటీల్ ఆ ఫకీర్ను తన ఇంటికి రమ్మని అభ్యర్థించాడు. తన ఇంటికి వచ్చి, ఆ ఇంటిని పావనం చేయమని అడిగాడు. ఆ ఫకీరు వెంటనే పాటీల్ కోరికను మన్నించాడు.

### 'సాయి' శిరిడీలో ఉండిపోవటం

మరునాడే పాటీల్‌తో పాటు ఉండటానికి ఆ ఫకీరు అతని గ్రామానికి వెళ్లాడు. కొంత కాలం అక్కడ ఉన్నాడు. ఈ చాంద్‌పాటీల్ ధూప్‌ఖేడ గ్రామానికి గ్రామాధికారి. అతని భార్య మేనల్లునికి, శిరిడీలోని వధువుతో వివాహం నిశ్చయమైంది. అందుకని, ముహూర్త సమయానికి పెండ్లివారంతా ఎద్దుల బండ్లలో, గుర్రాలపైన శిరిడీకి బయలుదేరి వచ్చారు. అప్పుడు చాంద్‌భాయి యందున్న ప్రేమ కొద్దీ, బాబా కూడా ఆ పెండ్లి ఊరేగింపులో చేరాడు. పెండ్లి తంతు ముగిసింది. పెండ్లి వారంతా శిరిడి నుండి తిరిగి వెళ్లిపోయారు. కాని బాబా మాత్రం శిరిడీలోనే ఉండి పోయాడు. అలా బాబా శిరిడీలో శాశ్వతంగా నిలిచి పోయాడు. అతను హిందువు కాదు. యవనుడు (ముసల్మాను) కాదు. అతను జాతి-వంశ-కుల-గోత్రరహితుడు. నిజబోధ స్థితియే అతని స్వరూపం. జనులతన్ని సాయీ-సాయీ అంటారు. అదతని నిజమైన నామమా? నిజంగా కానే కాదు. గౌరవంగా అతన్ని మొదట్లో 'యా సాయీ (రా సాయీ)' అని పిలిచారు. అదే అతని పేరుగా మారిపోయింది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## మ్హాళ్సాపతి పెట్టిన పేరు 'సాయి'

ఖండోబా దేవాలయ సమీపంలో మ్హాళ్సాపతి స్థలం ఉంది. మొదట్లో ఈ స్థలం భగత్ మాహాళ్సాపతిదే. ఇది అమిన్‌భాయి స్వంతమైంది. పెండ్లి ఊరేగింపు వచ్చి ఈ స్థలంలోనే, ఒక మర్రి చెట్టు నీడన దిగింది. అందరితో పాటుగా, పెండ్లివారితో బాబా కూడా ఇక్కడ బండి దిగేశాడు. ఈ యువ ఫకీరు బండి నుండి దిగగానే, మొట్టమొదట భగతే అతన్ని చూశాడు. 'యా సాయీ' (దయచేయి సాయీ) అని సంబోధిస్తూ బాబాను అతను ఆహ్వానించాడు. ఆ క్షణం నుండీ, అదే (సాయీ అన్నదే) బాబాకు పేరై పోయింది. ఆ తర్వాత జనులు సాయీ-సాయీ అంటూ బాబాను పిలువసాగారు. అతనప్పుడక్కడ (మ్హాళ్సాపతి స్థలంలో) చిలుం పీల్చాడు. తర్వాత మశీదుకు వెళ్లి అక్కడే ఉండిపోయాడు.

## సాయి ఆత్మీయులు

సాయి తరచుగా దేవీదాస్‌తో కలిసి ఆనందించే వాడు. అప్పుడప్పుడు అతను చావడీలో కూర్చునేవాడు. మరికొన్ని తడవలు అతను మారుతి ఆలయంలో ఉండేవాడు. అలా అతను స్వచ్ఛందంగా ఆనందించేవాడు. బాబా రావటానికి ఎంతో కాలం పూర్వమే, దేవీదాస్ శిరిడీ గ్రామానికి వచ్చి ఉంటున్నాడు. 'మహానుభావీ' మతశాఖకు చెందినవాడు జానకీదాస్ గోసావీ కూడా దేవీదాస్ తర్వాత శిరిడీకి వచ్చాడు. మహారాజ్, ఈ జానకీదాస్ దగ్గరికి వచ్చి మాట్లాడుతూ ఉండేవాడు. లేదా జానకీదాసే మహారాజ్ ఉన్నచోటకి వెళ్లి మాట్లాడేవాడు. ఇద్దరు కూడా పరస్పర ప్రేమతో కలుసుకునే వారు. క్రమం తప్పకుండా సమావేశ మయ్యేవారు. అలాగే గంగాగీర్ అనే గృహస్థుడు కూడా తరచుగా శిరిడీకి వచ్చేవాడు. అతను సుప్రసిద్ధమైన వైష్ణవుడు. పుణతాంబేలో ఉండేవాడు.

## సాయి శ్రేష్ఠరత్నం - గంగాగీర్ వాక్కు

సాయి రెండు చేతులతో మట్టికుండల్లో బావినుండి నీరు తెచ్చేవాడు. అది చూసి బువా (గంగాగీర్) స్పష్టంగా, "ఈ శిరిడీ ధన్యం; మరెంతో భాగ్యవంతం. ఈ శ్రేష్ఠరత్నాన్ని ఇది పొందింది" అని చెప్పాడు. "ఈ రోజు ఇతను తన భుజస్కందాలపై నీటికుండలను మోస్తున్నాడు. కాని ఇతను సామాన్యుడు కాదు. ఈ నేల చేసుకున్న అపారపుణ్యం కొద్దీ, ఇతను ఇక్కడికి వచ్చాడు" అని వివరించాడు. అలాగే ఆనంద నాథుడనే ప్రఖ్యాత సాధువు 'యేవల' గ్రామంలో ఒక మఠాన్ని నిర్మించుకున్నాడు. శిరిడీ వాసులతో కలిసి అతనొకసారి శిరిడీ వచ్చాడు.

## సాయి వజ్రం - ఆనందనాథవాణి

మహాపురుషులైన అక్కల్ కోట్ మహారాజ్ శిష్యుడు ఈ ఆనందనాథుడు. అతను సాయీని చూసి "ఇతను వజ్రం, అతి విలక్షణ వజ్రం" అన్నాడు. "నేడితను చెత్తకుప్పలో అణగిమణిగి (మట్టిలో మాణిక్యంలా కూరుకుపోయి) ఉండవచ్చు. కాని ఇతను నిస్సందేహంగా వజ్రమే. గాజుముక్క కాదు" అని చెప్పాడు. బాబా ఇంకా తరుణవయసులో ఉన్నప్పుడు ఆనందనాథుడు అన్న మాటలివి సుమా!



## సాయి పూదోటను పెంచుట

ఆ రోజుల్లో సాయీ జుట్టును బాగా పెంచుకొనేవాడు. క్షౌరం చేయించు కునేవాడు కాదు. పహిల్వాన్ మాదిరిగా అతనప్పుడు దుస్తులు ధరించేవాడు. అప్పుడ తనికి తరుణ వయసు. అతను రహాతాకు వెళ్ళినప్పుడల్లా, తిరుగు ప్రయాణంలో మల్లె, చామంతి మొదలైన పూలమొక్కలను పట్టుకు వచ్చేవాడు. ఖాళీస్థలాల్లో వాటిని స్వయంగా నాటేవాడు. అంతే కాదు, క్రమం తప్పకుండా వాటికి నీరు కూడా తానే పోసేవాడు. వామన్ తాత్యా ఆతని భక్తుడు. అతను సాయీకి రెండు కాల్చని పచ్చి మట్టి కుండలను ప్రతిరోజూ ఇచ్చేవాడు. వాటితో బాబా స్వయంగా ఆ పూల మొక్కలకు నీరు పోసేవాడు. బావివద్ద రాతి కుండీ (పాత్ర) ఉండేది. అందులోని నీటిని రెండు కుండల్లో నింపుకునేవాడు బాబా. తర్వాత వాటిని భుజాల కెత్తుకుని, చెట్లకు నీరు పట్టేవాడు. సూర్యుడు అస్తమించగానే, ఆ కుండలను వేప చెట్టు క్రింద పెట్టేవాడు. వాటిని అక్కడ పెట్టగానే, వెంటనే అవి వాటంతట అవే పగిలి పోయేవి. మరునాటి ఉదయం తాత్యా మరి రెండు క్రొత్త కుండలను తెచ్చి అతనికి ఇచ్చేవాడు. పచ్చి కుండలను చక్కగా, బాగా కాలిస్తే అవి గట్టి పడతాయి. చాలాకాలం వరకు పనికి వస్తాయి. కాని బాబా పచ్చి కుండలనే తీసుకునే వాడు. అలా కుమ్మరి, కుండలను బట్టీలో కాల్చకుండానే అమ్ముకో గలిగేవాడు.

## సాయియే అక్కల్‌కోట మహారాజు

ఈ విధంగా బాబా మూడు సంవత్సరాలు గడిపాడు. ఆ ఖాళీస్థలంలో అతను ఒక చక్కని తోటను పెంచి పెద్దచేశాడు. తోట ఉన్న ఈ స్థలంలోనే నేడు ఒక 'వాడా' (భవంతి) బూటీవాడా ( సమాధిమందిరం) నిర్మాణమైంది. ఇదే స్థలంలో, వేపచెట్టు క్రింద, భాయీ అనే ఒక భక్తుడు, స్వామి సమర్థ అక్కల్‌కోట్ మహారాజ్ పాదుకలను ప్రతిష్ఠించాడు. అతనికి కనిపించి కలలో స్వామి సమర్థుడు "ప్రస్తుతం నేను శిరిడీలో ఉంటున్నాను. కాబట్టి నువ్వు శిరిడీకి వెళ్లు" అని అతన్ని ఆదేశించాడు.

## సాయి పహిల్వాన్‌తో ఓడిపోవుట

ఒకరోజుఆశ్చర్యకరమైన సంఘటన ఒకటి జరిగింది. మోహిద్దీన్ తమల పాకులు-వక్క-పొగాకు మొదలైనవి అమ్ముకునే వాడు. అతనికి, బాబాకు మధ్యన ఏదో తగాదా వచ్చింది. అది రగిలి పెద్దదై పోట్లాటకు దారి తీసింది. ఇద్దరూ తీవ్రంగా (కుస్తీ) కలియపడ్డారు. ఇద్దరూ కూడా కుశలురైన పహిల్వానులు (కుస్తీ వస్తాదులు). మొహిద్దీన్ క్రమంగా ప్రబలుడయ్యాడు. బాబా హతబలుడు (తక్కువ బలం గలవాడు) అయ్యాడు. అందుకని ఓడిపోయాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## సాయి వేషంలో మార్పు

అప్పటి నుండి బాబా తన వస్త్ర ధారణను మొత్తం మార్చుకున్నాడు. కఫనీ–లంగోటాలను ధరించటం మొదలు పెట్టాడు. తలకు ఒక గుడ్డను చుట్టుకోసాగాడు. (కఫనీ=మోకాళ్ల క్రింది వరకూ ఉండే పొడవైన చొక్కా, లంగోట=కౌపీనం). ఒక గోనెసంచిని తనకు ఆసనంగా వేసుకోసాగాడు. దానినే పడుకునేందుకు వాడుకునేవాడు. చినిగిన గుడ్డలే ధరించి అతను తృప్తిగా ఉండేవాడు. **"బీదవారే నిజంగా బాద్‌శాహ్ (చక్రవర్తు)లు. శ్రీమంతుల కన్నా లక్షరెట్లు వారు మిన్న. బీదవారికి అల్లా (భగవంతుడు) తోడునీడగా ఉంటాడు"** అంటూ సాయి ఎప్పుడూ చెబుతుండేవాడు.

## సాయి కాలయాపన-సాయి అనుగ్రహం

రోజులు గడుస్తున్న కొద్దీ, సాయినాథుడు కేవలం తనను ఎవరైన ఏమైన అడిగినప్పుడే బదులివ్వసాగాడు. తనంత తానుగా ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు. దినమంతా బాబా వేపచెట్టు క్రింద కూర్చునే వాడు. ఆ గ్రామ పొలిమేరలో ఒక వాగు ప్రవహించేది. దాని ఒడ్డున ఒక తుమ్మచెట్టు ఉంది. నేలకు సమాంతరంగా, ఆ చెట్టుకొమ్మ ఒకటి ఉంది. అప్పుడప్పుడు బాబా ఆ కొమ్మ క్రింద కూర్చునేవాడు. శిరిడీకి దాదాపు ఒక మైలు దూరంలో నిమ్‌గాంవ్ ఉంది. బాబాకు మనసైతే, అప్పుడప్పుడు అతను పగటిపూట ఆ ఊరివైపుకు వెళ్లేవాడు. స్వేచ్ఛగా తిరిగేవాడు. నిమ్‌గాంవ్‌కు ప్రసిద్ధ త్రింబకడేంగళే జాగీర్దార్ (భూస్వామి)గా ఉండేవాడు. బాబా సాహెబ్ డేంగళే అతని వారసుడు. బాబాకు ఈ బాబాసాహెబ్ అంటే ఎంతో ప్రీతి ఉండేది. బాబా నిమ్‌గాంవ్ వైపు వెళ్ళినప్పుడల్లా, అతను బాబాసాహెబ్ ఇంటికి వెళ్లేవాడు. అతనితో మాట్లాడుతూ ఆ దినమంతా ప్రీతిగా అక్కడ గడిపేవాడు. బాబాసాహెబ్‌కు ఒక తమ్ముడున్నాడు. అతని పేరు నానాసాహెబ్, అతనికి పిల్లలు లేరు. అందుకని అతనెప్పుడూ చింతామగ్నుడై ఉండేవాడు. అతని మొదటి భార్యకు పిల్లలు కలిగే అవకాశం కనిపించలేదు. అందుకని అతను రెండవ పెళ్లి చేసుకున్నాడు. అతనికి (నానాకు) ఒక కొడుకు పుట్టాడు.

## సాయి కీర్తి పెరగుట

ఆ తర్వాత సాయి పేరు ప్రఖ్యాతులు దూరదూర ప్రాంతాలకు వ్యాపించాయి. సాయి దర్శనం కోసం గుంపులు గుంపులుగా జనులు శిరిడీకి రాసాగారు. ఈ సాయి గురించిన వార్తలు అహ్మద్‌నగర్ జిల్లాకు కూడా చేరుకున్నాయి. అహ్మద్ నగర్‌లో, నానా,ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కువగా తిరిగేవాడు. ప్రభుత్వ అధికారులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవాడు. చిదంబర్ కేశవ్ అనే అధికారి కూడా వారిలో ఒకడు. అతను డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కు సెక్రటరీగా పని చేసేవాడు. నానా అతనికో ఉత్తరం రాశాడు. అతణ్ణి భార్యా బిడ్డలు, మిత్రులు, బంధువులందరితో శిరిడీకి



వెళ్లమని, సాయి సమర్థుని దర్శించమని ఆ ఉత్తరంలో తెలిపాడు. ఈ దర్శనం అత్యంత విలువైనదని పేర్కొన్నాడు.

## మశీదులో సాయి దర్శనం

బాబా యశస్సు విస్తరిస్తున్న కొద్దీ, ఇలా అతని వద్దకు ఒకరి తర్వాత ఒకరుగా చాలామంది రావటం మొదలుపెట్టారు. అలా అతని అనుయాయి వర్గం పెరిగిపోయింది. బాబాకు ఎవరి సాంగత్యమూ అక్కర్లేదు. అయినా దినమంతా అతన్ని భక్తులు చుట్టుముట్టి ఉండేవారు. సూర్యుడు అస్తమించిన తర్వాత అతను శిరిడీలోని పాడుపడిన మశీదులో నిద్రించేవాడు. బాబా ప్రక్కన చిలుం, పొగాకు, రేకు డబ్బా, సటాకా ఎప్పుడూ ఉండేవి. అతను పొడవైన వదులుగా ఉండే కఫనీని ధరించేవాడు. తలకు తెల్లని గుడ్డను చుట్టుకునే వాడు. అతనా తెల్లని శుభ్రమైన గుడ్డను తలచుట్టూ బిగించి కట్టుకునే వాడు. ఎడమ చెవి వద్ద దాన్ని మెలి త్రిప్పి ముడివేసేవాడు. గోసావి జట మాదిరిగా ఉండేదది. ఒక్కోమారు వారం - పది రోజుల వరకు కూడా అతను స్నానం చేసేవాడే కాదు. వట్టి కాళ్ళతోనే (చెప్పులు లేకుండా) నడిచేవాడు. ఒక గోనె సంచిని మాత్రమే తన ఆసనంగా వేసుకునేవాడు. ఆ గోనె పట్టాయే ఎప్పుడూ అతని ఆసనంగా ఉండేది. మెత్తనిదిండ్ల సుఖం అతనెరుగడు. తనకేది ప్రాప్తించిందో, దానిలోనే అతను పూర్ణతృప్తుడై ఉండేవాడు.

## ధుని వెల్గించటానికి కారణం

పాతబడిపోయి-చిరుగులు పడిపోయిన ఆ గోనెపట్టాయే అతని కెంతో ఇష్టమైన ఆసనం. అది దివారాత్రాలు ఎప్పుడూ ఆ చోటనే ఉండేది. ఆసనం కోసం అది తప్ప మరేది ఉండేది కాదక్కడ. అతను కేవలం కఫనీ మాత్రమే ధరించేవాడు. మరి వేరే ఏమీ వేసుకునేవాడు కాదు. అయితే చలిని తప్పించుకోవటానికి అక్కడ 'ధుని' మాత్రం ఉండేది. మశీదులో దక్షిణ ముఖంగా బాబా కూర్చునేవాడు. తన ఎడమ చేతిని కట్టడాపైన ఆనించే వాడు, ఈ గోనెపట్టా పైననే ఆసీనుడయ్యేవాడు. అలా కూర్చుని తన ముందున్న 'ధుని'నే ఏకాగ్రంగా చూస్తుండేవాడు. అహంకారాన్ని -కామనలను, వివిధ చిత్తవృత్తులను, ప్రాపంచిక ప్రలోభాలను, యుక్తి ప్రయుక్తుల నన్నింటినీ, అతను 'ధుని'లో ఆహుతి చేస్తున్నట్లుగా అనిపించేది. 'జ్ఞానాభిమానం' అనే సమిధలను వేసి ఆ ధునిలోని అగ్నిని బాబా ప్రజ్వలింప చేసేవాడు. నిరంతరం 'అల్లా మాలిక్' అంటూ అతను అల్లా పతాకాన్ని ఎగురవేసేవాడు. ఆ మశీదు ఎంత ఇరుకుగా ఉండేదో! రెండున్నర అంకణాల మేరమాత్రమే ఆ మశీదులోని స్థలం ఉండేది. ఆ ఇరుకు స్థలంలోనే బాబా ఉండేవాడు, కూర్చునేవాడు. తిరిగేవాడు, అందరినీ కలిసే వాడు. అందులోనే నిద్రించేవాడు. మొదట్లో బాబా దగ్గరికి నిర్భయంగా భక్తులెవ్వరూ వెళ్లలేకపోయే వారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## బాబా నృత్యగానాలు – దీపాలు వెల్గించుట

తకియాలో 1912వ సంవత్సరం నుండీ అంతా మారిపోయింది. ఆ సంవత్సరం నుండే మశీదులో మార్పులు – చేర్పులు నిజంగా మొదలయ్యాయి. మశీదులో మోకాళ్ల లోతువరకు గుంతలుండేవి, గోతులుండేవి. భక్తులు ప్రేమతో శ్రమించి, ఆ నేలనంతా చదును చేసి, దానిపైన షాబాద్ రాళ్లు పరిచారు. మశీదులో నివసించటానికి పూర్వం బాబా 'తకియా'లో ఉండేవాడు. అది ఫకీరులు విశ్రమించే స్థలం. అతనక్కడ చాలాకాలం ఉన్నాడు. ఎంతో ఆనందంగా గడిపాడు. ఈ తకియాలోనే అతను తన కాళ్లకు గజ్జెలు కట్టుకునేవాడు. ఖంజీరా వాద్యనాదాలకు అనుగుణంగా నర్తనం చేసేవాడు. అంతే కాదు. ఎంతో మధురంగా పాడేవాడు కూడా. తొలి రోజుల్లో సాయి సమర్థుడు దీపాలు వెలిగించటంలో ఎంతో ఉత్సాహం చూపించేవాడు. అతను దుకాణాలకు వెళ్లి దీపాల కోసం వర్తకులను నూనె అడిగేవాడు. చేతిలో రేకుడబ్బా పట్టుకుని అతను స్వయంగా దుకాణాల్లో నూనె అడిగి దానిలో పోయించుకునేవాడు. తర్వాత ఆ నూనెను మట్టి ప్రమిదల్లో పోసేవాడు. తర్వాత అతను ఆ దీపాలను ఆలయంలోనూ, మశీదులోనూ దేదీప్యమానంగా వెలిగించేవాడు. ఇలా కొన్ని రోజుల వరకూ కొనసాగింది. దీపారాధన అంటే ఆతనికెంతో ప్రీతి. దీపావళి నాడు దీపోత్సవం చేసేవాడు. గుడ్డ పీలికలను వత్తులుగా చేసి, ప్రమిదల్లో పెట్టి, నూనె పోసి మశీదులో దీపాలు వెలిగించేవాడు.

## నీటితో దీపాలు

అతను ప్రతీరోజూ నూనెను ఉచితంగానే అడిగి తెచ్చేవాడు. ఒకసారి వర్తకులంతా, అతనికి వ్యతిరేకంగా కుట్రపన్నారు. ప్రతిరోజూ ఈ బెడదేమిటీ? అని అనుకున్నారు. తర్వాత బాబా ప్రతిరోజూలాగే నూనెకోసం వారి వద్దకు వెళ్లాడు. కాని వారందరూ నూనె ఇవ్వటానికి నిరాకరించారు. అంతే! ఎంత అద్భుత సంఘటన జరిగిందో!! అలా వారంతా నిరాకరించగానే, బాబా మారు మాటాడకుండా వెనుతిరిగాడు. మశీదుకు వచ్చాడు. ప్రమిదల్లో వత్తులు పెట్టాడు. ఆ వర్తకులంతా పరమాశ్చర్యంగా ఇదంతా చూస్తున్నారు. నూనె లేకండా అతనేం చేయబోతున్నాడో!! అన్న ఆలోచనలో పడ్డారు. మశీదు గూట్లో నుండి బాబా తన రేకుడబ్బా తీశాడు. దానిలో ఒకటి రెండు నూనె చుక్కలున్నాయి. సంధ్యా దీపం వెలిగించటానికి కూడా అది సరిపోదు. బాబా ఆ డబ్బాలో నీరుపోశాడు. ఆ నీటినంతా త్రాగేశాడు. తర్వాత శుద్ధజలం తీసుకున్నాడు. ఆ మంచినీటిని అతను ప్రమిదల్లో పోశాడు. వత్తులు బాగా తడిసేలా చూశాడు. తర్వాత వాటిని వెలిగించాడు. అవి దేదీప్యమానంగా వెలుగులను విరజిమ్మాయి!! నీరు అలా దీపజ్వాలగా వెలగటం చూసి, ఆ వర్తకులంతా ఆశ్చర్యచకితులయ్యారు. బాబాతో "మావద్ద నూనె లేదు" అని తాము అబద్ధం చెప్పి ఏమంత మంచిపని చేయలేదని వారనుకున్నారు.



## బాబా స్వరూపం

నూనె చుక్క కూడా లేకుండా, ఈ నీటిదీపాలు రాత్రంతా వెలుగుతూనే ఉన్నాయి. వర్తకులు సాయి అనుగ్రహాన్ని కోల్పోయారని అందరూ అనుకోసాగారు. "బాబాకు ఎంతటి అమోఘశక్తులున్నాయో!" అని అనుకున్నారు వర్తకులు. తాము అబద్ధం చెప్పి పాపం చేయటమే కాదు, బాబాను అనవసరంగా రెచ్చగొట్టామని వారు పదే పదే పశ్చాత్తాపం చెందసాగారు. బాబా రాగద్వేషాలకు, క్రోధాదులకు అతీతుడు కదా! అతను వర్తకుల చేష్టను మనసులో పెట్టుకోలేదు. అతనికి శత్రువులూ లేరు, మిత్రులూ లేరు. అతను ద్వంద్వాల కన్నింటికీ అతీతుడు. సర్వప్రాణులూ అతనికి సమానమే. ఇక మనం ఇందాక చెప్పుకుంటున్న కథను కొనసాగిద్దాం. మొహిద్దీన్ కుస్తీలో బాబాను జయించాడు కదా! ఆ తర్వాత ఏం జరిగిందో ఇక వినండి.

## జవహర్ అలీకి శిష్యుడు సాయి

ఈ కుస్తీ సంఘటన జరిగి ఐదు సంవత్సరాలు గడిచాయి. అప్పుడు జవహర్ అలీ అనే ఫకీరు తన శిష్యులతో పాటు రహాతాకు వచ్చాడు. అతను అహ్మద్‌నగర్‌లో నివసించేవాడు. వీరభద్ర ఆలయానికి దగ్గర్లో ఉన్న బయలు ప్రదేశాన్ని ఆ ఫకీరు ఎన్నుకున్నాడు. అక్కడ తన మకాం వేసుకున్నాడు. అయితే ఆ ఫకీరు నిజంగానే గొప్ప అదృష్టవంతుడు. అతనంత భాగ్యశాలి కాకపోతే, మరి సాయిలాంటి విఖ్యాత–వినమ్ర శిష్యుడు అతనికెలా దొరుకుతాడూ? అతనక్కడ ఒక 'ఇద్గా' (ప్రార్థనామందిరాన్ని)ను నిర్మించసాగాడు. కొన్ని రోజులు గడిచాయి. తర్వాత ప్రజలు అతను వీరభద్ర ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నాడని ఆరోపించారు.

దానితో ఇద్గా నిర్మాణ కార్యం మధ్యలోనే ఆగిపోయింది. ఆ ఫకీరును ఊరినుండి బయటికి తరిమివేశారు. అప్పుడతను శిరిడీకి వచ్చాడు. మశీదులో బాబాతో పాటు ఉండసాగాడు. ఆ ఫకీరు తియ్యగా మాట్లాడేవాడు. శిరిడీ ప్రజలంతా అతన్ని పూజించసాగారు. బాబాపైన అతనేదో మంత్రప్రయోగం చేశాడని, బాబాను కూడా పూర్తిగా తన వశం చేసుకున్నాడని వారనుకోసాగారు. ఆ ఫకీరు బాబాతో "నువ్వు నాకు శిష్యుడవు కా" అన్నాడు. బాబా కూడా వినోదప్రాయంగా దానికి ఒప్పుకున్నాడు. ఆ ఫకీరు ఎంతో సంతోషించాడు. బాబాను శిరిడీ నుండి తన వెంట తీసుకువెళ్లాడు. బాబాలాంటి విశిష్ట శిష్యునికి జవహర్ అలీ గురువయ్యాడు. అప్పుడు వారిద్దరూ రహాతాకు వెళ్లి, అక్కడే ఉండటానికి నిశ్చయించుకున్నారు.

## శిష్యునిగా సాయి సేవ

ఈ గురువుకు తన శిష్యుని శక్తిసామర్థ్యాలు ఏమీ తెలియవు. కాని శిష్యునికి మాత్రం గురువులోని లోపాలు చక్కగా తెలుసు. అయితే శిష్యుడు ఈ గురువునెప్పుడూ అగౌరవపరచలేదు. సచ్ఛిష్యుని కర్తవ్యాలను చక్కగా నిర్వహించేవాడు. గురువు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నోటిద్వారా ఎలాంటి ఆదేశం వచ్చినా, అది సరి అయినదా, కాదా అన్న విచారణ చేసేవాడు కాదు, దానిని వెంటనే అమలు పరిచేవాడు, గురువు ఇంటికి కావలసిన నీటిని కూడా అతను మోసేవాడు. అలా గురువు సేవాశుశ్రూషలో దినాలు గడిచిపోయాయి. అతను తరచుగా కాకుండా అప్పుడో ఎప్పుడో ఒకసారి శిరిడీకి అలా వచ్చి, ఇలా వెళ్లిపోయేవాడు. ఎక్కువగా అతను రహాతాలోనే గురువుతో పాటే ఉండేవాడు.

### సాయి శిష్యుడెందుకయ్యాడు?

ఇలా బాబా శిరిడీలో కాక, ఎక్కువగా రహాతాలో ఉండటం చూసి, శిరిడీవాసులు, 'సాయి ఆ ఫకీరు వశమై పోయాడు, శిరిడీని దాదాపు వదిలి పెట్టాడు' అని వాపోవసాగారు. జవహర్ అలీ తన యోగశక్తులతో బాబాను తన వశం చేసుకున్నాడని జనులు అనుకోసాగారు. అయితే బాబా ఆలోచన వేరుగా ఉంది. **తన అహంకారాన్ని నాశనం చేసేందుకు, అతను ఈ మార్గాన్ని అనుసరించాడు.** శిరిడీ ప్రజలు బాబాకు అనన్య భక్తులు. బాబా అంటే వారికెంతో ప్రేమ. బాబా తమకిలా దూరంగా ఉండిపోవటం, వారికేమాత్రం నచ్చలేదు. జవహర్అలీకి బాబా వశమై పోవటంచూసి వారెంతగానో ఆందోళన చెందారు. బాబాను అతని ఆధీనం నుండి ఎలా తప్పించాలా అన్న విషయం గురించి గంభీరంగా ఆలోచించ సాగారు.

### బాబాను తీసుకువచ్చే యత్నం

శిరిడీ నుండి కొంతమంది భక్తులు రహాతాలోని ఆ ఇద్దా వద్దకు వెళ్లారు. ప్రబల ప్రయత్నం చేసి, ఎలాగైనా బాబాను అక్కడి నుండి శిరిడీకి తీసుకు రావాలని నిర్ణయించుకున్నారు. కాని, వారి నిర్ణయానికి పూర్తి వ్యతిరేకంగా బాబా ప్రవర్తించాడు. "ఈ ఫకీరు మహా కోపిష్ఠి – అతనితో పెట్టుకోకండి. అతను నన్ను అసలు వదిలిపెట్టడు" అని చెప్పాడు. "మీరంతా ఇక్కడి నుండి త్వరగా వెళ్లిపోండి. అతను గ్రామం నుండి వస్తూనే ఉంటాడు. అతను మిమ్మల్నిక్కడ చూసాడంటే ఊరుకోడు. తన కోపావేశంలో మిమ్ముల్ని ఏమైనా చేస్తాడు. అతనికి కోపం వచ్చిందంటే, ఇక ఆగడు. వెంటనే ఇక్కడి నుండి పారిపోండి. నేరుగా శిరిడీ మార్గం పట్టండి" అని చెప్పాడు బాబా.

### గురుశిష్యుల శిరిడీ రాక

ఆ మాటలు విని వారంతా ఆలోచనలో పడ్డారు. "ఇక ఇప్పుడేం చేద్దాం. మనమనుకున్న వాటినన్నింటినీ బాబా తలక్రిందులు చేసేశాడు" అని అనుకున్నారు, అంతలో ఫకీరు రానే వచ్చాడు. వారిని చూశాడు. "అయితే, ఈ పిల్లవాని కోసం వచ్చారన్న మాట! అసలింతకీ ఏమనుకుంటున్నారు? ఇతన్ని తీసుకు వెళ్దామనుకుంటున్నారా? అది అసాధ్యం. అలాంటి ప్రయత్నాలు మానుకోండి". పైకి మాత్రం అతనలా గట్టిగా నొక్కి చెప్పినా, చివరికి అతను ఆ గ్రామస్థుల ఒత్తిడికి



లొంగిపోయాడు. "సరే. ఒక పని చేయండి, నన్ను కూడా తీసుకు వెళ్లండి. మనమంతా ఈ పిల్లవానితో శిరిడీకి వెళ్దాం" అన్నాడు. అలా ఆ ఫకీరు కూడా శిరిడీకి మరల వచ్చేశాడు. బాబాను అతను వదిలిపెట్టి ఉండలేక పోయాడు. బాబా కూడా అతన్ని వెళ్లనివ్వ లేదు.

### దేవీదాసు

పరబ్రహ్మ స్వరూపమే సాయి. జవహర్ అలీ పూర్తిగా భ్రమ స్వరూపం. (అనేక భ్రమల్లో ఉండేవాడు). దేవీదాస్ అతన్ని పరీక్షించగానే, అతని ఈ భ్రమలన్నీ బయటపడ్డాయి. దేవీదాస్ సుందరాకారుడు. అతని కన్నుల్లో తేజస్సుండేది. అతని ముఖం మనోహరంగా ఉండేది. అతను శిరిడీకి మొట్టమొదటి సారి వచ్చినప్పుడు, అతనికి బహుశా పది, పదకొండు ఏండ్ల వయస్సుంటుందేమో! ఇంత చిన్న వయసులో, ఒక లంగోటి మాత్రమే కట్టుకుని, అతనప్పుడు మారుతీ దేవాలయంలో ఉండేవాడు. అప్పాభిల్, మ్హాళ్సాపతి అతన్ని తరచుగా దర్శించుకునేవారు. కాశీరాం ఇతర భక్తులు అతనికి స్వయంపాకానికి సరుకులన్నీ ఏర్పాటు చేసేవారు. క్రమంగా అతని మహిమ పెరిగింది.

MOHANPUBLICATIONS.COM

### జవహర్అలీ ఓటమి

దేవీదాసు మహాజ్ఞాని. ఆ ఫకీరును (జవహర్ అలీని) దేవీదాస్ ముందు కూర్చోబెట్టారు. దేవీదాస్ అతనితో శాస్త్ర చర్చ చేశాడు. దేవీదాస్ విద్వత్తు ముందు, ఆ ఫకీరు వెలవెల బోయాడు. అప్పుడు గ్రామస్థులు అతన్ని శిరిడీ నుండి తరిమి వేశారు. శిరిడీ నుండి తప్పించుకుని అతను వైజాపూర్ వెళ్లాడు. అక్కడే ఉండిపోయాడు. కొన్ని సంవత్సరాల తర్వాత అతను శిరిడీకి వచ్చాడు. సాయినాథునికి వినమ్రంగా వందనం చేశాడు. తాను గురువు, సాయి తన శిష్యుడు అన్న అతని భ్రమలన్నీ పటాపంచాలయ్యాయి. పశ్చాత్తాపంతో అతని చిత్తం నిర్మలమైంది. బాబా అతన్ని మునుపటిలాగే ఆదరించాడు.

### గుణపాఠం – జ్ఞానిస్వరూపం

అతను, తాను గురువనుకొంటే, అదంతా అతనికి సంబంధించిన విషయం. కాని ఒక సచ్ఛిష్యునిగా బాబా మాత్రం తన విధులను చక్కగా నిర్వర్తించాడు. ఈ కథ ద్వారా మనం నేర్చుకోవలసిన నీతి ఇదే. దీనిని సాయినాథుడు స్వయంగా మన కోసం ఆచరించిమరీ చూపాడు. గురువుకు శిష్యుడు తనను తాను సర్వార్పణం చేసుకోవాలి. గురువు శిష్యుడిని తనవాడిగా పూర్తిగా స్వీకరించాలి. గురుశిష్యుల మధ్య ఇలాంటి సంబంధం ఏదీ లేకపోతే, ఈ సంసారాన్ని దాటలేము. ఈ కథ వల్ల మనం నేర్చుకోవలసిన గుణపాఠం ఇది. అంతటి పసివయసులో అతనిలో (బాబాలో) నిర్విషయస్థితిని (కామనారహిత స్థితిని) చూసి, ఆబాలగోపాలం కూడా పరమాశ్చర్య చకితులయ్యారు. **జ్ఞాని దేహవ్యాపారం పూర్వకర్మానుసారం**

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



జరిగిపోతుంది. కాని అతను ప్రారబ్ధ కర్మ భారానికి లోనుకాడు. (ప్రారబ్ధకర్మ అతన్ని ఏ విధంగానూ చలింప చేయదు) ఎందుకంటే అతను తనను తాను కర్తగా భావించడు. సూర్యుడు అంధకారంలో ఉండటం జరగదు. అలాగే జ్ఞాని ద్వైతభావంలో అసలుండ లేదు. అతనికి విశ్వమంతా స్వస్వరూపమే! అతను అద్వైతంలో స్థితుడై ఉంటాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
"శ్రీసాయినాథుని అదృశ్యం – పునరాగమనం"
అనే ఐదవ అధ్యాయం (5) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM



# శ్రీ సాయీ సచ్చరిత్ర – అధ్యాయం – 6

## శ్రీరామనవమి ఉత్సవం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### సద్గురువు సాయికి శరణు

పరమార్థమైనా, సంసారమైనా సద్గురువు కర్ణధారునిగా (నావికుని) ఉంటే చాలు. అతను నావను నడిపి, అవతలి తీరానికి చేరుస్తాడు. సద్గురువు అన్న శబ్దం పుట్టగానే, ముందుగా సాయియే మన చిత్తం ముందు నిలుస్తాడు.

సాయి సమర్థునికి నీవు మనోవాక్కాయాలతో సంపూర్ణ శరణాగతి పొందితే, ధర్మార్థ కామ మోక్షాలు అనాయాసంగా నీకు లభిస్తాయి.

### భక్తిమార్గం ఒక అడవి లాంటిది

భక్తిమార్గం చాలా ఇరుకైన త్రోవ. ఒక్క వ్యక్తి మాత్రమే ఆ దారిగుండా భగవంతుని వద్దకు వెళ్లగలడు. ఆ దారిలో సులువుగా ప్రయాణం సాగించాలంటే, అడుగడుగును జాగ్రత్తగా వేయాలి. మనసు సారవంతమైన మంచి నేల. దానిని భక్తి జలంతో తడపాలి. అప్పుడే వైరాగ్యం అంకురిస్తుంది. జ్ఞానం వికసిస్తుంది. కైవల్యం అనే ఫలం లభిస్తుంది. చిత్ సుఖరసం పొంగుతుంది. అప్పుడిక జనన మరణాలనేవి ఉండనే ఉండవు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## సాయిబోధ సారం

"నా భక్తుల గృహాల్లో అన్న వస్త్రాలకు కొదువ ఉండదు" అని సాయి చెప్పేవాడు. "అన్న వస్త్రాలకు కొరత ఉండదు. వాటికోసం తాపత్రయం చెందవద్దు" అంటాడు సాయి. "దేవుని మందిరంలోనే గౌరవాన్ని ఆశించు. దేవుని అనుగ్రహాన్నే కోరుకో. దేవుని ఆశీస్సులు కోసమే ఆరాటపడు. ప్రాపంచిక పేరు ప్రతిష్ఠల వెంటపడకు. ఈ లౌకికుల మెప్పుదల-గుర్తింపు కోసం నువ్వెందుకు ఎదురు చూస్తావ్? నీ ప్రేమ లక్ష్యం దైవమే కానీ! నీ ఇంద్రియాలన్నీ భక్త్యావేశంతో నిండిపోనీ. నీ ఇంద్రియ వికారాలన్నీ భక్తి క్రియలుగా పరిణమించనీ! అప్పుడెంత ఆనందంగా ఉంటుందో కదా! సదా దైవాన్నే ఉపాసన చేస్తూ ఉండు. మరో దానియందు మనసును పోనీయకు. నీ మనసు నా నామస్మరణలో లీనం కానీ. ఇతరాన్ని విస్మరించు. అప్పుడు నీ మనసు దేహ-గేహ-విత్తాల నుండి విరక్తమవుతుంది. పరమానందంలో మునుగుతుంది. సమదర్శిత్వాన్ని" ప్రశాంతిని పొందుతుంది. నిశ్చింతమై పరిపూర్ణమవుతుంది. సమాధానం చెందిన చిత్తం సత్సాంగత్యంలో ఉన్నట్లే! ఒక విషయాన్నుండి, మరో విషయానికి పరిభ్రమించే చంచలమనసు, పరమాత్మలో ఎలా ఐక్యం అవుతుందీ? అని చెబుతాడు సాయి.

MOHANPUBLICATIONS.COM

## శ్రీరామ ఉత్సవం విఘ్నం

ఇప్పుడు, మశీదు జీర్ణోద్ధరణ గురించీ, శ్రీరామ ఉత్సవ కథను గురించి తెలుసుకుందాం. గోపాళ్ గుండ్ అనే భక్తుడుండేవాడు. ప్రతీ సంవత్సరం శిరిడీలో ఒక ఉత్సవం (యాత్ర) జరిగితే బావుంటుందని అతననుకొన్నాడు. తాత్యాకోతే, దాదాకోతే, మాధవరావు మొదలైన గ్రామ ప్రముఖులకు గోపాళ్‌గుండ్ సంకల్పం నచ్చింది. ఆ ఉత్సవంకోసం వారు ఏర్పాట్లు ప్రారంభించారు. దానికోసం ప్రయత్నిస్తే, కులకర్ణి (రెవెన్యూ ఆఫీసర్) కుత్సితంతో వ్యతిరేకించాడు. విఘ్నాలు సృష్టించాడు. కులకర్ణి తెలిపిన అభ్యంతరాలను బట్టి, జిల్లా కలెక్టర్, శిరిడీలో ఉత్సవం జరపటానికి, అనుమతిని నిరాకరించాడు. కాని శిరిడీలో ఉత్సవం జరగాలని బాబా కోరిక కూడా. బాబా తన ఆశీస్సులతోసహా దానికి అంగీకరించాడు.

గ్రామస్థులు ఊరుకోలేదు. వారు పట్టుదలగా తమ శక్తిమేరకు తీవ్రంగా ప్రయత్నించారు. వారి ప్రయత్నం ఫలించింది. కలెక్టర్ తన నిరాకరణను ఉపసంహరించుకుని, అనుమతిని ఇచ్చాడు. కులకర్ణిలాంటి వారి ఆశయం వమ్మయింది. ఆ క్షణంనుండి బాబా అంగీకారంతో, ప్రతీ శ్రీరామనవమి రోజున ఉత్సవం జరపడానికి నిర్ణయమై పోయింది. తాత్యాకోతే అన్ని ఏర్పాట్లు చూసుకోసాగాడు. ప్రతీ సంవత్సరం ఈ ఉత్సవం రోజున వేలాది మంది భక్తులు సమకూడి, పండగ చేసుకుంటారు.



## హేమాడ్ చూసిన శ్రీరామ ఉత్సవం

శ్రీరామనవమి రోజున, పూజ-భజన కొనసాగుతోంది. మృదంగాలు-సన్నాయి మ్రోగుతున్నాయి. ఇతర వాయిద్యాలన్నీ మధురంగా ధ్వనులు చేస్తున్నాయి. అన్ని వైపుల నుండి యాత్రికులు గుంపులు గుంపులుగా ఉత్సవం కోసం వచ్చేశారు. ప్రతీ సంవత్సరం, రెండు క్రొత్త పతాకాలను శాస్త్రీయంగా ఊరేగిస్తారు. మశీదు శిఖరానికి కడతారు. తర్వాత శాశ్వతంగా అక్కడే అమర్చుతారు. ఈ రెండింటిలో ఒకటి నిమోణ్కర్‌ది. రెండవది దాము అణ్ణాది. ఈ రెండు పతాకాలను పెద్ద ఎత్తున ఊరంతా ఊరేగిస్తారు. శిఖరాగ్రంలో ఎత్తుగా గాలికి ఇవి రెప-రెప లాడుతూ ఎగురుతుంటాయి. ఈ శ్రీరామ నవమి ఉత్సవం, ఉర్సు ఉత్సవం నుండి ఎలా పుట్టిందో, ఆ విషయం తెలుసుకుందా మిప్పుడు. శిరిడీ ఈ దేవతలను ఎంతో సన్మానిస్తుంది.

## మొదటి ఉత్సవం

1911లో శ్రీరామనవమి ఉత్సవం మొదటిసారిగా జరుపుకున్నారు. ప్రసిద్ధుడైన కృష్ణ జగేశ్వర్ భీష్మునికి మొదట ఈ సంకల్పం కలిగింది. శ్రీరాముని జన్మ తిథిని పండుగగా చేసుకోవాలని అతని కనిపించింది. అది గ్రామస్థుల కందరికీ శ్రేయస్సును కలుగచేస్తుందని అతని భావన. ఒకరోజు భీష్మ కాకా మహాజనితో, "కాకా, ప్రతీ సంవత్సరం ఇక్కడ ఉర్సు ఉత్సవం చేస్తున్నారు. ఆ రోజున శ్రీరాముని జన్మదినం కూడా వస్తుంది. కాబట్టి ఉర్సుతో పాటే, అదనపు ఏర్పాట్లు ఖర్చులు లేకుండా మనం శ్రీరామనవమి ఉత్సవం కూడా చేసుకుంటే బాగుంటుందనిపిస్తోంది" అని చెప్పాడు. భీష్మ చెప్పిన విషయం కాకాకు కూడా నచ్చింది. "బాగుంది. కాని బాబా అనుమతి కావాలి మనకు. అంతా బాబా మాటపైన ఆధారపడి ఉంటుంది. బాబా అంగీకరిస్తే, ఇక ఉత్సవం చేయటానికి ఆలస్యం గాని, ఆటంకం గాని ఏమీ ఉండవు" అన్నాడు కాకా.

అయితే మరి 'కీర్తన' ఏర్పాటు కూడా చూడాలి కదా! శ్రీరామనవమి ఉత్సవానికి కీర్తన తప్పనిసరి. మరి కీర్తనను చేసే హరిదాసు, ఈ శిరిడీ గ్రామంలో ఎవరున్నారు? ఇదొక సమస్యగా తయారైంది. "నేను కీర్తన చేస్తాను. నువ్వు హార్మోనియంతో నాకు సహకరించు. రాధాకృష్ణబాయి సుంఠవాడా ప్రసాదం తయారుచేస్తుంది. ఇంకా ఆలస్యమెందుకు? బాబా వద్దకు వెళదాం పద! శుభకార్యంలో ఆలస్యం చేయకూడదు. విఘ్నాలు ఏర్పడతాయి. శుభకార్యాన్ని శీఘ్రాతిశీఘ్రంగా చేస్తేనే, విజయవంత మవుతుంది. అందుకని మనం వెంటనే బాబా వద్దకు వెళ్లి, అతని అంగీకారం అడుగుదాం. కీర్తన చేయటానికి బాబా అనుమతిని కోరదాం" అని చెప్పాడు భీష్మ.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## బాబా అంగీకారం

అలా అనుకుని ఇద్దరూ మశీదుకు వెళ్లారు. కాకా మశీదులో పూజ ప్రారంభించాడు. బాబాయే ముందుగా, "ఔను, వాడాలో ఏం జరుగుతోంది?" అని అడిగాడు. అయితే ఆ క్షణంలో అడగవలసిన విషయం కాకాకు తట్టనే లేదు. అప్పుడు బాబా వెంటనే మరల అదే ప్రశ్నను మరో విధంగా భీష్మను అడిగాడు. "ఆఁబువా, ఏమిటీ విషయం, చెప్పు" అన్నాడు. దానితో కాకాకు వెంటనే అసలు సంగతి జ్ఞాపకం వచ్చింది. బాబాకు శ్రీరామనవమి ఉత్సవం గురించి తాము అనుకున్న విషయం చెప్పాడు. అదంతా విని బాబా సంతోషంగా 'సరే-అలాగే కానీ' అని తన అంగీకారం తెలిపాడు. దానితో ఉత్సవం చేయటానికి నిశ్చయించారు.

బాబా లెండికి బయలు దేరటం చూసి, మరునాడుదయం వారు మశీదు సభా మండపంలో ఒక ఊయలను వ్రేలాడ దీశారు. భక్తులు కీర్తన వినటానికి వచ్చి కూర్చున్నారు. బాబా లెండి నుండి తిరిగి వచ్చాడు. భీష్మ కీర్తన చేయటానికి లేచి నిలబడ్డాడు. కాకా హార్మోనియం ముందు కూర్చున్నాడు. అంతలో హఠాత్తుగా బాబా కాకాను పిలిచాడు.కాకా తెగ భయపడిపోయాడు. కాకా కాళ్లు వణికి పోయాయి."ఈ సమయంలో బాబా మనసులో ఏ సంకల్పం వచ్చిందో, కీర్తన సాగుతుందో, సాగదో?" అని వ్యాకులపడిపోయాడు. నెమ్మదిగా అతను మశీదు మెట్లు ఎక్కాడు. బాబా అతన్ని చూడగానే, "ఈ ఊయలను ఎందుకు కట్టారు?" అనడిగాడు. అప్పుడు కాకా కీర్తన గురించి, ఉత్సవపు ఏర్పాట్ల గురించి సూక్ష్మంగా వివరించాడు. అది విని బాబా ఎంతో సంతోషించాడు. అప్పుడు బాబా దగ్గరిలో నున్న గోడ ప్రక్కనుండి, ఒక మంచి పూలమాల తీశాడు. దానిని కాకా మెడలో వేశాడు. భీష్మకు దండను వేయమని చెప్పి, మరో మాల కాకాకు ఇచ్చాడు.

## బాబాకు కోపం రావటం

భక్తులు భజన కీర్తనలతో ఉత్సవం చేసుకోసాగారు. ఆ సందర్భంలో, గులాల్‌పొడి బాబా కన్నుల్లో పడింది. దానితో బాబా ఉగ్ర నృసింహుడే అయ్యాడు. గులాల్ పడటం అన్నది కేవలం ఒక మిష. రామజన్మ సమయంలో బాబాలో కల్గిన ఆవేశం, అహంరూపరావణుడిని, దుర్వృత్తిరూప రాక్షసులను సంహరించే నిమిత్తమే సుమా! హఠాత్తుగా బాబాకోపజ్వాలలు మిన్నంటాయి. ఉద్రేకంతో ఊగిపోతున్నాడు. శాపనార్థాలు-తిట్లు- బూతులు అతని నోటివెంట వరద ప్రవాహంలా పొంగి వచ్చాయి.

రాధాకృష్ణబాయి చాలా భయపడిపోయింది. ఊయలను బాబా ముక్కలు చేస్తాడేమోనని భీతిల్లింది. ఆ ఊయలను భద్రం చేయటం ఎలాగో ఆమెకు పాలు పోలేదు. ఊయలను వెంటనే తీయమని ఆమె అందరికీ చెబుతూ, ఒత్తిడి చేయ సాగింది. కాకా ఊయలను విప్పటానికి ముందుకు వెళ్లాడు. అది చూసి బాబా మరింత రెచ్చిపోయాడు. కోపంతో నిప్పులు కురిపించాడు. కాకాను కొట్టటానికన్నట్లు



అతనివైపు ఆవేశంతో పరిగెత్తాడు. కాకా ఊయల మాట మరచిపోయి తప్పుకున్నాడు. ఊయల అలాగే ఉంది. తర్వాత బాబా క్రమంగా శాంతించాడు. తర్వాత మధ్యాహ్నం పూట, ఊయలను విప్పటానికి బాబాను అనుమతి అడిగారు. "ఇంకా ఈ ఊయలతో పనుంది" అని చెప్పాడు బాబా.

'గోపాళ్‌కాలా' కార్యం అయితే తప్ప, ఉత్సవం సమాప్తం కాదు. మరునాడు గోపాళ్‌కాలా, కీర్తన మొదలైన కార్యక్రమాలు జరిగాయి. అప్పుడు బాబా అనుమతినిచ్చాడు. ఊయలను విప్పి భద్రం చేసుకున్నారు.

## సాతర్‌కరుకు బాబా కానుక

మూడవ ఏడు, బాలాబువా సాతర్‌కర్ బాలాబువా సాతర్‌కర్ స్వయంగా ఒక హరిదాసు. ప్రస్తుతం అతను బొంబాయిలోని పరేల్‌లో నివసిస్తున్నాడు. సాతార జిల్లాలో 'బరహద్ సిద్ధ కవఠే' అనే మందిరం ఉంది. ప్రతీ సంవత్సరం శ్రీరామ నవమికి అక్కడ కీర్తన చేయటానికి బువా నియమితుడైనాడు. వారు పారితోషికం కూడా ఇచ్చేవారు. అతనప్పుడు మొత్తం 30 రూపాయలు పొందేవాడు.

కాని ఆ సంవత్సరం కలరా వ్యాధి కారణంగా, ఆ గ్రామస్థులు ఉత్సవాలను నిర్వహించలేకపోయారు. అందుకని బాలాబువా శిరిడీకి వచ్చాడు. బాబా దర్శనం చేసుకున్నాడు. సాయిబాబా ఎంతో ప్రేమతో, తనముందే కీర్తన చేయించాడు. శ్రీరామనవమి ఉత్సవ కార్యక్రమాల నన్నింటినీ బాలాబువా చేతులమీద జరిపించాడు. బువాకు చేతినిండా పారితోషికం లభించింది. బాబా అతనికి 150 రూపాయలు ఇప్పించాడు. అంత పెద్దమొత్తం చూసి బువా ఆనందం కట్టలు దాటింది. అతను బాబాకు సర్వదా కృతజ్ఞుడై పోయాడు.

## దాసగణూకు అప్పగింత

అదలా జరిగిపోయింది. అయితే తర్వాత దాసగణు శిరిడీకి వచ్చాడు. అప్పుడు ఆ శ్రీరామనవమి ఉత్సవాన్ని అతనికప్పగించారు. ఆ తర్వాత అతని ఆధ్వర్యంలోనే ఉత్సవం-భజన-కీర్తనలు కొనసాగాయి. అప్పటినుండి నేటి వరకు శ్రీరామనవమి ఉత్సవాలు భారీగా-అత్యంత వైభవంగా జరుగుతూ వస్తున్నాయి. అందరికీ అన్న సంతర్పణ చేస్తున్నారు. తక్కువ జాతి వారు కూడా పరిపూర్ణంగా ఆనందిస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవం రోజున సమాధి మందిర ద్వారం వద్ద మంగళవాద్యాలు మారుమ్రోగుతాయి. సాయినామం ఘోషిస్తుంది. మిన్నంటుతుంది. ఆనందంతో అందరి హృదయాలు నిండిపోతాయి.

## మశీదును బాగు చేయుట

గోపాళ్‌గుండ్‌కు ఉర్సులేదా యాత్ర చేయించాలన్న బుద్ధి కలిగినట్లే, మశీదును చక్కగా బాగు చేయించాలన్న సంకల్పం కూడా కలిగింది. అందుకే అతను కావలసిన రాళ్లను సమకూర్చుకున్నాడు. మశీదును బాగు చేయించే కార్యక్రమంలో గోపాళ్‌కు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



స్థానం లేదేమో! అందుకే అప్పుడది అతనివల్ల జరగలేదు. నానా సాహెబ్ చాందోర్కర్ ద్వారా మశీదును బాగు చేయించాలని బాబా సంకల్పం. కాకాసాహెబ్ దీక్షిత్ మశీదు నేలను బాగుపరచాలని బాబా ఇచ్ఛ. అందుకని జీర్ణోద్ధార కార్యం ఆలస్యమైంది. మొదట్లో ఎంత ప్రయత్నించినా, దీనికోసం బాబా అనుమతి లభించలేదు. వారు అడిగి అడిగి విసుగెత్తి పోయారు. ఆశ వదలుకున్నారు. చివరికి మ్హాళ్సాపతి ద్వారా అడిగించారు. అప్పుడు గాని బాబా తన అనుమతిని ఇవ్వలేదు. రాత్రికి రాత్రే మశీదు నేలనంతా రాళ్లతో పరిచారు. ఆ మర్నాటి నుంచే బాబా మెత్తని గద్దెపైన కూర్చోవటం ప్రారంభించారు.

## సభా మంటప నిర్మాణం

1911లో ఒక సభా మంటపాన్ని నిర్మించారు. కాని ఆ నిర్మాణం ఎంత కష్టంగా, ప్రచండంగా సాగిందో! ఎంతో క్లేశం అనుభవించారు. అందరూ భయంతో కంపించిపోయారు. ఎంతో ప్రయత్నంతో భక్తులు రాత్రిపూట స్తంభాలను నిలబెడతారు. కాని మర్నాడు ఉదయం బాబా వాటిని లాగి పెకలించి వేస్తుంటాడు. అవకాశం చూసి భక్తులు మరల వాటిని నిలబెడతారు. అలా వారి శ్రమంతా వ్యర్థమయ్యేది. అందరూ నడుం బిగించి శ్రమించేవారు. రాత్రిని దినంగా భావించి పనిచేసేవారు. తమ హృదయగత కోరికను నెరవేర్చుకోవాలనే వారి తపనంతాను.

MOHANPUBLICATIONS.COM

## తాత్యాపై బాబా విజృంభణ

ఒకరోజు బాబాకు మహాకోపం వచ్చేసింది. తాత్యా మెడను పట్టుకున్నాడు ఒక చేత్తో. మరో చేతితో స్తంభాన్ని పెకలించేందుకు పూనుకున్నాడు. స్తంభాన్ని గట్టిగా కదిపి, బాబా దాన్ని వదులు చేశాడు. తర్వాత తాత్యా తలపాగా తీసుకున్నాడు. దానికి అగ్గిపుల్ల అంటించాడు. మండుతున్న ఆ గుడ్డను కోపంతో ఒక గోతిలో విసిరివేశాడు. అప్పుడు బాబా కన్నులు ఎర్రని నిప్పు గోళాలే అయ్యాయి. ఆ స్థితిలో అతని ముఖం వైపు చూసే ధైర్యం ఎవరికుంటుంది? అందరూ భయంతో వణికి పోయారు. అంతలో బాబా తన జేబులో చేయిపెట్టి, దానిలో నుండి ఒక రూపాయి నాణేన్ని పైకి తీశాడు. దాన్ని కూడా ఆ గోతిలో పారవేశాడు. అదే శుభముహూర్తం అన్నట్లు సూచించాడు. తిట్లూ–శాపనార్థాలు కురిపించసాగాడు. తాత్యా పై ప్రాణాలు పైనే పోయాయి. భయభ్రాంతుడయ్యాడు. అదొక గడ్డు పరిస్థితి. అందులో తాత్యా చిక్కుకుపోయాడు. తాత్యాపాటిల్‌ను ఎలా రక్షించుకోవాలో భక్తులకు తెలియలేదు. వారంతా విద్దూరంగా చూస్తుండిపోయారు. భాగోజీ శిందే ధైర్యం చేశాడు. అత్యంత జాగ్రత్తగా ముందుకు వెళ్లాడు. కాని అతను కూడా బాబాకు బలిపశువు అయిపోయాడు. బాబా అతన్ని పట్టుకుని ఇష్టం వచ్చినట్లు కొట్టేశాడు! మాధవరావుకు కూడా ఇదే గతి పట్టింది. బాబా అతన్ని ఇటుకలతో సన్మానించాడు (ఇటుకలు విసరి కొట్టాడు) అలాగే ఎవరు మధ్యలో కలుగచేసుకున్నా అందరికీ ఇటుకల దెబ్బలే దొరికాయి. "బాబా ముందుకు వెళ్లే ధైర్యం ఎవరికుంది? తాత్యాను బాబా చేతిలోనుండి



రక్షించేది ఎలా?" అని అక్కడున్న వారంతా ఆందోళన చెందుతూ భయ కంపితులవుతున్నారు.

అంతలో బాబా కోపం క్రమంగా చల్లారింది. చివరికి బాబా పూర్తిగా శాంతించాడు. వెంటనే ఒక బట్టల వర్తకునికి కబురు పంపాడు. అతని వద్ద బంగారు అంచుగల ఒక తలపాగాను బాబా కొన్నాడు. దానిని బాబా స్వయంగా తాత్యా తలకు చుట్టి కట్టాడు. రాజులా బాబా అతన్ని సన్మానిస్తున్నాడనిపించిం దప్పుడు. కాని భక్తులు మాత్రం ఇంకా స్థిమితపడలేదు. బాబా హఠాత్తుగా తాత్యాను ఎందుకు కోపగించుకున్నాడో, ఎందుకు అలా కఠినంగా తిట్టిపోశాడో వారికేమీ అర్థం కాలేదు. కారణం ఏమై ఉంటుంది? బాబా అలా కోపంతో ఎందుకు రెచ్చిపోయాడు? అంతేనా, మరుక్షణంలో బాబా చల్లబడిపోయి హాయిగా, సుఖంగా ఉన్నాడు! ఇదంతా ఏమిటో, ఆ భక్తుల కెవరికీ ఏమీ అర్థం కాలేదు. కొన్ని కొన్ని సార్లు బాబా చాలా ప్రశాంతంగా ఉంటాడు. చాల నెమ్మదిగా, హాయిగా, సుఖంగా ఉంటాడు. ప్రేమగా–తియ్యగా మాట్లాడతాడు. కాని ఎందుకో మరి, చూస్తుండగానే కారణం ఏమీ లేకుండానే బాబా క్షణంలో కోపంతో విజృంభిస్తాడు. అతని మనసు చంచలమైపోతుంది. బాబా లీలలు ఇలా అర్థం కాకుండా ఉంటాయి.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "రామజన్మోత్సవాది కథనం"
అనే ఆరవ అధ్యాయం (6) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 7

## బాబా ఎవరు? హిందువా? ముసల్మానా?-దేవాలయాల జీర్ణోద్ధరణ-బాబా దానాలు-ఖండయోగం-ధౌతీపోతీ-బాబావైద్యం-బాబా చేయి కాలుట

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### బాబా స్వభావం

పాత దేవాలయాల జీర్ణోద్ధరణ విషయంలో బాబా ఎంతో ఆసక్తి చూపేవాడు! బాబా పరోపకారం కోసం ఎంతో శ్రమించేవాడు. బాబా ఖండయోగం, ధౌతి, పోతీ మొదలైన యోగాలు చేసేవాడు.

### బాబా ఎవరు? బాబా వర్తనం

బాబాను హిందువు అని అనుకున్నామో, అతను యవనునిగా కనిపించేవాడు. బాబాను యవనుడని తలచినామో, అతను హిందువుగా దర్శనమిచ్చేవాడు. బాబా హిందువా, ముసల్మానా అనే విషయాన్ని ఇదమిత్థంగా అణుమాత్రమైనా ఎవరూ కూడా కనుక్కోలేకపోయేవారు. ఇరువురి యడల బాబా ప్రవర్తన సమానంగా, వారి వారికి తగినట్లుగానే ఉండేది. శ్రీరామనవమి హిందువుల పర్వం. కాని బాబా



స్వయంగా ఆ పండగ చేసేవాడు. అదే రాత్రి సందల్[1] ఊరేగింపుకు బాబా ముస్లింలకు అనుజ్ఞనిచ్చేవాడు. అలా రెండు ఉత్సవాలను బాబా సమానంగా జరిపించేవాడు. ఎంతో ఆనందించేవాడు. శ్రీరామనవమి పండగ దగ్గరపడుతుంటే, బాబా ఎంతో ఉత్సాహం చూపేవాడు. కుస్తీపోటీలను ఏర్పాటు చేసేవాడు. గుడ్డాలను, తలపాగాలను బంగారు, లేదా వెండి కంకణాలను బహూకరించేవాడు. గోకులాష్టమి పండగ వస్తే గోపాలకాలను చేయించేవాడు. ముస్లింల ఈద్ వచ్చినప్పుడు, వారిని నమాజు చేయనిచ్చేవాడు. ఒకసారి 'మొహర్రం' దగ్గర పడింది. కొందరు ముస్లింలు మశీదుకు వచ్చారు. 'తాజా'[1]ను చేయాలని, దానిని గ్రామంలో ఊరేగించాలని అన్నారు. బాబా అనుమతి ఇచ్చాడు. దానితో ముస్లింలు తాజా (పీర్లను) తయారుచేశారు. నాలుగు రోజుల వరకు వాటిని మశీదులో పెట్టారు. ఐదవనాడు వాటిని ఊరేగించారు. బాబా శోకించనూ లేదు. హర్షించనూ లేదు.

### బాబా సర్వభేదాతీతుడు

బాబా ముస్లిం అయితే, అతను తన చెవులను ఎందుకు కుట్టించు కున్నాడు? బాబా హిందువు అయితే, అతను సుంతీ[2] ఎందుకు చేయించుకున్నాడు? బాబా హిందువూ కాదు, ముస్లిమూ కాదు, పరమపావన అవతారం సాయి. బాబాను హిందువు అందామా అంటే, మరి అతను ఎప్పుడూ మశీదులోనే నివసించేవాడు. మరి బాబాను ముస్లిం అందామా అంటే, అతను నిరంతరం ధునిని వెలిగించేవాడు మశీదులో. మశీదులో తిరుగలి ఉండేది. మశీదులో సైతం గంటలు మ్రోగేవి. శంఖం ధ్వనించేది. ధుని పవిత్ర హోమాగ్నిలో అన్నాన్ని ఆహుతి ఇచ్చేవాడు. మరి బాబా ముస్లిం ఎలా అవుతాడు? మశీదులో ఎల్లవేళలా భజనలు జరుగుతుండేవి. అన్న సంతర్పణ కూడా జరిగేది. బాబా ముస్లిమే అయితే, మరి బ్రాహ్మణోత్తములు అతన్ని ఎందుకు పూజించేవారు? అగ్నిహోత్రి బ్రాహ్మణులు తమ అగ్రవర్ణాభిమానాన్ని (సోవలె) వదలి అతనికి సాష్టాంగ నమస్కారం ఎందుకు చేసేవారు? ఇలా జనులు అయోమయంగా ఉండేవారు. వారి మనసులు ఆశ్చర్యంతో నిండిపోయేవి. బాబాను పరీక్ష చేయవచ్చిన వారు కూడా బాబాను దర్శించిన తర్వాత మూగబోయేవారు.

1. సందల్ : సన్నగా నూరిన గంధపు పొడి. ఒకానొక ప్రత్యేక కొలతలు గల లోహపాత్రలో ఈ గంధపు పొడిని ఉంచుతారు. ధూపం వేస్తారు. అగరుబత్తులు వెలిగిస్తారు. తర్వాత దానిని ఊరేగింపుగా మశీదు వరకు తీసుకువెళతారు. మశీదులో గంధపుచేతుల ముద్రలు వేస్తారు. ఈ ఆచారాన్ని మొదట అమీర్‌షక్కర్, శిరిడీలో ప్రారంభించాడు. అతను బాబా భక్తుడు.

1. తాజా: అంటే మొహర్రంలో ముస్లింలు పాడే శోకగీతం. అయితే తాబూత్‌కు బదులుగా ఇక్కడ ఈ పదం ఉంది. తాబూత్ అంటే ఇక్కడ హసనహుసెన్ల పీర్లు. వీటిని మొహర్రంలో ముస్లింలు ఊరేగిస్తారు.

సుంతా:

2. శ్రీ సాయినాథ స్తవన మంజరిని అనువాదం చేసిన స్వామి శ్రీ సాయి శరణానంద గారు – "బాబా చెవులైతే కుట్టించుకున్నాడు గాని, సుంతీ చేసుకున్నాడనటానికి ఋజువేమీ లేదు" అంటారు.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సర్వదా హరిశరణులో ఉండే బాబాను మనం హిందువని, ముస్లీం అనుకోవటం మన అజ్ఞానమే!

### బాబా స్వభావం-సంసారం!

బాబాకు దేహాభిమానం లేదు. హిందువులను-ముస్లీంలను అన్ని వర్గాల వారిని సమానంగానే చూస్తాడు. భిన్నత్వం చూపడు. ఫకీరులతో పాటు మాంసం తింటాడు. తప్పనిసరి అయితే చేపలు కూడా తింటాడు. అయితే తాను తినే తిండిలో కుక్క మూతి పెట్టినా, బాబా దానిని తరిమివేయడు. బాబా వద్ద ఎప్పుడూ ఒక బస్తాడు గోధుమ ధాన్యం నిలువ ఉండేది. విసరటానికి ఒక తిరుగలి ఉండేది. ధాన్యాన్ని శుభ్రం చేయటానికి ఒక చేట ఉండేది. మశీదులో కూడా సంసార అవసరాలకు కొరతేమీ ఉండేది కాదు. మశీదు సభామంటపంలో శోభాయామానం-సుందరం అయిన తులసీ బృందావనం ఉండేది. అక్కడే ఒక కర్ర రథం ఉండేది. ఆ రథంపైన సులక్షణమైన చెక్కడం ఉంది. అది కాంతిమంతంగా ఉండేది.

### బాబా చెంతన రచయిత సుఖం

శ్రీ సాయి సమర్థుని సమాగమంలో, సాన్నిధ్యంలో, సన్నిహితంలో నేను పొందిన సుఖం అంతా ఇంతా కాదు. ముందు ముందు నే నెంత వైభవాన్ని-సుఖాన్ని అనుభవించ గలిగినా, ఈ సాయి సాంగత్య సుఖం మరల ఎప్పుడూ రాదు. సాయి తనలోతానే ఆనందించేవాడు, తనలో తానే విలీనమై ఉండేవాడు. అతని స్థితిని నేను పరిపూర్ణంగా ఎలా వర్ణించగలను? సాయి ముందు తన్మయులై ఉండేవారికి, వారి వారి విశ్వాసాల్లో దృఢ శ్రద్ధ కలిగించేవాడు.

### శ్రీసాయి లక్షణాలు

అజిన-దండధారీ తాపసులు-హరిద్వారాది తీర్థవాసులు, పరివ్రాజక సంన్యాసులు-త్యాగులు-ఉదాసులు[1]-ఇలా రకరకాల మనుషులు బాబా వద్దకు వచ్చేవారు. బాబా అందరితోనూ మాట్లాడేవాడు, నవ్వేవాడు, ఉల్లాసంగా తిరిగేవాడు, స్వచ్ఛందంగా ఉండేవాడు. నిరంతరం 'అల్లా మాలిక్' అంటూ పలుకుతూ ఉండేవాడు. బాబాకు వాద వివాదాలు ఇష్టం ఉండేవి కావు. పనికిరాని కబుర్లు వద్దనేవాడు. అతనివద్ద అతని 'దండం' (చేతికర్ర) ఎప్పుడూ ప్రక్కనే ఉండేది. బాబాతాపస వృత్తితో జీవించేవాడు. శమదమ[2] యుతుడై ఉండేవాడు. (జితేంద్రియుడు) అతనినోటి నుండి పూర్ణవేదాంతం జాలువారేది. చివరి క్షణం వరకుకూడా 'బాబా నిజస్వభావం' ఏమిటో ఎవరూ గుర్తించలేకపోయారు. బాబా జ్ఞానవిజ్ఞానాల నిధి. కాని అజ్ఞానాన్ని

1. ఉదాసులు : నాథ సంప్రదాయంలోని 18 శాఖలలో ఒక శాఖ. గోసాయిలు
2. శమం = బాహ్యేంద్రియ నిగ్రహం. చక్షురాది ఇంద్రియ నిగ్రహం. దమం=అంతరేంద్రియ నిగ్రహం. మనో నిగ్రహం.



నటిస్తుంటాడు. ఈ లోకంలో పేరు-ప్రతిష్ఠలూ పొందాలంటే బాబాకు ఎంతో క్లేశకరంగా ఉంటుంది. ఇవీ శ్రీసాయి లక్షణాలు.

### బాబా దివ్య కర్మలు

బాబా దేవీ దేవతల ఆలయాల జీర్ణోద్ధరణ వంటి కార్యక్రమాలను ఎన్నో చేశాడు. శిరిడీలోని శని-గణపతి-శంకరపార్వతి-గ్రామదేవి-మారుతి ఆలయాలను తాత్యాపాటిల్‌చేత బాగు చేయించాడు. దక్షిణ రూపంలో బాబా తీసుకునే డబ్బులో కొంత దానధర్మాలకు ఇచ్చేవాడు. మరికొంత భక్తులకు పంచిపెట్టేవాడు. కొంతమందికి ముప్ఫయి- కొంత మందికి పది, పదిహేను, ఏబయి-ఇలా తన మనసు ఎంత తోస్తే అంత బాబా ఇచ్చేవాడు.

### బాబా దర్శన లాభం

బాబాను దర్శించి ఎంతో మంది ఆరోగ్యవంతులయ్యారు, పుష్టిగల వారయ్యారు. కొందరు తమ దుష్ట ప్రవర్తనను మాని మంచి వారయ్యారు. చాలా మంది కుష్టురోగం నుండి విముక్తులయ్యారు. ఎందరో తమ మనోరథాలను తీర్చుకున్నారు. ఎంతోమంది గ్రుడ్డివారు బాబా పాదాలపై పడి, మందూ మాకూ ఏమీ లేకుండానే చూపు పొందారు. అలాగే ఎంతోమంది కుంటివారు, బాబాఅనుగ్రహంతో చక్కగా నడవగల్గారు. బాబా శక్తి సామర్థ్యాలు అపరిమితమైనవి. బాబా మహిమ అనంతమైనది. వీటి గురించి ఎవరూ ఏమీ చెప్పలేరు. బాబా దర్శనం కోసం నలుమూలల నుండి భక్తులు గుంపులు గుంపులుగా వచ్చేవారు. బాబా ఎప్పుడూ ధుని ప్రక్కనున్న స్థలంలోనే కూర్చునేవాడు. కాలకృత్యాలు తీర్చుకుని, అప్పుడప్పుడు స్నానం చేసి, లేదా చేయకుండానే నిత్యం ధ్యానమగ్నుడై ఉండేవాడు.

### బాబా చికిత్స

మొదట్లో సాయి మూలికలతో వైద్యం చేసేవాడు. రోగ లక్షణాలు గ్రహించి మందులు ఇచ్చేవాడు. మంచి హస్తవాసిగల 'హకీం' అని అతనికి పేరు వచ్చింది. ఒకసారి ఒక రోగి వచ్చాడు. కండ్లు ఎర్రని గోళాల్లా ఉబికి ఉన్నాయి. రెండు కండ్లు కూడా ఎర్రగా వాచి ఉన్నాయి. శిరిడీలో వాటిని నయం చేసే డాక్టరు ఎవరూ కనిపించలేదు. ఆ భక్తుడు బాబాకు తన కండ్లను చూపించాడు. వెంటనే బాబా జీడిగింజల రసాన్ని ఆ కండ్లలో వేశాడు. అలాంటి కండ్లజబ్బుకు, కొందరు 'సురమా' పెడతారు. కొందరు ఆవు పాలలో దూదిని ముంచి పెడతారు. కొందరు చల్లని కర్పూరపు బిళ్లలు పెడతారు. కొందరు అంజనం పెడతారు. కాని బాబా చేసిన ఈ చికిత్స విచిత్రమైనది. బాబా జీడిగింజలను నూరి, వాటి రసాన్ని కళ్లల్లో వేసి, గుడ్డతో కట్టుకట్టాడు. రెండవరోజు కట్టు విప్పాడు. ఆ కండ్లపైన నీటిని ధారగా పోశాడు. వాపు తగ్గింది. కనుగ్రుడ్లు శుభ్రంగా మామూలుగా మారాయి. కన్నులు ఎంతో సున్నితమైనవి! జీడిగింజల రసం వేస్తే, మంట పుట్టలేదు. ఎలాంటి బాధ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కలగలేదు! అది ఆ కంటి జబ్బును పూర్తిగా నయం చేసింది. ఇలాంటి అనుభవాలు ఎన్నెన్నో!!

### ధౌతీ - పోతీ

బాబాకు ధౌతీ-పోతీ అనే హఠయోగ ప్రయోగం బాగా తెలుసు. ఎవరికీ తెలియకుండా, అతను ఒక ఏకాంత ప్రదేశానికి వెళ్లేవాడు. స్నానం చేసేవాడు. తర్వాత తన ప్రేవులన్నింటినీ నోటి ద్వారా బయటికి తెచ్చేవాడు. వాటిని కడిగి, వ్రేలాడదీసి, ఆరనిచ్చేవాడు. మశీదుకు దగ్గరలో ఒక బావి ఉండేది. మశీదుకు అంతే దూరంలో ఒక మట్టిచెట్టు ఉండేది. ఆ మట్టిచెట్టు వెనకాల మరొక బావి ఉండేది. బాబా రెండు రోజుల కొకసారి ఆ బావి వద్దకు వెళ్లేవాడు. మిట్ట మధ్యాహ్నం-ఎండ నిప్పులు చెరుగుతుండగా, చుట్టుప్రక్కల ఎవరూ లేనప్పుడు, బాబా అక్కడికి వెళ్లేవాడు. తానే నీళ్లు చేదుకునే వాడు. ముఖం-కాళ్లు-చేతులు-నోరు అన్నీ చక్కగా కడుగుకునేవాడు. ఒకసారి, అలా అతను స్నానానికి కూర్చుని, త్వరత్వరగా తన కడుపులోని ప్రేవులను బయటకి తెచ్చాడు. వాటిని చక్కగా కడగసాగాడు. తర్వాత వాటిని ఒక నేరేడు చెట్టుపైన ఆరవేశాడు. ఆ విడ్డూరాన్ని చూసిన శిరిడీ ప్రజలు ఆశ్చర్య చకితులయ్యారు.

### ఖండయోగం

అప్పుడప్పుడు బాబా ఖండయోగ ప్రయోగం చేసేవాడు. కాళ్లూ, చేతులూ మొదలైన అవయవాలను శరీరంనుండి వేరు చేసేవాడు. మశీదులో వాటిని అక్కడా-ఇక్కడా నేలపై పెట్టి ఉంచేవాడు. బాబా శరీరం ఇలా ఖండ ఖండాలుగా పడి ఉన్న వింత దృశ్యాన్ని చూడటానికి, శిరిడీ ప్రజలు గుంపులుగా పరిగెత్తుకుని వచ్చేవారు. వారువచ్చి చూసేసరికి, బాబా అఖండంగా కనిపించేవాడు! బాబా ఈ యౌగిక ప్రక్రియలను చిన్నప్పటి నుండి ప్రయోగిస్తూ వస్తున్నాడు.

### బాబా నిస్వార్థ సేవలు

బాబా ఎవరివద్దా ఒక్క కానీ కూడా పుచ్చుకునే వాడు కాదు. అతని హస్తవాసి ద్వారా రోగాలు నయమయ్యేవి. అదే అతనికి పేరూ-ప్రతిష్ఠలూ తెచ్చి పెట్టింది. బాబా దీనులను-దుర్బలులను ఆదరించి, వారి రోగాలు నయం చేసేవాడు. అలా ఆ ప్రాంతంలో అతను ఒక మంచి హకీంగా పేరుగాంచాడు. కాని ఈ హకీం కేవలం ఇతరుల కోసమే జీవించేవాడు. స్వార్థప్రయోజనంలో అతనికి ఆసక్తే ఉండేది కాదు. ఇతరుల హితం కోసం బాబా అసహ్యమైన క్లేశాలను కూడా భరించేవాడు. ఈ సందర్భంగా నేనొక అద్భుత వృత్తాంతాన్ని చెబుతాను. బాబా కరుణను సర్వ వ్యాపకత్వాన్ని అది తెలియ జేస్తుంది.

### కొలిమి నుండి పిల్లను కాపాడుట

1910లో ధన్ తేరస్ దీపావళి (ధన త్రయోదశి, దీపావళికి ముందు రోజున) రోజున బాబా ధుని వద్ద కూర్చున్నాడు. ధునిలో మంటలు పైకి లేస్తున్నాయి. హఠాత్తుగా బాబా తన చేతిని ధునిలో పెట్టాడు. అలా పెట్టి కూడా చాలా నిశ్చింతగా ఉన్నాడు. ఆ చేయి మంటలకు బాగా కాలిపోయింది. మాధవ్ అనే సేవకుడు అది చూశాడు. అక్కడే ఉన్న మాధవరావ్ దేశపాండే కూడా, ఆ దృశ్యం చూశాడు. వెంటనే బాబా వద్దకు పరిగెత్తాడు. బాబా వెనకాల కెళ్లి, నడుమును రెండు చేతులతో పట్టుకుని, బాబాను వెనక్కి లాగివేశాడు. విభ్రాంతుడయ్యాడు. "అయ్యయ్యో ఏం పని బాబా ఇదీ?" అని అతను బాధపడ్డాడు. ఆ మాటలతో బాబా బాహ్యస్పృహలోనికి వచ్చాడు. "శ్యామా, ఒక పసిపిల్ల తల్లి ఒడి నుండి జారి కమ్మరి కొలిమిలో పడిపోయింది. ఆమె భర్త ఆజ్ఞతో ఆమె, కొలిమి తిత్తిని వేగంగా కొట్టటం (ఊదటం) ప్రారంభించింది. అప్పుడు ఆమె చంకలో పిల్ల ఉంది. కాని ఆ పని తొందరలో ఆమె ఆ పిల్ల సంగతి మరచి పోయింది. ఆపిల్ల ఆమె చంకనుండి జారి కొలిమిలో పడిపోయింది. కాని నేను వెంటనే చేయి పెట్టి ఆ పిల్లను రక్షించాను. దాని ఫలితమే ఇది! చేయి కాలితే, కాలిందిలే, పిల్ల మాత్రం బ్రతికింది. అంతే చాలు" అని చెప్పాడు బాబా.

### అల్లాయే బాబా వైద్యుడు

"ఈ చేయికి చికిత్స ఎలా చేయించాలీ?" అని శ్యామా బాధపడ్డాడు.

శ్యామా చాందోర్కరుకు ఉత్తరం రాశాడు. చాందోర్కర్ తనవెంట పరమానంద్ అనే డాక్టరును వెంట బెట్టుకొని వచ్చాడు. బాగోజీ శిండే బాబా కాలిన చేతికి చికిత్స చేస్తున్నాడు. ప్రతీరోజు నేయిరాసి కట్టుకడుతున్నాడు.

నానా బాబాను రకరకాలుగా ప్రార్థించాడు, చేయి చూపించమని. డాక్టర్ పరమానంద్ కూడా కట్టు విప్పటానికి చాలా ప్రయత్నించాడు. కాని బాబా మాత్రం ఇవ్వాళ రేపు అంటూ చేతి గాయాన్ని చూపించకుండా ఆలస్యం చేయసాగాడు. "అల్లాయే మా వైద్యుడు" అనేవాడు. అలా బాబా తన చేతిగాయాన్ని చూపించనే లేదు. దాని గురించి పట్టించుకోనే లేదు. పరమానంద్ తెచ్చిన మందులు శిరిడీలో వెలుగును చూడనే లేదు. కాని ఆ మిష మీద అతను సాయి దర్శన ఆనందాన్ని అనుభవించాడు. అది అతని సౌభాగ్యం. భాగోజీ మాత్రం ప్రతీరోజూ బాబాకు సేవ చేసేవాడు. అతను మాత్రమే బాబా చేతి కట్టువిప్పి, నేయి రాసి, ఆకులు పెట్టి మరల గుడ్డతో కట్టు కట్టేవాడు. కొన్ని దినాలలోనే ఆ గాయం మానిపోయింది. అందరి చింతా దూరమైంది. గాయం మానిపోయినా, చేయి నయం అయినా, బాబా మాత్రం ప్రతీరోజూ ఉదయం బాగోజీతో నేయి రాయించుకునేవాడు, కట్టు కట్టించుకునే వాడు. మరి ఎందుకు అలా చేసాడో! చేతికి నెప్పి లేదు. గాయం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



లేదు. అయినా అనవసరంగానే చేతిని నేతితో మర్దన చేయించుకునేవాడు. భాగోజీ సేవలు అక్కర్లేదు. అయితే భాగోజీ హితం కోసం, అతను భాగోజీతో సేవ చేయించుకున్నాడు.

## భాగోజీ సేవలు-బాబా కృప

పూర్వజన్మల్లోని పాపకృత్యాల కారణంగా, భాగోజీకి కుష్టు వ్యాధి సోకింది. అయితే అతని పూర్వజన్మల సుకృతం కూడా గొప్పదే. సాయి సాంగత్యం, సేవా భాగ్యం అతనికి లభించాయి. బాబా ప్రతిరోజూ లెండికి వెళ్లేవాడు. అప్పుడు భాగోజీ బాబాకు గొడుగుపట్టి నడిచేవాడు. భాగోజీ శరీరమంతా కుష్టు పుండ్లతో నెత్తురు కారుతూ ఉండేది. అయినా, బాబా సేవకులలో అతనే ముందుండేవాడు. ప్రతిరోజు ఉదయం బాబా ధుని వద్దనున్న స్తంభానికి ఆనుకుని కూర్చునేవాడు. అప్పుడు భాగోజీ వచ్చి, తన సేవలు అందించేవాడు. బాబా చేతులకు, కాళ్లకు ఉన్న కట్లు విప్పేవాడు. మర్దన చేసేవాడు. నేయి రాసేవాడు. అతను బాబా సేవలో ఆనందించేవాడు. ఇదతని సౌభాగ్యం.

## ప్లేగు రోగిని కాపాడుట

MOHANPUBLICATIONS.COM

ఒకసారి గ్రామంలో ప్లేగువ్యాధి వ్యాపించింది. దాదాసాహెబ్ ఖాపర్డే చిన్ని కుమారుడు తల్లితోపాటు శిరిడీలో ఉండేవాడు. వాడికి తీవ్రమైన జ్వరం తగిలింది. పెరగసాగింది. అది చూసి తల్లి భయంతో గాభరా పడిపోయింది. అశాంతితో ఆందోళన చెందసాగింది. ఆమె స్వంతగ్రామం అమరావతి. అక్కడికి వెళ్లిపోవాలని ఆమె అనుకుంది. సాయంకాలం, అవకాశం చూసుకుని, ఆమె బాబా అనుమతి తీసుకుందామని అనుకుంది. సాయంకాలపు నడకలో బాబా వాడా వైపు వచ్చాడు. అప్పుడు ఆమె బాబా వద్దకు వచ్చి, బాబా పాదాలను చుట్టేసుకుంది. జరిగిన విషయమంతా చెప్పి శోకించింది. సాధారణంగా స్త్రీలు సున్నిత మనస్కులు. ప్రతీ చిన్న విషయానికి తెగ గాభరా పడుతుంటారు. అందులో కుమారుడు జ్వరంతో వణికిపోతున్నాడు. పైగా గ్రామంలో ప్లేగువ్యాధి ఉంది. దానితో ఆమె తెగ భయపడిపోయి, బాబాకు అంతా చెప్పి, ఏడ్చేసింది.

బాబా ఆమెను మృదువుగా ఓదార్చాడు. “అమ్మా, ఆకాశం మబ్బులు కమ్మి ఉంది. త్వరలోనే వర్షం కురుస్తుంది. పంటలు పండుతాయి. మబ్బులు కరిగిపోతాయి. ఎందుకు భయపడుతున్నావ్?” అని చెప్పాడు. తన కఫనీని నడుము వరకు పైకెత్తాడు. తన శరీరంపైన ఉన్న ప్లేగు బొబ్బలను అందరికీ చూపించాడు. ఆ బొబ్బలు నాలుగున్నాయి. కోడి గ్రుడ్లంత ఆకారంలో ఉన్నాయి. శరీరంలో నాలుగు వైపులా మెరుస్తున్నాయి. “చూడు తల్లీ, నీ కుమారుని జబ్బునంతా నేను స్వీకరించాను” అన్నాడు బాబా. ఈ అద్భుతలీలను చూసి, అందరూ విభ్రాంతులయ్యారు. ఆహా! ఈ మహాత్ములు తమ భక్తుల బాధలను తామే స్వీకరించి అనుభవిస్తున్నారే! ఎంత కరుణ గలవారో!



## భక్తుని వెంట బాబా

ఒకసారి నానాసాహెబ్ నందుర్‌బార్ నుండి పండరీపూర్‌కు ప్రయాణ మయ్యాడు. నానా ఎంతో భాగ్యశాలి నిజంగా! బాబా యెడల అతని భక్తి ప్రపత్తులు, సేవా శుశ్రూషలు ఫలవంతమయ్యాయి. ఈ భూలోకంలోనే అతనికి వైకుంఠం లభించింది. పండరీపూర్‌కు అతన్ని మామ్లత్‌దార్‌గా ప్రభుత్వం నియమించింది. నందుర్‌బార్‌లో అతనికి ప్రభుత్వ ఆజ్ఞాపత్రం అందింది. దాని ప్రకారం అతను వీలయినంత త్వరగా పండరీపూర్ వెళ్లాలి. అందుకని అతను వెంటనే ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నాడు. బాబా దర్శనం కూడా చేసుకోవాలనుకున్నాడు. తన కుటుంబంతో సహా అతను శిరిడీ వెళ్లాలనుకున్నాడు. అతనికి నిజంగా శిరిడీయే పండరీపురం! ముందుగా బాబాకు నమస్కరించాలని అతని ఆలోచన. అతను శిరిడీలో ఎవరికీ ఏ ఉత్తరం రాయలేదు. అతని రాక శిరిడీలో ముందుగానే ఎవరికీ ఏ రకంగాను తెలియలేదు. సామానంతా సర్దుకుని అతను కుటుంబంతో సహా రైలు ఎక్కాడు.

సాయి కన్నులు సర్వవ్యాపకాలు కదా! అతనికి అన్నీ తెలుసు! నానా నిమ్‌గాంవ్ చేరాడో లేదో, శిరిడీలో ఒక అద్భుతం జరిగింది. మశీదులో బాబా మ్హాళ్సాపతి, అప్పాశిందే, కాశీరామ్ మరి కొందరు భక్తులతో మాట్లాడుతున్నాడు. ఉన్నట్లుండి బాబా, “మనం నలుగురం భజన కీర్తన చేద్దాం రండి. పండరీపూర్‌లో ద్వారాలు తెరచుకున్నాయి. మనం ఆనందంగా భజన చేద్దాం” అన్నాడు. సాయికి అన్నీ తెలుసు. గతం-వర్తమానం-భవిష్యత్తు, అన్నీ తెలుసు. నానా వస్తున్నట్లు కూడా బాబాకు తెలిసిపోయింది. నానా ఊరి పొలిమేరల్లో వాగు వద్దకు వచ్చాడు. అప్పుడు బాబా మరింత ఉత్సాహంగా భజన పాడసాగాడు.

పండరీపూర్‌కు వెళ్తాను, నే వెళ్తాను
అక్కడే ఇక ఉంటాను, నే నుంటాను
అక్కడే అక్కడే నేనుంటాను, ఉంటాను
మా ప్రభువు నివాసంలోనే నేనుంటాను.

బాబా భజన స్వయంగా పాడుతున్నాడు. చుట్టూతా కూర్చున్న భక్తులంతా ఆ పాటలో తమ గొంతులు కూడా కలిపారు. అందరి మనసులు పంఢరి విఠలుని యడల భక్తి ప్రేమలతో పరవశమయ్యాయి. ఆ సమయంలోనే నానా అక్కడికి వచ్చాడు. అతను-అతని కుటుంబం వారంతా బాబాకు పాదాభివందనం చేశారు. “మహారాజ్, మేము పండరీపూర్ వెళ్తున్నాం. నువ్వు సదా మాతోపాటే ఉండాలి. యధేచ్ఛగా అక్కడ నివసించాలి” అని నానా వేడుకున్నాడు. కాని ఆ వేడికోలు అంత అవసరం లేదని భక్తులు నానాకు చెప్పారు. బాబా పండరీపూర్ వెళ్లటానికి ఉత్సాహం చూపుతున్నాడని బాబా పాడిన భజన గూర్చి చెప్పారు. నానా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆశ్చర్యచకితుడయ్యాడు. బాబా లీల అతణ్ణి పూర్తిగా విస్మయపరిచింది. అతను భావావేశంతో గద్గదుడయ్యాడు. తన తలను బాబా పాదాలపై పెట్టాడు. బాబా, నానాకు ఊది, ప్రసాదం ఇచ్చాడు. నానాను ఆశీర్వదించాడు. ఆ తర్వాత నానా పండరీపూర్‌కు వెళ్లటానికి బాబాను అనుమతి అడిగాడు.

బాబా కథల్లో మర్మం ఎంతో ఉంటుంది.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,

"వివిధ కథా నిరూపణం"

అనే ఏడవ అధ్యాయం (7) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥

॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 8

## నరజన్మ మాహాత్మ్యం - భిక్షాన్నసేవనం-బాయజాబాయి భక్తి- తాత్యా మ్హాళ్సాపతీ శయనం - ఖుశాల్‌చంద్ స్నేహం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### మనిషి దేనికోసం బ్రతకాలి?

ప్రతిరోజూ ఉదయమవుతుంది. ప్రతిరోజూ రాత్రవుతుంది. సంవత్సరాలు సంవత్సరాలే అలా దొర్లిపోతాయి. సగం ఆయువు నిద్రావస్థలో గడిచిపోతుంది. మిగిలిన సగం జీవితం కూడా మనిషికి సుఖశాంతుల నివ్వదు. బాల్యం క్రీడల్లో గడుస్తుంది. తరుణావస్థ తరుణీ ఆసక్తిలో వ్యయమవుతుంది. వృద్ధాప్యం జరారోగాలతో సదా పీడితమై ఉంటుంది. నరజన్మ ఎత్తటం-శరీరాన్ని పుష్టివంతం చేసుకోవటానికా? శ్వాస-ఉచ్ఛ్వాసలు చేస్తూ ముసలివారు కావటానికా? ఇదేనా నరజన్మ ప్రయోజనం? **పరమాత్మ ప్రాప్తియే నరజన్మ ప్రధాన కర్తవ్యం** లేకపోతే కుక్కలూ పందులూ మొదలైన జంతువులకన్నా విశేషం నరజన్మకు మరేం ఉంటుంది? కుక్కలు కూడా కడుపు నింపుకుంటాయి. యథేచ్ఛగా సంతానాన్ని కంటూ పోతాయి? మనుషులు కూడా ఈ మాత్రమే చేస్తే, ఇక నరజన్మ కున్న విశిష్టత ఏమిటీ? దేహాన్ని పోషించటం, మైథునం-ఇవే నరజన్మకు ప్రయోజనాలైతే, నిజంగా అప్పుడు నరజన్మకు అర్థం ఉండదు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## మనిషి ముక్తుడు కావాలి

మనిషి ముక్తుడు కాగలడు. నిర్భయుడు కాగలడు. స్వతంత్రుడు కాగలడు. శాశ్వతుడు కాగలడు. ఈ జ్ఞానం సాధించటమే, ఈ నరజన్మకు సార్థకత. ఈ జ్ఞానం వినా మిగతాదంతా వ్యర్థం. బాల్యం-యౌవనం-వృద్ధాప్యం-ఈ అవస్థలను అందరూ అనుభవిస్తారు. కాని ఇవి ఎంత సహజంగా వస్తాయో, అంత సహజంగానే వెళ్లిపోతాయి. అవి రావటం, పోవటం కూడా ఎవరూ గమనించరు. ఈ క్షణం ఉన్న దేహం[1], మరుక్షణం ఉండదు. మరుక్షణంలో అది మారిపోతుంది.

## ఈ శరీరం ఒక పరికరం

ఈ శరీరం. క్షణ భంగురం, అనిత్యం. అల్పాయువు. ఎప్పుడైనా పోవచ్చు. అయినా మంగళధామం అయిన పరమాత్మను పొందటానికి ఈ నరదేహమే మంచి సాధనం. క్షణభంగురమైన నరజన్మలో మహాత్ముల పుణ్యకథలు వింటూ-స్మరిస్తూ- పుణ్యం సంపాదించుకుంటూ గడిపిన కాలమే సార్థకమవుతుంది. మిగతా జీవిత కాలమంతా వ్యర్థమే అవుతుంది.

## దేహాభిమానం వలదు

స్వాధ్యాయం- అభ్యాసం చేయాలి. శాశ్వత సుఖాన్ని-పరమశాంతిని కోరేవారు దాని కోసం తీవ్రంగా సాధన చేయాలి. **భగవంతుని కృప వల్ల మనిషికి భార్యా బిడ్డలు- వైభవం, ఈ పృథ్వీ రాజ్యం అన్నీ లభించవచ్చు. అయినా అతని మనసు అతృప్తంగానే ఉంటుంది.** శాశ్వత సుఖాన్ని-పరమశాంతిని కోరి, భగవంతుని ఉపాసన చేస్తే, సర్వప్రాణుల్లో భగవంతుని దర్శించగలిగితే, మనిషికి పరమాత్మ ప్రాప్తి, మోక్షం సిద్ధిస్తుంది. ఈ దేహం పైన అభిమానం, పరమార్థ సాధనలో పెద్ద అడ్డంకి. కాబట్టి దేహాసక్తిని, మమత్వాన్ని పూర్తిగా వదలిపెట్టాలి. దీనికి అనవసరమైన ప్రాధాన్యతను ఇవ్వవద్దు. దీన్ని నిరంతరం లాలించవద్దు. అలాచేస్తే ఇది నరకానికే దారితీస్తుంది.

## శరీరం అశాశ్వతం

ఈదేహం బ్రతికి ఉండటానికి కావలసినంత ఆహారం మాత్రమే దీనికివ్వు. అవసరమైనంత మేరకే దీని లాలన పాలన పోషణ చేయి. ఈ దేహం నీ ఆధ్యాత్మిక ఉన్నతికి సహకరించాలి. నిన్ను ఈ జననమరణ చక్రం నుండి విముక్తిడిని చేయటానికి ఈ దేహం సహాయపడాలి. క్షణికసుఖంలో మనిషికి ప్రయోజన మేముంది? నిరంతరం నిజానికి మనిషికి అసుఖమే కదా! ఈ దైహిక సుఖాలు క్షణభంగురాలే. కాస్త వివేకంతో విచారణ చేయండి. దేహం- గేహం-పత్నీ-సంతానం-బంధుజనం అన్నీ-అందరూ నశించిపోతాయని మనిషికి తెలుసు. మాతా పితల శవాలను తన భుజాలపై మోసి స్మశానానికి తీసుకుని వెళతాడు. అయినా మనిషి సత్యాన్ని గ్రహించటం లేదు. తన

1. వైద్య శాస్త్రం రీత్యా ప్రతీ 7 నిముషాలకు మొత్తం దేహం క్రొత్తగా రూపాంతరం చెందుతుంది.



ముందే మరణించి వెళ్లిన వారు, ఎలా జీవించేవారో, మనిషి అలాగే జీవిస్తున్నాడు. అలా జనన మరణ చక్రంలో నిరంతరం తిరుగుతున్నాడు.

## మరణం ఏ క్షణమైనా రావచ్చు!

ఈ జనన మరణ చక్రాన్ని ఎలా ఆపుచేసుకోవచ్చో, మనిషి దాని గురించి క్షణం కూడా ఆలోచించడం లేదు. కుటుంబం గూర్చి-వారి బాగోగుల గూర్చి ఆలోచిస్తూ, శ్రమిస్తూ మనిషి తన ఆయువునంతా గడిపి వేస్తున్నాడు. అంతిమక్షణం సమీపించినప్పుడు, మనిషి క్షణకాలం కూడా ఆగలేడు. మత్స్యకారుడు వలను గట్టిగా లాగేసినట్లు, కాలం మనిషి ప్రాణాలను లాగేస్తుంది. ఆ మరణసమయంలో, వలలో పడి తల్లడిల్లే చేపలా, మనిషి విలవిలా తన్నుకుని చస్తాడు. మహా పుణ్యాన్ని వెచ్చించి, ఎన్నెన్నో పుణ్యకార్యాలు చేసి, అమూల్యమైన ఈ నరజన్మను మనిషి పొందుతాడు. అలాంటి ఈ నరజన్మను సద్వినియోగం చేసుకోవాలి. దైవానుగ్రహం వల్లనే ఇది అకస్మాత్తుగా మనకు ప్రాప్తిస్తుంది. దీనిని అనవసరంగా పెంటకుప్పపాలు చేయవద్దు. "మరుసటి జన్మలో సాధన చేసి తరించే ప్రయత్నం చేస్తాను" అని మరుసటి జన్మకు వాయిదావేసే వారు మూర్ఖులు. మరుజన్మ తనకు నరజన్మే కలుగుతుందని నమ్మకం ఏమిటి?

## మానవజన్మ దుర్లభం

ఒకసారి చేజారిపోయిన మానవదేహం, మరల వస్తుందో, రాదో!?ఆయా జన్మల్లో సంపాదించుకున్న జ్ఞానం చేసిన కర్మలను బట్టి, జీవులు ఆయా శరీరాలు పొందుతుంటారు. ఎంతో సుకృతం ఉంటే తప్ప నరజన్మ లభించదు. ఈ మానవజన్మలోనే జీవికి మననం-చింతనం చేసే అవకాశముంది. మానవేతర యోని జన్య జీవులకు ఈ మనన-అవగాహన శక్తి లేదు. ఈ సృష్టిలో పరమాత్మ సాధనకు అన్ని విధాల అనుకూలమైనది ఈ నరదేహం. నాశవంతమైన నరుడు, ఈ దేహంతో సాధన చేసి అవినాశి అయిన నారాయణుడే అవుతాడని ఈశ్వరుడు భావించాడు. మనిషి కామ్యకర్మలను నిర్వహించటం, ధనోపార్జన చేయటం కోసమే ఈ శరీరాన్ని పోషించకూడదు. జీవం ఉన్నంతవరకూ తత్త్వజ్ఞాన సంపాదన చేయటమే, ఈ మానవజన్మ సాఫల్యత. అభేద జ్ఞానమే ఈ తత్త్వ జ్ఞానం (జీవాత్మ-పరమాత్మ ఒకటే అన్న జ్ఞానం). ఉపనిషత్తులు దీనినే బ్రహ్మజ్ఞాన మంటాయి. పరమాత్మ ఉపాసన అంటే కూడా ఇదే. 'భక్తుల భగవంతుడు' అనటంలో ఉన్న అర్థం ఇదే సుమా! శ్రద్ధావంతులు, జ్ఞాన వైరాగ్య సంపన్నులు మాత్రమే ఆత్మతత్త్వాన్ని అనుభవించటానికి యోగ్యులౌతారు.

## జ్ఞానం - అజ్ఞానం

స్వస్వరూప జ్ఞానం లేకుండానే, 'నేను పూర్ణుడనయ్యాను, కృతార్థుడ నయ్యాను' అనుకోవడం పెద్ద అజ్ఞానం. జ్ఞానం- అజ్ఞానం రెండూ మనోవికారాలే. ఇవి రెండూ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



MOHANPUBLICATIONS.COM

అవిద్య-భ్రాంతులను కలిగిస్తాయి. జ్ఞాన అజ్ఞానాలను రెండింటినీ వదలి వేయాలి. మనిషి జ్ఞానానికి, అజ్ఞానానికి అతీతుడవ్వాలి, నిర్మల స్వస్వ రూపంలో స్థితుడవ్వాలి ఇదే నరజన్మకు పరమార్థం. ఈ శరీరం పతనం చెందక ముందే, ఆత్మజ్ఞానం పొందే ప్రయత్నం చేయాలి. ఈ మానవజన్మలో క్షణకాలం కూడా వ్యర్థం చేయవద్దు.

## మహాత్ములు

మహాత్ములు బద్ధులను మముక్షువులుగా మారుస్తారు. ముముక్షువులను ముక్తులను చేస్తారు. ఇలా పరోపకారార్థమై మహాత్ములు అవ్యక్తస్థితి నుండి వ్యక్తమవుతుంటారు. వారి ప్రవర్తనలు-విహారాలు అన్నీ నిశ్శబ్ద ఉపదేశాలే సుమా! క్షమ-శాంతి-నిస్సంగత్వం- భూతదయ-పరోపకారం-ఇంద్రియనిగ్రహం-నిరహంకారం-వీటిని అనుష్ఠించే వారు చాలా అరుదుగా ఉంటారు. గ్రంథాలు చదివి తెలుసుకోలేని సత్యాన్ని, మహాత్ముల ఆచరణను పరిశీలించి గ్రహించవచ్చు.

## సాయి తత్త్వం - భిక్షాగ్రహణం

సాయి మహారాజు, మహాత్ముల్లో శ్రేష్ఠుడు. అతను ఆత్మరతుడు. సాయి అందరినీ సమదృష్టితో చూసేవాడు. నేను-నాది అన్న అహం మమతలు అతనికి లేవు. సర్వజీవుల యెడల అతనికి కరుణ ఉంది. అన్ని ప్రాణుల్లో అతను పరమాత్మనే చూసేవాడు. సుఖం అతన్ని హర్షింపచేసేది కాదు. దుఃఖం అతనికి శోకం కలిగించేది కాదు. రాజు-పేదలు ఇద్దరూ అతనికి సమానమే. బాబా చంకన జోలె వేసుకుని ఇంటింటికీ తిరిగి భిక్ష గ్రహించేవాడు. "అమ్మా, నాకో భాకరీ (రొట్టెముక్క) తెచ్చిపెట్టమ్మా" అని అడిగేవాడు. ఒక చేతిలో రేకుడబ్బా పట్టుకునేవాడు. మరో చేతి భుజానికి జోలె తగిలించుకునే వాడు. ప్రతి రోజూ కొందరి ఇండ్లకు భిక్ష కోసం వెళ్లేవాడు. కూరగాయలు-సాంబారు-పాలు- మజ్జిగ అన్నీ ఆ డబ్బాలో వేయించుకునేవారు. అన్నాన్ని, రొట్టెను (భాకరీ) తీసుకోవటానికి బాబా తన జోలె తెరిచేవాడు. ద్రవపదార్థాలు, అవి ఏవైనా సరే, ఆ రేకుడబ్బాలోనే పోయించుకునేవాడు. యాదృచ్ఛికంగా జోలెలో ఏది పడినా, బాబా దానితో తృప్తి పడేవాడు. ఆ పదార్థం రుచిగా ఉందా, లేదా అన్న విషయాన్ని అతను పట్టించుకునేవాడు కాదు.

## బాబా ఆహారం అందరిది

ఎప్పుడు ఆహారం కావాలనిపిస్తే, అప్పుడు భిక్షకు వెళ్లేవాడు. ఒక్కొక్కరోజు బాబా గ్రామంలోకి భిక్షకు పన్నెండుసార్లకు పైగానే వెళ్లేవాడు! అలా గ్రహించిన ఆహార పదార్థాల నన్నింటినీ, ఒక వెడల్పు మూతి ఉన్న మట్టి పాత్రలో వేసేవాడు. ఆ పాత్ర నుండి కాకులు-కుక్కలు యధేచ్ఛగా ఆహారం గ్రహించేవి. మశీదును-సభామంటపాన్ని ఊడ్చే ఆడమనిషి కూడా, వాటి నుండి పది పన్నెండు భాకరీలను తీసుకుని వెళ్లేది. పిల్లులను-కుక్కలను తరిమి వేయాలని బాబా కలలో కూడా అనుకునేవాడు కాదు. ఇక బీదలకు-దీనులకు ఆహారాన్ని ఎలా వద్దనగలడు?



మొదట్లో అందరూ అతన్ని పిచ్చి ఫకీరూ అనేవారు. భిక్షమెత్తుకుని కడుపు నింపుకొనేవానిలో వారికి ఏం గొప్పతనం కనిపిస్తుంది? కాని ఈ ఫకీరు ఉదారుడు, స్నేహశీలి, నిరపేక్షుడు, బాహ్యంగా చంచలంగా కనిపించేవాడు. కాని అంతర్గతంగా నిశ్చలంగా ఉండేవాడు. అతని ఆచరణ సామాన్యులకు అర్థమయ్యేది కాదు. కాని, ఆ కుగ్రామంలో కూడా. కొందరు ఈ ఫకీర్ని సాధువుగా భావించేవారు.

## బాయిజాబాయి సేవలు

తాత్యాకోటే తల్లి బాయిజాబాయి. ఆమె బుట్టలో భాకరీలు పెట్టుకుని దానిని నెత్తిన మోస్తూ, మధ్యాహ్నంపూట అడవిలోకి వెళ్ళేది. అడవిలో ఆమె ఆ ఫకీరు కోసం వెదుకుతూ తిరిగేది. మైళ్లకు మైళ్లు తిరిగేది. దట్టమైన పొదలను- కంపలను దాటుతూ చివరికి ఎలాగైతేనేం ఫకీర్ని కనుక్కునేది. అతని కాళ్లపై పడిపోయేది. ఆమె ప్రేమ కరుణలను ఏమని చెప్పేది? అడవిలోకి ఎంత దూరమైనా వెళ్లేది. ఫకీర్ని కలిసేది. మధ్యాహ్నంపూట భాకరీ-కాయగూరలతో చేసిన కూర తినటానికి పెట్టేది. తన చివరి రోజుల వరకూ, బాబా ఈమె భక్తిపూర్వక సేవలను మరచిపోలేదు. ఆమె సేవలను జ్ఞాపకం పెట్టుకుని శ్రీసాయి, ఆమె కుమారుని యోగక్షేమాలు తనపైన వేసు కున్నాడు. బాయిజాబాయి-ఆమె భర్త ఇరువురికీ ఆ ఫకీరులో పూర్ణశ్రద్ధ-విశ్వాసాలుండేవి. ఆ ఫకీరు వారికి సాక్షాత్తు పరమాత్మే సుమా! నిజానికి శ్రద్ధా విశ్వాసాలు గలవారికే భగవంతుడు స్వంతమౌతాడు కదా! ఫకీరు గాఢ ధ్యానంలో ఉండేవాడు. బాయిజాబాయి విస్తరాకు వేసేది. బుట్టలో నుండి రొట్టెలు-కూర విస్తర్లో వడ్డించేది. ఎంతో ప్రయత్నంతో అతనికి తినిపించేది.

ఫకీరే నిజమైన చక్రవర్తి. ఫకీరుతనమే శాశ్వతంగా ఉంటుంది. "ఈ ఐశ్వర్యాదులు ఎంత క్షణికమో చూడు" అని బాబా ఎప్పుడూ చెప్పేవాడు. తర్వాత, బాబా అడవిని వదలిపెట్టాడు. గ్రామంలోకి వచ్చి ఉండసాగాడు. మశీదులోనే ఆహారం గ్రహించసాగాడు. అలా ఆ తల్లికి అడవిలో తిరిగే కఠినశ్రమను తప్పించాడు. అప్పటినుండి ఆ దంపతులు బాబాకు ఆహారం ఇస్తూనే వచ్చారు. వారి తర్వాత వారికుమారుడు తాత్యా దీనిని కొనసాగించాడు. నిజంగా, తాత్యా గొప్ప భాగ్యశాలీ! మ్హాళ్సాపతీ కూడా పూర్వజన్మల్లో గొప్ప పుణ్యాన్ని సంపాదించుకుని ఉంటాడు! వారిద్దరూ సమానంగా బాబా సాంగత్య సుఖాన్ని పొందారు.

## తాత్యా, మ్హాళ్సాపతీ, బాబా

తాత్యా, మ్హాళ్సాపతీ ఇరువురూ మశీదులోనే పడుకునేవారు. బాబాకు వారియందున్న ప్రేమను వర్ణించలేము. వారి తలలు మూడు దిక్కుల్లో ఉండేవి. తూర్పు పడమర-ఉత్తరం వైపున ఉండేవి. వారి కాళ్లు మధ్యలో కలిసి ఉండేవి. అలా పడుకుని, వారు రకరకాల విషయాలు మాట్లాడుకునేవారు. వారిలో ఎవరైనా నిద్రలోకి వెళుతుంటే, అతన్ని తట్టి లేపేవారు. తాత్యా గురక పెట్టటం ప్రారంభిస్తే,

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బాబా వెంటనే లేచి, తాత్యాను బోర్లా పడవేసి, అతని తలను క్రిందికి నొక్కేవాడు. మొత్తం 14 సంవత్సరాలు తాత్యా బాబాతో పాటు మశీదులో నిద్రించాడు.

బాబాపైన ఉన్న ప్రేమానురాగాల కారణంగా, తాత్యా తల్లిదండ్రులను వదలి, మశీదుకు వచ్చి పడుకునే వాడు. తాత్యా తండ్రి చనిపోయాడు. కుటుంబ భారమంతా తాత్యాపై పడింది. అతను కుటుంబ యజమాని అయ్యాడు. పెండ్లి చేసుకుని ఒక ఇల్లాలికి భర్త కూడా అయ్యాడు. అప్పుడిక తప్పనిసరై ఇంట్లోనే పడుకోసాగాడు.

### బాబా సఖుడు - బాబా అనుమతి

రహతాలో పేరుపొందిన ఒక పెద్ద మనిషి ఉండేవాడు. అతని పేరు ఖుశాల్‌చంద్. బాబా భక్తుడు. ధనవంతుడు. గ్రామానికి నగరసేఠ్'. బాబా అంటే అతనికి ఎంతో ప్రేమ. వారు తరచుగా కలుసుకునేవారు. కలుసుకుని ఎంతో ఆనందించేవారు. బాబా తన జీవిత కాలమంతా అతని బాగోగుల గురించి రాత్రింబవళ్లూ పట్టించుకునేవాడు. బాబా రహాతా, నిమోగాంవ్ ఈ రెండు గ్రామాలను దాటి మరెక్కడికీ వెళ్లలేదు. అతను కనీసం రైలుబండిని కూడా చూడలేదు. అయినా రైలు రాక పోకలు వాటి సమయాలు అన్నీ బాబాకు తెలుసు. రైలును సమయానికి పట్టుకోవటానికి, భక్తులు చాలా హడావిడి పడతారు. వారు అనుమతి కోసం బాబా వద్దకు రాగానే, "ఎందుకింత కంగారు మీకు?" అని బాబా అంటాడు. "కాని బాబా, నేను తొందరగా వెళ్ళకపోతే, నాకు రైలు తప్పుతుంది. నేను బొంబాయి చేరుకోలేను, నా ఉద్యోగం పోతుంది. మా యజమాని ఊరుకోడు" అని భక్తులంటారు. "ఇక్కడ మరొక యజమాని ఎవ్వరూ లేరు. వెళ్లి, భాకరీ తినండి. మధ్యాహ్నం భోజనం చేసి, అప్పుడు వెళ్లండి" అంటాడు బాబా. బాబా మాటలను కాదనే ధైర్యం ఎవరి కుంటుందీ? యువకులు-వృద్ధులు-అనుభవజ్ఞులు- వివేకులు- అందరూ ఈ సత్యాన్ని అనుభవించిన వారే! బాబా ఆదేశాన్ని పాటించిన వారికి రైలు ఎప్పుడూ తప్పేది కాదు. కాని బాబా మాటలను లెక్కచేయని వారు మాత్రం కష్టాల పాలయ్యే వారు. తమ శ్రేయస్సు నిమిత్తం ప్రతీ క్షణం సాయిచరిత్రను శ్రవణం చేయాలని, నేను శ్రోతలను ప్రార్థిస్తున్నాను.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
"నరజన్మ మహిమాదులు" అనే ఎనిమిదవ అధ్యాయం (8) (సంక్షిప్తం)
సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥
॥హరిః ఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

## శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౯

### భక్త తర్ఖడ్ కథలు - బాబా భిక్షావృత్తి - పంచసూనాలు - ఇతర పాపకృత్యాలు

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

#### విఘ్నాలు - బాబా అనుజ్ఞ

బాబా అనుజ్ఞ లేకుండా, ఎవరైనా శిరిడీ నుండి తమ ప్రాంతాలకు బయలు దేరివెళ్తే వారు విఘ్నాలను కోరి కోరి ఆహ్వానించిన వారౌతారు. అయితే ఒకసారి బాబా ఆజ్ఞ లభిస్తే మాత్రం, వారు క్షణం కూడా శిరిడీలో ఉండలేక పోయేవారు. ఒకవేళ వారు అలాగే ఉండిపోతే, వారికి తప్పక విఘ్నాలు ఎదురయ్యేవి. బాబా ఆజ్ఞను కాదని వెళ్లినవారు, దారిలో అనేక కష్టాల పాలయ్యేవారు. అలాంటి వారిలో చాలామందిని దొంగలు దోచుకున్నారు. వెళ్లేముందు తిని వెళ్లమని బాబా చెప్పినా, తమ హడావిడిలో ఖాళీకడుపుతోనే బయలుదేరే వారికి ట్రైన్ తప్పిపోయేది. ఆకలితో వారు మలమల మాడేవారు. పాటీల్ తాత్యాకోతే వారం వారం జరిగే సంత కోసం కోపర్‌గాంవ్‌కు వెళ్లాలను కున్నాడు. అందుకని అతను మశీదుకు వచ్చాడు. టాంగాను బయటనే నిలబెట్టాడు. బాబాను దర్శించాడు. బాబా అనుజ్ఞ కోసమన్నట్లుగా అతను బాబా పాదాలకు వందనం చేసి సెలవు అడిగాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## తాత్యాకు విఘ్నం

బాబా తాత్యాలోని తొందరను చూసి, "కాస్త ఆగవయ్యా బాబూ, ఒక నిముషం ఉండు" అన్నాడు. "సంత విషయం అలా ఉండనీ! తర్వాత వెళ్లవచ్చులే. ఇప్పటికి మాత్రం నువ్వు ఊరు వదిలి బయటకు వెళ్లకు" అని చెప్పాడు. కాని తాత్యా తొందర పడడం చూసి, "సరే వెళ్లు. కాని శ్యామాను కూడా నీతో పాటు తీసుకెళ్లు" అన్నాడు. "శ్యామా అవసరం ఏముందీ? "అనుకున్నాడు తాత్యా. బాబా సలహాను నిర్లక్ష్యం చేసి, సంతకు బయలు దేరాడు. ఆ టాంగా సాఊళ్ విహీర గ్రామానికి (శిరిడీ 3 కి.మీ.) చేరుకోగానే, ఒక్కసారిగా ప్రక్కకు ఒరిగిపోయింది. తాత్యా నడుము విరిగినంత పనైంది. తాత్యాకు వెంటనే సాయి మాయి (సాయి మాత) జ్ఞాపకం వచ్చాడు. "నేను సాయి మాటలు గనక విని యుంటే, ఈ ప్రమాదం జరిగేది కాదు గదా!" అని అతను తన్ను తాను నిందించుకున్నాడు.

మరొకసారి అతను కొల్హార్ గ్రామానికి వెళ్లటానికి సిద్ధమై వచ్చాడు. బాబా నుండి స్పష్టంగా అనుమతి రాకపోయినా, అతను ప్రయాణమయ్యాడు. అతని టాంగా దారిలో ఒక తుమ్మచెట్టుకు గ్రుద్దుకుంది. విరిగి నేల కూలింది. అలా అతను ప్రమాదానికి లోనయ్యాడు.

MOHANPUBLICATIONS.COM

## ఆంగ్లేయునికి విఘ్నం

ఒకసారి బొంబాయి నుండి ఒక ఆంగ్లేయ పెద్దమనిషి బాబా దర్శనం కోసం శిరిడీ వచ్చాడు. **బాబాకు ఇష్టం లేకపోతే, ఆ మశీదు మెట్లు ఎక్కటం, బాబాను తృప్తిదీరా దర్శించటం ఎంత కష్టమో ప్రతి ఒక్కరికీ అనుభవమే!** ఈ ఆంగ్లేయుడు మశీదు మెట్లు ఎక్కటానికి మూడు మార్లు ప్రయత్నించాడు. కాని విఫల మనోరథుడయ్యాడు. అతను మానసికంగా ఎంతో వ్యధ చెందాడు. అతను మశీదు క్రింద సభామంటపంలో ఉండాలన్నదే బాబా సంకల్పం. అతని కిష్టమైతే, అతనక్కడే కూర్చుని తన దర్శనం చేసుకోవచ్చునని బాబా తలంపు, అంతేగాని, అతను పైకి రావటం బాబాకు అసలిష్టం లేదు.

అందుకని ఆ పెద్దమనిషి ఇంటికి తిరిగి వెళ్లిపోవాలనుకున్నాడు. బాబా నుండి సెలవు తీసుకోవటానికి మంటపానికి వచ్చాడు. "అదేమిటీ, రేపు వెళ్లవచ్చు కదా! అంత తొందరేమిటీ?" అన్నాడతనితో బాబా. అక్కడే ఉన్న భక్తులు బాబా అనుమతి లేకుండా వెళ్లిన వారి కష్టనష్టాల గూర్చి అతనికి వివరించారు. అతన్ని వెళ్లకుండా ఆపటానికి ఎంతో ప్రయత్నించారు. కాని వారిమాటలేవీ అతను పట్టించుకోలేదు. బాబా అనుజ్ఞ లేకుండానే అతను ప్రయాణమయ్యాడు. అయితే మార్గంలో అతను టాంగా నుండి రోడ్డుపైన బోర్లాపడిపోయాడు. అతను ఆస్పత్రి పాలయ్యాడు. ఆ పెద్దమనిషి పశ్చాత్తాపంతో వ్యాకులచిత్తుడయ్యాడు. విపత్తుపాలయ్యాడు. అదే బాబా అవజ్ఞా ప్రాయశ్చిత్తం సుమా!



## రచయితకు విఘ్నం

ఇలాంటి అనుభవం హేమాడ్‌పంత్‌కు కూడా ఒకసారి ఎదురైంది. హేమాడ్‌పంత్ మొదట్లో బాబా మాటలను లక్ష్యపెట్టలేదు. భార్యా బిడ్డలతో ఎడ్లబండీలో రైల్వే స్టేషనుకు బయలు దేరాడు. చాలా హడావిడిగా వెళ్లాడు. బాబా వారిని భోజనం చేసి వెళ్లమని చెప్పాడు. కాని అతను బాబా ఆజ్ఞను పాటించలేదు. రైలును సమయానికి ఎక్కటానికి ఎడ్లబండిని చాలా వేగంగా పరిగెత్తించారు. ఆ వేగానికి, బండీచక్రం ఒకటి ఊడి పోయింది. బండీ విరగలేదు, ఎవరికీ గాయాలు కాలేదు. అది వారి అదృష్టం. ఆలోగా బండీ చక్రాన్ని మరల బిగించారు. మరల స్టేషన్ వైపు బయలు దేరారు. అయితే వారు స్టేషన్ చేరే సరికి, వారు ఎక్కవలసిన రైలు ఎప్పుడో వెళ్లిపోయింది. వారు ఒక భోజనశాలలో తినవలసి వచ్చింది. రెండవ రైలు వచ్చేదాకా ఆగవలసి వచ్చింది.

## గృహస్థుని ధర్మం

సంవత్సరాల తరబడి బాబా భిక్షావృత్తిని అవలంబించాడు. బాబా అలా భిక్షావృత్తిని అవలంబించి, గృహస్థులకు వారి ధర్మాన్ని నిర్వర్తించే అవకాశం కల్పించేవాడు. **అలా సాధువులకు భిక్షపెట్టడం గృహస్థులకే శ్రేయస్కరం. వాక్కాయ చిత్తవిత్తాలను సాయి పాదాల్లో సమర్పించుకునే అనన్య భక్తులంటే సాయికి ఎంతో ప్రీతి.** గృహంలో వండిన ఆహారాన్ని, గృహస్థుడు మునుముందుగా యతి, బ్రహ్మచారి రూప అగ్నికి ఆహుతి ఇవ్వాలి. అదీ గృహస్థాశ్రమ ధర్మం.

అలా కాక, ఇలా ముందుగా అగ్నికి ఆహుతి ఇవ్వకుండా గృహస్థుడు భోజనం చేస్తే, అతనికెంతో పాపం చుట్టుకుంటుంది.

## భిక్షాన్నానికి అర్హులు

బాబా గృహస్థుడు కాడు. వానప్రస్థుడు కూడా కాడు. బ్రహ్మచారిగానే బాల్యంలోనే సన్యసించాడు. ఇలాంటి యతివరులకు భిక్షాన్నమే ప్రశస్తం. అఖిల విశ్వమే తన గృహంగా భావించేవాడు. ఇలాంటి వాడే భిక్షాన్నానికి పూర్ణ అధికారి. విత్త-లోకేషణాలను త్యాగం చేయాలి. ఇలా ఈషణ త్రయనిర్ముక్తుడే భిక్షాన్నం పైన జీవించటానికి సిద్ధపడాలి. (ఈషణ=కోరిక. సంతాన-సంపద-కీర్తి అనే కోరికలు ఈషణ త్రయం). సాయి సమర్థుడు మహా సిద్ధుడు. ఆశాబద్ధులం అయిన మనకు అతని సత్పాదాల్లో అనన్యభక్తి ఉండదు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## పంచయజ్ఞాలు-పంచసూనాలు

పంచమహాయజ్ఞాలు[1] చేయనిదే గృహస్థుడు భోజనం గ్రహించకూడదని శాస్త్రం. సాయి తానుగా ప్రతీరోజూ ఈ శాస్త్ర వాక్యాన్ని ఆచరణలో పెట్టేవాడు. ఆహారాన్ని పవిత్రం చేసేవాడు. (1. బ్రహ్మయజ్ఞం 2. పితృయజ్ఞం 3. దేవయజ్ఞం 4. భూతయజ్ఞం 5. మనుష్య యజ్ఞం – ఇవి పంచ మహాయజ్ఞాలు. వేద, పురాణ, ఇతిహాస, ఉపనిషత్ మొదలైన ఆధ్యాత్మిక గ్రంథాల పారాయణం అధ్యయనం బ్రహ్మయజ్ఞం. హోమంలో నిత్యం దేవతలకు ఆహుతులివ్వటం దేవయజ్ఞం. అలాగే పితరులకు ఆహుతు లవ్వటం పితృయజ్ఞం. భోజనానికి ముందుగా కొంత ఆహారాన్ని ఇతర ప్రాణుల కర్పించటం భూతయజ్ఞం. అతిథి అభ్యాగతాదులకు భోజనం పెట్టడం మనుష్య యజ్ఞం).

బాబా ప్రతిరోజు భిక్షకోసం ఐదిండ్లకు వెళ్లేవాడు. వారికి అతిథియజ్ఞాన్ని జ్ఞాపకం చేసేవాడు. పంచమహాయజ్ఞాలననుష్ఠించి, ఆ తర్వాతనే మిగిలిన ఆహారాన్ని గ్రహించే వారు, తాము తెలియక చేసే మహాపాపలైన పంచసూనాల నుండి ముక్తులౌతారు. "కండణి, చుల్లీ, పేషణి, ఉద్కుంభి, మార్జని" అనేవి పంచసూనాలు. రోట్లో ధాన్యం పోసి, రోకలితో దంచేటప్పుడు, మనకు తెలియుండానే సూక్ష్మజీవులెన్నో చస్తాయి. దీనినే **'కండణి'** అంటారు. పొయ్యిలో వంట చెరకును మండించి, వంట చేసుకుంటాం. అప్పుడు కూడా, అనేక సూక్ష్మజీవుల హత్య జరుగుతుంది. దీనిని **'చుల్లీ'** అంటారు. తిరుగలిలో ధాన్యాన్ని విసరి పిండి చేసినప్పుడు అనేకమైన సూక్ష్మక్రిములు చనిపోతాయి. దీనిని **పేషణి** అంటారు. నూతినుండి, చెరువు నుండి, కొలను నుండి (వాపీకూపతటాకాదులు) నీరు కుండల్లో నింపుకుంటున్నప్పుడు, స్త్రీ పురుషులు తమ వస్త్రాలను ఉతుక్కుంటున్నప్పుడు అసంఖ్యాక జీవులు మరణిస్తాయి. కుండలను, బిందెలను తోమి శుభ్రంగా కడుగుతున్నప్పుడు, మనకు తెలియకుండానే అనేక సూక్ష్మప్రాణులు ప్రాణాలు కోల్పోతాయి. ఈ నాల్గవ మహాపాపాన్ని **ఉద్కుంభీ** అంటారు. మనం వేడి నీటితో గాని చన్నీటితో గాని స్నానం చేస్తున్నప్పుడు, వాకిట్లో ఆవుపేడ కలిపిన నీటితో కల్లాపి చల్లుతున్నప్పుడు, ఎంతో జీవహింస జరుగుతుంది. ఈ ఐదవ మహాపాపాన్ని **'మార్జనీ'** అంటారు.

## చిత్తశుద్ధి ద్వారానే ముక్తి

ఈ ఐదు మహాపాపాల నుండి గృహస్థుడు విముక్తుడు కావాలంటే, అతను పంచ మహాయజ్ఞాలు చేయాలి. ఈ పంచసూనాలు తొలగిపోతేనే చిత్తశుద్ధి లభిస్తుంది.

1. ఈ పంచమహాయజ్ఞాలు రోజూ శిరిడీలో జరిగేవి. రోజూ ఎవరో ఒకరు వేదాలను ఉపనిషత్తులను గీతా, భాగవతాది గ్రంథాలను పారాయణం, కథనం చేసేవారు. బాలా కాక కడూన, వజేయాంచ్యాకడూన, బాపూసాహెబ్ జోగ్ భా ఊసాసాహెబ్ దీక్షిత్, బాలా సాహెబ్ భాటే, పితరులకు దేవతలకు ఆహుతులిచ్చేవారు. బాబా స్వయంగా ప్రాణులకు అన్నం పెట్టేవాడు. మధ్యాహ్నం అందరితో కలిసి తినేవాడు.



చిత్తశుద్ధి ద్వారానే శుద్ధజ్ఞానం లభిస్తుంది. జ్ఞానానంతరం ఈ ధన్యాత్ములు మోక్షం పొందుతారు. బాబాకు కానుకల సమర్పణ.

ప్రేమ-శ్రద్ధలతో మీరు బాబాకు ఏమైనా, ఎవరి ద్వారానైనా పంపితే, బాబా దాని గురించి అడిగేవాడు. దానిని తెచ్చిన వ్యక్తి మరచి పోయినా, దానిని బాబా మాత్రం మరచిపోకుండా అడిగేవాడు. బాబాకు రొట్టె-కూర సమర్పించినా, లేదా పేడా (పాలకోవా) అర్పించినా, ఆ సమర్పణం చిన్నదా, పెద్దదా అని బాబా చూసేవాడు కాదు. అనన్యభక్తితో దానిని సమర్పిస్తే చాలు, అలాంటి భక్తుని చూసి, కలిసి బాబాలో ప్రేమ పొంగి పొర్లేది. తాను స్వీకరించిన బాధ్యతను నిర్వహించడంలో ఎవరైనా విఫలురైతే, బాబా వారికి మార్గదర్శనం చేసేవాడు. బాబా శిక్షణాపద్ధతి చాలా మృదువుగా-మధురంగా ఉండేది. తగిన సమయంలో భక్తునికి అతని కర్తవ్యాన్ని గుర్తు చేసేవాడు.

## సాయి కర్పించిన నైవేద్యం-తర్ఖడ్ కథ

రామచంద్ర, సాయి భక్త శ్రేష్ఠుడు. అతని తండ్రి ఆత్మారామ్. అతని ఇంటిపేరు తర్ఖడ్. అతన్ని అంతా బాబాసాహెబ్ తర్ఖడ్ అనేవారు.

MOHANPUBLICATIONS.COM

అతనికొక కుమారుడున్నాడు. ఆ పిల్లవానికి సాయి యెడల గొప్ప భక్తి ఉండేది. సాయికి నైవేద్యం సమర్పించకుండా, అతను (కుమారుడు) భోజనం చేసేవాడే కాదు. అతని తల్లి కూడా గొప్ప సాయి భక్తురాలు. ఆమె శిరిడీకి వెళ్లాలని తొందరపడసాగింది. తండ్రి తన కొడుకును ఆమెతోపాటుగా పంప దలిచాడు. కొడుకు మాత్రం శిరిడీ వెళ్లటానికి సిద్ధపడలేదు. ఇంట్లో బాబా పూజను తాను లేనప్పుడు సక్రమంగా నిత్యం ఎవరు చేస్తారు అన్నదే అతని భయం!

"సాయికి నైవేద్యం సమర్పించకుండా, ఇంట్లో ఎవరు కూడా భోజనం చెయ్యకూడదు. ఈ విషయమై నాకు మాట ఇస్తే తప్ప, నేను వెళ్లలేను" అన్నాడతను. "అలాగే! నేను సాయికి నిత్యం నైవేద్యం సమర్పిస్తాను. నువ్వు మరో చింత లేకుండా వెళ్లు" అని తండ్రి కుమారునికి మాట ఇచ్చాడు. ఈ ఆ కుమారుడు తండ్రి మాటతో సమాధానపడ్డాడు. శిరిడీ వెళ్లాడు.

తండ్రి, మాట ఇచ్చినట్లుగా ప్రతిరోజూ, క్రమం తప్పకుండా పూజ చేసేవాడు. నైవేద్యం కోసం పటిక బెల్లాన్ని సమర్పించేవాడు. అయితే ఒకరోజు బాబాకు నైవేద్యం సమర్పించటం మరచిపోయాడు.

మధ్యాహ్నం అతనికి ఆ విషయం తెలిసింది. వెంటనే అతను "బాబా, నన్ను క్షమించు" అని వేడుకున్నాడు.

అలా ప్రార్థించి, అతను తన కుమారునికి ఒక ఉత్తరం రాశాడు. బాంద్రాలో ఇదంతా జరుగుతోంది. శిరిడీ బాంద్రాకు 200 మైళ్ల దూరంలో ఉంది. అయితే

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





ఈ విషయం బాబాకు తత్‌క్షణమే తెలిసిపోయింది. ఆ రోజు బాబాకు వందనం చేయటానికి, ఆ కుమారుడు తల్లితో పాటు ఎంతో ఉత్సాహంతో మశీదుకు వచ్చాడు. అప్పుడు బాబా, "అమ్మా, నాకీరోజు బాంద్రాలో ఆహారం దొరకలేదు" అన్నాడు.

ఆ కుమారుడు. వెంటనే జరిగిన విషయాన్ని గ్రహించాడు. తన తండ్రి బహుశ ఆ రోజు నైవేద్యం పెట్టటం మరిచి పోయి ఉంటాడనుకున్నాడు. బాబాను వేడుకున్నాడు. "నేను ఇంటికి వెళతా" నన్నాడు. కాని బాబా అతన్ని వెళ్లనివ్వలేదు. ఆ రోజే కుమారుడు శిరిడీనుండి వివరంగా ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరాన్ని చదివాడు తండ్రి. అతని హృదయం కరిగి నీరైపోయింది. బాంద్రా నుండి కూడా శిరిడీకి ఉత్తరం వచ్చింది. కుమారుడు విస్మితుడయ్యాడు. అతని కన్నులు కూడా కన్నీటితో నిండిపోయాయి. ఈ కుమారుని ప్రేమగల తల్లి మరల ఒకసారి శిరిడీ వచ్చింది. అప్పుడామెకు బాబా అనుగ్రహం లభించింది. ఇక ఆ అద్భుత కథను చెప్పుకుందాం.

## బాబాను ఆరాధించే పద్ధతి-అన్నదానం కథ

ఆమె భోజనశాలలో ఉందప్పుడు. భోజనాన్ని వడ్డించారు. అందరూ తినటానికి సిద్ధమయ్యారు. అప్పుడు, ఆ మిట్టమధ్యాహ్నం వేళ, ఆకలితో గుమ్మం వద్దకు ఒక కుక్క వచ్చింది. ఆమె కూర్చున్న చోటికే అది వచ్చింది. ఆమె వెంటనే తన పళ్లెం నుండి రొట్టెముక్కను విరిచి, ఆ కుక్కకు పెట్టింది. అప్పుడే అక్కడికి ఆకలితో నున్న పంది కూడా ఒకటి వచ్చింది. దానికి కూడా ఆమె ఒక రొట్టె ముక్క పెట్టింది. ఇదంతా అత్యంత సహజంగా జరిగిపోయింది. మధ్యాహ్న భోజనం తర్వాత ఆమె మామూలుగానే మశీదుకు వెళ్లింది. ఓ మూల కూర్చుంది. బాబా ఆమెను చూసి ప్రేమతో. "అమ్మా, నువ్వు ఇవ్వాళ నాకు కడుపు నిండా భోజనం పెట్టావు. గొంతువరకూ తిన్నాను. నేను ఎంతో ఆకలితో వచ్చాను. నువ్వు నా కన్నం పెట్టి నా ఆకలిని తృప్తిదీరా తీర్చావు. నువ్వెప్పుడూ ఇలాగే చేస్తుండు తల్లీ! ఇదే నీకు అండగా నిలుస్తుంది. ఈ మశీదులో కూర్చుని నేనెప్పుడూ అసత్యం చెప్పను. నువ్వెప్పుడూ ఇలాగే దయగలిగి ఉండు. మునుముందుగా ఆకలిగొన్న వారికి అన్నం పెట్టు. ఆ తర్వాతే నువ్వు తిను. ఈ సత్యాన్ని నువ్వు నీ హృదయంలో పదిలం చేసుకో" అని అన్నాడు.

ఆమెకు అసలేమీ అర్థం కాలేదు. "బాబా, నేను నీ కన్నం పెట్టటమేమిటీ? నేనే ఇతరులపై ఆధారపడ్డాను కదా! పైకం ఇచ్చి మరీ నేను భోజనం చేస్తున్నాను కదా!" అని ఆమె అంది. "లేదమ్మా. ప్రేమతో నువ్వు నాకు పెట్టిన రొట్టెను తిని, నేనెంతో తృప్తుడనయ్యాను. నిజం తల్లీ... చూడు, ఇంకా నాకు త్రేన్పులు కూడా వస్తున్నాయి. నువ్వు మధ్యాహ్నం తినటానికి కూర్చున్నావు. నీవద్దకు హఠాత్తుగా ఒక కుక్క వచ్చింది. అది ఆకలితో ఉంది. ఆ కుక్క ఎవరనుకుంటున్నావ్? నేనే సుమా! అప్పుడే ఒక పంది కూడా ఆకలితో నీ వద్దకు వచ్చింది. ఆ పంది ఎవరను కుంటున్నావ్? నేనే సుమా!" అని వివరించాడు బాబా. ఆ బాబా వివరణ వినేసరికి,



ఆమె అత్యంత విస్మితురాలైంది. తన చుట్టూ ఎన్నెన్నో కుక్కలు, పందులు, పిల్లులూ తిరుగుతూ ఉంటాయి. అవన్నీ బాబాయేనా!? "కొన్నిసార్లు నేను కుక్కగా, పందిగా, ఆవుగా, పిల్లిగా, చీమగా, ఈగగా, జలచరంగా ఇలా నేను అనేక రూపాలలో ఈ లోకంలో తిరుగుతుంటాను. **సకలప్రాణుల్లో నన్నే ఎవరైతే చూస్తారో, వారంటేనే నాకెంతో ప్రీతి అని తెలుసుకో. కాబట్టి భేదభావాన్ని వదిలి పెట్టు. నన్ను ఆరాధించే (భజించే) పద్ధతి ఇదే సుమా!"** అని బాబా అన్నాడు.

## వంకాయల కథ

ఈమెకు సంబంధించిన మధురమైన కథ ఇలాంటిదే మరొకటి కూడా ఉంది. ఒకసారి పురందర్ (మరొక భక్తుడు) తన భార్యాబిడ్డలతో శిరిడీకి వచ్చాడు. (ఇతని పూర్తి పేరు రఘువీర భాస్కర పురందర్, రహతాలో ఉండేవాడు.) ఈమె (తర్ఖడ్ భార్య) అతనితో బాబాకు ప్రేమతో వంకాయలను పంపించింది. ఈమె, పురందర్ భార్యను వేడుకుంది. ఒక వంకాయను 'భరీత్'గా చేసి బాబాకు ఇమ్మన్నది. రెండవ వంకాయను ముక్కలు చేసి, 'కాచర్యా'గా చేసి బాబాకు సమర్పించమని చెప్పింది. (భరీత్-కాచర్యా; ఈ రెండూ వంట విశేషాలు). పురందర్ భార్య అలాగే అని చెప్పి, ఆ వంకాయలు తీసుకుంది. శిరిడీకి వెళ్లింది. మధ్యాహ్న భోజన సమయంలో ఆరతి అయిన తర్వాత ఆమె బాబాకు 'భరీత్'ను వడ్డించింది.

అతను 'భరీత్'ను, అత్యంత ఇష్టంగా తిన్నాడు. అది చాలా రుచిగా ఉందేమో ననుకున్నారు అక్కడున్న భక్తులంతా. అప్పుడు బాబాకు వేయించిన వంకాయను (కాచర్యాను) తినాలనిపించింది. "వాటిని కూడా ఇప్పుడే తీసుకురండి" అని అడిగాడు. వెంటనే బాబా కోరికను రాధాకృష్ణా బాయికి తెలియ జేశారు. "బాబాకు వేయించిన వంకాయ కావాలట. దాని కోసం చూస్తున్నాడు. దాన్ని తిన్న తర్వాతనే తన మధ్యాహ్న భోజనం చేస్తాడట" అని చెప్పారు.. వారికెవరికీ ఏం చేయాలో తోచలేదు. అది వంకాయలు వచ్చే కాలం కాదు. మరి వేయించిన వంకాయను ఎక్కడి నుండి తేవటం? పురందర్ భార్య 'భరీత్'ను వడ్డించింది కదా! ఆమె వద్దే ఏమైనా వంకాయ లుంటాయేమోనని, ఆమెను వెదకటం ప్రారంభించారు.

పురందర్ భార్యను వెదికి కనుక్కున్నారు. విషయం చెప్పారు. అప్పుడు వారికి అసలు రహస్యం బయట పడింది. బాబాకు అంత అకస్మాత్తుగా వేయించిన వంకాయను ఎందుకు తినాలనిపించిందో వారికి తెలిసింది. పురందర్ భార్య, తాను 'భరీత్'ను తయారు చేసి, మధ్యాహ్న భోజనంలో బాబాకు సమర్పించిందని చెప్పింది. 'కాచర్యా'ను తర్వాత తయారుచేసి ఇవ్వాలనుకుంది. వారందరికీ ఈ వంకాయల కథ మొత్తం తెలిసిపోయింది. వారంతా పరమాశ్చర్యం చెందారు.

## పాలకోవా కథ

1915, డిసెంబర్‌లో మరొక సంఘటన జరిగింది. తర్ఖడ్ భార్య బాబాకు పేఢా (పాలకోవా)ను ఎంతో ప్రేమతో పంపించింది. బాలారామ్ (మాన్కర్) స్వర్గవాసి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు



అయ్యాడు. అతని కుమారుడు అతని కంత్యక్రియలు చేయటానికి శిరిడీ వెళ్లాలనుకున్నాడు. ఆ విషయం చెప్పటానికి అతను తర్ఖడ్ వద్దకు వచ్చాడు. "నేను శిరిడీ వెళ్తున్నాను" అని చెప్పాడు. అది విని తర్ఖడ్ భార్య అతనితో బాబాకు ఏదైన పంపాలనుకుంది.

ఇంట్లో వెదికింది. ఒక్క పేఢా తప్ప ఆమె కప్పుడు పంపటానికి మరేమి దొరకలేదు. ఆ పేఢాను కూడా నైవేద్యంగా పెట్టేశారు. కాని బాలారామ్ కుమారుడు వెళ్లటానికి చాలా తొందరపడుతున్నాడు. పైగా, ఆ అబ్బాయి శోకాన్ని (మైలను) పాటిస్తున్నాడు. ఆ పేఢా అప్పటికే నైవేద్యంగా అర్పితమైంది. అయితే ఆమె దానినే బాబాకు పంపించింది. "ఇదితప్ప మరేమీ ఇంట్లో లేదు. ఈ ఫేడానే తీసుకెళ్లి, ప్రేమతో బాబాకు సమర్పించు. సాయి దీనిని ఎంతో రుచిగా తింటాడు" అని ఆమె చెప్పింది.

ఆ అబ్బాయి పేరు గోవింద్‌జీ. అతను పేఢాను తీసుకున్నాడు. అయితే అతను బాబా దర్శనానికి వెళ్ళినప్పుడు, దానిని తన బసలోనే మరచి వచ్చాడు. బాబా ఓపిక పట్టాడు. మధ్యాహ్నం మరల ఆ అబ్బాయి బాబా దగ్గరికి వచ్చాడు. అప్పుడు కూడా అతను పేఢాను తేవటం మరిచిపోయాడు. వట్టి చేతులతోనే మశీదుకు వచ్చాడు. "నాకేం తెచ్చావ్?" అని బాబా అడిగి, అతనికి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు. అతను చల్లగా "ఏమీ తేలేదు బాబా" అని చెప్పాడు. 'నా కోసం ఎవరూ ఏదీ నీతోపంపలేదా' అని బాబా మరల అడిగాడు. 'అబ్బే, ఎవరూ పంపలేదు బాబా' అన్నాడు అబ్బాయి. అప్పుడిక బాబా సూటిగానే అడిగేశాడు. 'బేటా, ఆ మాయి ప్రేమతో నీతో నాకు కొన్ని మిఠాయిలు పంపించింది కదా! మరిచిపోయావా?' అన్నాడు బాబా. అప్పటికి గాని ఆ అబ్బాయికి గుర్తుకు రాలేదు!

అంతే! అతను సిగ్గుతో బిక్క చచ్చిపోయాడు. బాబా పాదాలంటి, తనను క్షమించమని వేడుకున్నాడు. వెంటనే తన బసకు పరుగెత్తాడు. పరుగు పరుగున వెళ్లి, పేఢాను తీసుకుని వచ్చాడు. దానిని సాయికి సమర్పించాడు. ఆ ఫేడా తన చేతికి అందగానే, వెంటనే బాబా దానిని తన నోట్లో వేసుకున్నాడు. అలా ఆ మాయి భావాన్ని తృప్తి పరిచాడు.

సాయి ఇలాంటి వాడు సుమా! ఎవరికి తనయందు ఎలాంటి భావం ఉంటుందో, వారికి ఆ అనుభవాన్ని కలగజేస్తాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "ఆజ్ఞా అవజ్ఞా విఘ్నం-
పంచసూనాది పాతక క్షాళనం-భక్త తర్ఖడ్ కథా నిరూపణం "
అనే తొమ్మిదవ అధ్యాయం (9) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 10

## శ్రీ సాయి సమర్థుని మహిమలు

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### ప్రార్థన

సర్వలోకహితరతుడిని, బ్రహ్మస్వరూపంలో నిత్యస్థితుడిని, ప్రేమభరిత చిత్తంతో నిరంతరం స్మరించాలి. ఎవరిని స్మరించినందువల్ల జననమరణ చక్రం నుండి విముక్తుల మవుతామో, అతనే మనకు సాధనాలోకెల్లా ఉత్తమ సాధనం. ఇంద్రియాలన్నీ బలంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే, ప్రతీ క్షణాన్ని పరమార్థ సాధన కోసం వినియోగించాలి.

### బాబా శయనం

నాలుగు మూరల పొడవు, అరచేయంత వెడల్పు (సుమారుగా ఆరడగుల పొడవు, ఒకడుగు వెడల్పు) గల ఒక చెక్క బల్ల ఉండేది. బాబా బట్ట పీలికలను రెండు వైపులా కట్టి ఊయల మాదిరిగా దూలం నుండి దానిని వ్రేలాడ దీసేవాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ చెక్కబల్లపైన బాబా పడుకునే వాడు. మట్టి ప్రమిదల దీపాలు అతని తలవైపున, పాదాల వైపున వెలుగుతుండేవి. అతను ఆ బల్లపైకి ఎప్పుడు ఎక్కేవాడో, ఎప్పుడు దిగేవాడో, ఆ విషయం ఎవరికీ అర్థమయ్యేది కాదు. బాబా దానిపైన తలవంచుకుని కూర్చునే వాడు. లేదా పడుకునేవాడు. అతను పైకి ఎక్కేటప్పుడు గాని, క్రిందికి దిగేటప్పుడు గాని, ఎవరూ చూసి ఎరగరు.

అణిమ, మహిమ, లఘిమ, గరిమ మొదలైన అష్టసిద్ధులు, నవనిధులు బాబా ప్రక్కన చేతులు కట్టుకుని ఆజ్ఞకోసం ఎదురు చూస్తూ నిలుచునుంటాయి. **అయితే కేవలం సిద్ధులు - శక్తులు గల వారిని మహాత్ములనరు. రావణాది రాక్షసులకు బాబాకన్నా ఎక్కువ సిద్ధులున్నాయి. కాని వారిని మహాత్ములనం. రామునికి ఏ సిద్ధులూ లేవు. కాని మనం రామున్ని దేవుడంటాం. ఆత్మజ్ఞానులనే దైవం అనాలి.**

### బాబా వర్తనం

బాబా క్రిములను-చీమలను-పందులను-కుక్కలను-మనుషులను కూడా వారు గొప్పవారైనా-అల్పులైనా, వారు రాజులైనా-పేదలైనా, అందరినీ సమదృష్టి తోనే చూసేవాడు.

అంతరంలో బాబా నిస్సంగుడు, ఉదాసీనుడై ఉండేవాడు. బాహ్యంగా లోకసంగ్రహ ఇచ్ఛ అతని కుండేది. అంతర్గతంలో పరమ నిష్కామియై ఉండేవాడు. బాహ్యంగా భక్తులయందు రాగపాశబద్ధుడై ఉండేవాడు. (ఆసక్తి కలిగి ఉండేవాడు). అంతర్గతంగా బాబా అత్యంత నిష్కాముడు. బాహ్యంగా భక్తార్థం అతి సకాముడు. అంతరంలో నిజశాంతి ధాముడు. బాహ్యంగా ప్రకాశసంతప్తుడు (బాబాకు కోరికలు ఏమీ ఉండేవి కావు. భక్తుల క్షేమాన్ని మాత్రమే కోరుకునేవాడు. తనలో తాను బాబా పూర్ణశాంతుడై ఉండేవాడు. భక్తులను సరిఅయిన మార్గంలో పెట్టటానికి కోపాన్ని ప్రదర్శించేవాడు). అంతరంలో పరబ్రహ్మ స్థితి. బాహ్యంగా పైశాచవృత్తి ప్రదర్శన. అంతరంలో అద్వైత ప్రీతి. బాహ్యంగా విశ్వ జంఝాట నటన. (బాబా పరబ్రహ్మ స్వరూపంలో ఉంటూనే, బయటికి మాత్రం చాలా ఉద్రేకంగా కనిపించేవాడు. అద్వైతంలో రమిస్తూనే, లోకంలోని ద్వంద్వాలలో ఇరుక్కునేవాడు). బాబా కొన్నిసార్లు జనులపై అత్యంత ప్రేమ చూపేవాడు. మరికొన్నిసార్లు వారిని రాళ్లతో తరిమేవాడు. కొన్నిసార్లు తిట్లూ-శాపాలు- బూతులు కురిపించేవాడు. కొన్నిసార్లు ఆనందంతో కౌగిలించుకునేవాడు.

### ఈషణాతీతుడు బాబా

కీర్తి గురించి-విత్తం (ధనం) గురించి ఈషణ (కోరిక) ఉండేది కాదు బాబాకు. కేవలం ప్రాణ రక్షణ కోసమే భిక్షా చర్య చేసేవాడు. ఇలా బాబా సదా యోగ స్థితిలో ఉంటూ కాలం గడిపేవాడు. ఇంద్రియ విషయాల నుండి పూర్తిగా ఉపరతుడై ఉండేవాడు. బాబా యతి-సన్యాసిలా వేషధారణ చేసేవాడు. అనుక్షణం అతని



పెదవులు 'అల్లా మాలిక్' అనే నామాన్ని జపించేవి.

### బాబా నిర్వాణం

బాబా తన పార్థివ దేహాన్ని, 1840 శక సంవత్సరం - అశ్వినీ మాసం, విజయదశమి సుముహూర్తంలో వదిలివేశాడు. తన స్వస్థానానికి వెళ్లిపోయాడు. (1918, అక్టోబరు 14). అలా బాబా జీవించిన కాలం (ఆయుష్షు) 80 సంవత్సరాలు. అతని జన్మతిథిని సుమారుగా 1760 శక సంవత్సరం (1838)గా నిర్ణయించవచ్చు.

### బాబా ఉపదేశసారం

హిందూ ముస్లీంలు మైత్రీ బంధంతో ఏకమవుదురు గాక! మీ మనసుల్లో సత్సంకల్పాలు స్థిరపడనీ అప్పుడే మీరు తరిస్తారు. వాద వివాదాలు మీకు పనికిరావు. మీరంతా నిత్యం స్వహితమే కోరుకోండి.

యోగ-యాగ-తప-జ్ఞానాలు-శ్రీహరిప్రాప్తికి సాధనాలు. అయితే హరి విహీనమైన ఈ సాధనాలన్నీ వ్యర్థం. అలాంటి వారి జీవితం, భక్తి కూడా నిరర్థకం (హరి విహీనం=హృదయంలో భగవంతుడు లేని) మీ కెవరైనా అపకారం చేస్తే, మీరు మాత్రం ప్రతీకారం చేయవద్దు, పైగా అతనికి సాధ్యమైనంత వరకు ఉపకారమే చేయండి" ఇదే బాబా ఉపదేశసారం. "స్వప్నగత రాజ్యవైభవం, మేలుకోగానే మాయమవుతుంది. అలాగే ఈ మాయా సంసారం కూడా" అని చెబుతాడు బాబా. "దేహాది సుఖ దుఃఖాలు మిథ్యలని, స్వాప్నిక భ్రమలని నిజాను (ఆత్మాను) సంధానం ద్వారా త్రోసిపుచ్చి ముక్తిని సాధించాల"ని బోధిస్తాడు బాబా. **శిష్యుల (భక్తుల) బంధాన్ని (విషయాసక్తిని) చూసి, బాబా చిత్తం కరుణతో వ్యాకులమయ్యేది. ఈ భక్తులు దేహాతీతులు ఎలాఅవుతారా? అని బాబా అహర్నిశలు చింతామగ్ను డయ్యేవాడు.**

### దొంగ గురువులు

కామనలు ఏమీ లేవు బాబాలో. దీనంగా చేయి చాచి యాచించడం బాబాకు తెలియదు. జనులను చేరదీసి, వారిని శిష్యులుగా మార్చుకుని, వారి చెవుల్లో బల వంతంగా ఏవో మంత్రాలను ఊది, ధనం కోసం వారిని వంచించే గురువు లెంతో మంది ఉన్నారు. వారు శిష్యులకు 'ధర్మం' ఉపదేశిస్తారు. స్వయంగా అధర్మాన్ని ఆచరిస్తారు. వారు ఆ శిష్యులను ఎలా సంసారం నుండి తరింప చేస్తారు? వారిని జనన మరణాల నుండి విముక్తుల నెలా చేస్తారు?

### సద్గురువుల కార్యం

తన ధర్మాన్ని చాటి చెప్పుకోవాలని, తన జెండా ఎగుర వేసుకుని భక్తులను ఆకర్షించాలని లవలేశం కూడా ఆశించేవాడు కాదు సాయి. దేహాభిమానం అసలే లేని మూర్తి సాయి. శిష్యులలో దైవీసంపత్తిని పరిపక్వం చేసి, అంతఃకరణాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నిర్మలంగా చేసి, మోక్షమార్గాన్ని చూపించడం గురువుల కార్యం. గురువుల సాంగత్యం వల్ల, ద్వైతభావం తొలగి, ఐక్యత ప్రాప్తిస్తుంది.

లౌకిక విద్యలకోసం అనేకమంది గురువులున్నారు. కాని స్వరూపంలో నిన్ను స్థాపించేవాడే సద్గురువు. నిన్ను భవసాగరాన్ని దాటించేవాడే నిజంగా సమర్థుడు. అతని మహిమ అగోచరం సుమా! (స్వరూపం=ఆత్మజ్ఞానం, భవ= సంసార, సమర్థ=శక్తిశాలి, అగోచరం=అగ్రాహ్యం, మహిమ=గొప్పతనం).

### బాబా వర్తనం

బాబా సర్వప్రాణుల్లో బ్రహ్మమునే అవలోకించే వాడు. శత్రు-మిత్రులను అతను సమంగా చూసేవాడు. బాబా నిరపేక్షుడు. సమదర్శి, తన కపకారంచేసే వారిపైన కూడా అమృత వర్షం కురిపించే వాడు. ఉత్కర్షలోను అపకర్షలోను అతను సమచిత్తుడై ఉండేవాడు. అతణ్ణి వికల్పం స్పర్శించేదే కాదు. (ఉత్కర్ష=ఔన్నత్యం, అపకర్ష = నిమ్నత్వం, నిరపేక్షత=ఏమీ ఆశించకుండుట, సమదర్శి=సమానంగా చూడటం, వికల్పం= సంశయం). ఈ నశ్వర దేహంలో ఉన్న బాబాకు, దేహగేహాదుల యందు ఆసక్తి లేదు. బాహ్యంగా మాత్రం దేహిగా కనిపించే వాడు. కాని అంతరంగా విదేహియై ఉండే వాడు. అతను జీవన్ముక్తుడు. (నశ్వర= నశించే, గేహం=గృహం, దేహి= దేహాభిమాని, విదేహి=దేహాతీతుడు).

### మహిళల భక్తి

శిరిడీ జనులు ధన్యులు. వారికి సాయియే ఆరాధ్యదైవం. వారు తింటూ త్రాగుతూ పడుకొంటూ, నిరంతరం అఖండంగా సాయి చింతన చేసేవారు. వారి ప్రేమ ధన్యం, ధన్యం. వారు పొలాల్లో పనిచేస్తున్నా, వాకిట్లో ధాన్యం చెరుగుతున్నా, దంచుతున్నా, మజ్జిగ చిలుకుతున్నా, వారు ఏ పని చేస్తున్నా ఎల్ల వేళలా ప్రేమతో వారు సాయి మహిమలను పాడుకునేవారు. విశ్రాంతిగా కూర్చున్నా, భోజనం చేస్తున్నా, శయనిస్తున్నా, వారు బాబా నామాన్నే అఖండంగా స్మరించేవారు. వారు బాబాను తప్ప మరొక దైవాన్ని పూజించేవారు కాదు. బాబా యెడల ఈ మహిళల ప్రేమ ఎంత అద్భుతమైనదో! ఎంత మధురమైనదో!

### సాయిని దర్శించాలంటే

సాయి నిజతత్త్వాన్ని ఎరగటానికి, దేహాభిమానం - వికారాలు, వాసనలు- వాంఛలు అన్నీ అదృశ్యం కావాలి. భక్తి ప్రపత్తుల ద్వారానే సాయితత్త్వం తెలుస్తుంది. “నేను మీకు దాసానుదాసుడిని. మీకు ఋణపడి ఉన్నాను. మీ దర్శనం కోసం వచ్చాను” అనిఎంతో వినయంగా బాబా అనేవాడు. బాబాకు తన భక్తుల యడల చాలా ప్రేమ. “మీ కృప కారణంగానే, నేను మిమ్ములను కలిశాను. మీ విష్టం (మలం)లో నేనో క్రిమిగా అయితే నేనే సృష్టిలో ధన్యుడను” అనేవాడు బాబా. బాబా వినయం ఏమని చెప్పను! అతని నిరభిమానం ఎంత ఉన్నతమైనదో! అతని



ఔదార్యం కూడా ఇలాగే ఉంటుంది. బాబా జిహ్వకు రసస్ఫూర్తి లేదు. తాను తింటున్న ఆహార పదార్థాల రుచి అతని నాలుక ఎరుగదు. అతనికి విషయాసక్తే లేదు.

### బాబా బ్రహ్మచర్యం

బాబా బ్రహ్మచర్యం పరమకఠోరం. పరిపూర్ణం. అపూర్వం. బాబా ఎల్లప్పుడూ లంగోటి (కౌపీనం)ని నడుమకు బిగించి కట్టుకునేవాడు. అతని లింగం కేవలం మూత్ర విసర్జనకు మాత్రమే పనికి వచ్చేది. ఇంద్రియాలు తమ పనులు చేసుకునేవి. కాని అతనికి లవలేశం కూడా విషయస్ఫూర్తి-ఆసక్తి ఉండేవి కావు. బాబా కర్తగా కనిపించేవాడు. కాని నిజానికి అతనికి దేహాసక్తి ఏమీ ఉండేది కాదు. బాబా త్రిగుణాలకు అతీతంగా ఉండేవాడు.

### బాబా ముక్త స్థితి

బాబా నిస్సంగుడు. చిన్మాత్రుడు, ఆత్మారాముడై ఉండేవాడు. కామక్రోధాది వికారాలు అతని పాదాలలో విశ్రమించేవి. అతను సదా నిష్కాముడు. పూర్ణంగా అవాప్తకాముడై ఉండేవాడు. (నిస్సంగుడు=రాగద్వేషశూన్యుడు, చిన్మాత్రుడు=శుద్ధ జ్ఞాన స్వరూపుడు, ఆత్మారాముడు=తనలో తానే ఆనందించే వాడు, అవాప్తకాముడు =కామనలన్నీ నెరవేరిన వాడు). ఇదీ బాబా ముక్త స్థితి.

బాబాకు ఇహలోకంలో ప్రాప్తించవలసింది ఏమీ లేదు, అలాగే పరలోకంలో కూడా అతనికి సాధించవలసింది ఏమీలేదు.అనేక చిరుగులతో ఉన్న కఫనీని ధరించే బాబాకు, గోనె పట్టానే ఆసనంగా ఉపయోగించే బాబాకు, వృత్తి శూన్య చిత్తం గల బాబాకు, రజత సింహాస నంతో అవసరమేమిటి? (రజతం=వెండి).

### బాబా చెప్పిన సాధనలు

బాబా ఎలాంటి ఆసనాలు- ప్రాణాయామాలు-ఇంద్రియ దమన సాధనలు బోధించలేదు. అంతేకాదు, బాబా మంత్ర-తంత్ర-యంత్ర భజనలను (ఉపాసనలను) ఉపదేశించలేదు. అంతరంలో అతను పూర్ణంగా ఉదాసీనుడై ఉండేవాడు. బాబా అత్యంత దక్షత గల వ్యవహర్త. అతనికి సాటి వచ్చేవారు ఎవరూ లేరు.

### బాబాకు వందనం ఎలా చేయాలి

నేను బాబాకు సాష్టాంగ దండ ప్రణామం చేస్తున్నాను. నిరభిమానంతో, నిర్లేపంతో వందనం చేస్తున్నాను. (అహంకారరహితంగా, నిర్మలంగా) అతను ఈ సంసార వికారాలను సమూలంగా నాశనం చేయగలడు.

### బాబా ఎప్పుడనుగ్రహిస్తాడు?

ప్రాపంచిక విషయా లన్నింటినీ బాబాకు సమర్పించి, మీ చిత్తాన్ని సాయి చరణాల్లో ప్రపత్తి చేయండి. అప్పుడతను మిమ్ములననుగ్రహిస్తాడు. అతని కృప పొందటానికి ఇదొక్కటే సులభోపాయం.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## సత్సంగ మహిమ

కుసంగం ఎప్పటికీ పనికి రాదు. అది మహా దుఃఖానికి నిలయం. అది మీకు తెలియకుండానే, మిమ్ములను పతనం చేస్తుంది. మీ సర్వసుఖాలను హరిస్తుంది. ఈ సృష్టిజాతం నేత్రాలను ఆకర్షించి ప్రలోభపరుస్తుంది. మనసు సౌందర్య లౌల్యంలోచిక్కిరమిస్తుంది. అయితే ఇదే దృష్టిని లోనికి త్రిప్పితే, అది సత్సంగంలో రమిస్తుంది. సత్సంగమహిమ అపారం. అది దేహాభిమానాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తుంది. కాబట్టి సత్సంగంకన్నా మించిన ఉత్తమ సాధన మరేది లేదు.

నిత్యం సత్సంగంలో ఉండండి. లౌకికుల సాంగత్యం ఎప్పటికీ పతన కారణమే. సత్సంగం దేహాసక్తిని నాశనం చేస్తుంది. అది మిమ్ములను సంసారం నుండి ముక్తులను చేస్తుంది.మనిషి కోరినా, కోరకపోయినా, ఏది ఎలా జరగాలో, అది అలా జరుగు తుంది. దాన్నెవరూ తప్పించలేరు. ప్రారబ్ధంలో సుఖం, దుఃఖం ఎప్పుడు రావాలో అప్పుడు వస్తాయి. ఎప్పుడు పోవాలో అప్పుడు పోతాయి. సత్సంగం ఒక్కటి మాత్రమే మనిషిని ఈ సుఖదుఃఖాలకు అతీతంగా తీసుకువెళుతుంది.

జ్ఞాన ప్రకాశంతో సంసారం మిథ్య అని ఎరిగిన, బ్రహ్మానందంలో అఖండంగా లీనమైన, పూర్ణవికసిత పుష్పం లాంటి మనసుగల అతనికి (బాబాకు) నేను సాష్టాంగ నమస్కారం చేస్తున్నాను. జ్ఞానాంజనంతో బ్రహ్మజ్ఞానాన్ని ప్రసాదించే మహాత్ముడైన సాయికి నేను సాష్టాంగ వందనం చేస్తాను.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, “శ్రీ సాయినాథ మహిమలు”
అనే పదవ అధ్యాయం (10) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥
॥హరిఃఓమ్ తత్సత్॥



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 11

## శ్రీసాయి మహిమ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

బాబా హిందువులను, ముస్లింలను కూడా సమానంగా చూసేవాడు. ప్రేమతో బాబాను స్మరించుకుందాం. అతను పూర్ణవిరక్తులలో విరక్తుడు. అతను అనేకానేక మంది భక్తులకు ఆశ్రయం. విశ్రాంతి స్థానం.

### గురుపూజ - ఆంతరిక వికాసం

అందరికన్నా గురుమహారాజ్ మిన్న. ఏకాగ్రచిత్తంతో గురువును పూజించుకుందాం. గురుభక్తులు, శ్రద్ధాభక్తులతో అతన్ని ఆశ్రయించి, పరమాత్మ అనుభూతిని పొందగలరు. ఇదీ గురుపూజలోని విశిష్టత!భక్తి ప్రేమలు కలగనంత వరకూ, ఆంతరిక చిత్తం వికసించదు. అప్పుడే సాకార తత్త్వాన్ని సులభంగా అర్థం చేసుకోగలం. నిరాకార తత్త్వాన్ని అర్థం చేసుకోవటం చాలా కష్టం. సగుణ సాకార మూర్తి భక్తి పరిపక్వమైతే, నిర్గుణతత్త్వం అవగత మవుతుంది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## బాబా శిక్షణ

నిర్గుణతత్త్వాన్ని, భక్తులు చక్కగా తెలుసుకోవటానికి, బాబా అనేక ఉపాయాలను అనుసరించేవాడు. అధికారాన్నిబట్టి (అర్హతనుబట్టి) కొందరిని తనకు చాలా దూరంగా ఉంచేవాడు. కొందరికి చాలాసేపటిదాకా తన దర్శనాన్ని ఇచ్చేవాడే కాదు. ఒకరిని ఇతర ప్రాంతాలకు పంపించేవాడు. ఒకరిని శిరిడీలోనే ఏకాంతంలో ఉంచేవాడు. ఒకరిని వాడాలోనే ఉండమని, సద్గ్రంథపారాయణం చేయమని ఆదేశించేవాడు. ఇలా కొన్ని సంవత్సరాలు తీవ్ర సాధన చేస్తే, భక్తులకు నిర్గుణ ధ్యానం కుదురుతుంది. అప్పుడు సాధకుడు కూర్చున్నా, నిద్రిస్తున్నా, భోజనం చేస్తున్నా, ఎల్లప్పుడూ, మానసికంగా బాబా సన్నిధిలోనే ఉంటాడు.

## బాబా అసలు ఎవరూ?

శ్రీసాయి సదా నిత్యుడు, శుద్ధుడు, బుద్ధుడు, నిరంజనుడై ఉన్నాడు. శ్రీసాయి అమరుడు. మహాత్ములు ఈ జగత్తులోకి వస్తారు–వెళతారు. కాని వారి ఆచరణ మూలంగా ఈ జగత్తు పావనమై పోతుంది. మహాత్ములు అత్యంత క్షమాశీలురు, మృదుభాషణలు, సౌమ్యులు, సహిష్ణులు, సదా సంతుష్టులై ఉంటారు. వారికి దేహం ఉన్నా, దేహాతీతులై–నిర్గుణులై–నిర్వికారులై నిస్సంగులై ఉంటారు. వారు ప్రాపంచికుల మాదిరిగా జీవిస్తున్నా, నిజాంతర్గతంలో నిత్యముక్తులై ఉంటారు.

## బాబాతో భక్తులు

భక్తుల భావం ప్రకారం బాబా ఉంటాడు, వారిచ్చిన ఆసనం స్వీకరిస్తాడు. చాలాకాలం వరకూ బాబాకు ఒక పాత గోనెపట్టా ఆసనంగా ఉండేది. దానిపైన భక్తులు ప్రేమతో ఒక మెత్తని గద్దె వేసేవారు. బాబా దానిపైన కూర్చునేవాడు. అతని వీపు వెనక, గోడకు ఆనుకోవటానికి, భక్తులు ఒక మెత్తని దిండును అమర్చేవారు. భక్తుల కోరికను బాబా మన్నించేవాడు. ఆ దిండుకు ఆనుకుని కూర్చునేవాడు. అతను అన్ని రకాల భక్తిభావాలను స్వీకరించే వాడు. కొందరు బాబాకు ఆరతి ఇచ్చేవారు. కొందరు చామరం వీచేవారు. కొందరు సన్నాయి–డోలు మొదలైన మంగళ వాయిద్యాలు వాయించేవారు. కొందరు పూజలు చేసేవారు. కొందరు బాబా హస్తపాదప్రక్షాళనా సేవ చేసేవారు. కొందరు అత్తరు– చందనం పూసేవారు. కొందరు పదమూడు ద్రవ్యాలతో కూడిన తాంబూలం సమర్పించేవారు. కొందరతనికి మహానైవేద్యం నివేదించేవారు. కొందరు శివలింగానికి మాదిరిగా బాబా నుదుటిన రెండు వ్రేళ్ళతో గంధంతో అడ్డనామాలు పెట్టేవారు. కొందరతనికి కస్తూరి మిశ్రిత సుగంధ చందనాన్ని పూసేవారు.

## బాబాకు గంధం బొట్టు కథ

ఒకసారి తాత్యాసాహెబ్ నూల్కర్ స్నేహితుడైన డాక్టర్ పండిత్ అనే వ్యక్తి సాయిబాబా దర్శనం కోసం శిరిడీ వచ్చాడు. ఈ పండిత్ అమాయకుడు, కల్లా



కపటంలేనివాడు, నిర్మలుడు, సరళుడు. అతను భక్తి పూర్వకంగా బాబా నుదుటిన త్రిపుండ్ర రేఖలు దిద్దాడు. అతని ధైర్యం చూసి దాదా భయభీతుడయ్యాడు. బాబాకు వెర్రి కోపం వస్తుందేమో ననుకున్నాడు. ఎంత అపచారం, ఎంత తొందరపాటు–అని భయపడ్డాడు.

బాబా కించిత్తు మాట అనలేదు. పైగా ఎంతో ప్రసన్నంగా కనిపించాడు. పండిత్‌పై అతనికెలాంటి కోపం కలగలేదు. కాని దాదా మనసులో అశాంతి చెలరేగింది. ఆ సాయంకాలం ఆ విషయమై బాబాను అడిగాడు. "మేము నీ నొసట చందన తిలకం పెట్టాలనుకుంటే, నువ్వసలు ఒప్పుకోవుకదా! నీ నుదుటిని అసలు ముట్టుకోనివ్వవు కదా! మరి ఉదయం అలా ఎందుకు జరిగింది బాబా?" అనడిగాడు. "మేం పెట్టే తిలకం నీ కిష్టం కాదా, పండిత్ పెట్టిన త్రిపుండ్రం నీ కిష్టమేనా? ఇలాంటి పక్షపాత వైఖరి నీకెందుకూ? ఇది మాకేం అర్థం కావటం లేదు" అన్నాడు. అది విని సాయి ప్రసన్నంగా మందహాసం చేశాడు. దాదాకు విషయం వివరించాడు. "దాదా, అతని గురువు బ్రాహ్మణుడు. నేను ముసల్మాను జాతి వాడిని. కాని నన్నతను తన గురువుగా భావించి, గురుపూజ చేశాడు. నేను పరమ పవిత్ర బ్రాహ్మణుడను. ఇతను అపవిత్రుడైన యవనుడు. నేనతన్ని ఎందుకు పూజించాలి? అన్న సంకుచిత భావన అతనికి లేదు. "ఇలా అతను నన్ను తన వశం చేసుకున్నాడు. నాకు మరో మార్గం లేకుండాపోయింది. అభ్యంతరం చెప్పవలసిన అవసరం కనిపించలేదు. అని చెప్పాడు బాబా. ఇంటికి వచ్చి, పండిత్‌తో మాట్లాడిన తర్వాత అతని సంశయమంతా పటాపంచలయింది.

## భక్తికి తగిన అనుభూతి

ధోపేశ్వర్‌లో రఘునాథ సిద్ధుడుండేవాడు. అతను 'కాకాపురాణిక్'గా సుప్రసిద్ధుడు. అతని శిష్యుడే ఈ పండిత్. అతను కాకాను బాబాలో భావించాడు, దర్శించాడు. బాబాను తన కాకా గురువుగా పూజించాడు. ఎవరి భావన ఎలా ఉంటుందో, వారి కలాంటి భక్తి కుదురుతుంది. ఆ భక్తికి అనుగుణంగా భగవంతుని కృప లభిస్తుంది. ఇదీ భక్తి ప్రభావం!

## బాబా విచిత్ర వర్తనం

బాబా తన కిష్టమైతే అన్ని రకాల పూజలను గ్రహించేవాడు. లేదా పూజాపళ్లెరాలను విసరివేసేవాడు. అతనప్పుడు ఉగ్రనృసింహుడే అయ్యేవాడు. అందరూ చెల్లాచెదురుగా పారిపోయేవారు. ఒక్కొక్కసారి బాబా అకస్మాత్తుగా వెర్రి కోపంతో మండిపడేవాడు. భక్తులపై నిప్పులు చెరిగేవాడు. ఒక్కోమారు అతను మైనం కన్నా మెత్తగా– శాంత స్వరూపునిగా–క్షమామూర్తిగా కనిపించేవాడు. అతని హృదయాంతరాళంలో మాత్రం పిల్లలయందు తల్లికి మాదిరిగా, కరుణార్ద్రతే ఉండేది. తన కోపం తగ్గి, అతను మామూలు మనిషి అయిన తర్వాత, బాబా పేరు, పేరున

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భక్తుల నందరినీ పిలిచేవాడు. "నేను నా భక్తుల ఆధీనంలో ఉంటాను. నేను ఎల్లప్పుడు వారి ప్రక్కనే నిలబడి ఉంటాను. **నా కెప్పుడు 'ప్రేమ' ఆకలి ఉంటుంది. నాకు ఎప్పుడూ భక్తుల ప్రేమ కావాలి.** నేను వారి పిలుపు కోసం ఎదురుతెన్నులు చూస్తుంటాను" అనేవాడు బాబా.

## హాజీ అహంకారం కథ

సిద్ధిక్ ఫాల్కే అనే ముస్లీం ఒకతను మధ్యనే మక్కా-మదీనా యాత్ర (హజ్) చేసి ఉన్నాడు. అతను శిరిడీ వచ్చాడు. తొమ్మిది నెలల వరకు బాబా ఆ వృద్ధ హాజీ యందు అనుగ్రహం చూపలేదు. అతనికి దర్శనం ఇవ్వటానికి ఇష్టపడలేదు. అతను ఎన్నోసార్లు బాబాను దర్శించ ప్రయత్నించాడు. కానీ అన్నీ వ్యర్థమైపోయాయి. ఫాల్కే అంతర్గతంగా కృంగిపోయాడు. "నన్ను మశీదులోకి వెళ్లనివ్వ కుండా ఏ కర్మలు నన్నడ్డుకుంటున్నాయో, నే నెలాంటి పాప కర్మలు చేశానో" అని అతను మనోవేదనకు లోనయ్యాడు. "ఇలా నిరాశచెందకు -మాధవరావు సహాయం తీసుకో, నీ మనోరథం నెరవేరుతుంది". అని అతనికి సలహా చెప్పారు ఒకరెవరో. బాబాను కలవాలన్నా, ఎలాంటి విఘ్నాలు లేకుండా బాబాతో మాట్లాడా లన్నా, మాధవరావు సహాయం తీసుకుంటే సులువుగా పని జరిగిపోతుంది. మాధవ రావు బాబాకు ముందుగా సౌమ్యంగా, సమయోచితంగా భక్తుల విషయం చెప్పేవాడు. ఆ తర్వాత సమర్థసాయి ఆ భక్తులతో మాట్లాడేందుకు అంగీకరించేవాడు.

ఆ వృద్ధ హాజీ మాధవరావును పట్టుకున్నాడు. అతను ధైర్యాన్ని కూడగట్టుకుని, బాబాతో చాలా నిదానంగా హాజీ విషయం ప్రస్తావించాడు. అది విని బాబా, "శ్యామా, అతనిపై అల్లా అనుగ్రహం లేకపోతే, నేనేం చేయగలను? సరే, బార్వి బావి వెనక వైపు ఒక ఇరుకైన కాలిబాట ఉంది. ఆ దారిన అతను రావటానికి సిద్ధమేనా-అని అతన్ని స్పష్టంగా అడిగి తెలుసుకో" అని చెప్పాడు.

దానికి హాజీ "ఎంత కష్టమైన దారి అయినా సరే, నేను తిన్నగా వస్తాను." అన్నాడు. శ్యామా ఆ విషయం చెప్పగా, "మరి నా కతను నలభైవేల రూపాయలను, నాలుగు వాయిదాలలో ఇవ్వగలడేమో కనుక్కో" అన్నాడు బాబా. మాధవరావు బాబామాటలు హాజీకి చెప్పాడు. "ఇంత మాత్రమేనా?! అతను కోరితే నలభై లక్షలైనా ఇస్తాను. వేలు ఒక లెక్కా?!" అని సమాధాన మిచ్చాడు హాజి. అది విని బాబా, "మేమివ్వాళ మశీదులో మేకను హలాల్ చేయాలను కుంటున్నాము. దాని మాంసంలో అతనికి ఏమి కావాలో అడుగు. అతనికి మాంసంతో కూడిన ఎముకలు కావాలో, దాని వృషణాలు కావాలో, మరేం కావాలో ఆ ముసలివాడ్ని అడిగి నిశ్చయంగా తెలుసుకునిరా" అని చెప్పాడు. మాధవరావు హాజీకి బాబా మాటలన్నీ వివరించాడు. హాజీ, "నాకవేం అక్కర్లేదు" అన్నాడు స్పష్టంగా. "అతనికి ఇష్టమైనదేదైనా ఇమ్మని చెప్పు. కాని నాకు ఒకే ఒక కోరిక ఉంది. బాబా కొళంబాలోని ప్రసాదంలో నాకు ఒక ముద్ద దొరికినా చాలు, నేను ధన్యుడనై పోతాను" అని చెప్పాడు హాజి.



మాధవరావు తిరిగి వచ్చి, హాజీ చెప్పిన సమాధానం బాబాకు వివరించాడు. ఆ సమాధానం వింటున్న బాబా వెంటనే కోపంతో ఉగ్రరూపం దాల్చాడు. కొళంబాను, నీళ్లకుండను బాబా స్వయంగా తన చేతులతో ఎత్తి బయటికి విసరి పారవేశాడు. కోపంతో తన చేతిని కరచుకుంటూ, కేకలు వేస్తూ హాజీ వద్దకు వచ్చాడు. తన కఫనీని రెండు చేతులతో పైకెత్తి పట్టుకుని, హాజీ ముందు నిలబడి, "నిన్ను నువ్వు ఏమను కుంటున్నావు? నా ముందా నీ కుప్పిగంతులూ?" అన్నాడు బాబా. "వృద్ధ హాజీనని గర్విస్తున్నావా ఏమి? ఇలాగేనా నువ్వు ఖురాన్ను చదివేది? ఇదేనా నువ్వు నేర్చుకున్నదీ? మక్కా మదీనా హజ్ (యాత్ర) చేసి వచ్చానని అహంకరిస్తున్నావా? జాగ్రత్త, నన్ను నువ్వు తెలుసుకోలేకున్నావు". అని కోపగించాడు బాబా. ఇలా అనరాని మాటలతో బాబా హాజీని బాగా తిట్టి తిరిగి వచ్చాడు. హాజీ గాభరాపడిపోయి, నోటమాట లేకుండా చూస్తుండి పోయాడు. మశీదు లోనికి వెళుతూ, వాకిట్లో తోటమాలి భార్య మామిడిపండ్లు అమ్మటం బాబా చూశాడు. ఆమె వద్దనున్న మామిడి పండ్ల నన్నింటినీ కొనేసి, అతను వాటిని వెంటనే హాజీకి పంపించాడు.

అంతే కాదు, బాబా మరల తక్షణమే వెనక్కి తిరిగి, మరల హాజీ వద్దకు వచ్చాడు. జేబు నుండి రూపాయలు తీశాడు. వాటిలో 55 రూపాయలు లెక్కించి, వాటిని హాజీ చేతిలో పెట్టాడు. ఆ తర్వాత, వారి మధ్య ప్రేమ పెరిగింది. బాబా హాజీని భోజనానికి ఆహ్వానించాడు. వారిద్దరూ గతాన్నంతా మరచిపోయి చక్కగా కలిసి పోయారు. హాజీ మహదానందంగా ఉండసాగాడు. హాజీ, అప్పటి నుండీ బాబా వద్దకు తరచుగా రాసాగాడు. యథేచ్ఛగా బాబా ప్రేమానురాగాలను ఆనందించసాగాడు. బాబా అప్పుడప్పుడు అతనికి రూపాయలను కూడా బహూకరించేవాడు! ఇదీ సిద్ధిక్ ఫాల్కే అనే హాజీ కథ.

## బాబా మబ్బులను శాసించుట

ఒకసారి నేను సాయి సమర్థుడు మేఘాలను శాసించటం చూసి ఆశ్చర్య చకితుడ నయ్యాను. బాబా ఇంద్రుడిని ప్రార్థించటం చూశాను. ఆ సమయం అత్యంత భయంకరమైనది. ఆకాశమంతా కారుమబ్బులుకమ్మి చీకట్లు వ్యాపించాయి. పశుపక్షులన్నీ భయంతో వణుకుతున్నాయి. ఝంఝా మారుతం (గాలివాన) వీచ సాగింది. అది సాయంకాలం, సూర్యుడు అస్తమించాడు. అకస్మాత్తుగా సుడిగాలులు చుట్టుకున్నాయి. వేగంగా గాలులు వీచి దుమ్మంతా రేపాయి. వాతావరణమంతా అల్లకల్లోలమైంది. మేఘాలు ఉరుముతూ గర్జించాయి. విద్యుల్లతలు (మెరుపులు) జిగేల్మంటూ మెరిసాయి. గాలులు ప్రబలంగా భయంకరంగా వీచాయి. మంచుగడ్డలతో పెద్ద వర్షం మొదలైంది. మూసల ధారగా (ఆగకుండా) కుంభ వర్షం కురవసాగింది. టపటప చప్పుళ్లతో మంచు గడ్డలు పడుతున్నాయి. గ్రామస్థులు భయపడి పోయారు. పశుపక్షులు భీతిల్లి పోయాయి. అరవసాగాయి. వాతావరణ మంతా కేకలతో అరుపులతో నిండి పోయింది. బీదాబిక్కి అంతా తల దాచుకోవటానికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మశీదు చూరు క్రిందికి వచ్చారు. పశుపక్షులు కూడా మశీదు లోనికి వచ్చాయి. మశీదు క్రిక్కిరిసిగా నిండి పోయింది. నాలుగు వైపులా ఎక్కడ చూసినా నీరే నీరు నిండిపోయింది. కళ్లాల్లో వేసిన పంటంతా తడిసి కొట్టుకుని పోయింది. గడ్డిమేటలు కూడా వాననీటి పాలయ్యాయి. ప్రజలు తల్లడిల్లి పోయారు. గ్రామం మొత్తం భయాందోళనలకు లోనయింది. వారంతా వచ్చి, మశీదు వాకిట్లో గుమిగూడారు. కొందరు మశీదు కప్పు క్రిందికి వచ్చి చేరారు. వారంతా బాబాతో మొరపెట్టుకున్నారు.

ఈ సంకట సమయంలో శిరిడీలోని ఏ దేవతా గ్రామస్థులను ఆదుకోలేదు. వారిని ఇలాంటి ఆపదల్లో వెంటనే, చక్కగా రక్షించేది సాయి ఒక్కడే! బాబాకు కోళ్లు-మేకల బలులు అవసరం లేదు, రూపాయల కానుకలు అక్కరలేదు. అతనికి స్వచ్ఛమైన భక్తి ఒక్కటి చాలు. అన్ని కష్టాలను తొలగిస్తాడు. గ్రామస్థుల కష్టం చూసి మహారాజ్ (బాబా) హృదయం కరిగిపోయింది. తన ఆసనం నుండి లేచి మశీదు చివరికి వచ్చి, ఒక స్తంభాన్ని ఆనుకుని నిలిచాడు. ఆకాశమంతా మబ్బులు ఉరుములతో దద్దరిల్లి పోతున్నది. మెరుపుల కాంతులతో కండ్లు మిరుమిట్లు గొలుపుతున్నాయి. వీటన్నింటి మధ్య సాయి మహారాజ్ ఎలుగెత్తిన కంఠంతో గట్టిగా అరిచాడు. దేవతలకు తమ భక్తులంటే ప్రేమ. సాధుసన్యాసులు (మహాత్ములు) అంటే వారికి మరెంతో ప్రేమ. వారిని తమ ప్రాణం కన్నా మిన్నగా ప్రేమిస్తారు. వారి మాటలను నెరవేరుస్తారు. బాబా గట్టిగా కేకలు వేశాడు. ఆ కేకలు ఆకాశంలో ప్రతిధ్వనించాయి. మశీదు కంపించి పోయింది. భక్తులంతా గాభరాపడ్డారు. భూమిని కంపింపచేసే బాబా స్వరంతో స్వరంతో మశీదు- ఆలయాలు మారుమ్రోగాయి. చూస్తుండగానే మబ్బులు-ఉరుములు-మెరుపులు తగ్గాయి. వర్షం కూడా తగ్గిపోయింది. బాబ కేకల ధ్వనికి-మశీదు ప్రాంగణ మంతా ధ్వనించింది. భక్తుల సమూహం కలవరపడింది. దూరదూరంగా ఉంటూ చూడసాగింది.

బాబా శక్తి సామర్థ్యాలను తర్కించలేము. మన అంచనాలకు అవి అందవు. వర్షం క్రమంగా తగ్గింది. మేఘాలు చెదిరిపోయాయి. గాలి మందగించింది. పొగమంచు వల్ల ఏర్పడిన చీకటి తొలగిపోయింది. నెమ్మది నెమ్మదిగా వర్షం ఆగిపోయింది. తుఫాను గాలి శాంతించింది. నిర్మల ఆకాశంలో నక్షత్రాలు దర్శనమయ్యాయి. కటిక చీకటి మసకబారింది. కాసేపట్లోనే మొత్తం వర్షం అదృశ్యమైంది. గాలి కూడా మామూలుగా వీచసాగింది. ఆకాశంలో చందమామ దివ్యంగా వెలగసాగాడు. జనులందరూ ఆనందించారు. ఇంద్రుడు కరుణతో అనుగ్రహించాడు. మహాత్ముల (బాబా) మాట నిలబెట్టాడు. మబ్బులన్నీ దశదిశల్లో చెల్లాచెదరై కానరాకుండా పోయాయి. సుడిగాలులు ప్రశాంతమయ్యాయి. వర్షం పూర్తిగా వెలిసింది. గాలి మృదువుగా వీచింది. ఉరుముల చప్పుళ్లు ఉపశమించాయి. పశువులకు-పక్షులకు మరల ధైర్యం వచ్చింది. వాటి భయం పోయింది. మశీదు చూరుల క్రింద తలదాచుకున్న పశువులు-పక్షులు బయటికి వచ్చాయి. నిర్భయంగా మరల స్వేచ్ఛగా తిరుగసాగాయి. పక్షులు ఆకాశంలోకి ఎగిరిపోయాయి.



తమనా విపత్తునుండి కాపాడిన బాబాకు భయంకరమైన ఆ సంకటంనుండి బయటపడి ప్రజలు భయ విముక్తు లయ్యారు. గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుకుని తమ తమ ఇండ్లకు క్షేమంగా చేరుకున్నారు. ఇదీ సాయి స్వభావం! అతను కరుణామూర్తి. తన భక్తులయెడల అతనికి అమిత ప్రేమ. తల్లికి పిల్లలపైన ఎంత ప్రేమ ఉంటుందో, బాబాకు భక్తులపైన అలాంటి ప్రేమ ఉండేది. ఇలాగే బాబాకు అగ్నిపైన కూడా ఆధిపత్యం ఉండేది.

## బాబా అగ్నిని శాసించుట

ఒకరోజు, మధ్యాహ్నవేళలో ధునిలో మంటలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ప్రజ్వలించాయి.కప్పులోని చెక్కదూలాలను తాకాయి. హోలీ మంటల్లో కర్రల మాదిరిగా క్షణాల్లో మశీదు బూడిదగా కాబోతున్న విషయం తెలిసి కూడా బాబా ఏ మాత్రం ఆందోళన చెందలేదు. "మనం నీరు తెచ్చి పోద్దాం" అన్నారొకరు. "ఎవరు పోస్తారు? ఎవరు ఆ మంటల దగ్గరికి వెళతారు? దగ్గరికి వెళ్లితే, సటాకాతో బాబా తలమీద మోదుతాడు" అని సమాధాన మిచ్చాడు మరొకడు. ఆ స్థితిలో బాబా లేచి తన సటాకాను తీసుకున్నాడు.ఆ అగ్నిజ్వాలలను దానితో కొట్టటం ప్రారంభిం చాడు. "వెళ్లు, వెనక్కి పో" అంటూ దెబ్బ దెబ్బకు అగ్నిని హెచ్చరించ సాగాడు. చేతికి బారెడు దూరంలో ఉన్న స్తంభం పైన తన సటాకాతో కొడుతూ, బాబా జ్వాల లను చూస్తూ, "శాంతించు, శాంతించు" అని ఆదేశించాడు. ఒక్కొక్క దెబ్బకు అగ్ని జ్వాలలు తగ్గుతూ వచ్చాయి. క్రమంగా ధుని శాంతించింది. అందరి భయం పూర్తిగా తీరింది.

## పారాయణం ఎలా చేయాలి?

శ్రద్ధా భక్తులతో, స్వస్థచిత్తులై, అంతఃకరణాన్ని శుద్ధి చేసి, నియమ నిష్ఠలతో సాయి చరిత్రను పారాయణం చేయాలి. అప్పుడు మనకు సనాతన బ్రహ్మస్థితి లభిస్తుంది. పొందరానటువంటి ఆ పరమాత్మ పదాన్ని పొందండి. పూర్ణంగా నిష్కాములు అవండి. దుర్లభమైన ముక్తిని పొందండి. అఖండ ఆనందాన్ని అనుభవించండి. పరమార్థ సుఖాన్ని- ఆత్మజ్ఞానాన్ని పొందాలనుకునే భక్తులు, శ్రద్ధగా పారాయణం చేయాలి. వారి చిత్తం శుద్ధమవుతుంది. ఈ కథలను శ్రవణం- మననం -నిధి ధ్యాసనం చేస్తే, వారికి పరమార్థ ప్రవృత్తి ఏర్పడుతుంది. హేమాడ్‌పంత్ సాయికి సంపూర్ణ శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "శ్రీ సాయి మహిమ"
అనే పదకొండవ అధ్యాయం (11) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష నాడీ వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 12

## గురు ఘోలప - శ్రీరామదర్శనం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### ప్రార్థన

జయ జయ సద్గురు సాయినాథా! నీ చరణాల్లో నా శిరసు వంచి నమస్కరిస్తున్నాను. నిర్వికారా, అఖండైక స్వరూపా, శరణాగత కృపాకరా! సచ్చిదానందా, ఆనందకందా! నీ కథలు సుఖాన్ని కలిగిస్తాయి. నీవు అద్వైత బోధతో, ద్వైతాన్ని ఛేదించి, మందబుద్ధులను సైతం తరింప చేస్తావు.

### మహాత్ములు

మహాత్ములకు సాధువులు - అసాధువులు ఇరువురూ సమానమే. వారికి గొప్పవారు-అల్పులు అన్న తేడా తెలియదు.అసాధువులను కూడా వారు సన్మార్గంలో పెడతారు. దీనార్థులను-దుఃఖితులను చూసి వారి హృదయం ప్రేమ-కరుణలతో తల్లడిల్లుతుంది. భవసాగరాన్ని దాటించడానికి వారు అగస్త్య ఋషి లాంటివారు. అజ్ఞానాంధకారాన్ని విచ్ఛిన్నం చేయటానికి వారు భాస్కరునిలాంటివారు. పరమాత్మ వారిలో నివసిస్తాడు. నిజానికి వారూ, పరమాత్మ వేరు వేరు కాదు. వారు పరమాత్మ స్వరూపమే!



### మన సాయి

మన సాయి ఇలాంటి మహాత్ముడు! భక్తులను తరింప చేయటానికి అవతరించాడు. అతను మూర్తీభవించిన జ్ఞానరాజు; కైవల్య తేజోరాశి! అతనికి జీవమాత్రు లందరియందు అత్యంత ప్రేమ ఉంది. ఇతరత్రా అతను అత్యంత అనాసక్తుడు, విరక్తుడు. అతనికి సర్వశక్తులున్నా, వాటి యందతనికి అనురక్తిలేదు. అతనికి ఎవరితోనూ ఎలాంటి వైరంలేదు. అందరియందతనికి సమత్వ భావమే ఉంది. అతనికి శత్రు-మిత్ర భావంలేదు. రాజును, పేదను అతను సమదృష్టితోనే చూస్తాడు.

### బాబాలో స్వగురు దర్శనం కథ

సరే. ఒక విచిత్ర సంఘటన గూర్చి చెప్పుకుందాం. కర్మఠుడు (పూజాది కర్మలయందే మునిగి ఉండేవాడు) అయిన ఒక బ్రాహ్మణునికి, అతని పుణ్యంకొద్దీ, అలభ్యమైన బాబాదర్శనం లభించింది. గురు మాహాత్మ్యాన్ని-గురుభక్తుల ప్రేమను తెలిపే-అత్యంత రసభరితమైన ఈ కథను శ్రవణం చేద్దాం.

నాసిక్ క్షేత్రంలో ఒక అగ్నిహోత్రి ఉండేవాడు. అతని పేరు ములే, అతను కర్మఠుడు, నిష్ఠాపరుడు. పూర్వ పుణ్యంకొద్దీ అతను ఒకసారి శిరిడీ వచ్చాడు. 'నేను-నేను' అన్న వారి అభిమానం-అహంభావం సాయి ముందు కరిగిపోయింది. మన సమయం వస్తేగాని, బాబా మనలను స్మరించడు.చాలామంది సాయి సమర్థుని దర్శనం చేసుకోవాలని ఆశించారు. కాని సాయి నిర్యాణం చెందేవరకుకూడా అతన్ని దర్శించుకోలేక పోయారు. ఇలాంటివారి దర్శన పిపాస, ఈ బాబా కథలను శ్రద్ధాభక్తితో శ్రవణం చేస్తే కొంతవరకు తీరుతుంది. తమ ఇచ్ఛతో ఎవరూ శిరిడీకి వెళ్లలేక పోయేవారు. అలాగే తమ ఇచ్ఛ ప్రకారం ఎవరూ అక్కడ ఉండలేక పోయే వారు. బాబా అనుజ్ఞ ఉంటేనే అక్కడ కొంతకాలం ఉండేవారు. బాబా వెళ్లమన్నప్పుడు, వచ్చినట్లు వెళ్లవలసి వచ్చేది.

### బాబా సంకల్పం - కాకా కథ

ఒకసారి కాకామహాజని ముంబాయినుండి శిరిడీ వెళ్లాడు. ఒక వారం రోజులు అక్కడ గడిపి, తిరిగి వెళ్లిపోదామనుకున్నాడు. అది కృష్ణజన్మాష్టమి సమయం. ఉత్సవం చేసుకుంటున్నారు. ఆ ఉత్సవాన్ని చూసి ఆనందించాలను కున్నాడు. బాబా దర్శనానికి అతను వెళ్లగానే, వెంటనే బాబా, "ఇంటికి తిరిగి ఎప్పుడు వెళుతున్నావ్?" అని అడిగాడు కాకాను. కాక అది విని తెల్లబోయాడు. అతను శిరిడీలో వారం రోజులు ఉండాలనుకున్నాడు మరి! "బాబా ఎప్పుడు ఆజ్ఞ ఇస్తాడో, అప్పుడే నేను తిరిగి వెళతాను" అని చెప్పాడు కాకా. "అయితే, రేపు ఉదయమే వెళ్లిపో" అన్నాడు బాబా. బాబా ఆజ్ఞను ఆదరించాడు. అతను అదే రోజు తిరిగి ప్రయాణమయ్యాడు. అతను తన గ్రామానికి వెళ్లి, ఆ తర్వాత తాను పనిచేసే కార్యాలయానికి వెళ్లాడు. అప్పుడతను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





తన యజమాని తన రాక కోసం ఎదురు చూస్తుండటం గమనించాడు. అతని మునీం[1] అకస్మాత్తుగా జబ్బు పడ్డాడు. యజమానికి కాకా అవసరం ఏర్పడింది. కాకాను వెంటనే తిరిగి రమ్మని అతను శిరిడీకి ఉత్తరం కూడా పంపించాడు.

### వకీలు కథ

ఇప్పుడు మరొక చిన్న కథను వినండి. నాసిక్‌లో ప్రఖ్యాతి చెందిన ఒక వకీలున్నాడు[2]. అతని పేరు బాపూసాహెబ్ ధూమల్. అతను బాబాకు మంచి భక్తుడు. ఆ రోజు కేవలం బాబాను దర్శించటానికే శిరిడీ వచ్చాడు. అతను త్వర త్వరగా బాబా దర్శనం చేసుకుని, బాబాకు నమస్కరించి, బాబా నుండి ఊది, ఆశీస్సులు గ్రహించి వెంటనే తిరిగి వెళ్లిపోదామనుకున్నాడు. తిరుగు ప్రయాణంలో ధూమల్ 'నిఫాడ్'లో ఆగవలసి ఉంది. అక్కడతను ఒక ముకద్దమను[3] వినవలసి ఉంది. అక్కడతను ఉండటం అత్యవసరం. ఇదీ అతని ప్రణాళిక. అతను తిరిగి వెళ్లటానికి బాబా అనుమతిని అడిగాడు. కాని బాబా అనుజ్ఞ ఇవ్వలేదు. బాబా అతన్ని వారం రోజులు ఆపాడు. కేసు వినటం వాయిదా పడింది. జడ్జ్‌ను ఉదరశూల బాధించింది. కాబట్టి సహజంగానే కేసు వాయిదా పడింది. ధూమల్ సమయం, సార్థకంగా గడిచింది. ఇలా సాయి లీలలు విచిత్రంగా ఉంటాయి.

MOHANPUBLICATIONS.COM

### ఒక భక్తురాలి కథ

నిమోణ్ గ్రామంలో నానాసాహెబ్ నిమోన్కార్ అనే ఒక వతన్ దారుడు[4] ఉండేవాడు. అతను మాధవరావుకు పెదనాన్న. వయోవృద్ధుడు. అతని ధర్మపత్ని నిష్ఠ గలది. భక్తురాలు. వారికి సాయి ఇష్టదేవత. వారు శిరిడీలో ఉంటున్నారు. సాయి చరణాల్లో వారికి పూర్ణ విశ్వాసం ఉంది. వారు బ్రహ్మముహూర్తంలో లేస్తారు. ప్రాతః స్నానం చేస్తారు. తమ పూజలు చేసుకుంటారు. తర్వాత కాకడ ఆరతి[5] ఇవ్వటానికి చావడికి వస్తారు. అతను బాబాను లెండికి తీసుకువెళతాడు. మరల వెనక్కి మశీదుకు తీసుకువస్తాడు. ప్రేమ పూర్ణ మనసుతో అతను బాబాకు కావలసిన సేవలన్నింటిని చేస్తాడు. అతని ధర్మపత్ని కూడా, తనకు చేతనైనంతగా అతిప్రేమతో బాబాకు సేవలు చేస్తుంది. దినమంతా అక్కడే ఉంటుంది. వారు తమ ఇంటిని కేవలం స్నాన పానాలకు, స్వయంపాకానికి, మాత్రమే వినియోగించు కుంటారు. లేదా రాత్రిళ్ళు పడుకోవటానికి వాడుకొంటారు. ప్రేమగల ఆ దంపతులు తమ మిగతా కాలాన్నంతా, అంటే ఉదయం-మధ్యాహ్నం -సాయంకాలం-సంధ్యా సమయమంతా బాబా వద్దే గడుపుతారు.

నానా భార్య బేలాపురికి వెళ్లవలసి వచ్చింది. వారి కుమారుడు స్వల్పంగా జబ్బు పడ్డాడక్కడ. తన భర్తతో విచారణ చేసి, ఆమె ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకుంది.

1. గుమస్తా, క్లర్క్ 2. లాయర్ 3. కోర్టుకేసు 4. భూస్వామి 5. ఉదయపు ఆరతి



తర్వాత ఆమె బాబాకు విషయం చెప్పి, అతని అనుమతిని కోరింది. కాని నానా ఆమె మర్నాడే తిరిగి రావాలని చెప్పాడు. ఆమె సందిగ్ధంలో పడిపోయింది. ఆ మర్నాడు పోలా[1] అమావాస్య పర్వం. ఆ రోజు కూడా అక్కడే గడపాలని ఆమె ఆశయం. కాని నానా దానికి ఒప్పుకోలేదు. దీనితో ఆమెకేం చేయాలో పాలుపోలేదు. ఎక్కడికైనా ప్రయాణం చేసే ముందు, భగవంతునికి నమస్కరించి, ప్రయాణం నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థించి బయలుదేరటం ఆనవాయితి. శిరిడీలో కూడా ఈ సంప్రదాయాన్ని పాటించేవారు. కాని అక్కడ సాయియే వారి దైవం. ఎంత తొందరగా ఉన్నా, కనీసం బయలుదేరే ముందైనా, వారు బాబా పాదాలకు నమస్కరించు కునేవారు. ఈ అలవాటు ప్రకారం, బాబా సాఠెవాడ ముందు క్షణకాలం నిలబడి నప్పుడు, ఆమె బాబా పాదాలకు నమస్కరించింది.

నానా సాహెబ్ నిమోణ్కర్ మరికొంత మంది పెద్దలు-చిన్నలు బాబా దర్శనం కోసం అక్కడ వేచి ఉన్నారు. వారు కూడా బాబాకు నమస్కరించారు. వారందరి ముందు, అందులో విశేషంగా నానా సమక్షంలోనే, బాబా సమయోచితంగా ఆమెతో "వీలయినంత త్వరగా వెళ్లు. మనసులో ఎంతమాత్రం చింతపెట్టుకోకు" అని చెప్పాడు బాబా. "ఎలాగూ వెళుతున్నావు కాబట్టి బేలాపూర్‌లో నాల్గురోజులు సుఖంగా, తీరికగా ఉండు. అందరినీ కలుసుకో, అందరినీ పలకరించు. ఆ తర్వాతే శిరిడీకి తిరిగిరా" అన్నాడు బాబా. అలా బాబామాటలు ఆమెకు ఊహించలేనంత మనశ్శాంతి నిచ్చాయి. నిమోణ్కర్ కూడా విషయం గ్రహించాడు. భార్యాభర్త లిద్దరూ సమాధానపడ్డారు.

### మూళే కథ

సరే. ఇకమనం మన ప్రధాన కథకు వెళదాం. మూళేకు బాబా కృప లభించటం, అతనికి గురుదర్శనం కలగటం గూర్చి చెప్పుకుందాం. శ్రీమాన్ బాపుసాహెబ్ బుట్టిని కలుసుకొని, వెంటనే తిరిగి వెళ్లిపోవాలని మూళే అనుకున్నాడు. మూళే షట్‌శాస్త్రాలను అధ్యయనం చేశాడు. అతను జ్యోతిశ్శాస్త్రంలో అతి ప్రవీణుడు. సాముద్రిక శాస్త్రంలో కూడా నిపుణుడు. బాబా దర్శనం అతన్ని సమ్మోహితుణ్ణి చేసింది.

### బాబా స్వభావం

పేడాలను[1], బతాసాలను[2], బర్ఫీని[3], టెంకాయలను, నారింజమొదలైన ఫలాలను నిర్మల చిత్తంతో భక్తులు పుష్కలంగా బాబాకు ప్రేమతో సమర్పించుకొనే వారు. అంతేకాదు, పండ్లు అమ్ముకునే మహిళలు కూడా అక్కడికి వచ్చేవారు. బాబా వారి వద్ద నేరేడు, అరటి, చెరకు మొదలైన పండ్లను తనకు నచ్చినవి కొనుక్కునే

1. ఎద్దులను పూజించే పండగ. ఏరువాక పండగ అని తెలుగువారు కూడా చేసుకుంటారు. కాని మరో రోజున ఎప్పుడో!

1. పాలకోవా 2. పంచదార బిళ్లలు 3. ఇదొక మిఠాయి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





వాడు. స్వయంగా డబ్బులిచ్చేవాడు. బాబా తన డబ్బుతో మామిడి పండ్ల బుట్టలను, అరటి పండ్ల గెలలను కొనేవాడు. వాటిని మనస్ఫూర్తిగా, తృప్తిగా భక్తులందరికీ పంచిపెట్టేవాడు. బాబా ఒక్కటొక్కటిగా మామిడి పండ్లను తీసుకునే వాడు. రెండు చేతుల మధ్య పెట్టి, వాటిని మెత్తగా నలిపేవాడు. అవి బాగా మెత్తవి కాగానే, భక్తుల చేతుల్లో పెట్టేవాడు. భక్తులు వాటిని నోటికి చేర్చగానే, పాత్రలో నుండి వచ్చినట్లుగా, రసం నేరుగా వారి నోట్లోకి వెళ్లిపోయేది. వారు తృప్తిగా తాగేవారు. రసమంతా అయిపోయిన తర్వాత, పీసును, తోలును పారవేసేవారు. అరటిపండ్ల విషయం అపూర్వంగా ఉండేది. బాబా అరటిపండ్లను వలిచి, వాటి గుజ్జును భక్తులకు ఇచ్చేవాడు. వలిచిన అరటిపండ్ల చిలకలను తాను స్వయంగా తినేవాడు.

## ఇక ముళే కథ

ఎప్పటి మాదిరిగానే, ఆ రోజు కూడా బాబా అరటిపండ్ల బుట్టను కొన్నాడు. మామూలుగానే వాటిని భక్తులందరికీ పంచి పెడుతున్నాడు. శాస్త్రీబువా (ముళే) బాబా పాదాలను చూసి ఎంతో ఆశ్చర్యపోయాడు, బాబా పాదాల్లో ధ్వజ-వజ్ర-అంకుశాది రేఖలను* పరీక్షించాలనుకున్నాడు. ముళే బాబావైపు తన చేతిని చాచాడు, పండ్ల కోసమని కాదు, బాబా చేతిని చూడటం కోసం. బాబా అతన్ని అసలు లక్ష్యం చేయలేదు. అసలతనెవరో ఎరగనట్లుగా ఉండిపోయాడు. ముళే అలా చేయి చాచగా, బాబా నాలుగు అరటిపండ్లను అతని చేతిలో పెట్టాడు. పెట్టి అతన్ని కూర్చోమన్నాడు. కాని తన చేతిని మాత్రం అతనికి చూపలేదు. పూర్ణకాముడు (సకల కోరికలు తీరినవాడు), భగవత్సేవ కోసం దేహాన్ని ధరించినవాడు, అయిన సాయి రాయునికి సాముద్రికంతో అవసరమేముందీ? బాబా నిస్పృహ స్వభావాన్ని, ఉదాసీనవృత్తిని చూసి శాస్త్రీబువా తన చేతిని వెనక్కి తీసుకున్నాడు. ఇక మరల అడగటం మానుకున్నాడు. కొంతసేపు మౌనంగా కూర్చున్నాడతను. తర్వాత అందరితో పాటు 'వాడా'కు వెళ్లాడు. స్నానం చేశాడు. 'సోవళ'[2] వస్త్రాన్ని ధరించాడు. 'అగ్నిహోత్రం' పూజ చేయసాగాడు.

ఇక్కడ బాబా తన అలవాటు ప్రకారం లెండికి బయలు దేరాడు. "కాషాయ రంగు పొడిని తీసుకురా. నేను కాషాయరంగు బట్టలను ధరించాలనుకుంటున్నాను" అని ఒక భక్తునికి చెప్పాడు. అది విని అందరూ ఆశ్చర్యచకితులయ్యారు. "కాషాయ రంగుతో బాబా ఏం చేయదలచుకున్నాడు?" అని అనుకున్నారు. "ఈ రోజు బాబాకు

* అవతార పురుషుని పాదాల్లో ధ్వజం (పతాకం) - వజ్రం (ఇంద్రుని ఆయుధం) - అంకుశం లాంటి రేఖలుంటాయని సాముద్రికశాస్త్రం చెబుతుంది.

2. పట్టు వస్త్రం. దీన్ని పవిత్ర వస్త్రమంటారు. స్నానం చేసి ఈ పట్టు వస్త్రాన్ని ధరించి ఆచార సంపన్నులైన బ్రాహ్మణులు పూజకు కూర్చుంటారు. ఈ వస్త్రాన్ని ధరించిన తర్వాత, వారు మడిని పాటిస్తారు. అంటే ఎవరినీ దేనినీ స్పృశించరు. అన్నీ వారి దృష్టిలో అపవిత్రమై పోతాయి.



కాషాయరంగు ఎందుకు గుర్తు వచ్చిందో!" అని వితర్కించుకున్నారు. బాబా మాటలు సందిగ్ధంగా ఉంటాయి. వాటి అర్థం ఇదని ఎవరు గ్రహించగలరు? అయితే వాటిని శ్రద్ధగా విని మనసులో పెట్టుకుంటే, క్రమంగా వాటి సరిఅయిన అర్థం తెలుస్తుంది. మహాత్ముల పలుకులు అలా ఉంటాయి; అవి అర్థరహితంగా ఉండవు. ఆ పలుకుల్లో ఎంతో అంతరార్థం ఉంటుంది. దాన్ని ఎవరు గ్రహించగలరు?

సరే. బాబా లెండి నుండి తిరిగి వచ్చాడు. అతని రాకను తెలియజేస్తూ సన్నాయి వాయించారు. ఆ సమయానికి బాపుసాహెబ్ జోగ్ వెంటనే ముళేకు తెలియజేశాడు. "ఆరతి సమయమైంది. మశీదుకు వస్తావా" అని జోగ్, మూళే నడిగాడు. కాని శాస్త్రి బువా అప్పుడు 'సోవళ'ను ధరించి ఉన్నాడు. మడి పాడై పోతుందనుకుని వెళ్లటానికి సంకోచించాడు. "మధ్యాహ్నం బాబా దర్శనం చేసుకుంటాలే" అని ముళే జవాబు చెప్పాడు. జోగ్ ఆరతికి ఏర్పాట్లు చేయసాగాడు. ఈ లోగా బాబా వచ్చి తన ఆసనంలో కూర్చున్నాడు. భక్తులతో ముచ్చట లాడుతున్నాడు. భక్తులంతా తమ తమ పూజలను చేసుకుని, ఆరతి వేళకు అక్కడికి వచ్చి చేరారు. ఆ సమయంలో బాబా, "కొత్తగా వచ్చిన బ్రాహ్మణుని నుండి దక్షిణ తీసుకురండి" అన్నాడు. వెంటనే బాపుసాహెబ్ బుట్టి, తానే దక్షిణ అడగటానికి వెళ్లాడు. అప్పుడు ముళే కూడా స్నానం చేసి, సోవళ ధరించి, పద్మాసనం వేసుకుని స్వస్థచిత్తంతో శాంతంగా కూర్చునిఉన్నాడు. విషయం విని, ముళే విక్షిప్త చిత్తుడ య్యాడు. "నేనెందుకు దక్షిణ ఇవ్వాలి? నేను పవిత్ర అగ్నిహోత్రుడిని కదా." అన్నాడు. "బాబా గొప్ప మహాత్ముడే కావచ్చు. కాని నేనతనికి అంకితమైన వాడినా? అతను నన్నెందుకు దక్షిణ అడుగుతున్నాడు?" అని అతను వ్యాకుల చిత్తుడయ్యాడు. "సరే, సాయి అంతటి మహాత్ముడే అడుగుతున్నాడు. దాని కోసం ఒక కోటీశ్వరుడే నా వద్దకు వచ్చాడు. ఇస్తే పోయిందేమిటీ?" అనుకుని, సంశయచిత్తంతోనే ముళే దక్షిణతీసుకున్నాడు. అతనికి మరొక సందేహం కలిగింది. "మొదలు పెట్టిన పూజను మధ్యలో ఎలా ఆపటం? పూజను ఆపి మశీదుకు వెళ్లాలా?" అనుకున్నాడు. కాని "రాను" అని కూడా చెప్పలేకపోయాడు.

సంశయాత్మునికి శాంతి లేదు. అతని చిత్తం ఎప్పుడూ ఊగిసలాడుతూ ఉంటుంది. అతనికి ఈ గతీ ఉండదు, ఆ గతీ ఉండదు. అతను త్రిశంకు[1] స్థితిలో ఉంటాడు. అయినా చివరికి అతను వెళ్లటానికే నిశ్చయించుకున్నాడు. అతను సభామంటపం లోనికి వెళ్లాడు. కాని దూరంగానే నిలుచున్నాడు. తాను పవిత్రుడు, శుద్ధుడు, మశీదేమో తనకు అపవిత్రం. అంతలో ఒక చమత్కారం జరిగింది. అతని కన్నులు ముందే బాబా అదృశ్యమై పోయాడు. బాబా కూర్చున్న చోట, అతని పూజ్య గురువరుడైన ఘోలప్[2] ప్రత్యక్షమయ్యాడు. ఇతరులందరికి మాత్రం బాబా

1. అటు స్వర్గానికి వెళ్లలేక, ఇటు నేలపైకి రాలేక మధ్యలో వ్రేలాడుతున్న రాజు.
2. ఆ గురువును బాబా ఘోలప్ అనే వారు. అతను నాసిక్‌లో ఉండేవాడు. అతను శాస్త్రాల్లో నిష్ణాతుడు. అగ్నిహోత్రుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మామూలుగానే సాయి సమర్థుడుగా కనిపిస్తున్నాడు. కాని ముళే కన్నులకు మాత్రం బాబా, అతని గురువు ఘోలప్‌నాథ్‌గా గోచరిస్తున్నాడు. ఆ గురువు ఎప్పుడో బ్రహ్మీభూతుడయ్యాడు. ముళే చాలా ఆశ్చర్యపోయాడు. నిజానికి గురువు ఘోలప్ సమాధిస్థితుడయ్యాడు. ఆ గురువే ఇప్పుడు తన కన్నుల ముందు కనిపిస్తున్నాడు. దానితో ముళే అత్యంత విస్మితుడయ్యాడు. అతని మనసు సంశయాలతో నిండిపోయింది. అది కల కాదు గదా, కాని తాను నిద్రించటం లేదే! తాను మేలుకునే ఉంటే, మరి తన గురువును తానెలా చూస్తున్నాడు! అతని కంతా అయోమయంగా ఉంది. క్షణకాలం అతను మూగబోయాడు. అతను తనను తాను గిల్లుకొని చూశాడు. "కాదు కాదు, ఇదెంత మాత్రం భ్రమ కాదు. అనవసరంగా నేను ఎందుకు సందేహిస్తున్నానో? అందరితో పాటుగానే నేనూ ఇక్కడ ఉన్నాను కదా" అనుకున్నాడు.

ముళే వాస్తవంగా ఘోలప్ భక్తుడు. ఇప్పుడతనికి బాబా యడల సంశయాలున్నా, తర్వాతి కాలంలో అతనికి బాబాయెడల సుస్థిర విశ్వాసం ఏర్పడింది. అతని మనసు నిశ్చింతగా మారింది. ముళే స్వయంగా అగ్రవర్ణ బ్రాహ్మణుడు. వేద వేదాంగ శాస్త్ర సంపన్నుడు. మశీదులో అతను ఘోలప్ గురువును చూసి చాలా విస్మితుడయ్యాడు. తర్వాత అతను మెట్లు ఎక్కి పైకి వెళ్లాడు. తన గురువు చరణాలకు నమస్కరించాడు. చేతులు జోడించి ఒక ప్రక్కగా నిలుచున్నాడు. మాటలు రాక మౌనంగా ఉండిపోయాడు. కాషాయరంగు వస్త్రాల్లో–ఉత్తరీయంలో అతను ఘోలప్ స్వామిని చూసి, ముందుకు పరిగెత్తి వెళ్లాడు. పదే పదే బాబా పాదాలను చేతులతో చుట్టివేశాడు. అతని అగ్రవర్ణాభిమానం ముక్కచెక్కలైంది. నిరంజనుడు, ఆత్మజ్ఞుడు అయిన గురువును దర్శించగానే, అతని కన్నులపై నున్న పొర తొలగిపోయింది. తనకు కుబేరనిధి లభించిం దన్నంతగా ఆనందించాడు. అతని సంశయవృత్తి నశించింది. అతనికి బాబాయందు ప్రీతి జనించింది. సగం మూసుకున్న కన్నులతో అతను బాబా పాదాలలోనే దృష్టిని నిలిపాడు. అతని అనంత జన్మల సుకృతం నేడు ఫలించింది. అతని దృష్టి సాయి పాదాల్లో నిలిచింది. సాయి చరణామృత తీర్థ స్నానం అతనికి లభించింది. దైవం తన శ్రేయస్సు కోసమే తన గమ్యం మార్చిందనుకున్నాడు.

అందరికీ పరమాశ్చర్యం కలిగింది. "ఇంతలో ఏం జరిగిందీ?" అనుకున్నారు. దూరం నుండి పువ్వులు విసరి వేసినవాడు, హఠాత్తుగా బాబా పాదాలపై తన తల నుంచి నాడేమిటీ!–అని ఆశ్చర్యపోయారు. ఇతరులంతా బాబా ఆరతి పాడుతున్నారు. కాని ముళే మాత్రం ఘోలప్ నామంతో పెద్దగా ఆరతి గానం చేస్తున్నాడు. అతను అత్యంత ప్రేమలో పరవశుడైపోయాడు. సోవళకు సంబంధించిన అతని మడి ఆచారాలన్నీ మాయమయ్యాయి. స్పర్శ–అస్పర్శ భావాలన్నీ విలీనమయ్యాయి. అతను సాష్టాంగ దండప్రణామం చేశాడు. ఆనందంతో కన్నులు మూసుకున్నాడు. అతను పైకి లేచి, కన్నులు తెరచి చూశాడు. ఎదురుగా అతని గురువు ఘోలప్ అదృశ్య



మయ్యాడు. అతనికి బదులుగా సాయిసమర్థుడు కనిపించాడు. తనను దక్షిణ అడుగుతున్నాడు. బాబా ఆనంద స్వరూపాన్ని చూస్తూ, అతని అతర్క్య శక్తిని తెలుసుకున్నాడు. ముళే చిత్తవృత్తులు శమించాయి. అతను తనను తాను విస్మరించాడు.

బాబా ముందు నిలువునా పడిపోయి ప్రణామం చేశాడు. అతని కన్నులు ఆనందాశ్రువులను వర్షిస్తున్నాయి. అతను తన శిరసును బాబా పాదాలపై పెట్టాడు. తనవద్ద ఎంత ఉందో, అంతా బాబాకు దక్షిణగా సమర్పించాడు. మరల తన శిరసును బాబా పాదాలపై పెట్టాడు. అతని కన్నులు ప్రేమాశృవులతో తడిసిపోయాయి. అతని శరీరం అంతా ఆనందంతో పులకరించి పోయింది. అతని కంఠం భావావేశంతో గద్గదమయింది. అతను అష్టభావ[1] భక్తి ఆవేశంలో పరవశుడయ్యాడు. తన సంశయాలన్నీ తీరిపోయాయని అతననుకున్నాడు. అన్నింటి కన్నామించి తన గురుదేవుని దర్శించానని సంతోషించాడు. బాబా చూపిన ఈ అలౌకిక లీలను చూసి, ముళేతో సహా అక్కడున్న వారంతా ఆశ్చర్యా నందాలకు లోనయ్యారు. వారికి అప్పుడు 'కాషాయరంగు' విశిష్టత అర్థమయింది. బాబా దాన్నెందుకు అడిగాడో, ఆ రహస్యం అనుభూతమయింది.

MOHANPUBLICATIONS.COM

## సాయిలో శ్రీరాముడు కథ

ఒక మామ్లత్‌దారుడున్నాడు. సాయి దర్శనమంటే అతనికెంతో ఇష్టం. అతను తన ఒక డాక్టర్ మిత్రునితో శిరిడీకి బయలు దేరాడు. ఆ డాక్టరు బ్రాహ్మణుడు, రామోపాసకుడు. ఆచారవంతుడు. స్నానసంధ్యాది నియమనిష్ఠలను విధిగా పాటించేవాడు. "సాయిబాబా ఒక ముస్లీం. నేను శ్రీరామ భక్తుడను. నేను అతనికి నమస్కారం చేయను. జ్ఞాపక ముంచుకో" అని మునుముందుగానే డాక్టర్ తన మిత్రుడిని హెచ్చరించాడు. "ఒక ముసల్మాను పాదాలకు నేను నమస్కరించలేను, కాబట్టి నేను శిరిడీకి రావటం కూడా మంచిది కాదేమో" అన్నాడా డాక్టరు. "–పాదాలకు నమస్కరించు" అని నిన్నెవ్వరూ అక్కడ బలవంతం చేయరు. ఇలాంటి అనుమానాలేమి పెట్టుకోకు. "–నా పాదాలకు తలవంచి నమస్కరించు–అని బాబా ఎప్పుడూ చెప్పడు" అంటూ మామ్లత్‌దార్, తన మిత్రునికి నచ్చచెప్పాడు. డాక్టర్ 'సరే పద' అని అతన్ననుసరించాడు. మనసులో ఏ వికల్పాలు లేకుండా బాబా దర్శనం కోసం మిత్రునివెంట బయలుదేరాడు. కాని విచిత్రం జరిగిపోయింది.

వారు శిరిడీ చేరుకున్నారు. మశీదుకు బాబా దర్శనార్థం వెళ్లారు. అయితే మునుముందుగా డాక్టర్ బాబా ముందుకు వెళ్లి సాష్టాంగ దండ ప్రణామం చేశాడు. అది చూసి అతని మిత్రుడు విస్మితుడయ్యాడు. తర్వాత అతను డాక్టర్ను, "అదేమిటీ. నువ్వనుకున్న దానికి విరుద్ధంగా ప్రవర్తించావు? ఒక ముస్లీం ముందు తలవంచి

1. చెమటలు రావటం – వణకటం; మూగబోవటం – రంగు మారటం; పులకరించటం– కన్నీళ్లు కార్చటం; గద్గదం కావటం – పరవశత్వం. ఇవి భక్తునికి ఏర్పడే ఎనిమిది భావాలు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నమస్కరించావేమిటి?" అని అడిగాడు. "నేను శ్యామలవర్ణుడు, సుందరుడు, కోమలుడు, చూడచక్కని వాడు అయిన శ్రీరాముడిని చూశాను. అందుకే వెంటనే వందనం చేశాను" అని చెప్పాడు డాక్టరు. "అటు చూడు, ఆసనం పైన రాముడింకా ఉన్నాడు. అందరితో మనసారా మాట్లాడుతున్నాడు" అంటూ డాక్టర్ చెప్పాడు. అలా అతను చెబుతుండగానే, క్షణంలో అక్కడతనికి సాయి రూపం ప్రత్యక్షమైంది. దానితో డాక్టర్ విస్మయం చెందాడు. "ఇది కల కాదు గదా" అనుకున్నాడు. ఇతను ముసల్మాను ఎలా ఔతాడు? కాదు, ఇతను యోగసంపన్నుడైన అవతార పురుషుడు". అని చెప్పాడు. చోకామేళ[1] ఒక మహర్ జాతివాడు, రోహిదాస్[2] ఒక మోచీవాడు. సజ్జన్[3] ఒక కసాయి. వీరి కులాల గురించి ఎవరు పట్టించుకుంటారు? (వీళ్లంతా గొప్ప భక్తులు). మహాత్ములు తమ నిరాకార నిర్గుణ స్వరూపాన్ని వదలి, మానవులకు ఉపకారం చేయటానికి వారిని జననమరణ చక్రం నుండి బయటపడ వేయటానికి, ఈ ప్రపంచంలో నామ రూపాలతో అవతరిస్తుంటారు. "బాబా నిజంగా కల్పవృక్షం. ఒక క్షణం సాయిగాను, మరో క్షణం రాముడుగాను దర్శనమిచ్చాడు. నన్ను తన ముందు తలవంచేలా చేసి, నా అహంకారాన్ని దండించాడు" అని డాక్టరు చెప్పాడు.

మర్నాడు అతను ఒక వ్రతం పట్టాడు. సాయినాధుడు తనను అనుగ్రహించ నిదే, తాను మశీదులోనికి అడుగుపెట్టనని దీక్షపూనాడు. శిరిడీలో ఉపవాస వ్రతదీక్ష చేయసాగాడు. అలా మూడు రోజులు గడిచిపోయాయి. నాల్గవ రోజు ఉదయం ఒక అద్భుతం జరిగింది. ఖాన్‌దేశ్‌లో ఉన్న అతని మిత్రుడు ఒకడు అనుకోకుండా సాయి దర్శనం కోసం శిరిడీ వచ్చాడు. వారిద్దరు తొమ్మిది సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. అలా కలుసుకుని పరమానందం చెందారు. తనకు తెలియకుండానే డాక్టర్ కూడా తన మిత్రుని వెంట మశీదుకు వెళ్లాడు. మశీదుకు వెళ్లగానే డాక్టరు బాబాకు సాగిలబడి మ్రొక్కాడు. అతన్ని చూసి బాబా, "ఏం డాక్టర్! ఎవరైన నిన్ను రమ్మని పిలిచారా? ఎందుకు వచ్చావు చెప్పు" అనడిగాడు. ఆ ప్రశ్నతో అతను ఖిన్నుడయ్యాడు. అయితే, ఆ మధ్యరాత్రి అతనికి బాబా అనుగ్రహం లభించింది. నిద్రలో అతనికి పరమానందపు మధురానుభూతి కలిగింది. తర్వాత డాక్టర్ తన ఊరికి వెళ్లిపోయాడు. కాని ఆ స్వానంద స్థితిని సంపూర్ణంగా పదిహేను రోజుల వరకూ అనుభవించాడు. దానితో సాయి యెడల అతని భక్తి పెంపొందింది.

1. పంచముడు. జ్ఞానేశ్వరుని-నామదేవుని సమకాలికుడు. మహాభక్తుడు. పాండురంగని ఆలయం ముందు ఒక రాతి దీప స్తంభాన్ని కట్టాడు. ఆలయంలోకి అతని ప్రవేశం లభించలేదు. అందుకని ఆలయం బయటే నివసించేవాడు. అతని అభంగాలు (స్తుతులు) చాలా ప్రసిద్ధం.
2. నీచజాతివాడు, గొప్ప భక్తుడు.
3. విష్ణు భక్తుడు, పూరి యాత్రకు వెళుతుండగా, దారిలో అతని చేతులు నరికేస్తారు. అతను వెళ్లి భగవంతుని దర్శించి, నమస్కరించటానికి చేతులు జోడించగానే, చేతులు మరల వస్తాయి. ఇతని కులం కూడా పంచమమే.

## బాబా దర్శనమహిమ

ఇలాంటి సాయి అనుభవాలు అనేకం ఉన్నాయి. ఒక్కొక్కటీ మరొక్కదాని కన్నా గొప్పగా ఉంటాయి. మీమీ గురువులయెడల సుస్థిరమైన విశ్వాసం కలిగి ఉండాలి. మీ చిత్తం అన్యత్రా ఉండకూడదు. కేవలం సాయిని దర్శిస్తూ ఉంటే చాలు, మనకు అపరిమిత ఆనందం లభిస్తుంది. ఇదీ బాబా దర్శన మహిమ. భక్తులు నిష్పాపులు అవుతారు. వారి ఐహికవాంఛలు తీరుతాయి. వారికి ఆముష్మిక సుఖం (ముక్తి ఆనందం) లభిస్తుంది. బాబా స్వభావం ఇలాంటిది. దాన్ని తెలుసుకోవటం చాలా కష్టం. బాబా మీ కందరికీ ప్రీతి పాత్రుడే. మీ అందరి యందు బాబాకు ప్రేమ ఉంది. అందుకని జ్ఞానులు, అజ్ఞానులు కూడా బాబా లీలలను ప్రేమతో, నిర్మల చిత్తంతో వింటారు. భక్తి ప్రేమలుండే చోట, బాబా యెడల ఆసక్తి-శ్రద్ధ ఉన్న చోట, తపన బయలు దేరుతుంది. ఆ తపన ఉన్నప్పుడే శ్రవణం చేస్తూ ఆనందించ గలుగుతారు. హేమాడ్ సాయి చరణాల్లో నమస్క రిస్తున్నాడు. అనన్య శరణాగతులకు, సాయి చరణాలు వజ్ర పంజరం లాంటివి. సాయి శక్తులకు అంతం లేదు. సాయి భవభయాన్ని హరించి వేస్తాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "శ్రీ సంత ఘోలప-రామ దర్శనం"
అనే పన్నెండవ అధ్యాయం (12) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥
॥హరిః ఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష. వాస్తు. వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 13

**భీమాజీ క్షయ నివారణ కథ**

**గమనిక : ఈ అధ్యాయంలో మలేరియారోగి - విరేచనాలరోగి - చెవిరోగి - అజీర్ణరోగి - కడుపునెప్పిరోగి కథలు కూడా ఉన్నాయి**

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

## బాబా పలుకులు

బాబా పలుకులు శృతుల మాదిరి సూత్రప్రాయాలు. అర్థగాంభీర్యం గలవి. అమూల్యమైనవి. “మీకు ఎప్పుడేది ప్రాప్తిస్తుందో దాన్ని స్వీకరించండి. ఉన్నదానితోనే సదా నిత్యతృప్తులై ఉండండి. ఎప్పుడూ దేని గురించీ చింతించకండి. నన్ను చూడండి. నేనో ఫకీరును. నాకు ఇల్లూ-వాకిలీ- సంసారం ఏమీ లేవు. ఉండే చోటుపైన నాకు మమత్వం లేదు. ప్రాపంచిక కిరికిరిని (విషయాలను) త్యాగం చేసి, బేఫికర్‌గా (నిశ్చింతగా) ఉన్నాను. అయినా మాయ నన్నూ వదలటం లేదు. అది నన్ను కూడా తరచుగా పీడిస్తూ ఉంటుంది. నేను దానిని విస్మరించినా, అది మాత్రం నన్ను మరువదు. అది ఎల్లప్పుడూ వస్తుంది; నన్ను కౌగిలించు కుంటుంది.నన్ను మోహపరుస్తుంది. భగవంతుని అనుగ్రహం ఒక్కటే, దాని బంధం నుండి మిమ్ములను రక్షిస్తుంది. నిరంతరం భగవన్నామ స్మరణ చేస్తుంటే తప్ప మమత్వరూపమైన ఈ



మాయ నష్టం కాదు”. మాయ శక్తిని గురించి, భక్తులతో బాబా పై విధంగా చెప్పేవాడు. ఈమాయనుండి బయటపడాలంటే, భగవన్నామ స్మరణమొక్కటే ఉపాయమనే వాడు.

దయాఘనుడైన సాయిసమర్థుడు, తన భక్తుల కళ్యాణం (శుభం) కోసం, బోధ సారాన్ని వివరిస్తాడు. “ఎవరి పాపాలు మొత్తం నశించిపోయాయో, అలాంటి పుణ్యాత్ములే నన్ను భజిస్తారు. వారే నన్ను సవ్యంగా అవగాహన చేసుకోగలుగుతారు. మీరు ‘సాయి-సాయి’ అంటూ స్మరిస్తూ ఉంటే, నేను మిమ్ములను సప్తసముద్రాలను దాటిస్తాను. నా ఈ మాటల్లో మీకు నిజంగా విశ్వాసముంటే, మీకు తప్పక శ్రేయస్సు కలుగుతుంది. నాకు ఆడంబరాలతో కూడిన పూజాదులు అక్కరలేదు. షోడశోపచారాలు గాని అష్టోపచారాలు గాని నేను కోరటం లేదు. కేవలం అపార శ్రద్ధ అని ఇలా అప్పుడప్పుడు ప్రేమతో తన భక్తులకు బాబా చెబుతూ ఉండేవాడు. మన సాయి ఎంతో దయాసముద్రుడు. మన సఖుడు. తనకు శరణాగతులైన వారిని సంరక్షించేవాడు.

## ఒక క్షయరోగి కథ

చిత్తచాంచల్యాన్ని దూరం చేసి, మనసును ఏకాగ్రం చేసి, ఈ నూతన కథను శ్రద్ధగా శ్రవణం చేయండి. మీ మనోరథాలన్నీ నెరవేరుతాయి. “మేము సర్వశక్తి మంతులం. మేము మా కిష్టమైనదెల్లా చేయగలం. మేము స్వతంత్రులం” అని జనులనుకుంటారు. ఇలా అహంకరించేవారు తప్పక ఇప్పుడు చెప్పబోయే కథను వినాలి. చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా వినాలి.

## దుఃఖాలు - మనిషి స్వాతంత్ర్యం

నిజంగానే మనిషి స్వతంత్రుడై ఉంటే, తన ఇష్టానుసారమే జీవించగలిగితే, మరి, అతను ఎందుకు దుఃఖిస్తున్నాడు? అహోరాత్రాలు అతను సుఖం కోసం తపిస్తున్నాడు కదా! మరెందుకతను దుఃఖాన్నే పొందుతున్నాడు? ఇది జీవుని చరిత్ర! మనిషి తనకు దుఃఖాలు లేకుండా, రాకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాడు. కాని దుఃఖాలు స్వయంగా అతన్ని వెతుక్కుంటూ వస్తాయి. అడుగడుగునా అతనికి ఎదురు తగులుతాయి. అతను దుఃఖాలకు దూరంగా పారిపోతుంటాడు. కాని దుఃఖాలు మాత్రం అతన్ని వెన్నంటే వస్తాయి. మనిషి దుఃఖాలను వదిలించుకోవడానికి ఎంతగానో ప్రయత్నం చేస్తాడు. ఎంత ప్రయత్నించినా అవి మాత్రం అతన్ని వదలనే వదలవు. పైగా అవి అతని మెడను పట్టుకుని బిగుతుగా బంధిస్తాయి. మనిషి దుఃఖాలను విసరిపారేయటానికి ప్రయత్నిస్తాడు. వాటినతను ఎంతగా విసరికొడతాడో, అవి అంతగా అతన్ని కౌగిలించుకుంటాయి. మనిషి ప్రయత్నాలు- ప్రయాసలన్నీ అలా వ్యర్థమైపోతాయి. అవన్నీ అతన్ని మరింత దుర్బలుని చేస్తాయి.

నిజంగా మనిషిస్వతంత్రుడు, స్వేచ్ఛాజీవియే అయినట్లయితే, అతను నిరంతరం-అనుక్షణం పరిపూర్ణంగా సుఖంగా జీవించాలి. అతని జీవితంలో దుఃఖపు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నీడసైతం పడకూడదు. దుఃఖమంటే ఏమిటో అతనికి ససేమిరా తెలియకూడదు. నిజంగా మనిషి స్వతంత్రుడు, స్వేచ్ఛాపరుడే అయినట్లయితే, అతను ఎప్పుడుకూడా ఎలాంటి పాపాలూ చేయడు. పుణ్యాలనే చేస్తూ, తన పుణ్యరాశిని సమృద్ధి చేసుకుంటాడు. అలా తన సుఖాన్ని అధికం చేసుకుంటాడు. కాని, నిజానికి, మనిషి స్వతంత్రుడు కాడు. స్వేచ్ఛా జీవి కాడు. పూర్వజన్మల్లో అతను చేసుకున్న కర్మలు, సంస్కారాల రూపంలో అతన్ని ఆవరించి ఉంటాయి. ఆ సంస్కారాలే మనిషి జీవితాన్ని శాసిస్తాయి; నడిపిస్తాయి. ఈ కర్మల తీరు-తెన్నులు ఎవరికీ అర్థం కావు. వాటి పోకడలు చాలా విచిత్రంగా ఉంటాయి. మనిషి ఈ కర్మల చేతుల్లో ఒక కీలుబొమ్మ మాత్రమే సుమా! మనిషి పుణ్యకర్మలే చేయాలనుకుంటాడు. కాని, పాపం, అతను పాపకర్మలవైపే ఆకర్షితు డౌతాడు. అతను సత్కర్మలు చేయాలని హృదయపూర్వకంగా ఆశిస్తాడు. కాని, పాపం, అతను దుష్కర్మలనే చేస్తూ ఉండిపోతాడు.

## కథా ప్రారంభం

సరే. ఇక మనం మన కథ చెప్పుకుందాం. నారాయణ గ్రామంలో భీమాజీపాటిల్ అనే వ్యక్తి ఉన్నాడు. ఆ గ్రామం 'పూనా' జిల్లాలోని జున్నార్ తాలుకాలో ఉంది. భీమాజీకి ఏ కొరతా లేదు. సుఖంగా, నిశ్చింతగా జీవిస్తున్నాడు. తన వద్దకు ఎవరువచ్చినా, అందరికీ లేదు-కాదు అనకుండా ఆశ్రయం ఇచ్చేవాడు, తగిన అతిథి సత్కారం చేసేవాడు; అన్న పానీయాలతో తృప్తి పరచేవాడు. అతను ఎల్లప్పుడూ ప్రసన్నవదనంతో ఉండేవాడు. అతని ముఖంలో ఎంతమాత్రం చింత కనిపించేది కాదు.

విధి లీలలు అతివిచిత్రంగా ఉంటాయి. కారణం ఏమీ లేకుండానే మనం లాభ-నష్టాలను పొందుతాం. మనం గత జన్మల్లో చేసుకున్న పాపకర్మలు, సంస్కారాలుగా మారి ప్రస్తుత జన్మలో మనలను వ్యాధి రూపంలో పీడిస్తాయి. 1909వ సంవత్సరంలో హఠాత్తుగా భీమాజీకి కష్టాలు ఎదురయ్యాయి. అతని ఆరోగ్యం పాడయింది. అతను విపరీతంగా దగ్గటం మొదలు పెట్టాడు. కఫం కూడా పడసాగింది. అది క్షయ రోగం. రోజు, రోజుకూ అతను చాలా నీరసుడు, బలహీను డవసాగాడు. అతణ్ణి నిరాశ ఆవరించింది. తానిక బ్రతికి బట్టకడతానన్న ఆశ అతనికి పోయింది.

అన్ని రకాల వైద్య చికిత్సలు అతనికి చేయించారు. కాని ఏమీ లాభం కనిపించలేదు. అతని స్థితి ఎంతో దయనీయమై పోయింది. అతనికి అన్నపానీయాల రుచిపోయింది. ఏమీ తినలేక పోయేవాడు. ఏమీ తాగలేకపోయేవాడు. చివరికి మెత్తటి అన్నం కూడా అతనికి జీర్ణం అయేది కాదు. తేలిక ఆహారం కూడా అతనికి సహించేది కాదు. అతని స్థితి చాలా దుర్భరంగా మారిపోయింది. ఏమి చేయాలో అతనికి ఏమీ పాలుపోలేదు. రకరకాల పూజలు-వ్రతాలు-ఉపాసనలు- దేవీదేవతల ఆరాధనలు మొదలైన కర్మకలాపాలు- మంత్రతంత్రాలు ఎన్నెన్నో చేయించారు.

MOHANPUBLICATIONS.COM



కాని ప్రయోజనం కనిపించలేదు. వైద్యులు తమ యథాశక్తిగా వైద్యం చేశారు. కాని అన్నీ నిష్ఫలమయ్యాయి. వారు కూడ ఆశను వదలివేశారు.

భీమాజీ కూడా జీవితాశను వదిలిపెట్టాడు. నిరాశ-నిస్పృహలతో చావుకోసం ఎదురు చూడసాగాడు.

భగవంతుని లీలలు విలక్షణంగా ఉంటాయి. మనం సుఖంగా ఉన్నంత కాలం, ఒక్క క్షణం కూడా మనకు భగవంతుని స్మరణ కలగ నివ్వడు[1]. కాని, భగవంతునికి మనపై దయగలిగితే, తన స్మరణ మనకు కలిగించాలనుకుంటే మాత్రం, అతను మనకు కష్టాలపై కష్టాలను కలిగిస్తాడు. ఆ కష్టాలను భరించలేక మనమప్పుడు తప్పనిసరిగా, "నారాయణ, నారాయణ" అని అతన్ని స్మరిస్తాం. "వెంటనే వచ్చి మమ్ములను ఆదుకోవయ్యా" అని ప్రార్థిస్తాం.[2]

భగవంతునికి అతనిపై కరుణ కలిగింది. అంతర్గతంలో ఒక ప్రేరణ కలిగించాడు. ఆ ప్రేరణ కారణంగా పాటిల్, నానాకు[3] ఒక ఉత్తరం రాయించాలనుకున్నాడు. నానా యందే పాటిల్‌కు చివరి విశ్వాసం ఉంది. ఎవరూ ఏమీ చేయలేని ఈ స్థితిలో నానా తప్పక ఏదో ఒకటి చేస్తాడని పాటిల్‌కు పూర్తి విశ్వాసం. అతను అన్ని విషయాలు వివరిస్తూ ఒక ఉత్తరం రాసి, దానిని నానాకు పంపించాడు. పాటిల్‌కు నానా స్మరణకు రావటం, అది శ్రీసాయినాథుని అనుగ్రహమే సుమా!

వృథాగా మనం ఆత్మస్తుతి చేసుకోకూడదు. అహంకరించరాదు. ఈశ్వరుడే అసలు సూత్రధారుడు. అతని చేతిలోనే మన పగ్గాలుంటాయి. కాబట్టి మనకు మంచీ-చెడులు, లాభ నష్టాలు, జయ-పరాజయాలు, సుఖ-దుఃఖాలు, మాన-అవమానాలు అన్నీ భగవంతుని ఇచ్ఛ ప్రకారమే సంప్రాప్తిస్తాయి. "నేను తప్పక మిమ్ములను కలుసుకోవాలి. నేను నా ప్రాణాలు వదిలే లోపలే మిమ్ములను ఒక్కసారి చూడాలి. ఇదే నా మనసులో ఇప్పుడున్న ఒకే ఒక కోరిక. కాబట్టి నా కోరికను ఎలాగైనా తీర్చగలరని నామనవి" అని పాటిల్ ఉత్తరంలో వివరంగా రాశాడు.

ఆ ఉత్తరాన్ని చాందోర్కర్ ఆసాంతం మరల మరల చదువుకున్నాడు. విషయం తెలిసి, భీమాజీ దుస్థితి గ్రహించి మనసులో ఎంతో ఆవేదన చెందాడు. పాపం, భీమాజీ పాటిల్ ఎంతో మంచివాడు, సహృదయుడు, సర్వహితాభిలాషి. అంతటి ఉత్తమునికి ఇంతటి దురవస్థ ఏర్పడిందే నని నానా వ్యథ చెందాడు. అతని హృదయం కరిగిపోయింది. నానా, పాటిల్‌కు జవాబు రాశాడు. "ప్రస్తుతం నీకు ఒకే ఒక ఉపాయం ఉంది. నువ్వు శ్రీ సాయి చరణాల్లో సంపూర్ణ శరణాగతుడవు కా. ఇదొక్కటే

1. దుఃఖంలో అందరూ స్మరిస్తారు. భగవంతుడిని. సుఖంలో ఎవరూ స్మరించరు. సుఖంలో కూడా అనుక్షణం భగవంతుని స్మరిస్తే, మనిషికి దుఃఖం ఎందుకు కలుగుతుంది? అని అంటాడు కబీరు.
2. కుంతి దేవి కృష్ణుడిని 'మాకెప్పుడూ కష్టాలే కలగనీ, లేకపోతే నిన్ను మరచిపోతాం' అని కోరుతుంది.
3. నారాయణ గోవింద చాందోరకర్ లేదా నానా సాహెబ్.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నీకిక తరుణోపాయం. శ్రీ సాయి మనందరికీ తల్లీ, తండ్రీ కూడా. శ్రీ సాయి మనందరికి దయగల మాతృమూర్తి. మన పిలుపు వినగానే పరుగెత్తుకుని వస్తాడు. మనపై అనుగ్రహం చూపుతాడు. తన పిల్లలమైన మన అవసరాలు గ్రహించి, మనలను తన చేతులతో పైకి ఎత్తుకుంటాడు. పెద్దరోగం అని మనం చెప్పుకునే కుష్టు వ్యాధి కూడా శ్రీ సాయి దర్శన మాత్రంతో మటుమాయమై పోయింది. ఇక నీ క్షయరోగం ఒక లెక్కా? నువ్వేమీ దిగులు పడకు. శ్రీసాయిని హృదయపూర్వకంగా నమ్ముకో. ఎలాంటి అనుమానాలు పెట్టుకోకు. శ్రీసాయి చరణాల్లో నిన్ను నువ్వు పూర్తిగా సమర్పించుకో. ఆత్మనివేదన చేసుకో. ఇక ఆపైన అంతా బాబానే చూసుకుంటాడు, చింతించకు. ఎవరు ఏది అడిగినా శ్రీసాయి దాన్ని వారికిస్తాడు. ఇదీ బాబా స్వభావం. కాబట్టి, నువ్విక క్షణం కూడా ఆలస్యం చేయకు. వెంటనే బయలుదేరి వచ్చేయి. శ్రీసాయి దర్శనం శీఘ్రంగా చేసుకో". అంటూ పాటిల్‌కు ఉత్తరంలో నానాసలహా ఇచ్చాడు.

నిజంగానే పాటిల్ పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. అతను మానసికంగా ఎంతగానో వేదన చెందుతున్నాడు. అతను జీవితపు చరమావస్థలోకి వచ్చేసాడు. అలాంటి చావు-బతుకుల మధ్య ఊగిసలాడుతున్న స్థితిలో, నానా ఉత్తరం అతనికి కాస్త ఆశను కలిగించింది. సాయినాథుని దర్శనానికై త్వరపడ సాగాడు. "నేనెప్పుడు సాయినాథుని దర్శిస్తాను? ఎప్పుడు అక్కడికి నేను వెళతాను?" అని ఆత్రం చెందసాగాడు. అలా పాటిల్ చాలా కలవరపడిపోయాడు. శిరిడీకి మర్నాడు ఉదయమే వెళ్లటానికి నిశ్చయించుకున్నాడు. ఆ ప్రయాణపు ఏర్పాట్లను శీఘ్రంగా చేయమని తనవారికి చెప్పాడు. ఎప్పుడెప్పుడు శిరిడీ చేరుదామా, ఎప్పుడెప్పుడు శ్రీసాయిని చూద్దామా, ఎప్పుడెప్పుడు బాబా చరణాల్లో పడదామా అని అతను తెగ ఆందోళనకు లోనయ్యాడు.

అతను కోరినట్లే ప్రయాణపు ఏర్పాట్లు అతి శీఘ్రంగా జరిగిపోయాయి. మరుసటిరోజు ఉదయం పాటిల్ ప్రయాణానికి సిద్ధమయ్యాడు. తనవారందరి వద్ద సెలవు తీసుకున్నాడు. శ్రీ సాయి మహారాజ్‌ను దర్శించటానికి, కృతనిశ్చయుడై భీమాజీ శిరిడీకి బయలుదేరాడు. పాటిల్ తనతోపాటు తన ఆప్తజనులను, ఆత్మీయులను వెంటబెట్టుకున్నాడు. అతనికి మహా ఆతృతగా ఉంది. క్షణంలో ఎగిరి శిరిడీలో వాలుదామని ఉంది. శిరిడీని దర్శించే భాగ్యం తనకే క్షణంలో ప్రాప్తిస్తుందో నని అనుకోసాగాడు.

అతను శిరిడీ చేరుకున్నాడు. అతన్ని తీసుకువచ్చిన బండి, మశీదు వాకిలి ద్వారం ముందు ఆగింది. నలుగురు మనుషులు భీమాజిని నెమ్మదిగా, జాగ్రత్తగా మోసుకుని, మశీదు మెట్లెక్కి వచ్చారు. బాబా ముందు అతన్ని దిగబెట్టారు. మశీదులో నానా సాహెబ్ ఉన్నాడు. మాధవరావు కూడా అప్పుడే అక్కడికి వచ్చాడు. మాధవరావు ద్వారా సాయి చరణాలు సులభంగా ప్రాప్తిస్తాయని అందరికీ తెలుసు. బాబా భీమాజీ

MOHANPUBLICATIONS.COM



పాటిల్‌ను నిశితంగా చూశాడు. చూసి, మాధవరావుతో, "శ్యామా, ఇలాంటి దొంగలను నువ్వెక్కడనుండి పట్టుకు వస్తావు. వీరిని నా కెందుకు అంటగడతావు? ఇదేమైనా నీకు బాగుందా చెప్పు" అన్నాడు. అప్పుడు పాటిల్ తన తలను బాబా పాదాలపై పెట్టాడు. "సాయినాథా, సాయినాథా అనాథుడైన ఈ దీనునిపైన నీ కరుణ చూపించు. నేను నిస్సహాయుడను, నన్ను రక్షించు. సాయినాథా, నాలాంటి దీనులకు నువ్వే నాథుడవు. ఈ జీవిని కాపాడు" అని వేడుకున్నాడు.

భీమాజీ అంతగా ఆందోళన చెందటం చూసి కరుణాసాగరుడైన సాయి సమర్థుడు మందహాసం చేస్తూ "బాపూ, ఇక వృథ చెందకు. నిశ్చింతగా కూర్చో. జ్ఞానులు చింతించరు. నువ్వు శిరిడీలోకి ప్రవేశించిన తక్షణమే, నీ సమస్త దుఃఖాలు నశించాయి", అని చెప్పాడు. "మనుషులు ఎంతటి సంకట సముద్రంలో మునిగి ఉన్నా, లేదా వారు మహాదుఃఖాల గోతిలో పూడుకుపోయినా సరే, వారు మశీదుమాయి మెట్లు ఎక్కిన వెంటనే సుఖ తరంగాలపై తేలియాడుతారు. ఈ నిజం తెలుసుకో. ఇక్కడున్న ఈ ఫకీరు అత్యంత కరుణాపూర్ణుడు. నీ కష్టాల నన్నింటినీ వ్రేళ్ళతోసహా పెకలించి వేస్తాడు. నిన్ను ప్రేమతో సంరక్షిస్తాడు. ఇతనికి అందరి యందు ప్రేమ-కరుణ లున్నాయి. కాబట్టి, ఇక ఏ చింతా పెట్టుకోకు. స్వస్థచిత్తడవుకా. నువ్వు ఇక్కడ భీమాబాయి ఇంట్లో ఉండు. ఒకటి రెండు రోజుల్లో నీ ఆరోగ్యం బాగవుతుంది. బెంగ పెట్టుకోకు" అని బాబా పాటిల్‌కు చెప్పాడు.

అతనికి, దాదాపు ప్రతి ఐదు నిముషాలకు రక్తవాంతులయ్యేవి. కాని ఆశ్చర్యంగా, బాబా వద్ద ఒక గంట సేపు కూర్చున్నా, అతనికి ఒక్కసారి కూడా వాంతి కాలేదు. బాబా అతని రోగాన్ని పరీక్షించలేదు. అంతేకాదు, అతని రోగం-దాని కారణం, దాని నిదానం గూర్చి అతను చేసిన ప్రయత్నం-ఇవేవీ కూడా బాబా పాటిల్‌ను అడగలేదు. కేవలం అతనిపై బాబా తన కృపాదృష్టిని ప్రసరింపచేశాడు. అంతే, ఆ చూపు అతని రోగాన్ని సమూలంగా తొలగించివేసింది.

మనిషి రోగగ్రస్తుడు కావటం, ఆరోగ్యవంతుడుగా ఉండటం, అంతా అతను చేసుకున్న పాపపుణ్యాలపై ఆధారపడి ఉంటుంది. అతని సంస్కారాలు నశించనంత వరకూ, మనిషి వ్యాధులను అనుభవించక తప్పదు. అలాగే అతనికి పుణ్య సంస్కారాలున్నంత వరకూ, అనుభవించవలసిందే. భోగంతో గాని కర్మలు క్షయం కావు. ఎవరు కూడా ఈ కర్మానుభవాన్ని తప్పించుకోలేరు. కర్మలను భోగించకుండా వాటిని నాశనం చేసుకునేందుకు మనిషికి మరో ఉపాయం ఏదీలేదు[1]. భీమాజీ పాటిల్‌కు కూడా అతని జన్మాంతరంలోని పాపకర్మమే, ఈ క్షయరోగంగా సంక్రమించింది.

1. ప్రారబ్ధం భుజ్యమానస్య జ్ఞానినో౽పి - అని శాస్త్రం చెబుతుంది. ఆత్మజ్ఞులు కూడా ప్రారబ్ధాన్ని అనుభవించవలసి ఉంటుంది. రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద- అందరూ ప్రారబ్ధాన్ని అనుభవించిన వారే. అయితే తటస్థులై అనుభవించారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





జీవులకు జననమరణాలు కూడా అవి చేసుకున్న కర్మల బట్టే ప్రాప్తిస్తుంటాయి. ఈ కర్మలు ప్రతి జీవి చచ్చినట్లు అనుభవించి తీరవలసిందే. కర్మలను భోగించకుండా, ఎవరు కూడా సంస్కారాల నుండి విముక్తులు కాలేరు. ఇది ప్రకృతి నియమం. అయితే ఒక అవకాశం ఉంది. విధివశాత్తు మనిషి ఒక మహాత్ముని దర్శించి, అతని అనుగ్రహం పొందగలిగితే అతని వ్యాధి నయమయ్యే అవకాశముంది. ఆ మనిషికి రోగం వచ్చిందంటే, అదతని ప్రారబ్ధమనే తెలుసుకోవాలి. ప్రారబ్ధంలో లేనిదే మనుషులకు ఏదీ రాదు, రోగాలు-భోగాలు-దుఃఖాలు-సుఖాలు అన్నీ ప్రారబ్ధానుసారంగానే జీవులకు లభిస్తుంటాయి. అయితే మహాత్ముల అనుగ్రహం ఎవరికి లభిస్తుందో, వారు ఆ రోగ బాధను అనుభవించకుండానే, ఆ రోగం నుండి ముక్తులౌతారు. బాబా పలుకులే చాలు. అవే రామబాణం. మరో ఔషధం చికిత్సలతో అవసరం లేదు. బాబా మాటలే సర్వరోగాలనూ హరించివేస్తాయి.

## మలేరియా రోగికథ

బాలగణపత్ అనే అతను దర్జీపని చేసుకుంటూ బ్రతికేవాడు. అతను బాబా భక్తుడు. ఒకరోజతను మశీదులోకి వచ్చి, బాబా ముందు కూర్చున్నాడు. ఎంతో దీనంగా బాబాతో తన బాధను విన్నవించుకున్నాడు. "బాబా, నన్ను మలేరియా రోగం చాలా కాలంగా పీడిస్తోంది. నేనెన్నో చికిత్సలు చేయించాను. ఎన్నెన్నో మందులు వాడాను. కాని ఈ రోగం నన్నసలు వదలటమే లేదు. బాబా నేనే జన్మలో ఏం పాపం చేశానో! ఇప్పుడనుభవిస్తున్నాను. బాబా, దయచేసి, నేనిప్పుడేం చేయాలో చెప్పు. ఈ రోగం నుండి నాకు ముక్తిని ప్రసాదించు" అని ఎంతో దీనంగా బాబాను ప్రార్థించాడు.

బాబా బాలగణపత్ దీనావస్థను చూసి కరిగిపోయాడు. అతని మలేరియా జబ్బుకు విచిత్రమైన చికిత్సను సూచించాడు. "నువ్వోపని చేయి, లక్ష్మీమాత ఆలయానికి వెళ్ళు. అక్కడ ఒక నల్లకుక్కకు పెరుగన్నం తినిపించు. అది పెరగన్నం తిన్న వెంటనే నీ రోగం మాయమవుతుంది" అని చెప్పాడు. ఆ మాటలు విని బాలగణపత్ ఆత్రంగా ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో వెదికి చూశాడు. అతనికి కాస్తంత అన్నం కాస్తంత పెరుగు కనిపించాయి. వాటిని కలిపి పెరుగన్నం తయారు చేశాడు. "సరే. పెరుగన్నం అయితే తయారు చేశాను. మరి ఇప్పుడు నల్లకుక్క దొరకాలి కదా! అది కూడా లక్ష్మీమాత ఆలయంలో, నేను వెళ్ళేసరికి ఉండాలి కదా? అని ఆందోళన చెందాడు. అతను ఆలయానికి వెళ్ళేసరికి, అక్కడతనికి తోక ఆడిస్తూ ఒక నల్లకుక్క ఎదురు వచ్చింది. దాన్ని చూసి బాలగణపత్ పరమానందం చెందాడు. అతను ఆ నల్లకుక్కకు పెరుగున్నం తినిపించాడు. ఆ తర్వాత విచిత్రంగా బాలగణపత్‌కు మలేరియా పూర్తిగా తగ్గిపోయింది. అతను ఆరోగ్యవంతు డయ్యాడు.



## బుట్టీ విరేచనాల కథ

బాపుసాహెబ్ బుట్టి ఎప్పుడూ నీళ్ళ విరేచనాలతో బాధపడేవాడు. వాంతులు కూడా అయ్యేవి. అతని బీరువా మందుల సీసాలతో నిండి ఉండేది. కాని ఏ ఒక్క మందూ పనిచేయలేదు. విరేచనాలు-వాంతులు ఏ మాత్రం తగ్గలేదు. బాబాకు బుట్టిరోగం విషయం తెలిసింది. వెంటనే అతన్ని తనవద్దకు పిలిపించుకున్నాడు. అతన్ని తనముందు కూర్చోబెట్టుకుని, "జాగ్రత్త! ఈ క్షణం నుండి నువ్వు బయటకు (టాయిలెట్) వెళ్ళ కూడదు. నీ వాంతులు కూడా వెంటనే ఆగిపోవాలి" అని హెచ్చరించాడు. అతని ముఖం ముందు చూపుడు వ్రేలును కదిలిస్తూ అతన్ని సూటిగా చూస్తూ, అవే మాటలతో మరల శాసించాడు. ఆ మాటల ప్రభావానికి ఆ వ్యాధులు రెండూ భయపడి తోకముడిచి పారిపోయాయి. బుట్టికి వెంటనే ఉపశమనం కలిగింది.

ఒకసారి గ్రామంలో కలరా వ్యాపించింది. బుట్టీ కూడా దాని వాతన పడ్డాడు. అతనికి విరోచనాలు, వాంతులు మొదలయ్యాయి. అతనికి తీరని దాహం ఏర్పడింది. డాక్టర్ పిళ్ళై తాను చేయగల్గిన చికిత్సలన్నీ చేశాడు. కాని బుట్టీకి జబ్బు ఏ మాత్రం తగ్గలేదు. చివరికి మరేంచేసేది లేక వారిద్దరూ కలసి బాబా దగ్గరికి వచ్చారు. బాబా, "పాలలో బాదాం, ఆక్రోట్, పిస్తా వేసి బాగా మరిగించు. అవన్నీ పాలలో కలిసి పోయిన తర్వాత, ఆ ద్రవాన్ని ఈ బుట్టికి త్రాగించు. అది త్రాగిన తర్వాత ఇతని దాహం తీరుతుంది. జబ్బు కూడా నయమవుతుంది" అని చెప్పాడు. డాక్టర్ పిళ్ళై బాబా చెప్పినట్లే చేశాడు. ఆ పాలమిశ్రమాన్ని త్రాగిన తర్వాత వెంటనే బుట్టీ బాధలన్నీ తొలగిపోయాయి. అతను మామూలు మనిషయ్యాడు. నిజంగా ఇదేనా కలరాకు చికిత్స!

## చెవి రోగి కథ

ఒకసారి ఆళంది నుండి ఒక స్వామి సాయిసమర్థుని దర్శనం చేసుకోవటానికి శిరిడీ వచ్చాడు. ఆ స్వామికి ఒకరకమైన చెవిరోగం ఉంది. దానికి అతను శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. కాని ఫలితం లేకుండాపోయింది. మాధవరావు దేశ్‌పాండే ఆ స్వామి చెవిపోటు గురించి బాబాకు మనవి చేశాడు. అది విని బాబా "అల్లా అచ్ఛా కరేగా-అల్లా అంతా బాగు చేస్తాడులే" అన్నాడు.

బాబా ఆశీస్సులు గ్రహించి, ఆ స్వామి 'పూనా'కు తిరిగి వెళ్ళిపోయాడు. ఎనిమిది రోజుల తర్వాత అతను ఒక ఉత్తరం రాశాడు, తనకు చెవిపోటు పూర్తిగా శీఘ్రమే తగ్గిపోయిందని ఆ ఉత్తరంలో తెలిపాడు. అయితే చెవికి ఉన్న వాపు మాత్రం ఇంకా తగ్గలేదు. శస్త్రచికిత్స ద్వారానే ఆ వాపు తగ్గుతుందని అతనికి వైద్యులు సలహా ఇచ్చారు. అందుకని ఆపరేషన్ కోసం అతను ముంబాయి వచ్చాడు. ఆ స్వామి తనకిదివరకు పరిచయమున్న డాక్టర్ వద్దకే వెళ్ళాడు. ఎవరికీ తెలియకుండానే, అజ్ఞాతంగానే బాబా అతనికి మేలుచేయాలనుకున్నాడు. ఆ డాక్టరు స్వామి చెవిని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పరీక్షించాడు. కాని అతనికి ఎలాంటి వాపు కనిపించలేదు. ఆ డాక్టర్ ఇక ఎలాంటి ఆపరేషన్ అక్కరలేదని స్వామికి చెప్పాడు. దానితో స్వామి ఆందోళనంతా దూరమైంది. ఆ విషయం తెలిసి అందరూ ఆశ్చర్యచకితులయ్యారు.

## అజీర్ణరోగి కథ

మశీదు సభామంటపంలోని నేలపైన రాళ్లు పరచటానికి ఎనిమిది రోజుల ముందు మాట ఇది. మహాజనికి హఠాత్తుగా అజీర్ణరోగం పట్టుకుంది. అతనికి నీళ్ల విరేచనాలు ప్రారంభమయ్యాయి. అయితే అతను ఈ విరేచనాలకు ఎలాంటి మందులు-మాకులు తీసుకోలేదు. ఎలాంటి ఇతర ప్రయత్నాలూ చేయలేదు. అంతా బాబాపై భారం వేశాడు. "సాయి సర్వజ్ఞుడు-అతనికి అంతా తెలుసు" నని మహాజని నమ్మకం. అందుకని బాబాకు ప్రత్యేకించి తన కష్టాలను చెప్పలేదు. "బాబా ఎప్పుడు తలచుకుంటాడో, అప్పుడే ఈ జబ్బు నయమవుతుంది. నేను తొందరపడట మెందుకూ?" అన్న అపార విశ్వాసంతో, అతను ఆ రోగాన్ని భరిస్తున్నాడు. "ప్రారబ్ధంలో ఏది అనుభవించాలో, అది అనుభవిస్తాను. కాని నిత్యపూజలు ఎంతమాత్రం ఆగడానికి వీలులేదు" అని కాకా ప్రతిరోజు దృఢంగా అనుకునేవాడు. తర్వాత తర్వాత విరేచనాలు మరీ ఎక్కువైపోయాయి. అతను వాటిని నియంత్రించుకోలేని స్థితికి వచ్చాడు!

MOHANPUBLICATIONS.COM

అలాంటి స్థితిలో మశీదులో ఆరతి ఇతర సేవలు ఆగకుండా కొనసాగేలా అతను మశీదులో ఒకమూల ఒకరాగి చెంబు నిండా నీళ్ళు పెట్టుకున్నాడు. అతనికి కడుపులో ఏ క్షణంలో అలజడి కలిగినా, వెంటనే నీటితోనున్న ఆ పాత్రను తీసుకుని, ఒక నిర్జన ప్రదేశానికి వెళ్లి, కడుపును శాంతపరచి తిరిగి వచ్చేవాడు.

ఒకరోజు మశీదు సభామండపంలో రాళ్లుపరిచేందుకు పనివారు పని మొదలు పెట్టారు. గునపంతో వ్రేటు వేశారు. ఆ శబ్దం వినగానే, బాబా వింతగా కేకలు పెట్టాడు. క్షణంలో అతను ఉగ్రనృసింహుడే అయిపోయాడు. "ఎవడ్రా గునపంతో తవ్వుతున్నదీ? వాని వీపు విరగగొడతాను" అంటూ బాబా తన సటాకాతో పైకి లేచాడు. బాబా ఉగ్రరూపం చూసి అక్కడున్న వారంతా భయంతో చెల్లాచెదురుగా పారిపోయారు.కాకా కూడా భయపడిపోయాడు.అతనుకూడా పారిపోదామను కున్నాడు. కాని బాబా అతని చేతిని గట్టిగా పట్టుకుని, అతన్ని పోనివ్వలేదు. "నువ్వెక్కడికి పోతావయ్యా? ఇక్కడే కూర్చో" అంటూ బాబా కాకాను తన ముందే కూర్చుండ బెట్టాడు. బాబా అందరినీ తిడుతూనే క్రింద పడి ఉన్న వేయించిన వేరుశనగలున్న సంచీని తీసుకున్నాడు.

ఆ సంచీలో సుమారుగా శేరు[1] వేరుశనక్కాయలుంటాయి. బాబా దానిలో చేయి పెట్టి పిడికిడినిండా ఆ పల్లీలు తీసుకుని, రెండు చేతులతో బాగా నలిపి,

1. సుమారు రెండు కిలోలు



గట్టిగా పొట్టును ఊదేసి, పలుకులను శుభ్రం చేశాడు. అలా శుభ్రం చేసిన పల్లీలను మహాజనికి తినమని ఇచ్చాడు. మహాజని అలాగే తినటం మొదలుపెట్టాడు. బాబా ఒక వంక పల్లీలను శుభ్రపరుస్తూనే, మరొక వంక అందరినీ తెగ తిట్టేస్తున్నాడు. మహాజని చేతుల్లో ఆ పల్లీలను పెడుతూ, బాబా "తినవయ్యా, తిను, తిను" అని అనసాగాడు. తాను కూడా కొన్నింటిని తినసాగాడు.

ఇలా ఆ సంచీనీ మొత్తం ఖాళీచేశాడు. పల్లీలన్నీ అయిపోగానే, బాబా, "నాకు దాహం వేస్తోంది. నీళ్లు తీసుకురా" అని కాకాకు చెప్పాడు. కాకా పాత్రనిండా నీళ్లు తెచ్చిఇచ్చాడు. బాబా వాటిలో కొంత త్రాగి, మిగతా నీటిని కాకాకు ఇచ్చాడు త్రాగమని. కాకా ఆ నీరు త్రాగుతుండగా, "ఇక వెళ్లు. నీ రోగమంతా పోయిందిలే" అన్నాడు. కాకా కున్న విరేచనాల రోగం మటుమాయమై పోయింది.

## కడుపునెప్పి రోగి కథ

హార్దా నగరంలో ఒక గృహస్థుడున్నాడు. అతనికి ఉదరశూల రోగం ఉంది. పదునాల్గు సంవత్సరాలుగా అతను ఆ శూలబాధతో కష్టపడుతున్నాడు. అతను శిరిడీకి వచ్చాడు. మశీదులోకి వచ్చి, శ్రీసాయి పాదాల్లో తన తలను పెట్టేసి, దీనంగా యాచించాడు.

బాబాకు అతనిపై కరుణ కలిగింది. అతని తలపై తన అభయహస్తం ఉంచాడు. అతనికి తన ప్రసాదంగా విభూతినిచ్చాడు. అతన్ని దీవించాడు. దానితో దత్తోపంత్‌కు ఉపశాంతి కలిగింది. మహారాజ్ అతణ్ణి కొన్నాళ్లు శిరిడీలోనే ఉండమన్నాడు. క్రమంగా అతని ఉదరశూల[1] పోటులు తగ్గిపోయాయి. పూర్తిగా మాయమయ్యాయి. భీమాజీ గురించిన కథను కొనసాగిద్దాం.

## భీమాజీకథ - 2వ భాగం

బాబా ఊదిని భీమాజీకి ఇచ్చాడు. కొంత ఊదిని పాటిల్ నుదిటిన రుద్దాడు. తర్వాత తన వరదహస్తాన్ని అతని తలపై ఉంచాడు. బాబా అతన్నిక విడిదికి వెళ్లమన్నాడు. పాటిల్ లేచి నెమ్మదిగా నడుచుకుంటూ స్వయంగా బండివద్దకు వెళ్లాడు. అతనికి తనలో ఏదో శక్తి వచ్చినట్లు అనిపించింది. ఆ తర్వాత అతను బాబా సూచించిన ఇంటికి వెళ్లాడు. అది చిన్నదే. కాని అక్కడుండటం బాబా దృష్ట్యా అతనికెంతో ముఖ్యం. ఆ ఇంటి నేలనంతా అప్పుడే చదును చేసినట్లుంది. అందుకే కాస్త తడి- తడిగా ఉంది. అలా ఉన్నప్పటికీ, పాటిల్ అక్కడే ఉండ నిశ్చయించాడు. అది బాబా ఆదేశం కదా!

అతను ఆ నేలమీద రెండు గోనె సంచులను పరిచాడు. ఆ గోనెసంచుల మీద తన పడకను వేసుకున్నాడు. ఆ పడకపైన ఆ రాత్రి హాయిగా-సుఖంగా నిద్రించాడు. ఆ రాత్రి ఒక వింత జరిగింది. భీమాజీకి ఒక కల వచ్చింది. ఆ కలలో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





అతను బాల్యంలో తనకు తెలిసిన ఒక ఉపాధ్యాయుణ్ణి చూశాడు. ఆ ఉపాధ్యాయుడు ఆతణ్ణి బెత్తంతో అదే పనిగా బాదసాగాడు. ఆ దెబ్బలకు ఆ విద్యార్థి వీపు చర్మం చిట్లిపోయింది. ఆ విద్యార్థికి ఒక పద్యం రావటం లేదు. ఆ పద్యాన్ని కంఠస్థం చేయించటానికి పంతులతన్ని శిక్షిస్తున్నాడు.

ఈ కల అయిపోయిన వెంటనే భీమాజీ మరో కల కన్నాడు. అది మొదటిదాని కన్నా భయంకరంగా ఉంది. ఒక అపరిచిత వ్యక్తి వచ్చి, బలంగా అతని ఎదపై కూర్చున్నాడు. ఆ వ్యక్తి భీమాజీ ఎదను రోలుబండగా భావించాడు. ఒక రుబ్బురాయిని తీసుకుని, దాన్ని అతని ఎదపై పెట్టి గట్టిగా రుబ్బసాగాడు. భీమాజీకి ప్రాణం పోతున్నట్లు, తానిక వైకుంఠయాత్ర చేస్తున్నట్లు అనిపించింది. చివరికి ఆ కల ముగిసింది. ఆ తర్వాత భీమాజీ కాసేపు సుఖంగా నిద్రించాడు. తెల్లవారు ఝామున సూర్యుడుదయిస్తుండగా, అతనికి మెలుకువ వచ్చింది. మేలుకున్న భీమాజీకి ఎంతో ఉత్సాహంగా అనిపించింది. అంతకు ముందతను ఆ తాజాతనాన్ని అనుభవించలేదు. అతను తన జబ్బు విషయం పూర్తిగా మరచిపోయాడు. కలలో అతను తన పాప కర్మల ఫలాన్ని పూర్తిగా అనుభవించాడు అతని జబ్బు పూర్తిగా నయమై పోయింది.

పాటిల్‌కెంతో ఆనందంగా ఉంది. తనకు పునర్జన్మ లభించినంతగా ఆనంది స్తున్నాడు. అతను లేచి, నెమ్మదిగా నడుస్తూ బాబా దర్శనంకోసం వెళ్లాడు. అతని కన్నులనుండి ఆనందబాష్పాలు వర్షిస్తున్నాయి. అతను తన శిరస్సును బాబా పాదాలపై ఉంచాడు.

MOHANPUBLICATIONS.COM

### సాయివ్రతం మొదలు

ఎవరికైనా ఏదైనా విపత్తువస్తే, వారు సత్యనారాయణ వ్రతం చేసి, ఆ విపత్తు నుండి బయటపడే ప్రయత్నం చేస్తారు. లేదా ఏదైనా కోరి వ్రతం చేస్తారు. పాటిల్ మాత్రం **సాయి సత్య వ్రతాన్ని** మొదలు పెట్టాడు. గురువారం ఉదయమే స్నానం చేసి, దీక్ష గ్రహించి, వ్రతం చేయసాగాడు. సత్యనారాయణ వ్రతంలో ఐదు కథలను చదువుతారు. అలాగే పాటిల్ కూడా సాయివ్రతంలో కథలు చదవసాగాడు. దాసగణూ రచించిన 'ఆర్వాచీన భక్త లీలామృతం'లోని సాయిచరిత్రను పారాయణం చేయసాగాడు. ఈ లీలామృతంలో 45 అధ్యాయాలున్నాయి. ఆ అధ్యాయాల్లో మూడు మాత్రం సాయినాథునికి సంబంధించినవి. అవే సాయిసత్య కథలుగా వ్రతంలో చెప్పుకోసాగాడు.

పాటిల్ తన బంధువులను-సోదరులను-మిత్రులను-పొరుగువారిని అందరిని ఆహ్వానించేవాడు. అందరితో కూడా ప్రతీ గురువారం నియమం తప్పకుండా సాయీ వ్రతాన్ని ఎంతో ఆనందంతో చేసేవాడు. సత్యనారాయణ వ్రతానికి, సాయివ్రతానికి తేడా ఏమీలేదు. అక్కడ నారాయణుడు దైవమైతే, ఇక్కడ సాయినాథుడు దైవం అంతే. పాటిల్ ఈ సాయి సత్యవ్రత సంప్రదాయాన్ని మొదటిసారిగా మొదలుపెట్టాడు.



తర్వాత అది ఆ గ్రామంలో ఆచారంగా మారిపోయింది. ప్రజలు ఒక్కరొక్కరుగా సాయివ్రతాన్ని చేసుకోసాగారు. మహాత్ములు ఇలా ఉంటారు సుమా! కరుణా హృదయులై ఉంటారు. భక్తుల జీవన గమ్యాలనే మారుస్తారు.

హేమాడ్‌పంత్ సాయికి శరణాగతుడౌన్నాడు. మహాత్ములకు-శ్రోతలందరికీ నమస్కరిస్తున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,<br>
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,<br>
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "భీమాజీ క్షయ నివారణం"<br>
అనే పదమూడవ అధ్యాయం (13) (సంక్షిప్తం) సంపూర్ణం॥<br>
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥<br>
॥శుభం భవతు॥<br>
॥హరిఃఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 14

## నాందేడ్‌లో ఉన్న రతన్‌జీ-మౌళీ సాహెబ్‌ల దక్షిణ వృత్తాంతం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### ప్రార్థన

జయ సాయినాథ సంతవర. జయజయ దయాళూ! గుణగంభీరా. జయ నిర్వికార. పరాత్పరా. జయ అపార. నిరవంధ్య. సాయినాథా, నీ భక్తులలో అసాధ్య దుర్వాసనల రూపంలో నున్న నిశాచరులను నీవు సంహరిస్తావు. సద్భావంతో నిన్ను దర్శించటానికి వచ్చిన నీ భక్తులు స్వానందమనే అమృతాన్ని సేవిస్తారు. అంతర్గత ఆనందంతో నిండిపోతారు.

మనిషిగా పుట్టి, ఆత్మజ్ఞానం పొందని వాని జీవితం వ్యర్థం. అతను కేవలం తల్లికి ప్రసవవేదనను కలిగించినవాడే అవుతాడు. జీవితం ఏ క్షణమైనా నశించి పోవచ్చు. కాబట్టి చాలా అప్రమత్తంగా-జాగ్రత్తగా-సావధానంగా ఉండాలి.



### రతన్‌జీ కథ

నిజాం నవాబు సంస్థానంలోని నాందేడు పట్నంలో రతన్‌జీ[1] అనే ఒక పార్సీ వ్యక్తి ఉన్నాడు. అతను పేరుగాంచిన వ్యాపారస్థుడు,అతనికి అపార ధనసంపదలున్నాయి. అంతర్గతంలో అతను భరించలేని చింతతో తపించేవాడు. ఈ లోకంలో నిజానికి ఎవరికీ పరిపూర్ణ సుఖం- ఆనందం-శాంతి ఉండవు. పుత్ర సంతానం లేని అతనికి సంపదలెన్ని ఉన్నా సుఖశాంతులు కరువయ్యాయి. అతనికి ఆడపిల్లలు పుట్టారు. వరుసగా పన్నెండుమంది ఆడపిల్లలు పుట్టారు. కాని మగ సంతానం మాత్రం కలగలేదు. అందుకని అతనికి కించిత్తు సుఖం కూడా లేకుండా పోయింది.

అతనికి దాసగణూ యందు శ్రద్ధా విశ్వాసాలూ మెండుగా ఉండేవి. దాసగణూకు తన అంతర్గత వేదననంతా తెలిపాడు. దాసగణూ అతనికి శిరిడీకి వెళ్లమని చెప్పాడు. అక్కడ అతని పుత్రేచ్ఛ ఫలిస్తుందన్నాడు.

దాసగణూ సలహాను స్వీకరించి, రతన్‌జీ శిరిడీకి చేరుకున్నాడు. బాబాను దర్శించాడు. సాయి పాదాలకు వందనం చేశాడు. బాబా, "నువ్విక్కడికి రావటానికి చాలా సమయం తీసుకున్నావు. నీకు ఇష్టం ఉన్నంత దక్షిణ నాకివ్వు. అప్పుడు నీ కోరిక నెరవేరుతుంది" అన్నాడు.

MOHANPUBLICATIONS.COM

### బాబాకు దక్షిణ

బాబావద్దకు ఎవరు వచ్చినా సరే, వారతన్ని దర్శించి, ప్రణామం చేసినతర్వాత, వారివద్ద బాబా దక్షిణ అడిగేవాడు. వారు హిందువులు-ముస్లింలు -పార్శీలు ఎవరైనా సరే. ఆ దక్షిణ కూడా ఇంతమొత్తం అనేది ఉండేది కాదు. వచ్చిన వ్యక్తి స్తోమతను బట్టి బాబా దక్షిణ అడిగేవాడు. ఒకర్ని రూపాయి, మరొకర్ని 50 రూపాయలు, ఇంకొకర్ని నూరు రూపాయలు, వేయి, లక్ష దానికన్నా ఎక్కువే అడిగేవాడు. బాబా అడిగినంత దక్షిణ ఇచ్చినప్పటికీ, అతను ఇంకా కావాలనేవాడు. ఆ వ్యక్తి వద్ద ఇంకా ఏమీ లేకపోతే, అప్పుచేసి ఇమ్మనేవాడు. ఆ వ్యక్తికి అప్పు పుట్టకపోతే, అప్పుడు అడగటం మానేవాడు.

### బాబా బోధ-బాబా వర్తనం

బాబా భక్తులతో, "ఎలాంటి చింతలు పెట్టుకోవద్దు. ఎలాంటి చింతలు లేకుండా నా ముందు కూర్చోండి. చాలు. ఈ లోకంలో అందరికీ ఎవరో ఒకరు తోడూనీడగా ఉన్నారు. కాని నాకు మాత్రం ఎవరూ లేరు. అల్లా, ఆ అల్లా ఒక్కడే నా వాడు. **తన ప్రాణం కన్నా మిన్నగా నన్నెవరైనా ప్రేమించగలిగితే, అలాంటి భక్తుడే నాకు కావాలి. అలాంటి భక్తుడు నాకేమైనా ఇస్తే, నేనతనికి దానికి వందరెట్లు**

1. రతన్‌జీ షాపుర్‌జీ వాడియా, మిల్ కాంట్రాక్టర్, నాందేడ్.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ఇస్తాను"** అని చెప్పేవాడు. బాబాకు అందరూ సమానులే. అతను ఎవరియందూ పక్షపాతం చూపేవాడుకాదు. బాబా ఎవరికైతే ఆజ్ఞ ఇస్తాడో, ఆ వ్యక్తి తన గర్వ అహంకార అభిమానాలను త్యాగం చేసి, పేదల ఇండ్లకు వెళ్లి, బాబా పక్షాన వారిని దక్షిణ అడిగేవాడు. భక్తులకు బాబా వినమ్రతను దక్షిణ పేరిట నేర్పించేవాడు.

సాయి పూర్ణకాముడే అయితే, అతనికి దక్షిణ ఎందుకు? తన భక్తుల నుండి డబ్బు అడుగుతున్నప్పుడు అతణ్ణి నిష్కాముడని ఎలా అంటాం? రాయి-రత్నం-రాగి కాసు-బంగారునాణెం అన్నీ అతనికి సమానమే అయినప్పుడు, అతను తన చేతులు డబ్బు కోసం ఎందుకు చాచాలి? అతను కేవలం ఆకలి తీర్చుకోవటం కోసమే భిక్ష అడుగుతాడు. వైరాగ్య దీక్షను పూనాడు. విరక్తుడు- నిరపేక్షుడై ఉన్నాడు. ఇలాంటి సాయి దక్షిణ ఎందుకు అడుగుతున్నాడు? అతని గుమ్మం ముందు అష్ట సిద్ధులు,[1] చేతులు జోడించి సేవ చేయటానికి సిద్ధంగా ఉంటాయి. నవనిధులు[2] అతని ఆజ్ఞకోసం వేచి ఉంటాయి. ఇలాంటి సాయి డబ్బు ఎందుకు అడుగు తున్నాడు? ఐహిక విషయాలను కన్నెత్తి చూడడు. స్వర్గాదుల గురించి అసలతనికి లక్ష్యమే లేదు. అతను సమ్యక్ దర్శి, విరక్తుడు. ఇలాంటి సాయికి డబ్బెందుకు?

MOHANPUBLICATIONS.COM

### ఎందుకు దక్షిణ ?

సాధువుకు దక్షిణ ఎందుకు? అతను నిష్కాముడై ఉండాలి. అతను ఫకీరై ఉండి కూడా, లోభం నుండి బయట పడక, ధనాన్నే నిత్యం ఆరాధిస్తున్నాడా ఏమి! మొదటిసారి అతన్ని దర్శించినప్పుడు దక్షిణ కావాలంటాడు. మరల అతని దర్శనం చేసుకున్నప్పుడు దక్షిణ ఇమ్మంటాడు. అతని వద్ద సెలవు పుచ్చుకుని వెళ్లిపోతున్నప్పుడు దక్షిణేదీ? అనడగుతాడు. ఇలా సాయి క్షణక్షణం దక్షిణ అడగటంలో అర్థమేమైనా ఉందా?

### ధన సంచయం

ధనసంచయం చేయవలసిందే. కాని దాన్ని ధర్మకార్యాలకు విని యోగించాలి. అయితే చాలావరకు ధనాన్ని క్షుద్ర విషయాలకు-ప్రాపంచిక కోరికలకు వ్యయం చేస్తుంటారు.మొదట్లో చాలాకాలం వరకు, బాబా ఏమీ అడిగేవాడుకాదు. కాలి పోయిన అగ్గిపుల్లలను ఏరుకుని, తన జేబులను నింపుకునేవాడు.అతని ముందెవరైనా ఒకటి రెండు పైసలుంచితే, వాటితో పొగాకు లేదా నూనె కొనుక్కునేవాడు. అతను బీడీలు, చిలుం తాగేవాడు.

1. అణిమ-మహిమ-గరిమ-లఘిమ-ప్రాప్తి-ప్రాకామ్య-ఇషిత్వా-వశిత్వా-ఇవి అష్టసిద్ధులు, మానవాతీత శక్తులు. అత్యంత చిన్నగా-అత్యంత పెద్దగా-అత్యంత బరువుగా-అత్యంత తేలికగా-కావటం, ఏదైనా పొందటం కోరిందెల్లా తీరటం-శాసించటం-వశం చేసుకోవటం, హనుమంతునిలో, బాలకృష్ణునిలో మనం వీటిని చూడగలం.
2. తొమ్మిది రకాల ధనసంపదలు. కుబేరుని వద్ద ఉంటాయి.



### బాబాకు పూజ మొదలు

తర్వాత, మహాత్ములను వట్టి చేతులతో దర్శించకూడదు. ఏదో దక్షిణ ఇవ్వాలి అని ఎవరో అన్నారు. దానితో సాయి దక్షిణ స్వీకరించసాగాడు. ఎవరైన అతనికి ఒక పైసా ఇస్తే, దాన్నతను తన జేబులో పెట్టుకునేవాడు. అయితే ఎవరైనా రెండు పైసలిస్తే, వాటిని వాపసు చేసేవాడు. ఇలా చాలాకాలం వరకు కొనసాగింది. అలా కొంతకాలం గడిచింది. సాయిబాబా పేరు ప్రఖ్యాతులు పెరిగాయి. గుంపులు గుంపులుగా భక్తులు రావటం మొదలు పెట్టారు. విధియుక్త పూజ మొదలైంది.

### త్యాగం-సేఠ్‌జీ కథ

బాబా దక్షిణ అడగటంలో అతనికి స్వార్థం ఏమీ లేదు. తన భక్తుల చిత్తం త్యాగం ద్వారా శుద్ధి చెందాలన్నదే బాబా ఆశయం. అందుకే దక్షిణ అడిగేవాడు.

సేఠ్‌జీ నుండి దక్షిణ అడిగే సందర్భంలో, శ్రీసాయి అతనికి సంబంధించిన ఒక పూర్వవృత్తాంతాన్ని తెలిపాడు. అది సేఠ్‌జీకి గుర్తుకు రాలేదు. అతను విస్మయం చెందాడు. "ఇంతకు పూర్వం నువ్వు నాకు మూడు రూపాయల, పధ్నాల్గు అణాలు ఇచ్చావు. అది నాకు బాగా తెలుసు. ఇంకా నా కివ్వదలుచుకున్న మొత్తంలో కొంత బాకీ ఉన్నావు. ఆ మిగిలిన డబ్బు నాకు దక్షిణగా ఇవ్వు" అన్నాడు బాబా. రతన్‌జీ బాబాను మొట్టమొదటిసారిగా ఇప్పుడే దర్శనం చేసుకుంటున్నాడు. ఇంతకు ముందు బాబానెన్నడూ చూడలేదు కూడా. మరి బాబా మాటల కర్థం ఏమిటీ? సేఠ్‌జీకి ఏమీ అర్థం కాలేదు.

ఎంత ఆలోచించినా, అలాంటిది పూర్వమెప్పుడూ జరిగినట్లు అతనికి తోచలేదు. రతన్‌జీ అయోమయంలో పడిపోయాడు. ఏది ఏమైనా, బాబా అడిగిన దక్షిణ చెల్లించాడు. వందనం చేశాడు. కాని అతని కా చిక్కుచిక్కు ముడిగానే ఉండిపోయింది. సరే, దాన్ని తానప్పటికి మాత్రం ప్రక్కన పెట్టేశాడు. తాను వచ్చిన కారణం బాబాకు చెప్పాడు. మరల వందనం చేసాడు. రెండు చేతులు జోడించి ఒక ప్రక్కన కూర్చున్నాడు. సేఠ్‌జీ చాలా తృప్తిగా ఉన్నాడు. "బాబా, నా పూర్వజన్మ సుకృతం కొద్దీ, నీ పాద దర్శన భాగ్యం నాకు కలిగింది. బాబా, నేను దురదృష్టవం తుడను. అజ్ఞానిని. నాకు పూజలు-అర్చనలు-యజ్ఞాదులేవీ తెలియవు. విధి వశాత్తుగానే త్రికాలజ్ఞుడవు, ప్రాజ్ఞుడవైన నిన్ను దర్శించ గలిగాను. నా చింతకు కారణమేమిటో నీకు తెలుసు. దయామయా, బాబా, నా చింతను దూరం చేయి. ఓ కరుణాసాగరా, ఈ నీ అనన్య భక్తుడిని, నీ పాదాలకు దూరం చేయకు" అని సేఠ్‌జీ వేడుకున్నాడు. అతని ప్రార్థన విన్న సాయినాథునికి అతనిపై అనుగ్రహం కలిగింది తన వరద హస్తాన్ని అతని తలపై పెట్టి, "అల్లా నీ మనో వాంఛితాన్ని నెరవేరుస్తాడు" అంటూ సేఠ్‌జీని ఆశీర్వదించాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకొరకు



రతన్‌జీ నాందేడ్‌కు వెళ్లిపోయాడు. జరిగిన దంతా గణూదాసుకు వివరంగా చెప్పాడు. "ఈ బాబా మాటల్లో అంతరార్థం ఏమిటో నాకు వివరించు. ఈ రూపాయలేమిటో, ఈ అణాలేమిటో!! నేను ఎప్పుడతనికిచ్చాను? నాకీ రహస్యం బొత్తిగా అర్థం కావటం లేదు" అన్నాడు. దాసగణు దీర్ఘంగా ఆలోచించాడు. అతనికీ బాబా మాటల ఆంతర్యం బోధపడలేదు. దాసగణూకు ఒక 'ఔలియ' జ్ఞాపకం వచ్చాడు. అతని పేరు మౌలిసాహెబ్. రతన్‌జీ శిరిడీకి వెళదా మనుకున్నప్పుడు, మౌలిసాహెబ్ సేఠ్‌జీ ఇంటికి మామూలుగా వచ్చాడు. వారిద్దరికి పరస్పరం ఎంతో ప్రేమ ఉంది. ఆచారం ప్రకారం అతనికి పూలమాల, ఫలాలు–పానీయాలను సేఠ్‌జీ సమర్పించాడు. సేఠ్‌జీ అతనికి అల్పాహారం పెట్టాడు.

ఈ విషయమంతా తెలిసిన దాసగణూ అప్పుడా అల్పాహారానికి ఎంత ఖర్చయిందో చెప్పమన్నాడు. సేఠ్‌జీ నుండి వివరంగా తెలుసుకుని, ఖర్చయిన పైసా, పైసా లెక్కించి, చూశాడు. ఆ మొత్తం బాబా చెప్పిన దానికి వింతగా సరిపోయింది. మూడురూపాయల పద్నాల్గు అణాలు!

### మౌళీ మరియు బాబాలు ఒకరే

MOHANPUBLICATIONS.COM

సాయిమహారాజ్ ఒక వ్యక్తి, మౌళీ బువా మరొక వ్యక్తి, అనుకోవటం, అది ద్వైత భ్రమ. నిజానికి వారిద్దరి మధ్య భేదమేమీ లేదు. ఇద్దరూ ఒకటే. ఇద్దరికీ ఒకే జ్ఞానం ఉంది. ఒకే ఆత్మ ఉంది. ఒకే ఆలోచన ఉంది. ఇద్దరూ ఒకే చైతన్య ఘనులు. ఇద్దరూ ఒకే స్వభావం గలవారు. కాబట్టే పరస్పరం విషయాలను వారు తెలుసుకుంటారు.

రతన్‌జీకి దైవకృప లభించింది. అతనికి ఒక పుత్రరత్నం జన్మించాడు. అతను బ్రహ్మానందం చెందాడు.

హేమాడ్‌పంత్ అనన్యభావంతో శ్రీసాయి చరణాలకు శరణాగతుడౌ తున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,<br>
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,<br>
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,<br>
"నాందేడ్ రతన్‌జీ మౌళీసాహెబ్‌ల దక్షిణ వృత్తాంతం"<br>
అనే పదునాల్గవ అధ్యాయం (14) (సంక్షిప్తం) సంపూర్ణం॥<br>
॥శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు ॥<br>
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥



# శ్రీ సాయీ సచ్చరిత్ర – అధ్యాయం – 15

## దాసగణూ సంకీర్తనోపదేశం–చోళ్‌కర్ మొక్కు–బల్లి పలుకు

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### నిరాడంబరత

ఒకసారి దాసగణూ శిరిడీలో 'కథ' గానం చేయటానికి అంగరఖ, ఉత్తరీయం, తలపాగ ధరించి మశీదుకు వెళ్లాడు. అతని వేషధారణనను చూసి, బాబా "వహ్వా! పెండ్లికొడుకులా తయారయ్యా వయ్యా!" అన్నాడు. "ఔనూ, ఇలా అలంకరించు కున్నావు. ఎక్కడికి వెళుతున్నా వేమిటీ?" అని అడిగాడు బాబా. "నేను కథా కీర్తన చేయటానికి వెళుతున్నాను" అని దాసగణూ చెప్పాడు. "అలాగా! మరైతే, ఇంత ఆడంబరం ఎందుకయ్యా? అంగరఖా–ఉత్తరీయం–తలపాగ ఇవన్నీ ఎందుకు? కీర్తన చేయటానికి ఇవేమీ అక్కర్లేదు" అన్నాడు బాబా. "ఈ బట్టల్ని నా ముందే, ఇప్పుడే మార్చేయి. నీ శరీరానికింత బరువెందుకు తగిలిస్తావ్?" అని బాబా ఆదేశించాడు. దాసగణూ వెంటనే బాబా ఆదేశం పాలించాడు. ఆ దుస్తులను తీసి బాబా పాదాల ముందు పెట్టేశాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





## సాయిభక్తి ప్రచారకులు

ఆ క్షణం నుండి దాసగణూ కీర్తన కోసం నడుంకు ఒక ధోవతి కట్టుకో సాగాడు. పైన బట్టలేవీ వేసుకునేవాడు కాదు. మెడలో ఒక మాల[1] వేసుకునే వాడు. చేతుల్లో చిరుతలుండేవి. హరికీర్తనా పరులు బాహ్య వేషానికి ఆడంబరాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. వారి దృష్టి అంతా 'అంతఃకరణశుద్ధి'యందే ఉండాలి. దాసగణు మహాత్ముల పుణ్య పవిత్ర కథలను కీర్తనలు (హరికథలు)గా అల్లేవాడు. వాటిని ఉచితంగానే గానం చేసేవాడు. అలా అతను సంకీర్తనాపరునిగా (హరిదాసుగా) పేరు కెక్కాడు. అతను సాయిభక్తిని ప్రచారం చేయటంలో నిజంగానే మంచి ఉపకరణంగా మారాడు. సాయిచరణ భక్తి బాగా వ్యాప్తి చెందటానికి మూల కారణం భక్త శిరోమణి చాందర్కోర్. ముంబాయిలో దాని చుట్టుపట్ల ప్రాంతాల్లో సాయి భక్తి వ్యాపించటానికి మూల కారణం, ఈ ఇద్దరే.

## శ్రవణం-చోళ్కర్ కథ

ఒకసారి థాణేలోని శ్రీ కౌపీనేశ్వర మందిరంలో దాసగణూ కీర్తన సాగుతోంది. ఆ కీర్తన వింటున్న చోళ్కర్ ఒళ్లంతా ఆనందంతో పులక రించి పోయింది. **శ్రవణానికి ఫలం అజ్ఞానమా? జ్ఞానమా? అజ్ఞానాన్ని పెంచే శ్రవణం వ్యర్థం సుమా! మలినాన్ని తొలగించనిది శ్రవణం ఎలా అవుతుంది?** చోళ్కర్[1]కు మొదటి నుండి సాయి యందు ప్రేమ. అతను ఒక మామూలు ఉద్యోగస్థుడు. తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయేవాడు. ప్రభుత్వ ఆఫీసులో ఒక ఉన్నతోద్యోగం వస్తే బాగుంటుందని అతని కోరిక. దానికోసం భారమంతా బాబాపై పెట్టాడు.

## చోళ్కర్ మొక్కు

చోళ్కర్ శ్రీ సాయిచరణాలను స్మరిస్తూ, వినయంగా, "బాబా, నేను పర్మినెంటు ఉద్యోగిని కావాలంటే, దానికి సంబంధించిన ఒక పరీక్ష పాసవ్వాలి. నేను చాలా కష్టపడి తయారవుతున్నాను. నీ అనుగ్రహంతో, నేనా పరీక్ష పాసయితే, నీ పాద దర్శనం చేసుకుంటాను. నీ పేరుతో పటికబెల్లాన్ని ప్రసాదంగా పంచి పెడతాను. ఇది నా ప్రతిన" అని మొక్కుకున్నాడు.

అతని కోరిక నెరవేరింది. కాని తన మొక్కును వెంటనే చెల్లించలేక పోయాడు. కాబట్టి అతను దానికి శిక్షగా చక్కెర మానివేశాడు. తర్వాత అతనికి డబ్బు కుదిరింది. శిరిడీకి వెళ్లాడు. తన మొక్కుబడి చెల్లించి ఆనందించాడు. పటిక బెల్లాన్ని పంచి

1. పూలమాల లేదా తులసీమాల.

1. అతను చాలా పేదవాడు... శ్రద్ధావంతుడు. ఠాణా సివిల్ కోర్టులో పనిచేసేవాడు తాత్కాలిక గుమస్తాగా.



పెట్టాడు. కొబ్బరిని సమర్పించాడు. బాబా జోగ్‌తో, "ఇతనికి చాలా కప్పుల 'చాయ్' ఇవ్వు. ఆ 'చాయ్'లో బాగా చక్కెరవేసి ఇవ్వు" అని చెప్పాడు. ఈ ప్రత్యేక సూచన వినగానే, చోళ్కర్ ఆశ్చర్యచకితుడయ్యాడు. అతని కన్నులు ఆనందాశ్రువులను వర్షించాయి. అతను తన తలను బాబా పాదాలపై పెట్టాడు. చోళ్కర్‌కు బాబాకు మాత్రమే ఆ రహస్య కారణమేమిటో తెలుసు.

## సాయి బోధ

మీలో ఎవరైనా సరే, ఎక్కడున్నా సరే, నా ముందు భక్తితో చేతులు చాస్తే చాలు, నేను వెంటనే మీ చెంతన ఉంటాను. మీరు సప్తసముద్రాల అవతల ఎక్కడో ఉన్నా, అక్కడ మీరేం చేస్తున్నా, నాకు వెంటనే అదంతా తెలుస్తుంది. నేనెప్పుడూ మీకు తోడూనీడగా ఉంటాను. నేను మీ హృదయంలో ఉంటాను. నేను మీ అంతర్యామిని. మీ హృదయంలో నిరంతరం ఉండే ఆ 'నాకే' మీరు వందనం చేయాలి. అన్ని ప్రాణుల హృదయాల్లో ఉండే 'నేనే' నిజమైన నేను. మీకు-నాకు మధ్య భేదమేమీ లేదు. ఇలా నన్నెవరు తెలుసుకుంటారో, వారే నిజంగా ధన్యులు సుమా!" అంటూ బాబా బోధించేవాడు.

MOHANPUBLICATIONS.COM

## బల్లి చెల్లెలు కథ

ఒకసారి ఒక భక్తుడు, మశీదు గోడపై నున్న బల్లి పలుకు విన్నాడు. విని, మామూలుగా కుతూహలంతో అడిగాడు. "బాబా గోడపైన చాటున ఉండి, బల్లి పలుకుతోంది. దాని అర్థం ఏమై ఉంటుంది? ఏదైనా అపశకునమా?" అనడిగాడు. "ఈ బల్లికి చాలా ఆనందంగా ఉంది. ఔరంగాబాదు నుండి దీని చెల్లెలు, దీన్ని కలవటానికి ఇక్కడికి వస్తోంది" అన్నాడు బాబా. బాబా ఏదో నవ్వులాటకు ఇలా అంటున్నాడని ఆ భక్తుడనుకున్నాడు.

అంతలో ఔరంగాబాదు నుండి గుర్రం పైన ఒక పెద్దమనిషి వచ్చాడు, బాబాను ప్రశ్న అడిగిన భక్తుడు, ఈ క్రొత్త మనిషిని జాగ్రత్తగా గమనిస్తున్నాడు. ఆ పెద్దమనిషి తన వద్ద నున్న ఖాళీసంచిని దులిపాడు. సంచినీ అలా అతను దులపగనే, ఆ సంచీలో నుండి ఒక బల్లి బయటకు వచ్చింది. వచ్చి, వేగంగా గోడపైకి ఎగబ్రాకింది. అప్పుడు బాబా తనను అడిగిన భక్తునితో, "ఈ బల్లిని చూస్తుండు. ఇదే దాని చెల్లెలు."అని చెప్పాడు. ఈ క్రొత్త బల్లి, అరుస్తున్న గోడమీది బల్లి వద్దకు తోక ఆడిస్తూ ఆనందంగా వెళ్లి దాన్ని కలుసుకుంది. ఈ అక్కాచెల్లెల్లిద్దరూ చాలాకాలం తర్వాత కలుసుకున్నారు. అవి రెండూ మూతి కలుపుకుని ముద్దులు పెట్టుకున్నాయి. ఒకదానికొకటి హత్తుకొన్నాయి. వాటి ప్రేమకు ఉపమానం చెప్పటం కష్టం! అవి ఒక దానిచుట్టూ మరొకటి తిరిగాయి. అవి రెండూ కలిసి ఆనందంగా గిరికీలు కొట్టాయి. పైకి వెళ్ళాయి. అడ్డంగా పరిగెత్తాయి. మూలలకు పోయాయి. స్వేచ్ఛగా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాసాది గంథములకొరకు....



నృత్యం చేశాయి. ఔరంగాబాదు ఎక్కడ? శిరిడీ ఎక్కడ? ఈ సంఘటనను వివరించటం ఎలా సాధ్యం? పైగా ఈ గుర్రం మనిషి బల్లితో సహా హఠాత్తుగా ఎలా ఊడిపడ్డాడు? ఔరంగాబాగులోబల్లి ఎలాగో ఇతని సంచీలో దూరి ఉంటుంది. కాని ఆ భక్తుడు అడిగిన ప్రశ్నకు, దీని రాకకు ఎలా సంబంధం కుదిరిందీ? బల్లి ఎందుకు అరవాలీ? అతనికి అలా ప్రశ్నించాలని ఎందుకనిపించిందీ? బాబా దానికి జవాబు ఎందుకివ్వాలి? అది వెంటనే నిజం కావటం ఎమిటీ?

హేమాడ్‌పంత్ సాయికి శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "చోళ్‌కర్ మొక్కు-బల్లి పలుకు"

అనే పదునైదవ అధ్యాయం (15) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥ ॥హరిః ఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM







# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 16

## ఒక పరమలోభి బ్రహ్మజిజ్ఞాస-బ్రహ్మ స్వరూప వర్ణన

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### ప్రార్థన

రాజాధిరాజ చక్రవర్తీ! శాంతి సింహాస్థ మూర్తీ! స్వానంద సామ్రాజ్యాధి పతీ! గురు మహారాజా! నీకు అనన్య భక్తితో నమస్సులు. అభేద భక్తి, సహజస్థితి నీకు రెండు ప్రక్కలా వింజామరలు వీస్తాయి. స్వానుభూతి, సద్యః ప్రతీతి అత్యంత ఆదరంతో నీకు వీవనల గాలి విసురుతాయి. నీ స్వాత్మ స్థితి నీకు ఛత్రధారి. మాయామోహాలు, షడ్వికారాలు నీ వద్ద క్షణం కూడా నిలువవు. ఆఁహా నీ సభా సదస్సు సొంపు ఏమని చెప్పను! నాలుగువేదాలు, ఆరుశాస్త్రాలు, పదునెనిమిది పురాణాలు, నీ ఆస్థాన కవులు, నీ సభలో చిన్మయ చంద్రుడు ప్రకాశిస్తుంటాడు. స్వానంద సుఖం నీ సభంతా వ్యాపించి ఉంటుంది. విరక్తి-భక్తి-శుద్ధజ్ఞానం- శ్రవణం-మననం-నిధి ధ్యాసనం-ఆత్మాను సంధానం-సాక్షాత్కారం-అనే ఎనిమిది మంది మంత్రులు నిన్ను సేవిస్తూ ఉంటారు. నీ కంఠాభరణంలో శాంతి- దాంతి అనే దివ్యమణులు మిరుమిట్లు గొల్పుతున్నాయి. నీ మధుర వాణి వేదాంత సాగర సుధా తరంగిణి. నీ చేతిలో జ్ఞాన ఖడ్గమున్నది. దాని మొన వాడిగా-తేజో పూరితంగా ఉంది. ఆ ఖడ్గం నరకటానికి సిద్ధంగా ఉంది. దాన్ని చూస్తుంటే, భవ వృక్షం వగ-వగ వణికిపోతోంది. నిరంజనా, నీకు జయం. అవ్యయా, నీకుజయం. గుణాతీత యోగిరాయ, నీకు జయం.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## సద్గురువు

సద్గురు వెప్పుడూ పూర్ణకాముడై ఉంటాడు. గురువు శిష్యులను ప్రేమించి, వారిని నిష్కాములుగా మారుస్తాడు. అభిమానం- గర్వంతో ఎంత విలువైనవి ఇచ్చినా వాటి వైపు సద్గురువు అసలు చూడనే చూడడు. అయితే భక్తిశ్రద్ధలతో మనం ఏదైనా వారికర్పిస్తే వారెంతో ఆనందంతో స్వీకరిస్తారు. భక్తి శ్రద్ధలతో మనం సద్గురువులను సేవిస్తే, మనం బ్రహ్మసాయుజ్యం పొందగలం. **తత్త్వజ్ఞానాన్నిచ్చే వారే నిజంగా సద్గురువులు. ప్రాపంచిక కోరికలు తీర్చేవారు గురువులే కాదు.**

## బ్రహ్మజిజ్ఞాసి కథ

ఒకరోజు ఒకతను బాబా దర్శనం కోసం వచ్చాడు. నాకు అన్నీ ఉన్నాయి. నేను బాబాను బ్రహ్మజ్ఞాన మిమ్మని అడుగుతాను. అదొక్కటే నాకు లేనిది. అది సులభంగా లభించిందా, ఇక నేను ధన్యుడనై పోయినట్లే!" అని అనుకున్నాడు.

## బ్రహ్మజ్ఞానం

MOHANPUBLICATIONS.COM

అతని మిత్రుడొకరు, "బ్రహ్మమును తెలుసుకోవటం నువ్వనుకుంటు న్నంత సులువు కాదు. అందులో నీలాంటి లోభి (పిసినారి)కి అదసలు లభించనే లభించదు" అని హెచ్చరించాడు. "భార్యాబిడ్డలు – సంపదల్లోనే సుఖం ఉందని భావించే నీలాంటి వారికి బ్రహ్మము కేవలం ఒక భ్రాంతి మాత్రమే. అది నీకు శాంతి నివ్వదు. నువ్వు పిడికిలి గట్టిగా మూసుకుని ఉంటావు. ఒక్క పైసా కూడా విదిలించవు. నువ్వు పరమలోభివి, పిసినారివి. నీ ఈ కోరికను ఎవరూ తీర్చలేరు" అని హెచ్చరించాడా మిత్రుడు.

అయినా ఈ బ్రహ్మజిజ్ఞాసి శిరిడీకి పోనూ-మరల తిరిగి రానూ కలిపి టాంగాను మాట్లాడుకున్నాడు. శిరిడీకి వెళ్ళి, సాయి పాదాలను దర్శించాడు. సాయి అతన్ని చూసి, మధురంగా పలకరించాడు. "బాబా, నాకు బ్రహ్మమును చూపించు. నేనీ కోరికతోనే నీ వద్దకు వచ్చాను" అంటూ ఆ బ్రహ్మజిజ్ఞాసి, ఆ పరమలోభి బాబాను అడిగాడు. ఆ అభ్యర్ధన విని బాబా, "ఇక నువ్వేం చింతించకు, క్షణంలో నేను నీకుబ్రహ్మమును చూపిస్తాను, నీలాంటి జిజ్ఞాసువులు చాలా అరుదుగా ఉంటారు.చాలామంది ధనధాన్యాలు కావాలని కోరుకుంటారు. చాలామంది తమ రోగాలన్నీ తగ్గాలని కోరుకుంటారు. లేదా తమకు లోకంలో గౌరవం- అధికారం-సుఖం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటారు. తాత్కాలికం- క్షణికం అయిన ఐహికసుఖాలను మాత్రమే కోరి జనులు శిరిడీకి పరిగెత్తుకుని వస్తారు. నాలాంటి ఫకీరును ఆశ్రయించి భజిస్తారు. కాని బ్రహ్మము గురించి ఎవరు కూడా అడగనే అడగరు. ఇలాంటి ఐహిక సుఖవాంచాపరులు పుష్కలంగా ఉన్నారు. కాని నీలాంటి బ్రహ్మజిజ్ఞాసువుల కొరతను నేనూ అనుభవిస్తున్నాను. నీలాంటి బ్రహ్మమును కోరేవారి



కోసమే నేను ఎదురుచూస్తున్నాను. ఈ రోజు నాకా శుభసమయం దొరికింది అన్నాడు బాబా.

## 5 రూపాయలు కావాలి

తర్వాత బాబా అక్కడే ఉన్న ఒక కుర్రవానిని పిలిచాడు. పిలిచి, ఐదురూపాయల అప్పుకోసం నందువద్దకు పంపాడు. ఆ కుర్రవాడు నందు ఇంటికి వెళ్ళాడు. నందు ఇంటికి తాళం ఉంది. అది చూసి తిరిగి వచ్చి, ఆ కుర్రవాడు బాబాకు ఆ విషయం చెప్పాడు. అది విని బాబా, "అలాగా, సరేలే. నువ్వు ఆ కిరాణా కొట్టు బాలా[1] దగ్గరికి వెళ్ళు. అతను ఇంట్లోనే ఉండవచ్చు. వెళ్లి ఇందాక చెప్పినట్లే అతనికీ చెప్పు, వెంటనే డబ్బులు పట్రా. వేగం ఫో!" అని మరల కుర్రవాణ్ణి పంపించాడు. ఈ ప్రయత్నం కూడా ఫలించలేదు. ఆ కుర్రాడు వెళ్లేసరికి బాలా కూడా ఇంట్లోలేడు. ఆ కుర్రాడు తిరిగి వచ్చి, విషయమంతా బాబాకు తెలిపాడు. బాబా ఆ కుర్రవాణ్ణి మరల ఒకరిద్దరితరుల వద్దకు డబ్బుకోసం పంపించాడు. ఈ ఐదురూపాయలు తనకు అత్యంత అవసరం అన్నట్లుగా బాబా తొందరపడుతున్నట్లు కనిపించాడు. ఆ కుర్రవాడు వారి వద్దనుండి కూడా ఖాళీ చేతులతో తిరిగి వచ్చాడు. ఒక్క ఎఱ్ఱని ఏగాని కూడా బాబాకు దొరకలేదు.

ఆ బ్రహ్మార్థి జేబులో రెండువందల ఏభైరూపాయల నోట్లున్నాయని బాబాకు స్పష్టంగా తెలుసు. ఈ బ్రహ్మార్థి ఆ ఐదురూపాయలు ఇవ్వవచ్చు కదా, అప్పుగానే సుమా! కాని ఆ లోభికి బాబాపై నమ్మకం కుదరలేదు. డబ్బు మరల ఇస్తాడో, ఇవ్వడో నని అతని కనుమానం! అయినా అతనికి మాత్రం బాబా బ్రహ్మ జ్ఞానం ఇవ్వాలి. అదీ ఉచితంగా!

"బాబా, ఇంకా ఆలస్య మెందుకూ? వెంటనే నాకు బ్రహ్మంను చూపించు" అన్నాడు ఆత్రుతగా.

## బ్రహ్మజ్ఞానం-త్యాగం

అతని తొందర చూసి, బాబా అన్నాడు. బ్రహ్మము కోసం నువ్వు త్యాగం చేయాలయ్యా. బ్రహ్మజ్ఞాన మార్గం, చాలా చాలా కఠినమైనది. మనిషికి సంపూర్ణ వైరాగ్యం సిద్ధించాలి.సర్వ ప్రాపంచిక సుఖభోగాదుల్లో-పదవుల్లో పూర్తి విరక్తి ఏర్పడాలి. అలాంటి సంపూర్ణ విరక్తుడు మాత్రమే బ్రహ్మజ్ఞానానికి యోగ్యుడు. అలాంటి అధికార పురుషునికి, ఇక దేనియందూ ఎలాంటి ఆసక్తీఉండదు.

ఆత్మసంయమనం-ఆత్మచింతనం-ఆత్మా నాత్మ వివేకం లేనిదే బ్రహ్మమును పొందటం అసంభవం. ఇంతకన్నా మరో మార్గం ఏదీలేదు. తీవ్రమైన అభ్యాసం చేస్తూశ్రమించాలి. నీ ఎముకలు కూడా కరిగిపోయేంతగా సాధన చేయాలి. పరితపించాలి. అప్పుడే నీకు బ్రహ్మజ్ఞానం అనుభూత మౌతుంది.

1. శిరిడీలో ఒక కోమటి వ్యాపారి.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





## ఆత్మజ్ఞానం

దేహాన్నే ఆత్మగా భావించే, తాను వేరు – సృష్టివేరని అనుకునే దేహాత్మాభిమానికి ఆత్మజ్ఞానం లభించటం కష్టం. అతను పరబ్రహ్మమును పొందలేడు. వాక్కు మొదలైన ఇంద్రియాలన్నింటినీ లయం చేయాలి. తర్వాత ఆ మనసును క్షయం చేయాలి. ఆత్మను దర్శించనిదే, జీవికి శ్రేయస్సు లేదని జీవన్ముక్తులైన మహాత్ములు చెబుతారు.

ఆత్మ నిజానికి దుర్విజ్ఞేయం. దానిని కీర్తనల ద్వారా, ప్రవచనాల ద్వారా తెలుసుకోలేము. మేధాశక్తి కూడా ఇక్కడ ఉపయోగపడదు. సర్వత్రా నిష్కాములై ఉండేవారు, కేవలం ఆత్మజ్ఞానాన్నే కోరుకునేవారు. ఆత్మకోసమే దీక్షగా సాధన చేసేవారు, మాత్రమే ఆత్మలబ్ధిని పొందగలరు. సదా దుష్టకార్యాలు చేసేవారు, అశాంతులు, అసమాహిత (అస్థిర) చిత్తులు, చిత్తాన్ని ఏకాగ్రం చేయలేనివారు, వేదవేదాంగ వేదాంతశాస్త్ర పండితులైనా సరే ఆత్మను పొందలేరు. వారికది అసంభవం.

## బ్రహ్మము కోసం సాధనలు

బ్రహ్మము అంత సులువుగా ప్రాప్తిస్తుందా? పర్వతగుహల్లో, కొండల శిఖరాలపై ఉండి కఠిన తపస్సులు చేస్తుంటారు. యమనియమాదులతో కూడిన అష్టాంగ యోగసాధనలు చేస్తుంటారు. ఏకాంతంలో కూర్చుని ధ్యానం చేస్తుంటారు. ఇలాంటి సాధకులెందరో కఠిన సాధనలు చేసినా, ఎన్నెన్నో క్లేశాలు అనుభవించినా, రకరకాలుగా ప్రయాసపడినా ఆ బ్రహ్మమును తెలుసుకోలేక పోతున్నారు. ఇంత కఠిన సాధ్యమైన బ్రహ్మమును లోభమే మూర్తీ భవించిన నీలాంటి సామాన్యుడు ఎలా పొందగలడు?

## లోభికి బ్రహ్మము ప్రాప్తించదు

నీలాంటి ధనపిపాసి ఎన్ని కల్పాలకైనా బ్రహ్మ సాక్షాత్కారాన్ని పొందలేడు. ఒక ప్రక్క పరమార్థం గురించి శ్రవణం చేస్తూనే, మరో ప్రక్క నిరంతరం విషయ చింతనలో ఉండేవారికి, సదా సంసార ధ్యానం చేసేవారికి, ఆ ప్రాపంచికతయే–ఆ సంసారమే సాక్షాత్కరిస్తుంది" అని బాబా బోధించాడు.

హేమాడ్ మనస్పూర్తిగా సాయిచరణాల్లో శరణాగతుడౌతున్నాడు. సాయి కృపతో నిర్మలచిత్తం గల భక్తులు తమకు శ్రేయస్సును కలిగించే విషయాలను విందురుగాక!

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,<br>
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,<br>
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "బ్రహ్మజ్ఞాన కథనం"<br>
అనే పదునారవ అధ్యాయం (16) (సంక్షిప్తం) సంపూర్ణం॥<br>
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥ ॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥





MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర – అధ్యాయం – 17

## బ్రహ్మజ్ఞాన కథనం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

## శ్రేయం – ప్రియం

శ్రేయస్సు వివేకరూపమైనది. ప్రేయస్సు అవివేక రూపమైనది. శ్రేయస్సు విద్యారూపిణి. ప్రేయస్సు పూర్తిగా అవిద్యారూపిణి.కామినీ–కాంచనాల వెంట పరుగులు పెడుతుంటే, ఇంద్రియాలు విషయానురక్తమై పోతాయి. వివేక–వైరాగ్యాలు సంభవించవు. మనిషి ప్రేయస్సు నందే రక్తి కలిగి ఉంటాడు. ధీరులైన బుద్ధిమంతులు, వివేకులు, భాగ్యవంతులు శ్రేయస్సు నందే లగ్నచిత్తులై ఉంటారు. ప్రేయస్సుకు సర్వదా విముఖులౌతారు.

మందబుద్ధులు తమ లౌకిక యోగక్షేమాల కోసం, శరీర– పశు–పుత్ర–ధన–మానాదుల సుఖాలనే కోరుకుంటారు. అలా ప్రేయస్సును సాధించుకుంటారు. యజ్ఞయాగాల ద్వారా మనుషులు దేవతలను తృప్తి పరిస్తే, వారికి పిత్రులోకం లభిస్తుంది. అక్కడ తమ కర్మఫలాలను వారు భోగిస్తారు. కాని వారికి ఆత్మజ్ఞానం మాత్రం ప్రాప్తించదు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### లోభికి బాబా బోధ

"నీ జేబులో నేనడిగిన పైకం మొత్తానికి, ఏబదిరెట్లు డబ్బుంది. నువ్వు మాత్రం అలా కూర్చుని, తమాషా చూస్తున్నావు. ఆ డబ్బును నీ జేబునుండి బయటికి తీయి. నీ జేబులోనే బ్రహ్మము ఉన్నాడు". బాబా ఇలా అనగానే, ఆ పెద్ద మనిషి తన జేబులో చేయి పెట్టాడు. జేబులో నుండి నోట్ల కట్టను బయటకు తీశాడు. అన్నీ పది రూపాయల నోట్లే అవి! లెక్కిస్తే సరిగా ఇరువది ఐదు (25) నోట్లున్నాయి! అతను అంతర్గతంగా ఎంతో సిగ్గు చెందాడు. తన తలను బాబా చరణాలపై ఉంచాడు. "నీ బ్రహ్మజ్ఞాన మూటను కట్టివేసుకో. నీలోని లోభం పూర్తిగా నాశనం కానిదే, నువ్వు బ్రహ్మజ్ఞానాన్ని ఎప్పుడూ పొందలేవు. పుత్రపశ్వాది విత్తార్జన సక్త మనసు గలవారు బ్రహ్మజ్ఞానాన్ని ఎలా పొందగలరు? ద్రవ్య ఆసక్తి తొలగనిదే బ్రహ్మజ్ఞానం సంభవం కాదు. విత్తమోహం మహాకఠినమైనది. అది తృష్ణావర్తం (తృష్ణా అనే సుడిగుండం), దుఃఖజల భరితం. మదమత్సరాలనే మకరపూర్ణం. దాన్ని ఎదిరించటం చాలా కష్టం. నిస్పృహుడు ఒక్కడు మాత్రమే దీనినుండి తరించగలడు. బ్రహ్మానికి లోభం పెద్ద శత్రువు. ఈ లోభం ధ్యానానికి అవకాశమే ఇవ్వదు. ఇక మనకు విరక్తి, ముక్తి ఎలా సంభవమవుతుందీ?

లోభిష్టి ఎప్పుడూ ఆచారభ్రష్టుడై ఉంటాడు. లోభానికి శాంతి, సుఖం, తృప్తి, సమాధానం ఏమీ తెలియవు. అది మనిషికి నిశ్చింతనివ్వదు. ఒక్కసారి లోభం మనసులో ప్రవేశిస్తే చాలు, ఇక ఆధ్యాత్మిక సాధనలన్నీ ఆగిపోతాయి. నిషిద్ధ దుశ్చర్యలను నిరంతరం చేసేవారి చిత్తం సమాహితమై ఉండదు. వారికి శాంతి-సుఖం అసలు ఏర్పడవు. వీరు సదా దుష్కర్మల్లోనే మునిగి ఉంటారు. ఇంద్రియ విషయ సుఖాల బురద గుంటలో నిత్యం పొరలుతూ ఉంటారు. వీరు తమ హితాహితాల గురించి అసలు పట్టించుకోరు. ఫలేచ్ఛయందు నిర్విణ్ణులు (విరక్తులు) కాకపోతే మాత్రం బ్రహ్మజ్ఞాన ప్రయత్నాలన్నీ వ్యర్థమై పోతాయి. వీరికి ఆత్మజ్ఞానం ప్రాప్తించనే ప్రాప్తించదు.

రాత్రింబవళ్లూ దేహాభి మానంతో సతమతమయ్యేవారు, నిరంతరం విషయ చింతనలో మునిగి ఉండే వారు, వారికి గురూపదేశం వ్యర్థమై పోతుంది. వారు ఇహపరాలను (లౌకిక- పారమార్థికాలను) రెంటినీ కోల్పోతారు. చిత్తశుద్ధి ఏర్పడనిదే, పరమార్థ సాధనకు పూనుకోవద్దు. అలాంటి వారు జ్ఞానంతో గర్విష్టులౌతారు. వారిసాధనంతా నిజంగా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఈ పవిత్ర మశీదులో కూర్చుని, నేను అసత్యభాషణం చేయనే చేయను" అని సాయిబాబా ఆ లోభి పెద్ద మనిషికి బోధచేశాడు.

### సాయి స్వభావం

సాయినాథుడు కేవలం శుద్ధ ప్రేమాధీనుడు సుమా! సాయినాథుడు అందరికీ మాతృమూర్తి. అతనికి ఆప్తులు-ఇష్టులు, పిల్లలూ-పాపలూ ఎవరూ లేరు. అతనికి

MOHANPUBLICATIONS.COM



ఇల్లూ-వాకిలి; ఇల్లాలూ-సుతులు అసలు లేరు. అయినా అతను ఈ ప్రపంచంలో ఉన్నాడు. అతను వ్యవహారిక జీవితం గూర్చి ప్రజలకు శిక్షణ ఇచ్చేవాడు. శిరిడీలో చాలాకాలం వరకూ ఈ మహాత్ముని నిజమైన విలువను ఎవరూ గుర్తించలేదు.

### సాధనా మార్గం

శబ్దశ్రవణ, స్పర్శ సంవేదన, సుగంధ ఆఘ్రాణాన, బాహ్యాంగ దర్శన-ఇలాంటి బాహ్య విషయసేవనలో సుఖం పొందుతూ ఉన్నంత వరకూ, ఈ ఇంద్రియ విషయాలను నిరోధించటం అసాధ్యం. ఇంద్రియ నిరోధం జరగనిదే, స్వభావ ప్రవృత్త పరావర్తనం (ఇంద్రియ విషయాల నుండి స్వాభావిక విముఖత) సంభవం కాదు. ప్రత్యక్ రూప అవలోకనం (ఆత్మ దర్శనం); తత్ బోధనం (ఆత్మజ్ఞానం) కూడా శక్యం కావు. మునుముందుగా సర్వ ఈషణల (కోరికల) నుండి విహీనుడు కావాలి. తర్వాత సద్గురువుకు అనన్య శరణాగతి చేయాలి. ఇలాంటి దృఢ శ్రద్ధాసంపన్నులైన వారే, ఆత్మ విజ్ఞానానికి సత్పాత్రులు సుమా! శ్రోత్రాది పంచ జ్ఞానేంద్రియాలు, తమ తమ విషయాల నుండి నిరాసక్తం కావాలి. మనసు సంకల్ప వికల్ప రహితం, నిశ్చలం కావాలి. బుద్ధి తన నిశ్చయ వ్యాపారాన్ని (నిర్ణయించే కార్యాన్ని) విరమించాలి. అప్పుడు అదే పరమగతి అవుతుంది. అదే నిర్వికార బ్రహ్మస్థితి. అదే మోక్షం. బుద్ధి నిశ్చయశూన్యం అయిన వారికి, చిత్తం చైతన్యాన్ని దర్శించే వారికి (సెల్ఫ్ ఎవేర్‌నెస్ గలవారికి) ఆత్మజ్ఞానం ప్రాప్తింతుంది.

ఇంద్రియ విషయాల నుండి చిత్తాన్ని, నెమ్మది నెమ్మదిగా వెనక్కి మరల్చాలి. ఆత్మరూపంలో స్థిరం చేయాలి. అప్పుడే ఆత్మజ్ఞానం సాధ్యమవుతుంది. ఇహాముత్ర పలభోగ విరాగుడు-హర్షశోకాది ద్వంద్వత్యాగుడు-అయిన బుద్ధిమంతుడు మాత్రమే నిజంగా భోగించ గలడు ఇదే **అధ్యాత్మయోగం.**

### సాయిబోధ

"కించిన్మాత్రం కూడా చింతించవద్దు. సదా ఆనంద భరితులై ఉండండి. ఆమరణాంతం కూడా మీరసలు చింతలకు-ఆందోళనలకు లోను కానే కావద్దు" అని బాబా నిత్యం ఉపదేశించేవాడు.

"హితవాక్కులను పదే పదే వినాలి. సదా కరుణ ప్రేమలు కలిగి ఉండాలి. సర్వదా పరోపకారం చేస్తుండాలి" ఇలాంటి శాస్త్ర వచనాలను బాబా స్వయంగా ఆచరణలోపెట్టేవాడు. తదనుగుణంగా ప్రవర్తించేవాడు.

### స్వయంగా బంధించుకున్నాం

మనకు మనమే ఆత్మబోధ చేసుకోవాలి. మనం శుద్ధ బ్రహ్మ స్వరూపులం -అని గుర్తించాలి. పంజరంలో చిలుక అడ్డంగా ఉన్న చువ్వను కాళ్లతో గట్టిగా పట్టుకుని తలక్రిందులుగా వ్రేలాడుతూ బాధ పడుతుంటుంది. అలాగే మనం కూడా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దేహ సాంగత్యంతో బద్ధులమైపోయి భయశోకాలకు లోనవుతున్నాం.మనకు మనమే సావధానులం కావాలి. మన స్వరూపాన్ని మనకు మనమే దర్శించుకోవాలి. 'నాది-నీది' అన్న భావనలు నీకున్నంత వరకూ, నీకు నీ నిజహితం తెలియదు. వీటిని వదలి వేయి. దేహాభిమానాన్ని తుడిచిపెట్టు. నీ నిజస్వరూపం వైపుకు తిరుగు. సదా సావధానుడవై ఉండు. పరమపురుషార్థాన్ని సాధించు. వీలయిన ప్పుడెల్లా ఏకాంతంలో ఉండు. ఈ సంసారం నిస్సారం అని దృఢంగా నిశ్చయించుకో. నిరంతరం అధ్యయనంలో ఆత్మచింతనంలో గడుపు.

### బాబా బోధనారీతి

ఆ బ్రహ్మర్థిని మిషగా పెట్టుకుని, సాయిబాబా అలా తన భక్తులకు బ్రహ్మనిరూపణ బోధ చేశాడు. జీవ బ్రహ్మ ఏకత్వాన్ని వివరించాడు. సమర్థసాయి జ్ఞాన నిధి. భక్తుల బుద్ధి సామర్థ్యాన్ని ముందు నిర్ధారించుకుంటాడు. పాత్ర శుద్ధిని గమనిస్తాడు. పాత్ర శక్తి సామర్థ్యాలను-శుద్ధిని బట్టి జ్ఞానాన్ని నింపుతాడు. సాయి పూర్ణ అంతర్జ్ఞాని. అతనికి అందరి విషయం ముందే తెలిసి ఉంటుంది. ఎవరికి ఎలాంటి సాధన యోగ్యమైనదో, వారికి ఆ సాధనను బోధిస్తాడు. మనం వయసులో పెద్ద వారమైనా, సిద్ధుడైన సాయి ముందు, మనం పసిపిల్లల కన్నా చిన్నవారమే. అందుకే మనకు హాస్య వినోదాల యందు ఇష్టం ఉంటుంది. బాబా వినోదనిధి. భక్తులకు ఏమి కావాలో, దానిని బాబా వారికి పుష్కలంగా ఇస్తాడు.

సుబుద్ధులు-మందబుద్ధులు అందరూ కూడ ఈ అధ్యాయాన్ని చదివి ఆనందాన్ని అనుభవిస్తారు. ఈ అధ్యాయ విషయాన్ని విని, అందరూ మరింత వినాలని కోరుకుంటారు. దీనిని మననం చేస్తూ, వారు పరమానందానుభూతిని చెందుతారు. దీనిని మరల మరల చదివితే, పారమార్థిక మార్గజ్ఞానం కలుగుతుంది. నిరంతరం నిధి ధ్యాసనం చేస్తే దీన్ని, మహాదానందం, అఖండ నిర్బాధ సౌఖ్యం ఏర్పడుతుంది. హేమాడ్ సాయి చరణాల్లో శరణాగతుడౌతాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "బ్రహ్మజ్ఞాన కథనం"
అనే పదునేడవ అధ్యాయం (17) (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు॥
॥శుభం భవతు॥ హరిఃఓమ్ తత్సత్॥



MOHANPUBLICATIONS.COM

## శ్రీ సాయీ సచ్ఛరిత్ర - అధ్యాయం - 18

### సాఠే వృత్తాంతం - రాధాబాయి ఉపవాసం - హేమాడ్‌కు సమాధానం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### ప్రార్థన

సద్గురువుకు జయమగును గాక. జయము, జయము అనాద్యనంతునకు. జయము జయము ద్వంద్వాతీతునకు. జయము జయము వికారరహితునకు.

### బాబా మార్గం

ఇక నాకు సంబంధించిన కథను చెబుతాను. బాబా నన్ను అనుగ్రహించిన రీతిని వర్ణిస్తాను.ఆయా భక్తుల అధికారిక స్థితులను యోగ్యతలను బట్టి, బాబా వారి, వారికి తగిన సాధనా మార్గాలను చూపించేవాడు. ఆ మార్గాలకు తగినట్లే ఉపదేశించేవాడు. బాబా భక్తుల శ్రేయస్సు కోసం, వారికి ఇష్టమున్నా లేకున్నా బోధ చేస్తుంటాడు. బాబా మార్గాలు రహస్యమైనవేమీ కావు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





## సాఠేకథ

ఒక పెద్దమనిషి వ్యాపారంలో దాదాపు అంతా పోగొట్టుకున్నాడు. మానసిక శాంతిని కోల్పోయాడు. ఆ కష్టదశలో అతని స్నేహితులు నువ్వొక్కసారి శిరిడీకి ఎందుకు వెళ్లకూడదు!? అక్కడ సమర్థసాయినాథుని దర్శనం చేసుకో అని సలహా ఇచ్చారు.

అతను శిరిడీకి వచ్చాడు. సాయినాథుణ్ణి దర్శించాడు. బాబా పాదాలకు ప్రణామం చేశాడు. వెంటనే అతని మనసు ఉపశమనం పొందింది. అతని ఉపనామం (ఇంటి పేరు) సాఠే. అతను గురుచరిత్రను పారాయణ చేయడం మొదలు పెట్టాడు. నియమ నిష్ఠలను పాటించసాగాడు. 'గురుచరిత్ర' సప్తాహ పారాయణం అయి పోయి తర్వాత, ఆ ఏడవరోజు రాత్రి స్వప్నంలో బాబా అతనికి తన దివ్యదర్శనం ఇచ్చాడు. ఆ దర్శనంలో బాబా గురుచరిత్రను తన చేతుల్లో పట్టుకుని, దాని అర్థాన్ని సాఠేకు వివరిస్తున్నాడు. సాఠే శ్రద్ధగా ప్రశాంతచిత్తంతో వింటున్నాడు. "నా జీవితంలో ఈ మలుపేమిటో!?" అనుకున్నాడు సాఠే. అతనికిదంతా పరమాశ్చర్యంగా ఉంది.

ఆ స్వప్నం ముగిసింది. సాఠే పూర్తిగా నిద్రమత్తు నుండి మేలుకున్నాడు. అతను కాకాసాహెబ్ దీక్షితుకు ఈ స్వప్నవృత్తాంతాన్నంతా వివరంగా తెలిపాడు. కాకా, దయచేసి బాబాను అడిగి తెలుసుకోవా!? నేను గురుచరిత్ర పారాయణాన్ని మరల కొనసాగించవలసి ఉంటుందా? లేక నేనింతవరకూ చేసిన పారాయణం సరిపోతుందా? అన్నాడు సాఠే.

కాకా బాబాకు సాఠే స్వప్న విషయం చెప్పాడు. బాబా, "పారాయణాన్ని మరల చేయమని చెప్పు అన్నాడు.

## హేమాడ్ పారాయణ కథ

అప్పుడు నేను బాబా పాదసేవ చేస్తున్నాను. బాబా వివరణను విన్న (హేమాడ్‌పంత్) నాలో ఏవేవో ఆలోచనలు చెలరేగాయి. "సాఠే ఒక సప్తాహం పారాయణం చేయగానే బాబా అతనికి స్వప్నదర్శనం ఇచ్చాడు. నేను దాదాపు నలుబది సంవత్సరాలుగా గురు చరిత్ర పారాయణం చేస్తున్నానే!! మరి బాబా నా విషయం ఎందుకు ఆలోచించటం లేదూ? ఒకరికేమో ఒక సప్తాహంలోనే బాబా అనుగ్రహం చూపిస్తాడా? మరొకరికేమో సప్తవర్షాలు[1] అయినా దయచూపడా?" అని నేను చింతించాను.

నా మనసులో ఇలాంటి ఆలోచనలు రాగానే, బాబా వాటిని పసి గట్టేశాడు! "నువ్వు శ్యామావద్దకు వెంటనే వెళ్లు. అతనివద్ద 15 రూపాయలు తీసుకురా! అం మరొక్కమాట నువ్వు వెంటనే తిరిగి రాకు. కాసేపు అతనితో గడుపు. మాట్లాడు. ఆ

1. హేమాడ్ బాబా వద్దకు వచ్చి ఏడు సంవత్సరాలయింది.



తర్వాత అతనివద్ద దక్షిణ తీసుకుని తిరిగిరా" అని చెప్పాడు బాబా. నేను వెంటనే బయలుదేరాను.

## హేమాడ్‌కు బోధ

నేను శ్యామా ఇంటికి వెళ్ళాను. శ్యామ నన్ను కూర్చోమని చెప్పి, లోనికి వెళ్ళాడు. నేను కూర్చుని, అక్కడున్న ఏకనాథభాగన్ని తీశాను. ఉదయం నేనా పుస్తకాన్ని చదువుతూ మధ్యలో ఆపివేశాను. నేను ఎక్కడ ఆపివేశానో, ఆపుటలోనే అది తెరచుకుంది. అంటే బాబా దానిని పూర్తి చేయమని సూచిస్తున్నాడన్నమాట! నిత్యనియమాన్ని పాటించమంటున్నాడన్నమాట. రోజూ కొంత చదవటం నా నియమం. కాని ఆరోజు పూర్తిచేయలేదు.

## నియమభంగం

నేను నిత్యక్రమానుసారంగా, భాగవతాన్ని పారాయణం చేస్తుండేవాడిని. ఆ రోజు మాత్రం పారాయణంలో కాస్త విఘ్నం ఏర్పడింది. నేను ఒక కథను సగం వరకు చదివాను. అంతలో అందరూ మశీదుకు బయలుదేరారు. నేను చదువుతున్న పుస్తకాన్ని మధ్యలో ఆపివేసి పక్కనపెట్టాను. అందరితో పాటుగా నేనూ మశీదుకు పరిగెత్తాను. బాబా గోష్ఠిలో పాల్గొనాలని నేను ఆశించాను. కాని బాబా మనసులో మరొకటి ఉంది. భాగవత పారాయణాన్ని నేను మధ్యలోనే ఆపివేసి రావటం, ఇతర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వటం, బాబాకిది ఎంత మాత్రం నచ్చలేదు. అందుకే మధ్యలో ఆపివేసిన భాగవత పారాయణాన్ని పూర్తి చేయించటానికే బాబా, నాకు శ్యామా ఇంట్లో భాగవతంలోని ఆ పుటను చూపించాడు. ఆ పుట వద్దే నేను ఆపివేశాను మరి! బాబా మార్గాలు ఇలా అపూర్వంగా ఉంటాయి.

మాధవరావు తన పూజ ముగించుకుని వచ్చాడు. శ్యామా నుండి 15 రూపాయలు నాకు దక్షిణగా తీసుకురా. అని చెప్పి బాబా నన్ను పంపాడు" అని నేను చెప్పాను. మాధవరావుఆశ్చర్యపోయాడు. "నేను రూపాయలు ఇవ్వలేను వాటికి బదులుగా నేను వినమ్రంగా పదిహేను నమస్కారాలు పంపుతున్నాను. వాటినే నా దక్షిణగా బాబాకు ఇవ్వు" అని నాకు చెప్పాడు. "సరే, నీ పదిహేను నమస్కారాలను తీసుకెళ్లి, బాబాకిస్తాను. ఇక ఈ విషయం ముగిసింది. ఇప్పుడిక నాతో ఏమైనా మాట్లాడు" అన్నాను నేను.

## బాబా విధానం

ఈ సందర్భంలో నాకు కూడా ఒక మంచి కథ గుర్తుకు వస్తోంది. మన మనసులో ఎలాంటి కామన ఉన్నా, బాబా అది ఫలించేలా చేస్తాడని – మనం దీని ద్వారా గ్రహించవచ్చు. అప్పుడప్పుడు బాబా తన భక్తులను పూర్తిగా సంకటంలో పెడతాడు. వారి భక్తి ప్రేమలను తీవ్రంగా పరీక్షిస్తాడు. ఆ పరీక్షలో నెగ్గిన వారికే పరమార్థ ఉపదేశం చేస్తాడు" అని చెప్పాడు శ్యామా.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## హేమాడ్‌కు సంశయ నివారణ

'ఉపదేశం' అన్న మాట చెవులపడగానే, నాకు సాఠే 'గురుచరిత్ర' విషయం జ్ఞాపకం వచ్చింది. అది నా మనసులో మెరుపులా జిగేల్‌మని మెరిసింది. నన్ను శ్యామావద్దకు పంపటంలో బాబా ఆశయం ఇదేనేమో! మశీదులో గురుచరిత్ర పారాయణం విషయంగా నా మనసు చెదరిపోయింది. స్వల్పంగా పారాయణ చేయగానే బాబా సాఠేను అనుగ్రహించాడు. సంవత్సరాల తరబడిగా పారాయణం చేస్తున్నా నాకు ఉపదేశం ఇవ్వలేదు. ఈ చింతే నన్ను అశాంతి పాలు చేసింది. ఆ చింతను దూరం చేయటానికే బాబా నన్ను శ్యామా వద్దకు పంపించి ఉంటాడు. తర్వాత బాబా లీలా కథలు వరుసగా మొదలయ్యాయి. భక్తుల యెడల బాబాకున్న అపారకరుణను అవి వ్యక్తం చేశాయి. మాఇద్దరి హృదయాలూ ఆనందభరిత మయ్యాయి.

## రాధాబాయి ఉపవాసం కథ

శ్యామా ఒక కథ చెప్పాడు. ఒక స్త్రీ ఉండేది. ఆమె ఇంటి పేరు దేశ్‌ముఖ్. ఆమె బాబా దర్శన కాంక్షియై శిరిడీ వచ్చింది. ఆమె పేరు రాధాబాయి. ఆమెకు సాయి సమర్థుని గురువుగా పొందాలన్న తీవ్రకోరిక ఉంది. బాబా నుండి మంత్రోపదేశం పొందాలని, ఆమె అనుకుంది. ఆమెకు పెద్దవయసే ఉంటుంది. "బాబా నా చెవుల్లో మంత్రోపదేశం చేయాలి. అంతవరకూ నేను మరెక్కడికీ వెళ్లను. బాబా నన్ను స్వయంగా అనుగ్రహించాలి." మంత్రం సాయి తన నోటి ద్వారానే, నాకు చెప్పాలి. ఇతరుల ద్వారా నేనది గ్రమించను, అప్పుడది అపవిత్రమై పోతుంది. శ్రీసాయి సాధువుల్లో వరిష్ఠుడు, పవిత్రుడు. నన్ను స్వయంగా బాబా దీవించాలి" ఇలా నిర్ణయించుకుని ఆమె నిరాహారదీక్ష పూనింది.

ఆమె వృద్ధురాలు. ఆ ముసలివయసులో ఆమె ఈ కఠిన ఉపవాసవ్రతం పట్టింది. అన్నం మానేసింది. చివరకి నీరు కూడా త్రాగటం లేదు. బాబా తప్పక తనకు మంత్రోపదేశం చేస్తాడన్న విశ్వాసంతో ఉంది. మూడు దినాలు గడిచాయి. మూడు రాత్రులు వెళ్లిపోయాయి. ఆమె అలాగే ఉపవాసం ఉంది.

ఆమె చాలా బలహీనమైంది. నీరసించింది. ఈమె దుస్థితి చూసి మాధవరావు తెగ ఆందోళనకు లోనయ్యాడు. "ఇదేదో చెడుకే దాపురించిందనుకున్నాడు. ఈ ముసలామె చావుకు కూడా భయపడటం లేదే? ఏం చేయాలిప్పుడు?" అని కంగారు పడిపోయాడు. అతను మశీదుకు వెళ్లాడు.

"దేవా, ఆ ముసలామెకు, అదే ఆ దేశ్‌ముఖ్ తల్లికి, వయసు మీదపడింది. మూడు రోజులుగా అన్నపానీయాలు మానేసి ఉపవాసం చేస్తోంది. తన భారాన్నంతా నీపైననే వేసేసింది. అన్నపానీయాలు లేకపోతే, ఆమె చచ్చి ఊరుకుంటుంది. ఆమె ఒకవేళ చస్తే, నీకే చెడ్డ పేరు వస్తుంది. 'ఒక ముసలామె శిరిడీకి వచ్చింది. బాబా



దర్శనం చేసుకుంది. బాబానుండి మంత్రాన్ని ఆశించింది. కాని సాయిబాబా ఆమెను అనుగ్రహించలేదు. ఆమె చచ్చిపోయింది' అని అందరూ అంటారు. బాబా, ఇలాంటి చెడ్డ పేరు ప్రాకకుండా చూసుకోవాలి. ఆమెకేది హితకరమో దాన్ని ఆమెకు చెప్పేయి. ఆమెనెందుకు అనుగ్రహించవు? నీకు రాబోయే మచ్చను తుడిచి వేసుకునే ప్రయత్నం నువ్వెందుకు చేయవు? ఆమెకు బలశక్తులన్నీ తగ్గిపోయాయి. ఆమె ప్రాణం సన్ననిదారంతో వ్రేలాడుతోంది. ఆ ముసలామె వ్యర్థంగా చస్తుంది. నీకు మచ్చ వస్తుంది. ఈ ముసలామే కఠిన తపస్సు చేసేస్తున్నది. మేమంతా తెగ ఆందోళనకు భయాలకు లోనవుతున్నాం. దురదృష్టం కొద్దీ ఆ ముసలామే చచ్చిందే అనుకో, ఇక మాకందరికీ వస్తుంది ముప్పు. ఈ మొండి ఘటం తన్ను తాను నాశనం చేసుకోవటా నికి, వెర్రి ఆవేశంతో సిద్ధమౌతోంది. నువ్వు గనక కలుగజేసుకోకపోతే, ఆమె బతికి బట్టకట్టే ఆశే లేదు మాకు. దయచేసి నీ పెదవులతో ఆమె కేదైనాచెప్పి, పుణ్యం కట్టుకో" అని శ్యామ తన మనసులోని చింతనంతా వెళ్లబోసుకున్నాడు.

తర్వాత బాబా ఆమెకు ప్రేమతో తగిన ఉపదేశం చేస్తాడు. హేమాడ్ సాయిచరణాల్లో శరణు పొందుతాడు.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తిశ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీసాయి సమర్థ సచ్చరితంలో "సాయి అనుగ్రహం"

అనే పదునెనిమిదవ అధ్యాయం (18) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు॥

॥శుభం భవతు హరిః ఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 19

## హేమాడ్ పంత్‌కు బాబా అనుగ్రహ ప్రాప్తి

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### జ్ఞానం - భక్తి

రాత్రింబవళ్ళు బాబా 'అన్నింటికన్నా జ్ఞానమే శ్రేష్ఠం' అని ఉపదేశించే వాడు. అయినా సర్వసాధారణంగా అతను భక్తులకు భక్తి మార్గాన్ని అవలంబించ మని బోధించేవాడు.

### రాధాబాయి కథ

రాధాబాయి పట్టుదలచూసి బాబా ఆమెను అనుగ్రహించాడు. ఆమె మనసును మార్చాడు. బాబా ఆ తల్లిని పిలిపించుకున్నాడు. "అమ్మా, అలా ఉపవాసవ్రతం ఎందుకు పట్టుకుని కూర్చున్నావమ్మా! ఎందుకు తల్లీ! ఆత్మహత్యకు పూనుకున్నావ్?" అని అడిగాడు. వయసులో పెద్దవారైన స్త్రీలనందరినీ 'అమ్మా' అంటూ బాబా సంబోధించేవాడు. పురుషులను 'కాకా - బాపు - భాయి' అంటూ పలకరించేవాడు. అలా బాబా అందరి మనసులను ఆకట్టుకొనేలా వ్యవహరించేవాడు.నేనునీకొక అద్భుతమైన కథను చెబుతాను. దాన్ని వింటే, నీకెంతో ఆనందం కలుగుతుంది అన్నాడు."



### సాయిబాబా గురువు తీరు

"మా గురువు గొప్ప మహాత్ముడు, నేనతన్ని చాలా కాలం సేవించాను. కాని మా గురువు మాత్రం నా చెవిలో ఎలాంటి మంత్రం ఊదలేదు. మా గురువు నన్ను రెండు పైసలడిగాడు. నేను వాటిని వెంటనే ఇచ్చేశాను. శ్రద్ధా - సబూరీ (సహనం) - ఇవి రెండూ అతను అడిగిన రెండు పైసలు.

### సాయిబోధ - సబూరి

అమ్మా, ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పోవద్దు. కష్టాలు ఎదురైనప్పుడు, ఈ ధైర్యమే నిన్ను సురక్షితంగా దాటిస్తుంది.సబూరీ అన్ని భయాలనుండి విముక్తి కలిగిస్తుంది.సబూరి సద్గుణాల ఖని. సద్విచారాల రాణి. నిష్ఠ దాని సోదరి. సబూరి వినా మానవ జీవనం దైన్యప్రాయం. మనిషి పండితుడైనా, సద్గుణశీలి అయినా, సబూరి లేకపోతే అతని జీవితం వ్యర్థం.

MOHANPUBLICATIONS.COM

నేను గురుపాదాల్లో పన్నెండేండ్లు ఉండిపోయాను. నాకు అన్న వస్త్రాల కొరత ఎంతమాత్రం ఉండేది కాదు.అతని సాంగత్యంలో ఉండి నేనెంతగా ఆనందిం చానో, దానిని నేను వర్ణించలేను.నేనతని ముఖం వైపు చూస్తుంటే, నా కన్నులు ధ్యానంలో లీనమై పోయేవి. మేమిరువురం ఆనందానుభూతిలో ఉండిపోయే వారం.

మా గురువు నా చెవుల్లో ఏ మంత్రం ఊదలేదు. అలాంటిది నేను నీ చెవుల్లో ఎలా ఊదగలను?నాకు మంత్ర తంత్రాలులాంటి వేరే ఉపదేశాలు ఏమీ తెలియవు. అమ్మా, తిరిగి వెళ్ళు. కడుపునిండా తృప్తిగా భోజనం చేయి. నీ ప్రాణాలను బలి చేసుకోకు. నాలో అచంచల భక్తి విశ్వాసాలు కలిగిఉండు. అదిచాలు. నీ ఆధ్యాత్మిక వికాసం చేతికంది వస్తుంది. అనన్యచిత్తంతో నువ్వు భక్తిపూర్వకంగా నా యందు నీ దృష్టినుంచు. అప్పుడు నేనూ నీయందు నాదృష్టి నుంచుతాను". ఇలా ఆ వృద్ధురాలికి సాయిబాబా బోధచేశారు. ఆమె తన శిరస్సును మహారాజ్ చరణాలపై పెట్టింది. తన ఉపవాస వ్రతదీక్షను ఉపసంహరించుకుంది.

### హేమాడ్ కథ

ఈ కథను విన్నాను నేనెంతో ఆనందించాను. "ఇలాంటి బాబా కథలు ఎన్నెన్నో ఉన్నాయి. నిజంగా నేను నీకు ఎన్నని చెప్పగలనూ?" అని మాధవరావు అన్నాడు. ఇలా అతను చెబుతూ ఉండగానే, గంటల ధ్వనులు వినిపించాయి.

### బాబాకు పూజ

మధ్యాహ్న భోజనానికి ముందుగా, ప్రతీరోజూ భక్తులు మశీదుకు వెళతారు. బాపూసాహెబ్‌జోగ్ 'పంచారతి' పూజ చేస్తాడు. భక్తులు భక్తిపూర్వకంగా ఆరతి గానం చేస్తారు. ఈ గంటల మోత, ఈ ఆరతికి సూచనన్నమాట ! మేము సంతోషంతో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మశీదు మార్గం పట్టాము. స్త్రీలు మశీదు పై భాగంలో ఉంటారు. పురుషులు మశీదు క్రింద సభామండపంలో నిలబడతారు.

## పూజా సమయంలో బాబా-వర్తనం

బాబా తన మామూలు ఆసనంలోనే కూర్చున్నాడు. చిలుంను తీరికగా పీలుస్తున్నాడు. అతని ముందు జోగ్ నిలబడి ఉన్నాడు. పంచారతి ఇస్తున్నాడు. బాబాకు ఎదురుగా నేను కూర్చున్నాను.

నేను కథ చెప్పటానికి చాలా ఆతృత పడుతున్నాను. నేను చెప్పటం మొదలు పెట్టగానే, వినటానికి బాబా ముందుకు వంగాడు. నేను కూడా నా ముఖాన్ని ముందుకు దగ్గరగా చేసి, చెప్పటం మొదలు పెట్టాను. "బాబా, ఆ వృద్ధురాలి కథ ఉందే, అది నిజంగా పరమాద్భుతంగా ఉంది. ఆ కథ మిషతో నాకే ఉపదేశం చేసినట్లనిపించింది" అని చెప్పాను. బాబా చాలా ఆసక్తిగా "అలాగా, అయితే ఆ కథ మొత్తం చెప్పు అని ఆతృతగా అడిగాడు.

నేను బాబాకు మొత్తం కథను, వినిపించాను. బాబా కూడా చాలా ఆసక్తిగా ఆ కథను విన్నాడు. విని వెంటనే, "దీన్ని నీ మనసులో పదిలంగా పెట్టుకో" అని చెప్పాడు.

## సాయి బోధ – ధ్యానం

"ఆత్మజ్ఞానమే సమ్యక్ విజ్ఞానం. ఆ సమ్యక్ విజ్ఞానం ధ్యానం ద్వారానే సంభవం. ధ్యానమే ఆత్మానుష్ఠానం. తద్వారా చిత్త వృత్తులన్నీ సమాధాన మవుతాయి. ముందుగా నువ్వు సర్వ ఈషణల నుండి ముక్తుడవు అవ్వాలి. తర్వాత సర్వభూతస్థ ఆత్మను ధ్యానించాలి. అప్పుడు ధ్యానం చక్కగా కుదురుతుంది. ఈ ధ్యానం సంభవం కాకపోతే, నా సగుణ రూపాన్ని అనుసంధానం చేసుకో. రాత్రింబవళ్ళు నఖశిఖ పర్యంతమైన నాసర్వాంగ స్వరూపాన్ని నీ మనసులోకి తెచ్చుకుంటూ ఉండు. ఇలా నన్ను ధ్యానిస్తే, నీ మనసు క్రమంగా ఏకాగ్రమవుతుంది. నువ్వు బ్రహ్మంతో ఏకమవుతావు. అని బాబా ఉపదేశించాడు.

## సాయి వర్తనం – బోధ

ఆరతి గానం కూడా ముగిసింది. జోగ్ మిశ్రీని పంచటం ప్రారంభించాడు. బాబా తన అరచేతిని ముందుకు చాచాడు. దానిని తీసుకోవటానికి. జోగ్ బాబా చేతిలో పిడికిలినిండా మిశ్రీ పెట్టాడు. తన చేతిలో పడిన మొత్తం మిశ్రీని బాబా నా చేతిలో పోశాడు. "కథను శ్రవణం చేయి. ఆ తర్వాత దాని గూర్చి మననం చేయి. పిదప దానిని పదే పదే నిధి ధ్యాసనం చేయి. ఇలా మననం – ధ్యానం చేస్తే నీకు మహదానందం ప్రాప్తిస్తుంది." అని చెప్పాడు బాబా.



## సాయిబోధ – బాబా ఎలా తృప్తుడౌతాడు?

"పూర్వజన్మ బంధనం లేనిదే, ఎవరూ ఎక్కడికీ వెళ్లలేరు. కాబట్టి మనిషి, పశువు, పక్షి ఏదైనా నిన్ను చేరవస్తే, ఛీ కొట్టి తరిమి వేయకు. నీ వద్దకు ఎవరు వచ్చినా, తగినట్లుగా ఆదరించు. దాహార్తులకు మంచినీళ్ళివ్వు. క్షుధార్తులకు ఆహారమివ్వు. వస్త్రాలు లేని వారికి దుస్తులు ఇవ్వు. అనాశ్రితులకు, ఆశ్రయమివ్వు. ఇలా చేస్తే భగవంతుడు తృప్తుడౌతాడు. ఒకరు నిన్ను డబ్బు అడుగుతారు. నువ్వు ఇవ్వటానికి జంకుతావు. అప్పుడు ఇవ్వకు. అంతేగాని కుక్కలా అతన్ని చూసి మొరగబోకు. ఇతరులు నిన్ను నూటొక్క తీరుల నిందిస్తారు. కాని బదులుగా నువ్వు అలా కర్కశంగా గాయపరిచే మాటలు అనవద్దు. ఆ నిందలను నువ్వు ఓరిమితో భరిస్తే, నీకు అపరిమిత ఆనందం అనుభూతమవుతుంది. ఈ లోకం అడ్డదిడ్డంగా పోవచ్చు. కాని మనం మాత్రం తడబడరాదు. మనం మన నేలపై స్థిరంగా నిలిచి, ఈ విశ్వక్రీడను తిలకిస్తుండాలి. నీకూ – నాకూ మధ్యన ఉండే గోడను పూర్తిగా కూల్చివేయి. అప్పుడు మనకు దారి ఏర్పడుతుంది. నిరాటంకంగా మనం రాకపోకలు చేసుకోవచ్చు. 'నీవు – నేను' అన్న భావనే, ఈ గోడ" అని బాబా ఉపదేశించాడు.

MOHANPUBLICATIONS.COM

## సాయిబోధ – పరనింద వద్దు

ఒకసారి ఒకతను మరొకరి గురించి మాట్లాడుతున్నాడు. అలా మాట్లాడుతూ నిందిస్తూ – దూషిస్తూ ఉన్నాడు.

ఆ నిందకుడు తెల్లవారుజామున మల విసర్జనకు వెళ్లాడు. బాబా లెండికి వెళుతూ – వెళుతూ, ఆ నిందించే వ్యక్తి విషయం అడిగాడు. ఆ వ్యక్తి మలవిసర్జనకు కాలవగట్టుకు వెళ్లాడని కొందరు బాబాకు తెలిపారు. దైనందిన కార్యక్రమాలను ముగించుకుని, బాబా లెండీ నుండి తిరిగి వస్తున్నారు. నిందక భక్తుడు కూడా, కాలవగట్టు నుండి తన అడుగులను తన ఇంటివైపు వేయసాగాడు. ఈ ఇరువురు మధ్యలో కలుసుకున్నారు. అక్కడే కంచె ప్రక్కన ఒక పంది అశుద్ధాన్ని మృష్టాన్నంలా తినేస్తున్నది. బాబా దానిని తన చేతితో చూపించాడు. అది నాలుకను చప్పరిస్తూ తింటున్నది. "చూడండి, లోకుల అశుద్ధం దాని జిహ్వకు ఎంత మధురంగా ఉందో కదా ! ఇతరులను నిందించే వారు కూడా ఈ పందిలాంటివారే. నిందకులు ఇతరుల పాపాలను తింటారు. ఎంతో సుకృతం ద్వారా పొందిన దుర్లభ నరజన్మను తన ఆత్మఘాతుకానికి వ్యర్థం చేసుకుంటారు. అలాంటి వారికి ఈ శిరిడీ ఎలాంటి సుఖశాంతుల నివ్వగలదూ?" బాబా ఇలా చెబుతూ ఉన్నాడు. ఆ నిందక భక్తుని అంతర్గతం వెంటనే స్పందించింది. ఉదయం జరిగిన విషయమంతా అతనికి జ్ఞాపకం వచ్చింది. ఆ మాటలు అతని హృదయాన్ని కలచి వేశాయి. తన ఆ పనికి అతను సిగ్గుపడ్డాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మం...





అలా బాబా భక్తులకు నానారకాలుగా బోధనలు చేసేవాడు. సమయోచితంగా సందర్భాన్నిబట్టి ఆ ఉపదేశాలు ఉండేవి. బాబా అమూల్య మాటల విలువను మన హృదయంలో మూట కట్టుకుంటే, ఇక మన ఆధ్యాత్మ వికాసం అట్టే దూరం ఉండదు.

### బాబా నిచ్చెన ఎక్కటం

ఒకరోజు, మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు కురిపిస్తోంది. అప్పుడు బాబాకు ఏమి తోచిందో ఏమో! రాధాకృష్ణామాయి ఇంటికి ఆకస్మాత్తుగా వచ్చాడు. "త్వరగా ఒక నిచ్చెనను తీసుకురండి వెంటనే, ఇప్పుడే" అని బాబా ఆదేశించాడు. ఒకతను వెంటనే వెళ్లి, శీఘ్రంగా నిచ్చెనను తెచ్చి అక్కడ పెట్టాడు. బాబా ఆ నిచ్చెనను ఒక ఇంటికి ఆనించాడు. తానే దానినెక్కి, ఇంటికప్పు పైకి చేరుకున్నారు. అక్కడినుండి రాధాకృష్ణమాయి ఇంటిపైకప్పు పైకి వెళ్లాడు. ఆ కప్పును కూడా వేగంగా బాబా దాటి వేశాడు. ఆ సమయంలో రాధాకృష్ణామాయి చలి జ్వరంతో బాధ పడుతోంది. ఆమె చాలా అశాంతిగా - ఆందోళనగా ఉంది. అలా దాటి బాబా కప్పు చివరి వరకూ, చూరు వరకు వచ్చారు. నిచ్చెనను అక్కడికి తెప్పించుకున్నాడు. ఆ నిచ్చెన ద్వారా క్రిందికి దిగాడు. బాబా నేలమీద కాలు మోపగానే, అతను నిచ్చెన యజమానికి రెండు రూపాయలివ్వాలని జ్ఞాపకం చేసుకున్నాడు. ఆ విషయమే చెప్పి, క్షణం ఆలస్యం చేయకుండా ఆ డబ్బు ఇవ్వమని ఆదేశించాడు.

MOHANPUBLICATIONS.COM

ఆ నిచ్చెనతో అతను చేసిందేమిటీ? మహా అయితే రెండుచోట్ల దానిని గోడలకు అనించాడు. అంతే కదా, ఆ మాత్రం దానికి బాబా అంత డబ్బును అంత ఉదారంగా చెల్లించటం ఎందుకూ? "ఎవరినుండి కూడా కించి న్మాత్రం శ్రమను వట్టి పుణ్యానికే తీసుకోవద్దు సుమా" అని బాబా చెప్పాడు. "ఇతరుల నుండి పనులు తీసుకో. కాని వారి శ్రమను కూడా గుర్తించాలి. ఎవరి శ్రమను కూడా మనం ఊరికే వాడుకో కూడదు. దీన్ని నియమంగా పెట్టుకో" అని బాబా, వివరించాడు.

పంత్‌హేమాడ్ సాయి శరణులోకి వెళతాడు.

స్వస్తిశ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,శ్రీసాయి సమర్థ సచ్చరితంలో "మదనుగ్రహం" అనే పందొమ్మిదవ అధ్యాయం (19) (సంక్షిప్తం) సంపూర్ణం ॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు॥॥శుభం భవతు హరిః ఓమ్ తత్సత్॥

---

**బాబా తీరు:** జిజినార్కే పూనా ఇంజనీరింగ్ కాలేజ్‌లో ప్రొఫెసర్. బాబాకు అనన్య భక్తుడు. అతనిలా రాస్తాడు. "ఎన్నిసార్లు హెచ్చరించినా, భక్తులు తమ తప్పుడు మార్గాన్ని వదలి పెట్టి, సన్మార్గ గాములు కాకపోతే, బాబా వారిని వారికష్టాలకు వదలిపెట్టేవాడు. ఇదీ అతని తీరు. కఠినంగా ఉంటుంది. "గర్భం నుండి బయట పడిన శిశువు బొడ్డు నాడిని కత్తిరించాల్సిందే. సుమా" అనేవాడు బాబా. (బి.ఎన్. నరసింహస్వామి రాసిన, శ్రీ సాయి భక్తుల అనుభవాలు అనే భాగం నుండి)





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 20

## ఈశావాస్య ఉపనిషత్ సారం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### మధ్యాహ్నం బాబావర్తనం

మధ్యాహ్న ఆరతి అయిపోయినతర్వాత, మహారాజ్ మశీదు అంచు గోడ వద్దకు వచ్చేవాడు. ఎంతో కృపా దృష్టితో భక్తులకు ఊది పంచేవాడు. భక్తుల నుదిటిన తన చేయి బొటనవ్రేలితో బాబా ఊదిని పెట్టేవాడు. గుప్పిళ్లతో ఊదిని భక్తుల దోసిళ్లలో పోసేవాడు. భక్తుల యెడల బాబాకు ఎనలేని ప్రేమ ఉండేది. "భాఊ, వెళ్లు - భోజనం చేయి. అన్నా, ఇంటికి వెళ్లి తృప్తిగా భోజనం చేయి. మీరంతా ఇండ్లకు వెళ్లండి. ఇక భోజనాలు చేయండి" అని బాబా అందరికీ చెప్పేవాడు.

### దాసగణూ - ఈశావాస్యం కధ

'ఈశావాస్య భావార్థ" బోధిని అన్న పుస్తకాన్ని దాసగణు రాయటం మొదలు పెట్టాడు. రాస్తూ ఉండగా అతనికి కొన్ని సంశయాలు కలిగాయి. వాటిని శిరిడీలోని తన సద్గురువు చరణ సన్నిధిలో పెట్టాడు. బాబా అతని సంశయాలన్నీ విన్నాడు. "నువ్వు తిరిగి వెళ్లినప్పుడు, కాకా ఇంట్లో పనిమనిషి నీ సందేహాలను తీరుస్తుందిలే," అని చెప్పాడు.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఈ ఉపనిషత్తులో ఒకచోట దాసగణుకు ఒక విషయం అవగాహన కాలేదు. జ్ఞాని సుఖ దుఃఖాలలో సమత్వం కలిగి ఉంటాడన్నది – ఎలా సాధ్యమో అతనికి అంతుబట్టలేదు. ఈ విషయమై అతను పండితులను అడిగాడు. కాని వారు తృప్తికరంగా సమాధానం చెప్పలేకపోయారు.

### సాయి సంబోధనలు

బాఉ సాహెబ్ దీక్షిత్‌నే బాబా కాకా అంటాడు. కాకా మహాజనిని 'బడేకాకా (పెద్దకాకా) అనేవాడు బాబా. నానా సాహెబ్ నిమోణ్కరుని 'వృద్ధ కాకా' అని పిలిచేవాడు. బా ఉ సాహెబ్‌ను 'కుంటి కాకా' అని, అప్పుడప్పుడు 'బాంబ్యాకాకా' అనిబాబా సంబోధించేవాడు. సాయి మహారాజ్ భక్తులను అలా రకరకాల పేర్లతో పిలిచేవాడు. ఎప్పుడు ఏ పేరుతో పిలుస్తాడో ఎవరికీ తెలిసేది కాదు. అయితే ఈ పేర్లే ప్రచారమై పోయేవి. భక్తులుకూడా వాటిని సంతోషంగా ప్రేమతో అంగీకరించేవారు.

### ఈశావాస్య కథ

గణూదాసు పరమ చకితుడయ్యాడు. కాకా ఇంట్లోని పనిమనిషి సంశయం తీరుస్తుందా!? శృతుల అంతరార్థాన్ని తెలుపటానికి ఎంత ప్రజ్ఞ కావాలి! ఈ పనిమనిషి బుద్ధివివేకం ఏ పాటి! "మహారాజ్ బహుశ నవ్వులాటకు ఇలా అంటున్నాడేమో!" అనుకున్నారు చాలామంది. కాని గణూదాసుకు అలా అనిపించలేదు. బహుశ ఆ మాటలు సత్యమే కావచ్చు!

MOHANPUBLICATIONS.COM

గణూదాస్ పార్లేకు తిరిగి వచ్చాడు. కాకాసాహెబ్ దీక్షిత్ ఇంటికి వచ్చాడు. కాకా ఇంటి పనిమనిషి తన సందేహాన్ని ఎలా తీరుస్తుందో నన్న ఆతృత అతనిలో ఉంది. మర్నాడుదయం, గణూదాసు ఇంకా మంచం పైననే పడుకుని ఉన్నాడు. కాని మెలుకువతో ఉన్నాడు. అప్పుడొక కుణాచి అమ్మాయి, (కుణాచి కులపు అమ్మాయి) తన తియ్యని కంఠంతో మధురంగా ఏదో పాట పాడుకుంటోంది. ఆ పాట దాసు హృదయాన్ని ఆకర్షించింది. ఆ అమ్మాయిని చూడటానికి బయటకి వచ్చాడు. ఆ పిల్ల అంట్ల పాత్రలను తోమి శుభ్రం చేస్తోంది.

ఆ అమ్మాయికి ఎనిమిదేండ్లుంటాయి, చిరుగులు పడిపోయిన పాత చీర ఒకటి ఆ అమ్మాయి కట్టుకుంది. ఆ చినిగిన చీరలో ఉంటూ, ఆ అమ్మాయి ఒక నారింజరంగు చీర మహిమను, తన తియ్యని పాటలో వర్ణిస్తోంది.

బంగారు అంచున్న నారింజ రంగు చీర  
ఎంత ముద్దుగా ఉందో కదమ్మా ॥బం॥  
దాని అందం చూడు, దాని చందం చూడు  
దాని కొంగుసొంపులు సొగసులు చూడమ్మా  
ఒక్కసారి చూశావంటే, చూస్తూనే ఉంటావు  
దాని రంగులు–దాని హంగులు ఏమని చెప్పనమ్మా ॥బం॥



నారింజ రంగు చీర కాదమ్మా అది  
దేవతలు ధరించే బంగారు చీరమ్మా  
ఆ కొంగుల రంగుల తళతళలు చూడమ్మా  
అవి తళతళలు కావు, జిగేల్‌మంటున్న మెరుపులమ్మా ॥బం॥

ఆ అమ్మాయికి కడుపునిండా తిండి దొరకదు. ఒంటినిండా వస్త్రాల్లేవు. అయినా ఆ అమ్మాయి ఎంత ఉల్లాసంతో, ఆనందంతో ఆ నారింజరంగు చీర సౌందర్యాన్ని తలచుకుంటుందో. ఈ చీర తనది కాదు, తనకలాంటి చీర దొరికే అవకాశం కూడా లేదు. అది మరొకరి చీర. అయినా ఆ చీర సొగసులను తలచుకుంటూ ఆ అమ్మాయి ఎంతగా ఆనందిస్తున్నదో! ఆ అమ్మాయి దీనస్థితిని దాసగణూ చూశాడు. అయినా అంత దైన్యంలో కూడా ఆ అమ్మాయి ఎంత తృప్తిగా, సంతోషంగా, ఆనందంగా ఉందో!! దాసగణు హృదయం కరిగిపోయింది. మోరేశ్వర్ విశ్వనాథ్ ప్రధాన్‌తో, "చూడు చినిగిపోయిన ఆ చీర ఆమె శరీరాన్ని పూర్తిగా కప్పలేక పోతోంది. ఆమె కో మంచి చీరను ఇవ్వకూడదా? భగవంతుడు సంతోషిస్తాడు. నీకు పుణ్యం లభిస్తుంది" అన్నాడు.

మోరేశ్వర్‌ది కూడా జాలిగుండే. అతను వెంటనే ఒక సుందరమైన చీర ఆ అమ్మాయికి సంతోషంగా బహూకరించాడు. మరునాడు ఆ అమ్మాయి ఆ చక్కని చీర ధరించి వచ్చింది. ఆ చీరలో ఆ పిల్లఎంతో చక్కగా ఉంది. ఆ చీరను ధరించి, ఆ అమ్మాయి ఎంతో ఆనందంతో అలా అలా తిరగసాగింది. ఎగర సాగింది. పాడసాగింది. నృత్యం చేయసాగింది. కనిపించిన వారందరి చేతులు పట్టి గిర–గిరా తిరుగుతూ, ఆనందంతో కేరింతలు కొడుతూ ఉండిపోయింది. ఆ చీరలో ఆమె దివ్యంగా కనిపించింది. ఆ ఆనందం–ఆ ఉల్లాసం అంతా ఒక్కరోజే! మర్నాడు ఆ చీరను ఆ అమ్మాయిని విలువైన వస్త్రాల మధ్య భద్ర పరచుకుంది. మరల ఆ చిరుగుల పాతచీరనే కట్టుకుని వచ్చింది. అయినా ఆ అమ్మాయి ముఖంలో ఎలాంటి దైన్యం కనిపించలేదు. ఇదే దాసగణూను బాధిస్తోన్న అసలు సమస్య. 'నేను–నాది' అన్న భావం నుండి బయట పడు. అహంభావం లేకుండా కర్మలు చేయి. త్యాగ పూర్వకంగా భోగాలను భోగించు. ఇతరుల సొమ్మును– సంపదలను అభిలషించకు[1] అని ఈశావాస్యం చెబుతుంది.

నేను బాబా చరణాలను ఆశ్రయిస్తున్నాను.

।స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం, శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "ఈశావాస్య భావార్థ బోధనం" అనే ఇరవైయవ అధ్యాయం (20) (సంక్షిప్తం) సంపూర్ణం॥  
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

1. ఓం ఈశావాస్యమిదం సర్వం – యత్కించ జగత్యాం జగత్  
తేన త్యక్తేన భుంజీథా – మాగృధః కశ్యస్విద్ధనమ్ (ఈశోపనిషత్ మం.1)

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆదా.తి.క జో.తిప. వాసు. వెద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 21

## భాగ్యం కొద్దీ మహాత్ముల దర్శనం - సాంగత్యం - ఒక మామ్లత్ దార్ కథ - అనంతరావు కథ - ఒక లాయర్ కథ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### మహాత్ముల దర్శనం

శ్రీసాయిబాబాకు నమస్కారం. తమ భాగ్యం పండనిదే, ఎవరు కూడా సాధు మహాత్ములను కలుసుకోలేరు. ఆ మహాత్ముడు తన ప్రక్కనేఉన్నా సరే!

భగవంతుని అనుగ్రహం పొందిన వారు మాత్రమే సాధుసాంగత్యాన్ని ఆనందించగలరు. ఈశ్వర కృప లేకపోతే, ఇలాంటి సదవకాశం లభించటం చాలా కష్టం.

### మామ్లత్‌దార్ కథ

ఒక ఆంగ్ల విద్యావిభూషితుడైన పెద్దమనిషి ఉండేవాడు. అతను మామ్లత్‌దార్. తర్వాత అతను డిప్యూటీ కలెక్టర్ అయ్యాడు. బెళ్‌గాంవ్ దగ్గర వడ్‌గాంవ్ అనే ఊరుంది. ఆ ఊళ్లో ఒక సాధుపురుషుడున్నాడు. (కన్నడ అప్పా మహారాజ్) అతను (మామ్లత్‌దార్) ఆ సాధు దర్శనానికి వెళ్లాడు. అప్పుడు ఆ సాధువు చేతిలో 'విచార సాగర' మనే వేదాంత గ్రంథం ఉంది. ఆ వ్యక్తి కాసేపు కూర్చుని, తర్వాత



వెళ్లిపోవటానికి లేచాడు. అప్పుడా సాధువు సంతోషంతో, "సరే వెళుదువుగాని లే, ఈ పుస్తకాన్ని ఒకసారి చూడు. ఈ పుస్తకాన్ని చదివితే, నీ కోరికలన్నీ నెరవేరుతాయి. తర్వాత నీ ఉద్యోగరీత్యా నువ్వు ఉత్తర ప్రాంతం వైపు వెళతావు. దారిలో, నీ పుణ్యం కొద్దీ, నువ్వు ఒక సాధు మహాత్ముని దర్శనం చేసుకుంటావు. అతను నీకు ముందు మార్గం చూపుతాడు. నీ మనసుకు నిశ్చింతను-శాంతిని కల్గిస్తాడు" అని చెప్పాడు.

అతన్ని పూనాలోని జున్నార్‌కు బదిలీ చేశారు. అక్కడికి వెళ్లటానికి అతను నాణేఘాట్ పర్వతాన్ని దాటవలసి ఉంటుంది. దున్నపోతు నెక్కి మాత్రమే దానిని దాటగలం. దున్నపోతు మామూలు వాహనం కాదు గదా! దానిపైన కూర్చున్న తర్వాత, అది నడుస్తుంటే, అతని ఒళ్ళంతా హూనం హూనం అయిపోయింది. ఎలాగైతేనేం, ఆ దున్నపోతు ప్రయాణం ముగిసింది. జున్నార్‌లో ఆఫీసు పనులు తృప్తికరంగా నేరవేరాయి. మరల అతన్ని కళ్యాణ్‌కు బదిలీ చేశారు. అక్కడతను చాందోర్కర్‌ను కలుసు కున్నాడు. చాందర్కోర్ అతనికి సాయినాథుని గొప్పతనం గూర్చి చెప్పాడు. అది విని అతను బాబాను దర్శించాలను కున్నాడు. మరునాడే చాందోర్కర్ శిరిడీకి వెళుతున్నాడు. అతన్ని కూడా ఆహ్వానించాడు. "మనమిద్దరం కలిసే వెళ్దాం రా" అని పిలిచాడు. అయితే అదే రోజు ఠాణే సివిల్ కోర్టులో ఒక కేసు హియరింగ్ ఉంది. అందుకని అతను చాందోర్కర్‌తో కలిసి వెళ్ళలేకపోయారు.

విధిని ఎవరు మాత్రం తప్పించుకోగలరు? ఆకేసు మరో రోజుకు వాయిదా పడింది. అతని మనసులో చింత బయలు దేరింది. "అయ్యో, ఎంత పని జరిగిపోయింది! నేను నా సాధు సందర్శన-సాంగత్య సౌభాగ్యాన్ని కోల్పోయాను" అని కలవరం చెందాడు. అయితే అతను వెంటనే శిరిడీ వెళ్లాలని నిశ్చయించు కున్నాడు.

మర్నాడు శిరిడీ చేరుకున్నాడు. బాబాకు ప్రణామం చేశాడు. సాయి దర్శనంతో అతని ఒళ్లంతా పులకరించి పోయింది.బాబా సర్వజ్ఞుడు కదా! అతన్ని చూస్తూ, మందహాసం చేశాడు. "ఆ కన్నడ అప్పా చెప్పినట్లు ఇది దున్నపోతునెక్కి ఆ కొండను దాటినంత కష్టం సుమా! ఈ మార్గం అంత సులువైనది కాదు. ఈ మార్గంలో మనిషి చాలా చాలా శ్రమించవలసి ఉంటుంది. దేహమంతా పచ్చడి పచ్చడి అయి పోతుంది" అని అన్నాడు.

ఈ మాటలు, ఆ అప్పా సాధువు చెప్పిన విషయాన్నే సమర్థిస్తున్నా యని అతనికి అనుభవపూర్వకంగా తెలిసిపోయింది. అతను తన రెండు చేతులను జోడించి నమస్కరించాడు. తన శిరస్సును బాబా పాదాలపై ఉంచాడు. నేను ఈ మహాత్ముడు ఉపదేశించినట్లు ఆచరించాలి" అని అనుకున్నాడు.

"అప్పా నీకు చెప్పింది పూర్తిగా నిజం. అయితే నువ్వు దీన్నంతా, అనుష్ఠిస్తేనే, నీ మనోవాంఛలు నెరవేరుతాయి" అని సాయినాథుడు అతనికి చెప్పాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## పారాయణం ఎలా చేయాలి ?

మునుముందుగా గ్రంథాన్ని చక్కగా శ్రవణం చేయాలి. తర్వాత దానిలోని అంతరార్థాన్ని మననం చేయాలి. గ్రంథాన్ని ఆదినుండి అంతం వరకూ మొత్తం శ్రద్ధగా అధ్యయనం చేయాలి. ఇలా పారాయణం చేస్తూ పోవాలి. అప్పుడే నిధి ధ్యాసనం ఏర్పడుతుంది. ఊరికే అలా చదివేసి వదిలిపెడితే, సరి పోదు, దానిని అనుష్ఠించాలి. ఆచరణలో పెట్టాలి. లేదా బోర్లించిన కుండపైన నీరు పోసినట్లే అంతా వ్యర్థమై పోతుంది. **అనుభవ జ్ఞానాన్ని ఇవ్వకపోతే గ్రంథపఠనం సర్వదా వ్యర్థమే సుమా!**

## అనంతరావు కథ

అనంతరావ్ పాటణ్కర్ పూనా నివాసి. అతనికి ఒకరోజు సాయిని దర్శించాలన్న తీవ్ర కోరిక కలిగింది. వెంటనే అతను శిరిడీకి వచ్చేశాడు. అతను వేదాంతాన్ని శ్రవణం చేసి ఉన్నాడు. ఉనిషత్తులను సంస్కృత మూలంలో అధ్యయనం చేశాడు. వాటిపైన ఉన్న భాష్యాలను కూడా చదివాడు. **ఈ అధ్యయనం అతనికి మనశ్శాంతిని మాత్రం కలిగించలేదు.** అతను శ్రీ సాయినాథుని దర్శించిన వెంటనే, "బాబా, నేను చాలా ఉత్తమ గ్రంథాలను చూశాను. వేద-వేదాంగాలను, ఉపనిషత్తులను చక్కగా లోతుగా అధ్యయనం చేశాను. ఉత్తమ శాస్త్రాలను, పురాణాలను శ్రద్ధతో విన్నాను. అయినా నా మనసులోని వ్యాకులత్వం మాత్రం తగ్గలేదు. అది చాలా అశాంతిగానే ఉండి పోయింది. నేను చదివినదంతా వ్యర్థమని నాకిప్పుడు అనిపిస్తోంది. మహారాజ్, నీ చరణ సన్నిధికి నేను వినీతుడనై వచ్చాను. నన్ను అనుగ్రహించు. నా మనసుస్థిరం- శాంతంఅయ్యేలాచేయి" అని అనంతరావు వేడుకున్నాడు.

అప్పుడు మహారాజ్ ఒక హాస్యకథను వినిపించాడు. అది విని అనంతరావు సమాధానపడ్డాడు. అంతవరకు అతను సంపాదించిన జ్ఞానం విలువైనదేనని తెలుసుకున్నాడు. బాబా చెప్పాడు. "ఒకసారి ఒక వ్యాపారస్థుడు వచ్చాడు. అతని ముందొక గుర్రంఉంది. అది తొమ్మిది లద్దెలను వదిలింది. ఆ వ్యాపారస్థుడు ఆ లద్దెలను క్రింద పడనీయ కుండా, వెంటనే తన ఉత్తరీయం పరచి వాటిని భద్రపరచుకున్నాడు. అలా మూటకట్టుకున్న తర్వాత, అతని మనసు నిశ్చలమైంది. శాంతించింది" అని చెప్పి ఊరుకున్నాడు. ఆ వర్తకుడు, గుర్రపు లద్దెలను ఎందుకు మూట గట్టుకున్నాడు?

అనంతరావుకు ఎంత ఆలోచించినా, ఈ కథలోని మర్మం తెలియలేదు. అతను తిరిగి వచ్చి దాదాకేల్కర్కు అదంతా సవివరంగా చెప్పాడు. దయచేసి దీని మర్మాన్ని వివరించు" అని వేడుకున్నాడు. ఈ గుర్రం మరేమిటో కాదు, భగవంతుని అనుగ్రహం, ఇక ఆ గుర్రపు తొమ్మిది లద్దెల విషయం. అవి నవవిధ భక్తులు-భక్తి లేనిదే భగవంతుడు లభ్యంకాడు." అని చెప్పాడు దాదా. మరునాడు అనంతరావు



సాయి పాద పద్మాలను పూజించ వెళ్లాడు. బాబా అతన్ని దీవించాడు. అంతా శుభమే జరుగుదుందని భరోసా ఇచ్చాడు. ఆ మాటలు విని అనంతరావు హృదయం ఆనందంతో వికసించింది. అతను శాంతి సుఖాలను పొందాడు.

## లాయరు కథ

ఒకసారి ఒక లాయర్ శిరిడీ వచ్చాడు. సాయినాథుని దర్శనం చేసుకున్నాడు. ఓ మూలకు వెళ్లి కూర్చున్నాడు. బాబా ఇతరులతో మాట్లాడుతున్నాడప్పుడు, "ఆహాఁ జనులు ఎంత నిజాయితీ లేనివారో కదా! వారు పాద నమస్కారాలు చేస్తారు. దక్షిణలు కూడా ఇస్తారు. అయినా తమ మనసుల్లో నన్ను సదా తిట్టు కుంటూ ఉంటారు. నిజంగా ఎంత విడ్డూరమో!" అన్నాడు బాబా.

ఈ మాటలు విని లాయర్ మౌనంగా ఉండిపోయాడు. అతనికి విషయ మంతా స్పష్టమైపోయింది. బాబా మాటలు యదార్థం అని అతను గ్రహించాడు. అతను వాడాకు తిరిగి వెళ్లాడు. వెళ్లి దీక్షిత్తో, "బాబా మాటలు శూలాల్లా గుచ్చు కున్నాయి. అయినా అవన్నీ అక్షరమక్షరం సత్యమే" అన్నాడు. "నేను మశీదులోకి వెళ్లిన వెంటనే, బాబా నాలోనిదోషాలను ఎత్తి చూపాడు. అది నన్ను హెచ్చరించ టమే సుమా! నేను ఇతరుల గూర్చి విమర్శగా, చెడుగా మాట్లాడవద్దనే ఆ హెచ్చరిక అర్థం. మా మున్సీఫ్ (సివిల్ జడ్జ్) ఆరోగ్యం బాగా లేకపోతే, అతను సెలవుపెట్టి విశ్రాంతి కోసం, ఆరోగ్యం బాగుకోసం, ఇక్కడికి వచ్చాడు. లాయర్ల గదిలో, మున్సీఫ్ విషయం చర్చకు వచ్చింది. ఈ శారీరక జబ్బులు ఊరికేనే తగ్గుతాయా? సరి అయిన చికిత్స చేయించుకోవాలి సరి అయిన మందులు వాడాలి. అంతేగాని, కేవలం సాయి చుట్టూ తిరిగితే, రోగం నయమౌతుందా? మున్సీఫ్ లాంటి పెద్దమనిషి చేయవలసిన పనేనా ఇదీ? - ఇలా మున్సీఫ్ను విమర్శిస్తూ, తప్పు పడుతూ కూర్చున్నాం. సాయిని కూడా ఆ ఆవేశంలో వదలి పెట్టలేదు. వారిలో నేను కూడా ఒకడిని మరి! ఏమంత పెద్దగా వారితోపాటు పాలు పంచుకోక పోయినా, కొద్దిగా నేనూ వారితో కలిసి పోయాను. ఆ మాత్రం కూడా మనిషికి ఉచితం కాదు. ఇదే బాబా బయటపెట్ట దలచుకున్నాడు. బాబా మాటలు దోషారోపణలు కావు. అవి అతని అనుగ్రహమే. **వ్యర్థమైన వాదాలు-చర్చలు-నిందలు-దోషారోపణలు-విమర్శలు- ఇలా మరొకరి విషయంలో చేసే దుష్ట ఆలోచనలన్నింటిని త్యాగం చేయాలన్న** గుణపాఠాన్ని బాబా నాకు నేర్పించటానికే ఆ మాటలు అన్నాడు" అని ఆ లాయర్ చెప్పాడు దీక్షిత్కు. సాయి మహిమ అపూర్వం. అతని లీలలు అనంతం. సాయి చరిత్రకు పరిమితులు లేవు.

॥ స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్పంత విరచితం, శ్రీస్వామి అచలానంద సరస్వతి అనువాదితం,శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "అనుగ్రహ కరణం"అనే ఇరువది ఒకటవ అధ్యాయం (21) (సంక్షిప్తం) సంపూర్ణం॥॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 22

## అపమృత్యు నివారణం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

ప్రార్థన

### మిరికార్ సంకట నివారణ కథ

అహ్మద్‌నగర్ పట్టణంలో, బాలాసాహెబ్ మిరికార్ అనే వ్యక్తి ఉండేవాడు. అతను కోపర్‌గావ్‌కు మామ్లత్‌దారు. అతను ఒకసారి చిథలీకి ప్రయాణం చేస్తూ, బాబా దర్శనం కోసం శిరిడీకి వచ్చాడు.

బాబా మిరికార్‌ను హఠాత్తుగా అడిగాడు. "ఔనూ, నీకు ఆ పొడవైన బవా (పాము) తెలుసా? దాని విచిత్రం తెలుసా?" అది తన కుడి అరచేతిపైన ఎడమ మోచేయిని ఉంచి, ఎడమ అరచేయిని క్రిందికీ మీదకీ (పాము పడగలా) ఆడిస్తూ, "అది చాలా భయంకరమైనది సుమా!" అన్నాడు బాబా. "అయినా అది మనల్నేం చేస్తుందిలే! మనం ద్వారకామాయి పిల్లలం కదా! ఈ సంరక్షకురాలి ముందు, అది ఎంత? దానికున్న చంపే శక్తి ఎంత?" మిరికార్ బాబా చరణాలపై తన శిరసునుంచాడు. చిథలీకి ఆలస్యమౌతుందేమోనని తనలో తాను గొణు క్కున్నాడు. వెళ్లి పోవటానికని అతను మశీదు మెట్లు దిగసాగాడు.



అప్పుడు బాబా మాధవరావుతో "శ్యామా, నీవు కూడా సిద్ధమై, ఇతనితో వెళ్లు అని చెప్పాడు. వెంటనే శ్యామా మిరికార్ దగ్గరికి వెళ్లాడు. "నీ టాంగాలో నేనుకూడా నీతో పాటు చిథలీ వస్తాను. నీతో పాటూ నన్ను వెళ్లమని బాబా చెబుతున్నాడు" అన్నాడు. అది విని, "అయినా అంతదూరం చిథలీకి వచ్చి, నువ్వేం చేస్తావ్? నీ కనవసరంగా శ్రమ అవుతుంది" అన్నాడు మిరికార్. మాధవరావు వెనక్కి తిరిగి బాబాతో, ఆ విషయం చెప్పాడు. "సరేలే! మనదేం పోతుందీ!" అన్నాడు బాబా. **"మంత్రంలో, పుణ్యక్షేత్రంలో, ద్విజునిలో, దైవంలో, దైవజ్ఞుని (జ్యోతిష్కుని)లో, వైద్యునిలో, గురువులో నీకెలాంటి శ్రద్ధా- విశ్వాసా లుంటాయో, అలాంటి ఫలితమే నీకు కలుగుతుంది. మనం మాత్రం నిత్యం ఇతరుల హితాన్నే కోరాలి. తగిన సలహాలు ఇవ్వాలి. వారి ప్రారబ్ధంలో ఏముం టుందో వారికదే నిశ్చయంగా జరుగుతుంది"** అన్నాడు బాబా. దానితో మిరికర్‌కు అనుమానం కలిగింది. బాబా మాటలను ఆదరించాలి - అనుకున్నాడు. మాధవ్‌రావుకు సైగ చేసి, "చిథలీకి నాతోపాటు నువ్వూ రా" అన్నాడు.

MOHANPUBLICATIONS.COM

ఇద్దరూ చిథలీ వెళ్లారు. వారు విచారణ చేస్తే, రావలసిన జిల్లా అధికారులు రాలేదని తెలిసింది. మారుతీ దేవాలయంలో వారుండేందుకు ఏర్పాట్లు చేశారు. వెంటనే వారు అక్కడికి వెళ్లి విశ్రాంతి తీసుకోసాగారు.

రాత్రి 10 గంటలవుతోంది. వారు తమ జంపఖానా (చద్దర్లు) నేలమీద పరచుకున్నారు. పడక, దిండ్లు సిద్ధం చేసుకుని, దీపపు వెలుగులో మాట్లాడుకో సాగారు. అక్కడ ఒక దినపత్రిక పడి ఉంది. మిరికార్ దాన్ని తీసుకుని చదవసాగాడు. అప్పుడొక విచిత్రం జరిగింది. ఆ భయంకర క్షణంలో ఒక పాము పడగ విప్పి కూర్చుంది. అది అక్కడికి ఎలా వచ్చిందో, ఎవరి దృష్టిలో పడకుండా ఎలా వచ్చిందో ఎవరికీ తెలియదు. మిరికార్ నడుము వద్ద ఉపర్ణ (ఉత్తరీయం) ఒక చివర ఉంది. ఆ మెత్తటి ఆసనం పైన అది నిర్భయంగా కూర్చున్నది. అది మెల్లగా ప్రాకుతూ ఉంటే, దినపత్రిక సర-సర చప్పుడు చేసింది. కాని ఆ చప్పుడు పాము నడకదని ఎవరికీ తట్టలేదు. అది భయంకర స్థితి. కాని మిరికార్ మాత్రం దినపత్రికలో పూర్తిగా లీనం అయిపోయాడు. అక్కడున్న నౌకరుకు మాత్రం మనసులో భయానక అనుమానం కలిగింది.

"ఈ శబ్దం ఎక్కడ నుండి వస్తున్నదో! ఆ శబ్దాన్ని ఎవరు చేస్తున్నారో"! అలా అంటూ అతను దీపాన్ని ఎత్తి ఆ పొడవైన బవా (సర్పం)ను చూశాడు. దాన్ని చూడగానే అతను భయంతో గాభరాపడి పోయాడు. నెమ్మదిగా 'పాము- పాము' అని అరిచాడు. అది వినగానే, మిరికార్ భయంతో నిలువెల్లా వణికి పోయాడు. శ్యామ్‌రావు అవాక్కయ్యాడు. ఏది ఏమైనా, తీవ్ర ప్రమాదాన్ని గుర్తించి, అందరూ తమకు చేతికి దొరికిందాన్ని పట్టుకుని, నిశ్శబ్దంగా ముందుకు నడిచారు. వారలా ముందుకు నడుస్తుంటే, ఆ పాము మిరికార్ నడుము వైపు నెమ్మదిగా వెళ్ళసాగింది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వారు తమ చేతుల్లోని (బడగే) బాడిచెలు (పరుశువు లాంటివి) మొదలైన వాటితో దాన్ని కొట్టారు. ముక్కలు చేశారు. అలా ప్రమాదం తప్పగానే, మిరికర్ భావ విహ్వలు డయ్యాడు. సాయినాథుని యందతనికి ప్రేమ పొంగి పొరలింది. అతని దుఃఖ బాధ తొలగింది. ప్రేమ బాష్పాలు అతని కన్నుల్లో నుండి దారగా ప్రవహించాయి. భగవంతుడా, ఎంతటి అరిష్టం తొలగిపోయింది! బాబాకు ఇదంతా ఎలా తెలుసు?

నిజంగా గొప్ప ప్రమాదం తప్పిపోయింది! సమయానికి బాబా ఎలా హెచ్చరిక చేశాడో! నాకు తోడుగా, నేను వద్దంటున్నా, నా టాంగాలో శ్యామాను పంపించాడు! నిజంగా, బాబా హృదయం ఎంత దయాపూర్ణమో! అతనికి ఎంత అంతర్దృష్టి ఉందో! ముందున్న అనర్థాలు తెలుసుకుని, తగిన సలహాలు ఇస్తుంటాడు కదా!

ఒకసారి నానాడేంగళే అనే గొప్ప జ్యోతిష్కుడు శ్రీమంత్ బుట్టీతో "ఈ రోజు నీకు ఎంతో అశుభకరం. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాని ధైర్యంగా ఉండు. అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండు" అని చెప్పాడు. అది విని బాపూసాహెబ్ మనసు వికలమైంది.

MOHANPUBLICATIONS.COM

## బుట్టీ ప్రమాద నివారణ కథ

తర్వాత, నిత్యం మాదిరే, మామూలు సమయానికి బాపూసాహెబ్, నానా, ఇతరులంతా మశీదుకు వెళ్లారు. బాబా సమీపంలో కూర్చున్నారు. అప్పుడు బుట్టీని బాబా, "ఏమిటీ, ఈ నానా ఏదో అంటున్నాడే? నిన్నతను చంపాలను కుంటున్నాడా ఏమిటీ? అయినా మనమేమీ భయపడనక్కర్లేదు. అన్నాడు. ఈ సంభాషణ తర్వాత ఒక అద్భుతం జరిగింది. సాయంకాలం బాపూసాహెబ్ శౌచవిధి (మల విసర్జన) కోసం బయలు ప్రదేశానికి వెళ్లాడు. అప్పుడు అక్కడికి ఒక పాము వచ్చింది. దాన్ని చూసి తెగ భయపడిపోయి, బాపూసాహెబ్ వెంటనే బయటికి వచ్చాడు. అతని నౌకరు లహానూ, దాన్ని రాతితో కొట్టి చంపాలను కున్నాడు.

అతను రాయి ఎత్తబోయాడు. బాపూసాహెబ్ అతన్ని ఆపాడు. "రాతితో వద్దు. వేగం వెళ్లి, దుడ్డుకర్ర తీసుకురా. ఇలాంటి విషయాల్లో తొందరపాటు పనికి రాదు" అన్నాడు. లహానూ కర్ర కోసం వెళ్లాడు. అంతలో ఆ పాము గోడమీదికి ప్రాకుతూ, జారి క్రింద పడిపోయింది. ఒక రంధ్రం గుండా వెళ్లి పోయింది. ఇక దానిని చంపవలసిన అవసరం లేక పోయింది. అప్పుడు బుట్టీకి బాబా మాటలు జ్ఞాపకానికి వచ్చాయి. బాబా అద్భుత చర్యను చూశాడు. తన ప్రాణాలను-పాము ప్రాణాలను కూడా బాబా కాపాడాడు కదా!

## అమీర్ షక్కర్ విపత్తు నివారణ కథ

ఊర్లో అమీర్‌షక్కర్ అనే వ్యక్తి ఉన్నాడు. అతనికి సాయియందు అపార భక్తి. అతను ఒక వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. అతను శిరిడీకి పరిగెత్తాడు.



తన వ్యాధి గురించి వివరంగా చెప్పాడు. ఆ దుఃఖాన్నుండి తనకు విమోచనం కలిగించమని ప్రార్థించాడు.

అతను వాతవికారం (కీళ్ళనెప్పుల)తో బాధపడుతున్నాడు. "వెళ్లి, చావడీలో సుస్థిరంగా కూర్చో" అని బాబా అతనికి చెప్పాడు. బాబా రోజు విడిచి రోజు మశీదునుండి చావడికి రాత్రి పూట వెళ్లేవాడు. ఆ చావడియే అమీరుకు వసతి అయింది. ఆ చావడీ పురాతనమైనది. అది జీర్ణమై పోయింది. సాలెపురుగులు-బల్లులు - తేళ్లు-పాములు అక్కడ యధేచ్చగా జీవిస్తున్నాయి. పైగా ఆ చావడీలో కుష్ఠ రోగులుంటున్నారు. ఎంగిలి తిండిని తినటానికి అక్కడ కుక్కలుంటున్నాయి. ఈ చావడీ మాట వినగానే అమీర్‌కు ఎంతో కష్టం కల్గింది. ఈ చావడీ వెనక భాగమంతా చెత్తా చెదారంతో నిండి ఉంటుంది. అక్కడ ఎన్నో రంధ్రాలున్నాయి. మోకాళ్ళ లోతు వరకూ గోతులున్నాయి. అతని దశ కుక్క కన్నా అధ్వాన్నమై పోయింది. పై నుండి వర్షం కురుస్తూ ఉంటుంది. నేల అంతా తేమగా, తడిగా ఉంటుంది. ఇంతేనా, చలిగాలి వీస్తూ వణికించేస్తుంది. అమీర్ ఎంతో చింతకు లోనయ్యాడు.

అతను గాలికి-వానకు-లోపలి తేమకు- నేల తడికి అన్నింటికీ గురి అయ్యాడు. అతని శరీరం-అతని కీళ్లు బిగుసుకుపోయాయి. బాబా మాటయే అతనికి ఔషధం! అందుకని ఆ చావడిలో ఉండిపోయాడు. పూర్తి తొమ్మిది నెలలు ఉన్నాడు. గది మధ్యలో తన పడక వేసుకునేవాడు.

దర్శనార్థం మశీదుకు కూడా రావద్దని బాబా శాసించాడు. అయితే ఆ చావడీలో అతనికి సహజంగానే, ప్రయాస ఏ మాత్రం లేకుండానే బాబా దర్శనం లభించేది. రోజు విడిచి రోజు, రెండు వేళల్లో అతను కనుల తృప్తిదీరా చావడి ఉత్సవాన్ని దర్శించేవాడు. ప్రతిరోజూ బాబా భిక్షకు వెళ్లేవాడు. చావడి నుండే అతను వేగంగా వెళ్లేవాడు. అలా అమీరుకు బాబా వెళ్తున్నప్పుడు, మరల తిరిగి వస్తున్నప్పుడు కూడా చాలా సుళువుగా బాబా దర్శనం అయ్యేది. అలాగే ప్రతిరోజు సాయంత్రం బాబా చావడీ ముందుకు వచ్చేవాడు. బాబా తన తలను ఆడిస్తూ, చూపుడు వ్రేలును చూపిస్తూ, అన్ని దిక్కులకు వందనం చేసేవాడు. అక్కడినుండి బాబా సమాధి మందిరం మూలకు వెళ్లేవాడు. అక్కడినుండి అతను మరల మశీదుకు తిరిగి వచ్చేవాడు.

చావడీలో నామమాత్రంగా ఒక చెక్క తలుపు ఆ ఇద్దరికి మధ్యన అడ్డుగా ఉండేది. ఇద్దరూ మనసారా మాట్లాడుకునే వారు. అమీర్‌కు విసుగ్గానే ఉండేది. మరెక్కడికైనా వెళ్లిపోవాలని అతనికి అనిపించేది. అతను స్వాతంత్ర్య ప్రియుడు.

బాబా అనుమతి లేకుండానే, అతను ఆ చావడీని వదలి పెట్టాడు. కోపర్‌గాం వ్‌కు వెళ్లాడు. అక్కడ ఒక ధర్మశాల (సత్రం)లో ఉన్నాడు. అప్పుడొక చమత్కారం జరిగింది. ఒక ఫకీరు (మారువేషంలోనున్న బాబాయే నేమో!) చావు బ్రతుకుల మధ్యన ఉన్నాడు. దాహంతో బాధపడుతున్నాడు. త్రాగటానికి నీటిని అడుగు తున్నాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ దృశ్యం చూసి అమీర్ హృదయం కరుణతో ద్రవించింది. ఆ ఫకీరుకు నీరివ్వటానికి వెళ్లాడు. ఆ ఫకీరు అతని చేతి నీరు త్రాగిన మరుక్షణమే, అతని శరీరం నేలపైన పడిపోయింది. నిర్జీవమైంది. ఆ ఫకీరు చనిపోయాడు. ఆ చుట్టుపట్ల మరెవ్వరూ లేరు. పైగా అది రాత్రి సమయం. అమీరు ఆందోళన చెందాడు. ఉదయం అయిందంటే, ఈ చావు గురించి విచారణ జరుగుతుంది. "నేనే స్వయంగా నీరందించాను. ఈ ఫకీరు హఠాత్తుగా తన ప్రాణాలు వదిలి వేశాడు" అని నేను గనక నిజం చెబితే, నేను సులువుగా పట్టుబడి పోతాను. ఈ చావుతో నాకు నేరుగా సంబంధం ఉండటం చూసి, మొదట నన్నే అదుపులోకి తీసుకుంటారు. ఇలా అనుకుని అమీర్ మరల తన పాత స్థలానికే వెళ్ల నిశ్చయించు కున్నాడు.

అలా నిశ్చయించుకుని, అమీర్, అదే రాత్రి అతను ఆ సత్రాన్ని వదలి పెట్టాడు. దారి పొడుగునా అతను తెగ ఆందోళన చెందాడు. తనను ఎవరైనా చూస్తే!? అందుకే అతను పదే-పదే వెనక్కి తిరిగి చూస్తూ, ముందడుగులు వేశాడు. తాను చావడీని ఎలా చేరుకుంటానా, అన్న ఆందోళనలో అతని మనసు మహా అశాంతిగా ఉంది. మనసులో రకరకాల అనుమానాలతో, అతను శిరిడీ వైపు నడిచాడు. "బాబా, ఇదేం చేశావు నువ్వు! ఏ పాప ఫలాన్ని నేననుభవిస్తున్నానో!" అనుకున్నాడతను.

MOHANPUBLICATIONS.COM

దారి పొడుగునా అతని పెదవులు "బాబా-బాబా" అంటూనే ఉన్నాయి. అతని మనసు బాబాను క్షమాపణలు కోరుతూనే ఉంది. అతను చావడీ చేరింతర్వాత గానీ, అతని చిత్తం కుదుట బడలేదు. ఇలా అమీర్ గుణపాఠం నేర్చుకున్నాడు. అప్పటి నుండి అతనో గట్టి తీర్మానం చేసుకున్నాడు. దుష్ట, దుర్మార్గ పథాన్ని వదలి సన్మార్గ పథంలో జీవించాలనుకున్నాడు. అతని విశ్వాసం, అతని జబ్బును నయం చేసింది.

## అమీర్‌శక్కర్‌కు మరో విపత్తు కథ

చావడీలో మూడు భాగాలున్నాయి. దక్షిణ తూర్పు మూల (ఆగ్నేయం) లోని భాగం బాబాది. కర్ర చెక్కలతో నాలుగు వైపులా ఆ భాగానికి గోడలున్నాయి. బాబా అక్కడ పడుకునేవాడు. రాత్రాంతా దీపాలు వెలుగుతుండేవి. బాబా ఎప్పుడూ దీపకాంతిలో నిద్రించేవాడు. బయట చీకట్లో ఫకీర్లు బైరాగీలు ముష్టివాళ్ళు కూర్చునే వారు. అమీర్ కూడా వారిలో ఒకడుగానే ఉండేవాడు. అక్కడ మరికొందరు ఇతరులు కూడా ఉండేవారు. వారు కూడా అక్కడ పడుకునే వారు. ఇలాంటి వారు చాలామంది ఉండేవారు. బాబా ఆసనం వెనకాల అక్కడ రకరకాల వస్తువులు పెట్టేవారు. అబ్దుల్ పరమ విరాగి, బాబా కనన్య భక్తుడు. బాబాకు సేవలందించ డానికి అతను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవాడు. ఒకరోజు అర్ధరాత్రి బాబా హఠాత్తుగా అబ్దుల్‌ను కేకేశాడు. "చూడు, నా పడక ప్రక్కన ఏదో దెయ్యం ఉన్నట్లుంది" అన్నాడు. అలా



బాబా అబ్దుల్‌ను పదే పదే పిలిచాడు. అబ్దుల్ దీపం చేత బట్టుకుని వెంటనే అక్కడికి వచ్చాడు. బాబా అతనితో గట్టిగా, "అది ఇక్కడే ఉండాలి. నేనిందాక చూశాను" అన్నాడు.

"బాబా, నేనంతటా బాగా వెదికి చూశాను. కాని నాకేమీ కనిపించ లేదు" అన్నాడు అబ్దుల్. "జాగ్రత్తగా చూడరా! కండ్లు బాగా విప్పుకుని చూడరా అంతటా వెదుకు" అన్నాడు బాబా. అబ్దుల్ మరల వెదికి చూశాడు. బాబా తన సట్కాతో నేలను తడుతూ ఉన్నాడు. బయట పడుకున్న వారంతా గాభరాపడి మేలుకున్నారు. ఏం జరిగిందోనని ఆందోళన చెందారు. అమీర్ శక్కర్ కూడా లేచాడు. "ఏమిటీ గొడవ? ఏమిటిలా పెద్దగా అరుస్తున్నారు? ఇంత అర్ధరాత్రి వేళ ఈ సట్కా చప్పుళ్లేమిటీ?" అన్నాడు. ఇదంతా బాబా లీలయే అని అతను క్షణంలో గ్రహించాడు. ఎక్కడో ఏదో పాము జొరబడి ఉంటుంది. అది బాబాకు తెలిసి ఉంటుంది అని అనుకున్నాడు. అతనికి బాబా స్వభావం గూర్చి చాలా స్వానుభవం ఉంది. బాబా ప్రవర్తన బాబా మాటల తీరు అతనికి చక్కగా తెలుసు. అందుకని అతను అంతా గ్రహించాడు.

## బాబా బోధ

భక్తులకు ఏదైన ప్రమాదం ముంచుకువస్తే, అది తన ప్రక్కనే ఉందని బాబా చెప్పేవాడు. అమీర్‌కు బాబా భాష తెలుసు. అందుకని అతను వెంటనే విషయాన్ని అర్థం చేసుకున్నాడు. అకస్మాత్తుగా, తన పడక ప్రక్కనే ఏదో కదులుతున్నట్లు అనిపించింది. "అబ్దుల్, ఆ దీపం ఇలా పట్రా. వేగం, వేగం పట్రా" అన్నాడు. అబ్దుల్ వెంటనే అక్కడికి దీపం తెచ్చాడు. దాని వెలుతురులో అమీర్ అక్కడ చుట్ట చుట్టుకుని ఉన్న ఒక పెద్ద పామును చూశాడు. దీపం వెలుగులో అది తన పడగను క్రిందికీ మీదికీ కదిలిస్తోంది. ఆ పామును వెంటనే చంపేశారు. అందరూ బాబాకు ధన్యవాదాలు చెప్పారు. "భక్తులను అప్రమత్తులను చేయడంలో బాబా ఎలాంటి విచిత్రమైన పద్ధతిని అవలంబిస్తాడో?" అనుకున్నారు. దెయ్యం ఏమిటీ! దీపమేమిటీ! ఇది కేవలం బాబా విలక్షణ పద్ధతి మాత్రమే! భక్తులను విపత్తులో జాగృతులను చేయడం, వారిని సంరక్షించడం! ఇది బాబా విశిష్ట రీతి."జీవులన్నీ సమానమే. కాబట్టి అన్నింటియందు అహింస కలిగి ఉండాలి" అని చెబుతాడు బాబా. "అది పామైనా, తేలు అయినా అన్నింటిలో ఈశ్వరుడు సమాన రూపంలోనే ఉంటాడు. కాబట్టి ఈశ్వరసంకల్పం లేనిదే ఏదీ మనకు హాని చేయజాలదు" అంటాడు.

## హేమాడ్ ఆపదనివారణ కథ

నేను నా స్వానుభవం గూర్చి చెబుతాను. కాకాసాహెబ్ దీక్షిత్ దినంలో నాథ్ భాగవతాన్ని పారాయణం చేసేవాడు. అలాగే ప్రతీ రాత్రీ నిత్యం అతను భావార్థ రామాయణాన్ని పఠించేవాడు. నేను దినంలోనూ, రాత్రి కూడా ఈ పవిత్ర

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కథలను వినటానికి వెళ్ళసాగాను.ఒక రాత్రి ఒక విచిత్రమైన సంఘటన జరిగింది.

రామాయణంలో ఒక మంచి రసవత్తరమైన ఘట్టం నడుస్తోంది.అప్పుడు విఘ్నమే మూర్తీభవించినట్లున్న వృశ్చికం (తేలు) ఒకటి ప్రత్యక్షమైంది. అది ఎలా ఎక్కడి నుండి వచ్చిందో ఎవరికీ తెలియదు!

నా కసలు ఎంత మాత్రం తెలియకుండానే, ఆ తేలు నా భుజం పైకి ఎగిరి కూర్చుంది. హరికథలో పరవశులైన వారిని, హరియే రక్షిస్తాడు. నా చూపులు మామూలుగానే అటువైపు మరలాయి. ఆ భయంకర వృశ్చికం కనిపించింది. నా కుడి భుజం పైన ఉన్న ఉపర్ణ (ఉత్తరీయం) పైన అది సుఖంగా కూర్చున్నది. నేను నా ఉత్తరీయపు రెండు చివరలను జాగ్రత్తగా పట్టుకున్నాను. ఆ తేలును అందులో మడచి వేశాను. తోటలోకి వెళ్ళి, ఉత్తరీయాన్ని విదిలించి వేశాను.

## హేమాడ్ మరో కథ

ఒకసారి నా గదిలోకి కిటికీ చట్రం క్రింద నున్న రంధ్రం ద్వారా, పాము లోనికి వచ్చింది. అది ముందుకు రావడం లేదు. వెనక్కి పోవడమూ లేదు. తన పడగను మాత్రం క్రిందికీ, మీదకీ ఊపుతోంది. మరుక్షణంలో అక్కడంతా గందరగోళం ఏర్పడింది. అందరూ దానిని చంపివేయాలనే అనుకున్నారు.

MOHANPUBLICATIONS.COM

ఈలోగా, సమయం చూసుకుని ఆ పాము తప్పించుకుంది. దానికింకా మృత్యు కాలం రాలేదు మరి! మా అదృష్టం కూడా గొప్పదే సుమా! ఆ క్షణం నిజంగా చాలా ప్రమాదకరమైనదే. కాని బాబా మమ్ములను రక్షించాడు. అది వచ్చిన దారినే నెమ్మదిగా జారుకుంది. అప్పుడు ముక్తారాం (ఒక భక్తుడు) "నయం, అది తప్పించుకుని బ్రతికిపోయింది.లేకపోతే వట్టి పుణ్యానికే అది చచ్చి ఊరుకునేది" అన్నాడు. ముక్తారాం దయార్ద్రదృష్టి, నా మనసును కష్టపెట్టింది. దుష్టులయెడల దయ చూపడమేమిటీ? ఇలా అయితే, ఈ సృష్టి ఎలా నడుస్తుందీ?

నాకు ముక్తారాం మాటలు అసలు నచ్చలేదు. అతను పూర్వపక్షం[1] వహించాడు. నేను ఉత్తర పక్షం[2] పూనాను. అతని వాదానికి ప్రతివాదం చేశాను. వాదం బాగా రాజుకుంది. చివరికీ ఏ నిర్ణయానికి రాలేకపోయాం. (1=వాదం, 2=ప్రతివాదం). పామును చంపాలని ఒకరి వాదం. ఒక అమాయక ప్రాణిని ద్వేషించడం ఎందుకూ? అని మరొకరి ప్రతివాదం. వాదం అలా పెరిగి పోయింది. కాని దానికి అంతం కనిపించలేదు.

రాత్రి గడిచింది. మేము ప్రాతఃకాల కాలకృత్యాలు తీర్చుకున్నాం. బాబా కూడా లెండి నుండి తిరిగి వచ్చాడు. భక్తులు మశీదులోకి రాసాగారు. ఎప్పటిలాగే నేను నా మామూలు సమయానికి మశీదుకు వచ్చాను. ముక్తారాం, ఇతరులు కూడా వచ్చారు. బాబాకు అందరి మనసులు (ఆలోచనలు) తెలుసు, అప్పుడతను చిన్నగా, "రాత్రి వాడాలో ఏదో వాదన జరిగిందే, ఏమిటదీ?" అని అడిగాడు. నేనప్పుడు



జరిగిన విషయమంతా చెప్పాను. పరిస్థితులను వివరించాను. "ఇలాంటి పరిస్థితిలో, మరి బాబా, పామును చంపవచ్చా, చంపకూడదా?" అని అడిగాను.

## బాబా బోధ

అది పామైనా, తేలు అయినా, బాబా చెప్పేది ఒక్కటే మాట. అన్నింటిలో ఈశ్వరుడుంటాడు. కాబట్టి అన్నింటినీ ప్రేమించాలి. ఈ జగత్తుకు సూత్రధారి ఈశ్వరుడు. అతని ఆజ్ఞప్రకారమే అన్నీ వర్తిస్తాయి. దుస్సాహసం వదలాలి. సహనం నేర్చుకోవాలి. శ్రీహరియే సర్వ సంరక్షకుడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "అపమృత్యు నివారణం"
అనే ఇరవది రెండవ అధ్యాయం (22) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥
॥హరిఃఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౨౩

## గురు భక్త లీలా దర్శనం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### బాబా వర్తనం

సాయిబాబా తాను భగవంతుని బానిసననే చెబుతాడు. అతను ఎవరినీ-ఎప్పుడూ సన్మార్గానికి బలవంతంగా త్రిప్పే ప్రయత్నం చేయలేదు. మరొకరితో చేయించలేదు.అతను ఎవరినీ కించపరచడు. ఎవరినీ తక్కువ చేయడు. అతను "అనల్‌హక్ (నేనే భగంతుడిని)" అని ఎప్పుడూ చెప్పలేదు. "నేను భగంతుని బానిసను" అనేవాడు. "నిరంతరం భగవంతున్ని స్మరించే పేదను" అని చెప్పేవాడు. నిత్యం 'అల్లామాలిక్' అంటూ జపించేవాడు.

### యోగసాధకునికి ఉపదేశం

ఒకసారి ఒక యోగాభ్యాసి బాబా దర్శనం కోసం వచ్చాడు. అతను పాతంజల యోగాన్ని సాధన చేస్తాడు.అప్పుడు సాయినాథుడు ఉల్లిపాయలతో రొట్టె తింటున్నాడు. అది చూసి, "ఉల్లిపాయను తినే ఇతనేం యోగి? ఇతను నా సందేహాన్ని ఏం తీరుస్తాడు" అని యోగాభ్యాసి సంశయించాడు. సాయిమహారాజ్ సర్వజ్ఞుడు. అతని



మనసును చదివాడు. నానాతో "ఉల్లిపాయను జీర్ణం చేసుకో గలవాడే, ఉల్లిపాయను తింటాడు. ముందు ఉల్లిపాయను జీర్ణం చేసుకునే శక్తిని సంపాదించు. దాన్ని సంతోషంగా తిను" అన్నాడు. ఆ యోగాభ్యాసి ఆశ్చర్య పోయాడు. తన మనసులో మాటను బాబా తెలుసుకున్నాడే! దానితో అతనికి సంశయం పోయింది. సాయియెడల సద్భావం ఏర్పడింది. సాయిని అతను శరణు పొందాడు. బాబా అతని సందేహాలను అడిగాడు. సమాధానం చెప్పాడు. ఆ యోగాభ్యాసి బాబా దీవెనలు గ్రహించి వెళ్ళిపోయాడు.

### శ్యామాకు పాము కాటు

ఒకఉదయం 7 గంటలప్పుడు ఒక పాము శ్యామా చిటికిన వ్రేలిని కరిచింది. అతని శరీరమంతా ఎర్రగా మారింది. మిత్రులూ బంధువులూ అతన్ని విఠోబా మందిరానికి రమ్మన సాగారు అతని ప్రాణాలు క్షణాల్లో ఉన్నాయి నిమోణ్కర్ "ముందు ఊది తీసుకో, ఆ తర్వాతే వెళ్లు" అని సలహా ఇచ్చాడు. మాధవరావు మసీదుకు పరిగెత్తాడు అప్పుడు బాబా తిట్టటం-శాపనార్థాలు పెట్టటం మొదలు పెట్టాడు. శ్యామాను పైకి రానివ్వలేదు. "ఏంయ్, పైకి రాకు. భతుర్యా, పైకి ఎక్కావో జాగ్రత్త. వెంటనే వెళ్లిపో! దిగు, దిగు ఫో-ఫో" అని అరిచాడు బాబా. (భతుర్యా అనేది బ్రాహ్మణున్ని కోపంతో అనే మాట) మాధవరావు నిర్ఘాంత పోయాడు. బాబా అలా ఎందుకు తిడుతున్నాడో అతనికి అర్థమే కాలేదు.

MOHANPUBLICATIONS.COM

బాబాయే తనను కాదని త్రోసిపుచ్చినప్పుడు, ఇక తాను బ్రతికి బట్టకట్టే ఆశే లేదనుకున్నాడు."ఈ మశీదు నా పుట్టిల్లు, నేను సాయి బిడ్డను. అయినా అమ్మ తన బిడ్డయందు ఇంత కోపంగా ఎందుకుందో! ఇవ్వాళ అసలు ఏమైందో" అనుకున్నాడు మాధవరావు.మాధవరావు ఇక బ్రతికే ఆశను మొత్తం వదులు కున్నాడు. కాసేపటికి బాబా శాంతించాడు. మాధవరావుకు ధైర్యం వచ్చింది. మెల్లిగా పైకి వెళ్లాడు. క్రింద కూర్చున్నాడు. "భయమేమీ లేదు.ఈ ఫకీరు దయామయుడు. నిన్ను రక్షిస్తాడు (ఫకీరు అంటే భగవంతుడు). ఇక ఇంటికి వెళ్లు. శాంతంగా ఉండు. ఇంటి బయటికి వెళ్లబోకు. ధైర్యంతో ఉండు. ఆందోళన పడకు. నన్ను నమ్ము" అని చెప్పాడు బాబా.

మాధవరావు ఇంటికి చేరాడో, లేడో, అతని వెనకాలే తాత్యాకోతేను బాబా అక్కడికి పంపించాడు.శ్యామాకు ఒక మాట చెప్పమన్నాడు. "నిద్ర అసలు పోవద్దని అతనికి చెప్పు. ఇంట్లోనే అటూ ఇటూ పచార్లు చేస్తూ ఉండమను. అతను తన కిష్టమైన దేమైనా తినవచ్చు. కాని ఈ ఒక్క విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండమను" అని హెచ్చరించాడు బాబా. కాకాసాహెబ్ దీక్షిత్‌తో "ఈ రాత్రి అతనికి (శ్యామాకు) నిద్రమత్తు రావచ్చు. కాని అతను నిద్రపోకూడదు" అని బాబా చెప్పాడు. శ్యామా బాబా చెప్పినట్లే నడుచుకున్నాడు. నిద్రపోలేదు. అతని బాధ తగ్గిపోయింది.ఈ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సాయి దయ ఇలాంటిది సుమా!' తన భక్తుల యడల అతని హృదయం ప్రేమ కరుణలతో స్పందించి పోతుంది. "ఓయ్, భతుర్బా, పైకి ఎక్కకు" అన్నాడు బాబా నిజమే.అలా పామువిషం పైకి ప్రాకకుండా ఆజ్ఞాపించాడు అంతే.

### మూఢనమ్మకాల ఖండన

శిరిడీలో ఒకసారి కలరా వ్యాధి వ్యాపించింది. గ్రామస్థులంతా చాలా భయభీతులయ్యారు. బయటి వారితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని నిశ్చయించారు. బయటి వారితో వ్యవహారాలు - వ్యాపారాదులన్నీ మానివేశారు. మేకలను-గొర్రెలను మొదలగు వాటిని చంపటం పూర్తిగా నిషేధించారు. బయటి ఊర్లనుండి ఎలాంటి బండ్లను, టాంగాలను తమ ఊరి పొలిమేరల్లోకి రాకుండా కట్టుదిట్టం చేసుకున్నారు. అందరూ ఈ నియమాలను తు.చ. తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

అయితే గ్రామస్థుల ఈ మూఢ విశ్వాసాన్ని బాబా ఎంత మాత్రం సమర్థించలేదు.ఒకరోజు వేరొక గ్రామానికి చెందిన, నిండుగావున్న కట్టెలబండి ఒకటి శిరిడీగ్రామ పొలిమేరలకు వచ్చేసరికి ఆటంక మేర్పడింది.గ్రామంలో వంట చెరకు లభించడం లేదు. ఇది గ్రామస్థులందరికీ తెలిసిన విషయమే. కాని నియమాల నుల్లంఘించడం సముచితం కాదని వారు మనసులో మదనపడుతూ ఉన్నారు. శిరిడీ గ్రామంలోకి రాబోతున్న బండికి ఎదురువెళ్ళి బండివానికి చెప్పి ఆ కట్టెలబండిని త్రిప్పి పంపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సంగతి బాబాకు తెలిసింది వెంటనే ఆయన అక్కడకు వచ్చి నిలబడ్డాడు. బాబాస్వయంగా బండి వద్దకు వచ్చి నిలబడడంతో ఆ బండివానికి ధైర్యం వచ్చింది. గ్రామస్థుల పట్టు సడలింది. అప్పుడతడు బండిని గ్రామ సరిహద్దులలోపలకు రానిచ్చాడు. అక్కడ నుంచి అతడాబండిని ద్వారకామాయిలోని మంటప ద్వారంవద్దకు తీసుకువచ్చి మంటపంలోపల కట్టెలను దించాడు.

గ్రీష్మ, శరద్, వసంత మొదలైన అన్ని ఋతువులలోనూ, ఎనిమిది ప్రహారాలలోనూ గూడ బాబా ధునిని వెలిగించే వుంచేవాడు.కేవలం ఈ నిరంత రాగ్నిహోత్రం నిర్వహించడానికి మాత్రమే బాబా మోపుల కొద్దీ కట్టెలు కొనేవాడు. వాటిని మశీదు ముందరవున్న మంటపంలోని గోడకానించి ఎత్తుగా పేర్చేవాడు. ఎప్పుడు సంత జరిగినా బాబా మోపులకొద్దీ కట్టెలుకొని పెట్టుకునేవాడు. అయితే వాటిపై చుట్టుప్రక్కల వాళ్ళ దృష్టిపడకుండా వుండడము, వారి స్వార్థం కోసం వాటిని ఉపయోగించకుండా వుండడమూ చాలా అరుదు. "బాబాకు పొయ్యిలోకి కట్టెలవసరములేదు. మనకేమో కట్టెలు లేకుండా పోయ్యిలో పిల్లి లేవదు" - ఇలా అనుకునే వాళ్ళకు, ఆ కట్టెల కోసం అబద్ధాలు చెప్పేవాళ్ళకూ ఆ కట్టెలరాశి లోంచి కొంతభాగం లభిస్తుంది. స్వార్థపరులైన ప్రజలు సహజంగానే టక్కరివారు. మశీదు



సభామంటపానికి ద్వారాలు లేవు. అందుకని అవసరమైన వాళ్ళూ, అబద్ధాలు చెప్పేవాళ్ళూ కూడ ఒకేరకంగా లాభం పొందేవాళ్ళు.

### బాబా స్వభావం

బాబా అత్యంత పరోపకారి. ఉగ్రస్వభావులుగా పైకి కనిపించినప్పటికీ అంతరంగంలో ఆయన అతి సౌమ్యుడు. ఆయన మహిమ అగాధమైనది. ఎవరితోనూ విరోధం పెట్టుకోవద్దు. ఎవరిమీదైనాసరే మనం వక్రదృష్టి (దుష్టప్రభావం) పెట్టుకుంటే బాబా బాధపడతాడు. అతను పూర్ణవైరాగ్యుడైనప్పటికీ లోకం కోసం, ఆశ్రితులకు చూపించి, నేర్పడంకోసం ప్రాపంచికమైన ఆచరణను అనుసరించాడు.హీన, దీన జనులపట్ల ఆయనకు ఎనలేని ప్రేమ. చిన్నపిల్లలంటే ఆయనకెంతో వాత్సల్యం.

ఆయన ఎప్పుడూ తపస్సుగాని, ఉపాసనగాని చేయలేదు. శ్రమతోగూడిన హఠ యోగాదులగూడ చేయలేదు, ఆయనకు రుచిపట్ల ఆసక్తి ఏ మాత్రమూ లేదు. ఆయన స్వల్పంగానే ఆహారం తీసుకునేవాడు. ప్రాప్తాప్రాప్తాలను అనుసరించి ఆహారం లభించినా, లభించకపోయినా కూడ తృప్తి చెందేవాడు. ఆయన సర్వదా నిరభిమానుడుగానే వున్నాడు. నిజమైన శాంతియే ఆయన భూషణము.

### మేకను చంపే కథ

ఒకసారి శిరిడీలో ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. ఎవరో ఒక వ్యక్తి ఒకరోజు బాబావద్దకు ఒక మేకను తీసుకువచ్చాడు. చూడడానికి అది ఆసన్నమరణ దుర్బలమేక (అంటే అతి బలహీనంగా మరణానికి చేరువలోవున్న మేక). యజమానిగాని, కాపాడే వారుగాని లేనివారిని సాయిమాత ఆదరించేది. తమను చూసేవారెవరూ లేనివాళ్ళు, అందరూ వదలి వేసినవారు, అందరినీ వదలిపెట్టిన వాళ్ళు, అనారోగ్యంతో బాధపడేవాళ్ళూ, అనేక చింతలతో వ్యాకుల పడుతున్న వాళ్ళు మొ॥న వాళ్ళంతా వచ్చి అక్కడ విశ్రాంతి తీసుకునేవాళ్ళు. ఆ మేకను మశీదుకు తెచ్చిన సమయంలో అక్కడ బడేబాబా వున్నాడు. బాబా ఆయనతో, "దానిని (ఆమేకను) బలి యిచ్చేసెయ్, ఒక్క దెబ్బతో దానిని చంపేసెయ్" అన్నాడు. బడేబాబా అదృష్టం ఎంత గొప్పదో! ఆయన కూర్చునే స్థానం బాబాకు ఎడమవైపున వుంటుంది. బడేబాబా త్రాగిన తర్వాతనే బాబా చిలుం త్రాగుతాడు. బడేబాబా లేక పోతే బాబా చిలుం త్రాగడమనేది జరుగదు. ఆయన ఒక ముద్ద అయినా తినకపోతే బాబా భోజనం చేసే ప్రసక్తే లేదు.

బడేబాబా, సాయిబాబాకు అతిథి.భోజనసమయంలో అతను సభా మంటపంలో నిరీక్షిస్తూ కూర్చునేవాడు. బాబా పిలుపు కోసం చెవులు చాటంతలు చేసుకుని ఉండేవాడు. బాబా మధ్యలో కూర్చునేవాడు. ఇరుప్రక్కలా రెండు వరుసల్లో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భక్తులు కూర్చునేవారు. బాబాకు ఎడమప్రక్కన బడేబాబా కూర్చునేవాడు. అదతని స్థానం! విస్తర్లల్లో వంట పదార్థాలన్నీ వడ్డించేవారు. వాటిని రెండు వరుసల్లో పెట్టేవారు. భోజన సమయం కాగానే, అందరూ తమ స్థానాల్లోకి వచ్చి కూర్చునేవారు. అప్పుడు బాబా పెద్దగా, మర్యాదపూర్వకంగా పిలిచేవాడు. "బడేమియాఁ రా" అన్న బాబా పిలుపు విన్న వెంటనే, బడేబాబా పైకి వచ్చేవాడు. నమస్కరించే వాడు.

అతని కంత మర్యాద ఇవ్వడం ఎందుకూ? 'ముందు తాను ఆచరించి, ఆ తర్వాతే ఇతరులకు బోధించాలి' అన్నదాన్ని చూపించటానికే బాబా ఈ లీల చేశాడు. 'అతిథిని సత్కరించకుండా, అతిథి తినకుండా మనం భోజనం చేయటం చాలా అనుచితం' – అని చెప్పటానికే బాబా ఈ ఆట ఆడాడు. ఇది గృహస్థుల ధర్మం. ఈ ధర్మాన్ని పాటించకపోతే, వారికి విపత్తులు ఎదురౌతాయని శాస్త్రం చెబుతుంది. బాబా ఈ శాస్త్ర ధర్మాన్ని ఎప్పుడూ ఉల్లంఘించలేదు. తాను సన్యాసి అయినా, స్వయంగా ఈ గృహస్థ ధర్మాన్ని పాటించేవాడు. అతిథిని సన్మానిస్తే, కామనలన్నీ నెరవేరుతాయి. అతిథిని సత్కరిస్తే పాపాలన్నీ నశిస్తాయి. అతిథిని నిర్లక్ష్యం చేస్తే, గృహస్థులకు హాని జరుగుతుంది. కాబట్టి సజ్జనులంతా ముందుగా అతిథిని పూజిస్తారు[1]. అతిథి దేవుడు ఉపవాసం ఉంటే, ఆ గృహస్థుడు పశు–పుత్ర–విత్త–ధాన్యాది సంపదలన్నింటినీ కోల్పోతాడు. కాబట్టి అతిథిని ఉపవాసం ఉంచట మంటే, కష్టాలను కోరి కోరి కొనితెచ్చుకోవటమే సుమా!

### బాబా అతిథి మర్యాద

సాయిబాబా బడేబాబాకు ప్రతీరోజూ దక్షిణగా 50 రూపాయలు ఇచ్చేవాడు. అతనితోపాటు 100 అడుగులు నడిచి, అతన్ని సాగనంపేవాడు. బడేబాబాకు మేకపోతు తలనరకమని సాయి చెప్పాడు. "అకారణంగా దీన్ని చంపట మెందుకూ" అని బడేబాబా ప్రశ్నించాడు. "దీన్ని నరుకు. అని బాబా అక్కడే ఉన్న శ్యామాను ఆదేశించాడు. మాధవరావు రాధాకృష్ణబాయి వద్దకు వెళ్ళి కత్తి తెచ్చాడు. దాన్ని బాబా ముందు పెట్టాడు. అంతలో రాధాకృష్ణబాయికి అసలు విషయం తెలిసింది. ఆమె హృదయం కరుణతో నిండిపోయింది. తన కత్తిని వెంటనే తిరిగి ఇచ్చివేయమని

1. కఠోపనిషత్తులో ఈ విషయమై ఒక మంచి కథ ఉంది. నాచికేతుడనే బాలుడు, యమధర్మరాజు సదనానికి వెళతాడు. అప్పుడు యముడు కార్యార్థం బయటకి వెళ్లి ఉంటాడు. యమదర్శనం కానంత వరకూ, తాను గృహంలో అడుగుపెట్టనని, పచ్చి మంచినీళ్లు కూడా పుచ్చుకోనని నాచికేతుడు చెబుతాడు. అలా మూడు రోజులుంటాడు. మూడవరోజు యముడు వచ్చి, విని, ఎంతో వ్యథ చెందుతాడు. అతిథి అగ్నివంటి వాడని, అతన్ని నిరాదరిస్తే సర్వనాశనం జరుగుతుందని యముడు చెప్పి, నచికేతునికి మూడు వరాలు ప్రసాదించి, తృప్తి పరుస్తాడు.



కబురు చేసింది. మరల మాధవరావుని మరొక కత్తి కోసం పంపించాడు బాబా. అయితే ఈ మారు మాధవరావు కావాలనే ఆలస్యం చేశాడు. వాడాలో కూర్చున్నాడు. తానుగా మేకనుచంపకుండా ఉండాలన్నదే అతని అభిప్రాయం.

కాకా మనసును కూడా బాబా పరీక్షించాలనుకున్నాడు. "నువ్వు కత్తి తీసుకొచ్చి, దీన్ని చంపు" అని ఆదేశించాడు. కాకా శుద్ధమైన మేలిమి బంగారమని బాబాకు చక్కగా తెలుసు. అయితే మండుతున్న కొలిమిలో కాల్చి పరీక్ష చేయనిదే, ప్రజల కతని విషయం తెలిసిరాదు కదా!

### దీక్షిత్‌కు పరీక్ష

దీక్షిత్ నిష్కపటి, పవిత్రుడు, శుద్ధ మనస్కుడు. అతను ధైర్య స్థైర్యంలో మహా మేరువు. మేకప్రాణం తీయటమెందుకు అన్న సంశయం అతన్నసలు స్పర్శించనే లేదు. బాబా ఆజ్ఞను తిరస్కరించటమే అతని దృష్టిలో మహాపాపం! ఆ ఆజ్ఞను వెంటనే, ఎలాగైనా సరే అమలుచేయటమే అతని దృష్టిలో మహాపుణ్యం! గుర్వాజ్ఞయే ప్రామాణిక సత్యం దీక్షిత్‌కు.అతను సాఠేవాడాకు వెళ్లి కత్తి తెచ్చాడు. తెచ్చి, ఏ మాత్రం అనుమానం లేకుండా మేకను చంపటానికి కత్తినెత్తాడు. గురువు ఆజ్ఞయడల అతనికి సంపూర్ణ విధేయత ఉంది. అదే అతనికా గుండె ధైర్యాన్ని ఇచ్చింది. పవిత్ర శుద్ధ బ్రాహ్మణ వంశంలోపుట్టాడతను. జన్మతః అహింసావ్రతాన్ని ఆచరిస్తున్నాడు. అలాంటి వాడికి, ఎంతటి విషమ పరిస్థితి ఏర్పడిందీ! ఆ హత్య చేయటానికి అతని చేతులెలా పూనుకున్నాయి?

మనసా–వాచా–కర్మణా అతను కాఠిన్యాన్ని ఎరగడు.గురువాదేశాన్ని తిరస్కరిస్తే, పూర్వజన్మ సుకృతాల నన్నింటిని నాశనం చేసుకున్న వారవుతారు. గురువాదేశాన్ని సంపూర్ణంగా ఆచరించటమే ఆభూషణాల్లో కెల్లా గొప్ప ఆభూషణం. ఇదే సచ్ఛిష్యుని ఉత్తమోత్తమ లక్షణం. గురువాజ్ఞను కాదనటం పాపాల్లో కెల్లా మహాపాపం.

దీక్షిత్ తన దోవతి చెంగును ఒక చేత్తో పట్టుకున్నాడు. చొక్కా చేతులను పైకి మలిచాడు. రెండవ చేత్తో కత్తిని ఎత్తాడు. మేక వద్దకు వెళ్లాడు. గ్రామస్థులు తెల్లబోయి చూస్తున్నారు, "ఈ విడ్డూరం ఏమిటో! కాకాలోని కోమలత్వం ఏమైందో? ముస్లీం–మాంసభోజి అయిన ఫకీరు బాబా లాంటి వాడే అమాయక మేకపైన కత్తిని ఎత్తడు కదా! మరి ఇదేమిటీ, ఈ కాకా ఇలా చేస్తున్నాడు!" అని అనుకోసాగారు. అసాధారణ మనుషులు ఇలాగే ఉంటారు. వజ్రంలా కఠోరంగానూ ఉంటారు. పుష్పంలా సుకోమలంగానూ ఉంటారు. దీక్షిత్ కత్తిని గట్టిగా పట్టుకుని, పైకి ఎత్తాడు. "బాబా, ఇక దీనితలనరకనా?" అనడిగాడు. దీనులను దుఃఖితులను రక్షించే ఆయుధం, అమాయక మేక ప్రాణాలను తీయవచ్చునా? కాని అతను తన ఆత్మను, హృదయాన్ని, తనను తానే బాబాకు అమ్ముకున్నాడు. ఇక అతను బాబా సొత్తు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

అందుకే ఈ మాత్రం ఆలస్యం మరి! ఈ నరకటం కర్మ వేగంగా జరిగిపోతే బాగుంటుందని అతని అభిప్రాయం. కాని హఠాత్తుగా అతని హృదయం స్పందించింది. అతనిలో దయ ఉప్పొంగింది. అతని కత్తిపట్టిన చేయి వణికింది. అతని అడుగులు వెనక్కి నడిచాయి. అతను మరల ముందుకు రాలేకపోయాడు. “ఊ, చంపేయి. ఇంకా చూస్తావేం?” అని బాబా చివరి ఆజ్ఞను ఇచ్చేశాడు.

### గురుభక్తి పరాకాష్ఠ

కాకా కత్తిని పైకెత్తాడు. మేకకు నూకలు చెల్లిపోయాయి. ఇక దీక్షిత్ నిజంగానే చంపేస్తాడు, అని సాయి మాయికి నిశ్చయమైంది. ఇక క్షణం కూడా తాను ఆలస్యం చేయకూడదు. లేకపోతే మహా ప్రమాదం జరిగిపోతుంది. అలా తలచి బాబా “ఆగాగు, ఆగవయ్యా బాబూ!” అన్నాడు. “వద్దొద్దులే. ఇక వెనక్కి తిరుగు. కాకా, నీకు అసలు హృదయం లేదయ్యా! నువ్వు బ్రాహ్మణుడివై ఉండి, ఒక జీవిని చంపుతావా! ఏ మాత్రం జంకూ కొంకూ లేదా?” అన్నాడు బాబా. బాబా మాటలు వినగానే కాకా కత్తిని క్రింద పడేశాడు. పిన్నలూ–పెద్దలూ అంతా వెళ్ళి మొహం వేశారు. మేకకు ప్రాణదానం లభించింది. గురుభక్తి పరాకాష్ఠ నందుకుంది.

### గురువాక్కు విలువ

కత్తిని పడవేసి కాకా “బాబా నీ వాక్కుధయే మాకు ధర్మశాస్త్రం. దీనికి మించిన ధర్మం మాకు తెలియదు. గురువాక్యాన్ని ఆచరించటమే మా ధర్మం. అదే మాకు వేదం. గురువాక్యాన్ని పాటించటంలోనే శిష్యుని యథార్థ శిష్యత్వం ఉంది. ఇదే మాకాభూషణం. గురువు యడల అవిధేయత – అది ఏ రూపంలో ఉన్నా మాకది చెరిగిపోని మచ్చ. గురువాక్య ఆచరణ మాకు సుఖం ఇవ్వనీ, దుఃఖం ఇవ్వనీ – దానితో మాకెట్టి సంబంధం లేదు. మా ప్రారబ్ధంలో ఏదుంటే అది జరిగి తీరుతుంది. దాన్ని మేము భగవంతునికే వదలి వేస్తాం. మాకు ఒకే ఒక విషయం తెలుసు. అహర్నిశలు నీ మాటకు కట్టుబడి ఉండటమే తెలుసు. హింస–అహింసలు మాకు తెలియవు. గురువాదేశాన్ని మేమెప్పుడూ ప్రశ్నించనే ప్రశ్నించం. దాన్ని ఆచరించటమే మా కర్తవ్యం. గురువాజ్ఞ స్పష్టంగా తెలిసినప్పుడు కూడా, దాని ఉచితానుచితాల గురించి, దాని మంచీ చెడుల గురించి శిష్యుడు ప్రశ్నించకూడదు. అలా చేస్తే ఆ శిష్యుడు పతనమయిపోతాడు. కర్తవ్య భ్రష్టుడౌతాడు. గురువు మాటను నిర్లక్ష్యంచేయటం, అపరాధాల్లోకెల్లా మహాప రాధం. అది ఈశ్వరానుగ్రహాన్ని కోల్పోవటమే. గురుమాటను పాటించడం శాస్త్రాన్ని పాటించటమే. ప్రాణాలు పోతున్నా సరే. మాకు గురువాక్యమొక్కటే పరమ ప్రమాణం. గురుకార్యం నెరవేర్చట మొక్కటే మాకు తెలుసు. అదే మమ్ములను తరింపచేస్తుంది. గురువు పలుకుముందు నియమాలు–నియంత్రణలు– నిషేధాలు –అవరోధాలు అన్నీ పనికిరాకుండా పోతాయి. గురువు చెప్పిన పని యందే శిష్యునికి లక్ష్యముండాలి. శిష్యుని భారమంతా



గురువు శిరస్సుపై ఉంటుంది. నీ ఆజ్ఞకు బద్ధులం మేము. నిన్ను మేం ప్రశ్నించం. మా ప్రాణాలు సైతం ఇస్తాం కానీ, గురుమాటలను కాదనం” అని స్పష్టంగా చెప్పేశాడు.

అప్పుడు కాకాతో బాబా, “ఈ నీటి పాత్ర పట్టుకో. నేను ‘హలాల్’ చేస్తాను. దీనికి ఉత్తమ గతులు ప్రసాదిస్తాను” అన్నాడు. (ముస్లీంల ఖురాన్ రీత్యా, విధియుక్తంగా బలి చేయటం, హలాల్). ఆ మేక కూడా తుది క్షణాల్లోనే ఉంది. ఫకీర్ బాబాకు సమయానికి తగిన ఆలోచన కలిగింది. ప్రక్కనే ‘తకియా’ ఉంది. ఫకీర్‌బాబా, “ఆ తకియా వద్ద మేకను హలాల్ చేయవచ్చా” – అని బాబాను అడిగాడు. బాబా సరే నన్నాడు. ఆ మేకను అక్కడి నుంచి తొలగించారు. అంతే, అది సహజంగానే చనిపోయింది. అది చస్తుందని అందరికీ స్పష్టంగా తెలుసు. కాని దీనిని వాడుకుని బాబా తన శిష్యుల శ్రద్ధ – విశ్వాసాలను పరీక్షించాడు.

హేమాడ్ సాయికి సంపూర్ణ శరణాగతుడయ్యాడు. తన అహంకారాన్ని అతని పాదాల్లో సమర్పించాడు. తనను సదా అప్రమత్తునిగా, అహంకార రహితునిగా ఉంచమని ప్రార్థిస్తున్నాడు.

MOHANPUBLICATIONS.COM

।స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, “గురుభక్త లీలా దర్శనం”
అనే ఇరవది మూడవ అధ్యాయం (23) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

ఆధ్యాత్మిక జ్యోతిష. వాస్తు. వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 24

## బాబా వినోద విలాసం

||శ్రీ గణేశాయ నమః||

|| శ్రీ సరస్వత్యై నమః || శ్రీ గురుభ్యోనమః || శ్రీ కుల దేవతాయై నమః ||

|| శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః || శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ||

### బాబా హాస్యం

అందరికీ హాస్యం- వినోదం అంటే ఇష్టమే. కాని బాబా వీటిని చాలా విలక్షణంగా వాడుకునేవాడు. తన బోధను భక్తుల మనోఫలకాలపై ముద్రించేలా ఈ హాస్యవినోదాల సహకారం తీసుకునేవాడు.

### కోటులో గింజల కథ

శిరిడీలో వారానికి ఒకసారి పెద్ద సంత జరిగేది. అది ఆదివారం నాడు ఏర్పడేది.ఆ రోజు ఆదివారం కావటం మూలంగా, ఆ రోజు సంత ఉంది. దానితో జనులు గుంపులు గుంపులుగా మశీదుకు వచ్చేశారు. నేను బాబాకు కుడ్నిపక్కన కూర్చుని ఉన్నాను. అతనికి ఎదురుగా తలవంచి పాదాలను పడుతున్నాను. బాబాకు ఎడమ ప్రక్క మాధవరావున్నాడు. మాధవరావుకు కుడివైపున వామన్‌రావున్నాడు. శ్రీమంత్ బుట్టి కూడా అక్కడ కూర్చున్నాడు.



అంతలో ఉన్నట్లుండి మాధవరావు నవ్వాడు. "అన్నాసాహెబ్, ఏమిటీ, ఈ గింజలూ అంటూ మాధవరావు నా కోటు మడతలను తన వ్రేలితో తడిమాడు. నిజమే! అక్కడ గింజలున్నాయి.అవి పప్పు గింజలు! రాలి పడుతున్నాయి. వాటిని జాగ్రత్తగా ఏరి లెక్కించారు. 25 గింజలున్నాయి. అవే హాస్యానికి, వినోదానికి కారణ మయ్యాయి. కాని ఇదెలా జరిగిందో!

ఈ గింజలు ఎక్కడ నుండి, ఎలా వచ్చి కోటులో అతుక్కున్నాయి? ఇది పెద్ద సమస్యే కదా! సరే అప్పుడు బాబా ఏమన్నాడో వినండి. రకరకాల వ్యక్తులు రకరకాలుగా, వింతగా, విచిత్రంగా బోధ చేస్తుంటారు. అయితే బాబా మాత్రం ఆయా వ్యక్తుల అర్హతను బట్టి బోధ చేసేవాడు. మహారాజ్ మార్గాలే అసాధారణం. ఆ బోధనా విధానం చాలా ఆసక్తికరం. అవి స్మృతిలో ఉండిపోతాయి సదా. నేనిలాంటి బోధనా మార్గాన్ని ఎక్కడా కనీవినీ ఉండలేదు. "ఇతనికో చెడు అలవాటుంది.అన్నీ తానొక్కడే తినేస్తాడు. ఈరోజు సంత కదా! నోట్లో గింజలు నములుతూ వచ్చాడు.అన్నీ తానొక్కడే తినటం మంచిది కాదు.అన్నాడు బాబా.

"ఇతరులకు ఏమీ పెట్టకుండా తినటం, నేను నా జన్మలో ఎరగను. అని జవాబు ఇచ్చాను నేను. "బాబా, ఈ క్షణం వరకూ నేను శిరిడీ సంతను చూడనే లేదు. నేనక్కడికి వెళితేనే కదా, పప్పు గింజలు కొంటాను. కొంటేనే కదా, తినటం కూడా జరుగుతుందీ! ఎవ్వరికీ పెట్టకుండా తినేవారెవరైనా ఉంటే, వారిని తిననీ, నాకు మాత్రం ఈ చెడు అలవాటు లేనే లేదు. కాస్తో కూస్తో ఇతరులకు పెట్టిగాని, నేను ఏదీ నోటి కందించను" అని వివరించాను.నా మాటలు విని బాబా"దగ్గరున్న వాళ్ళకు ఇస్తావేమో! ఎవ్వరూ దగ్గర లేకపోతే, అప్పుడేం చేస్తావ్? నువ్వు నన్ను జ్ఞాపకం చేసుకుంటావా? నేను నీకు సమీపంలో ఉండనా? మరి నువ్వు నాకు ఒక్క ముద్దనైనా పెడతావా?" అన్నాడు బాబా. పప్పుగింజల కేవలం ఒక నెపం మాత్రమే. ఈ విషయం మా మనస్సులో ముద్రించటమే బాబా ప్రధానఆశయం. ఎవరికీ పెట్టకుండా, తన ఒక్క పొట్టనే నింపుకునే వాడు, పాపాన్నే తింటాడు. ఆ ఆహారం బహునింద్యం.

ఇంద్రియ విషయ లాలసుడు, శ్రేయస్సును పొందలేడు. ఇంద్రియాలను సంయమం చేయగలవాడు. పరమార్థాన్ని సాధిస్తాడు.అని- బాబా ఇలా నవ్వుల మధ్య నొక్కి చెబుతున్నాడంతే.

### సాయిబోధ

"మనసు-ఇంద్రియ విషయాల సుఖాలవైపు పరుగులు పెడితే, ముందుగా నన్ను స్మరించు. నాకు సమర్పించు" ఇదీ బాబా బోధ. "ఇంద్రియాలు, ఇంద్రియ విషయాల యెడల ఆకర్షితం కాకుండా ఉండటం అసంభవం.వాటిని గురు చరణాల్లో సమర్పిస్తే, వాటియందలి ఆసక్తి, రాగం సహజంగానే క్షీణిస్తాయి. నీకు కోరిక

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఏదైనా పుడితే, అది నా గురించే అవనీ! నీకు కోపం వస్తే, నన్నే కోపగించుకో, అహంకారాది వికారాలన్నీ నాయెడలనే చూపించాలి. నా పాదాల్లోనే సమర్పించాలి. కామం, క్రోధం, అహం ఇలాంటి వికారాలు రేకెత్తినప్పుడు, వాటిని నాపైననే ప్రయోగించు,ఈ వికారాలన్నీ నా రూపంలో కలిసి పోతాయి.

ఏ మాత్రం ఇంద్రియ సుఖాపేక్ష కలిగినా, 'బాబా ప్రక్కనే ఉన్నాడు' అన్న స్మరణ, ఆ ఇంద్రియ సుఖంలోని అనర్థాన్ని దర్శింప చేస్తుంది. అనర్థహేతువైన ఆ ఇంద్రియవిషయం సహజంగానే దూరమవుతుంది.ఇక విషయాలు ఏమీ చేయలేవు. సాధకుడప్పుడు సర్వదా అప్రమత్తుడౌతాడు. అప్పుడు ఈ విషయాలను నియమితంగానే అనుభవిస్తాడు. వాటి యందతనికి కాంక్ష, వాంఛ ఉండదు. మనసు ఇలా దారినపడితే, గురుభజన ప్రీతి జనిస్తుంది. అలా విశుద్ధ జ్ఞానం లభిస్తుంది. అప్పుడు అనంత సుఖం ప్రాప్తిస్తుంది.

బాబా తలచుకుంటే, పప్పుగింజలు పుట్టటం ఒక సమస్యా! బాబాను స్మరించకుండా ఇంద్రియ విషయ సుఖాలను అనుభవించ కూడదు – ఇదీ ఈ కథాసారం.

MOHANPUBLICATIONS.COM

### ముద్దు పెట్టుకునే కథ

ఇప్పుడు మరొక కథ చెబుతాను.దామోదర్ ఘన్‌శ్యామ్, ఉపనామం బాబరే. అతను భక్తుడు. అతన్ని అందరూ అన్నాచించణీకర్ గానే ఎరుగుదురు. అతనికి బాబాయందు అంతులేని భక్తి ఉంది. అయితే అతనికి ముక్కు మీదే కోపం ఉంటుంది.

### బాబా వర్తనం

అది మధ్యాహ్నం వేళ. మశీదులో బాబా కూర్చున్నాడు. చేతిని పిట్టగోడ కట్టడాలపై ఆనించాడు. అతని చుట్టూ అతని దర్బారుంది. అలాంటి సమయంలో బాబా ఉదాసీనుడుగానే ఉంటాడు. దేనితోనూ అతని కప్పుడు ఏ సంబంధం ఉండదు.

అన్నా కాస్త దూరంగా ఉండి, బాబా ఎడమ చేతిని మర్దన చేస్తున్నాడు. కుడివైపు ఒకామె ఉంది. అందరూ ఆమెను 'మావ్‌శీ బాయి (పెద్దమ్మా) అంటారు. బాబా మాత్రం 'అమ్మా' అని పిలుస్తాడు. ఆమెకు బాబా యందు ఎనలేని భక్తి ప్రపత్తులున్నాయి. అందరికీ ఆమె 'మావ్‌శీబాయి'. ఆమె పేరు వేణూబాయి. ఆమె ఇంటి పేరు కౌజల్గీ. సాయిలో అన్నాకిప్పుడు 50 నిండాయి. అతని పండ్లన్నీ ఊడి పోయాయి. వేణుబాయి కూడా పెద్ద వయసురాలే. ప్రౌఢ స్త్రీ. అన్నా భార్య కూడా అక్కడ ఉంది. బాబాను సేవిస్తోంది. వేణుబాయి వితంతువు. బాబా పొట్టను గట్టిగా నొక్కుతోంది.



బొంగరంలా కదిలిపోతోంది. అన్నా మాత్రం స్థిరంగా ఉన్నాడు. కొద్దిగా వంగి సేవ చేస్తున్నాడు మృదువుగా. అలా సేవిస్తూ, ఆమె ఒక వైపుకూ ఊగి పోయింది. దానితో ఆమె తల అన్నా ముఖానికి తగిలింది. అప్పుడు ఆమె అన్నాతో "నీకుసిగ్గూ-ఎగ్గూ ఏమీ లేవా? నీ జుట్టు నెరసి పోయింది. నీ పండ్లు ఊడి పోయాయి. అయినా ఈ పాడు బుద్ధులేమిటీ? నన్ను ముద్దు పెట్టుకుంటావా?" అందామె.

ఆమె ఇలా అనగానే, అన్నా కూడా తన చొక్కా చేతులు పైకి మడిచాడు. "నేను ముసలివాడినే కావచ్చు. కాని మూర్ఖుడ్ని, పిచ్చివాన్ని కాదు. నువ్వే తగువుల మారివి. ఇక్కడికి వచ్చి, నాతో పోట్లాడాలని చూస్తున్నావు" అని ఆమెకు అన్నా మారు అంటించాడు. ఇక 'యుద్ధం జరగబోతుంది' అనుకున్నాడు బాబా. బాబాకు అందరియందూ ప్రేమే కదా! వారిని శాంత పరచటానికి ఒక వినూత్న ఉపాయాన్ని పన్నాడు. "అన్నా, ఎందుకయ్యా, ఈ పనికిమాలిన తగాదాలు? అయినా అమ్మను ముద్దుపెట్టుకోవటంలో తప్పేముందనీ!" అన్నాడు ప్రేమతో. అంతే, వారిద్దరూ సిగ్గుతో చచ్చిపోయారు.అందరూ హృదయపూర్వకంగా హాయిగా నవ్వేశారు.

ఒక వ్యక్తి సమస్యలను ఎన్ని రకాలుగా తేలికగా పరిష్కరించవచ్చో, దీని వల్ల మనకు స్పష్టంగా తెలుస్తోంది. వారిద్దరి మధ్య తల్లీ బిడ్డల సంబంధమే ఉంటే, ఈ తగాదా పుట్టేదే కాదు.

### బాబాను చూసి జాలిపడిన భక్తుని కథ

మరొక సందర్భంలో కూడా ఆమె అలా దయాదాక్షిణ్యం లేకుండా బాబా కడుపును పిండిలా నలిపి ముద్ద చేసేస్తోంది. ఆ దృశ్యాన్ని చాలాసేపటివరకూ చూసిచూసి, ఒక భక్తునికి మహా కరుణ కలిగింది. బాధ కూడా వేసింది. "అమ్మా, కాస్తంత దయ చూపు తల్లీ! ఇలాగేనా మర్దన చేసేదీ? నీ హృదయంలో ప్రేమ లేదా? బాబా ప్రేగులు బయటకి వచ్చేలా ఉన్నాయి. ఏమిటీ పనీ!" అని అనేశాడతను. ఈ మాటలు వినగానే, బాబా తన ఆసనం నుండి వెంటనే పైకి లేచాడు. బెత్తం తీసుకుని నేలపైన గట్టిగా కొట్టాడు. అతనికి మహా కోపం వచ్చేసింది.

రెండు చేతులతో బెత్తం పట్టుకున్నాడు. దాన్ని పూర్తి బలంతో తన పొట్టలోకి పొడిచేశాడు! రెండవ చివరను గట్టిగా ఒక స్తంభానికి ఆనించాడు. అంతేనా, రెండు చేతులతో ఆ స్తంభాన్ని బిగుతుగా కౌగిలించుకున్నాడు వీలయినంత ఎక్కువ ఒత్తిడి ఆ బెత్తానికి కలగచేశాడు. ఆ బెత్తం బారెడున్నర పొడవుంది. అది పూర్తిగా పొట్టలోకి దూసుకుపోయింది. ఇక పొట్ట పగిలి పోతుందేమో!! బాబా చనిపోతాడేమో!! బాబా మరింత దగ్గరగా, మరీ దగ్గరగా చేరసాగాడు. చివరికి దాన్ని తాకి తన కడుపుకు తాకించి, బిగియార కౌగలించుకున్నాడు. అక్కడున్న వారందరికీ భయంతో చెమటలు పట్టాయి!

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ భక్తుడన్న మాటలను సవాలుగా తీసుకున్నాడు బాబా. తనను సేవిస్తున్న భక్తులను ఎవ్వరూ విమర్శించకూడదు. వారి సేవలో ఎవరూ దోషం చూడకూడదు. ఇలా చేస్తే బాబా ఎంతమాత్రము సహించడు. ఇదీ బాబా తత్త్వం. బాబా ఆవేశాగ్ని కాసేపటికి చల్లారిపోయింది. బాబా తిరిగి వచ్చి, తన ఆసనంపై కూర్చున్నాడు. ఆ ప్రేమగల భక్తుడు ఇక జన్మలో అలాంటి పొరపాటు చేయకూడదని నిశ్చయించు కున్నాడు. అతను ఒక గొప్ప గుణపాఠం నేర్చుకున్నాడు!

ఆ క్షణం నుండి అతను చాలా జాగ్రత్తగా ఉండసాగాడు. ఎవ్వరి విషయంలో కూడా తలదూర్చేవాడు కాడు. ఇతరులు తమ ఇష్టం వచ్చినట్లు ఏమైనా చేసుకోని; అనవసరంగా తానెందుకు కలుగచేసుకోవటం – అన్న ధర్మసూక్ష్మం తెలుసు కున్నాడు. ఇది మనందరికీ వర్తిస్తుంది సుమా! సాయిని సేవించే వారి విషయం మనకెందుకూ? వారిలో దోషాలు చూసే అధికారం మనకేముందనీ! సాయికి తెలియకనే, ఆ పనులు అలా జరుగుతుంటాయా? ఇదే మన అజ్ఞానం. మన అహంకారం. ప్రేమ రూపంలో సాయి బాగోగులను చూసే అంతటి వారమా మనం? మన బాగోగులు సాయి చూడాలా, సాయీ బాగోగులు మనం చూడాలా? ఇవన్నీ మన అహంకార చర్యలే సుమా!

MOHANPUBLICATIONS.COM

హేమాడ్ సాయిచరణాల్లో వినమ్రంగా నతమస్తకుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "బాబా వినోద విలాసం"
అనే ఇరవది నాల్గవ అధ్యాయం (24) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥





# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 25

## భక్తాభీష్ట సంపాదనం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాధాయ నమః ॥

ప్రార్థన

### దాము అణ్ణా కథ

దామూ అణ్ణా గొప్ప శ్రీమంతుడు. సుఖజీవి. సాయీ భక్తుడు. అహ్మద్‌నగర్‌నివాసి. కాసార్ కులస్థుడు. శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతి సంవత్సరం జరుగుతాయి. అప్పుడు రెండు పెద్ద పతాకాలను శిరిడీలో ఊరేగిస్తారు. ఒక పతాకం నానాసాహెబ్ నిమోణ్కర్‌ది. రెండవది ఈ దామూ అణ్ణాది.

దామూ అణ్ణాకు బొంబాయిలో ఒక స్నేహితుడున్నాడు. అతను "మనం కలిసి ఒక వ్యాపారం చేద్దాం. దానివల్ల మనకు రెండు లక్షల రూపాయల లాభం వస్తుంది".ఇది మంచి తరుణం. మనం వదులుకోవద్దు" అని ఉత్తరం రాశాడు.

అణ్ణా మనసు క్రిందు మీదులైంది. ఆ స్నేహితునిలో అతనికి నిండునమ్మక ముంది. అయినా ఒక నిర్ణయానికి రాలేకపోయాడు. "ఈ వర్తకం చేయాలా, వద్దా! భగవాన్, చివరికి ఏమవుతుందో కదా! నేనేం చేయనూ?" అని దామూ వ్యాకుల పడసాగాడు అతనికేమీ తోచలేదు. దామూ అణ్ణా గురుపుత్రుడు (మంచి భక్తుడు) అతను బాబాకు ఉత్తరం రాశాడు. "బాబా మాకు స్వేచ్ఛా సంకల్పం లేదు. నువ్వే

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మా కాశ్రయం; మా సంరక్షకుడవు. వర్తకం చేయాలని ఒక వంక ఉంది. మరి చేస్తే అది లాభమా, నష్టమా? దయచేసి తెలుప ప్రార్థన" అనడిగాడు. ఆ ఉత్తరం మాధవరావు పేరున రాశాడు. అతను దానిని బాబాకు చదివి వినిపించాలని దామూ అణ్ణా సూచించాడు. తర్వాత బాబా ఆదేశాన్ని తెలియ పరచమన్నాడు. బాబా ఆ ఉత్తరం వినకముందే "శ్యామా అయినా అతను ఆకాశాన్ని తాకాలనుకుంటున్నాడా ఏమిటీ? భగవంతుడు ఇచ్చిన దానితో అతనికి తృప్తి లేదా? సర్లే ముందు చదువు". అని ఆదేశించాడు. "దేవా, నువ్వన్నదే ఈ ఉత్తరంలో ఉంది" అన్నాడు శ్యామా! "దేవా, నువ్విక్కడ కదలకుండా మెదలకుండా కూర్చుంటావు. కాని భక్తుల చిత్తాలను కల్లోలం చేస్తావు. వారు అశాంతితో అలమటిస్తుంటే, వారిని నీ పాదాల వద్దకు రప్పించుకుంటావు. కొందరిని నువ్వే లాగితెస్తావు. మరికొందరు ఉత్తరాలు రాసేలా చేస్తావు. వాటిని చూడకముందే వాటిలోని విషయాలను ముందే చెప్పేస్తావు. ఇంక మేము వాటిని చదవటమెందుకూ? దండగ" అన్నాడు శ్యామా. "అయ్యో శ్యామా, చదువు బాబూ, చదువూ! నా మాటల నెందుకు నమ్ముతావూ! నేనో కోన్ కిష్కా గాడ్ని. నా నోటికి వచ్చిందెల్లా వాగుతుంటాను" అన్నాడు బాబా.

మాధవరావు ఉత్తరం చదివాడు. బాబా అంతా విన్నాడు. "ఈ శేఠ్‌కి నిజంగా పిచ్చెక్కింది" అన్నాడు. "అతనింట్లో కొరతేముందనీ! మనకు సగం రొట్టె ముక్క చాలు. లక్షల ప్రలోభం మనకు వద్దు-ఇదంతా అతనికి రాశేయి" అని చెప్పాడు బాబా. దాము అణ్ణా కన్నులు జ్యోతులు చేసుకుని ప్రత్యుత్తరం కోసం ఎదురుచూస్తున్నాడు. అది రాగానే చదివేశాడు. అంతే, నిరాశతో హతాశుడయ్యాడు. గాలిమేడలు కూలి పోయాయి. ఆశావృక్షం సమూలంగా పెకిలి పోయి పడిపోయింది. "ఒక లక్ష వస్తుంది. దానిలో సగం వడ్డీలకు త్రిప్పుతాను. వడ్డీ వ్యాపారి నౌతాను. పట్టణంలో మకాం పెడతాను" ఇవీ అతని గాలిమేడలు. పాపం అతని ఊహాలోకం కరిగినీరై పోయింది! దామూ చాలా నిరాశుడయ్యాడు. శిరిడికి వచ్చేశాడు. బాబాకు ప్రణామం చేశాడు. దగ్గరిగా కూర్చున్నాడు. బాబా పాదాలు వత్తసాగాడు. అతని మనసులో ఓ ఆలోచన మెరిసింది. బాబాకు కూడా లాభంలో భాగం ఇస్తాను అనుకున్నాడు.

## సాయి ప్రతిన

"నన్ను అనన్యచిత్తంతో శరణు వేడండి. నేను మిమ్ములను అన్ని క్లేశాల నుండి రక్షిస్తాను" అన్నది సాయి ప్రతిన. భక్తుల కుశలమే అతని క్కావాలి. బాబాకు సంపదలు-సువర్ణం, కాలి ధూళితో సమానం. అప్పుడు బాబా "నేను భాగస్థుడను కాను. దీన్ని బాగా తెలుసుకో" అన్నాడు ప్రేమతో.

మరొక సంకల్పం కలిగిందతనికి, పోనీ బియ్యం-గోధుమలు లాంటి గింజల వ్యాపారం చేస్తే ఎలా ఉంటుందో? అనుకున్నాడతను. బాబా "రూపాయకి ఐదుశేర్లు



కొంటావు. రూపాయికి ఏడు శేర్లు అమ్ముతావు" అన్నాడు. ఈ మాటలు విని దామూ అణ్ణా లోలోనే సిగ్గుతో కుంచించుకు పోయాడు. దామూ అణ్ణా స్నేహితుడు తెగ కంగారు పడిపోతున్నాడు. దామూ అణ్ణా ఉత్తరం రాశాడు. జరిగినదంతా వివరించాడు. దాన్ని చదవి ఆ మిత్రుడు విస్తుపోయాడు! "ప్రారబ్ధం, ఏం చేస్తాం" అనుకున్నాడు. "ఎంత మంచి బేరం తగిలిందో! అతను తానే నిర్ణయం ఎందుకు తీసుకో కూడదు? ఆ ఫకీర్ను పట్టుకున్నాడేమిటీ? పాపం. ఎంతో లాభాన్ని వ్యర్థంగా పోగొట్టుకున్నాడు. అనుకున్నాడు ఆ స్నేహితుడు.

ఆ స్నేహితుని ప్రారబ్ధంలో ఎవరు భాగస్థులవ్వాలో, వారు భాగస్థులయ్యారు – అయితే కష్టాల ఊబిలో పడటానికే సుమా! వారు బేరం చేశారు. కాని వారి దురదృష్టం వారిపై పెద్ద దెబ్బ కొట్టింది. వారికి ఊహించలేని నష్టం కలిగింది. "ఆహా దామూ అణ్ణా ఎంత అదృష్టవంతుడో! ఆ ఫకీరు మాట విని బాగుపడ్డాడు. అతని విశ్వాసం ఎంత దృఢమైందో కదా! అతన్ని వెఱ్ఱివాడని నేను నవ్వుకున్నాను. నా తెలివి తేటల యందు నాకున్న అభిమానం, అహంకారం నిజంగా ఎందుకూ పనికిరావు. నా స్వానుభవం ఇది! ఆ ఫకీర్ను అనవసరంగా విమర్శించాను. దానికి మారుగా, నేనూ అతని సలహా తీసుకునిఉంటే బాగుండేది. నాకూ అతను సమాయనికి తగిన హెచ్చరిక చేసేవాడు. నేనూ ఇలా మోసపోయే వాడిని కాను" అని ఆ బొంబాయి స్నేహితుడు పశ్చాత్తాప తప్తుడయ్యాడు.

## దామూకు సంతాన ప్రాప్తి

ఒకసారి గోవా నుండి ఒక పార్శిల్ వచ్చింది. దాన్ని మామ్లేదార్ రాళే అనే వ్యక్తి పంపించాడు. అందులో మేలురకం మామిడి పండ్లున్నాయి. బాబా వాటిని ఒకసారి చూశాడు. తర్వాత మొత్తం పండ్లను మాధవరావు కిచ్చాడు. నాలుగు పండ్లను మాత్రం ఒక పెద్ద మట్టి పాత్రలో పెట్టాడు. "ఇవి దామూ అణ్ణావి అన్నాడు బాబా.

రెండు గంటల తర్వాత, మశీదుకు దామూ అణ్ణా వచ్చాడు. పువ్వులతో బాబాను పూజిద్దామనుకున్నాడు. అంతకు ముందు అక్కడేం జరిగిందో అతనికి తెలియదు. బాబా గట్టిగా అన్నాడు. "ఈ పండ్లు దామ్యావి. మనవి కావు. వాటిని జనం కావాలనుకొంటూ ఉండవచ్చు. ఇవి ఎవరివో వారే వీటిని తీసుకోవాలి. మనకు ఇతరుల సొత్తెందుకూ? అవి ఎవరివో, వారే వాటిని తినాలి. వాటినతను తింటూ చనిపోయినా సరే". అణ్ణా మరోమాట లేకుండా వాటిని తీసుకున్నాడు. అవి బాబా 'ప్రసాద'మని భావించాడు. బాబా మాటలు వినకుంటే, దుష్పరిణామాలు తప్పవని అతనాపాటికే స్వానుభవం గడించాడు కదా! పూజను ముగించాడు. తర్వాత అణ్ణా ఇంటికి వెళ్లాడు. కాని మరల వచ్చాడు. "ఈ పండ్లను నేనెవరికివ్వాలీ? పెద్దదానికా? చిన్నదానికా?" అనడిగాడు. "నీ చిన్న భార్య కివ్వు. ఆమెకు ఎనిమిది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మంది సంతానం కలుగుతారు. ఆమెకు నలుగురు కొడుకులు– నలుగురు కూతుళ్ళు పుడతారు" అని చెప్పాడు బాబా.

అణ్ణాకు సంతానం లేదు. కాలాంతరంలో బాబా పలుకులు సత్యమ య్యాయి. అతనికి పిల్లలు కలిగారు.

## ప్రార్థన

ఈ సంసారం క్షణమాత్రం కూడా శాంతి నివ్వదు. బాబా, ఈ జనన మరణాల పరిభ్రమణాలు ఇక చాలు. ఈ ప్రాపంచిక విషయాల వెంట పరుగులు పెట్టే మమ్ములను, వీటిలో మునిగిపోయే మమ్ములను, పట్టుకుని ఆపివేయి. మా మనసులను దయయుంచి అంతర్ముఖం చేసి వేయి. ఇంద్రియాలు నియంత్రితం కానంతవరకూ, అవి అంతర్ముఖం చెందనంత వరకూ, ఆత్మ సాక్షాత్కరించనే సాక్షాత్కరించదు. ఆత్మ సాక్షాత్కారం లేనిదే పరమానందం ఎలా అనుభూత మౌతుందీ? జీవితం అప్పుడు వ్యర్థమే కదా! కళత్రపుత్ర మిత్రబాంధవాదులంతా ఎందరున్నా ఏమిటీ ప్రయోజనం? అంతిమ క్షణంలో ఎవరూ పనికిరారు. నేను దేహాన్ని విస్మరించనీ. ఇంటినీ– సంపదలనూ నేను పూర్తిగా మరచిపోనీ. నేను నా అహంకారాన్ని జయించనీ. అన్నింటినీ మరతును గాక! నా మనసు శాంతిగా స్థిరంగా ఉండును గాక! దాని చపలత్వం అంతరించునుగాక! హేమాడ్ సాయికి శరణాగతుడౌ తున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "భక్తాభీష్ట సంపాదనం"
అనే ఇరవది ఐదవ అధ్యాయం (25) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥ ॥హరిః ఓమ్ తత్సత్॥



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 26

## అపస్మార, ఆత్మహత్యల నివారణం - నిజగురుపద స్థిరీ కరణం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

## ప్రార్థన

మనం బాబాను ప్రార్థించుదాం. "బాబా మా మనసును అంతర్ముఖం చేయి. మాకు నిత్యానిత్య వివేకాన్ని ప్రసాదించు. మేము ఇంద్రియ విషయ సుఖాలను త్యాగం చేసేలా చేయి" అని అనుక్షణం ప్రార్థన చేద్దాం. "బాబా, నేనో మూఢమతిని. ఆలోచన లేనివాణ్ణి. అజ్ఞానిని – దుష్ట సంకల్పచిత్తుడిని. ఈ చిత్తం నన్నెప్పుడూ సమస్యల్లో ఇరికిస్తుంది. నా చిత్తాన్ని అద్దంలా శుద్ధంచేయి. సద్గురు సాయినాథా, ఈ ఆత్మజ్ఞాన ప్రాముఖ్యత, సత్యత నాకర్థమవనీ. స్వానుభవం లేనిదే, కేవలం ఈ మాటల బుడగల వల్ల ఆత్మవికాసం ఎలా సాధ్యం? బాబా, నాయందు ప్రసన్నుడవు కమ్ము. నీ కృపాశక్తితో నేనీ ఆత్మతత్త్వాన్ని అనుభవింతును గాక. పరమాత్మతో ఏకత్వాన్ని పొందుదును గాక.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దేవా, సద్గురు సాయి, నేను నా అహంకారాన్ని నీ చరణసన్నిధిలో సమర్పించుకుంటున్నాను. ఇక నాకు వేరే ఉనికి లేదు. నా బరువు బాధ్యతలన్నీ ఇక నుండి నీవే సుమా! బాబా, నా అహంకారాన్ని తొలగించు. సుఖదుఃఖాల ఈ ద్వంద్వాలు నా కవసరం లేదు. నా మనసును నిలపటానికి, నువ్వు తీగలను ఎలాగైనా లాగివేయి. లేదా నువ్వే నా అహం అయిపో. నువ్వే సుఖదుఃఖాదుల నన్నీ అనుభవించు. ఆనందమూర్తీ, నీకు జయం. నీయందు నా ప్రేమ అనుదినం పెరగనీ. సర్వశుభదాయకా, నీ చరణపీఠంలో ఈ చపల మనసు నిశ్చలం కానీ.

## బాబాను పంత్ స్వగురువుగా చూచుట అనే కథ

పంత్ అనే అతనికి స్వగురువంటే చాలా భక్తిశ్రద్ధలున్నాయి. అందుకే ఇక శిరిడీకి ఎందుకు వెళ్లాలి-అని సంశయించేవాడు. కాని అనుకోకుండా అతను శిరిడీకి వెళ్లక తప్పలేదు. మనిషి తానొకటి తలిస్తే, దైవం మరొకటి తలుస్తుంది. ప్రారబ్ధానికి విరుద్ధంగా ఏదీజరగదు. కొంతమంది భక్తులు శిరిడీకి వెళ్ల నిశ్చయించు కున్నారు. వారు రైలుఎక్కారు. తాము ఎక్కిన రైలుబోగీలో వారికి పంత్ కనిపించాడు. వారంతా శిరిడీ వెళుతున్నట్లు పంత్‌కు తెలిసింది. వారిలో పంత్ స్నేహితులు-దగ్గరి బంధువులు కూడా ఉన్నారు. వారి ఒత్తిడి మూలంగా పంత్ కూడా వారితో పాటు ప్రయాణమయ్యాడు. అతనికంత ఇష్టం లేకున్నా. మశీదుకు వెళ్లారు. బాబావైపు చూశారు. వారి చిత్తాలు ఆనంద భరితమయ్యాయి.

హఠాత్తుగా పంత్‌కు మూర్ఛవచ్చేసింది. క్రింద పడి స్పృహ తప్పాడు. మశీదులో ఉన్న భక్తులు, పంత్ తలపై నీరు పోశారు. బాబా దయవల్ల అతని మూర్ఛపోయింది. పూర్తిగా స్పృహలోకి వచ్చాడు. అతను లేచికూర్చున్నాడు. బాబాకంతా తెలుసు. అతనికి స్వగురువుయందు గొప్ప భక్తిఉన్నట్లు బాబా గ్రహించాడు. బాబా అతనికి అభయం ఇచ్చాడు. స్వగురువు యందతనిని సుస్థిరం చేశాడు. "ఎట్టి పరిస్థితుల్లోనూ, నీవు నీ గురుస్థానాన్ని వదలకూడదు. దృఢమైన భక్తి కలిగి ఉండు. గురువులంతా ఒకటే నని గుర్తించు" అని బాబా చెప్పాడు.

## మూర్ఛరోగి కథ

హరిశ్చంద్ర అనే ఒక పెద్ద మనిషి బొంబాయిలో ఉండేవాడు. అతని కుమారునికి అపస్మారక వ్యాధి ఉండేది. అతను ఎన్నెన్నో చికిత్సలు చేయించాడు. కాని ఏవీ పని చేయలేదు. హరిశ్చంద్ర, సాయిబాబా మహిమల గూర్చి విన్నాడు. భార్యాబిడ్డలతో పాటుగా శిరిడీకివచ్చాడు. తన వ్యాధిగ్రస్త కుమారుని బాబా పాదాలలో పెట్టాడు. వెంటనే ఆ కుమారుడు నురగలు కక్కుతూ స్పృహ తప్పి నేలమీద పడిపోయాడు. అతని తల్లిదండ్రులు భయవిహ్వలులయ్యారు. శ్వాస ఆగిపోయింది ఆపిల్లవానికి. ఇక బ్రతకడనుకున్నారు.



తల్లి ఒకటే ఏడవసాగింది. "అమ్మా, కాస్త ఓపిక పట్టండి. వీడిని లేపి, జాగ్రత్తగా తీసుకు వెళ్లండి. వీడికి స్పృహ వస్తుందిలే" అని బాబా నమ్మకంగా చెప్పాడు వారికి.

వారలాగే చేశారు. బాబా పలుకులు నిజమయ్యాయి. వాడాకు తీసుకు వెళ్లగానే, ఆ అబ్బాయికి స్పృహ వచ్చింది. తల్లిదండ్రులు హాయిగా ఊపిరి పీల్చు కున్నారు.

తమ గ్రామానికి వెళుతూ, వీరు బాబా దర్శనానికి వచ్చారు. బాబా అనుమతి తీసుకున్నారు. ఊది ప్రసాదం గ్రహించారు. వెళ్లటానికి సిద్ధమయ్యారు. అకస్మాత్తుగా తన జేబు నుండి బాబా మూడు రూపాయలు తీశాడు. పితళేను పిలిచాడు. "బాపూ,[1] ఇంతకుముందు నీకు రెండు రూపాయలిచ్చాను. ఈ మూడు కూడా తీసుకో. వాటితో పాటుగా నిత్యం పూజించు. నీకు శుభం జరుగుతుంది" అన్నాడు.

పితళే వాటిని ప్రసాదంగా సంతోషంతో స్వీకరించాడు. అతని మనసులో అప్పటికే సందేహం కలిగింది. "నేను శిరిడీ రావటం ఇదే మొదటిసారి కదా! మరి నాకు రెండు రూపాయలు ఇంతకు ముందొకసారి ఇచ్చానంటున్నాడేమిటీ? పితళే అయోమయంలో పడిపోయాడు.

అతను బొంబాయి వెళ్లిపోయాడు. అతని తల్లి శిరిడీ విషయాలు మామూలుగా అడిగింది. మధ్యలో ఈ మూడు రూపాయల సంగతి కూడా వచ్చింది. "మొదట రెండు రూపాయలు నా కెప్పుడిచ్చాడో, నాకేం అర్థం కావటం లేదమ్మా" అన్నాడు పితళే తల్లితో. ఆమె కాసేపు ఆలోచించింది. అకస్మాత్తుగా ఆమె కో విషయం గుర్తు వచ్చింది. "ఔను నాయనా, నా కిప్పుడు జ్ఞాపకం వస్తోంది. బాబా చెప్పింది అక్షరమక్షరం సత్యం. వెనుక ఒకసారి మీ నాన్న నిన్ను అక్కల్ కోట్‌కు తీసుకువెళ్లాడు. ఆ యోగిరాజు మీ నాన్నకు రెండు రూపాయలు ప్రసాదంగా ఇచ్చాడు. నిజానికి ఆ రెండు రూపాయలు నీ చేతిలో పెట్టాడు ఆ స్వామి.

నాన్నా, నీ అదృష్టం గొప్పది. నువ్వు సాయి రూపంలో అక్కల్ కోట్ మహారాజ్‌నే దర్శించావు. ఈక్షణంనుండి అయినా,తప్పుడు మార్గాలను వదలి పెట్టు. ఈ రూపాయలను నిత్యం పూజిస్తూఉండు. సాయి సమర్థుడు నీలో భక్తిని మరల రేకెత్తించేందుకే ఇలా చేశాడు" అని వివరంగా చెప్పింది.

అలా బాబా అతనిలో ధర్మనిష్ఠను-కర్తవ్యనిష్ఠను జాగృతం చేశాడు.

## గోపాళ్ ఆత్మహత్య కథ

గోపాళ్ నారాయణ్ అంబేడ్కర్ పూనాలో నివసించేవాడు. అతనికి కష్టాలపై కష్టాలు వచ్చాయి. ప్రతీ ఏడూ అతను శిరిడీ వెళ్లేవాడు. బాబాకు తన కష్టాలన్నీ

1. బాబా పెద్ద మనుషులను ఇలా సంబోధించేవారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చెప్పుకునేవాడు. 1916లో అతను సహనం పూర్తిగా కోల్పోయాడు. శిరిడీ పవిత్ర క్షేత్రంలోనే ఆత్మహత్య చేసుకోదలిచినాడు. అప్పుడతను రెండు నెలలుగా కుటుంబంతో సహా శిరిడీలో ఉంటున్నాడు.

ఒకరోజు రాత్రిమాట. దీక్షిత్ వాడా ముందు ఒక ఎద్దుల బండీలో అతను కూర్చున్నాడు. అతని మనసు పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తోంది. "ఇకచాలు-ఇకచాలు ఈ కష్టాలు. నాకన్ని ఆశలు అడుగంటిపోయాయి" అనుకున్నాడతను. బావిలో దూకి చావటానికి సిద్ధమయ్యాడతను. ఆత్మహత్య మహాపాపం. అయినా చావటానికే నిశ్చయించుకున్నాడతను.

అంబేడ్కర్ ఉన్న చోటికి కొన్ని అడుగుల దూరంలో భోజనశాల అధిపతి ఇల్లుంది. (సగుణ్ మేరూ నాయక్ ఇల్లు) అతను హఠాత్తుగా తన ఇంటి గుమ్మం వద్దకు వచ్చాడు. అంబేడ్కర్‌ను "ఈ అక్కల్ కోట్ మహారాజ్ పుస్తకం చదివావా?" అనడిగాడు. "ఇలా ఇవ్వు చూస్తాను" అన్నాడు అంబేడ్కర్. దాన్ని తన చేతిలోకి తీసుకున్నాడు. ఎక్కడో మధ్యలో చదవసాగాడు. అతని అదృష్టం. అతనప్పుడు చదివే విషయం, అతనికి పూర్తిగా సరిపోయింది. అతని మనసును మార్చింది. ఆ కథ చెబుతాను. అక్కల్‌కోట్ మహారాజ్, అక్కల్‌కోట్‌లో ఉన్నాడు. అతని భక్తుడు దుర్భర కష్టాల్లో జీవిస్తున్నాడు. చివరికి తన జీవితాన్ని చాలించుదామని అనుకున్నాడు. రాత్రివేళ, ఎవరూ లేని సమయంలో అతను బావి వద్దకు వెళ్ళాడు. అందులో దూకేశాడు.

వెంటనే మహారాజ్ అక్కడికి వచ్చాడు. అతన్ని స్వయంగా పైకి తీశాడు. **"ప్రారబ్ధరీత్యా అనుభవించవలసిన కష్టాలను మనం అనుభవించక తప్పదు. మన పూర్వకర్మలను పూర్తిగా అనుభవిస్తే తప్ప, అవి నశించవు. రోగం-దుఃఖం-కుష్టు-బాధలు అనేక రూపాల్లో ఆ కర్మలను అనుభవించక తప్పదు. ఆత్మహత్య చేసుకుంటే ఏం ప్రయోజనం? ఈ బాధలను ఇప్పుడే అనుభవించాలి. లేదా వీటిని పూర్తిగా అనుభవించటానికి మరొక జన్మ ఎత్తవలసి ఉంటుంది. కాస్త ఓపికతో ఈ కష్టాలను భరించు. ఆత్మహత్యకు పూనుకోకు"** అని బోధించాడు మహారాజ్. ఈ కథ చదివాడు అంబేడ్కర్. తనకది పూర్తిగా సరిపోయింది. అతను సిగ్గుతో క్రుంగిపోయాడు. అనుభవించవలసింది తప్పదు. భరించాలి - అనుకున్నాడతను. ఇదతనికి దైవవాణి అయింది. సాయిలీలయే ఇదని అతనికి అనుభూతమయింది. పుస్తకం రూపంలో సగుణ్ పలకరింపు ద్వారా బాబా హెచ్చరించటం ఒక్క క్షణం ఆలస్యం అయినా, అతని జీవితం నాశనమయ్యేది!

కాని సాయి లాంటి రక్షకుడు ఉండగా, ఇలాంటి అనర్థాలు ఎలా జరుగుతాయి? అతనికి క్రమంగా కష్టాలు ఆ రోజునుండే పోయాయి. అతను జ్యోతిషం కష్టపడి నేర్చుకున్నాడు. జ్యోతిషంలో మంచి పట్టు లభించిందతనికి. పాత రోజుల పేదతనం మటుమాయమైంది. గృహస్థ జీవితం ఇప్పుడతనికి



సుఖసౌకర్యాల నిలయం అయింది. ఇప్పుడతను అన్ని విధాలుగా చాలా ఆనందంగా ఉన్నాడు.

హేమాడ్ వినయ విధేయతలతో సాయీ చరణాలకు శరణాగతు డౌతున్నాడు.

।స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,

"అపస్మార-ఆత్మహత్యా నివారణం, నిజగురుపద స్థిరీకరణం"

అనే ఇరవది ఆరవ అధ్యాయం (26) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥

॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆదా.తి.క జో.తిప. వాసు. వెద., మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 27

**శ్యామాకు విష్ణు సహస్రనామం - ఖాపర్డే భార్యకు శక్తిపాతం**
**రామదాసుకు గుణపాఠం - జోగ్‌కు గీతారహస్యం**

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

## బాబా ప్రసాదం

భక్తులకు ఏదైన పవిత్ర గ్రంథ పారాయణం చేయాలనిపిస్తే, వారు ఆ గ్రంథాన్ని బాబా చేతుల్లో పెట్టేవారు. బాబా ప్రసాదంగా తిరిగి వాటిని గ్రహించేవారు.కొందరు బాబాకు, దశావతార చిత్రాలు సమర్పించేవారు. కొందరు దశావతార స్తోత్రాలు అర్పించుకునేవారు. కొందరు పంచరత్న గీతలు, ఇతర పవిత్ర గ్రంథాలు చిత్రాలు ఇచ్చేవారు. దాసగణూ రచిత సంత్ లీలామృత్- భక్తలీలామృత్-వివేక సింధు-అనే గ్రంథాలను బాబాకు భక్తులు సమర్పించు కున్నారు. బాబా వాటిని శ్యామాకు ఇచ్చేవాడు. బాబాకు ఆ పుస్తకాల ప్రాధాన్యత చక్కగా తెలిసి ఉండేది.



## శ్యామాకు కాకా భాగవతం కథ

కొన్నిసార్లు భక్తులు తమ పుస్తకాలను బాబా చేతుల్లో పెట్టినప్పుడు బాబా ఆ పుస్తకాల్లోని పుటలను తిరగేసేవాడు. భక్తులు పుస్తకాలను తిరిగి ప్రసాదంగా గ్రహించటానికి చేతులు చాపేవారు. కాని బాబా వాటిని తిరిగి వారికిచ్చేవాడు కాదు. అతను వాటిని మాధవరావుకు ఇచ్చేవాడు.

ఒకరోజు కాకా మహాజనికివద్ద ఉన్న భాగవతాన్ని పట్టుకుని మాధవరావు మశీదుకు వెళ్లాడు. బాబాదాన్ని అతని చేతుల్లో నుండి తీసుకుని, ఒకసారి అలాచూసి మరల దానిని శ్యామాకు ఇచ్చాడు. ''ఇది నీ వద్దే ఉంచుకో'' అని చెప్పాడు.అప్పుడుశ్యామా"బాబా,ఇది కాకామహాజనిది.అని తెలిపాడు అది విని బాబా, "నేను దీన్ని నీ కిచ్చాను.ఒక బట్టలోకట్టి పెట్టుకో. ముందు ముందు ఇది నీకుపయోగిస్తుంది' అని చెప్పాడు శ్యామాకు.

## పవిత్ర గ్రంథాల అధ్యయనం

కాకా మరొక భాగవత ప్రతిని తెచ్చి బాబా చేతుల్లో పెట్టాడు. బాబా దానిని కాకాకు ప్రసాదంగా తిరిగి ఇచ్చాడు. "జాగ్రత్తగా ఉంచుకో. ముందు ముందు ఇదే నీకు ఓదార్పునిస్తుంది" అని సూచించాడు. ఈ పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేస్తే, భక్తుల చిత్తం శుద్ధి చెందుతుంది.మనోనేత్రంముందు సాయియే ప్రత్యక్షమౌతాడు. మన మనసులను కామనా రహితం, విశుద్ధం చేసుకోమని ఆదేశిస్తూ ఉంటాడు. మనం ఆ ఆదేశాన్ని అమల్లో పెట్టాలి. ఇదీ బాబా మన నుండి ఆశిస్తున్న ఆచరణ.శ్యామా బాబా అనన్య భక్తుడు. బాబాకు కూడా శ్యామా అంటే ఎంతో ప్రేమ. అందుకే శ్యామ ఆధ్యాత్మిక వికాసం కోసం అతనిచేత నిరంతర సాధన చేయించాలని బాబా అనుకున్నాడు.

## శ్యామాకు విష్ణుసహస్రనామం కథ

రామదాసు బువా అనే భక్తుడొకడున్నాడు. అతను రామాయణాన్ని నిత్యం పారాయణం చేసేవాడు. ఒకరోజతను మశీదుకు వచ్చాడు.భక్తి శ్రద్ధలతో పారాయణ చేస్తున్నాడు. బాబాకు ఏదో తట్టింది.రామదాసుని తన దగ్గరికి రమ్మని పిలిచాడు. "నా కడుపులో పెద్దపోటుగా ఉంది.వెంటనే వెళ్లు. సోనాముఖి తీసుకురా అని ఆదేశించాడు. రామదాసు తాను చదువుతున్న పుస్తకంలోని పుటలో గుర్తుగా ఏదోపెట్టి, ఆ పుస్తకాన్ని ప్రక్కన ఉంచి, పరుగు పరుగున బజారుకు పరిగెత్తాడు.

రామదాసు వెళ్లగానే, బాబా అక్కడున్న పుస్తకాల్లో, 'విష్ణుసహస్రనామ స్తోత్రం' పైకి తీసి, అక్కడే ఉన్న శ్యామాతో, "శ్యామా,ఇది నీ కెంతో శుభం కలుగజేస్తుంది.దీన్ని నువ్వు నిత్యం పారాయణచేయి" అన్నాడు. బాబా మాటలు విని శ్యామా, బాబా, ఇది రామదాసుది. అతను నాపై మండిపడతాడు. అతను పరమ పిసినారి. అతనికి వెర్రి కోపం.అతనితో పేచీ పెట్టించకు. పైగా, ఈ పుస్తకం సంస్కృతంలో ఉంది. నాకా, సంస్కృతం రాదు. అని శ్యామ చెప్పాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్యామా వద్దు వద్దంటున్నా, బాబా బలవంతంగా సహస్రనామ స్తోత్ర పుస్తకాన్ని అతని జేబులోకి త్రోసేశాడు. పరమ పావనమైన సహస్రనామం తప్పక సంసారాసక్తిని తొలగిస్తుంది.

## రామదాసు కోపం

రామదాసు త్వరగా తిరిగి వచ్చాడు. సోనాముఖి మందును కూడా తెచ్చాడు. అణ్ణా[1]మశీదులో జరిగినదంతా రామదాసుకు చెప్పేశాడు.రామదాసు మాధవరావు పైన మండిపడుతూ విరుచుకుపడ్డాడు.మాధవరావును అనరాని మాటలతో తెగ తిట్టసాగాడు. "కడుపులోనొప్పి అంతా అబద్ధం. నువ్వే బాబాను అలా నటించమని చెప్పావు. నీకు నా పుస్తకాలపైననే కన్నుంది; అది నాకు బాగా తెలుసు. ఇక నే నూరుకోను. మర్యాదగా,నాపుస్తకం నా కిచ్చేయి. నువ్వు నా పుస్తకం నాకివ్వకపోతే, నీ ముందే నా తలపగుల కొట్టుకుంటాను.నువ్వే నా పుస్తకాన్ని దొంగిలించావు. ఈనాటకమంతా నువ్వేఆడించావు.అంటూ రామదాసు మాధవరావును నానా మాటలు అనేశాడు.

"రామదాసు, జాగ్రత్త ! నీ పుస్తకం గురించి ఎందుకంతగా ఎగిరిపడు తున్నావ్? అదేమీ మరెక్కడా దొరకని పుస్తకమా? ఆ పుస్తకాన్నేమైనా బంగారంతో వజ్రాలతో అలంకరించావా? నీకు బాబా యందు విశ్వాసం లేకపోతే, ఇక నీ బతుకెందుకూ? వ్యర్థం. అంటూ మాధవరావు రామదాసును హెచ్చరించాడు.

## చిత్తశుద్ధి ముఖ్యం – బాబాబోధ

అప్పుడు బాబా మృదువుగా అతనితో ఇలా అన్నాడు. "ఓ రామదాసూ! ఏమిటయ్యా ఇదంతా? నువ్వెందుకలా అనవసరంగా ఉద్రేక పడిపోతున్నావ్? నువ్వు ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వుతావేం? అలా పెద్దగా ఎందుకు అరుస్తావ్? నెమ్మదిగా నిదానంగా మధురంగా మాట్లాడలేవా? నువ్వీ పవిత్ర గ్రంథాలను నిత్యం చదువుతుంటావు కదా! మరి నీ మనసేమిటీ, ఇంకా అలా మురికిగానే ఉందీ? ప్రతీరోజూ నువ్వు అధ్యాత్మ రామాయణం చదువుతావు. విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని పారాయణ చేస్తావు. అయినా నీ మనసులోని వికారాలను తొలగించుకోలేక పోయావు. వాటిని నియంత్రించుకోలేక పోతూన్నావు. నువ్వు పూర్తి అనాసక్తుడవై ఉండాలి.నీకుఅహం–మమత లుండకూడదు.పుస్తకాలకేం, డబ్బు పడేస్తే వందల కొద్దీ దొరుకుతాయి. కాని కల్పాంతం వరకు కూడా నీకు మంచి మనుషులు దొరకరు. దీన్ని బాగా గుర్తుపెట్టుకో. నీ పుస్తకం పైన శ్యామాకు ఎలాంటి ఆసక్తీ లేదు. నేనే నీ పుస్తకాన్ని స్వయంగా తీశాను. తీసి నేనే శ్యామాకు బలవంతంగా ఇచ్చాను."

అని బాబా రామదాసుకు గట్టిగా బుద్ధి చెప్పాడు.

1. అణ్ణాచించణకర్ (దామోదర్ ఘనశ్యామ బాబరే)



రామదాసు "సరే, ఈ పుస్తకానికి బదులుగా నాకు నీ వద్ద నున్న 'పంచరత్న గీత' నివ్వాలి. వింటున్నావా?" అన్నాడు కోపంగా.చూసి మాధవరావు "అలాగే ఒకటికాదు, పది పంచరత్న గీతా ప్రతులిస్తాను సరేనా!" అన్నాడు.

## తిలక్ గీతారహస్యం కథ

'గీతా రహస్యం' అనే గ్రంథం లోకమాన్య తిలక్ గారు గీతపైన రాసిన కర్మయోగమనే వ్యాఖ్యానం. దాన్ని తీసుకుని జోగ్ బాబా దర్శనం కోసం మశీదుకు వచ్చాడు. ఆ గీతారహస్యాన్ని బాబా చేతుల్లో పెట్టాడు. బాబా ఆ గీతారహస్యాన్ని జాగ్రత్తగా పట్టుకుని, పుటలు త్రిప్పసాగాడు. తర్వాత తన జేబునుండి ఒక రూపాయి తీసి, ఆ పుస్తకం పై పెట్టాడు. ఆ పుస్తకాన్ని ఎంతగానో ప్రశంసించాడు. "ఈ గ్రంథాన్ని జాగ్రత్తగా చదువు. మొదటినుండీ చివరిదాకా శ్రద్ధగా పఠించు. నీకు శ్రేయస్సు కలుగుతుంది" అని చెప్పాడు.

## ముగ్గురు మౌనపండిత భక్తులు – కథ

ఖాపర్డే గొప్ప విద్వాంసుడు. ఉన్నతుడు. అయినా అతను సాయివద్ద మాత్రం రెండు చేతులు జోడించుకుని, తల వంచుకుని వినమ్రంగా బాబా పాదాలవద్ద నిలుచునే వాడు. అతను ఆంగ్లభాషలో నిష్ణాతుడు. రాష్ట్ర కౌన్సిల్‌లో అతనికి పెద్ద పేరుంది. అతను గొప్ప వక్త. ఇన్ని విశిష్ఠతలున్నా, అతను సాయి ముందు మాత్రం నోరు విప్పేవాడు కాదు. ఖాపర్డే–నూల్కర్–బుట్టి–ఈ ముగ్గురు చేతులు జోడించుకుని మౌనంగా ఉండేవారు. బాబా సమక్షంలో వారు మాటలాడుకోవటం అనేది కూడా ఉండేది కాదు. బాబా ముందు వారు కనీసం తమ తలలను కూడా పైకెత్తేవారు కాదు. వారు బాబా మాటలను శ్రద్ధగా వినేవారు. దాదాసాహెబ్ విద్యారణ్యుని 'పంచదశి' అనే వేదాంత గ్రంథాన్ని ఇతరులకు చక్కగా వివరించి చెప్పేవాడు. అంతటి ప్రజ్ఞాశాలి మశీదుకు రాగానే ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయేవాడు. అతని భార్యకు సాయి యందు పరమభక్తి ఉండేది. ప్రతిరోజూ ఆమె నైవేద్యం తయారు చేసి, స్వయంగా తానే కొని వచ్చేది మశీదుకు. సాయి మహారాజ్ ఆ నైవేద్యాన్ని స్వీకరించనంత వరకూ ఆమె అభోజనంగానే ఉండేది.

## ఖాపర్డే భార్యకు సాధనామార్గం – కథ

ఒకసారి ఆమె ఒక పళ్లెంనిండా రకరకాల తినుబండారాలు తెచ్చింది. ఆమె పళ్లెం తీసుకుని రాగానే, బాబా ఆతృతగా తినటానికి పూనుకున్నాడు. మాధవరావు సాయి సమర్థుని, "నువ్వు ఇతరులు తెచ్చిన పళ్లాలన్నింటినీ ప్రక్కకి త్రోసి వేస్తావు. కాని ఈమె తెచ్చిన పళ్లాన్ని మాత్రం తీసుకుని ఇష్టంగా తింటావు. దేవా, ఇదంతా మాకెంతో గుప్తవిషయంగా ఉంది.నీకు కూడా ఇలా ఇష్టాయిష్టా లుంటాయా?" అని అడిగాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అదంతా విని బాబా, “ఈ అన్నం ఎంతో శ్రేష్ఠమైనది. ఈమె పూర్వజన్మల్లో ఎంతో త్యాగబుద్ధితో జీవించింది. ఎంతో సాధన చేసింది. అందుకే ఈమె చిత్తం చాలా శుద్ధి చెందింది. నేను ఈమెను చాలా చాలా కాలం తర్వాత తిరిగి ఇప్పుడు చూస్తున్నాను. ఈమె ప్రేమతో తృప్తిగా పెట్టిన అన్నంలో రెండు మూడు ముద్దలు నన్ను తిననివ్వు” అని చెప్పాడు బాబా. ఇలా చెప్పి, అన్నాన్ని మొత్తం ఇష్టంగా, తృప్తిగా బాబా తినేశాడు.

## రాజారామ్ మంత్రోపదేశం

ఆమె బాబాకు వందనం చేసింది. క్రింద కూర్చుని బాబా పాదాలను మృదువుగా మర్దనం చేయసాగింది. ఆమె చేతులను బాబా తన చేతులతో మృదువుగా నొక్కసాగాడు. ఆమె సేవ-శుశ్రూషలకు బాబా ఎంతో సంతృప్తుడయ్యాడు. ఆమెతో నెమ్మదిగా “అమ్మా, రాజారామ్-రాజారామ్” అనే ఈ మంత్రాన్ని నిత్యం జపిస్తూ ఉండు” అనిచెప్పాడు. ఈ మాటల ద్వారా బాబా ఆమెకు శక్తిపాతం[1] చేశాడు.

## బాబా మనలను కోరుకునేది - బోధ

**మీరు మాకు అన్నవస్త్రాలు ఎలా లభిస్తాయి? అని చింతిస్తూ సమయాన్ని వ్యర్థం చేసుకోవద్దు. ప్రారబ్ధానుసారంగా అన్నీ ప్రాప్తిస్తాయి. అప్రయత్నంగా అన్నీ దొరుకుతాయి. మీరు వాటి కోసం ప్రయత్నిస్తే, మీ ప్రయత్నాలు విఫలమౌతాయి. కాబట్టి వాటి కోసం ప్రయత్నించవద్దు. అవి ఎప్పుడు ఎలా రావాలో అలా వచ్చేస్తాయి. మీరు కేవలం పరమార్థాన్ని సాధించటానికే ప్రయత్నశీలురు కండి. అహోరాత్రులు దానికోసం పరితపించండి” అని బాబా బోధించేవాడు.**

హేమాడ్ సోఽహం భావంతో - అభిన్న స్వరూపంగా సాయికి శరణమౌతాడు.

।స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో,
“విష్ణు సహస్రనామం - శక్తిపాతం - గుణపాఠం - గీతారహస్యం”
అనే ఇరవది ఏడవ (27) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

1. గురువు తనలోని ఆధ్యాత్మిక శక్తిని శిష్యునిలో ప్రవేశపెట్టటం శక్తిపాతం - దీన్ని స్పర్శ ద్వారా - మాట ద్వారా - లేదా కేవలం చూపు ద్వారా చేస్తారు. అనేక జన్మల్లో చిత్తాన్ని శుద్ధిచేసుకున్న వారికే ఆ యోగ్యత లభిస్తుంది. కోరికలతో నుండేవారికి ఆ అర్హతలేదు.







MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 28

### కలల కథలు 1. లక్ష్మీచంద్ కల
### 2. మహిళ ఖిచడీ కల 3. మేఘా భక్తి కల

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

## లక్ష్మీచంద్ కథ

లక్ష్మీచంద్ నిజాయితీపరుడు, విధేయత గలవాడు. అతను మున్షీగా ఉండేవాడు. “నా వారు ఎక్కడున్నా సరే - వేలాది మైళ్ల దూరంలో ఉన్నా సరే, పిట్టకాలికి దారం కట్టి లాగినట్లు, నేను వారిని నా వైపు లాక్కుంటాను”. ఇలా బాబా తరచుగా చెప్పేవాడు. ఇలాంటి “పిల్లలను” అనేకమందిని బాబా శిరిడీకి లాగికొని వచ్చాడు. వారిలో లక్ష్మీచంద్ కూడా ఒకడు.

1910 సంవత్సరం అతను శిరిడీ వచ్చాడు. అదే అతని మొట్టమొదటి ప్రత్యక్ష దర్శనం! అయితే ఈ దర్శనానికి రెండు నెలల ముందు అతనికొక సంఘటన ఎదురైంది. అది ఈ దర్శనాన్ని ముందే సూచించింది. ఒకరాత్రి అతనికి ఒక స్వప్నం వచ్చింది. ఆ కలలో అతను ఒక సాధువును చూశాడు. లాలాజీ ప్రేమతో ఆ సాధువుకు అభివందనం చేశాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కొంతకాలం గడిచింది. ఒకరోజు లక్ష్మీచంద్ అక్కడ దాసగణు కీర్తన వినటానికి వెళ్ళాడు. దాసగణు తన కీర్తనలో బాబా చిత్రాన్ని పెట్టేవాడు. లక్ష్మీచంద్ ఆ చిత్రాన్ని చూడగానే, అతనికి కలలో తాను చూసిన వ్యక్తి జ్ఞాపకం వచ్చాడు. ఆ చిత్రంలో నున్న వ్యక్తిని కలవాలని, దర్శించాలని నిశ్చయించు కున్నాడు. "నేను శిరిడీకి వెళ్లటానికి, నాకు తోడుగా ఎవరైన వస్తే బాగుంటుంది.అని లాలాజీ అనుకున్నాడు.

అదే రోజు రాత్రి అతని మిత్రుడు శంకరరావు 'నువ్వు శిరిడీకి వస్తావా?' అనిలాలాజీని అడిగాడు.లక్ష్మీచంద్ ఆనందానికి ఆనకట్టలేకుండా పోయింది! అతను పదిహేను రూపాయలు అప్పు తెచ్చాడు. శిరిడీ ప్రయాణమయ్యారు. రైలులో వారిద్దరూ కలిసి మంచి మంచి భజనలు పాడుకున్నారు. లక్ష్మీచంద్ కుతూహలం కొద్దీ రైలులో అతనికి శిరిడీ వెళ్లేవారు ఎవరైన కనిపిస్తే, వారికి నమస్కరించి, పలకరించసాగాడు. వారిని సాయిబాబా గూర్చి అడిగి తెలుసుకోసాగాడు.

వారు కోపర్‌గాంవ్ చేరుకున్నారు. "సాయిబాబాకు జామపండ్లంటే చాలా ఇష్టం. మనం వాటిని బాబాకు సమర్పించుకుందాం" అని లాలాజీ శంకరరావుతో అన్నాడు. వారు గోదావరి తీరానికి వచ్చారు. అక్కడి సుందర ప్రకృతి దృశ్యం చూసి అతనెంతగానో పరవశుడయ్యాడు. జామ పండ్ల విషయం మరచి పోయాడు. వారెక్కిన టాంగా అవతలి తీరానికి చేరింది.అప్పుడు లక్ష్మీచంద్‌కు పండ్ల విషయం జ్ఞాపకం వచ్చింది. కాని ఆ చుట్టు పట్ల ఎక్కడా అవి కనిపించలేదు.

అంతలో ఒక ముసలామె కనిపించింది. ఆమె టాంగా వెనకాల పరిగెత్తుకుని వస్తోంది. ఆమె నెత్తిమీద ఒక బుట్ట ఉంది. లాలాజీ ఆమె కోసం టాంగాను ఆపుచేయించాడు.ఆ బుట్టనుచూశాడు.దానిలో అన్నీజామపళ్లే ఉన్నాయి. లక్ష్మీచంద్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అతను ఆ జామపళ్లల్లో కొన్నింటిని ఏరుకున్నాడు.

వారు శిరిడీ చేరారు. మశీదుకు వెళ్లారు. శ్రీసాయిని దర్శించి వారెంతగానో ఆనందించారు.

అప్పుడు బాబా హిందీలో మాట్లాడసాగాడు. "సాలే, రాస్తేమే భజన్ కర్‌తే, ఔర్ దూసరే ఆద్మీకూ పూఛతే, క్యా దూస్‌రేసే పూఛ్‌నా? = ఈ వెధవలు దారిలో భజనలు చేస్తారు. అందరినీ నా గురించి అడుగుతారు. అసలు ఇతరులను అడగటమెందుకూ? "సబ్‌కుఛ్ అప్నే ఆంఖోంసే దేఖ్‌నా, విచార్ కర్‌నా = అంతా తమ కన్నులతో చూడాలి. తమకు తామే పరిశీలించి తెలుసుకోవాలి. "మార్వాడీసే లేకర్ ఉఛీతీ. క్యా జరూర్ దర్శన్‌కి హోతీ? హుయీ క్యా అబ్ మురాద్ పూర్తీ? = మార్వాడి నుండి అప్పు తీసుకుని దర్శనానికి రావలసిన అవసరమేముంది? మీ మనసులోని కోరిక ఇప్పుడు తీరిందా?" అని అడిగాడు.



లక్ష్మీచంద్‌కు పరమాశ్చర్యం వేసింది. బాబాకు తన భక్తులెవ్వరూ అప్పు చేయటం ఇష్టం ఉండదు. అప్పు చేసి యాత్రలు చేయటం, పర్యటనలు చేయటం, పండుగలు - పబ్బాలు చేసుకోవటం బాబాకెంత మాత్రం ఇష్టం కాదు. మనం బాబా ద్వారా ఈ ముఖ్యమైన గుణపాఠాన్ని నేర్చుకోవాలి.

లక్ష్మీచంద్ మధ్యాహ్నం భోజనం చేశాడు. అప్పుడు ఒకతను 'సాంజా'ను బాబాకు ప్రసాదంగా తెచ్చాడు. అందరికీ పంచిపెట్టాడు.ఆ ప్రసాదాన్ని గ్రహించి లక్ష్మీచంద్ మహదానందం చెందాడు. మర్నాడు కూడా భోజన సమయంలో లాలాజీ 'సాంజా' కోసం ఎదురుచూశాడు. కాని ఆ ప్రసాదం ప్రతీరోజూ లభించదు. అతను దాన్నెలాగైనా పొందాలని ఆతృత పడసాగాడు. మూడవరోజు లాలాజీ మనసులోని ఆ కోరికను మహరాజ్ తీర్చాడు. జోగ్ మశీదుకు వచ్చాడు. "బాబా ఈ రోజు నైవేద్యానికి ఏంతెమ్మంటావ్?" అని జోగ్ అడిగాడు "ముందు ఒక పళ్లెంనిండా 'సాంజా' తీసుకురా తర్వాత నువ్వు పూజా ఆరతులు చేసుకోవచ్చులే" అని చెప్పాడు బాబా.

జోగ్ ఇంటికి వెళ్ళి అందరికీ సరిపడేంతగా 'శిరా' (సాంజా) తెచ్చాడు. అప్పుడు బాబా భక్తులకిలా చెప్పాడు. "నేడు శుభదినం. ఈ రోజు 'సాంజా'ను ప్రసాదంగా ఇవ్వాలనుకున్నాను. ఆ ప్రసాదాన్ని తీసుకోండి. తృప్తిదీరా తినండి" అన్నాడు బాబా.లక్ష్మీచంద్‌కు బాగా ఆకలి వేస్తోంది. అతనికి వీపు వెనకాల బాధగా కూడా వుంది. ఒక వంక ఆకలి, మరొకవంక వెన్నుపోటుతో లక్ష్మీచంద్ మనసు అశాంతిగామారిపోయింది.

బాబా హిందీలో అన్నాడు. "భూఖ్ లగీహై, అచ్చా హువా. కమర్మే దర్ద్, చాహియే దవా. అబ్ సాంజేకి హై హవా. కరో సవార్ ఆరతీ = నీకు ఆకలి వేస్తోందా, మంచిదే. నీకు నడుము నొప్పి కూడా ఉంది కదా! దానికి మందు వేసుకోవాలి. 'సాంజా' సమృద్ధిగా ఉంది. ఇక ఆరతికి లే" అన్నాడు. లక్ష్మీచంద్ మనసులోని ఆలోచనలే, బాబా నోట ఇలా ప్రతిధ్వనించాయి. ఆరతి అయి పోయింది.భోజనంలో సాంజానుఅందరికీ వడ్డించారు. లక్ష్మీచంద్ తృష్ణ చల్లారింది. ఆ క్షణం నుండి అతను బాబా అనన్య భక్తుడై పోయాడు.

లక్ష్మీచంద్ ఒకసారి చావడి ఊరేగింపు చూడటానికి వెళ్లాడు. అప్పుడు బాబా బరువుగా ఊపిరి పీల్చటం, దగ్గటం చూశాడు. "అయ్యో, ఈ దగ్గు బాబాను ఎంత కష్టపెడుతున్నదో! బాబాకు ఎవరిదో 'దిష్టి' (చెడుచూపు) తగిలినట్లుంది. అందుకే ఇలా దగ్గుతున్నాడు" అని అనుకొన్నాడు. అతను మరెవ్వరితోనూ అనలేదు. మర్నాడు ఉదయం అతను మశీదుకు వచ్చాడు.మాధవరావునుచూసి బాబా, "శ్యామా, నిన్నంతా నేను దగ్గుతో ఎంతో బాధపడుతూనే ఉన్నాను. బహుశః నా కెవరిదో దిష్టి తగిలి ఉంటుంది అన్నాడు. లక్ష్మీచంద్ ఆశ్చర్యపోయాడు. తన మనసులోని మాటలనే బాబా చెబుతున్నాడే!

MOHANPUBLICATIONS

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## ఒక మహిళ ఖిచిడీ కథ

బర్హాణ్‌పూర్‌లో ఒక స్త్రీఉండేది. అక్కడ ఒకరోజు ఆమె కలలో బాబాను దర్శించింది. బాబా తన ఇంటి గుమ్మం ముందు నిలబడి ఉన్నట్లు. తనను 'ఖిచడి' భోజనం పెట్టమని అడుగుతున్నట్లు ఆమె దర్శించింది. ఆమె వెంటనే మేలుకుని చూసింది. కాని అక్కడెవరూ లేరు.

ఒక మంచి రోజున ఆమె భర్త ఇరువురూ శిరిడీ చేరారు. బాబా దర్శనం చేసుకున్నారు. నిత్యం బాబా చరణసేవచేస్తూ సుఖంగా ఆనందంగా రెండు నెలలు గడిపారు.

ఆ దంపతులు ఖిచడీని నైవేద్యంగా సమర్పించడానికి శిరిడీ వచ్చారు. కాని పక్షం రోజులు గడిచినా, వారు ఖిచడీని నైవేద్యంగా పెట్టలేదు. పదిహేనవ రోజు మధ్యాహ్నం ఆమె ఖిచడీ తయారు చేసుకుని వచ్చింది. అప్పటికే తెరలు దించేశారు. బాబా తనభక్తులతో భోజనం చేయటానికి కూర్చున్నాడు. భోజన కార్యం జరుగుతున్నప్పుడు తెరలు దాటి ఎవ్వరూ లోపలికి వెళ్లేవారు కారు. కాని ఆమెచాలా ఆత్రంగాఉంది.

తెరను పక్కకి తొలగించి లోనికి వెళ్లింది. అప్పుడు బాబా తనకు ఖిచడీ పెట్టమన్నాడు. తన పళ్లాన్ని రెండు చేతులతో పైకి ఎత్తాడు. ఖిచడీనితింటూ, బాబా ఆనందించాడు.

## మేఘుని కథ

ఒకసారి బాబాను సేవించటానికి ఒక గుజరాతి బ్రాహ్మణుడు వచ్చాడు. అతను అంతకు పూర్వం రావ్‌బహద్దూర్ సాఠే వద్ద పనిచేశాడు. అతను నిజాయితీగా పనిచేయటం వల్ల, బాబా పాదసన్నిధికి చేరే భాగ్యం అతన్ని వరిం చింది. ఆ గుజరాతి బ్రాహ్మణుని పేరు మేఘా.

సాఠేఅతన్ని నిత్యం శివపూజ చేయటానికి నియోగించాడు. అతనికి గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించాడు. మేఘా సాఠేను తన గురువుగా భావించేవాడు. ఒకసారి నీ పరిపూర్ణ భక్తి భావం చూసింతర్వాత, నీవు సద్గురువు చెంతన ఉండి సాధన చేస్తే బాగుంటుందని నాకు తోచింది. కాబట్టి శిరిడీకి వెళ్లి బాబాకు సంపూర్ణ హృదయంతో శరణాగతుడవు కా" అనిసాఠే చెప్పాడు.

"బాబా కులం ఏమిటి?" అని మేఘా సాఠేను అడిగాడు. "అతన్ని కొందరు ముస్లిం అంటారు. అతను మశీదులో ఉంటున్నాడు కదా!" అన్నాడు సాఠే. 'ముస్లిం' అన్న మాట వినగానే, మేఘా చిత్తం చెదరిపోయింది. ముస్లిం కన్నా అధముడు మరెవ్వరూ ఉండరని అతని అభిప్రాయం. అతను గురువెలా ఔతాడు? తాను వెళ్లటానికి నిరాకరిస్తే, సాఠే తప్పక బాధపడతాడని మేఘాకు తెలుసు. అయితే



తాను గనక వెళితే, తాను తప్పక పరమార్థం నుండి పతనమై పోతానని అతననుకున్నాడు. పాపం, అతను అయోమయంలో పడిపోయాడు. అతని మనసు అశాంతం, విక్షిప్తం అయిపోయింది. కాని సాఠే దాదాపు అతన్ని బలవంతం చేశాడు. అందుకని చివరికి అతను బాబాను దర్శించటానికి అంగీకరించాడు.

మేఘా శిరిడీ వచ్చాడు. అతను మశీదు మెట్లు ఎక్కుతుండగా, బాబా వెర్రి కోపంతో ఉగ్రుడైపోయాడు. ఒక రాయిని చేతిలోకి తీసుకున్నాడు. "ఏయ్. జాగ్రత్త! మెట్లపైన అడుగుపెట్టావో చస్తావ్! ఇది ఒక ముస్లీం ఉండే చోటు తెలుసా? నువ్వు అగ్రవర్ణ బ్రాహ్మణోత్తముడవు. నేను నీచజాతి ముస్లీంను. నువ్వు అపవిత్రుడవై పోతావు. వెనక్కి వెళ్లిపో" అన్నాడు బాబా. ఈ కోపమంతా వట్టిదే! పైపైనదే! అంతర్గతంగా బాబాలో కరుణ ఉప్పొంగుతోంది. మేఘా తెల్లబోయాడు. భయ విస్మయాలకు లోనయ్యాడు. "నా మనసులోని ఆలోచనలు ఇతనికెలా తెలిసాయి?" అనుకున్నాడు

ఇది మొదటి రోజు మాటే కాదు. ఇలా కొన్ని దినాలు గడిచాయి. బాబాలో అతనికి పూర్తి విశ్వాసం శ్రద్ధ కుదరలేదు. తర్వాత అతను ఇంటికి తిరిగి వచ్చాడు. వచ్చి జబ్బున పడ్డాడు. అప్పుడతని మనసు బాబాను ధ్యానించసాగింది. తర్వాత అతను మరల శిరిడీకి వచ్చాడు. అలా శిరిడీ వచ్చి, అతనక్కడే ఉండిపోయాడు. అతనికి బాబాయందు భక్తి కుదిరింది, పెరిగింది. అతను బాబాకు పూర్ణంగా అంకితభక్తుడయ్యాడు. సాయి తప్ప అతనికి మరొక దైవం లేకుండాపోయాడు.

మేఘా సహజంగానే శివభక్తుడు. అతనికి బాబాయే శివుడయ్యాడు. 'సాయిశంకర్, సాయిశంకర్' అంటూ అతను అహర్నిశలూ జపించసాగాడు. శంకరునికి బిల్వపత్రాలంటే పరమప్రీతి. కాని శిరిడీలో బిల్వవృక్షాలు లేవు. అందుకని మేఘా క్రోసు క్రోసున్నర దూరం నడిచి, అక్కడినుండి బిల్వదళాలను తెచ్చేవాడు. తెచ్చి బాబాకు అర్పించి, తన మనోరథాన్ని తీర్చుకునేవాడు. అతను విధియుక్తంగా, ఉపచారాలతో శివపూజ చేసేవాడు.

అతను గ్రామ దేవతలందరినీ వరుసగా పూజించేవాడు. తర్వాత అతను మశీదుకు వచ్చేవాడు. ప్రేమతో బాబా పాదపద్మాలకు నమస్కరించేవాడు. పాద ప్రక్షాళనం చేసేవాడు. ఆ పాదజలాన్ని తీర్థంగా పుచ్చుకునేవాడు. మేఘా శిరిడీలో ఉన్నంత వరకూ, మధ్యాహ్న ఆరతిని నిత్యం నియమపూర్వకంగా తానే నిర్వహించేవాడు. ఒక రోజు ఈ నియమిత కార్యక్రమంలో విఘ్నం ఏర్పడింది. అతను ఎంత ప్రయత్నించినా, ఆ రోజు మాత్రం ఖండోబాను పూజించలేక పోయాడు. ఆ ఆలయద్వారం ఎంతకీ తెరచుకోలేదు. అందుకని అతను ఆ పూజను మానివేసి, మశీదుకు వచ్చాడు, ఆరతి ఇవ్వటం కోసం.

అప్పుడు బాబా, వెళ్లు, వెళ్లి ముందా దైవాన్ని కూడా పూజించిరా" అన్నాడు. బాబా మాటలు విని, "ద్వారం మూసిఉంది. ఎంతకీ తెరచుకోలేదు. అని వివరం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చాడు మేఘా. ఆ మాటలువిని, "సర్లే, ఇప్పుడు మరల వెళ్లి చూడు. ద్వారం తెరచి ఉంటుంది" అని చెప్పాడు బాబా. మేఘా వేగంగా వెళ్లాడు. బాబా మాటలు నిజమయ్యాయి. అతను ఖండేరాయని పూజించాడు. అప్పటికి గాని మేఘా మనసు శాంతించలేదు. అప్పుడు మేఘా తనను పూజించటానికి బాబా అనుమతి నిచ్చాడు.

ఒక మకరసంక్రాంతి రోజు మేఘాకు ఒక సంకల్పం కలిగింది. బాబా శరీరమంతటా చందనం అలది, తర్వాత గోదావరి జలంతో అభిషేకం చేయాలని అనుకున్నాడు. దానికోసం బాబా అనుమతినడిగాడు "సరే, నీ కిష్టమైనట్లు చేయి" అన్నాడు బాబా. వెంటనే అతను రాగి బిందెను తీసుకుని సూర్యోదయానికి ముందే, తెల్లవారు జామున గోదావరి నదికి వెళ్లాడు. చెప్పులు వేసుకోలేదు. గొడుగు తీసుకువెళ్లలేదు. నదికి వెళ్లి తిరిగి రావటానికి మొత్తం దూరం ఎనిమిది క్రోసులు (దాదాపు 16 మైళ్లు) ఉంటుంది. వెళ్లి, నీటి బిందెతో తిరిగి రావటానికి ఎంత కష్టమౌతుందో, ఎంత శ్రమ పడవలసి వస్తుందో ఆ విషయమతను కలలో కూడా ఊహించలేదు. అసలు దీనిచింతే మేఘాకు కలగలేదు.

MOHANPUBLICATIONS.COM

అతను గోదావరి జలం తెచ్చాడు. బాబాని స్నానానికి లెమ్మని ప్రార్థించాడు. "నాకు గోదావరి నీటితో స్నానం చేయాలని లేదు. నువ్వు వట్టి అమాయకుడవు. ఈ ఫకీరుకు దాంతో పనేమిటి? నాకు గంగా (గోదావరి) స్నానం ఎందుకూ?" అన్నాడు. కాని మేఘా బాబా మాటలేం వినే స్థితిలో లేడు. బాబా అంటే శివుడేనని అతని విశ్వాసం. గంగాజలంతో శివుడు సంతృప్తుడౌతాడని అతనికి నమ్మకం.

"బాబా, ఈ రోజు మకరసంక్రాంతి పర్వం. ఈ రోజు శివునికి గంగాస్నానం చేయిస్తే అతనెంతో ప్రసన్నుడౌతాడు" అన్నాడు మేఘా. మేఘా అంత పట్టుదలగా ఉండటం చూసి, తనయందు అతనికున్న ప్రేమ-విశ్వాసం గమనించి, "సరేలే, చెబితే వినిపించుకోవు కదా! ఇక నీ యిష్టం. నన్నేమైనా చేసుకో" అని ఆజ్ఞ ఇచ్చాడు బాబా. బాబా వెళ్లి, స్నానానికి ఏర్పాటు చేసిన పీట పైన కూర్చున్నాడు. తన తలవంచి, "కొన్ని నీళ్లే పోయి" అన్నాడు. "శరీరమంతటిలో శిరస్సు ప్రధానం. తలపై కొన్ని నీళ్లు పోయి చాలు. అభ్యంగన స్నానం చేయించినంత పుణ్యం దక్కుతుంది. కనీసం నా ఈ మాటైన వినిపించుకో" అని చెప్పాడు బాబా. "సరే. అలాగేలే" అంటూ మేఘా చెంబునిండా నీళ్లు పట్టాడు.

అతను భక్తి ఆవేశంలో ఉన్నాడు. అందుకని అతను ఏం చేస్తున్నాడో గమనించలేకపోయాడు 'హర హర గంగే' అని పెద్దగా అంటూ చెంబునిండా ఉన్న నీటిని మొత్తం బాబా తలపై గుమ్మరించాడు. "నా శంకరుడు సచేల స్నానం చేశాడ'ని ఉప్పొంగి పోయాడు. చెంబును క్రిందపెట్టి బాబా వైపు చూశాడు. చూసి విభ్రాంతుడయ్యాడు. అతను నిజంగానే శరీరమంతా తడిసేలా బాబాపైన నీరు గుమ్మరించాడు. కాని విచిత్రంగా బాబా తల మాత్రమే తడిసింది! మిగతా శరీరమంతా



మామూలుగానే ఉంది. బట్టలపైన ఒక్క నీటి చుక్క కూడా లేదు!! మేఘా అహంకారం ఒక్కసారిగా నీరుకారిపోయింది.

### మేఘా త్రిశూల కథ

మేఘాకు నానా చందోర్కర్ ఒక పెద్ద సాయి పటాన్ని ఇచ్చాడు. మేఘా దానిని వాడా (ఇల్లు)లో పెట్టి నిత్యం పూజించేవాడు. ఒకరోజు ఉదయం మేఘా మంచంపై పడుకున్నాడు. అంతర్గతంలో అతను బాబాను సుస్పష్టంగా చూశాడు! బాబా అక్షతలను మంచంపై చల్లాడు. "మేఘా ఒక త్రిశూలాన్ని గీయి" అని ఆదేశించాడు. అలా చెప్పి, తత్ క్షణమే మాయమై పోయాడు. బాబా మాటలు విని మేఘా అత్యంత ఉల్లాసంతో కన్నులు తెరిచాడు చుట్టూ పరిశీలనగా చూశాడు. మంచంపైన అక్షతలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వాడా ద్వారాలు మామూలు గానే మూసి ఉన్నాయి. మరిదంతా ఏమిటీ?!

మేఘా వెంటనే మశీదుకు వెళ్లాడు. కలలోని కథను తెలిపాడు. త్రిశూలాన్ని గీయటానికి అనుజ్ఞనడిగాడు. బాబా అనుజ్ఞనిచ్చాడు.

మేఘా బాబా చిత్రం ప్రక్కనే గోడమీద త్రిశూలంగీశాడు.మర్నాడు పూనె నుండి ఒక రామదాసు భక్తుడు మశీదుకు వచ్చాడు. ప్రేమతో బాబాకు ఒక శివలింగాన్ని కానుకగా సమర్పించాడు. అంతలో మేఘా కూడా అక్కడికి వచ్చాడు. "మేఘా, ఇదుగో శంకరుడు వేంచేసాడయ్యా. ఇక ఇతని విషయం నువ్వే చూసుకో" అన్నాడు బాబా.మేఘా లింగాన్ని తీసుకునిబయలుదేరాడు.

శంకరుని పూజించటమంటే మేఘా కెంతో ఇష్టం. సాయి అతనికి లింగరూప శంకరుణ్ణి బహూకరించి, అతని శివభక్తిని వృద్ధి చేశాడు.

హేమాడ్ సాయికి శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "దృష్టాంత కథనం"
అనే ఇరువది ఎనిమిదవ (28) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిః ఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౨౧

**బాబా దానధర్మం - పాపకు రూపాయి - మద్రాసు భజనమండలి- స్త్రీకి రామదర్శనం - పురుషునిలో మార్పు - మెడికో జాతకాల పిచ్చి - తెండూల్కర్ పెన్షన్ - హోటే దక్షిణ హోటేకు రూపాయి - రామలక్ష్మణ జానకీ హనుమాన్ నాణెం కథ**

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### బాబా ఉదారత - దానం

1916లో (బాబా78ఏట) ఒక భజనమండలి సభ్యులు, బాబా దర్శనం కోసం శిరిడీ వచ్చారు.వారు మద్రాసులో బాబా కీర్తిని విన్నారు.సాయిబాబా గొప్ప మహాత్ముడని, యాత్రికులను అనుగ్రహించేవాడని, వారికి పెద్ద పెద్ద మొత్తాల్లో పైకం దానం చేస్తాడని వారు విన్నారు.

### మద్రాసు భజనమండలి కథ

ఆ భజనమండలిలో నలుగురు మనుషులున్నారు. ముగ్గురేమో మహిళలు, ఒక్కరేమో పురుషుడు. ఆ మహిళలు మరెవ్వరో కాదు, ఆ వ్యక్తి భార్య, కూతురు, వదిన.సాయిబాబాను దర్శించుకుని, ఆ భజన పార్టీ వారు సంతోషించారు. వారు



ప్రతిరోజూ,బాబాకు మధురమైన భజనలు పాడి వినిపించసాగారు. బాబా కూడా, తనకు నచ్చినట్లయితే, వారికి అర్ధరూపాయి, రూపాయి ఇచ్చేవాడు. కొన్నిసార్లు బాబా వారికి బర్ఫి మిఠాయి ఇచ్చేవాడు. కొన్ని సార్లు వారిని వట్టి చేతులతో పంపించివేసేవాడు.

### అమనితో బాబా

ఉదయం అల్పాహారం చేసిన తర్వాత, బాబా 'ధుని' ఎదురుగా ఒక స్తంభాన్ని ఆనుకుని కూర్చునేవాడు. అమని[1] అనే ఒకమ్మాయి మశీదుకు రోజూ వస్తూ ఉండేది. ఆ పాపకు మూడేండ్లు. ఒంటిపైన బట్టల్లేకుండా నగ్నంగా ఉండేది. బాబా ఇలా కూర్చున్న సమయానికే ఎప్పుడూ వచ్చేది. ఆ పిల్ల తల్లి కూడా ఉండేది. ఆ పాప చేతిలో ఒక రేకు డబ్బా[2] ఉండేది. అమని వచ్చి బాబా ఒళ్ళో కూర్చునేది. ఆ చిన్న డబ్బాను బాబా చేతికిచ్చేది. బాబా చేతులు పట్టుకుని ఊపుతూ, "బాబా రూపాయి, రూపాయి" అంటూ మోతపెట్టేది. బాబాకు పిల్లలంటే చాలా ఇష్టం. ఆ పాప బొద్దుగా ముద్దుగా ఉండేది. బాబా ఆ పాపను ముద్దు పెట్టుకునే వాడు. లాలించేవాడు. తన ఎదకు అదుముకునే వాడు. బాబా అమనిని చేతులతో చుట్టేసేవాడు. కాని ఆ పిల్లమనసంతా డబ్బుపైన ఉండేది. ఆ పాప బాబా జేబు వైపే చూస్తూ, "బాబా, ఇవ్వు - ఇవ్వు" అంటూ గోల పెట్టేది.

MOHANPUBLICATIONS.COM

### ధనమోహం

అమని పాపం, పసిపిల్ల. ఆ పిల్లకేం తెలుసు డబ్బు విషయం! కాని పెరిగిన పెద్దవారికి కూడా ఈ ధనవ్యామోహం ఇలాగే ఉంటుంది కదా! ఆ పెద్దవారు స్వార్థంకోసమే పరుగులు పెడుతుంటారు కదా! పరమార్థం కోసం ప్రయత్నించేవారు చాలా చాలా అరుదు కదా! ఆ పాప బాబా ఒళ్ళో ఉంది. ఆ పాప తల్లి పిట్టగోడకు అవతల కొద్ది దూరంలో నిలబడి చూస్తోంది. ఆ పిల్లకు సైగలు చేస్తోంది. 'డబ్బులిచ్చే వరకూ వదలి పెట్టకు' అని సూచిస్తోంది. "ఏం పిల్లా, నేనేమైన నీ అబ్బ చుట్టాన్నా, లేక మీకేమైన బాకీ ఉన్నానా? లేచిందగ్గర్నుంచీ ఒకటే గోల పెడుతున్నావేం? అంతా వట్టిపుణ్యానికే కావాలేం? పనీ పాట్లేం చేయరా?" అంటూ కోపంతో బాబా విసుక్కునే వాడు. కాని ఈ కోపం ఎంతో సేపుండేది కాదు. క్షణంలో కరిగిపోయేది. బాబా హృదయంలో ప్రేమతరంగాలు పొంగేవి. తన జేబులోచేయి పెట్టి, రూపాయి బిళ్లను పైకి తీసేవాడు. దాన్ని ఆ డబ్బాలో వేసేవాడు. టన్మంటు శబ్దం చేస్తూ, ఆడబ్బాను మూసేవాడు. ఆ డబ్బా తన చేతుల్లో పడగానే, ఆ పిల్ల రివ్వున లేచి, ఇంటికి పరిగెత్తిపోయేది. ఇది ఉదయం జరిగే సంగతి. అలాగే బాబా లెండికి

1. బాబా భక్తుడైన కొండాజీ కూతురు.
2. అది జింతాని డబ్బా తాంబూలంలో వేసుకునే తియ్యని గుళికలుండే డబ్బా.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





బయలుదేరుతున్నప్పుడు కూడా ఆ పాపకు మరొక రూపాయి. ఇచ్చేవాడు, మామూలుగా కోపగించు కుంటూనే సుమా! ఇలా అతను ఆ పాపకు రోజూ రెండు రూపాయలిచ్చేవాడు. ఆరు జమలీల[1]కు, ఐదు దాదాకేళ్కర్‌కు, రెండు- రెండు భాగ్య-సుందరీలకు ఇచ్చేవాడు. తాత్యబకు పదినుండి పదిహేను వరకు, ఫకీరుబాబాకు పదిహేను నుండి ఏభైవరకు, ఇచ్చేవాడు. బీదలకు ఎనిమిది రూపాయలు పంచేవాడు. ఈ దానధర్మం ప్రతిరోజూ జరిగేది.

## లోభంతో కూడిన భజన

ఇక మద్రాసు భజనపార్టీ సంగతి చూద్దాం. స్వార్థపు కోరికతోనే వారు ధనం కోసమని భజనలు పాడసాగారు. ఆ కుటుంబంలోని నలుగురిలో, ముగ్గురకి మాత్రం ధనాశతప్ప మరోచింత ఉండేదికాదు.కాని ఆ వ్యక్తి భార్య మాత్రం బాబాను నిండు హృదయంతో, భక్తితో పూజించేది. ఆమెకు మాత్రం ధనాశ లేదు.

ఒకరోజు మధ్యాహ్న ఆరతి జరుగుతోంది.సాయి, ఆమె నిజమైన భక్తి భావానికి సంతోషించాడు. ఆమెకు రామునిగా దర్శనమిచ్చాడు. ఇతరులందరికీ అతను మామూలు సాయినాథుడే. తన ఇష్టదైవం రాముడిని దర్శించగానే, ఆమె కన్నులు ఆనందంతో వర్షించసాగాయి.ఆమె తన రెండుచేతులు జోడించింది.

తర్వాత, మధ్యాహ్న సమయంలో ఆమె తన భర్తకంతా వివరించింది. "నేను రాముడిని చూశాను.అతను పైకి ఇంటింటికీ తిరిగి భిక్షమెత్తుకునే ఫకీరుగా కనిపించవచ్చు. కాని నేనతన్ని జానకీ జీవనమనోహరునిగా - ధనుర్ధారిగా దర్శించాను" అని ఆమె స్పష్టంగా చెప్పింది.

కాని ఆమె భర్త మాత్రం ఆమెను అవహేళన చేశాడు.

ఆ రాత్రి అతనికి ఒక భయంకర స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో అతనొక నగరంలో ఉన్నాడు. ఒక పోలీసు అతని చేతులను త్రాడుతో బిగించి గట్టిగా కట్టివేశాడు.అతను జైలు గదిలో ఉన్నాడు. ఆ గది బయట, ప్రక్కనే బాబా నిలిచి ఉన్నాడు.సాయి మహారాజ్‌నుచూసి, ఆ వ్యక్తి చేతులుజోడించి దీనంగా వినమ్రంగా ప్రార్థించాడు. "బాబా, నీ కీర్తి ప్రతిష్ఠలు విని నేను నీ చరణ సన్నిధికి వచ్చాను. నీ ముందే నాకీ దుస్థితి ఎందుకేర్పడిందీ?" అని అడిగాడు. **"బేటా, ఎవరు చేసుకున్న కర్మలు వారనుభవించ వలసిందే. తప్పదు"** అన్నాడు సాయిమహారాజ్. "బాబా, నేనేమీ తప్పు చేయలేదు. నాకు తెలిసినంత వరకూ, కనీసం ఈ జన్మలో నేను ఏ తప్పూ చేయలేదు. అయినా నాకీ కష్టమెందుకు వచ్చిందీ?" అని ఆ వ్యక్తి అడిగాడు. "ఈ జన్మలో కాకపోతే, గతజన్మలో తప్పక ఏదో తప్పు చేసి ఉంటావు కదా!" అన్నాడు మహారాజు. "బాబా నా గత జన్మ గురించి నాకేం తెలుసు? ఒకవేళ

1. కొండాజీ భార్య



నువ్వన్నట్లు ఆ జన్మలో నిజంగా నేనేదైన తప్పు చేసి ఉన్నానే ననుకుందాం. ఆ తప్పు నీ దర్శనంతో దగ్ధమై పోవాలి కదా!" అన్నాడా వ్యక్తి. అతని మాటలు విని, సాయి మహారాజ్, "నా యందు నిజంగా నీ కంత విశ్వాసముందా?" అనడిగాడు. "ఉంది బాబా" అని చెప్పాడా వ్యక్తి. "అయితే నీ కండ్లు మూసుకో" అని ఆదేశించాడు బాబా.

అతనలా కండ్లుమూసుకుని నిలిచిఉండగా,ఎవరో మనిషి క్రింద పడినట్లని పించింది! కన్నులు తెరచి చుట్టూ చూశాడు. అతను బంధనముక్తుడై ఉన్నాడు. కాని ఆ పోలీసుమాత్రం రక్తపుమడుగులో క్రింద చచ్చిపడి ఉన్నాడు!అతను భయం భయంగా సాయినాథున్ని చూశాడు. సాయినాథ్ గట్టిగా నవ్వేశాడు. "భలే, భలే బాగా ఇరుక్కు పోయావులే. ఇప్పుడిక పోలీసాఫీసరు వస్తాడు. ఈ దృశ్యమంతా చూస్తాడు. నిన్నే హంతకుడిగా నిర్ణయిస్తాడు. మరల నిన్ను బంధిస్తాడు" అన్నాడు బాబా. ఆ వ్యక్తి, "బాబా, నువ్వన్నది నిజమే. నన్ను పట్టిజైల్లో వేస్తారు. ఈ ఆపదనుండి నువ్వే నన్ను రక్షించాలి. నువ్వు తప్ప నన్నెవ్వరూ ముక్తుడిని చేయలేరు" అని బాబాను వేడుకున్నాడు. అతని దీనత్వం చూసి, "సరే, మరల కండ్లు మూసుకో" అని చెప్పాడు బాబా. అతను మరల తన కండ్లు మూసుకున్నాడు. కొంత సేపటికి కండ్లు తెరచి చూసాడు.అతను జైలు గది బయట ఉన్నాడు! సాయి మహారాజ్ అతని ప్రక్కనే ఉన్నాడు. అతను ఆనందంతో మహారాజ్‌కు సాష్టాంగ దండప్రణామం చేశాడు.

బాబా అది చూసి. **"బేటా, బాగా ఆలోచించి చెప్పు. ఇదివరకు నువ్వు నాకు నమస్కరించేవాడివి కదా! ఇప్పుడు కూడా నమస్కరిస్తున్నావు కదా! ఈ నమస్కారానికి, ఆ నమస్కారాలకు తేడా ఏమైనా ఉందంటావా?"** అనడిగాడా వ్యక్తిని. "ఉంది బాబా, తప్పక ఉంది" అన్నాడా వ్యక్తి. ఆ నమస్కారాలను నేను డబ్బు కోసం చేశాను. కాని ఈ నమస్కారం నేను భగవంతునికి చేస్తున్నాను" అని చెప్పాడా వ్యక్తి. ఇంతకు పూర్వం నీ యందు నాకు శ్రద్ధ - విశ్వాసాలు ఉండేవి కావు. అంతే కాదు, నువ్వు ముస్లీమని, మా హిందూ జాతిని పాడుచేస్తున్నావని కూడా అనుకునే వాడిని. అందుకు నువ్వంటే నేను లోలోపల మండిపడేవాడిని" అని చెప్పాడా వ్యక్తి. "అలాగా, అయితే నిజంగా నువ్వే ముస్లిం దేవతలను నమ్మవా?" అనడిగాడు బాబా. "అబ్బే, నమ్మను" అనేశాడా వ్యక్తి. "నిజమా?! నీ ఇంట్లో 'పంజా'[1] లేదా 'తాబుత్'[2] ను నువ్వు పూజించవా? బాగా ఆలోచించి చెప్పు" అనడిగాడు బాబా. "నీ ఇంట్లో 'కాడ్‌బీబీ' కూడా ఉంది. ఆమె ముస్లిం దేవత. పెండ్లిండ్లప్పుడునువ్వామెను పూజించి, తృప్తి పరుస్తావు. పరచవా?" అనడిగాడు బాబా. "నిజమే బాబా" అని అతను

1. ఐదు వ్రేళ్ళున్న కుడిచేయి. అది ఐదుగురు ముస్లీం మహాత్ములకు ప్రతీక. దాన్ని పూజిస్తే, వారిని పూజించినట్లవుతుందని విశ్వాసం.
2. శవాన్ని స్మశానానికి తీసుకవెళ్ళే పాడి. మోహర్రంలో ఊరేగింపుగా దీన్ని తీసుకవెళతారు. ఇది హసన్-హుసెన్‌ల సమాధి గోపురాలకు గుర్తు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఒప్పుకున్నాడు. తర్వాత బాబా, "చెప్పు, నీ కింకేమైనా కోరిక ఉందా?" అనడిగాడు. "ఉంది బాబా. మా గురువు సమర్థ రామదాసును దర్శించాలనుకుంటున్నాను" అని చెప్పాడా వ్యక్తి. "సరే. ఒక్కసారి అలా వెనక్కి తిరిగి చూడు" అన్నాడు బాబా. ఆ వ్యక్తి అలాగే వెనక్కి తిరిగి చూశాడు. ఆశ్చర్యపోయాడు. తన ముందు సమర్థ రామదాసు నిలచి ఉన్నాడు! అతను వెంటనే వంగి నమస్కరించాడు. కాని సమర్థుడు అదృశ్యుడైపోయాడు.

అతను కుతూహలంగా చూశాడు. అతని మనసులో ఏదో ఆలోచన వచ్చింది. "బాబా నువ్వు చాలా వృద్ధుడివయ్యావు. నీ కింకా ఎంత ఆయుష్షుందో తెలుసునా?" అని అడిగాడా వ్యక్తి బాబాను. "నేను వృద్ధుడ నయ్యానా? అలా అని నువ్వెలా చెప్పగలవు? నాతోపాటు నువ్వు పరిగెత్తగలవా? రా." అంటూ బాబా ఒక్కుదుటన పరుగులంకించుకున్నాడు. ఆ వ్యక్తి బాబా వెంట పరిగెత్తసాగాడు. మహరాజ్ అతి వేగంతో పరిగెత్తు తున్నాడు. ఆ వేగానికి అతని వెనకాల దుమ్మురేగి, ఒక మబ్బుగా మారింది. ఆ మబ్బులో బాబా అదృశ్యమై పోయాడు. అంతే! తన చిత్తం మారిందని గుర్తించాడు.

MOHANPUBLICATIONS.COM

### మనిషిలో మార్పు

ఆ అద్భుత స్వప్నాన్ని అనుభవించిన తర్వాత అతనికి శ్రీ సాయి చరణ కమలాల్లో భక్తి స్థిరపడింది. బాబాయెడల అతనికున్న పాత భావాలన్నీ మారిపోయాయి. బాబాయందతనికున్న సంశయాలన్నీ విచ్ఛిన్నమయ్యాయి. మర్నాడుదయం, రోజు మాదిరే ఆ భజన మండలి మశీదుకు వచ్చారు. బాబా దర్శనం చేసుకున్నారు. సాయినాథ్ వారికి రెండు రూపాయల బర్ఫీ మిఠాయి నిచ్చి, తన అనుగ్రహం చూపించాడు. మరల బాబా వారికందరికీ తలారెండేసి రూపాయలను ఇచ్చాడు. చాలా రోజులు వారు శిరిడీలో ఉన్నారు. ప్రతిరోజూ తమ భజనలు వినిపించేవారు. అప్పటివరకూ వారికి చాలా మొత్తంలో ధనం దొరకలేదుకానీ, వారికి పుష్కలంగా బాబా ఆశీస్సులు మాత్రం లభించాయి. "మీకు అల్లామాలిక్ చాలా చాలా ఇస్తాడులే. అల్లా మీ బాగోగులు చూసు కుంటాడులే. అల్లా అచ్చాకరేగా" అంటూ బాబా వారి నాశీర్వదించాడు. వారి ప్రయాణంలో ఈ ఆశీర్వాదం వారికెంతో మేలు చేసింది.

### వైద్య విద్యార్థి మూఢనమ్మకం కథ

థాణే జిల్లాలో బాంద్రా నగరంలో రఘునాథరావ్. తెండూల్కర్ అనే భక్త ప్రవరుడున్నాడు.

అతనికో కొడుకున్నాడు. అతను మెడిసన్ (అల్లోపతి వైద్యవిద్యను) చదువుతున్నాడు. కాని అతను పరీక్షలు రాయదలచుకోలేదు. తనపై తనకు నమ్మకం



(ఆత్మవిశ్వాసం)[1] లేని కారణంగా, అతను జ్యోతిష్కుడిని కలిసి, తాను పరీక్షలు రాస్తే ఉత్తీర్ణుడనౌతానో లేదో తెల్పి చెప్పమన్నాడు. జ్యోతిష్కుడు "అబ్బాయ్, నీ గ్రహాలు ఈ సంవత్సరం నీకనుకూలంగా లేవు. వచ్చే సంవత్సరం నీకంతా శుభస్కరంగా ఉంటుంది. కాబట్టి వచ్చేసంవత్సరంలో నువ్వు తప్పకుండా, పరీక్షల్లో ఉత్తీర్ణుడవవుతావు" అని వివరించాడు. తనకెలాగూ ఈ సంవత్సరం కలసివచ్చేలా లేదు. పరీక్షలురాసినా తాను ఫెయిలవక తప్పదు. ఇలాంటి స్థితిలో తాను పరీక్షలు రాయటం ఎందుకూ? వ్యర్థంగా శ్రమించటమెందుకు? అని ఆ అబ్బాయి జ్యోస్యాన్ని నమ్మేసి, తనను తాను తక్కువగా అంచనా వేసుకున్నాడు మానసికంగా శక్తిహీనుడయ్యాడు. పరీక్షలు రాయకూడదను కున్నాడు.

ఇలాంటి సందర్భంలో ఒకసారి ఆ బాబు తల్లి, శిరిడీకి వచ్చి బాబాను దర్శించింది. ఆమె వినయంగా బాబాకు విషయాన్ని విన్నవించింది. "బాబా, ఈ బాబు పరీక్షలు రాసేవాడే. కాని ఈ సంవత్సరం వానికి గ్రహాలు అనుకూలంగా లేవట. అందుకని వాడు పరీక్షలు రాయటం లేదు. ఒక జ్యోతిష్కుడు వాడి జాతకాన్ని పరీక్షించాడట. సమయం ఎంతమాత్రం బాగాలేదని చెప్పాడట.బాబా ఇదేమిటీ?వాడీ పరీక్ష పాసుకావాలని అందరూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు" అని ఆమె తన వ్యథను చెప్పుకుంది. అదంతా విని బాబా ఆమెతో, "మీ వాడికి గట్టిగా చెప్పు. నా మాట వినమను. ఆ జాతకాన్ని చుట్టుచుట్టి ఒక మూలకు పారేయమను. మనసులో మరో చింత లేకుండా, నిస్సంకోచంగా పరీక్షలు రాయమను. మరెవ్వరి మాట వినవద్దని నీ కొడుక్కు నొక్కి చెప్పు. జాతకాలను సాముద్రికాలను నమ్మవద్దని బుద్ధి చెప్పు. ఆత్మవిశ్వాసం ముందు ఇవేవీ పని చేయవు. కాబట్టి శ్రద్ధగా చదివి పరీక్షలు రాయమను. నీ బిడ్డ తప్పక ఉత్తీర్ణుడౌతాడు అని చెప్పి, హెచ్చరించాడు.

బాబా చెప్పిన మాటలనన్నింటినీ ఆమె తన కొడుక్కు వివరించింది. సాయి మాటలు ఆ అబ్బాయికి ధైర్యాన్నిచ్చాయి. అతను పరీక్షలన్నీ రాశాడు. కాని అతనిలో ఆత్మవిశ్వాసం కొరవడింది కదా! అందుకే అతను పనికిరాని భయాలకు లోనయ్యాడు.అతను వ్రాతపరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ వింతగా నేను ఫెయిలయ్యానని అతను భావించుకున్నాడు. దానితో అతను నిరాశ-నిస్పృహలకు లోనయ్యాడు. మౌఖిక పరీక్షలకు[1] వెళ్లటం మానేశాడు.

మౌఖిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గడిచిపోయింది. మర్నాడు ఆ బాబు మిత్రుడొకడు ఇంటికి వచ్చాడు. బాబు నింపాదిగా భోజనం

1. ఆత్మవిశ్వాసం లేని వారిని మరేతర విశ్వాసం - చివరికి భగవంతుడు కూడా రక్షించలేడని స్వామి వివేకానంద అంటాడు. ఆత్మ విశ్వాసం ఉంటే, ప్రపంచాన్నే గడ - గడలాడించ వచ్చుంటాడు!

1. Oral Examinations వ్రాత పరీక్షల్లో నెగ్గిన విద్యార్థులను ముఖాముఖీ ప్రశ్నిస్తారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చేస్తుండటం చూసి ఆశ్చర్యపోయాడు. "ఏమిటీ నువ్వు చేస్తున్న పని! మన పరీక్షకులు నీ కోసం ఎదురు చూస్తున్నారు. నిన్న నువ్వెందుకు రాలేదో. కనుక్కుని రమ్మని నన్ను పంపించారు" అన్నాడా మిత్రుడు. అది విని తెందుల్కర్ (బాబు), నేను వ్రాతపరీక్షలో ఫెయిలయ్యాను కదా! మరిక మౌఖిక పరీక్షకు రావలసిన అవసరమేముంది? అందుకే నిరాశతో ఇంటివద్దే ఉండి పోయాను" అన్నాడు స్పష్టంగ. ఆ మిత్రుడు మరింత ఆశ్చర్యపోయాడు. "నువ్వు ఫెయిలయ్యావని నీ కెవరు చెప్పారు? మన పరీక్షకులు నువ్వు ఉత్తీర్ణుడవయ్యావని చెప్పి, నిన్ను తీసుకుని రమ్మని నన్ను పంపించారు లే మరి!" అని చెప్పాడు బాబుకు. ఆ మంచిమాట విన్న ఆ బాబు అత్యంత ఆనందోత్సాహలతో క్షణంకూడా ఆగకుండా ఆ మిత్రుని వెంట పరిగెత్తాడు.

## నీతి నిజాయితీలు బాబా కిష్టం - కథ

ఈ బాబు తండ్రి బాబాకు ఎంతో ప్రేమగల భక్తుడు. ముంబాయిలో ఒక విదేశీ వ్యాపార సంస్థ ఉండేది. అతను నీతి నిజాయితీలతో ఆ సంస్థలో పనిచేసేవాడు. కాలాంతరంలో, అతను శారీరకంగా చాలా బలహీనుడైపోయాడు. అతనికి పూర్తి విశ్రాంతి తీసుకోవాలనిపించింది. అందుకని రఘునాథ్‌రావ్ తన ఆరోగ్యం బాగుచేసుకోవటానికి సెలవు పెట్టాడు. పూర్తిగా విశ్రాంతి తీసుకోసాగాడు. ఆ సెలవు మొత్తం పూర్తయింది. అయినా అతని ఆరోగ్యం కుదుటబడలేదు. మరికొంత కాలం విశ్రాంతి అవసరమని పించిందతనికి. అందుకని సెలవును పెంచమంటూ అతను తన యజమానికి అభ్యర్థన పత్రం పంపించాడు. ఆ అభ్యర్థనపత్రాన్ని, అతనిపై అధికారి చూశాడు. చూసి సెలవును పెంచాడు.

అయితే ఆ వ్యాపార సంస్థ ప్రధాన అధికారులకు రఘునాథ్‌రావ్ అంటే ఎంతో మంచి అభిప్రాయం ఉంది. రఘునాథ్‌రావు తమ సంస్థకు నిజాయితీగా చేసిన సేవలకు వారెంతో సంతోషించి ఉన్నారు. ఈ కష్ట సమయంలో వారతన్ని ఆదుకోదలిచారు. అతనికుటుంబం గడవటానికి, అతనికి సగం జీతాన్ని ఇవ్వదలిచారు. "అయితే, నేనసలు పనిచేయలేని స్థితికి వచ్చినప్పుడు కూడా, వారు నాకిలాగే సగం జీతం ఇస్తారా?" అని తెండూల్కర్ ఆందోళన చెందసాగాడు. "నా నెలసరి జీతం మొత్తం 150 రూపాయలు. నాకు నెలకి 75 రూపాయలు పెన్షన్ వస్తే, ఆ స్వల్పమొత్తంతో నేను నా కుటుంబాన్ని ఎలా నడుపగలనూ?" అని అతను తెగ చింతించసాగాడు.

అయితే, తర్వాత సాయి, రఘునాథ్‌రావ్ భార్యను వారి బాగోగుల గురించి అడిగాడు. పెన్షన్ నిర్ణయం కావటానికి పదిహేనురోజుల ముందు, బాబా ఆమెకు కలలో కనిపించాడు."నీ భర్తకు 100 రూపాయలుపెన్షన్ ఇప్పించాలను కుంటున్నాను. అదిసరిపోతుందా?" అని అడిగాడు బాబా. "బాబా,మాకేది మంచిదో మాకన్నా నీకే బాగా తెలుసు" అని చెప్పిందామె. రఘునాథ్‌రావ్ అభ్యర్థన పత్రాన్ని పరిశీలించి,



అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.బాబా 100 రూపాయలకు పరిమితి చేసినా, అధికారులతనికి మరి 10 రూపాయలదనంగా ఇవ్వాలని నిర్ణయించారు. అలా రఘునాథ్ 110 రూపాయల పెన్షన్‌తో ఉద్యోగ విరమణ చేశాడు.

## హాటే కానుక కథ

ఇది ఒక డాక్టర్ కథ. అతని పేరు కెప్టెన్ హాటే. అతను బాబాకు అనన్య భక్తుడు. అతనికి ఒకరోజు తెల్లవారుజామున స్వప్నంలో బాబా తన దర్శనమిచ్చాడు. హాటే గ్వాలియర్‌లో నివసించేవాడు. అక్కడే అతను స్వప్నంలో బాబాను దర్శించాడు. "ఏమయ్యా బాబూ, నన్ను మరిచిపోయావా?" అని బాబా అతన్ని అడిగాడు. హాటే వెంటనే బాబా పాదాలను చుట్టేశాడు. "పసివాడు తన తల్లిని మరచిపోతే ఎలా? వాణ్ణెవ్వరు రక్షిస్తారు?" అన్నాడు. స్వప్నంలోనే అతను లేచి, త్వర త్వరగా తోటలోకి వెళ్లాడు. తాజా వాల్‌పాపడీ[1], శిధా సాహిత్యం[2], తెచ్చి, దక్షిణతో పాటు దాన్ని బాబాకు సమర్పించి అలా తన భక్తి ప్రపత్తులను ఋజువు పరచు కోవాలనుకున్నాడు. కాని అంతలో హఠాత్తుగా అతనికి మెలకువ వచ్చింది. అదంతా కల అని తెలిసింది.

వెంటనే అతను కలలో తాను సేకరించిన వాటినన్నింటినీ నిజంగానే సేకరించాలని నిశ్చయించుకున్నాడు. తాను శిరిడీకి వెళ్లి స్వయంగా బాబాకు ఆ కానుకను అర్పించుకుందామనుకున్నాడు. కాని అతను గ్వాలియర్‌లో ఉనాడప్పుడు. అందుకని అతను తన ఒక స్నేహితునికి ఉత్తరం[3] రాశాడు. ముంబాయిలో ఉన్న ఆ మిత్రుడిని స్వయంగా శిరిడీకి వెళ్లమని వినతి చేసుకున్నాడు. "తపాల ద్వారా డబ్బు పంపుతున్నాను. మంచి రకం 'శిధా' పదార్థాలను కొనగలవు. ఎలాగైనా శుద్ధమైన వాల్‌పాప్‌డిని (చిక్కుడు కాయలను) సంపాధించగలవు. మిగిలిన డబ్బును శిధా తదితర పదార్థాలతో పాటుగా బాబాకు సమర్పించు" అని హాటే మిత్రునికి రాశాడు.

డబ్బు చేతికి అందగానే, ఆ మిత్రుడు శిరిడీకి బయలు దేరాడు. అతను కావలసిన సరకుల నన్నింటినీ కొన్నాడు. పాపిడీ (చిక్కుడును)ని కొనలేదు. దాని విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడింది. అంతలో అక్కడికి ఒక బుట్ట వచ్చింది. దాన్ని ఒకామె తన నెత్తిమీద మోసుకుని వస్తున్నది. అతనామెను పిలిచాడు. ఆమె దగ్గరికి రాగానే బుట్టను చూశాడు. చూసి ఆశ్చర్యపోయాడు. ఆ బుట్టలో అన్నీ చిక్కుడుకాయలే ఉన్నాయి. అతను అలా అన్ని వస్తువులను కొనితెచ్చాడు. వాటిని మహారాజ్‌కు అత్యంత పూజ్యభావంతో సమర్పించాడు. వాటిని నిమోన్కర్‌కు ఇచ్చి, మర్నాడు నైవేద్యం వండి తెమ్మన్నాడు. మర్నాడు బాబా ఆ నైవేద్యాన్ని తినటానికి

1. చిక్కుడు కాయలు 2. స్వయంపాకానికి పదార్థాలు – బియ్యం, పప్పులు, పిండి, నెయ్యి మొ॥ 3. ఆ ఉత్తరం ఆంగ్లంలో ఉంది. దీక్షిత్‌కు రాశాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కూర్చున్నాడు. అతను అన్నం-పప్పు మొదలైన వాటిని ముట్టలేదు. కాని చిక్కుడును మాత్రమే తీసుకున్నాడు. అందరికీ విద్దూరమనిపించింది. బాబా చిక్కుడును మాత్రమే తీసుకున్నాడని, ఆ ఒక్కదానిని, మాత్రమే తిన్నాడని హాటేకు తెలిసింది. ఆ వార్తవిని హాటే ఆనందంతో ఉప్పొంగిపోయాడు.

హాటేకు ఒక కోరిక పుట్టింది. సాయి హస్త స్పర్శతో పవిత్రమైన రూపాయి బిళ్లను తన ఇంటిపూజా గదిలో పెట్టుకోవాలనుకున్నాడు. శిరిడీకి బయలుదేరిన మిత్రునికి హాటే ఒక రూపాయి నాణెం ఇచ్చాడు. మరిచిపోకుండా ఆ నాణేన్ని బాబా హస్తాల్లో పెట్టమని విన్నవించాడు. ఆ మిత్రుడు శిరిడీ చేరుకున్న వెంటనే హాటే రూపాయిని బాబా అరచేతిలో పెట్టాడు. "బాబా!ఇది డాక్టర్ హాటే పంపించిన దక్షిణ" అని చెప్పాడు. బాబా ఆరూపాయినాణేన్ని తన కన్నుల ముందు పెట్టుకున్నాడు. బాబా ఆ రూపాయిని కుడిబొటనవ్రేలితో పైకి ఎగరవేశాడు. తర్వాత తన చేతులతో దాన్ని పట్టుకున్నాడు. ఇలా అతనా రూపాయితో కాసేపు ఆడుకున్నాడు. తర్వాత దాన్ని తిరిగి ఇచ్చివేశాడు. "ఎవరు దీన్ని నీకిచ్చారో, మరల వారికి దీన్నిచ్చేయి. అని బాబా ఆ మిత్రునికి చెప్పాడు. ఆ మిత్రుడు గ్వాలియర్‌కు తిరిగి వెళ్లి, తర్వాత హాటే వద్దకు వెళ్లి, అతని రూపాయి అతనికిచ్చి వేశాడు. "బాబాకు నా మనోకామన తెలిసింది. నా కోరికను తీర్చాడు" అని చెప్పాడు హాటే.

MOHANPUBLICATIONS.COM

### రామలక్ష్మణ ఆంజనేయ నాణెం కథ

ఒకసారి వామన్ నార్వేకర్ వచ్చాడు. అతను ఒక అందమైన నాణేన్ని బాబాకు సమర్పించాడు. ఆ నాణేనికి ఒకవైపు అందమైన రామలక్ష్మణజానకీల బొమ్మ ఉంది. రెండవ వైపు ప్రసన్నవదనుడైన అంజలి బద్ధుడైన ఆంజనేయుని బొమ్మ ఉంది. ఆ నాణేన్ని బాబా ప్రసాదంగా తాను గ్రహించాలనుకున్నాడు. బాబా దాన్ని తన జేబులోకి జాగ్రత్తగా త్రోసేశాడు. మాధవరావు, వామన్ కోరికను బాబాకు తెలియజేశాడు. ఆ నాణేన్ని వామన్‌కు తిరిగి ఇచ్చి వేయమని బాబాను వినమ్రంగా ప్రార్థించాడు. "మనం దీన్ని మనవద్దే ఉంచేసుకుందాం" అని బాబా వామన్‌రావ్ ముందే స్పష్టంగా చెప్పేశాడు. "సరే. ఒక శరతుమీద దీన్ని అతని కిస్తాను. దీనికి బదులుగా ఇతను నాకు, దీని వెలగా 25 రూపాయలు ఇవ్వగలడేమో అడుగు" అన్నాడు బాబా మాధవరావుతో. వామన్‌రావ్ వెంటనే 25 రూపాయలు సేకరించాడు. వాటిని కూడా బాబా తన జేబులో పెట్టేసుకున్నాడు. "ఇంతెత్తు రూపాయల రాశి పోసినా, ఈ ఒక్క నాణేనికి సమానం కావు. ఈ నాణెం ముందు వాటి విలువ ఎందుకూ కొరగాదు" అన్నాడు. "శ్యామా, దీన్ని నువ్వే ఉంచేసుకో. దీనిని నువ్వు ప్రోగు చేసుకున్న వాటిల్లో పెట్టు. నీ పూజాగదిలో పెట్టి. నిత్యం పూజించు" అని చెప్పాడు బాబా మాధవరావ్‌కు.



బాబా ఇలా ఎందుకు చేయాలీ? అతన్ని కారణం అడిగే అధికారం ఎవరికుందీ? మంచి ఏమిటో, చెడు ఏమిటో, అది బాబాకే తెలుసు. హేమాడ్ సాయి చరణాల్లో శరణు పొందుతాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "స్వప్న కథా కథనం"

అనే ఇరువది తొమ్మిదివ అధ్యాయం (29) (సంక్షిప్తం) సంపూర్ణం॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు॥ ॥హరిః ఓమ్ తత్సత్॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆదా.తి.క జో.తిప. వాసు. వెద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౩౦

## కాకాజీ స్వప్నం - శ్యామా తల్లి మ్రొక్కుబడి - ఖుశాల్ బాపూ స్వప్నం - రామ్‌లాల్ స్వప్నం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### సప్తశృంగీదేవి ఉపాసకుని కథ

నాసిక్ జిల్లాలో 'వణి' అనే ఆ ఊర్లో 'కాకాజీ వైద్య' అనే ఒక వ్యక్తి ఉన్నాడు. అతను ఆ ఊర్లో ఉన్న సప్తశృంగీదేవీ ఆలయంలో అర్చకుడు. ఆపూజారికి అనేక కష్టాలున్నాయి.అతను దేవిని దీనంగా ప్రార్థించాడు.

ఆ రాత్రి సప్తశృంగీ దేవి అతనకి స్వప్నంలో దర్శనమిచ్చింది... "నాయనా, నువ్వు బాబా వద్దకు వెళ్లు. నీ మనసుకు శాంతి లభిస్తుంది." అని చెప్పింది. ఆ బాబా బహుశా, త్ర్యంబకేశ్వరుడై ఉంటాడని అతను వెంటనే ఆ క్షేత్రానికి వెళ్లి, త్ర్యంబకేశ్వరుడిని దర్శించుకున్నాడు.పది రోజులున్నాడు కానిఅతనికి శాంతి లభించలేదు.

అతను మరల దేవీ ఆలయానికి వెళ్లాడు. "అమ్మా, నన్ను త్ర్యంబకేశ్వరానికి ఎందుకు పంపించావు తల్లీ? అని మొర పెట్టుకున్నాడు. ఆ రాత్రి అతనికి దేవి మరల స్వప్నంలో కనిపించింది. "నేను చెప్పిన బాబా, త్ర్యంబకేశ్వరుడు కాదయ్యా! శిరిడీలో ఉన్న సాయిసమర్థుడు అని చెప్పిరి. కాకాజీ సాయి దర్శనానికి ఎలా



వెళ్ళాలా అని వేదన చెందుతున్నాడు. అలాంటి సమయంలో అతని వద్దకు ఒక మాధవరావు వచ్చాడు. అతను శిరిడీ నుండి, కాకాజీని వెతుక్కుంటూ వచ్చాడు.

ఒకసారి బాల్యంలో మాధవరావుకు జబ్బు చేసింది. అప్పుడతని తల్లి దేవి (సప్తశృంగీ దేవి)కి మ్రొక్కుకుంది. "అమ్మా, ఈ పిల్లవాడు బాగుపడితే, నీ దర్శనంకోసం నేను వీడిని తీసుకుని వస్తాను" అని ఆమె అనుకుంది. ఆ పిల్లవాడు ఆరోగ్యవంతుడయ్యాడు. అనేక సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా ఆ తల్లి తన మ్రొక్కును తీర్చలేదు.అవసానదశలో ఆమెకు జ్ఞాపకం వచ్చింది. తన కొడుకు మాధవరావుకు మ్రొక్కు విషయం చెప్పి, తీర్చమని కోరింది. అంతేకాదు, ఆమె స్తనాలకు 'తామర' జబ్బు కలిగినప్పుడు, "అమ్మా, నాకీ తామరను నయం చేస్తే, నేను పొర్లుకుంటూ నీ దర్శనం చేసుకుంటాను. నీకు రెండు వెండి స్తనాలను సమర్పించుకుంటాను" అని మ్రొక్కుకుంది. అంతిమక్షణాల్లో ఈ రెండు మ్రొక్కులు జ్ఞాపకం వచ్చాయి. మ్రొక్కుల విషయం మరచిపోయాడు.

ముప్పది సంవత్సరాల తర్వాత ఒక జ్యోతిష్కుడు శిరిడీకి వచ్చాడు. బాపాజీ, మాధవరావు తమ్ముడు. అతను జ్యోతిష్కుని సంప్రదించాడు.ఆ జ్యోతిష్కుడు అతని జాతకాన్ని పరిశీలించి, "నీ యందు దేవి ప్రసన్నంగా లేద"ని చెప్పాడు. "మీ అమ్మ దేవిని మ్రొక్కుకుంది. ఆమెచనిపోతూ ఆ మ్రొక్కులు తీర్చమని మీ అన్నకు చెప్పింది. ఇంతవరకూ ఆమె మ్రొక్కులను మీ అన్న తీర్చలేదు. అందుకని ఆ దేవి మిమ్మలను చాలా కష్టపెడుతున్నది" అని జ్యోతిష్కుడు చెప్పాడు. బాపాజీ, తన అన్న మాధవరావు ఇంటికి రాగానే, అతనికి ఇదంతా వివరించాడు. అప్పటికిగాని మాధవరావుకు తన తప్పు తెలిసి రాలేదు. అతను కంసాలిని పిలిపించి, ఆ రెండు స్తనాలను చేయించాడు. వాటిని మశీదుకు తీసుకుని వెళ్ళాడు. బాబా పాదాలముందు పెట్టాడు. "దయచేసి, బాబా వీటిని స్వీకరించు. నన్ను మ్రొక్కుబడి నుండి విడుదలచేయి" అని వేడుకున్నాడు.

అది విని బాబా, "నువ్వు సప్తశృంగీదేవీ మందిరానికి వెళ్లు. ఆమె మ్రొక్కును ఆమెకే అర్పించు అని ఆదేశించాడు.అందుకని అతను సప్తశృంగీ మందిరానికి వచ్చాడు. ఆమందిర అర్చకుని కోసం వెదకసాగాడు. ఒకరతన్ని కాకాజీ ఇంటికి తీసుకువెళ్లాడు. కాకాజీ కూడా బాబాను వీలయినంత త్వరగా దర్శించాలను కుంటున్నాడు. అలాంటి స్థితిలో అతని వద్దకు మాధవరావు వచ్చాడు.మాధవరావు శిరిడీనుండి వచ్చాడన్న విషయం తెలియగానే, కాకాజీ ఆనందంతో ఉప్పొంగి పోయాడు. మాధవరావును సంతోషంతో కౌగిలించుకున్నాడు.

కాకాజీ స్వయంగా మాధవరావు తల్లి మ్రొక్కుల పూజలను చేయించాడు. తర్వాత శిరిడీకి ప్రయాణమయ్యాడు. బాబా సమర్థుని తనకన్నులతో దర్శించిన తర్వాత, కాకాజీకి నిజమైన ఆనందం లభించింది. అతని కోరిక నెరవేరింది. అతని చిత్తం శాంతించింది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాసాది గ్రంధములకొరకు....



## ఖుశాల్‌బావూ కథ

ఒకరోజు మధ్యాహ్నం, "ఒక టాంగా మాట్లాడుకో. రాహతకు వెళ్లు. అక్కడినుండి ఖుశాల్‌బావూను వెంట తీసుకురా" అని బాబా దీక్షిత్‌ను ఆదేశించాడు. దీక్షిత్ వినయవిధేయతలతో బాబా ఆదేశాన్ని పాలించాడు. టాంగా మాట్లాడుకుని రాహతకు వెళ్లాడు. ఖుశాల్ బావును కలిశాడు. ఖుశాల్ బావు పరమాశ్చర్యం చెందాడు. నిద్రలో బాబా నాకిలాగే ఆదేశించాడు" అన్నాడతను. "ఉన్న పళాన నువ్వు శిరిడీ వచ్చేయి. అని చెప్పాడు. నాకూ బాబాను దర్శించాలనిపించింది. కాని నేనేం చేయనూ? గుఱ్ఱాలు లేవు. నేను బాబా దగ్గరికి నా కుమారుడిని పంపించాను. నా విషయమంతా చెప్పమన్నాను. వాడు ఊరిపొలిమేరలు దాటి ఉంటాడో, లేడో ఇంతలో నువ్వు టాంగాలో వచ్చావు" అని చెప్పాడతను. అది విని దీక్షిత్ "అందుకే కదా నిన్ను తీసుకురమ్మని బాబా నన్ను పంపించాడు" అన్నాడు నవ్వుతూ తర్వాత ఖుశాల్‌బావూ, దీక్షిత్‌తో పాటు శిరీడికి వెళ్లాడు.

## రాంలాల్ కథ

ముంబాయిలో రామ్‌లాల్ అనే బ్రాహ్మణుడుండే వాడు. అతను పంజాబి. ఒకసారి స్వప్నంలో అతనికి బాబా దర్శనమిచ్చాడు."నా వద్దకురా" అని బాబా అతన్ని ఆదేశించాడు. అతని స్వరూపాన్ని చూస్తుంటే, అతను ఒక సాధువు మాదిరిగా తోచాడు రామ్‌లాల్‌కు. కాని ఆ సాధువు ఎవరు? ఎక్కడివాడు? అన్న విషయం అతనికి అర్థంకాలేదు. రామ్‌లాల్ మేలుకున్నాడు. అతను గంభీరమైన ఆలోచనలో మునిగిపోయాడు. రామ్‌లాల్ ఆ రోజు మధ్యాహ్నం దారివెంట ఊరికే అలా నడుచుకుంటూ వెళుతున్నాడు. అతను ఒక దుకాణంలో ఒక చిత్రపటాన్ని చూశాడు. తాను కలలో ఏ రూపాన్నయితే చూశాడో, ఆ చిత్రపటంలో అచ్చుగుద్దినట్లు అదే రూపం ఉంది! రామ్‌లాల్ కుతూహలంతో ఆ దుకాణం యజమానిని వివరాలడిగాడు. "ఇతను సాయిబాబా శిరీడిలో ఉంటాడు" అని ఆయజమాని తెలిపాడు. తర్వాత అతను తెలుసుకుని శిరిడీకి వెళ్లాడు. బాబా మహాసమాధి చెందే వరకు అతనివద్దే ఉన్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "మ్రొక్కుబడులు – ఇతర కథలు"
అనే ముప్పదవ అధ్యాయం (30) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర – అధ్యాయం – 31

## సన్యాసికి మోక్షం – మాన్కర్ సాధన – వ్యాఘ్రానికి విముక్తి – నూల్కర్ కథ – మేఘా కథ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

## సన్యాసి కథ

విజయానందస్వామి అనే సన్యాసి మద్రాసు నుండి మానససరోవరానికి వెళుతూ బాబా దర్శనం చేసుకుందామని,శిరిడీ వచ్చాడు. అతను సాయిని దర్శించాడు. సాయి చెంత అతనికెంతో శాంతి లభించింది. పద్మాసనం వేసుకుని సాయి ముందు కూర్చున్నాడతను.

అతన్ని చూసి సాయికి ఎంతో చిరాకు వేసింది. "ఈ సన్యాసిని తరిమి వేయండి అన్నాడు. బాబా మాటలు విన్న తర్వాత అతని మనసు బాధపడింది. అయినా అక్కడే కూర్చున్నాడు. ఆ స్వామి శిరిడీలో రెండు రోజులున్నాడు. ఆలోగా అతనికి ఒక ఉత్తరం వచ్చింది. ఇంటివద్ద తల్లికి తీవ్రంగా జబ్బు చేసిందని తెలిసింది. అతను చింతతో వ్యాకుల చిత్తుడయ్యాడు. అతనికి ఇంటికి వెళ్లాలనిపించింది. తల్లితో గడపాలను కున్నాడు. కాని బాబా అనుజ్ఞలేనిదే, అతను అడుగు ముందుకు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వేయదలచుకోలేదు. అతను ఉత్తరాన్ని తీసుకుని మశీదుకు వెళ్లాడు. తన తల్లి పరిస్థితిని చెప్పి, వేడుకోసాగాడు బాబాను. "మహారాజ్, సాయి సమర్థా! మా అమ్మను చూడాలని తపనగా ఉంది. నువ్వు ప్రసన్న చిత్తంతో నా కనుజ్ఞనివ్వు. నేను సుఖ ప్రయాణం చేసేలా దీవించు" అని ప్రార్థించాడు.

## సన్యాసం-సాయిబోధ - పారాయణ

సాయి సమర్థునికి అంతా తెలుసు. ఈ సన్యాసి కూడా మృత్యువాత పడనున్నాడని కూడా తెలుసు. ఇదంతా తెలిసిన సాయి "నీకు నీ తల్లియెడల ఇంతగా అనురక్తి ఉన్నప్పుడు, ఈ కాషాయం ఎందుక పుచ్చుకున్నావయ్యా? ఈ కాషాయగుడ్డలు ధరించినవారు, అహం మమతలకు లోను కావద్దు కదా! నువ్వు ఈ కాషాయానికి కళంకం తెస్తున్నావ్! వెళ్లికూర్చో చింతలు వదులు. ఇలా కొన్ని రోజులు గడిచిపోనీ. అప్పుడు మరల ఆలోచిద్దాం. సహనం కోల్పోకు, ధైర్యంగా ఉండు. వాడాలో చాలామంది దొంగలున్నారు. తలుపులన్నీ మూసి, జాగ్రత్తగా గడియలువేసుకో. అనుక్షణం అప్రమత్తుడవై ఉండు. ఆ దొంగలు నిన్ను నిలువుదోపిడీ చేస్తారు. నిన్ను ఘోరంగా హింసిస్తారు. ఐశ్వర్యం శాశ్వతం కాదు. ఈ శరీరం ఉందే, ఇది ఎప్పుడూ క్షణ భంగురమే. మృత్యువు సదా వెన్నంటే ఉందన్న సత్యాన్ని గ్రహించు. కాబట్టి శాస్త్రప్రకారం వర్తించు. నీధర్మంయెడల జాగృతుడవై ఉండు. ఈ లోకంలో దేహ స్త్రీ పుత్రాదులందు నువ్వు అహం - మమ - అభిమానాలను కలిగి ఉండకూడదు. అలా ఉంటే, నువ్వు తాపత్రాయలకు చిక్కిపోతావు. ఈ లోకంలో నీకింతకన్నా అనర్థం మరేదీ ఉండదు. ఆముష్మికం రెండవ అనర్థం. స్వర్గభోగాలు అనుభవించాలన్న కోరిక అది. ఈ పరలోక భోగాలను కామించే వారికి, ఈ కామన కూడా మోక్షానికి ప్రతిబంధకంగా నిలుస్తుంది. ఈ భోగపరాయణులు ఎప్పుడూ అధోముఖులై, పతనం చెందుతారు. పరలోకాల్లో భోగమే తప్ప పుణ్యసంచయం సంభవం కాదు. అందుకే అక్కడ అభయం ఉండదు. క్షణ క్షణం భయమే ఉంటుంది. పుణ్యం క్షయించగానే[1] పతనం చెందాలి కదా అన్న భయం ఉంటుంది. ఇది నిశ్చయసత్యం. కాబట్టి ఐహిక-ఆముష్మిక భోగాలు రెండు కూడా అనర్థదాయకాలే. శాశ్వత ఆనందం కావాలంటే మనం ఈ రెండింటినీ నిశ్శేషంగా త్యాగం చేయాలి. ఈ సంసారమంటే ఎవరికి విసుగు పుడుతుందో, ఎవరు భగవంతుని పాదాల్లో తమను తాము సమర్పించుకుంటారో వారి, మమతానురాగాలనే ముడులు వదులైపోతాయి. వారి అవిద్య ఆవరణ తొలగుతుంది. నేను చెప్పినట్లు చేయి. జీవిత పరమార్థాన్ని తెలుసుకో. రేపటి నుండి నువ్వు మనస్ఫూర్తిగా భాగవతాన్ని పారాయణ చేయి. మూడు వారాలు మనో వాక్కాయాలతో దానిని కొనసాగించు. కామనారహితుడవై ఆ గ్రంథాన్ని చదువు. విను. అహర్నిశలు దాని గురించి మననం

1. క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి (భ.గీ.)



– నిధి ధ్యాసనం చేయి. భగవంతుడు ప్రసన్ను డౌతాడు. నీ దుఃఖాల నన్నింటినీ అంతం చేస్తాడు. నీ మాయామోహాలు శాంతిస్తాయి. అత్యంత సుఖం నీకు లభిస్తుంది. శుచిర్భూతుడవై, హరిచరణాల్లో చిత్తం ఏకాగ్రం చేసి, నేను చెప్పిన ఈ వ్రతాన్ని పాటించు. నీవు మోహంనుండి ముక్తుడవవుతావు" అని బాబా స్వామి విజయానందకు బోధించాడు.

మరునాడు ఉదయం ఆ స్వామి కాలకృత్యాదులు తీర్చుకున్నాడు. బాబాకు అంజలినిండా పువ్వులు సమర్పించాడు. బాబా చరణ రజాన్ని తన శిరస్సున ధరించాడు. చంకలో భాగవతాన్ని పెట్టుకున్నాడు. దాని పారాయణ నిమిత్తం లెండిబాగ్‌కు వెళ్లాడు. సుఖాసనంలో కూర్చున్నాడు. పారాయణ చేయటానికి పూనుకున్నాడు. అతను సన్యాసి. సహజంగానే అతనికి భగవంతుని యందు, భక్తి ప్రేమలున్నాయి. అతను రెండు వారాలు పారాయణం పూర్తి చేశాడు. అతను మూడవ వారం పారాయణం మొదలుపెట్టాడు. హఠాత్తుగా అతను అస్వస్థ దయ్యాడు. ఏదో నీరసం అతనికి ఏర్పడింది. ఆ నీరసం మరింత పెరిగింది. అందుకని అతను పారాయణాన్ని పూర్తి చేయలేకపోయాడు. అతను వాడాకు తిరిగి వచ్చాడు. రెండురోజులు తీవ్ర జ్వరంతో బాధపడ్డాడు. మూడవరోజు ఉదయం బువా (స్వామి) ఇక కన్నులు తెరవలేదు. అతను తన తలను ఫకీరు బాబా ఒడిలో పెట్టాడు. ఆ స్వామి అలా తన తుదిశ్వాసను వదిలాడు. అతను ఈ దేహబంధాన్నుండి విముక్తుడయ్యాడు.

సన్యాసి దేహత్యాగం గూర్చి భక్తులు బాబాకు చెప్పారు. ఆ దేహాన్ని ఒక రోజు అలాగే ఉంచమని వారికి బాబా చెప్పాడు. అతను మరల జీవిస్తాడని జనులను కొన్నారు. అందుకే ఆ దేహాన్ని సంరక్షించసాగారు. ఒకసారి చనిపోయిన తర్వాత, మనిషి మరల బ్రతికి వస్తాడా? అయితే బాబా ఆజ్ఞకు బద్ధులై జనులు ఆ దేహాన్ని కాపాడసాగారు. పోలీసులకు అనుమానం వచ్చింది. వారు విచారణ చేశారు. వారి సంశయం ఆధారరహితమని తేలింది. ఆ దేహానికి మరల జీవం రాలేదు. బాబాకు తెలియదా, శవానికి మరల ప్రాణం రాదనీ! తెలుసు. అయితే ఆ సన్యాసి ఎవరో ఏమిటో ఎవరికీ తెలియదు కదా! బాబా వద్దకు వచ్చిన తర్వాత చని పోయాడుకదా! ఆ చావు సహజమా అసహజమా అన్నది పోలీసులకు తేలాలి. అందుకే బాబా ఒకరోజు ఆశవాన్ని అలా ఉండనిచ్చాడు. అనాథప్రేతాలకు ప్రభుత్వమే అంత్యక్రియలు చేయించాలి. కాబట్టి ఎవరైన అనాథ అకస్మాత్తుగా చనిపోతే, ముందుగా విచారణ చేస్తారు. అందుకే బాబా ఆ ఆదేశం ఇచ్చాడు. సరే. తర్వాత అంతా సరిగానే జరిగింది. ఆ దేహానికి అంత్యక్రియలు చేశారు.

## మాన్కర్ విరక్తి కథ

బాలారాం మాన్కర్ అనే గృహస్థుండేవాడు. అతను బాబాకు పరమభక్తుడు. అతని భార్యచనిపోయింది. అతని మనసు వికలం చెందింది. దానితో అతను తన

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గృహస్థధర్మాన్ని నిర్వహించలేక పోయాడు. అయితే భార్యమరణం అతనిలో విరక్తిని పెంచి, అతన్ని పరమానందం వైపు తీసుకెళ్లింది. పూర్వజన్మ సుకృత ఫలం కొద్దీ, అతనికి సాయి చరణాల యందు భక్తి-అనురక్తి ఏర్పడ్డాయి. సాయి సన్నిధిలో అతనిలో నిశ్చల భక్తి వికసించింది. సంసారంలో విరక్తి కలిగింది. అతను ఆశాపాశ పుత్ర గేహాదుల బంధాలను త్రెంపి వేసుకున్నాడు. అతని సుసంస్కారాల కారణంగా, మాన్కర్ తన ఐహిక జీవితాన్ని త్యాగం చేశాడు. పరమార్థ మార్గంలో పెద్ద అడ్డంకి 'సంపాదన ఇతరుల పోషణ'. మాన్కర్ ఈ బరువునంతా తన కుమారుని భుజాలపై పెట్టేసి, తాను సంసార తలుపులకు తాళం వేసేసుకున్నాడు. శిరిడీకి వెళ్లాడు.

## సంన్యాసం

ఇది కూడా ఒక రకమైన సన్యాసమే! సన్యాసం నానా రకాలు. అయితే జ్ఞానజన్యంకాని సన్యాసం, మనసుకు పట్టని సన్యాసం, అడుగడుగునా ప్రమాదకరమే. అందుకని ఉదారమూర్తి అయిన సాయి, మాన0్కర్ అనన్య భక్తిని చూసి, అతన్ని అనుగ్రహించాడు. అతనిలో విరక్తిని దృఢంగా మార్చాడు. అనంత జన్మల సంస్కార పటలం, చంచల మనసును నిశ్చలం కానివ్వదు. మనో రాజ్యపు తరంగాలు శక్తివంతమైనవి. అవి విరక్తిని స్థిరం కానివ్వవు. "శిరిడీ ఒక్కటే నా స్థానం కాదు. నేను దేశ కాలాలకు అతీతుడను" అన్న దాన్ని నిజం చేయటానికి బాబా మాన్కర్‌ను ఇలా ఆజ్ఞాపించాడు. "నువ్వు శిరిడీలో చాలా కాలంగా ఉంటున్నావు. ఇదుగో ఈ పన్నెండు రూపాయలు తీసుకో. నీ ప్రయాణ ఖర్చులకు పనికి వస్తాయి. మచ్ఛిందర్‌గడ్‌కు వెళ్లు. అక్కడ తపస్సు చేయి. నిశ్చింతగా అక్కడే ఉండిపో. పరమసుఖాన్ని సాధించుకో" అని చెప్పాడు బాబా. అత్యంత వినయ విధేయతలతో బాలారాం మాన్కర్ "బాబా, నీ దర్శనం కలగని ఆ ప్రాంతంలో నేనుండి ఏంచేయనూ?" అని అడిగాడు. అయితే భక్తునికి గురువాక్యంలో సంశయం ఇసుమంతకూడా ఉండకూడదు. అన్న విషయం అతనికి జ్ఞాపకం వచ్చింది. వెంటనే మాన్కర్ సంశయం అంతరించింది. అతని మనసులోని వికల్పం మాయమైంది. ప్రశాంత చిత్తంతో మాన్కర్ మచ్ఛిందర్‌గడ్‌కు ప్రయాణ మయ్యాడు.

ఆ అహ్లాదకరమైన ప్రాంతానికి వచ్చాడు. అక్కడ శుభ్రమైన శుద్ధ జలం ఉంది. చల్లని హాయినిచ్చే గాలి వీస్తోంది. ఆ మనోహర స్థలాన్ని చూసి అతని మనస్సు స్థిమిత పడింది. బాబా ఆదేశం ప్రకారం, మాన్కర్ అక్కడ ఉండి పోయాడు. ప్రత్యక్షంగా బాబా లేకున్నా అతను సాధన చేయసాగాడు. బాబా చెప్పినట్లు ధ్యానాదులు మొదలుపెట్టాడు. బాబా అద్భుతం ఇక చూడండి! మాన్కర్ ప్రగాఢ ధ్యానంలో ఉండగా, అతనికి బాబా ప్రత్యక్ష దర్శన మిచ్చాడు. అతనికి ఆత్మానుభూతి కూడాకలిగింది. ధ్యానావస్థలో సమాధి స్థితిలో దర్శనం కలగటంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే మాన్కర్‌కు ఈ దర్శనం మామూలుగానే కలిగింది. అతను ధ్యానం



ముగించి తన ఆసనం నుండి లేవబోతుండగా, అతనికి ప్రత్యక్ష దర్శనం కలిగింది. అతను శ్రీ సమర్థుని చూశాడు! అలా బాబాను చూడటమే కాదు, బాబాతో మాట్లాడాడు కూడా. "బాబా, నన్నిక్కడికి ఎందుకు పంపించావ్?" అనడిగాడు మాన్కర్ దానికి బాబా ఏం చెప్పాడో వినండి. "నువ్వు శిరిడీలో ఉన్నప్పుడు, నీ మనసు చాలా చపలంగా ఉండేది. అనేక ఆలోచనలు - భావనలు నీ మనసులో లేచిపడుతుండేవి. నీ మనసు చాంచల్యాన్ని తగ్గించటానికే నేను నిన్నిక్కడికి పంపించాను. **పంచభూత నిర్మితం అయిన, మూడున్నర మూరల శరీరంతో నేను శిరిడీలోనే ఉన్నానని అనుకుంటున్నావు. బయట ఎక్కడా లేనని తల పోస్తున్నావు.** ఇప్పుడు నువ్వు బాగా పరిశీలించి చూడు. చూసి నిర్ణయించుకో. ఇప్పుడు నువ్వు చూస్తున్న బాబా, శిరిడీలో ఉండే బాబా ఒక్కరా కాదా తెల్సుకో. ఈ అవగాహన కోసమే నేను నిన్నిక్కడికి పంపించాను" అని బాబా చెప్పాడు. తర్వాత మాన్కర్ తన ఇంటికి వెళ్లిపోయాడు. అతను పూనా నుండి దాదర్‌కు రైలులో వెళ్ల నిర్ణయించుకున్నాడు. అతను పూనా స్టేషన్‌కు వెళ్లాడు. అతను టికెట్ కొనటానికి, టికెట్లిచ్చే కిటికీ వద్దకు వెళ్లాడు. అప్పుడొక చమత్కారం జరిగింది. ఆ టికెట్ కిటికీ వద్ద ఒక పల్లెటూరి బైతు కనిపించాడు. అతను గోచి కట్టుకున్నాడు. భుజాలపైన ఒక పాత కంబళి వేసుకున్నాడు. అతను కూడా ప్రయాణీకుడే. కాని మాన్కర్‌కు అతనెవరో తెలియదు. ఆ పల్లెటూరి వ్యక్తి అప్పుడే దాదర్‌కు టికెట్ కొనుక్కు న్నాడు. కొనుక్కుని ఇవతలికి తిరిగే సరికి అతని కన్నులు, మాన్కర్ కన్నులతో కలుసుకున్నాయి. అతను మాన్కర్ దగ్గరకు వచ్చాడు. వచ్చి, "నువ్వెక్కడికి వెళుతున్నావ్?" అనడిగాడు. మాన్కర్ తాను దాదర్ వెళుతున్నానని చెప్పాడు. "అలాగా అయితే ఈ టికెట్ తీసుకో" అన్నాడా పల్లెటూరి బైతు. "నేను కూడా దాదర్ వెళుతున్నాను. కాని ఉన్నట్లుండి ఒక ముఖ్యమైన పని జ్ఞాపకం వచ్చింది. దానికోసం నేనిక్కడే ఉండాలిప్పుడు. నేనీరోజు ఎలాగూ పోలేను. కాబట్టి ఈ టికెట్ నువ్వు తీసుకో" అని చెప్పాడతను.

అప్పుడు డబ్బు చెల్లించినా, టికెట్లు సులువుగా దొరికేవి కావు. టికెట్ అలా అప్రయత్నంగా లభించేసరికి, మాన్కర్ ముఖం వెలిగిపోయింది. అతను టికెట్ తీసుకున్నాడు. పల్లెటూరి అతనికి డబ్బు చెల్లిద్దామని చూశాడు. కాని అప్పటికే అతను గుంపులో పడిపోయి త్రోసుకుంటూ వెళ్లిపోయాడు. కన్ను మూసి తెరిచేలోగా అతను అదృశ్యమయ్యాడు. మాన్కర్ అతని కోసం చాలా వెదికాడు. స్టేషనంతటా, బయటా తిరిగి చూశాడు. కాని ఎక్కడా అతని జాడ కనిపించలేదు. గడ్‌లో అతను బాబాను ప్రత్యక్షంగా చూశాడు. అదే వింత అనుకుంటే, ఇప్పుడిక్కడ మరొక వింత జరిగిపోయింది. కాలాంతరంలో అనన్య భక్తుడైన ఈ మాన్కర్ తిరిగి శిరిడీకి వచ్చాడు. తన శ్రేయస్సు కోసం బాబా చరణాలను ఆశ్రయించాడు. శ్రద్ధ - భక్తి ప్రపత్తులతో బాబాను సేవించసాగాడు. సాయి పాదపద్మాల రజం చుట్టూ పరిభ్రమిస్తూ, సాయినామాన్ని నిరంతరం ఝంకారం చేస్తూ, అతను శిరిడీలోనే ఉండిపోయాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శిరిడీ మట్టిలోనే దేహ త్యాగం చేశాడు. సాయి సన్నిధిలో దేహత్యాగం చేయటానికి, ఆ భక్తుడు ఎంత పుణ్యం చేసుకుని ఉండాలో కదా! సాయి పాదాల్లో చిత్తం లగ్నం చేసి మరణించేవారు ఎంత భాగ్యశాలురో కదా! వారికి మృత్యువంటే భయముండదు సుమా!

## ఒక పెద్దపులి కథ

ఒకరోజు శిరిడీలో ఒక అద్భుతం జరిగింది. బాబా మహానిర్వాణానికి ఏడురోజుల ముందు మాట ఇది. ఒక ఎద్దులబండి వచ్చింది. వచ్చి మశీదు ప్రాంగణంలో నిలచింది. ఆ బండిలో ఒక పెద్ద బెబ్బులి ఉంది. దాని మెడచుట్టూ గట్టి గొలుసులున్నాయి. దాన్ని వాటితో బిగించికట్టారు. అది తన క్రూర ముఖాన్ని వెనక్కి త్రిప్పుకుని ఉంది. ఆ బెబ్బులి ఏదోరోగంతో బాధపడుతోంది. దాని యజమానులు దెర్విసులు తమకు చేతనైనంత చికిత్స చేయించారు. కాని ఆ రోగం తగ్గలేదు.

ఈ బెబ్బులియే వారికి జీవనాధారం. దానిని ప్రదర్శిస్తూ వారు ఊరూరా తిరుగుతూ, తమ పొట్ట పోసుకునే వారు. వారలా తిరుగుతూ ఉండగా, వారికి బాబా లీలలు తెలిసాయి. వారు బాబాను దర్శించాలనుకున్నారు. వారు మశీదుకు వచ్చారు. బెబ్బులిని బండి నుంచి క్రిందికి దించారు. మశీదు ద్వారం వద్దకు తెచ్చారు. దాని మెడ గొలుసు పట్టుకుని ద్వారం వద్ద నిలిచారు. ఆ బెబ్బులి క్రూరజంతువు. భయం గొల్పుతోంది. అందులో దానికి ఏదో రోగం ఉంది. అందుకే అది మరింత అసహనంగా కనిపిస్తోంది. అందరూ ఆ దృశ్యాన్ని చాలా విచిత్రంగా చూస్తున్నారు. ఆ దెర్విసులు బాబాకు ఆ బెబ్బులి విషయమంతా చెప్పారు. బాబా అనుమతి తీసుకుని, దానిని జాగ్రత్తగా బాబా దగ్గరికి తెచ్చారు.

ఆ బెబ్బులి మశీదు మెట్లవద్దకు వచ్చింది. సాయిబాబా దివ్యరూపం చూసింది. చూసి వెనక్కి అడుగు వేసింది. తలవంచి వినయంగా నమస్కరించింది. బాబా దానివైపు చూశాడు. బెబ్బులి కూడా బాబాను చూసింది. ప్రేమతో చూసింది! అది తన తోకను కదిలించి, మూడుసార్లు దానిని నేలకేసి కొట్టింది.అంతే! ప్రాణాలు వదలి వేసి బాబా పాదాల ముందు పడిపోయింది! అది ఒక పెద్ద గర్జన చేసింది. తర్వాత అక్కడే పడిపోయి ప్రాణాలు వదిలింది. అదలా చనిపోవటం చూసి అక్కడున్న వారంతా పరమచకితులై పోయారు. ఆ దెర్విసులు మొదట బాధపడ్డారు. తమ జీవనాధారం పోయింది కదా! కాని తర్వాత వారు కూడా సంతోషించారు. రోగంతో ఎక్కడో చనిపోయే కన్నా, ఈ పులి బాబా సన్నిధిలో చనిపోయి, ఉత్తమ గతులను పొందినందుకు వారు ఆనందించారు. "మహారాజ్, మేం ఇపుడెలా జీవించాలీ? దీన్ని ఎలా పూడ్చాలీ? నీ హస్త స్పర్శతో దీనికి మోక్షం ఇవ్వు" అని అడిగారు సాయిని. "మీరు శోకించవద్దు. ఇది ఇక్కడ చావవలసి ఉంది. ఇది ఎంతో పుణ్యజీవి.



ఇప్పుడిది పరమసుఖాన్ని పొందింది. తకియా వెనకనున్న శివాలయంలో నందికి దగ్గర్లో దీన్ని పూడ్చండి. అలా చేస్తే, ఇది ముక్తి పొందుతుంది. మీ ఋణం నుండి, మీ రాగబంధం నుండి, మీ చేతుల మీదుగానే ఇది విడుదల అవుతుంది. గతజన్మలో ఇది మీకు ఋణపడి ఉంది. ఈ ఋణాన్ని తీర్చుకోవటానికి అది ఇలా జన్మించి, మీకు సేవచేసింది. అందుకే ఇంతవరకు అది మీ ఆధీనంలో ఉంది". అని బాబా వారికి వివరంగా చెప్పాడు. తర్వాత ఆ దెర్విసులు ఆ వ్యాఘ్రాన్ని మోసుకుని శివాలయం వద్దకు తీసుకెళ్లారు. నంది వెనకాల దానిని పూడ్చివేసారు.

ఎంత అద్భుతం జరిగిపోయిందీ! ఈ వ్యాఘ్రం అంత హఠాత్తుగా ఎలా చనిపోయిందీ!? ఇంత మాత్రమే జరిగి ఉంటే, ప్రజలు ఈ సంఘటనను ఎప్పుడో మరచిపోయి ఉండేవారు. కాని, దీని మరణం తర్వాత ఏడు రోజులకే బాబా కూడా తన శరీరాన్ని వదలివేశాడు! అందుకే, ఈ సంఘటన అందరికీ జ్ఞాపకం ఉండి పోయింది.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "దర్శన మహిమ"
అనే ముప్పది ఒకటవ(31) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥ ॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 32

## బాబాకు స్వగురు దర్శనం కథ - ఒక స్త్రీ ఉపవాస వ్రత కథ

MOHANPUBLICATIONS.COM

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

**బాబా సాధన కథ**

బాబా చెబుతున్నాడు "ఒకసారి మేము నలుగురం బ్రహ్మమును వర్ణించ సాగాము. మేము శాస్త్రాలను పురాణాలను బాగా చదువుకున్నాం. అందుకని మేము చాలా జ్ఞానవంతులమనుకున్నాం. బ్రహ్మాన్వేషణలో ఉండిపోయాం. మాలో ముగ్గురి ధ్యేయం ఇది. మేము అడవిలో మా ఇష్టం వచ్చినట్లు తిరుగుతున్నాం. ఆ సమయంలో మాకొక 'వంజరి' ఎదురయ్యాడు. అతను మమ్ములను "ఎండ మండిపోతున్నది. మీరెక్కడికి, ఎందుకు వెళుతున్నారు" - అనడిగాడు "మేము అడవిలో వెదుకుతున్నాం" అని చెప్పాం. "ఏమి వెదుకుతున్నారు? - అని ఆ వంజరి మరల ప్రశ్నించాడు. మేమతనికి స్పష్టంగా ఏమీ చెప్పలేకపోయాం. "మేమలా తలాతోకా లేకుండా తిరుగుతుండటం చూసి, అతను జాలిపడ్డాడు. ఈ అడవి దట్టమైనది, దారీ తెన్నూ లేనిది. ఏమీ తెలియకుండా ఇలా తిరగటం మంచిదికాదు - అన్నాడు. "ఈ అడవిలో ప్రయాణం చేయాలంటే, అడవి మార్గాలన్నీ బాగా తెలిసిన ఒక మార్గదర్శకుడు అవసరం. లేకపోతే ఈ మధ్యాహ్నపు మండుటెండలో వ్యర్థంగా తిరగటం ప్రమాదం - అని చెప్పాడు.



మేమతనికి అసలు విషయం చెప్పలేదు. మేము కాసేపు విశ్రాంతి తీసుకుని, కాస్త తిని, నీరుత్రాగి, శాంతంగా ఉండి వెళ్లవచ్చని అతనన్నాడు. అతను కరుణతో చెప్పిన మాటలను మేము వినలేదు. అడవిలో ముందుకు వెళ్లిపోయాం. అయితే దారిలో బాగా అలసిపోయాం. మాకందరికీ అహంకారం ఉంది. మాకంతా తెలుసునని, మేము మార్గాన్ని కనుక్కోగలమని, మాకు మార్గదర్శకుని అవసరం లేదన్న అహంభావం మాకుంది. కాని ఆ అరణ్యం చాలా పెద్దది. దట్టమైనది. చెట్లతో నిండిపోయి ఉంది. సూర్యుని కిరణాలు కూడా చొచ్చుకురానంత దట్టంగా ఉందా అడవి. అలాంటి కీకారణ్యంలో మేము దారినెలా కనుక్కోగలం? మేము దారితప్పాం. వ్యర్థంగా అటూ ఇటూ తిరుగుతున్నాం. అలా తిరిగి, తిరిగి చివరికి మా అదృష్టంకొద్దీ, మేము ఎక్కడి నుండి బయలుదేరామో, మరల అక్కడికే చేరుకున్నాం. "దైవమే అలా మమ్ములను మరల వెనక్కి తెచ్చింది. మేమా వంజరిని మరల కలిశాము - దారి తప్పినట్లున్నారు? అని అతనన్నాడు. కేవలం బుద్ధిపైననే ఆధారపడటం అన్నివేళలా పనికిరాదన్న సత్యం అప్పుడు మేము తెలుసుకున్నాం. అల్ప విషయాల్లో అయినా, గొప్ప విషయాల్లో అయినా మార్గదర్శకుడు ఎప్పుడూ అవసరమే. ఖాళీ కడుపుతో పరిశోధనలేం చేస్తారు? బుద్ధి విలాసాలు విచిత్రమైనవి. భగవంతుని సంకల్పం లేనిదే, మార్గంలో మనకెవరూ తటస్థపడరు సుమా!

"ఆ వంజరి మాకు ఆహారాన్ని పెట్టాడు. తినమన్నాడు. శాంతంగా - సహనంగా ఉండమన్నాడు. కాని మరలమేమా మంచి మాటలను లక్ష్య పెట్టలేదు. ఆ ఆతిథ్యాన్ని స్వీకరించకుండానే, మరల మేము బయలుదేరాం. మా అన్వేషణను విజయవంతంగా ముగించకుండానే మేము ఆహారాన్ని గ్రహించదలచుకోలేదు. దానితో మాకెన్నెన్ని ఆటంకాలు ఎదురయ్యాయో చూడండి. ఈ వంజరి అవిద్యావంతుడు - అనధికారి - నీచ వర్ణస్థుడు. అయినా అతని హృదయం ప్రేమపూర్ణం. అతను తన భోజనంలో మాకు కూడా భాగమిచ్చాడు. స్వార్థం లేకుండా ఇతరులను ప్రేమించేవారు, నిజంగా పరమజ్ఞానులే సుమా! అతని ఆతిథ్యం అంగీకరించటం జ్ఞానార్జనకు ఉత్తమ ప్రారంభం - అని అనుకున్నాను. అందుకని, ఎంతో ఆదరపూర్వకంగా నేనతనిచ్చిన ఆహారాన్ని స్వీకరించాను. అతనిచ్చిన నీరు త్రాగాను. అప్పుడెలాంటి అద్భుతం జరిగిందో చూడండి. హఠాత్తుగా గురురాజ్ అక్కడ ప్రత్యక్షమయ్యాడు. నువ్వు నాతో వస్తావా? నీ అన్వేషణ వేగంగా ముగిసేలా నేను తోడ్పడతాను. అయితే నా మాటలను తు.చ. తప్పకుండా వినాలి. అప్పుడే నీకు విజయం కలుగుతుంది. అని ఆ గురురాజ్ చెప్పాడు. నేను అంగీకరించాను. గురురాయుడు నన్ను తనవెంట తీసుకువెళ్లాడు.

అతను నన్ను ఒక బావి వద్దకు తీసుకుపోయాడు. నా రెండు కాళ్లను త్రాడుతో గట్టిగా కట్టివేశాడు. తర్వాత ఆ బావిలో నన్ను తలక్రిందులుగా వ్రేలాడదీసి వెళ్లిపోయాడు. బావిలో నిండుగా నీరుంది. గురురాయుడు బావిలో నన్నెలా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వ్రేలాడదీశాడో తెలుసా? నా చేతులకు నీరందదు. నోటిలోకి నీరు వెళ్లదు. అంటే నాకు దాహం వేసినా నీరు లభించదు, దాహం తీర్చుకోలేని స్థితి అది[1]. గురురాయడు త్రాడు రెండవ చివరను, బావి గట్టున ఉన్న ఒక చెట్టుకొమ్మకు కట్టి వెళ్లిపోయాడు. ఎంతో నిబ్బరంగా వెళ్లాడు. ఎక్కడికి వెళ్లాడో ఎవరికీ తెలియదు. నాలుగైదు గంటల తర్వాత అతను తిరిగి వచ్చాడు. వచ్చిన వెంటనే నన్ను పైకి తీశాడు. తీసి, – ఎలా ఉన్నావు? అనడిగాడు. – నేను పరమానందంలో మునిగిపోయి ఉన్నాను. ఆ ఆనందానుభూతిని వర్ణించే శక్తి సామర్థ్యాలు నాకు లేవు – అని నేను చెప్పాను. నా మాటలు విని గురురాయడు ఎంతో సంతోషించాడు, నా శరీరాన్ని తన చేత్తో ప్రేమగా నిమిరాడు. ఆ తర్వాత నన్ను తనతో పాటే పెట్టుకున్నాడు.

నా హృదయం ఇంకా ఆనందంతో ఉప్పొంగుతోంది. ఈ కథ చెబుతుంటే, నా కపరిమిత ఆనందం వేస్తోంది. తర్వాత గురువు నన్ను 'పాఠశాల'కు తీసుకువెళ్లాడు. తల్లిపక్షి తన పిల్లలనెంత జాగ్రత్తగా– మృదువుగా చూస్తుందో అలా గురువు నన్ను ప్రేమతో దగ్గరికి చేర్చుకున్నాడు. తల్లిపక్షి తన రెక్కల క్రింద పిల్లలనెంత బాగా సంరక్షిస్తుందో, గురువు నన్నలా సంరక్షించాడు. గురువు పాఠశాల ఎంత అద్భుతమైనదో! నేను నా జననీజనకుల మమతానురాగాల నుండి ముక్తుడనయ్యాను. నాకు మోహామమతలనే సంకెళ్లు తొలగిపోయాయి. నేను అవలీలగా ముక్తి పొందాను. నాకేదీ అసంభవమనిపించ లేదు. నా పాపాలన్నీ నశించాయి. నా సంచిత కర్మలన్నీ తుడిచిపెట్టుకు పోయాయి. నాకు గురురాయుడే తల్లీ–తండ్రీ–ఇల్లూ– వాకిలీ–ఆస్తి–సర్వస్వం కూడా. మనసుతో ఇంద్రియాలన్నీ నా కన్నుల్లో ఏకమయ్యాయి. గురు రాయుడినే ధ్యానించసాగాయి. నా ధ్యానానికి ధ్యేయం కేవలం గురురాయడే. ఈ విశ్వమంతా అతని స్వరూపమే. నాకు గురువు కన్నా మరేమీ గ్రాహ్యం కావటం లేదు. దీనినే 'అనన్య చింతన' అంటారు.

గురు స్వరూపాన్ని ధ్యానిస్తూ ఉంటే, నా మనసు – బుద్ధి కుంఠిత మయ్యాయి. చివరికి నేను మూగగా గురువుకు కేవలం నమస్కారం మాత్రమే చేయగలిగాను. మా గురువు ఆనందంగా నాకు జ్ఞాన సంపత్తిని ఇచ్చాడు. నేనిక దేనికోసం వెతకనక్కర లేకపోయింది. నేనిక ఏ అర్థం కోసం చూడనక్కర లేక పోయింది. గురు అనుగ్రహం వల్ల ఆత్మజ్ఞానం దానంతట అదే నాలో ప్రకాశించింది. నేనేమీ ప్రయత్నం చేయలేదు. నేనేమీ అధ్యయనం చేయలేదు. నేను దేనికోసం ఎదురు చూడనక్కరలేకపోయింది. పగటి కాంతిలో మాదిరిగా నాకు అంతా తేటతెల్లమైంది. బావిలో నేను తలక్రిందులుగా వ్రేలాడుతున్నప్పుడు, నాకు కలిగిన ఆనందాన్ని సమర్థ గురురాయడొక్కడే తెలుసుకోగలడు. గురురాయడే కదా నన్ను వ్రేలాడదీసింది.

1. ఈ కథ ప్రతీకాత్మక ప్రక్రియలో ఉంది. కాబట్టి వర్ణనలను యథాతథంగా నిజమనుకోరాదు. ఈ కథ అంతరార్థం వేరే ఉంటుంది.



జపం–తపం–వ్రతం చేసే సన్యాసులు వస్తారు. పుణ్య క్షేత్రాల నుండి యాత్రికులు వస్తారు. గాయకులు–నర్తకులు పరివారసమేతంగా వస్తారు. అందరూ శిరిడీకి బాబా దర్శనంకోసం వస్తారు. శ్రీసాయి దర్బారులోకి హరిజనులు కూడా వస్తారు. దర్శనం చేసుకుని వందనం చేస్తారు. మెడలో ఆత్మలింగం ధరించే జంగమ దేవరలు కూడా వస్తారు. వారు తమ నుదుట విభూతి రేఖలు ధరిస్తారు. గారడి విద్య ప్రదర్శించే దొమ్మరులు వస్తారు. గోంధలీలు ప్రేమతో అయోమయం సృష్టిస్తారు. భవానీదేవీ పేర, బాబాను ప్రేమ మీర భిక్ష అడుగుతారు. అంధులు– కుంటివారు–చెవిటివారు–జోగులు–నానక్ అను యాయులు –కాగడాలు ధరించే భాట్‌లు అందరూ ప్రేమతో శ్రీసాయి సమర్థుని దర్శనంకోసం పరుగులుమీద వస్తారు. డుంగ్‌డుగ్‌లు[1]–సరోద్‌లు[2]–కుంటివారు– కోల్హాటిణీలు[3]– వస్తారు. దర్శనం చేసుకుంటారు.

## ఒక స్త్రీ ఉపవాసం కథ

బాబా ఎప్పుడూ ఉపవాసం ఉండలేదు. అలాగే ఇతరుల నెవ్వరినీ ఉపవాసం ఉండనిచ్చేవాడు కాదు. ఉపవాస వ్రతంలో ఉండే వారి మనసు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండదు. అలాంటప్పుడు ఉపవాసంతో పరమార్థాన్ని ఎలా పొందగలం? ఖాళీ కడుపుతో భగవంతుని సాక్షాత్కారం లభించదు. మొదట స్థూలదేహ ఆకలిని తీర్చి, జీవాత్మను తృప్తి పరచాలి, అని సాయి చెప్పేవాడు. ఒకసారి, ఒక స్త్రీ శిరిడీకి వచ్చింది. ఆమె ఊరికే రాలేదు. బాబా పాదాల ముందు కూర్చుని, మూడు రోజులుఉపవాస వ్రతం చేయాలనుఉంది. కాని ఆమె ప్రయత్నం విఫలమైంది. మనిషి పరమార్థ విచారణ చేయటానికి సిద్ధపడినప్పుడు, అతనికి యుక్తమైన ఆహారం అత్యవసరం – అని బాబా చెప్పే వాడు. బాబా క్లేశకర–కఠిన తప స్సాధనలను ఎప్పుడూ ఒప్పుకునే వాడు కాదు. అవి మనిషికి దుఃఖాన్నే కలిగిస్తాయి. బాబా ఆమెకు చక్కని బోధచేశాడు.

## సాయి బోధ

"అమ్మా, ఎందుకీ ఉపవాస వ్రతం పడతావ్? ఉపవాసం–కఠిన తపస్సు– పథ్యాహారం–నిర్జలవ్రతం–ఇవన్నీ ఎందుకమ్మా? మనకు ఉపవాసం ఉండే కర్మమేమిటీ? మనం కఠిన తపస్సులు చేయవలసిన అవసరమేమిటీ?" అని బాబా స్వయంగా ఆమెకు హితం చెప్పాడు. "ఆ 'దాదా భాట్' ఇంటికి వెళ్లు. పూరణ పోలీలు (బొబ్బట్లు) చేయి. అతని పిల్లలకు వాటిని ఆనందంగా పెట్టు. నీవు కూడా

1. వస్తువులను కదిలిస్తూ ఢమరుకంలా శబ్దం చేసేవారు. బుడబుక్కులవారు
2. ఏడు తీగల వాద్యాన్ని వాయించేవారు. హీనకులాల వారికి భవిష్యత్తు చెప్పేవారు ఎరుకులవారు.
3. తాడుపై ఆట చూపేవారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వాటిని కడుపునిండా తిను" అని ఆదేశించాడు బాబా. ఆమె హోళీ పండగ రోజున రావటం సంతోషకరమైన విషయం. అప్పుడు దాదా భార్య ఇంటి బయట ఉండవలసి వచ్చింది. అలాంటి 'ముట్టు' స్థితిలో గృహిణులు స్వయంగా వంటచేయరు. కాబట్టి ఈ స్త్రీకి వంటచేయక తప్పలేదు. ఆమెలో ఉన్న తీవ్ర ఉపవాసవ్రత వాంఛ అదృశ్యమైంది. ఆమె బాబా ఆదేశాన్ని ప్రేమాను రక్తులతో పాటించింది. బాబా పాదాలకు వందనం చేసింది. దాదా ఇంటికివెళ్లింది. పూరణ్‌పోలీలు తయారు చేసింది. అందరికీ తృప్తిగా పెట్టింది. తానుకూడా సంతృప్తిగా తిన్నది.

## సాయి స్వకథ

మరొక కథ విందాం. సాయిసమర్థుడు తన భక్తులకు చెప్పిన కథ ఇది. "నా బ్రతుకు తెరువుకోసం నాకుద్యోగం అవసరమైంది. అప్పుడు నేను యువకుడిని. ఉద్యోగాన్వేషణకు బయలు దేరాను. బీడ్‌గాంవ్ చేరాను అక్కడ ఉండిపోయాను. అక్కడ నాకు జరీ పని (ఎంబ్రాయిడరి) దొరికింది. నేను కూడా అవిరామంగా పనిచేశాను. నా పరిశ్రమకు తగిన ఫలం దక్కింది. నాకన్నా ముందాపనిలో చేరినవారు, నిజంగా నాకన్నా మంచి నిపుణులు, తెలివిగలవారు, మేము నలుగురం. కలిసి పనిచేసేవారం. మా పనిని బట్టి మాకు జీతాలుండేవి. ఒకరు 50 రూపాయల పనిచేసేవాడు. రెండవవాడు 100 రూపాయల పని చేసేవాడు. మూడవ అతనికి 150 రూపాయలు వచ్చేవి. నాకు ఈ ముగ్గురి మొత్తం జీతం కన్నా రెట్టింపు దొరికేది (అంటే 600 రూపాయ లన్నమాట).

మా యజమాని నా పనిని చూసి ఎంతో సంతోషించాడు.నేనంటే ఎంతో ప్రేమ చూపేవాడు. అతను నాకు విలువైన మంచి దుస్తులిచ్చాడు.కాని నేను వాటిని ధరించలేదు.మూటకట్టి పెట్టుకున్నాను.

## సాయి బోధ

**అందరూ నా వద్దకు వస్తారు. "ఇవ్వు-ఇవ్వు" అనడుగుతారు. నేను చెప్పే బోధను ఎవరూ వినిపించుకోరు. ఎవరికీ జ్ఞానం అక్కర్లేదు. మా సర్కార్ కోశాగారం (జ్ఞానంతో) నిండి పొర్లుతోంది. ఎవరూ రారు, తీసుకవెళ్లరు. 'త్రవ్వుకో' అని నేను చెబితే, ఎవరూ దానికి పూనుకోరు. నిజంగా తల్లికి పుట్టిన కొడుకు ధన్యుడు. అలాంటి ధన్యాత్ముడు తప్పక తన కోశాగారాన్ని, ఈ సంపత్తుతో నింపుకుంటాడు'** అని నేను చెప్పేవాడిని.

ఈ మనిషి చివరి గతి ఏమిటీ? మట్టి మట్టితో కలుస్తుంది. గాలి గాలిలో కలుస్తుంది. ఇలాంటి అవకాశం (మానవజన్మ) మరల రానేరాదు. కాని ఈ జీవి మాయా మోహితుడై ఉంటాడు. మాయాజాలంలో చిక్కుకుని దుఃఖిస్తాడు. మాయకు అసలు దయలేదు. అది నన్ను హీనునిగా - దీనునిగా మార్చింది.'ఎవరు ఎలాంటి



కర్మలు చేస్తారో, వారలాంటి సుఖాన్ని పొందుతారు. హేమాడ్ సాయికి శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరితంలో, "గురు మహిమా వర్ణనం"
అనే ముప్పది రెండవ అధ్యాయం (32) (సంక్షిప్తం) సంపూర్ణం॥
॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు॥
॥హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౩౩

## ఊది మహిమ

MOHANPUBLICATIONS.COM

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### సాయి వర్తనం-ఊది వితరణ-ధుని పరమార్థం-సాయిబోధ

బాబా దక్షిణలు అడిగి తీసుకునేవాడు. ఆ పైకంతో దానధర్మాలు చేసేవాడు. బీదసాదలను దీనులను, ఆదుకునేవాడు. డబ్బు మిగిలితే వంట చెరుకు (కట్టెలు) కొని కుప్పలు కుప్పలుగా పెట్టుకునేవాడు. ధునిలో ఎండిన కట్టెలతో హోమం చేసేవాడు. తానే స్వయంగా సమిధలను ఆహుతి ఇచ్చేవాడు. కర్రలు పూర్తిగా కాలి బూడిద అయ్యేవి. ఆ బూడిద చాలా ఉండేది. దానిని విభూతిగా ఊదిగా భక్తులందరికి పంచేవాడు. బాబాను దర్శించి వెళ్లిపోయేటప్పుడు, బాబా వద్ద సెలవు తీసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఊదిని తీసుకోవటం ఆచారంగా మారిపోయింది. ఈ విషయం భక్తులందరికీ తెలుసు.

అయితే, శిరిడీలో భక్తులు నివసిస్తున్నప్పుడు మాత్రం బాబా ఎవరికీ ఊదిని ఇచ్చేవాడు కాదు. అందరూ వట్టి చేతులతోనే తిరిగివెళ్లేవారు. విభూతి ఇస్తున్నప్పుడు, బాబా దృశ్యమానమయ్యే ఈ విశ్వమంతా భస్మంలా అశాశ్వతం అని గ్రహించండి అని సూచించేవాడు. ఆ కట్టెల మాదిరే ఈ శరీరం కూడా. ఈ దేహం పంచభూత నిర్మితం అయివున్నంత వరకూ ఇది ఉంటుంది. ఆయువు తీరగానే ఇది శవమై



పోతుంది. కాలి బూడిద అవుతుంది. నేనూ, మీరూ అందరం కూడా ఈ స్థితికే చేరుకుంటాం. మీరంతా దీనిని జ్ఞాపకం పెట్టుకోవాలి. కాబట్టే నేను 'విభూతి' ఇస్తాను. ఈ విశ్వమంతా మాయావిజృంభితం. **బ్రహ్మ సత్యం జగత్తు మిథ్య.** ఈ అర్థాన్నే విభూతి బోధిస్తూ ఉంటుంది. అహర్నిశలు దీనిని స్మరిస్తూ ఉండాలి.

ఈ లోకంలో ఎవరికి ఎవరూ ఏమీ కారు. భార్యా-సుతులు - మామలు - అల్లుండ్లు ఎవరూ ఎవరికీ ఏమీ కారు. నగ్నంగా వచ్చావు. నగ్నంగానే వెళతావు. ఈ సత్యాన్నే ఊది తెలియచేస్తుంది. ఈ ఊది వివేక పూర్ణ వైరాగ్యాన్ని కలిగి ఉండమని సూచిస్తుంది. వీలయినంత ఎక్కువగా దక్షిణ ఇవ్వటం వల్ల మనిషిలో వైరాగ్య లక్షణం వృద్ధి చెందుతుంది. తర్వాత, తర్వాత క్రమంగా అతనికి వైరాగ్యం పట్టుబడుతుంది. ఒకరికి వైరాగ్యం ఏర్పడినా, అది వివేకయుక్తం కాకపోతే, ఆ వైరాగ్యం వ్యర్థం అవుతుంది. కాబట్టి విభూతిని ఆదరించాలి. వివేక - వైరాగ్యాలను కలపటానికే విభూతి దక్షిణలకు సంబంధం ఏర్పరచటం జరిగింది. ఒకేసారి ఈ రెండూ మనకు లభ్యం కాకపోతే, ఈ భవనదిని దాటటం చాలా కష్టం.

తన బొటనవ్రేలితో నుదుటిన విభూతిని తిలకంగా పెట్టేవాడు. విభూతితో తలపై తన హస్తాన్నుంచే వాడు. భక్తుల శ్రేయస్సును ఆశించేవాడు.

ఈ ప్రపంచం ఊది లాంటిది. ఊది నిజమైన మహిమ - విశిష్ఠత ఇదే. కమల దళగత జలం మాదిరి ఈ దేహం నశ్వరం, శవమై పోతుంది. కాబట్టి దేహమందు అభిమానాన్ని త్యాగం చేయాలి. ఊది ఇవ్వటంలో బాబా ఉద్దేశం ఇదే! బూడిద కేవలం మట్టి మాత్రమే. నామరూప జగత్తంతా చివరికి ఈ స్థితికే చేరుకుంటుంది.

బాబా ప్రసన్న చిత్తంతో ఉన్నప్పుడు, పాటలు పాడేవాడు. బాబా పాడే ఒక పాటలోని ఒక చరణాన్ని శ్రోతలు ఆదర పూర్వకంగా వినాలి. "రమతే రామ్ ఆయోజీ ఆయోజీ! ఉదియాంకి గోనియాం లాయోజీ = రమించే రాముడు వచ్చాడు, వచ్చాడు । సంచుల కొలది విభూతి తెచ్చాడు తెచ్చాడు" - ఈ రెండు చరణాలు బాబా పాటలోనివి. బాబా సంతోషంగా - ప్రసన్నంగా ఉన్నప్పుడెల్లా ఈ ధ్రుపద (పల్లవి)ను సుశ్రావ్యంగా గానం చేసేవాడు.

### నారాయణరావు కథ

నాసిక్‌లో ఒక బ్రాహ్మణ వంటవాడు ఉండేవాడు. అతన్ని నారాయణ మోతీరాం అనేవారు. అతని ఇంటి పేరు 'జానీ'. రామచంద్ర వామన్ మోడక్ అనే మరో భక్తుడు ఉండేవాడు. ఈ నారాయణరావు రామచంద్ర వద్ద పనిచేసేవాడు. అతను కూడా బాబాకు మంచి భక్తుడు. బాబా సశరీరంగా ఉన్న కాలంలో, నారాయణరావు ఒకసారి తల్లిని తీసుకుని బాబా దర్శనానికి శిరిడీ వచ్చాడు. అప్పుడు బాబా ఆ తల్లితో, 'అమ్మా ఇక నీ కొడుకు ఇతరులను సేవించడు. ఇక నాతోనే

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అతనికి సంబంధం ఉంటుంది' అనిచెప్పాడు. ఇక నుండి స్వతంత్ర వ్యాపారం చేసుకుంటాడు" అని బాబా అన్నాడు. తర్వాత కొంతకాలానికే భగవంతుడు అతణ్ణి అనుగ్రహించాడు.

అతను ఒక భోజన-వసతి గృహాన్ని స్థాపించుకున్నాడు. ఆ 'ఆనందాశ్రమం' బాగా వృద్ధి పొందింది. అతని వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసించింది. అతనికెంతో సంతృప్తి కలిగింది.

### తేలు కాటు-ఊది కథ

ఒకరోజు నారాయణరావు స్నేహితున్ని ఒక తేలు కుట్టింది. అతనికి భరించలేని బాధ కలిగింది. ఎంతో వేదన చెందసాగాడు. నారాయణరావు బాబా ఫోటోను చూస్తూ, ప్రార్థించసాగాడు. ఆ ఫోటో క్రింద బూడిద కనిపించింది. అది అంతకు ముందు వెలిగించిన అగరుబత్తులు బూడిద. నారాయణరావు ఆ బూడిదనే బాబా ఊదిగా భావించి, చిటికెడు ఊది తీసుకుని, బాబా నామాన్ని స్మరిస్తూ,దాన్ని తన స్నేహితుని తేలు కాటు పైన రాశాడు.తేలుకాటు బాధ ఉపశమిం చింది. వీధిలోని ధూళిని కూడా ఊది అన్న భావనతో ఉపయోగిస్తే, ఫలితం ఒకేలా ఉంటుంది సుమా!

### ప్లేగు-ఊదీ కథ

ఒకసారి ఒక భక్తుని కూతురు ప్లేగు వ్యాధితో బాధపడుతోంది. అతనప్పుడు వేరే ఊర్లో ఉన్నాడు. ఈ విషయం తెలిగానే అతను చాలా ఆందోళన చెందాడు. అతని కూతురు మరో గ్రామంలో ఉంది. అతనివద్ద అప్పుడు ఊది లేదు. అందుకని అతను నానాకు కబురు పంపాడు. ఊదిని ప్రసాదంగా పంపమన్నాడు. నానా, భార్యతో సహా కళ్యాణ్‌కు వెళుతున్నాడు. దారిలోనే కబురు తెచ్చిన మనిషిని నానాను కలుసుకున్నాడు. అతనివద్ద కూడా అప్పుడు ఊది లేదు. అతను నేలమీది మట్టిని తీసుకున్నాడు. అలా దారిలో నిలబడి, బాబాను ధ్యానిస్తూ, వెనక్కి తిరిగి నానా ఆ మట్టిలో చిటికెడు ధూళిని తన భార్య నుదుటిన పెట్టాడు. అక్కడ ఆ భక్తుడు తన కూతురున్న గ్రామానికి వెళ్లాడు. వెళ్లి కూతురి పరిస్థితి చూసి కాస్త ఉపశమనం పొందాడు. మూడు రోజులు ఆ కూతురు తీవ్రజ్వరంతో బాధపడింది. కాని ఒకరోజు క్రితమే ఆమె జ్వరం తగ్గింది. కాస్త స్వస్థురాలయింది. విషయాలన్నీ తెలిసిన తర్వాత, ఒక రహస్యం బయటపడింది. నానా తన భార్యనుదుటిన మట్టిబొట్టును బాబాను ధ్యానిస్తూ పెట్టిన రోజునుండే, ఆ అమ్మాయి జ్వరం తగ్గుముఖం పట్టిందని తెలిసింది.

### ప్రసవవేదన-ఊదీ కథ

నానా కూతురు ప్రసవవేదనలు పడుతున్నది. ఆ నొప్పులు ఆమెకు చాలా బాధాకరంగా ఉన్నాయి. జామ్నేర్‌లో ఉన్నవారు సాయి సమర్థుని అఖండంగా స్మరిస్తున్నారు. అదే సమయంలో గోసావి రాంగిర్‌బువా తన గ్రామానికి వెళ్లాలను కున్నాడు. అతను బాబాదర్శనం చేసుకుందామని వచ్చాడు. బాబా ప్రేమతో 'బాపుగిర్' అని అతన్నిపిలిచేవాడు. "ముందుగా నువ్వు జామ్నేర్ వెళ్లు. ఆ తర్వాత నీ ఊరికి ప్రయాణం చేయి" అని చెప్పాడు బాబా. తర్వాత బాబా మాధవరావు దేశ్‌పాండేను పిలిచి, "శ్యామా ఒక కాగితం పైన 'అడ్కర్' ఆరతి రాసి, దాన్ని గోసావీ ద్వారా నానాకు పంపించు" అని చెప్పాడు. బాబా గోసావికి ఊది ఇచ్చాడు. మరికొంత ఊదిని 'ఒక చిన్నపొట్లంగా కట్టి, "ఈ ఊది పొట్లాన్ని - ఈ ఆరతి కాగితాన్ని తీసుకెళ్లి, నానాకు ఇవ్వు అని చెప్పాడు బాబా.

"బాబా, నా వద్ద రెండు రూపాయలే ఉన్నాయి. మరి నేను జామ్నేరు ఎలా వెళ్లగలనూ? సరిపోవు కదా!" అన్నాడు గోసావీ. "నువ్వయితే వెళ్లు. అన్నీ ఏర్పాటై పోతాయి" అని చెప్పాడు. బాబా యందు పూర్ణ విశ్వాసముంచీ, గోసావీ బయలు దేరాడు. అప్పట్లో జామ్నేర్‌కు రైలు మార్గంలేదు. అక్కడికి వెళ్లటం ఎంతో ప్రయాసతో కూడిన ప్రయాణం. గోసావీ ఒక రూపాయి 14 అణాలు పెట్టి రైలు టికెట్ కొన్నాడు. అతనివద్ద ఇంకా రెండు అణాలు మాత్రమే మిగిలాయి. జల్‌గాంవ్ స్టేషన్‌లో అతను టికెట్ ఇచ్చి స్టేషన్ గేటు దాటి వచ్చాడు. దూరంలో అతనికి ఒక నౌకరు కనిపించాడు. అతను ప్రయాణీకులను, "బాపుగిర్ ఎవరు, శిరిడీ నుండి వచ్చిన బాపుగిర్ ఎవరు?" అని అడుగుతున్నాడు.

గోసావీ అతన్ని చేరి, "నేనే బాపుగిర్‌ను. నీకేం కావాలో చెప్పు" అనడిగాడు. "చాందోర్కర్ నన్ను నీ కోసం పంపించారు. త్వరగా రా. టాంగాలోకి ఎక్కి కూర్చో. నానా నీకోసం ఎదురు చూస్తున్నాడు" అని చెప్పాడా నౌకరు. బువా అది విని చాలాసంతోషించాడు. తనకెంతో కష్టం తప్పింది కదా! ఆ నౌకరు చాలా తెలివైన వాడులా కనిపించాడు. గడ్డం మీసాలున్నాయి. తెల్లవారేటప్పటికి ఒక వాగు వద్ద ఆగింది. టాంగా మనిషి గుర్రాలను విప్పాడు. వాటికి నీరు త్రాగించడానికి, వాగువైపు వాటిని తీసుకువెళ్లాడు. 'త్వరగా వస్తాను. వచ్చినతర్వాత మనం కాస్త ఫలాహారం చేద్దాం" అని చెప్పాడు. "కొంత నీరు తెస్తాను. మనం మామిడిపండ్లను, పేడాలను, గుల్‌పాప్డిని తిందాం. తర్వాత గుర్రాలను కట్టి, మరల బయలు దేరుదాం" అన్నాడతను.

అతని గడ్డం-దుస్తులను బట్టి చూస్తే, అతను ఒక ముస్లీంలా కనిపించాడు. అతని మాటలు విని రాంగిర్ అనుమానించాడు. ముస్లీం భోజనం తానెలా స్వీకరించాలి? అనుకున్నాడు. అందుకని "నీ కులం ఏమిటీ" అనడిగాడు. "నన్ను అనుమానిస్తున్నావా? నేను హిందువును. గార్వ్వాల్ వంశం మాది. నేను క్షత్రియుడను. రాజపుత్‌ను" అన్నాడతను. "నానాయే ఈ ఫలహారాన్ని పంపించాడు నీ కోసమని. కాబట్టి, ఎలాంటి అనుమానాలు పెట్టుకోకు. నిశ్చింతగా వీటిని తిను" అని చెప్పాడు. రాంగిర్ అనుమానాలు తీరిపోయాయి. వారిద్దరూ కలిసి తినేశారు. మరల ప్రయాణ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మయ్యారు. సూర్యుడు ఉదయిస్తుండగా వారు ఊరు చేరారు.నానా ఆఫీసు కనిపించింది. టాంగా కాసేపు ఆగింది. బువా ఏకాంత ప్రదేశానికి వెళ్లాడు. వెళ్లి తిరిగి వచ్చేసరికి, తెల్లబోయాడు. అక్కడ టాంగా లేదు. గుర్రాలు లేవు. టాంగా మనిషి కూడా లేడు. అక్కడెవరూ కనిపించలేదు. ఆ ప్రాంతంలో అసలు మనుషుల జాడే లేదు! రాంగీర్ విస్తుబోయాడు.

అతను వెంటనే ఆఫీసులోనికి వెళ్లాడు. నానా ఆఫీసుకు రాలేదని, ఇంట్లోనే ఉన్నాడని తెలిసింది. అతను ఇంటికి బయలుదేరాడు. ఇంట్లోకి వెళ్లి వరండాలో కూర్చున్నాడు. నానా అతన్ని లోపలికి పిలిచాడు. వారిద్దరూ పరిచయం చేసుకున్నారు. బువా ఊదిని ఆరతి కాగితాన్ని నానాకు ఇచ్చాడు. విషయమంతా చెప్పాడు. నానా కూతురు దుర్భరవేదనను అనుభవిస్తున్నది.

నానా తన భార్యను పిలిచాడు. ఊదినిచ్చి, కూతురుకు రాయమన్నాడు. నీటిలో కలిపి త్రాగించమన్నాడు. అతను ఆరతిని పాడసాగాడు. క్షణాల్లో, ఆ అమ్మాయికి సుఖప్రసవమైంది.రాంగీర్ నానాను, "ఆ టాంగా మనిషి ఎటు వెళ్లాడు? ఇక్కడ కూడా అతను కనిపించటం లేదే! నువ్వు పంపిన టాంగా ఎక్కడుంది?" అనడిగాడు. అది విని నానా, "నేనే టాంగానేమీ పంపలేదే? నువ్వు ఏ టాంగా గురించి మాట్లాడుతున్నావో, నా కర్థం కావటం లేదు. అసలు నువ్వు వస్తున్నట్లు ఎవరికి తెలుసనీ? నేను టాంగా నెందుకు పంపాలీ?" అన్నాడు. అప్పుడు బువా టాంగా కథంతా చెప్పాడు. అది విని నానా ఆశ్చర్యపోయాడు. బాబా తన భక్తులను, తన కన్న బిడ్డల్లా ప్రేమించటం చూసి విస్మితుడయ్యాడు.

## పదిరూపాయల కథ

అప్పాసాహెబ్ కులకర్ణి సాయిభక్తుడు.సాయిని ప్రత్యక్షంగా దర్శించు కోవాలని అప్పా హృదయం పరితపించేది.

అప్పా ఠాణేలో ఉండేవాడు. అతనికి భివండీలో ఒక పని ఏర్పడింది. ఆ పని చూసుకుని తాను ఎనిమిది రోజుల తర్వాత తిరిగివస్తానని అతను ఇంట్లో వారికి చెప్పి వెళ్లాడు. రెండు రోజుల తర్వాత ఒక ఫకీరు ఠాణేలోని అతని ఇంటికి వచ్చాడు. అతన్ని చూసిన వారంతా అతను సాయియే అనుకున్నారు. అతను అచ్చం ఫోటోలో మాదిరే ఉన్నాడు. వారిలో ఎవరు కూడా అంతకు ముందు బాబాను వ్యక్తిగతంగా చూడలేదు."నువ్వు శిరిడీ సాయిబాబావా?" అని వారడిగారు."అబ్బే నేను సాయిని కాను. నేను సాయి సేవకుడను. అని ఆ ఫకీరు చెప్పాడు.

ఆ ఫకీరుకు ఆ ఇంటి ఇల్లాలు ఒక రూపాయి దక్షిణ సమర్పించింది. ఆ ఫకీరు ఆమెకు ఊదినిచ్చాడు. తర్వాత అతను తన దారిన తాను వెళ్లిపోయాడు. భివండీకి ప్రయాణమైన అప్పా సాహెబ్, టాంగా గుర్రం మధ్యదారిలో జబ్బు పడ్డది. అందుకే అతను ఇంటికి తిరిగి వచ్చేశాడు. వచ్చిన తర్వాత జరిగినదంతా విన్నాడు.

"అయ్యో, నేను దర్శించుకోలేక పోయానే!" అని వ్యథ చెందాడు. "అయ్యో, దక్షిణ ఒక్క రూపాయే ఇచ్చారా" అని అప్పా బాధపడ్డాడు. "నేనే ఉన్నట్లయితే, అతనికి కనీసం పది రూపాయలు ఇచ్చిగాని పంపే వాడిని కాను" అని అనుకున్నాడు.

అతను ఆఫకీరును అన్వేషిస్తూ బయలుదేరాడు. భోజనము కూడా చేయలేదు. మశీదులో–తకియాలో యాత్రికులుండే సత్రాల్లో అన్నిచోట్ల వెదికాడు. అతనికి ఆ ఫకీరు ఎక్కడా కనిపించలేదు.ఇంటికి వెళ్లి భోజనం చేశాడు. ఖాళీ కడుపుతో అన్వేషణకు పూనుకోవద్దన్న విషయం అతనికి తెలియదు.భోజనం తర్వాత, తన మిత్రుడు చిత్రేతో మామూలుగా నడుస్తూ వెళుతున్నప్పుడు అతనికి ఎదురుగా ఒక వ్యక్తి రావటం కనిపించింది. అతను వేగంగా వచ్చి, అప్పా ముందు నిలిచాడు. అప్పా అతన్ని పరిశీలనగా చూశాడు. బహుశ ఇతనే ఉదయం వచ్చిన ఫకీరై ఉంటాడనుకున్నాడు.

ఆ ఫకీరు అతని ముందు తన చేయి చాచాడు. అప్పా ఆ చేతిలో ఒక రూపాయి పెట్టాడు. అతనంతటితో తృప్తి చెందలేదు. ఇంకా అడిగాడు. అప్పా మరొకటి, మరొకటిగా అలా మూడు రూపాయలు ఇచ్చాడు. కాని ఆ ఫకీరు ఇంకా కావాలన్నాడు. అప్పా చిత్రే వద్ద మూడు రూపాయలు అప్పు తీసుకుని, వాటిని కూడా ఫకీరుకు ఇచ్చాడు. అయినా ఆ ఫకీరు చేయి వెనక్కి తీయలేదు. "ఇప్పుడు నా వద్ద ఇంత కన్నా ఎక్కువ లేవు. ఇంటికి వస్తే మరికొన్నిస్తాను" అని చెప్పాడు అప్పా. ఫకీరు సరేనని, అప్పాతో పాటు ఇంటికివచ్చాడు. ఇంటికి రాగానే అప్పా మరి మూడు రూపాయలు ఫకీరు చేతిలో పెట్టాడు. మొత్తం తొమ్మిది రూపాయలు ఇచ్చాడు. అయినా ఫకీరు తృప్తి చెందలేదు. ఇంకా దక్షిణ కావాలని అడిగాడు ఫకీరు. అప్పుడు అప్పా నిజం చెప్పాడు. "నావద్ద ఇక చిల్లర లేదు. పదిరూపాయల నోటుమాత్రం ఉంది" అన్నాడు. అది విని ఫకీరు, "సరే ఆ నోటు ఇలాఇవ్వు" అనడిగాడు. అప్పా అలాగే ఆ పదిరూపాయల నోటు కూడా ఫకీరుకు ఇచ్చేశాడు. ఫకీరు నోటు అందుకుని, వెంటనే తొమ్మిది రూపాయిల బిళ్లలు అప్పా చేతిలో పెట్టేశాడు. అలా ఇచ్చేసి, ఫకీరు నడుచుకుంటూ వేగంగా వెళ్లిపోయాడు.

## రూపాయి కథ

హరిభా ఊ కర్ణిక్. సాయికి అనన్య భక్తుడు. 1917లో, పరమ పవిత్రమైన గురుపూర్ణిమ నాడు అతను శిరిడీ యాత్రకు వెళ్లాడు. అతను బాబాను యథావిధిగా పూజించాడు. దక్షిణను, వస్త్రాలను సమర్పించాడు. తర్వాత బాబాఅనుమతి తీసుకుని మశీదు మెట్లుదిగాడు. అప్పుడతనికి ఒక ఆలోచన కలిగింది.బాబాకు మరొక రూపాయి దక్షిణ, ఇవ్వాలను కున్నాడు. కాని ఈ ఆలోచన మానివేయవలసి వచ్చిందతనికి,మాధవరావుపై నుండి ఒక్కసారి అనుమతి పొందిన తర్వాత, అక్కడి నుండి వెంటనే వెళ్లిపోవాలని సూచించాడు. కర్ణిక్ తన దారిని పట్టి పోయాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





అతను నాసిక్‌లో దిగాడు.కాలారాముని ఆలయానికివెళ్ళాడు. అయితే అనుకో కుండా అక్కడ అతనికి నర్సింగ్ మహారాజ్ దర్శనం కలిగింది. భక్తుల మధ్య మహారాజ్ కూర్చుని ఉన్నాడు. అయితే కర్ణిక్‌ను చూడగానే హఠాత్తుగా లేచి, అతని చేయిపట్టిలాగాడు. "నా రూపాయి నా కివ్వు" అని అడిగాడు. కర్ణిక్ ఆశ్చర్యపోయాడు. ఆనందంగా ఆ రూపాయిని నర్సింగ్ మహారాజ్‌కు ఇచ్చాడు. సాయియే ఈ రూపంలో తన కోరికను తెలుసుకుని రూపాయి అడిగి తీసుకుంటు న్నాడని అతను అనుకున్నాడు.

హేమాడ్ సాయికి శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "ఊది ప్రభావం" అన్న పేరుగల
మూప్పది మూడవ అధ్యాయం (33) (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM





# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 34

## ఊది మహిమకు సంబంధించిన కథలు

★ ఎముక వ్రణం తగ్గుట ★ నారి కురుపులు తగ్గుట ★ ప్లేగు జ్వరం తగ్గుట ★ మూర్ఛరోగం తగ్గుట ★ మూత్ర పిండంలోని రాయి పోవుట ★ గర్భిణి బాధ తగ్గుట

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాథాయ నమః ॥

### ఎముకలవ్రణం కథ

నాసిక్ జిల్లాలో, మాలేగాంవ్ ఆ ప్రాంతంలో ఒక మంచి డాక్టరున్నాడు. అతని మేనల్లుడికి జబ్బు చేసింది. డాక్టర్ సవ్యంగా వైద్యం చేసి కూడా ఆ జబ్బును తగ్గించలేకపోయాడు.ఆ జబ్బు ఎముకల వ్రణం. వారికి శిరిడీలోని ఔలియా (మహాత్ముని) గురించి తెలిసింది.వారు బాబాను దర్శించారు. తమ అబ్బాయి జబ్బు విషయం వివరంగా చెప్పారు.

అప్పుడు కరుణామూర్తి అయిన సాయి, వారితో, "చింతించకండి ఈ మశీదుకు వచ్చి, దీన్ని ఆశ్రయించిన వారికి కల్పాంతం వరకూ ఏ దుఃఖాలూ ఉండవు" అని ఓదార్చాడు. "ఇక నిశ్చింతగా ఉండండి. ఈ ఊది తీసుకుని, దాన్ని వ్రణం పైన పూయండి. నాలుగు నుండి ఎనిమిది రోజుల్లో మీ అబ్బాయికి గుణం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కనిపిస్తుంది. భగవంతునిలో విశ్వాసం ఉంచండి. ఇది మశీదు కాదు. ద్వారావతి[1]. దీని మెట్లు ఎక్కిన వారు శీఘ్రంగా, ఆరోగ్యాన్ని – సుఖాన్ని పొందుతారు." అని బాబా వారికి ధైర్యం చెప్పాడు. తర్వాత బాబా ఆదేశం ప్రకారం, ఆ రోగిని బాబా ముందు కూర్చోపెట్టారు. బాబా తన చేతితో, ఆ అబ్బాయి కాలి వ్రణాన్ని స్పర్శించాడు. ఆ అబ్బాయిని కరుణా దృష్టితో చూశాడు.

వారు శిరిడీలో నాలుగు రోజులున్నారు. వ్రణం తగ్గు ముఖం పట్టింది. వారికి సాయియందు భక్తిశ్రద్ధా విశ్వాసాలు పెరిగాయి. తర్వాత, బాబా అనుమతి – ఆశీస్సులు తీసుకుని వారు సంతృప్తితో ఆనందంతో తమ ఇంటికి వెళ్లిపోయారు. ఆ బాబుకు మరల పూర్ణ ఆరోగ్యం చేకూరింది.

మాతేగాంవ్‌లో ఉన్న ఆ అబ్బాయి మామ ఈ చమత్కారమంతా విన్నాడు. వెంటనే అతనికి శ్రీసాయిని దర్శించాలన్న సంకల్పం కలిగింది. ముంబాయికి తిరిగివస్తూ, దారిలో ఆగి బాబా దర్శనం చేసుకుందామని అతను నిశ్చయించుకున్నాడు. అతను ముంబాయి బయలుదేరాడు. కాని మాతేగాంవ్‌లో, మన్మాడ్‌లో కొందరతనిలో అనుమానాలు పుట్టించారు. అందుకని అతను శిరిడీ వెళ్లటం మానేశాడు.

అతనలా శ్రీ సాయి దర్శనాన్ని మానేసి, నేరుగా ముంబాయికి వెళ్లిపోయాడు. తన సెలవులను అలీబాగ్‌లోనే గడప దలిచాడు. ఆ తర్వాత అతనికి మూడు రాత్రులు విచిత్రంగా గడిచాయి. ప్రతీరాత్రి నిద్రపోయిన తర్వాత అతనికి ఒక స్వరం వినిపించసాగింది. "నాయందు నీకింకా విశ్వాసం కుదరలేదా?" అని అడగసాగిందా స్వరం. అదేదో దివ్యవాణిలా అతనికి వినిపించసాగింది. ఆ డాక్టరు విభ్రాంతు దయ్యాడు.శిరిడీ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అయితే అప్పుడు ఆ డాక్టరు ఒక రోగికి చికిత్స చేస్తున్నాడు. "ఈ రోగికి ఈ రోజు జ్వరం తగ్గిపోతే, మర్నాడు తప్పక శిరిడీకి వెళతాను" అని ఆ డాక్టరు అనుకున్నాడు. తర్వాత, కొన్ని గంటల్లోనే ఆ రోగిజ్వరం తగ్గిపోయింది.కాబట్టి అతను వెంటనే శిరిడీ బయలు దేరాడు.బాబాను దర్శించాడు.ఆ తర్వాత పదిహేను రోజులు తిరగ కుండానే అతనికి ఉద్యోగోన్నతి (ప్రమోషన్) వచ్చింది.

## నారి కురుపు కథ

డాక్టర్ పిల్లేకు ఒకసారి ఏడు నారి కురుపులు లేచాయి. అతను చాలా బాధపడసాగాడు. అతనికి జీవితంపై ఆశ చచ్చింది.అతను బాబాకు కబురు చేశాడు. "నా జీవితమంతా నేను ధర్మంగా – న్యాయంగా – నిజాయితీగా జీవించాను. నాకిలాంటి దుఃఖం ఎందుకు రావాలీ? నేనింతవరకూ ఎలాంటి పాపకర్మలు చేయలేదు కదా! మరి ఏ పాపానికి నాకీ శిక్ష? బాబా,నన్ను ఇప్పుడు చావనీ,

1. శ్రీకృష్ణుని ద్వారక



మరుజన్మలో నేనీ వేదనను అనుభవిస్తాను.నేను ఇంకా పది జన్మలైనా ఎత్తటానికి సిద్ధమే. నేను నా కర్మఫలాలను, ఆ జన్మల్లో తప్పక అనుభవిస్తాను. కాని ఈ జన్మనిక అంతం చేయి అని వేడుకొన్నాడు.

ఈ వేడికోలు అంతా విన్నాడు బాబా."వెళ్లు. వెళ్లి అతనికేం భయం లేదని చెప్పు" అని దీక్షిత్‌కు చెప్పాడు. "అయినా అతను పదిజన్మలెత్తవలసిన కర్మమేమిటీ? అతను ఈ బాధనంతా పది రోజుల్లో అనుభవించి వేస్తాడు. మేమిద్దరం ఆ బాధను పంచుకుంటాం" అని చెప్పాడు బాబా.అతన్ని లేపి ఇక్కడికి తీసుకురా. ప్రారబ్ధంలో ఉన్న దాన్ని సమత్వంతో భోగించాలి. ఇలా భయాందోళనలకు లోనవుతారా? ఎవరి చేతనైనా అతన్ని మోయించుకొని తీసుకురా" అని బాబా దీక్షిత్‌కు చెప్పాడు.

## ప్రారబ్ధం

అలాగే, పిల్లేను మశీదుకు తీసుకువచ్చారు. బాబా తన వీపు వెనకాల ఉన్న దిండునతనికి ఇచ్చాడు. దానికి ఆనుకుని ఉండమన్నాడు. "నీ కాళ్లు సుఖంగా చాపుకో. విశ్రాంతిగా పడుకో. ప్రారబ్ధాన్ని భోగించాల్సిందే. అంతకు మించిన ఉపాయం మరేదీ లేదు. ఇష్టానిష్టాలు, సుఖదుఃఖాలు, ప్రారబ్ధానుసారమే వస్తాయి. ప్రతీ మనిషి జీవితంలో ఈ ద్వంద్వాలు రావటం అత్యంత సహజం. ఈ సత్యాన్ని తెలుసుకుని హర్షానికీ లోను కాకు, శోకానికీ లోను కాకు. ఏది వచ్చినా స్వీకరించు. అనుభవించు"అని బాబా అతనికి బోధచేశాడు.

"ఇప్పుడొక కాకి వస్తుంది. అది ఈ పురుగులను పెరికి వేస్తుంది. నువ్వు స్వస్థుడవౌవుతావు" అన్నాడు బాబా. అంతలో అబ్దుల్ అక్కడికి వచ్చాడు. దీపాల్లో నూనె పోద్దామని వచ్చాడు. మామూలుగానే మశీదు చిన్నది. పైగా అప్పుడు ఆ మశీదులో చాలామంది భక్తులున్నారు. అంత పెద్ద గుంపు మధ్యలో అబ్దుల్‌కు కాలు తీసి కాలు పెట్టేంత స్థలం కూడా లేకుండా పోయింది. అబ్దుల్ తన పనిలోనే పూర్తిగా మునిగిపోయి ఉన్నాడు. దీపాలు శుభ్రం చేయటం–వెలిగించడం చేస్తున్నాడు. ఆ పని హడావిడిలో అతను పిల్లేను గమనించనే లేదు.అబ్దుల్ పని తొందరలో చాచుకుని ఉన్న పిల్లే కాలును బలంగా తొక్కేశాడు.అంతే, పిల్లే 'దేవుడోయ్' అంటూ చావుకేక పెట్టాడు.అతని కాలినారిపుండు భళ్లున పగిలి పోయింది. దానిలో నుండి పురుగులు బిలబిల బయటికి వచ్చాయి. పిల్లే ఒకటే కేకలు వేయసాగాడు.

అప్పుడు బాబా, 'బాఉను చూడండి. కాస్త బాగా కనిపిస్తున్నాడు కదా! అన్నాడు అది విని పిల్లే, "బాబా, ఆ కాకి నన్ను పొడుస్తుందా?" అనడిగాడు. బాబా. "ఆ కాకి ఎప్పుడో వచ్చేసింది. పొడిచేసింది. నీ కాలును ఇందాక బలంగా తొక్కాడే, వాడే ఆ కాకి" అన్నాడు బాబా. పది రోజులు గడిచాయి. ఆ పదిరోజులు కూడా, ఊదినే ఆ పుండ్లకు పూశారు. ఆ ఊదినే మందుగా నోట్లో వేసుకున్నాడు. ఆ నారిపుండు పూర్తిగా తగ్గిపోయింది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## ప్లేగు కథ

బాపాజీ మాధవరావు తమ్ముడు. బాపాజీ భార్యకు జ్వరం వచ్చింది. ఆమెకు తొడల్లో కురుపులు లేచి వాచాయి. బాపాజీ చాలా ఆందోళన చెందాడు.ఆ రాత్రికే రాత్రే అతను శిరిడీకి పరిగెత్తాడు.అన్నకు విషయమంతా చెప్పాడు.మాధవరావు బాబా వద్దకు వెళ్లాడు. "జయ జయ సాయినాథ! అనాథులం – నిస్సహాయులం అయిన మాపై దయచూపు. ఈ అమ్మాయి బాధను దూరం చేయి" అని వేడుకున్నాడు.ఆ రాత్రికి రాత్రే తానా గ్రామానికి వెళ్లటానికి సిద్ధమయ్యాడు. అది చూసి బాబా, "ఇంత రాత్రిలో వెళ్లకు. ఆమెకు ఊది పంపించు. తెల్లవారు జామున వెళ్లు. తిరిగిరా" అని బాబా ధైర్యం చెప్పాడు.

అందుకని, మాధవరావు ఊదిని పంపించాడు. శాంతంగా ఉండిపోయాడు. బాపాజీ నిరాశతో ఊదిని తీసుకుని వెళ్లిపోయాడు. ఊదిని నీళ్లలో కలిపి ఆమెకు త్రాగించారు. ఆ ఊదిని బొబ్బలపై, ఆమె శరీరం పై పూశారు. ఆ తర్వాత ఆమెకు బాగా చెమట పట్టింది. హాయిగా నిద్రపోయింది. సూర్యోదయం అయ్యేసరికి ఆమెకు కాస్త స్వస్థత చేకూరింది. ఆమెకు జ్వరం తగ్గింది. ఆ విషపు బొబ్బలు కూడా తగ్గిపోయాయి! బాపాజీకి పరమాశ్చర్యం కలిగింది. విభ్రాంతుడయ్యాడు. ఇక శిరిడీలో మాట. మాధవరావు నిద్ర లేచి, తన కాలకృత్యాలు తీర్చుకున్నాడు. తర్వాత సావుళ్‌విహీర్ గ్రామానికి బయలు దేరాడు. దారిలో ముందుగా బాబా దర్శనం చేసుకుందామని, మశీదుకు వచ్చాడు. "శ్యామా, వెంటనే తిరిగి వచ్చేయి. ఆలస్యం చేయవలసిన అవసరమేమీ లేదు" అని బాబా అతనికి చెప్పాడు.

బాబా చెప్పిన మాటలు "వెంటనే తిరిగిరా" అన్న వాటి మర్మం అతనికి బోధపడలేదు.అతను సా ఉళ్‌విహిర్ చేరాడు. అంతవరకూ అతని మనసు స్థిమితంగా లేదు. అసహనంగా అశాంతిగానే ఉన్నాడు. అతను ఇంటి గుమ్మం గడప దాటుతుండగా, ఒక అద్భుతాన్ని చూశాడు. తన మరదలు పొయ్యిముందు కూర్చుని టీ చేస్తోంది! అతను తెల్లబోయాడు! తమ్ముడిని "బాపా, మరదలు మామూలు మనిషిగానే కనిపిస్తుందే? ఆరోగ్యంగానే ఉందే! అసలు విషయం ఏమిటీ? అని అడిగాడు. "రాత్రి నేను తిరిగిరాగానే, ఊదిని నీ మరదలికి త్రాగించాను. దాన్ని పూశాను. శరీరమంతా రాశాను. విచిత్రంగా ఆమెకు బాగా చెమట పట్టింది. సుఖంగా నిద్రపోయింది. ఈ రోజు ఉదయం సూర్యోదయానికి ముందే మేలుకున్నది.జ్వరం–బొబ్బలు ఏమయ్యాయో, మాయమైపోయాయి. ఇదంతా సాయి అనుగ్రహమే" అని బాపాజీ వివరంగా చెప్పాడు.

## కర్మగతి

అతనికప్పుడు బాబా మాటలు జ్ఞాపకం వచ్చాయి. "వెంటనే వచ్చేయి" అన్న పలుకుల మర్మం అప్పటికిగాని అతని కర్థం కాలేదు. తాను ఇక్కడికి చేరకముందే,



సమస్య సమసి పోయిందే. మాధవరావు ఒక కప్పు టీ సేవించి, వెంటనే తిరుగు ప్రయాణమయ్యాడు. శిరిడీకి వచ్చి, నేరుగా మశీదుకు వెళ్లాడు. బాబాకు తలవంచి నమస్కరించాడు. "దేవా, ఏమిటీ ఈ నీ లీల? ఇక్కడ నువ్వు హాయిగా కూర్చుని, మా మనసుల్లో తుఫాన్లను సుడిగుండాలను సృష్టిస్తావా? తుఫాన్ను చేసేది నువ్వే, మరల దాన్ని శాంత పరిచేది నువ్వే" అన్నాడు శ్యామా. "శ్యామా, **కర్మగతి చాలా గహనీయమైనది. అది అంత సులువుగా అర్థం కాదు. నేనుగా ఏమీ చేయను. నేనుగా ఎవరితోనూ ఏమీ చేయించను. ఇది నిశ్చయంగా తెలుసుకో. అయినా అందరూ అన్నింటికీ నన్నే బాధ్యున్ని చేస్తుంటారు. ప్రారబ్ధ రీత్యా సంభవించే కర్మకలాపాలను నేను కేవలం సాక్షీభూతుడనై చూస్తుంటాను. తమ అహంకారాన్ని వదలిన వారు, సదా పరమాత్మకు కృతజ్ఞులై ఉండేవారు, తమ భారమంతా పరమాత్మపై పెట్టేవారు పరమార్థాన్ని పొందుతారు" అని బాబా స్పష్టం చేశాడు.**

## మూర్ఛరోగం కథ

ఒక ఇరానీ పెద్ద మనిషికి ఏర్పడిన అనుభవం. అతని చిన్న కూతురుకు మూర్ఛరోగం ఉంది. గంట గంటకు ఆ అమ్మయి మూర్ఛపోయేది. ఈ మూర్ఛ రోగానికి ఏ చికిత్సా పనిచేయ లేదు.అతని మిత్రుడు ఊది గురించి చెప్పాడు. ఆ ఇరానీ వ్యక్తి దీక్షిత్ వద్ద ఊది తీసుకున్నాడు. తన కూతురుకు రోజూ నీటిలో వేసి త్రాగించసాగాడు. త్వరలోనే ఆ అమ్మాయి ఆరోగ్యవంతురాలయింది. మొదట్లో గంట – గంటకు ఆ అమ్మాయికి మూర్ఛ వచ్చేది. ఊది తీసుకోవటం మొదలు పెట్టిన తర్వాత, ఏడు గంటల కొకసారి రాసాగింది.తర్వాత తర్వాత అసలు మూర్ఛలు రావటమే ఆగిపోయాయి.

## కిడ్నీలో రాయి కథ

హర్దా దగ్గరల్లో ఒక వృద్ధుడుండేవాడు. అతనికి కిడ్నీలో (మూత్ర పిండంలో) రాళ్ళు ఏర్పడ్డాయి. దానితో అతనెంతో బాధపడేవాడు. దానికి శస్త్ర చికిత్స తప్ప మరో మార్గంలేదు.ఇలాంటి స్థితిలో, ఆ ఊరికి ఒకతను వచ్చాడు. అతను ఆ పట్టణ ఇనాందార్.ఇనాందార్ ఊది నిచ్చాడు. ఆ రోగి కుమారుడు ఈ ఊదిని నీటిలో కలిపి తండ్రికి ఇచ్చాడు. తండ్రి త్రాగేశాడు. త్రాగిన ఐదు నిమిషాల్లోపే కిడ్నీలోని రాయి కదలి, మూత్రం ద్వారా బయట పడిపోయింది. ఆ వృద్ధునికి క్షణంలో బాధ తగ్గింది. అతనికి ఉపశమం కలిగింది.

## ప్రసవవేదన కథ

ఒక వ్యక్తి భార్యకు ప్రసవానికి సంబంధించిన సమస్య ఉండేది. ఆమె ప్రసవం ఎప్పుడూ అతి కష్టంమీద జరిగేది. ఇక తాను చస్తాననే ఆమె భయపడిపోయేది.అతను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు



శ్రీరాం మారుతి అనే ఒకవ్యక్తిని కలిశాడు.అతని సలహా ప్రకారం వారు శిరిడీకి వచ్చి ఉండసాగారు.

నెలలు నిండాయి. ఆమెకు ప్రసవ సమయం దగ్గర పడింది. చివరికి ఆ ప్రసవం రోజు రానే వచ్చింది. గర్భం నుండి శిశువు బయట పడే మార్గంలో ఎప్పటిలాగే ఏదో అడ్డు పడింది. శిశువు బయట పడటం కష్టమై పోయింది. ఆమె బాధ చెప్పతరం కాదు. ఇరుగూ– పొరుగూ అమ్మలక్కలంతా హడావిడిగా అక్కడికి వచ్చి చేరారు. వారిలో ఒకామె గ్లాసులో నీరుపోసి దానిలో ఊది కలిపి ఆ గర్భిణీస్త్రీకి త్రాగించింది. ఐదు నిముషాలు గడిచాయో, లేవో, ఆ స్త్రీకి సుఖ ప్రసవమైంది. మృతశిశువు జన్మించింది.

హేమాడ్ బాబాకు నతమస్తకుడౌ తున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "ఊది మహిమ" అన్న పేరుగల
ముప్పది నాల్గవ (34) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM





# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 35

## సంశయాల నివారణ, ఊది మహిమ, నేవాస్కర్ భక్తి, రాధాకృష్ణ బాయి

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయి నాధాయ నమః ॥

### బాబాలో తండ్రి కంఠం-కథ

ఒక వ్యక్తి "నేను శిరిడీ వెళ్లి సాయిబాబాను ఒకసారి అలా చూసి వస్తాను. అంతే అతనికి నమస్కరించను. దక్షిణ కూడా ఇవ్వను" అని అన్నాడతను."సరేలే, ముందుపద" అన్నాడు అతని మిత్రుడు.

శిరిడీ చేరుకున్నారు. ఇద్దరూ మశీదుకు వెళ్లారు. ఒకరు సాయి దర్శనానికి, మరొకరు సాయిని చూడటానికి! దూరం నుండే బాబా వారిని చూశాడు. వారు మశీదు మెట్లు ఎక్కుతుండగా, "అరెరే, వచ్చేశారే మీరు!" అన్నాడు. తియ్యని గొంతుకతో "రండి, రండి" అని పిలిచాడు. బాబా మాటలు వినగానే ఆ తియ్యని మాటలు, ఆ స్వరం అన్నీ తన తండ్రి మాటల్లా అతనికి తోచాయి. ఆ వ్యక్తి ఆ కంఠస్వరాన్ని ఆ మాటల తీరుని విని ఆశ్చర్యచకితుడయ్యాడు. ఆ కంఠస్వరం అచ్చం తన తండ్రిదే! ఆ మాటల తీరు కూడా అచ్చం తన తండ్రి మాట్లాడే తీరే! అతనికి తన దివంగత తండ్రి జ్ఞాపకం వచ్చాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అతని మనసు ప్రేమతో ద్రవించి పోయింది. అతను సాయిబాబా పాదాలపై తలపెట్టి ప్రణామం చేశాడు. తర్వాత బాబా దక్షిణ అడిగాడు. కాని కాకాను మాత్రమే అడిగాడు. కాకా దక్షిణ ఇచ్చాడు. వారు తమ వసతికి వెళ్లిపోయారు. తర్వాత మధ్యాహ్నం మరల మశీదుకు వచ్చారు. బాబా మరల దక్షిణ అడిగాడు. అప్పుడు కూడా కాకానే అడిగాడు. ఆ మిత్రుడిని అడగనే లేదు. దానితో ఆ మిత్రుని మనసు కల్లోలం చెందింది. అప్పుడతను కాకాను, మృదువుగా ఈ బాబా నిన్నే దక్షిణ అడుగుతున్నాడేమిటీ? నన్నసలు ఏమీ అడగటం లేదు ఎందుకంటావ్?" అనడిగాడు. దానికి కాకా, "నాకెలా తెలుస్తుందీ, ఈ విషయాన్ని నువ్వే బాబాని అడుగు" అనిచెప్పాడు. అప్పుడు బాబా, "అతనేదో నీతో చెబుతున్నాడే, ఏమిటదీ?" అని కాకాను అడిగాడు. అప్పుడా మిత్రుడు "నేను కూడా నీకు దక్షిణ ఇవ్వనా?" అని బాబానడిగాడు. అది విని బాబా, "నాకు దక్షిణ ఇవ్వాలన్న ఉద్దేశమే నీకు లేదు కదా! అందుకే నిన్నడగ లేదు. నీ కంతగా ఇవ్వాలన్న కోరిక ఉంటే, తప్పక ఇవ్వు" అన్నాడా మిత్రునితో. ఆమిత్రుడు ఇది వరకు బాబాకు దక్షిణ ఇచ్చే భక్తులను తప్పు పట్టేవాడు. ఆ మిత్రుడే ఇప్పుడు ఆ బాబాకే తనంతట తానుగా దక్షిణ ఇవ్వాలనుకుంటున్నాడు. బాబా అడగకుండానే! అది చూసి కాకా విభ్రాంతుడయ్యాడు! బాబా, "నీ కిష్టమైతే ఇవ్వు" అనగానే, ఆమిత్రుడు హడావిడిగా పదిహేడు రూపాయలు తీసి, బాబా పాదాల చెంత అర్పించాడు. బాబా ఇన్ని రూపాయలు ఇవ్వు అని అతన్ని అడగనే లేదు. "అంత తొందరెందుకయ్యా! కొంపలు మునిగిపోతున్నాయా? కాసేపు ప్రశాంతంగా కూర్చో" అని చెప్పాడు బాబా. అతను కూర్చున్నాడు.

## బాబా బోధ

అప్పుడతనికి బాబా ఎంతో అమూల్యమైన బోధ చేశాడు. "నీకూ, నాకూ మధ్యన ఉన్న తైలవర్తకుని[1] గోడ తీసి వేసేయి. మన దారి తెరుచుకుంటుంది. మనమిద్దరం కలుసుకుంటాం" అని బాబా అతనికి ఉపదేశించాడు. ఆ తర్వాత వారికి వెళ్లటానికి అనుజ్ఞ ఇచ్చాడు. మాధవరావు మబ్బులు పట్టిన ఆకాశం చూసి, వాన వస్తుందేమోనని ఆందోళన చెందాడు. వారు తడిసి పోతారేమో ననుకున్నాడు. "వారిని నిశ్చింతగా వెళ్లనీ. దారిలో వాన పడుతుందన్న ఆందోళన వద్దు" అన్నాడు బాబా. వారు బాబాకు పాదాభి వందనం చేసి, బండి ఎక్కారు. ఆకాశంలో ఉరుములు ఉరుముతున్నాయి. మెరుపులు మెరుస్తున్నాయి. ఈ క్షణమో, మరుక్షణమో వాన పడేలా ఉంది. గోదావరి పొంగుతోంది. ఆకాశం ఉరుములతో గర్జిస్తోంది. వారు నావనెక్కి గోదావరి దాటాలి. కాకాకు మాత్రం బాబాలో పూర్ణ విశ్వాసం ఉంది. బాబా "ఫర్వాలేదు వెళ్లని" అని బరోసా ఇచ్చాడు కదా! కాని కాకా మిత్రుడు మాత్రం ఆందోళన చెందసాగాడు. తమ ప్రయాణం సురక్షితంగా సాగుతుందా, అని

1. పాపపుటాలోచనలున్న దుష్టుని బాబా తైల వర్తకుని పేరుతో సూచించేవాడు.



చింతించాడు. తాము అనవసరంగా బయలుదేరి వచ్చాం అనుకున్నాడు. దారిలో తప్పక ఇబ్బంది పడవలసి వస్తుందని, భయపడ్డారు.

ఏది ఎలా ఉన్నా, వారు సురక్షితంగా ముంబాయి సుఖంగా చేరుకున్నారు. కాకా మిత్రుడు ఇంటికి వెళ్లాడు తలుపులు తెరిచాడు. కిటికీలు తెరిచాడు. ఒక పిట్ట రివ్వుమంటూ బయటికి ఎగిరి పోయింది. అయితే మరి రెండు పిట్టలు చచ్చిపడి ఉన్నాయి. అతను శిరిడి వెళ్లే సమయంలో ఆ పిట్టలు ఇంట్లో ఉండి పోయాయి. కిటికీలు, తలుపులు మూయటంవల్ల అవి బయటికి వెళ్లలేక పోయాయి. అతను చాలా బాధపడ్డాడు. "భగవంతుడా, ఎంత ఘోరం జరిగిందీ? ఆకలి దప్పికలతో ఈ రెండు పిట్టలు చచ్చిపోయాయే! నేను శిరిడీ వెళ్లే ముందు, కనీసం కిటికీ తలుపైనా తెరచి ఉంచితే బాగుండేది. ఈ పిట్టలు చనిపోయేవి కావు. పాపం, నా కారణంగా ఈ అమాయక ప్రాణులు చచ్చిపోయాయి కదా! బాబా, ఈ మూడవ పిట్ట గురించి ఆందోళన చెందినట్లున్నాడు. అందుకే మాకు వెంటనే వెళ్లటానికి అనుమతి ఇచ్చాడు. వాతావరణం బాగా లేకున్నా ఈ రోజే వెళ్లమన్నాడు. బాబా చెప్పినట్లు వచ్చేశాం కాబట్టి, కనీసం ఈ మూడవ పిట్ట అయినా బ్రతికి ఎగిరిపోయింది. లేక పోతే ఇది కూడా వ్యర్థంగా చచ్చిఉండేది. ఆహారం లేకుండా ఈపిట్ట మాత్రం ఎలాబ్రతికేదీ? మిగతా రెండూ వాటి కాలం తీరి చనిపోయాయి. దీనికింకా ఆయువున్నట్లుంది. అందుకే ఆహారం లేకున్నా బ్రతికి ఉంది" అని ఆ మిత్రుడు వాపోయాడు. ఇతనికి మరొక అనుభవం కూడా ఎదురైంది. అతనికి ఒక కాలిలో చాలా నెలలుగా మడమనొప్పి ఉంది. ఆ నొప్పితో అతను బాధపడుతున్నాడు. శిరిడీకి వెళ్లేవరకూ, అతనికి ఈ నొప్పి ఉంది. ఈ నొప్పితోనే అతను శిరిడీ వెళ్లాడు. అయితే శిరిడీ నుండి తిరిగి వచ్చిన తర్వాత, విచిత్రంగా ఈ నొప్పి మటుమాయమై పోయింది.

## ద్రాక్షపళ్ళ కథ – బాబా బోధ – ప్రవర్తన

ధరమసీ జెఠాభియా ఠక్కర్ ముంబాయిలో సాలిసీటర్‌గా ఉండేవాడు. ఠక్కర్ కార్యాలయంలోని మేనేజరు కాకా మహాజని శిరిడీకి వెళ్లి వస్తుండేవాడు. అయితే సమయానికి తిరిగి వచ్చేవాడు కాదు. కారణం అడిగితే, బాబా అనుమతి ఇవ్వలేదని చెప్పేవాడు. "అతను ఎలాంటి సాధువయ్యా? ఇలాంటి సాధువును నేను సమర్థించను" అనేవాడు ఠక్కర్. అతనిలో అహంకారం చాలా మెండుగా ఉంది. 'సాధువులు కూడా మనలాంటి మామూలు మనుషులే కదా! వారికి మనమెందుకు నమస్కరించాలీ?' అని అనుకునేవాడు. "అయినా, ఎవరియెడల కూడా గ్రుడ్డి శ్రద్ధ పనికి రాదు. నేను స్వయంగా వెళ్లి చూసి నిర్ణయించుకుంటాను" అని నిశ్చయించుకుని, శిరిడీకి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. కాకాతో బయలు దేరాడు.

కాకా రెండు శేర్ల ద్రాక్షపండ్లను దారిలో కొన్నాడు. అతను బేదానే అంగూర్ – విత్తనం లేని ద్రాక్షను కొందామనుకున్నాడు. కాని అవి దొరకలేదు. అందుకని విత్తనమున్న ద్రాక్షనే కొన్నాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వారు శిరిడీ వచ్చారు.కాకా తన తలను బాబా పాదాలపైపెట్టాడు. తాను తెచ్చిన విత్తనమున్న ద్రాక్షపళ్లను బాబాకు సమర్పించాడు. అక్కడ చాలామంది భక్తులున్నారు. ఆ ద్రాక్షను అందరికీ పంచి పెట్టడం మొదలైంది. అందరితో పాటుగా ధరమసీకి కూడా బాబా ద్రాక్షను ఇచ్చాడు. కాని అతనికి ఈ రకపు ద్రాక్షలు అంటే ఇష్టం లేదు. అతనికి విత్తనం లేని ద్రాక్షలంటేనే ఇష్టం.

"ఇతను సాధువు కదా ఇతనికి నా విషయం తెలియదా? నేను ఈ విత్తన ద్రాక్షను తినని తెలిసి కూడా, బలవంతంగా ఇతను నాకివి ఎందుకిచ్చాడు?" అని సేఠ్ బాబా గురించి అనుకున్నాడు.బాబా అతనికి మరిన్ని ద్రాక్షలను ఇచ్చాడు. అవన్నీ విత్తన ద్రాక్షలని సేఠ్‌కు తెలుసు. అందుకని వాటిని తినకుండా, చేతిలోనే పెట్టుకున్నాడు.

అది చూసి బాబా "తినవయ్యా బాబూ, తిను" అన్నాడు. బాబా అలా చెప్పగా, సేఠ్ అలాగే తినటం మొదటు పెట్టాడు అయిష్టంగానే! అతను ఆశ్చర్య చకితుడయ్యాడు! అవన్ని విత్తనం లేని ద్రాక్షలే! ఎలా సంభవం? అతని ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది! అప్పుడు సేఠ్ చిత్తం మూగ పోయింది. "ఈ సాధువులు అద్భుతమైన వారు సుమా! వారికి అసంభవమంటూ ఏదీ లేదు" అని అనుకున్నాడు.

MOHANPUBLICATIONS.COM

అతని అహంకారం కరిగి నీరైపోయింది. బాబా తర్ఖడ్‌కు ఆ ద్రాక్షల నుండే కొన్ని ఇచ్చాడు.ధరమసీ తర్ఖడ్‌ను "నీ కిచ్చిన ద్రాక్షలు ఏ రకంవి?" అనడిగాడు. "ఇవి విత్తన ద్రాక్షలు" అన్నాడు తర్ఖడ్ అది విని సేఠ్ పరమాశ్చర్యం చెందాడు. ఆ సరికి అతను బాబాను మహాత్ముడని నమ్మేశాడు. కాని ఆ నమ్మకాన్ని ఎవరైనా ధృవీకరిస్తే బాగుంటుందని అనుకున్నాడు. అందుకని "ఈ మారు కాకా నుండి పండ్ల పంపకం మొదలయితే, అప్పుడు పూర్తిగా నమ్ముతాను" అని మనసులో అనుకున్నాడు.

బాబా చాలా మంది భక్తులకు పంచుతున్నాడు. అయితే సేఠ్‌జీ మనసులో ఈ ఆలోచన రాగానే, వెంటనే బాబా కాకాతో పంచటం మొదలు పెట్టాడు! అంతే, సేఠ్ ఆశ్చర్యచకితుడైపోయాడు. ఇలాంటి సాధు లక్షణాలు, ఇతరుల మనసులను చదివే శక్తిసామర్థ్యాలుచాలు, ధరమసీ లాంటి వారికి! అతను సాయిని మహాత్మునిగా అంగీకరించాడు. తనంతట తానుగానే బాబా పాదాలకు తల వంచి నమస్కరించాడు.

బాబా అప్పుడు ఒక కథ చెప్పసాగాడు."ఒక చపలచిత్తుడున్నాడు. అతనికి ధనధాన్య సంపద సమృద్ధిగా ఉంది. అతనికి శారీరక వ్యాధులు లేవు.కాని అతను అనవసరంగా ఆందోళన చెందేవాడు. అతను వ్యర్థంగా తనపైన బరువు బాధ్యతలను పెట్టుకునేవాడు. అతను అకారణంగానే అక్కడికీ-ఇక్కడకీ తిరిగేవాడు. అతని మనసుకు నిశ్చలత్వం తెలియకుండా పోయింది. అతని ఈ స్థితి చూసి నాకు దయ కలిగింది. ఏదైనా ఒకదానిలో విశ్వాసం ఉంచు" అని చెప్పాను.



"అనవసరంగా ఇలా పిచ్చిగా ఎందుకు తిరుగుతావు? ఏదో ఒకచోట స్థిరంగా ఉండు" అన్న బాబా మాటలు ధరమసీ అంతర్గతాన్ని స్పందింప చేశాయి. ఇది తనకే బాబా చెబుతున్నాడని అతనికి తోచింది. ధరమసీకి చాలినంత ధన సంపత్తి ఉంది. అయినా అతను ఏ కారణం లేకుండానే, ఎప్పుడూ ఏదో ఒక చింతతో ఉంటాడు. అనవసరంగా మనసును కలవరపెట్టుకుంటాడు.

కాకా, సేఠ్‌జీ ఇద్దరూ వెళ్లిపోవటానికి సిద్ధమయ్యారు. అప్పుడు బాబా పదిహేను రూపాయలను కాకా నుండి దక్షిణ అడిగాడు. "నాకు ఎవరైనా ఒక రూపాయి దక్షిణ ఇస్తే, అతనికి నేను పదిరెట్లు తిరిగి ఇవ్వవలసి ఉంటుంది" అని బాబా తనంతట తానే చెప్పాడు. "నేనెవరి నుండి ఊరికే ఏదీ తీసుకోను. నేను అందరినీ అడగను కూడా. ఆ ఫకీరు (భగవంతుడు) నా కెవరిని చూపిస్తాడో, వారినే నేను దక్షిణ అడుగుతాను. ఫకీరుకు ఎవరు ఇవ్వవలసిఉందో, వారినే అడుగుతాడు. ఇచ్చేవారు అలా ఇచ్చి విత్తనాలు నాటుకుంటారు. తర్వాత పెరిగిన పంటను కోసుకుంటారు.

## ధనం

ధనసంపదలను ధర్మకార్యాలకే వినియోగించాలి. అలా వినియోగించి నప్పుడే ధనసంపదలు శ్రేయోదాయకమౌతాయి. ధర్మాచరణద్వారా కష్టపడి శ్రమించి ఆర్జించిన ఈ ధనసంపదలను, స్వయంగా భోగించి ఆనందించటానికని అనుకుంటారు. అలా విషయ భోగాలకే వినియోగిస్తే, ఆ ధనసంపదలను వ్యర్థం చేసినట్లే సుమా! సంపదను తన విషయ భోగాలకు కాక పుణ్యకార్యాలకు వ్యయం చేసేవాడు ఆనందంగా ఉంటాడు" అని చెప్పాడు.

తనకు ఎవరైనా నమస్కరించినా, నమస్కరించక పోయినా; తనకు ఎవరైన దక్షిణ ఇచ్చినా, ఇవ్వక పోయినా సాయి,ఎవరినీ చిన్న చూపు చూసేవాడు కాదు. తనను పూజిస్తున్నారని బాబా హర్షంతో పులకరించి పోయేవాడు కాదు. తనను నిర్లక్ష్యం చేస్తున్నారని బాబా విషాదంతో కృంగి పోయేవాడు కాదు.

## నిద్రలేమివ్యక్తి కథ

ఒకతను నిద్రలేమితో బాధపడుతుండే వాడు. అతను నిద్రకు పూనుకోగానే, అతని దివంగత తండ్రి కలలోకి వచ్చేవాడు. వచ్చి నిద్ర చెడగొట్టేవాడు.ఆ తండ్రి అతన్ని నానా రకాలుగా తిట్టి, శపించేవాడు. ఒకరోజు ఒక సాయి భక్తునికి తన స్థితినంతా చెప్పాడు. "నీకు సాయియందు భక్తి శ్రద్ధలుంటే సాయి విభూతి నీకు తప్పక ఉపశాంతి నిస్తుంది" అని చెప్పాడు ఆ సాయి భక్తుడు కొంత విభూతిని ఇచ్చాడు. "నిద్రించే ముందు, ఈ విభూతిని నుదుట తిలకంగా పెట్టుకో. నీ దిండు క్రింద కూడా కాస్తంత పెట్టుకో. నీకే తెలుస్తుంది అని చెప్పాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ వ్యక్తి అలాగే చేశాడు. ఆ రాత్రి అతనికి గాఢమైన నిద్ర పట్టింది. ఆ పీడకల మచ్చుకి కూడా కనిపించలేదు. అతని స్థితి బాగుపడింది. అతనికి నిద్రలేమి దుఃఖం పూర్తిగా తొలగిపోయింది. అతనికి పీడకలలు రావటం ఆగిపోయాయి.

## సేవస్కర్ కథ

బాలాజీ పాటిల్ నేవస్కర్ అనన్య సాయి భక్తుడు. అతను బాబాను నిస్వార్థంగా శ్రద్ధగా సేవించేవాడు. బాబా వెళ్లే సందు గొందులను, వీధులను నేవస్కర్ ప్రతీ రోజూ శుభ్రంగా ఊడ్చి, దారిని తేటగా ఉంచేవాడు. లెండీ చుట్టూతా కూడా పరిశుభ్రం చేసేవాడు. ఈ ఆచారం, నేవస్కర్ తర్వాత రాధాకృష్ణబాయి[1] కొనసాగించింది. కాలాంతరంలో అబ్దుల్[1] ఆ పనికి ముందుకు వచ్చాడు.

ఈ నేవస్కర్ పాటిల్ సంసారంలో ఉంటున్నా, సంసార విరక్తుడై ఉండేవాడు. పంటను కోసిన తర్వాత, అతను ధాన్యాన్నంతా బాబాకు సమర్పించేవాడు. ఆ ధాన్యపురాశిలో బాబా అతనికెంతఇస్తే, అంత మాత్రమే ఇంటికి పట్టుకు వెళ్లేవాడు. మహారాజ్ స్నానం చేసిన తర్వాత, లేదా కాళ్లు చేతులు కడుక్కున్న తర్వాత, ప్రవహించే నీటినే నేవస్కర్ త్రాగే వాడు. అతను, తాను చనిపోయేంత వరకు కూడా ఈ సాధనలు చేశాడు.

అది నేవస్కర్ సాంవత్సరీకం. వంటలు సిద్ధమయ్యాయి. వంటలు కావలసి నంత మందికే వండారు. అయితే వడ్డన మొదలు పెట్టేసరికి, వచ్చిన వారు, అనుకున్న వారికన్నా మూడింతలుగా తయారయ్యారు. ఆ ఇంటి కోడలు అది చూసి ఎంతో ఆందోళన చెందింది. ఆమె తన అత్తతో, "ఇవ్వాళ మన పరువు మంట కలిసేలా ఉందత్తా. ఏమౌతుందో ఏమో తెలియటం లేదు" అంది. అత్తకు మాత్రం బాబా యందు గొప్ప నమ్మకముంది. "ఎందుకమ్మా చింతిస్తావ్? సాయి సమర్థుడు మనకు అండగా ఉన్నాడు. అని ఓదార్చింది. తర్వాత బాబా విభూతి తీసుకుని, ప్రతీ వంట పాత్ర మూతపైన కొంత కొంత ఉంచింది. తర్వాత పాత్రలను వస్త్రాలతో కప్పి వేసింది. "నువ్వెళ్లి నిశ్చింతగా వడ్డన పని చూడు. ఈ వస్త్రాలను కొద్దిగా ప్రక్కకు జరిపి, పదార్థాలు తీసుకో. తర్వాత మరల మొత్తం మూసేయి. నీవు మన పరువు పోకుండా ఆ సాయియే కాపాడుతాడు అని చెప్పింది.

---

1. ఈమె అసలు పేరు సుందరీబాయి క్షీరసాగర్. అయితే ఆమె ఎవరినైనా సరే 'రాధాకృష్ణ' అనే పిలిచేది. అందుకని ఆమెకు రాధాకృష్ణబాయి అని పేరు పడిపోయింది. ఆమెచెంత బాలకృష్ణుని కంచు విగ్రహం ఒకటి ఎప్పుడూ ఉండేది. సాయిబాబా ఆమెను 'రామకృష్ణి' అనేవాడు. ఆమె బాల వితంతువు.

1. ఇతను బాబాకు అనన్యభక్తుడు. భార్యా బిడ్డలను వదలి, బాబాసేవలో శిరిడిలో ఉండిపోయాడు.

ఆమె విశ్వాసం వమ్ము కాలేదు. వచ్చిన వారందరూ కడుపు నిండా, తృప్తిగా తిని వెళ్లారు. అయితే పాత్రల్లో మాత్రం వండిన పదార్థాలు అలాగే నిండుగా ఉండిపోయాయి.

## పాము రూపంలో సాయి

ఒకసారి నేవస్కర్ ఇంట్లో ఒక రాత్రివేళ గోశాలలోకి ఒక విషసర్పం హఠాత్తుగా వచ్చింది. దానిని చూడగానే అందరూ స్తంభీ భూతులయ్యారు. నేవస్కర్ మాత్రం అది పాము కాదు, పాము రూపంలో సాయియే ప్రత్యక్షమయ్యాడని భావించాడు. అతను దానికి సాష్టాంగ నమస్కారం చేశాడు. ఆ పాము కోసం పాలు తెచ్చాడు.

అతను ఆ పాముతో "బాబా, ఎందుకిలా బుస్సు బుస్సుమని అరుస్తావ్? నువ్వు మమ్ములను భయపెట్టాలనుకుంటున్నావా? ఈ పాలు త్రాగు అన్నాడు నేవస్కర్.

ఆ పాము తృప్తిదీరా పాలు త్రాగింది. తర్వాత చెప్పాపెట్టకుండా అదృశ్యమై పోయింది. నేవస్కర్ బాబాకు నచ్చిన మెచ్చిన భక్తుడు.

హేమాడ్ తన శిరస్సును బాబా పాదాల్లో పెడుతున్నాడు. తన మనసును హృదయాన్ని అర్పిస్తున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "సంశయ ఖండనం–విభూతి మండనం"
అన్న పేరుగల ముప్పది అయిదవ (35) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిః ఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....






MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౩౬

## ఇద్దరు గోవా పెద్ద మనుషుల కథ - సంతానం లేని ఒక ఇల్లాలి కథ

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### గోవా మనుషుల కథ

ఒకసారి గోవా నుండి సాయిదర్శనం కోసం ఇద్దరు పెద్ద మనుషులు వచ్చారు. కాని సాయి వారిలో ఒక్కరినే దక్షిణ అడిగాడు. "నాకు పదిహేను రూపాయలు ఇవ్వు" అనడిగాడు. రెండవ వ్యక్తి నుండి సాయి ఏమీ అడగలేదు. ఆ వ్యక్తి తనంతట తానుగానే బాబాకు ముప్పది ఐదు రూపాయలు ఇవ్వబోయాడు. కాని సాయి వాటిని తిరస్కరించాడు. అప్పుడు మాధవరావు బాబా పక్షపాత ధోరణి చూసి ఇదేమిటి "బాబా" అని అడిగాడు. బాబా, "శ్యామా, నీ కసలేమీ తెలియదు. నే నెవరి నుండి ఏమీ తీసుకోను. మశీదు మాతనే తనకు రావలసిన దానిని అడిగి తీసుకుంటుంది. అలా దాత, ఋణ విముక్తుడౌతాడు. సంకట సమయంలో మనుషులు దేవీ దేవతలను మ్రొక్కుకుంటారు. అయితే వారి నుద్ధరించటం అన్నది, నాకో పెద్ద సమస్యగా ఉంటుంది. నేనెవరి వద్ద దక్షిణ తీసుకున్నానో, ఈ మొదటి వ్యక్తి ఉన్నాడే, ఇతను మొదట్లో చాలా పేదవాడు. ఇతను తన మొదటి జీతం పదిహేను రూపాయలను దేవునికిస్తానని మ్రొక్కుకున్నాడు. కాని తర్వాత మరచిపోయాడు. అయితే ఇతని జీతం క్రమంగా పెరిగింది. కాని ఇతనికి తన మ్రొక్కుబడి మాత్రం జ్ఞాపకం లేకుండా పోయింది. నేనితన్ని ఆ మ్రొక్కుబడి పైకం 15 రూపాయలను దక్షిణ పేరుతో అడిగి తీసుకున్నాను" అని బాబా విషయం వివరించాడు.

"శ్యామా, ఒకసారి నేను సముద్రపు తీరంలో తిరుగుతున్నాను. అప్పుడు నేనొక పెద్ద భవంతిని సమీపించాను. నేను ఆ భవంతి వరండాలో కూర్చున్నాను. ఆ భవనపు యజమాని ఒక బ్రాహ్మణుడు. అతను నన్ను ప్రేమతో పిలిచి నాకు తృప్తిగా భోజనంపెట్టాడు. నాకు పడకను ఏర్పాటు చేశాడు. నేను గాఢంగా నిద్ర పోయాను. నేనలా గాఢంగా నిద్రించటం చూసి, ఎవరో గోడనుకూల్చి, లోపలికి వచ్చి, నా జేబును కత్తిరించి నావద్దనున్న 30,000 రూపాయలను దొంగిలించారు. నేను సర్వనాశన మయ్యాను. నేనా వరండాలో పదిహేను రోజులవరకు అలాగే ఏడుస్తూ ఉండిపోయాను.

తర్వాత, ఒక ఫకీరు అక్కడికి వచ్చాడు. ఎందుకేడుస్తున్నావ్? – అని ఆ ఫకీరు నన్నడిగాడు. నేను జరిగిన కథంతా చెప్పాను. అదంతా విని అతను – నేను నీకో ఫకీరు పేరు చెబుతాను. నువ్వా ఫకీరుకు శరణాగతుడవు కా. అతను నీ డబ్బును నీ కిప్పిస్తాడు అని చెప్పాడు. నా డబ్బు మరల నాకు దొరికే వరకూ, నా కత్యంత ప్రియమైన ఆహారాన్ని మానివేయమన్నాడు. నా లక్ష్యం నెరవేరు తుందన్నాడు. నేను ఆ ఫకీరు చెప్పినట్లే చేశాను. నాకు నా డబ్బు తిరిగి వచ్చింది. నేనా ఇంటిని వదిలివేసి, సముద్ర తీరానికి వెళ్లాను. ఒక స్టీమర్ అక్కడికి వచ్చింది. కాని ఆ నావనిండా మనుషులున్నారు. నేను ఎక్కలేకపోయాను. అప్పుడొక మంచి సిపాయి అడ్డుపడి, నావలోకి నన్నెక్కించుకుని, నాకోచోటు చూపించాడు. ఆ నావ సముద్రపు ఆవలి తీరానికి చేరింది నేను నావదిగి, రైలు ఎక్కి వచ్చాను. ఇలా మశీదు మాయిని చూశాను" అని బాబా ముగించాడు.

ఆ ఇద్దరు పెద్ద మనుషులను అతిథులుగా ఇంటికి తీసుకువెళ్లమని శ్యామాకు చెప్పాడు. శ్యామా వారిని తన ఇంటికి తీసుకవెళ్లి ఆతిథ్యం ఇచ్చాడు. వారిని బాబా చెప్పిన కథ ఏమైనా అర్థమైందా? అనడిగాడు. అప్పుడా అతిథులు"బాబా చెప్పిందంతా, నిజంగానే జరిగింది. అని చెప్పారు.

చిచిఘాట్ మా స్వదేశం. కాని జీవనోపాధి కోసం నేను సముద్ర తీరంలో ఒక ప్రాంతంలో ఉండదలిచాను. అందుకని నేను గోవాకు వెళ్లాను. అక్కడేదైనా ఉద్యోగం సంపాదించుకోవాలను కున్నాను. దానికోసం నేను భగవాన్ దత్తాత్రేయుడిని ఉపాసించసాగాను. శీఘ్రంగా నాకుద్యోగం వస్తే, నా మొదటి జీతాన్నంతా నీకర్పిస్తాను'

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అని మ్రొక్కాను. త్వరగానే నాకు ఉద్యోగం దొరికింది. నెలకి 15 రూపాయలు తర్వాత తర్వాత నాకు ప్రమోషన్లు వచ్చాయి. నేను నా మ్రొక్కుబడిని పూర్తిగా మరచిపోయాను. బాబా నేడు నాకిలా గుర్తు చేశారు. ఇది దక్షిణగా పైకి కనిపించవచ్చు. కాని నిజానికిది బాకీ తీర్చటమే సుమా! అని ఆ ఇద్దరిలో ఒకరు వివరించారు.

### మ్హాళ్సాపతి కథ – బాబా స్వభావం

నిజానికి సాయి డబ్బు అడగడు. తన భక్తులను కూడా అడగనివ్వడు. అర్థం అనేది అనర్థాలన్నింటికీ మూలమని బాబా ఉద్దేశం. తన భక్తులకు ధన మోహం లేకుండా చూసుకునేవాడు. మహాళ్సాపతి సాయికి అనన్య భక్తుడు. అతనికి కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉండేది. అలాంటి అతన్ని కూడా డబ్బు సంపాదన చేయనిచ్చే వాడు కాదు. తనకు దక్షిణగా వచ్చిన డబ్బును, చాలావరకు బాబా ఇతరులకే పంచి పెట్టేవాడు. కాని ఆ డబ్బులో ఒక్క కాని కూడా, మహాళ్సాపతికి ఇచ్చేవాడు కాదు. మహాళ్సాపతి కూడా ఆత్మాభిమానం గల వ్యక్తి. సాయి అంతటి ఉదారుడైనప్పటికీ అతను సాయి ముందు చేయి చాచి ఎరుగడు. ఎప్పుడూ ఏదీ అడగలేదు. అతని హృదయంలో వైరాగ్యం తీవ్రంగా ఉండేది. అతను తనకున్న దానితోనే తృప్తిగా కష్టాలనన్నింటినీ పేదరికాన్ని భరించేవాడు.

ఒకసారి 'హంస్‌రాజ్' అనే వర్తకుడు, మహాళ్సాపతికి కొంత ధనం ఇవ్వాలనుకున్నాడు. మహాళ్సాపతి స్థితి ఇంత దీనంగా ఉన్నా, ఎవరైనా అతనికి సహాయం చేయబోతే బాబా అలా చేయనిచ్చేవాడు కాదు. మహాళ్సాపతి ధనం యడల ఉదాసీనంగా ఉండేలా చూసేవాడు. సాయి సమక్షంలో ఇద్దరూ ఉన్నప్పుడు, ఆ వర్తకుడు కొంత డబ్బును మహాళ్సాపతి చేతిలో పెట్టాడు. మహాళ్సాపతి అత్యంత వినయంగా, ఆ డబ్బును తిరిగి ఇచ్చి వేశాడు. "సాయి అనుమతి లేకుండా, నేనీ డబ్బును తీసుకోను" అన్నాడు. అతను అర్థ ఉపాసకుడు కాదు, అతను పరమార్థ ఉపాసకుడు. అతను సాయికి మనోవాక్కాయాలతో సర్వస్యశరణాగతుడయ్యాడు. హంస్‌రాజ్ సాయిని ప్రార్థించాడు. బాబా ఒక్క 'కాని'ని కూడా ముట్టలేదు. "నా భక్తులకు కూడా ధనమోహం ఉండదు. వారు విత్తానికి వైభవానికి దాసోహం చేయరు" అని బాబా చెప్పాడు.

### రెండవ వ్యక్తి కథ

ఇక రెండవ పెద్దమనిషి కథనం విందాం. "నా వద్ద ఒక వంటమనిషి ఉండేవాడు. అతను నిజాయితీపరుడు, అతని దౌర్భాగ్యం కొద్దీ అతను తప్పుదారిలో పడ్డాడు. నా సంపాదనంతా దొంగిలించాడు. నా ఇంట్లో ఒక గోడకు ఒక బీరువా



ఉంది. అతను ఎవరికీ ఎలాంటి అనుమానం లేకుండా, ఆ బీరువా గోడకున్న రాళ్లను తెలివిగా తొలగించాడు. అతను నా ధనాన్నంతా అపహరించాడు. ఆ మొత్తం 30,000 రూపాయలు!

నేను శోకసముద్రంలో మునిగిపోయాను. పదిహేను రోజుల వరకు నేను శోకిస్తూ ఆందోళన చెందుతూ ఉండిపోయాను. ఒకరోజు చింతిస్తూ – శోకిస్తూ వరండాలో కూర్చున్నాను. ఒక ఫకీరు దగ్గరికి వచ్చి, నా శోకానికి కారణం అడిగాడు. నేనతనికి నా ధన చౌర్యం గురించి వివరంగా చెప్పాను. అతను నాకు పరిష్కార మార్గం సూచించాడు. "కోపెర్‌గాంవ్ తాలూకాలో, శిరిడీ గ్రామంలో ఒక ఔలియా ఉన్నాడు. అతన్ని సాయి అంటారు. నువ్వతనికి మ్రొక్కుకో. నీ కత్యంత ప్రీతికర ఆహారాన్ని వదలి పెట్టు. మానసికంగా అతనికి శరణాగతి చేయి అని ఫకీరు నాకు తెలిపాడు.

నేను వెంటనే అన్నం తీసుకోవటం మానేశాను. బాబా నా సొత్తు నాకు మరల దొరికే వరకూ, నేను అన్నం ముట్టను అని ప్రతిన చేశాను. పదిహేను రోజుల్లోనే ఆ వంటవానికి ఏం జరిగిందో తెలియదు కాని, అతను తిరిగి వచ్చి, నా ధనాన్నంతా నా కప్పగించి వేశాడు! అదలా సుఖాంతమైంది. ఆ తర్వాత కూడా జీవితం చక్కగా కొనసాగింది. నాకు మాత్రం సాయిని దర్శించాలన్న తీవ్ర కోరిక ఉదయించింది. నా పుణ్యం కొద్దీ అది నేడు నెరవేరింది. నేను శోకంతో– విషాదంతో–నిరాశతో– సంకటంతో ఉన్నప్పుడు కనిపించి, నన్ను ఓదార్చి నా యందంతగా ప్రేమ చూపించి, నాకు పరిష్కారం చెప్పి, నాకు సాయి గురించి తెలియపరచి, నన్ను శిరిడీ వెళ్లమని చెప్పిన ఆ ఫకీరును నేను మరల దర్శించ లేకపోయాను. బహుశ, ఆ ఫకీరే ఈ సాయి యేమో! ఏమో ఏమిటీ? నిజంగా అతనే ఇతను!

ఒకరోజు నేను కొలాబాలో ఉన్నప్పుడు, నాకు స్వప్నంలో బాబా దర్శనమిచ్చారు. దానితో నేను వెంటనే శిరిడీకి బయలుదేరాను. నావలోకి నాకు ప్రవేశం లభించలేదు. కాని ఒక సిపాయి కలగజేసుకుని, నాకెలాగో ప్రవేశం కల్పించాడు. ఈ సాయి సర్వజ్ఞుడని నా కనిపిస్తోంది.

### ప్రార్థన

ప్రారబ్ధానుసారం ఎప్పుడు ఎలా జరగాలో అలా జరగనీ! నా మనసు నిశ్చింతగా ఉండనీ. సాయి చరణాల్లో నా ప్రేమ అఖండంగా ఉండనీ, సాయి సదా నా హృదయంలో – నా కన్నుల్లో నివసించనీ! సాయి లీలలు అగాధం – అగమ్యం. అతని ఉపకారాలకు పరిమితి లేదు. ఓ దయాసాగరా, నీ సేవలోనే నా కాయాన్ని, మనసును సమర్పించాలను కుంటున్నాను" అని చెప్పాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### ఒక గొడ్రాలి కథ

భార్య సంతానంకోసం శిరిడీకి వచ్చింది. బాబా చుట్టూ ఎప్పుడూ భక్తులు గుమిగూడి ఉంటారు. "అతన్ని ఒంటరిగా కలుసుకోవటం ఎలా? అనుకుంటూ ఆమె ఆందోళన చెందసాగింది."బాబా భోజనానికి కూర్చున్నప్పుడు, నువ్వు సభా మంటపంలో రాతిపైన కూర్చో. చేతిలో కొబ్బరికాయ అగరుబత్తులు పెట్టుకో. బాబా ప్రశాంతంగా ఉంటే, నేను నిన్ను పిలుస్తాను. అప్పుడు నువ్వు పైకి రా" అంటూ మాధవరావు ఆమెకు వివరించాడు.

ఒకరోజు మాధవరావుకు ఆ అవకాశం వచ్చింది. బాబా భోజనం అయిపోయింది. ఆనందంగా ఉన్నాడు. అప్పుడు పరమ ప్రేమతో బాబా మాధవరావు బుగ్గ గిల్లాడు. మాధవరావు కాస్త కోపంతో,"ఒక మంచివాడు చేసే పనేనా ఇదీ?" అన్నాడు. "మాకు ఇలాంటి బుగ్గలుగిల్లే భగవంతుడు వద్దు. ఇంత గట్టిగా గిల్లుతారా? నీకు సన్నిహితంగా ఉన్నందుకు ఇదా మాకు దక్కిన ఫలం?" అన్నాడు మాధవరావు. అప్పుడు బాబా, "నీ 72 తరాలలో నిన్నెప్పుడైనా నేను తాకానా? అనడిగాడు.

MOHANPUBLICATIONS.COM

వారు కట్టడా వద్దకు వచ్చారు. బాబా తన ఆసనం పై కూర్చున్నాడు. మాధవరావు ఆ స్త్రీకి సైగ చేశాడు. ఆమె వెంటనే పైకి వచ్చేసింది. తన చేతిలో ఉన్న కొబ్బరికాయను బాబాకు సమర్పించింది. బాబా తన చేత్తో కొబ్బరికాయను కట్టడా పైన చిన్నగా కొట్టాడు. "శ్యామా, దీని అర్థం ఏమిటీ? ఈ కొబ్బరికాయ చాలా గుడగుడ అంటున్న దేమిటీ?" అని బాబా అడిగాడు. అతను బాబాతో "బాబా, ఈ స్త్రీ కూడా ఈ కొబ్బరికాయ మాదిరే, తన గర్భంలో పిల్లవాడు పొర్లాడాలని కోరుకుంటోంది. ఆమెకా కోరిక తీర్చు అన్నాడు మాధవరావు. అప్పుడు బాబా "కొబ్బరికాయ పిల్లల్ని పుట్టిస్తుందా ఎక్కడైనా? ఇంత మూర్ఖమైన నమ్మకం నీకెలా కలిగిందీ? మనుషులు తమ మతులను కోల్పోయినట్లుంది" అన్నాడు బాబా.

దానికి శ్యామా, "బాబా, ఈ కొబ్బరికాయను ఆమెకు ప్రసాదంగా ఇవ్వు" అన్నాడు. "ఈ కొబ్బరి కాయను పగలగొట్టు" అని చెప్పాడు బాబా. "కాదు, దీన్ని ఈమె ఒడిలో పెట్టు" అన్నాడు శ్యామా ఇలా కాసేపు వాదవివాదం జరిగింది. చివరికి బాబా తగ్గాడు. "సరేలే. ఈమెకు ఒక బిడ్డ పుడతాడు" అన్నాడు బాబా ఆమె చాలా ఆనందించింది. తన ఇంటికి వెళ్లిపోయింది. తర్వాత బాబా అనుగ్రహంతో ఆమె సంతానవతి అయి ఆనందించింది.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "సాయి సర్వవ్యాపకత్వం –
సాయి ఆశీర్వచన సాఫల్యత"
అన్న పేరుగల ముప్పది ఆరవ (36) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥





## శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 37

### చావడీ వర్ణన

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

బాబా రోజు చావడిలో పడుకునేవాడు. తర్వాత 1909, డిసెంబరు 10 నుండి చావడీలో పూజ, భజన మొదలయ్యాయి.

### చావడి ఉత్సవం

'చావడీ' రోజు రాత్రి భజన మండలి మశీదుకు వచ్చేది. సభా మంటపంలో కుడి ప్రక్కన తులసీ బృందావనం ఉండేది. ముందు బాబా కూర్చునే వాడు. మధ్యలో భజన మండలి వారు కూర్చునే వారు. స్త్రీ పురుష బాలవృద్ధులంతా వచ్చేవారు. కొందరు తాళాలు, కొందరు చిప్పిలి, కొందరు చప్పట్లు, కొందరు మృదంగం వాయిస్తూ ఆ భజనలో పాల్గొనే వారు. ప్రాంగణంలో దివిటీలు వెలిగేవి. పల్లకిని చక్కగా అలంకరించేవారు. వేత్ర పాణులు ద్వారం వద్ద నిలిచేవారు. సాయి కీర్తిని, జయ ఘోషలను చాటే వారు. పూలతో, ఆకుల తోరణాలతో సభా మంటపాన్ని అలంకరించేవారు. ధ్వజాలను ఎగరవేసేవారు. ఆసనాన్ని అందంగా తీర్చిదిద్దేవారు. పిల్లలు కొత్త బట్టలు ధరించేవారు. సొమ్ములు అలంకరించుకునే వారు. ఉత్సాహంతో, ఆనందంతో కేరింతలు కొడుతూ తిరిగేవారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





మశీదు చుట్టంతా దీపాలు వెలిగేవి. "శ్యామకర్ణ" అనే గుఱ్ఱాన్ని చక్కగా ముస్తాబు చేసేవారు. దానిని ద్వారం వద్ద నిలిపేవారు. తాత్యాపాటిల్ మరి కొందరితో వచ్చేవాడు. బాబా ప్రక్కన కూర్చునే వాడు. బాబా తయారై ఉండే వాడు. కాని తాత్యా కోసం ఆగేవాడు. తాత్యాపాటిల్ బాబా చంక క్రింద చేయి పెట్టి, బాబాను పైకి లేపేవాడు. అప్పుడు తాత్యా సహాయంతో బాబా చావడీకి వెళ్ళటానికి సిద్ధమయ్యేవాడు. బాబా కఫనీ చేతుల క్రింద సట్కా పెట్టుకునే వాడు. చేతిలో చిలుముండేది. భుజంపై వస్త్రం వేసుకునేవాడు.

తాత్యా బాబా చుట్టూ జరీ అంచు 'శేల' జాగ్రత్తగా కప్పేవాడు. గోడ అంచున కట్టెలు కుప్పలుగా ఉండేవి. బాబా తన కుడి కాలి బొటన వ్రేలితో వాటిని వెనకకు త్రోసెడివాడు. తర్వాత తన కుడి చేతితో వాటిని ధునిలో వేసి ప్రజ్జ్వలనం చేసేవాడు. అలా వెలిగించిన తర్వాతనే బాబా చావడీకి బయలు దేరేవాడు. సాయి అలా అడుగులు వేసిన వెంటనే మంగళవాయిద్యాలు మ్రోగేవి. నలువైపులా దివిటీలు ప్రకాశించేవి. టపాకాయలు ధ్వనులు చేసేవి. కొందరి వద్ద రకరకాల గుండ్రని శంఖాలుండేవి. వారు వాటిని పూరించేవారు. కొందరు డోలు వాయించేవారు. కొందరు కంచు పళ్లేలను మ్రోగించేవారు. కొందరు 'ఝులక్' వాయించేవారు. కొందరు చప్పట్లు కొట్టేవారు. ఆ ఊరేగింపులో చాలా మంది జనం పాల్గొనేవారు. వీణ మృదంగాలను వాయిస్తూ, స్త్రీ పురుషులు భక్తి ప్రేమలతో సాయి నామాన్ని పెద్దగా పాడేవారు. భజన గీతాలు ఆలపించేవారు. కొందరు పతాకాలను పట్టుకుని ముందు ముందు నడిచే వారు. కొందరు పతాకాల ముందు నృత్యం చేసేవారు. ఇలా భక్తులంతా ఆనందంగా భజన చేస్తూ ఊరేగింపును అనుసరించే వారు.

భక్తులు అత్యుత్సాహం-అత్యానందాలతో పతాకం ఎదుట నృత్యం చేసేవారు. గుర్రాలను ఆడించేవారు. మారుమ్రోగేలా బాబా కీర్తిని గానం చేసేవారు. ఇలా మంగళవాయిద్యాలు సంగీత నాదంతో బాబా మశీదు నుండి చావడీ వైపు బయలు దేరేవాడు. బాబా మొదటి అడుగు వేయగానే, భక్తులంతా జయ-జయ ధ్వానాలు చేసేవారు. భక్తులు సుస్వరంగా భక్తి శ్రద్ధాయుక్తంగా భజన కీర్తనలు పాడేవారు. పతాకాలను-ధ్వజాలను పట్టుకుని భక్తులు ఆనందంగా-ఉత్సాహంగా మునుముందుగా నడిచేవారు. కొందరు బాబా కిరుప్రక్కల 'చామరీ'లను పట్టుకునేవారు. బాబాకు గాలి విసరేవారు. కొందరు బాబా ముందు 'దరీ' (తివాచీ)లు పరిచేవారు. బాబా సుఖంగా నడిచేలా చూసేవారు. కొందరు చేతులు పట్టుకుని కదిలేవారు. కొందరు చామరలు వీస్తూ నడిచేవారు. తాత్యాసాహెబ్ బాబా ఎడమచేయి పట్టుకునేవాడు. మహాళ్సాపతి కుడిచేయి పట్టుకునేవాడు. బాపు సాహెబ్ బాబా తలపై పెద్ద గొడుగు పట్టేవాడు. ఇలా బాబా చావడీకి ఊరేగింపుగా వెళ్లేవాడు.



## శ్యామాకర్ణ హయనృత్యం

ఊరేగింపుకు ముందు 'శ్యామకర్ణ' అనే గుఱ్ఱం నడిచేది. అది రాగి రంగులో ఉండేది. దాన్ని అందంగా ముస్తాబు చేసేవారు. దాని కాళ్ళకు మువ్వలు ఉండేవి. నడుస్తూ ఉంటే ఆ మువ్వలు గల గల శబ్దం చేసేవి. వెండి బెత్తాల వారు ముందు నడిచేవారు. వందిమాగధులు బాబా నామంతో జయ-జయలు ఘోషించేవారు. కొందరు పెద్ద గొడుగులను, కొందరు చామరలను ధరించేవారు. వాద్యాలు మ్రోగేవి. భక్తులు జయ జయ నినాదాలు చేసేవారు. బెత్తాల వారి వెంట భక్తులు నడిచేవారు. ప్రేమతో-భక్తితో నినాదాలు చేసేవారు. బాబా నామాన్ని ఉచ్ఛరించేవారు, మధ్య మధ్యలో హరినామాన్ని కూడా పాడేవారు. ఝులక్-డోలు వాద్యాలు మ్రోగేవి. భక్తులు వాటి స్వరాలకు అనుగుణంగా జయ-జయలు చేసేవారు. ఈ ఊరేగింపు సభామంటపాన్ని చేరగానే, జయ ధ్వనులు చేస్తూ ముందు నడిచేభక్తులు ఆగిపోయేవారు.

## రచయిత చూసిన ఊరేగింపు

ఇక నేను చూసిన ఊరేగింపు దృశ్యాన్ని, చూసినట్లుగా ప్రత్యక్ష వ్యాఖ్యానం చేస్తాను. డోలు-మృదంగాలు-తాళాలు ఒక్క స్వరంలో నాదం చేస్తున్నాయి. భక్తులు భజనలు గొంతెత్తి సుస్వరంగా పాడుతున్నారు. సాయి నామం ఆ ధ్వనిలో పెద్దగా వినిపిస్తోంది. ఇరువైపులా స్త్రీ పురుషుల గుంపులున్నాయి. వారు భజనానందంలో పరవశులై పోతున్నారు. భక్తుల గొంతులు సాయీ నామాన్ని గట్టిగా ఘోషిస్తున్నాయి. ఆ నామం ఆకాశమంతా నిండిపోయింది. బాబా భజంత్రీల నాదంలో ఆకాశం ప్రతిధ్వనిస్తోంది. భక్తులు అత్యంత ప్రసన్నంగా ఉన్నారు. ఆ 'చావడీ' ఊరేగింపు శోభను-వైభవాన్ని చెప్పలేము. చూసి అనుభవించి తరించ వలసిందే. చావడీ మధ్యలో సాయీ నిలుచున్నాడు. సంధ్యావేళలో అరుణ కాంతిలా, సాయి ముఖ కాంతి వెలిగి పోతున్నది. బంగారు తేజస్సులా అది అంతటా ప్రసరిస్తోంది.

ఆ సమయంలో సాయి ముఖ శోభ చూడవలసిందే. బాల తరుణ అరుణ కాంతిలా, ఎరుపుగా ఉందా వదనం. చైతన్య జలపాతంలా ఉంది. ఇలాంటి శోభను చూసే భాగ్యాన్ని ఎవరు కోల్పోతారు? సాయి ముఖం అరుణకాంతితో మెరుస్తోంది. రకరకాల సంకేతాలను ఇస్తోంది. ఆ ముఖ శోభను ఏకాగ్ర చిత్తంతో చూసిన వారు ధన్యులు. వాయిద్యాలు ధ్వనులు చేస్తున్నాయి. సాయి మహారాజ్ ఆనందపూర్ణుడై ఉన్నాడు. తన కుడిచేతిని క్రిందికీ-పైకీ ఊపుతున్నాడు. దీక్షిత్ బాబా భక్తవరుడు. అతనివద్ద వెండి పళ్ళెంలో పువ్వులు న్నాయి. వాటిని అతను బాబాపైన వర్షింప చేస్తున్నాడు. కాకాసాహెబ్ వద్ద గులాల్‌లో కలిపిన పువ్వులు న్నాయి. వాటినతడు ప్రేమ-భక్తి పూర్ణుడై, బాబా తలపై అభిషేకిస్తున్నాడు. అలా గులాల్ యుక్త కుసుమాలు బాబా తలపై పడుతుంటే, వాద్యాలన్నీ మనోహరంగా స్వరిస్తున్నాయి. బాబాదర్శనం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కోసం గ్రామస్థులు, ఇతర భక్తులు అత్యంత ప్రీతితో వచ్చారు. అప్పుడు బాబా ముఖం అరుణకాంతితో, అద్భుతంగా, సుందరంగా ప్రకాశించింది. ఆ తేజస్సును చూసి, భక్తులు తమ కన్నుల నలాగే పూర్తిగా విప్పి ఉండేవారు. పవిత్రమైన ఆ సాయి రూపం చూసి వారి మనసులు ప్రేమ పూర్ణమయ్యేవి, వారికప్పుడు సంసార బాధలు నివృత్తమయ్యేవి.

ఆహా! ఏమా దివ్య తేజస్సు! అది ప్రకాశించే బాలభాస్కరుడే! అతని ముందు చాలాసేపటి వరకు పెద్దగా డోలు మ్రోగింది. ఇలా ఒక గంటన్నర సేపు లేదా మూడు జాములు బాబా అలాగే ఒకే చోట ఉత్తరాభిముఖంగా నిలుచునే వాడు. తన చేతిని క్రిందికీ, పైకీ కదుపుతూ ఉండేవాడు. మొగలి పువ్వు లోపలి పసుపు రంగులా బాబా ముఖవర్చస్సుండేది. కొద్దిగా ఎరుపు వర్ణం తోడయ్యేది. ఆ ముఖ శోభను వర్ణించుట కష్టం! కేవలం చూసి తీరవలసిందే.

### మహాళ్సాపతి నృత్యం

ఇలాంటి ఊరేగింపులో, ఒకసారి మహాళ్సాపతికి భలే ఉత్సాహం కల్గింది. వెంటనే పిచ్చి ఆవేశంలో నృత్యం చేశాడు. బాబా అతన్ని చూస్తూ, పరమాశ్చర్యం చెందాడు. బాబా తన వైపు అలా విస్మయంగా చూడటం తెలియగానే, మహాళ్సాపతి భావావేశం తగ్గింది. సిగ్గుతో బాబా ప్రక్కన చేరాడు. అతని కఫనీ చేతులు పట్టుకున్నాడు. ఎడమ ప్రక్క తాత్యా లాంతరుతో ఎప్పటి లాగే ఉన్నాడు. ఆహా! ఈ ఉత్సవాలు ఎంత అద్భుతాలో! జనుల భక్తి ప్రేమలు ఎంత గొప్పవో! ఆ ఉత్సవాన్ని చూడటం మరింత అద్భుతం! ఆ ఉత్సవంలో పాల్గొన్నవారు నిజంగానే భాగ్యశాలురు సుమా! బాబా ముఖం ఎర్రగా కాంతి వంతంగా ఉండేది. ఆ శోభను వర్ణించలేము. ఆ వదనాన్ని దర్శించిన వారి కన్నుల్లోని ఆనందం ఇంతనీ చెప్పలేము. భక్తులంతా బాబాకు అటూ-ఇటూ నెమ్మదిగా నడిచేవారు. వారి హృదయాలు భక్తి ప్రేమలతో నిండి ఉండేవి. ఆనందపూర్ణమై ఉండేవి. ముందు ముందు ఎవరూ కూడా ఇలాంటి మహోత్సవాన్ని చూడలేరు. ఇక ఈ రోజులు ముందు ముందుండవు. వీటి జ్ఞాపకాలు మాత్రమే మిగిలుంటాయి.

ఇలా బాజా భజంత్రీలు మ్రోగేవి. భక్తులు జయ జయ కారాలు చేసేవారు. వీటన్నింటి మధ్య, బాబాను చావడిలోని ఆసనంవైపు తీసుకువెళ్లేవారు. దివ్యోప చారాలు చేసేవారు. తెల్ల వస్త్రపు జలతారు కట్టేవారు. దీపాలను వ్రేలాడదీసే వారు. అవి ఉజ్వల ప్రకాశాన్ని నలువైపులా ప్రసరింపచేసేవి. వాటి కాంతి అద్దాలపై పడి, ప్రతిఫలించేది. పరావర్తనం చెంది మరింత ప్రకాశం ఏర్పడేది. ఆ దృశ్యం ఇలా ఎంతో దేదీప్యమానంగా ఉండేది. భక్తులంతా ఒక్క చోట కూడేవారు. అందరూ కలిసే చావడికి వెళ్లేవారు, తాత్యా బాబాకు ఆసనం సిద్ధం చేసేవాడు. బాబా చేయి పట్టుకుని నడిపించి తీసుకువెళ్లేవాడు. ఉత్తమ ఆసనం సిద్ధమయ్యేది. వెనకాల దిండు

MOHANPUBLICATIONS.COM



ఉండేది. బాబాను ఆ ఆసనంలో ఆసీనుని చేసేవారు. తర్వాత బాబాకు ఒక అంగరఖాను తొడిగేవారు. దివ్యాంబరాలు-వస్త్రాలు ధరింప చేసేవారు. ఆనందపూర్ణ హృదయంతో పూజించేవారు. నోరారా ఆరతి పాడేవారు. పూల గుచ్ఛాలు-పూలమాలలు సమర్పించేవారు. ముందుగా చందనం పూసేవారు. చేతులకు సుగంధ లేపనం చేసేవారు. దివ్యవస్త్రాలను ధరింప చేసేవారు. తలపైన చక్కని కిరీటం పెట్టేవారు. ఒకసారి బంగారు కిరీటం పెట్టేవారు. మరొకసారి తలపాగా ధరింపచేసేవారు. ఆ పాగాకు మణులు, ముత్యాలు పొదిగి ఉండేవి. నెమలిపింఛం ఉండేది. వజ్రాల, కెంపుల హారాలను కంఠంలో అలంకరించే వారు. వాటిపైన తెల్లని మంచి ముత్యాల మాలలు వేసేవారు. దీపాల ప్రకాశంలో బాబా అలంకారం దివ్యంగా, మనోహరంగా ఉండేది. సుగంధకస్తూరీ రేఖను నుదుటిపైన ఊర్ధ్వంగా దిద్దేవారు. వైష్ణవులవలే మధ్యలో నల్లని కృష్ణ తిలకం దిద్దేవారు.

బంగారు జరీతో కూడిన ముఖమల్ అంగరఖా బాబా భుజాలపై ఉండేది. అది ఏ మాత్రం జారినా, దాన్ని వెంటనే సరిచేసేవారు. అలాగే కిరీటాన్ని, లేదా తలపాగాను కూడా భక్తులు వెనకాల ఉండి, ఎప్పటి కప్పుడు సరిచేసేవారు. కిరీటాన్ని చాలా సున్నితంగా పెట్టేవారు. ఆ మాత్రం స్పర్శకు కూడా బాబా ఆ కిరీటాన్ని తీసివేస్తాడేమో నని భయపడేవారు. ఆ భయంతో పాటూ, బాబా వాటిని ధరించాలన్న కోరిక-ప్రేమ కూడా భక్తులకు తీవ్రంగా ఉండేవి. బాబా సర్వాంతర్యామి కదా! భక్తుల హృదయం బాబాకు తెలియదా? వారి ప్రేమ-భక్తి- శ్రద్ధ-విశ్వాసాలు చూసి బాబా అన్నింటినీ మౌనంగా భరించేవాడు. బాబా బ్రహ్మజ్ఞాన మనే మకుటంతో విరాజిల్లుతుంటాడు. అట్టి బాబాకు బంగారు జరీ, పట్టు వస్త్రాలు అలంకారాలవుతాయా? అతను నిర్మల శాంతితో శోభిస్తుంటాడు. అతనికి కిరీటాదులు ఆభూషణాలవుతాయా?

అయినా భక్తులు బాబాను రకరకాల వస్తువులతో అలంకరిస్తారు. కుంకుమ రేఖలు దిద్దుతారు. చందనం పూస్తారు. వజ్రాలు-ముత్యాలతోనున్న కంఠా భరణాలను అలంకరిస్తాడు. నుదుట తిలకం దిద్దుతారు. ఇలాంటి చిన్న చిన్న సేవలను బాబా ఎంతో ఆదరిస్తారు. ఆ సేవలు భక్తి శ్రద్ధా ప్రపత్తులతో పూర్ణమై ఉంటాయి. సమస్త అలంకారాలు ధరింపచేస్తారు. చివరికి కంఠాభరణాలు వేస్తారు. తలపై కిరీటం పెడతారు. ఆ శోభ దివ్యంగా ఉంటుంది. నానా సాహెబ్ నిమోన్కర్ బాబా తలపైన గొడుగు పడతాడు. అది శ్వేత వస్త్రంతో తయారైంది. గుండ్రంగా, అంచులు కలిగి ఉంటుంది. మధ్యకర్రలో అది గుండ్రంగా తిరుగుతూ ఉంటుంది. బాపూసాహెబ్ అత్యంత ప్రేమతో బాబా పాదాలు కడుగుతాడు. అర్ఘ్యపాద్యాలు అర్పిస్తాడు. తర్వాత విధియుక్తంగా పూజ చేస్తాడు. వెండి పాత్రలో బాబా పాదాలను ఉంచుతాడు. పూజ్యభావంతో నిదానంగా కడుగుతాడు. కుంకుమ పువ్వుతో నున్న కంచు పాత్రను

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తీసుకుంటాడు. బాబా చేతులకు లేపనంచేస్తాడు. పాన్ (తాంబూలం) అందిస్తాడు. ఈ ఉపచారాలనన్నింటినీ బాబా ప్రసన్న మంద హాసంతో చూస్తుంటాడు.

తాత్యా ఇతరులు కలిసి బాబా చేతులు పట్టుకుంటారు. ఆసనంలో కూర్చో పెడతారు. ఆదరంతో, భక్తితో వారంతా బాబా చరణాలకు నమస్కరిస్తారు. చావడీ ప్రాంతాన్నంతా నిర్మలంగా, పరిశుద్ధంగా ఉంచుతారు. కడిగి, రుద్ది, శుభ్రం చేసి, దానిని స్ఫటికంలా నునుపు చేస్తారు. స్త్రీ పురుషులు ఆబాల వృద్ధులందరికీ శ్రీ సాయి యందు భక్తి ప్రేమలున్నాయి. వారంతా అక్కడ చేరతారు. బాబా దిండునానుకుని ఆసనంలో కూర్చుంటాడు. అతనికి ఇరుప్రక్కలా ఉండి భక్తులు చామరాలు, వింజామరలు విసురుతుంటారు. మాధవరావు పొగాకును చూర్ణం చేసేవాడు. దానిని చిలుంలో పూరించేవాడు. ఆ చిలుం గొట్టాన్ని తాత్యాకు ఇచ్చేవాడు. తాత్యాబా ముందుగా దానిని పీల్చేవాడు. పొగాకు బాగా అంటుకున్న తర్వాత, దానిని అతను బాబాకు ఇచ్చేవాడు. మొదటి దమ్ము పీల్చి, బాబా దానిని మహాళ్సాపతికి ఇచ్చేవాడు. పొగ పూర్తయ్యే దాకా ఆ చిలుంను మహాళ్సాపతి, శ్యామా, తాత్యాలు ఒకరి తర్వాత ఒకరుగా వరుసగా పీల్చేవారు.

భక్తులు బాబా చేతులకు కస్తూరి, చందనం, కుంకుమ పువ్వు మొదలైన లేపనాలు రాస్తారు. మెడలో పూల దండ వేస్తారు. చేతికి సువాసనభరిత పూలగుచ్ఛం ఇస్తారు. బాబా సదా మందహాసంతో ప్రసన్నుడై ఉండేవాడు. అందరినీ సదా ప్రేమతో వీక్షించేవాడు. ఇలాంటి బాబాకు ఈ శృంగారాల్లో కోరిక ఎందుకుంటుందీ? భక్తుల ప్రేమను మన్నించటానికే బాబా వీటన్నింటినీ భరించేవాడు.

అమూల్య భక్తి సంపద ఉంది. శాంతి భూషణంగా ఉంది. ఇలాంటి బాబాకు బంగారు నగలతో, మణులతో, రత్నాల హారాలతో పనేమిటీ? వైరాగ్యమే అతనికి కంఠాభరణం. ఇక ఈ పచ్చల హారాలెందుకతనికీ? అయితే భక్తులు ప్రేమతో సమర్పిస్తున్నారు. కాబట్టి, వాటిని బాబా స్వీకరించి, వారిని తృప్తి పరుస్తున్నాడు. బంగారపు, పచ్చల ముత్యాల హారాలు, ఎనిమిది పదహారు వరుసల్లో ఉంటాయి. వాటిని పద్మాలతో అందంగా అల్లి భక్తులు బాబా మెడలో అలంకరిస్తారు. పెద్ద పెద్ద తులసీ మాలలు, సువాసనలు వెదజల్లే పొడవైన మల్లెమాలలు, బాబాకు అలంకరిస్తారు. అవి పాదాల వరకూ వ్రేలాడుతుంటాయి. విలువైన ముత్యాల హారాలు కూడా అలాగే పాదాల దాకా ఉంటాయి. బంగారు పతకంతో ఉన్న పచ్చల హారం బాబా వక్షస్థలంపై ప్రకాశిస్తూ ఉంటుంది. నుదుటి పైన నల్లని, గుండ్రని తిలకం అందంగా శోభిస్తూ ఉంటుంది. ఇలాంటి బాబాను 'ఫకీరు' అని ఎలా అంటాం? నిజంగా, తేజోమయ శ్రీ మహావిష్ణువులా, ఛత్ర చామారాదులతో, బంగారు జలతారుతో బాబా శోభిస్తూ ఉంటాడు. మంగళ వాయిద్యాలు 'జోగ్' రాగంలో మధురంగా భక్తిగానం చేస్తుంటాయి. ఆ సమయంలో బాబాకు 'పంచారతి'ని ఇస్తారు. ముందుగా పంచోపచారాలతో పూజ చేస్తారు. తర్వాత పెద్ద పంచారతి, కర్పూర



నీరాజనం ఇస్తారు. ఆరతి అయిపోయిం తర్వాత, భక్తులు ఒక్కరొక్కరే వస్తారు. బాబా పాదాలకు భక్తితో సాష్టాంగ నమస్కారం చేస్తారు. తర్వాత తమ తమ ఇండ్లకు వెళ్లిపోతారు.

తాత్యాబా బాబాకు చిలుంలో పొగాకు నింపుతాడు. అత్తరు–పన్నీరు నింపుతాడు. తర్వాత ఇంటికి వెళ్ళటానికి అనుమతిని అడుగుతాడు. బాబా, నన్ను జాగ్రత్తగా చూడు" అనంటాడు. "సరే. అలాగే వెళ్ళు. అయితే రాత్రి మధ్య –మధ్యలో నా గురించి వాకబు చేస్తూ ఉండు" అని బాబా చెబుతాడు. తాత్యా "అలాగే" అంటాడు. చావడీ వదలి ఇంటి దారి పడతాడు. భక్తులంతా వెళ్ళిపోయిం తర్వాత, బాబా తన చేతులు విదిలించుకుంటాడు. ధోవతి మీద ధోవతులు వేసుకుని, తన పడకను తానే తయారు చేసుకుంటాడు. అలా అరవై, అరవై ఐదు తెల్లని వస్త్రాలను ఒక దానిపై మరొకటి పరచుకుంటాడు. ఆ మెత్తని పడకపై బాబా పడుకుంటాడు.

ఇలా చావడీ ఉత్సవాన్ని కన్నులకు కట్టినట్లు, ఇప్పుడే జరుగుతున్నట్లు వర్ణించాను.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "చావడీ వర్ణనం"
అన్న పేరుగల ముప్పది ఏడవ (37) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - ౩౮

## హుండీ వర్ణన

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### బాబా అన్నసంతర్పణ

బాబా అన్న సంతర్పణాన్ని ముఖ్య మానవ ధర్మంగా భావించేవాడు. అన్నదానం లేని దానాలు నిరర్థకం. ముందుగా రోగులకు- బలహీనులకు, గ్రుడ్డి చెవిటి, కుంటి, మూగ, వారలకు, దీనులకు అన్నదానం చేయాలి. తర్వాత బంధువులకు, ఇతరులకు పెట్టుకోవాలి.

### బాబా స్వయంగా వండి-తినిపించడం

మశీదు ఆవరణలో ఒక పెద్ద అగ్నిస్థానం (కుంపటి) ఏర్పాటు చేశారు. ఆ పొయ్యి మీద ఒక పెద్ద పాత్రలో నిండా నీళ్లు పోసి పెట్టేవారు. కొన్నిసార్లు పరమాన్నం చేసేవారు. కొన్నిసార్లు మాంసంతో 'పులావ్' చేసేవారు. కొన్నిసార్లు చక్కెర పొంగలి లాంటిది చేసేవారు. గోధుమ పిండితో, 'ఏనగే' - 'రోడగ'లు చేసి, ఉడికే అన్నంలో వేసేవారు. బాబా మసాలాలనన్నీ తానే స్వయంగా దంచేవాడు. వాటితో రుచికరంగా భోజనం వండేవాడు. పెసరపప్పును మెత్తగా రుబ్బి, చిన్న చిన్న ముద్దలుగా అద్ది, హుండిలో వేసేవాడు.



బాబా ముల్లాను పిలిచి ఖురాన్‌లోని ఫత్తే (మంత్రాలు)ను పఠింప చేసేవాడు. విధియుక్తంగా గొఱ్ఱెను బలి (హలాల్) ఇచ్చేవాడు. రెండు హుండీ లుండేవి. ఒకటి పెద్దది. రెండవది చిన్నది.చిన్నదానిలో ఏభైమందికి సరిపోయేది. పెద్ద దానిలో వంద మందికి మించి భోజనం తయారయ్యేది. బాబా స్వయంగా అంగడికి వెళ్లేవాడు. కావలసిన సరుకులు కొనేవాడు. లెక్కలు అప్పటి కప్పుడే తేల్చేవాడు. అప్పు పెట్టేవాడు కాదు. పైకం మొత్తం చెల్లించి కొనేవాడు. ఉప్పు, మిరప, జీలకర్ర, మిరియాలు, కూరలు, కొబ్బరి, నూనె ఇలాంటి సరుకులను బాబా ఆలోచించి, అవసరమైనంత మేరకే కొనేవాడు.

మశీదులో బాబా తిరుగలి ముందు కూర్చునేవాడు. గోధుమలు-పప్పులు-జొన్నలు అన్నీ తానే విసురుకునేవాడు.హుండీ కోసం కావలసినవన్నీ తానే స్వయంగా సమకూర్చేవాడు. చివరికి మసాలాలను కూడా తానే దంచుకుని, పొడి చేసేవాడు. ఎంతో ప్రేమతో శ్రద్ధగా చేసేవాడు. పొయ్యిలో మంటను ఎక్కువ తక్కువలుగా సరిచేయటానికి తానే స్వయంగా కట్టెలను సరిచేసేవాడు. పప్పులను నీటిలో నానబెట్టేవాడు. రోటిలో రుబ్బేవాడు. ఇంగువ-జీలకర్ర-కొత్తిమీర మొదలైనవి వేసి, రుచికరమైన వంటలు తయారు చేసేవాడు. గోధుమపిండిని ముద్దగా పిసికేవాడు. చిన్న చిన్న ముద్దలు చేసేవాడు. చపాతీల వలె వత్తేవాడు. జొన్న పిండిలో మరిగే నీళ్లు, కొద్దిగా మజ్జిగ కలిపి జొన్న సంకటి లేదా అంబలి తయారు చేసేవారు. ఈ అంబలిని ఎంతో ప్రేమతో బాబా అందరికీ ఇచ్చేవాడు. ఇతర పదార్థాలు కూడా పెట్టేవాడు. హుండీలో వంటకం చక్కగా తయారయ్యేది. అప్పుడు దాన్ని దించి, మశీదులోనికి తీసుకుని వెళ్లేవాడు. ముందుగా మౌల్వీలు ఫత్తే ప్రార్థనలు చేసేవారు. ప్రార్థన అయిన తర్వాత, ఆ వంటకాన్ని బాబా మహాల్సాపతికి, తాత్యాకు ప్రసాదంగా పంపేవాడు. తర్వాత ఇతరులందరికీ తానే స్వయంగా ఆ వంటకాన్ని వడ్డించేవాడు. పేదల-దీనుల ఆకలి తీర్చేవాడు. అప్పుడు గాని బాబాకు తృప్తి కలిగేది కాదు.

వచ్చిన వాళ్ళంతా కడుపునిండా తృప్తిగా తినేవారు. అయినా బాబా 'ఇంకాస్త, ఇంకాస్త' అంటూ వారికి కొసరి కొసరి తినిపించేవాడు. ఓహో! ఆ అన్న సంతర్పణలో భోజనం చేసిన వారి భాగ్యమే భాగ్యం! బాబా స్వయంగా వడ్డించగా, తిన్నవారు మరెంతో భాగ్యవంతులు! ధన్యులు! బాబా కేవలం మాంసాహారులకే, మాంసభోజనం పెట్టేవాడు. శాకాహారులను దానిని ముట్టుకో నిచ్చేవాడు కాదు. బాబా అనాలోచిత క్రియ ఏదీ చేసేవాడు కాదు. దానిని 'ప్రసాదంగా' ఇష్టపూర్వకంగా తీసుకునే వారికే దానిని ఇచ్చేవాడు. బాబా నవ్వుతూ నవ్విస్తూ తినిపించేవాడు.

### బాబా భక్తుల మనసును నిర్వికారం చేయడం

ఇప్పుడు నాకు మరొక సంఘటన జ్ఞాపకం వస్తోంది. అది ఏకాదశి. బాబా దాదా కేల్కర్‌ను పిలిచి, "నాకు మాంసం కావాలి. కోర్హలా నుండి తెస్తావా" అనడిగాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దాదాకు కొంత పైకం ఇచ్చాడు. "నువ్వే స్వయంగా వెళ్లు. ఈ పని నువ్వే చేయాలి" అన్నాడు. అతని అసలు పేరు గణేశ్ దామోదర్ కేల్కర్. అతని పెద్ద వయసును చూసి అంతా అతన్ని దాదా అంటారు. హరి వినాయక్ సాఠేకు దాదా మామగారు. బ్రాహ్మణుడు. బ్రహ్మకర్మ నిష్ఠాపరుడు. ఆచార విచార సంపన్నుడు. సాయి యందు అత్యంత భక్తి శ్రద్ధలు గలవాడు. అహర్నిశలు గురుపాద సేవ చేస్తున్నాడతను. ధనధాన్యాదులను-వస్త్రాదులను ఇవ్వటం మాత్రమే గురుదక్షిణ కాదు. గుర్వాజ్ఞను పాలించటం, గురువును సంతోషపెట్టటమే నిజమైన గురుదక్షిణ.

దాదా గుర్వాజ్ఞను పాలించటానికి తయారయ్యాడు. బయలు దేరబోతుండగా బాబా మరల అతన్ని పిలిచాడు. "సరేలే. ఇంకెవరినైనా పంపు. నీకీ శ్రమ ఎందుకూ?" అన్నాడు. అప్పుడు దాదా పాండును పంపటానికి నిశ్చయించాడు. అప్పుడు బాబా, "సరే, ఇవాల్టికి వద్దులే" అని అతన్ని కూడా ఆపాడు.

## బాబా వర్తనం

బాబా ఒక్కమాట చెప్పాలే గాని, వంట చేయటానికి, వడ్డించటానికి గ్రామ ప్రజలంతా ప్రేమతో సిద్ధంగా ఉంటారు. కాని తానే స్వయంగా వండి, వడ్డించాలను కున్నప్పుడు, బాబా ఇతరుల కా శ్రమ ఎందు కిస్తాడూ? తనకు మాత్రం బాబా మధూకరానికి వెళ్లి, రొట్టెలు తెచ్చుకునేవాడు. వాటితోనే తృప్తిపడేవాడు.

ఇతరులపై అతను ఎప్పుడూ ఆధారపడలేదు. తానే స్వయంగా గోధుమలు, బియ్యం, పప్పులు మొదలైన సరుకులన్నీ కొని తెచ్చేవాడు. బాబా తానే స్వయంగా సంచీ పట్టుకుని బజారుకు వెళ్లేవాడు. సరుకులను బాగా పరిశీలించేవాడు. నాణ్యత గల వాటినే ఎన్నుకునేవాడు. బేరమాడే వాడు. తగిన ధర చెల్లించి కొనేవాడు. వర్తకులు వినయంతో బాబాకు సరుకులు విక్రయించేవారు. వంచించేవారు కాదు. బాబా బేరం విషయంలో, కొనుగోలు విషయంలో చాలా నిక్కచ్చిగా ఉండేవాడు. అయితే డబ్బులు చెల్లించే సమయంలో వర్తకుడు ఐదని చెబితే, బాబా పది ఇచ్చేవాడు. తనపనులను తానే చేసుకునేవాడు. ఇతరులచేత పనులు స్వీకరించే వాడు కాదు. ఇతరులు తనకు సేవలు చేయాలని ఆశించేవాడు కాదు. ఎవరినీ కోపగించే వాడు కాదు. ఇదే బాబా నిజ తత్త్వం. కాబట్టే 'హండీ' కార్యంలో అతను ఎవరి సహాయం తీసుకునేవాడు కాదు.

ఒక్క హండీ విషయమే కాదు, ఇతర పనుల విషయంలో కూడా బాబా వర్తనం ఇంతే. ధుని వద్ద నున్న కట్టెల గదిని మూడు వంతులు బాబా స్వయంగా నిర్మించాడు. మహమ్మద్ మట్టి సున్నం-పేడ-నీరు కలిపి 'మాల్' తయారు చేసేవారు. బాబా తాపీ పట్టుకుని, ఇటుకలు పేరుస్తూ గోడకట్టేవాడు. తర్వాత దానికి సున్నం కొట్టేవాడు. ఓహో! బాబా చేయని పనంటూ అసలు ఏదైనా ఉందా? మశీదు నేలను



స్వయంగా ఆవుపేడతో అలికే వాడు. కఫనీ, లంగోటాలను తానే కుట్టుకునేవాడు. ఎవరి దగ్గరినుండి ఏదీ ఆశించేవాడు కాదు.

## చేతితో వేడి వంటకాన్ని కలపటం

హండీలో వంటకం మరుగుతూ ఉండేది. అంత వేడి ఉన్న హండీలోకి, కఫనీమడచి బాబా తన చేతిని పెట్టేవాడు. ఆ వంటకాన్ని కలిపేవాడు. కాని చేయికాలిన చిహ్నం ఎక్కడా కనిపించేదికాదు. ముఖంలో వేడితాలుకు భయం- బాధలు కూడా ఉండేవి కావు.

పప్పు ధాన్యాలను బాబా స్వయంగా శుభ్రపరిచేవాడు. రాళ్ళూ, మట్టి గడ్డలు ఏరివేసేవాడు. నానబెట్టే వాడు. రోటిలో వేసి రుబ్బే వాడు. తన చేతులతో గారెలుగా వత్తేవాడు. ఆ గారెలను హండీలో వేసేవాడు. అడుగున అంటకుండా చేతితో కలిపేవాడు. వంటకం తయారు కాగానే, హండీని పొయ్యి మీద నుండి దింపేవాడు. దాన్ని 'ప్రసాదంగా' అందరికీ పంచేవాడు. హండీలోని వంటకాన్ని అందరూ తప్పనిసరిగా తినాలని బాబా ఎప్పుడూ బలవంతం చేయలేదు. 'మాకు కావాలి' అని కోరి వచ్చి వారికి మాత్రమే బాబా ఆ ప్రసాదాన్నిచ్చే వాడు. బాబా ఎవరినీ మోసం చేసి ఎరగడు.

## మూర్ఖ ఆచారాలు-బాబా వ్యతిరేకత

దాదాతో బాబా "కారాపులావ్ వండాను. దాని రుచి చూసి, అదెలా ఉందో చెప్పు" అన్నాడు. "ఆఁఆఁ చాలా బాగుంది" అన్నాడు దాదా. దాదా వృద్ధుడు, అతనికీ వంటకాలు ఉచితమని తోచలేదు. 'నువ్వసలు ఆ పులావ్‌ను కన్నెత్తి కూడా చూడలేదు. నాలుకపై పెట్టుకొనే లేదు. మరి బాగుందని ఎలా చెబుతున్నావ్?" అనడిగాడు బాబా.

"పాత్రపైన మూత తీయి. దానిలో చేయి పెట్టు" అన్నాడు బాబా. అలా అనటమే కాదు, స్వయంగా తానే అతని చేతిని, ఆ పాత్రలో పెట్టించాడు. "ఆఁ ఇక చేయి తీసేయి. గరిటెతో పళ్ళెంలో కాస్త వడ్డించుకో. సోవళా గురించి ఆలోచించకు. అలాంటి పనికి మాలిన ఆలోచనలు నీ కెందుకూ?" అని చెప్పాడు బాబా. **మనసును తమ అదుపులో పెట్టుకునే వారంటేనే బాబా కెంతో ప్రియం!**

## దాసగణూ ప్రచారం

అలా 1910కి ముందు 'హండీ'ని తరచుగా, ఎంతో ఉత్సాహంతో తయారు చేసేవాడు. ఆ తర్వాత (1910 తర్వాత) దాసగణూ ముంబాయి వెళ్లాడు. అక్కడ భజన కీర్తనలు చేసేవారు. వాటితో పాటు అతను బాబా మాహాత్మ్యాన్ని కూడా భక్తుల మనసుల్లో నాటాడు. అలా బాబా మహత్తు అందరికీ తెలిసింది. తెలిసిన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తర్వాత చిన్నా-పెద్దా అంతా శిరిడీ రావటం మొదలు పెట్టారు. వారు పంచోపచారాలతో బాబాను పూజించేవారు. మధ్యాహ్నం-సాయంత్రం కూడా వారు రకరకాల ఆహార పదార్థాలను బాబాకు నైవేద్యంగా సమర్పించేవారు. పరమాన్నం ఉండేది. సిరాపూరీ ఉండేది. చపాతీలు, కూరగాయలుండేవి. పంచామృతాలు, పచ్చళ్ళు, ఉండేవి. ఇలా రకరకాల భోజన పదార్థాలతో మశీదు నిండి పోయేది.

## యాత్రీకుల రాక

యాత్రికులు గుంపులుగా-అసంఖ్యాకంగా వచ్చేవారు. అందరూ బాబా దర్శనంకోసం పరుగులు తీసేవారు. తాము తెచ్చిన ఆహార పదార్థాలను వారు బాబా చరణాల్లో నివేదనం చేసేవారు. ఆ భోజన పదార్థాలన్నీ, ప్రసాదంగా ఎంతోమంది అన్నార్తులను తృప్తి పరిచేవి. క్రమంగా భక్తులు సాయి బాబాను ఒక మహారాజులా చూడసాగారు. దానికి తగిన సేవలు-ఉపచారాలు చేయ సాగారు. ఛత్ర చామరాలు, కిరీటాలు సిద్ధమయ్యాయి. భక్తుల సంఖ్య దినదినాభి వృద్ధి చెందింది. దానితో సంగీత వాయిద్యాలు కూడా పెరిగి పోయాయి. బాబా మహిమ అంతటా విస్తరించింది. భక్తులు అతన్ని స్తుతించసాగారు. అతని గురించి స్తోత్రగానాలు చేయసాగారు. అలా క్రమంగా శిరిడీ, యాత్రికులకు పవిత్ర పుణ్యక్షేత్ర మైంది. దీనితో ఇక 'హుండీ' అవసరమే లేకపోయింది. ఆహార పదార్థాలు భారీగా సమకూరేవి. ఫకీరులు-గోసాయిలు ఇతరులు ఎంతోమంది తినేవారు. అయినా ఆహారపదార్థాలు ఇంకా మిగిలిపోయేవి!

## ఇష్టదేవత అనాదరణ కథ

భక్తులు తమ ఇష్ట దేవతను అనాదరిస్తే, బాబా మనసు అప్రసన్న మయ్యేది. కొందరికి బాబా యెడల ఒక రకమైన విశ్వాసం, కుదిరేది. తమ విశ్వాసం రీత్యా వారు బాబాను బ్రాహ్మణునిగా దర్శించే వారు. మరికొందరతన్ని 'ముస్లీం'గా చూసేవారు. నిజానికి బాబా వర్ణాలకు- జాతులకు-మతాలకు అతీతుడు సుమా! అతని జన్మ స్థలమేదీ? అతని కులమేదీ? అతని తల్లిదండ్రులెవరూ? అతను ముస్లీమా, లేక బ్రాహ్మణుడా? - ఈ విషయాలేవి నిజంగా ఎవరికీ తెలియవు.

బాబా లెండి నుండి తిరిగి వచ్చాడు. మశీదులో కూర్చున్నాడు. అప్పటికే చాలామంది భక్తులు అక్కడ గుమిగూడి ఉన్నారు. బాబా దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. వారిలో చాందోర్కర్ కూడా ఉన్నాడు. అతను బాబాకు అత్యంత ప్రియ భక్తుడు. అతను తన బావమరది బినీవాల్‌తో కలిసి వచ్చాడు.ఇద్దరూ సాయినాథునికి నమస్కరించారు.బాబా కోపగించసాగాడు.

"నానా, ఇదేం పనీ? ఇంత కాలం నా సాంగత్యంలో ఉన్నావు. చివరికి నువ్వు ఇలా చేస్తావా?అన్నాడు."బాబా ఇలా కోపగించుకోగానే, నానా తలవంచు కున్నాడు. అతనికి ఏమీ అర్థం కాలేదు.



నానా వెంటనే బాబా పాదాలు పట్టుకున్నాడు. తన తప్పేమిటో చెప్పమని వేడుకున్నాడు. "ఇన్ని ఏండ్లు నా సన్నిధిలో గడిపావు. అయినా నీ మనసు ఇంకా మారలేదు. అదే స్థితిలో వుంది. ఎందుకు మారలేదు? అసలు నీకేమైందీ?" అని బాబాప్రశ్నించాడు. "ఔనూ, నువ్వు కోపర్‌గాంవ్‌కు చేరి ఎంత సేపైందీ? దారిలో అసలు ఏం జరిగిందీ? మధ్యలో మరెక్కడికైనా వెళ్ళావా? లేక నేరుగా ఇక్కడికే వచ్చావా? మార్గమధ్యంలో అనుకోని సంఘటన ఏదీ జరగలేదు కదా! నాకంతా వివరంగా చెప్పు అని అడిగాడు. బాబా అలా అడిగేసరికి, నానాకు అంతా జ్ఞాపకం వచ్చింది. బాబాముందు దాచి ప్రయోజనంలేదు.అందుకే మొదటినుండీ, చివరిదాకా జరిగిన విషయాన్ని మొత్తం విపులంగా చెప్పాడు. **సాయివద్ద అసత్యం నిలవదు. అసత్యాన్ని బూటకపు మాటలను ఆడినందు వల్ల సాయినాథుని కృప లభించదు. అసత్య ప్రలాపం అధఃపతనహేతువు. చివరికది మనిషిని అత్యంత దుర్గతి పాలుచేస్తుంది.**

"నిజానికి మేము ముందు శిరిడీకే రావాలనుకున్నాం. బినీవాల్ శ్రీ దత్త భక్తుడు. దత్త మందిరం మార్గంలోనే ఉంది కదా అని, ముందతను దత్త దర్శనం చేసుకుందామనుకున్నాడు. కాని నాకు శిరిడీకే ముందు రావాలన్న తొందర ఎక్కువైంది. అందుకే తిరుగు ప్రయాణంలో దత్తదర్శనం చేసుకుందామని అతన్ని వారించాను. తర్వాత గోదావరిలో స్నానానికి వెళ్లాం. స్నానం చేస్తున్నప్పుడు ఒక ముల్లు నా కాలిలో గ్రుచ్చుకుంది. దానితో మిగతా మార్గమంతా నాకెంతో బాధాకరంగా గడిచింది అని నానా వివరించాడు.

"అలా తొందరపడటం మంచిదికాదు. ఈసారి కొద్ది బాధతోనే నీకు ప్రమాదం తప్పి పోయింది అన్నాడు బాబా.

## బాబా వర్తనం

ప్రతిరోజూ భక్తులు బాబాను పూజించేవారు. ఆరతి ఇచ్చేవారు. నమస్కరించి వెళ్లిపోయేవారు. వారు వెళ్ళిపోయేటప్పుడు బాబా వారందరికీ 'ఊదీ'ని ఇచ్చేవాడు. బాబా బయటికి వచ్చేవాడు. మశీదు పిట్టగోడపై కాలు పెట్టి నిలుచునే వాడు. మశీదు ఆవరణలో భక్తులు ఎదురు చూస్తూ ఉండేవారు. తర్వాత ఒక్క రొక్కరుగా అందరూ బాబాపాదాలకు నమస్కరించేవారు. అలా పాదాలకు నమస్కరించి లేచి నిలబడేవారు. బాబావారినుదుటిన 'ఊదీ'ని పెట్టేవాడు. "ఇక పిల్లలూ-పెద్దలూ అంతా ఇండ్లకు వెళ్ళండి. భోజనం చేయండి" అని చెప్పేవాడు బాబా. బాబా ఆజ్ఞ ప్రకారం వారంతా తమ తమ గృహాలకు వెళ్ళిపోయేవారు. బాబా వెనక్కి తిరిగేవాడు. అప్పుడు పరదా వేసేవారు. ఇదీ రోజూ వారీ జరిగే కార్యక్రమం. ఆ తర్వాత పళ్ళాలు, వాటీలు (దొప్పలు), ఆడంబరం, ప్రదర్శన, ప్రసాదం పంచటం మొదలయ్యేది. అది సాయి కరస్పర్శతో పునీతమైన ప్రసాదం. ఆ ప్రసాదాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంతశాసాది గంథములకొరకు....



కొద్దిగానైనా తీసుకోవాలని భక్తులంతా గుంపులుగా ప్రాంగణంలో వేచి ఉండేవారు. బాబా గోడనానుకుని కూర్చుని ఉండేవాడు. అతనికి రెండు వైపులా రెండు వరుసల్లో భక్తులు పంక్తితీర్చి కూర్చునేవారు. తమ తమ నైవేద్యాలను భక్తులు బాబా వైపు జరిపేవారు. బాబా వాటి నన్నింటినీ ఒక పళ్ళెంలో వేసేవాడు. తన చేతులతో కలిపి వేసేవాడు.

ఆ ప్రసాదంలో అన్ని రకాల తినే పదార్థాలుండేవి. బాబా అన్నింటినీ ఒక ప్రసాదంగా కలిపివేసేవాడు. ఆ ప్రసాదాన్ని మొత్తం ముందుగా బాబా ఈశ్వరార్పణం చేసేవాడు. తర్వాత అందరికీ దాన్ని వడ్డించమనేవాడు.

భక్తులనందరినీ ఒక్కొక్కరినీ దగ్గరికి పిలిచేవాడు. కూర్చోబెట్టుకునే వాడు. ఎంతో ఆనందంతో వారికి కడుపునిండా తినిపించేవాడు.

నానాసాహెబ్ నిమోన్కర్‌ను, మాధవరావు దేశ్‌పాండేను బాబా ప్రతీరోజూ వడ్డనకు నియోగించేవాడు. అందరూ కడుపునిండా తృప్తిగా భుజించేవారు.

హేమాడ్ సాయిశరణు కోరుతున్నాడు.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో “హండీవర్ణనం”
అన్న పేరుగల ముప్పది ఎనిమిదవ (38) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణ ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥



# శ్రీ సాయీ సచ్చరిత్ర – అధ్యాయం – ౩౯

## గీతా శ్లోక వివరణం – సమాధి మందిర నిర్మాణం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

చాందోర్కర్ ఒకరోజు బాబాకు పాదసేవచేస్తూ తనలో తాను గీతా శ్లోకాలను గొణుక్కుంటున్నాడు. అప్పుడు నువ్వేం అనుకుంటున్నావో, నన్ను కూడా విననీ” అన్నాడు బాబా.

బాబా అడిగిన వెంటనే, నానా ఆ శ్లోకంలోని మొత్తం నాలుగు చరణాలను చదివి వినిపించాడు. **“తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా। ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వ దర్శినః”** ఇదీ గీతలోని ఆ మూల శ్లోకం (4–34).

### గీతకు బాబా చెప్పిన అర్థం

“నానా, ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వ దర్శినః – ఈ చరణంలో ‘జ్ఞానం’ అనే పదం ముందు కాస్త విరామం ఉన్నట్లులేదా? జ్ఞానులు, తత్త్వదర్శులు ‘జ్ఞానాన్ని’ ఉపదేశిస్తారు అని కదా అందరూ చెబుతున్నారు. ఒకవేళ జ్ఞానానికి బదులుగా ‘అజ్ఞానం’ అన్న పదం ఉపయోగిస్తే, సరి అయిన అర్థం ఏర్పడు తుందేమో! ‘జ్ఞానం’ ఉపదేశించే విషయం కాదు. జ్ఞానాన్ని ఉపదేశించటం ఎలా సాధ్యం?

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కాబట్టి జ్ఞానం అనే పదానికి వ్యతిరేక పదాన్ని అజ్ఞానం అనే పదాన్ని ఇక్కడ గ్రహించాలి. అప్పుడు సరి అయిన అర్థం కుదురుతుంది. 'అజ్ఞానం' అని అనుకుంటే, వచ్చే నష్టం ఏముంది? 'అజ్ఞానం' గురించి ఉపదేశించవచ్చు. జ్ఞానం[1] అనేది వాక్కుకు శబ్దాలకు అతీతం కదా!

కాబట్టి 'అజ్ఞానాన్ని గనక తొలగిస్తే చాలు, జ్ఞానం స్వయంగానే ప్రకాశిస్తుంది.అని బాబా నానాకు విశదీకరించాడు.

## ప్రార్థన

నానా వినయ సంపన్నుడు,"బాబా, నా అజ్ఞానాన్ని నాశనం చేసివేయి" "నాలోని దుష్ట అహం భావాన్ని, తగిన రీతిలో దండించు" "నాలోని సాత్త్వికత అంతా పైపై పటారమే. లోపల మాత్రం అనేక సంశయాలు నన్ను చిత్రహింస పెడుతున్నాయి. నేను స్వల్పమాత్రం అవమానాన్ని కూడా భరించలేకపోతున్నాను. ఇంతకన్నా 'అజ్ఞానం' మరేం ఉంటుంది? లోలోపల నేను కీర్తి ప్రతిష్టలను కోరుకుంటున్నాను. కాని పైకి మాత్రం నేను ఆధ్యాత్మిక జీవినని వేషం వేస్తున్నాను. లోపల కామక్రోధాలు రేకెత్తుతున్నాయి.ఈ 'అజ్ఞాన' నిప్పును చల్లార్చు. 'జ్ఞానం' గూర్చి ప్రవచనం నాకువద్దు. అని నానా, బాబాను ప్రార్థించాడు.

## సమాధిమందిర నిర్మాణం

బాపూసాహెబ్ బుట్టి తరచుగా కుటుంబ సమేతంగా శిరిడీకి వచ్చేవాడు. సదా సాయిచెంతనే ఉండిపోవాలని అతని ఆశయం.

ఒకసారి దీక్షిత్ వాడా పై అంతస్థులో బాపూ సాహెబ్ పడుకుని ఉన్నాడు. అప్పుడతనికి ఒక అద్భుత దర్శనం కల్గింది.అక్కడే మరో మంచంపైన మాధవరావు కూడా పడుకుని ఉన్నాడు. అతనికి కూడా అదే దర్శనం కల్గింది.బాపూసాహెబ్‌కు కల్గిన దర్శనంలో బాబా అతన్ని – నువ్వు తప్పక నీ వాడాను నిర్మించుకో. అందులో మందిరం కూడా ఉండాలి అని ఆదేశించాడు.

బుట్టి ఆగర్భశ్రీమంతుడు.వారు ఒక ప్లాను గీయించారు.ఆ ప్లానును బాబాకు చూపించారు. బాబా వెంటనే తన అనుమతిని ఇచ్చాడు. బాబా లెండికి వెళుతూ తిరిగివస్తూ ఈ నిర్మాణ కార్యాన్ని ఆసక్తిగా చూసేవాడు. కిటికీలు ద్వారాలు అమర్చే సమయంలో పరిశీలనగా ఆత్రుతగా పరీక్షించేవాడు. "ఈ ద్వారం ఇక్కడుండాలి. ఈ కిటికీ అక్కడుండాలి. ఈ తూర్పు వైపున వరండా ఉండాలి. అప్పుడు చక్కగా ఉంటుంది" అని తన చూపుడు వ్రేలితో చూపిస్తూ, బాబా సూచనలుచేసేవాడు.

బుట్టికి ఒక అంతః ప్రేరణ కలిగింది. భవంతి గర్భంలో 'మురళీధరుని' విగ్రహాన్ని ప్రతిష్టించాలని అతనికనిపించింది.



శ్యాంరావు బాబాతో "దేవా, మధ్యగదిలోని రెండు గోడలను కూల్చి వేసి మురళీధర కృష్ణమూర్తిని ప్రీతితో ప్రతిష్ఠించాలని బాపూసాహెబ్ అనుకుంటున్నాడు. నీ అనుమతి కావాలి అని మాధవరావు బాబాకు చెప్పాడు.బాబా వెంటనే తన అనుమతినిచ్చాడు. "సరే. అలాగే కానివ్వు. మందిర నిర్మాణం అయిపోయిన తర్వాత మనం వచ్చి ఇక్కడే ఉందాం" అని చెప్పాడు బాబా.

తర్వాత మధ్య గుడినిర్మాణం పూర్తయింది. వేదిక కూడా తయారైంది. మురళీధర కృష్ణమూర్తి విగ్రహాన్ని చెక్కే పనిని ఒక శిల్పికి అప్పగించారు. తర్వాత కాలం దొర్లి పోయింది. బాబాకు తీవ్రమైన జబ్బు చేసింది. మరణం తప్పదని పించింది.

అంతిమ ఘడియ వచ్చింది. "నన్ను వాడాలో పెట్టండి" అని అంతిమ క్షణంలో బాబా చెప్పాడు. బాబా దేహాన్ని అక్కడ సమాధి చేశారు వాడా సమాధి మందిరమైంది.

సాయి జీవితం అపూర్వం కదా! అగాధం కదా!! ఆ బుట్టి ధన్యజీవి భాగ్యశాలి. అతని స్వంత గృహంలో శ్రీసాయి పవిత్ర దేహం విశ్రమిస్తోంది.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో
"గీతా విశిష్ట శ్లోకార్థ వివరణం-సమాధి మందిర నిర్మాణం"
అన్న పేరుగల ముప్పది తొమ్మిదవ (39) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 40

## ఉద్యాపన కథ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### సాయికి భోజనం కథ

బాలా సాహెబ్ దేవ్ తల్లి రకరకాల వ్రతాలను ఆచరిస్తూ ఉంటుంది. ఒకసారి ఆమె అలా వ్రతాలు చేసింది. ముగింపుగా 'ఉద్యాపన' చేయవలసి ఉంది.

దేవ్ ఉద్యాపన కోసం రెండొందల మంది బ్రాహ్మణులను పిలిచాడు. బ్రాహ్మణ సంతర్పణ చేయటానికి. ఉద్యాపనకు తేదీని నిర్ణయించుకున్నాడు. బాబాను తనకు బదులుగా ఆహ్వానించమని జోగ్‌కు ఉత్తరం రాశాడు.

ముగ్గురం కలిసి వస్తాం. అని అతనికి జవాబు రాయి. అని బాబా చెప్పాడు. జోగ్ బాబా చెప్పినట్లే చేశాడు. దేవ్ ఎంతో సంతోషించాడు.

### గో సంరక్షకుని కథ

ఆ సన్యాసి ఒక గో సంరక్షణ ప్రచారకుడు. అతను స్టేషన్ మాస్టరుకు తను వచ్చిన కార్యం చెప్పాడు. స్టేషన్ మాస్టర్ "ఊర్లోకి వెళ్ళి ప్రయత్నించండి. "అక్కడ మామలేదార్ ఉంటాడు. మామలేదారు సుముఖంగా ఉంటే, మీ పని చాలా సులువవుతుంది. మీకు చందాలు దండిగా లభిస్తాయి అని చెప్పాడు. అంతలో దేవ్ మామలేదారు స్వయంగా స్టేషన్‌లోకి వచ్చాడు. సన్యాసి తాను వచ్చిన పని విషయం మామలేదారుకు వివరించాడు.

"మీరు మూడు నాలుగు నెలలు ఆగి రండి. అప్పుడు ఏమైనా దొరకవచ్చు. ఇప్పుడు మాత్రం ససేమిరా వీలుకాదు" అని దేవ్ చెప్పాడు. సన్యాసి వెళ్ళి పోయాడు. ఈ సంఘటన జరిగి నెలరోజులు దాటాయి. అప్పుడు టాంగాలో మరల ఆ సన్యాసి వచ్చాడు.

అతన్ని చూడగానే దేవ్‌కు సందేహం కలిగింది. దేవ్ ఇంటికి వెళ్ళాడు. అప్పుడు సరిగ్గా ఉదయం పదిగంట లవుతోంది. బ్రాహ్మణ సంతర్పణానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. దేవ్ మనసు అయోమయంగా ఉంది. అతన్ని చూసి, ఆ సన్యాసి, "అయ్యా, నేను డబ్బు కోసం రాలేదు. నేను భోజనం చేయడానికి వచ్చాను" అన్నాడు. ఆ మాటలు దేవ్ అనుమానాన్ని దూరం చేశాయి. "అయ్యో ఎంతమాట! రండి. రండి. మీరు మా యింట ప్రసాదం తీసుకోవటం కన్నా మించిన భాగ్యం నాకేం ఉంటుంది? ఇది మీ ఇల్లే అనుకోండి" అని ఆహ్వానించాడు. అది విని సన్యాసి, "మరి, నాతో పాటుగా మరిద్దరు వ్యక్తులున్నారు కదా!" అన్నాడు. "అంత కన్నానా! మరీ మంచిది అందరూ రండి. తృప్తిగా భోజనం చేయండి" అని చెప్పాడు దేవ్. "సరిగ్గా పన్నెండు గంటలకు వచ్చేయండి. ఆ ఇద్దరిని కూడా వెంటబెట్టుకుని రండి. మీరు సాధువులు. మహాత్ములు. మా ఇంట తప్పక భోజనం చేయాలి" అని దేవ్ చెప్పాడు.

### బాబాను దేవ్ గుర్తించలేదు

ఆ సన్యాసి సరిగ్గా పన్నెండు గంటలకు తిరిగి వచ్చాడు. అతని వెంట మరిద్దరు వ్యక్తులున్నారు. ముగ్గురూ భోజనం చేశారు. ఆ సన్యాసిని దేవ్ బాబాగా గుర్తించ లేకపోయాడు. "బాబా వస్తానని ఎందుకు రాలేదో! ఇచ్చిన మాట బాబా తప్పడు కదా! మరి ఎందుకు రాలేదు చెప్మా!" అని సందేహించసాగాడు. దేవ్ జోగ్‌కు ఒక లేఖ రాశాడు. "బాబా వస్తానని ఎందుకు రాలేదు?" ఇలా ఇచ్చిన మాట ఎందుకు తప్పాడు? అనిరాశాడు. జోగ్ ఆఉత్తరంలోని విషయాన్నంతా బాబాకువివరిం చాడు.

### బాబా మాట తప్పడు

"నన్నతడు గుర్తుపట్టకపోతే, దానికి నేనేం చేయనూ? నన్ను గుర్తించ లేనివాడు అసలు నన్నెందుకు ఆహ్వానించాలి? మరి ఇద్దరితో అతని ఇంటికి వెళ్ళాను. ముగ్గురం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తృప్తిగా భోజనం చేశాం. అది అతనికి తెలియదా? ప్రాణ్ జాయే పర్ వచన్ న జాయే. నేను ప్రాణాలనైనా వదలి వేస్తాను గానీ, ఇచ్చిన మాట తప్పనే తప్పను" అన్నాడు బాబా.

జోగ్, దేవ్‌కు జవాబు రాశాడు. అందులో అన్నీ వివరించాడు. ఆ జాబు చదువుకున్నాడు దేవ్. అతనికి ఆత్మగ్లాని ఏర్పడింది. "నా జీవితం వ్యర్థం. వ్యర్థం. అయ్యో, ఎంత నీచమైన పని చేశానూ? బాబానే శంకించానే! తప్పు పట్టానే! సిగ్గు. సిగ్గు" అని అతను వ్యధ చెందాడు.

### రచయిత ఇంటికి భోజనానికి బాబా కథ

1917వ సంవత్సరం. ఫాల్గుణ మాసం. పూర్ణిమ రోజు. తెల్లవారుజామున నాకో కల వచ్చింది. కలలో ఒక సన్యాసి వేషంలో బాబా నాకు దర్శన మిచ్చాడు. 'నే నివ్వాళ భోజనానికి వస్తున్నాను' అన్నాడు. సాయి వస్తున్నాడని తెలిసి ఎంతో ఆనందించాను.

ఏడు సంవత్సరాల నుండి నాకు సాయీ సాంగత్య భాగ్యం లభించింది. మా ఆవిడకు "ఈ రోజు హోళీ పండుగ. కొన్ని బియ్యం ఎక్కువగా పెట్టు" అని చెప్పాను. అది వినగానే "ఎందుకేమిటీ? ఏమన్నా విశేషమా?" అనడిగింది కుతూహలంగా "ఆఁ విశేషమే ఈ రోజు ఒక అతిథి వస్తున్నాడు" అని చెప్పాను నేను. "ఎవరా అతిథి!?" అనడిగింది ఆసక్తిగా మా ఆవిడకు నా స్వప్న వృత్తాంత మంతా వివరించాను. విని ఆమె విస్తుపోయింది. ఎవరైనా కలను నిజమను కుంటారా? మీ చోద్యం గానీ! అని పరిహాసంగా మాట్లాడింది.

"సరేలే, కాస్త ఎక్కువ బియ్యం పడెయ్యి. మనకు పోయేదేముంటుంది? సాయీయే వస్తే మరీ మంచిది. నా కల నిజమవు తుంది" అని ఆమెకు నచ్చ చెప్పాను. ఆవిడ చివరికి సరేనంది. హోళీపర్వం- పూజలు-అన్నీ అయిపోయాయి. మధ్యాహ్నం అయింది. భోజనం కోసం అందరికీ విస్తళ్ళు పరిచారు.

సాయీ కోసం ఒక పెద్ద పీట వేశారు. పళ్ళెం పెట్టారు. ముందుగా సాయీ పళ్ళెంలో వంటకాలు అన్నీ వడ్డించారు. తర్వాత మిగతా అందరికీ పెట్టారు. అప్పటికీ అతిథి అంటూ ఎవరూ రాలేదు.

ఆ అతిథి రాక కోసం అంతా ఎదురు తెన్నులు చూస్తున్నారు. అతిథి జాడయే లేదు! చివరికీ నాకూ సంశయం కలిగింది. అసలు వస్తాడా? ఇంకా ఎంతసేపిలా ఎదురు చూడటం? అనుకున్నాను. చివరికి తలుపు మూసి, గడియ వేశారు. నేతిని అన్నం పై వేసి, ఆహారశుద్ధి చేశారు. నైవేద్యం సమర్పించారు. భోక్తలు పూర్ణాహుతి చేయబోతున్నారు. అప్పుడు అకస్మాత్తుగా మెట్లపైన అడుగుల చప్పుడు వినిపించింది.



నేను గడియతీసి తలుపులు తెరచాను. మెట్ల మీద ఇద్దరు మనుషులున్నారు. ఒకరు అలీ మహమ్మద్. రెండవ అతను ముజవర్ అనే పేరుగల సంత్ మౌలానా! వారు లోని పరిస్థితిని చూశారు. "మమ్ములను క్షమించాలి. మీరు భోజనం చేస్తూ, మాకోసం లేచివచ్చారు. మీ వస్తువొకటి మావద్ద ఉంది. దాన్ని ఇచ్చి పోదామని వచ్చాం. మేం చాలా తొందరలో ఉన్నాం. ఈ వస్తువును తీసుకోండి. నేను మరల కలుస్తాను. అప్పుడే ఈ వస్తువు గురించి అన్ని వివరాలు చెబుతాను" అన్నాడు అలీ.

అలీ తన వద్దనున్న ఒక ప్యాకెట్‌ను బల్లపైన పెట్టాడు. విప్పదీశాడు. కాగితం తీయగానే, అంతా ఆశ్చర్యంతో కన్నులు తేలవేశారు. బాబా చిత్రపటం అది! "దయచేసి ఈ పటాన్ని స్వీకరించండి" అని అలీ వేడుకున్నాడు. సాయీ చిత్రపటం చూడగానే నా ఒళ్ళు పులకరించి పోయింది.

ఈ నెపంతో బాబా మా ఇంటికి వచ్చాడు కదా! కలలో తాను నాకిచ్చిన మాటను ఇలా నిలబెట్టుకున్నాడు కదా!

ఆ బాబా పటాన్ని నా కిచ్చి వెళ్ళిన ఆ పెద్దమనుషులు ఇద్దరు కూడా మరల పత్తా లేకుండా పోయారు. తొమ్మిది సంవత్సరాలయింది. వారి దర్శనమే కలగలేదు. చివరికి ఈసంవత్సరం అలీ కనిపించాడు. అప్పుడు అలీ ఓపిగ్గా వివరంగా ఆ పటం గురించి తెలిపాడు.

హేమాడ్‌పంత్ సాయి శరణు వేడుతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "ఉద్యాపన కథ"
అన్న నలుబదవ (40) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిః ఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆగా.తి క జ్యో.తిష నాసు నెద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 41

## భోజన వేళకు సాయి రావటం - దేవ్ జ్ఞానేశ్వరీ పారాయణం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### అలీ చెప్పిన కథ

ఇక అలీ చెప్పిన కథను చెప్పుకుందాం. అలీ చెబుతున్నాడు. "ఒకరోజు నాకో దుకాణంలో నాకు ఈ చిత్రం బాగానచ్చింది. ఆ ఫోటోను తెచ్చి ఇంట్లో గోడకు వ్రేలాడ దీశాను. ప్రతీరోజూ ఆ ఫోటోలో బాబాను దర్శనం చేసుకుంటూ ఎంతో ఆనందించేవాడిని. నేను మా బావగారి ఇంట్లో కొంతకాలం ఉండటానికి వెళ్లాను. ఆ సమయంలో మా ఇంట్లో ఎవరూ లేరు. అయితే బాగా పేరు పొందిన బాబా అబ్దుల్ రహిమాన్, మౌలాన సాహెబ్ మహమ్మద్ హుసెన్, తాజుద్దీన్ బాబా - వీళ్లంతా చిత్రాల రూపంలో మా ఇంట్లో ఉన్నారు.



బాబా అబ్దుల్ రహిమాన్ అనే సాధువు చిన్నదైన చిత్రం ఒకటి ముహమ్మద్ హుసేన్ వద్ద ఉండేది నాకతను ఆ చిత్రం కాపీ ఒకటి ఇచ్చాడు. దానిని నేను మా బావగారికి ఇచ్చాను. మా బావగారు బాబా అబ్దుల్ రహిమాన్ భక్తుడు. అతను ఆ ఫోటోను పెద్దదిగా చేయించాడు. దానిని బాబా అబ్దుల్‌కు కానుకగా ఇచ్చి, బాబా ప్రేమను పొందాలని ఆశించాడు. అతను ఆ ఫోటోకు మరికొన్ని కాపీలు తీయించాడు. వాటిని తన స్నేహితులకు పంచాడు. బంధువులకు ఇచ్చాడు. వాటిలో నాకు కూడా ఒకటి ఇచ్చాడు.

అప్పుడు నూర్ మహమ్మద్ (మా బావ) అత్యంత సుందరమైన ఈ ఫోటోను అబ్దుల్ రహిమాన్ బాబాకు కానుకగా ఇవ్వదలచి వెళ్ళాడు. అబ్దుల్ రహిమాన్ ఆ ఫోటోను చూశాడు. నూర్ మహమ్మద్ ఆశయాలను గ్రహించాడు. దానితో అతనికి మహా కోపం వచ్చింది. అతన్ని కొట్టటానికి లేచాడు. అతణ్ణి తిట్టి అవమానించి అక్కడి నుండి తరిమి వేశాడు. దీనితో అతనికి ఎంతో శోకం-చింత కలిగాయి. ఆ ఫోటో కాపీలను నీటిలో ముంచి వేయదలిచాడు.

ఆ పటాన్ని సముద్రంలో వదిలి వేశాడు. అంతటితో అతను ఆగిపోలేదు. అతను తన మిత్రుల బంధువులందరి వద్ద నుండి తాను వారికిచ్చిన పటాల నన్నింటినీ తిరిగి తీసుకున్నాడు.ఒక బెస్తవాడిని పిలిచి, ఆ పటాలనన్నింటినీ అతనికిచ్చాడు. వాటిని సముద్రంలో ముంచి వేయమని చెప్పాడు. అప్పుడు నేను అనారోగ్యంతో బాధపడుతూ, అతని ఇంట్లోనే ఉన్నాను. అతను నాతో 'ఈ పటలు కష్టాలు కొనితెస్తాయి' అన్నాడు. 'కాబట్టి వీటిని సేకరించి, నువ్వు కూడా సముద్రంలో విసర్జించు. అప్పుడే నువ్వు బాగుపడతావు. ఇది నిజం' అని చెప్పాడు. అప్పుడు నేను కూడా మా మునీం (మేనేజర్)ను పిలిపించాను. ఇంటి తాళం చెవులు ఇచ్చాను. మహాత్ముల పటాల నన్నింటినీ తెప్పించాను. వాటన్నింటినీ మా బావకు ఇచ్చాను. వాటిని సముద్రంలో నిమజ్జనం చేయమని.

రెండు నెలల తర్వాత, నాక్కాస్త ఆరోగ్యం కుదుటపడింది. నేను మా ఇంటికి వచ్చేశాను. వచ్చి చూశాక, నా కత్యంత ఆశ్చర్యం కలిగింది. గుమ్మానికి గోడపైన నేను నీకిచ్చిన సాయిబాబా పటం వ్రేలాడుతోంది! ఆ పటాన్ని చూసి నేను విభ్రాంతుడనయ్యాను! మా మునీం ఈ పటాన్ని ఎందుకు వదలి పెట్టాడో? అన్నింటినీ తెమ్మన్నాను కదా! మరి దీనిని ఒక్కదానిని ఎందుకు వదలిపెట్టాడు? అలా అనుకొని, నేను వెంటనే దానిని తీసి, బీరువాలో దాచేసాను. మా బావ గనక దాన్ని చూస్తే, దానిని తప్పక సముద్రం పాలు చేస్తాడని భయపడ్డాను. 'ఇది మా ఇంట్లో అసలుండనే ఉండకూడదు. ఉంటే ఎప్పటికైనా దీనికి ఆ గతి పడుతుంది అనుకున్నాడు.

నేను ముజవర్ ఈసమూసకు విషయమంతా చెప్పాను. మేమిద్దరం బాగా ఆలోచించి ఈ ఫోటో నీవద్దనైతే భద్రంగా సన్మానపూర్వకంగా ఉంటుందని నిశ్చ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



యించుకున్నాం. అలా అనుకుని, ఈ సాయినాథుని ఫోటోను ఆదరపూర్వకంగా నీకు కానుకగా ఇచ్చాం అన్నాడు అలీ". ఇలా ఈ ఫోటో వెనకాల ఉన్న కథంతా నాకు తెలిసిపోయింది.

## జ్ఞానేశ్వరి కథ

బాబా సాహెబ్‌దేవ్‌కు చాలా కాలంగా జ్ఞానేశ్వరిని నిత్యం అధ్యయనం చేయాలన్న కోరిక ఉంది. కాని ఏదో ఒక విఘ్నం కారణంగా, ఇతరత్రా అతను ఆ సాధన చేయలేక పోయేవాడు. అతను ప్రతిరోజూ గీతలో ఒక అధ్యాయం పారాయణ చేసేవాడు. అలాగే ప్రతీరోజూ జ్ఞానేశ్వరిలో ఒక అధ్యాయం చదవాలని అతని కోరిక. కాని ఎలాంటి ఆటంకాలు లేకుండా అతనా అధ్యయనం చేయలేక పోయేవాడు.

ఒకసారి దేవ్ మూడు నెలలు సెలవుపెట్టాడు. ముందుగా శిరిడీ వెళ్లాలని, ఆ తర్వాత తన గ్రామం పౌండ్‌లోని తన ఇంటికి వెళ్లి విశ్రాంతిగా గడపాలనుకున్నాడు. అక్కడ కూడా అతను ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలనే నిత్యం అధ్యయనం చేయగల్గాడు. కాని జ్ఞానేశ్వరిని మాత్రం చదువలేకపోయాడు. అతను జ్ఞానేశ్వరిని చదవటానికి పూనుకున్నప్పుడల్లా, అతని చిత్తంలో అనేక సంశయాలు బయలు దేరేవి! "నాకు సాయి యందు భక్తిశ్రద్ధ విశ్వాసాలున్నాయి. సాయి ఉపదేశించినప్పుడే, నేను జ్ఞానేశ్వరిని అధ్యయనం చేస్తాను. కాబట్టి, సాయి ఆదేశం లభించేవరకు నేను నిరీక్షిస్తాను" అని అతను నిర్ణయించుకున్నాడు.

దేవ్ 1914, ఫిబ్రవరి నెలలో తల్లిని చెల్లెలిని తీసుకుని శిరిడీకి వచ్చాడు. బాలక్‌రాంను కలిశాడు. బాబా అనుగ్రహాన్ని అతను ఎలా పొందగల్గాడో తెలుపమని అడిగాడతన్ని. మర్నాడు దేవ్ బాబా దర్శనం కోసం మశీదుకు వెళ్లాడు. బాబా అతన్ని ఇరవై రూపాయలు అడిగాడు. అతను సంతోషంగా ఇచ్చాడు. "నువ్వు నాకు తెలియకుండా, చినిగిన నా బట్టలను దొంగిలించావు" అని ఆరోపించాడు బాబా. "అదేమిటి బాబా, నీ బట్టలు నేను దొంగిలించటమేమిటీ? నీ బట్టల గూర్చి నాకేమీ తెలియదు" అని చెప్పాడు దేవ్. "అయితే అవి ఎక్కడున్నాయో వెదుకు" అని ఆదేశించాడు బాబా. "అసలు ఇక్కడ చినిగిన బట్టలెక్కడున్నాయి?" అని దేవ్ అడిగాడు. "ముందు వాటిని వెదకవయ్యా! దొంగతనం మంచిపని కాదు" అన్నాడు బాబా. చూడు! బాగా వెదికి చూడు. అవి ఇక్కడే ఎక్కడో ఉంటాయి" అన్నాడు బాబా. దేవ్ వెదికి చూశాడు. కాని అతనికి ఆ బట్టలేవీ కనిపించలేదు.

అప్పుడు బాబా తన కనుబొమలు ఎత్తి, అంతటా గుచ్చి గుచ్చి చూశాడు. చివరికి దేవ్ పైన తన చూపులు నిలిపి, పెద్దగా అరిచాడు. "నువ్వొక పెద్ద అబద్ధాల కోరువు. ఇక్కడ ఇప్పుడు నువ్వు తప్ప మరెవ్వరున్నారనీ! నా బట్టలను నువ్వు తప్ప మరెవ్వరు దొంగిలిస్తారు? నాకు తెలుసు. నువ్వే దొంగిలించావు. నువ్వొక దొంగవు"



అన్నాడు బాబా. "నువ్విక్కడికి ఇలా దొంగిలించటానికి వస్తావా? నీ నెత్తిజుట్టు నలుపు నుండి తెలుపై పోయిందే! అయినా నీకు బుద్ధి రాలేదు. నీ చెడు అలవాట్లు పోలేదు. గొడ్డలితో నిన్ను నరికేస్తాను. నిన్ను ముక్కలు ముక్కలుగా ఖండిస్తాను. నిన్ను చంపేస్తాను. నా నుండి ఎక్కడికి పారిపోతావో, అదీ చూస్తాను. నువ్వెక్కడికి పారిపోయినా, నేనక్కడికి వచ్చి, నిన్ను చంపేస్తాను. నువ్వు ఇంటి నుండి శిరిడీకి వచ్చింది, ఇలా నా బట్టలను దొంగిలించటానికా? నీది నువ్వు తీసుకో, నా బట్టలు నాకు తెచ్చివ్వు" అని కోప్పడ్డాడు బాబా. సాయి ముఖం కోపంతో ఎర్రబడి పోయింది. అతను దేవ్‌ను నానా మాటలంటూ తిట్టిపోశాడు. అమ్మ అమ్మమ్మలను పేర్కొంటూ నిందించాడు. ఉద్రేకంలో బాబా రుద్రుడే అయ్యాడు. బాబా తనను అలా కోపంతో తిడుతూ ఉంటే, దేవ్ అర్థం కాకుండా తెల్లమొహం వేసి, బాబానే చూస్తూండి పోయాడు. కొంత సేపటికి శాంతించాడు. "నువ్వేం చేస్తున్నావిప్పుడు" అనడిగాడు బాబా. "ఏమీ లేదు బాబా" అని చెప్పాడు దేవ్. అది విని బాబా, "అయితే ఆ గ్రంథాన్ని (జ్ఞానేశ్వరి) నిత్యం పారాయణ చేయి" అని ఆదేశించాడు. "వాడాకు వెళ్లి కూర్చో. దానిని ప్రతినిత్యం అధ్యయనం చేయి. అందరికీ చదివి వినిపించు. దాని అర్థాన్ని ప్రేమతో–భక్తితో వివరించు. నేను నీకు జరీ అంచుగల విలువైన వస్త్రాన్ని ఇవ్వాలని అనుకుంటున్నాను. అలాంటప్పుడు చినిగిన బట్టలను ఎందుకు దొంగిలిస్తావ్? నీకు దొంగతనం చేయటం అలవాటా ఏమీ?" అని దేవ్‌తో అన్నాడు బాబా. సరే. జ్ఞానేశ్వరిని చదవమని బాబా చెప్పటంతో దేవ్ అంతర్గత ఇచ్ఛ నెరవేరింది. అతను ఎంతో సంతోషించాడు.

బాబా ఆదేశం ప్రకారం, ఆ రోజునుండే దేవ్ జ్ఞానేశ్వరిని అధ్యయనం చేయటం ఆరంభించాడు. ఇతరులకు దాని అంతరార్థాన్ని – భావాన్ని వివరించ సాగాడు. అలా అతని మనసులో ఉన్న చింతంతా దూరమైంది. అప్పటి నుండి జ్ఞానేశ్వరీ అధ్యయనం నిరాటంకంగా సాగిపోయింది. "బాబా, నువ్వన్న చినిగిన బట్టలు ఏమిటో నాకు తెలిసి పోయింది. నేను బాలక్‌రాంను అడిగిన విషయాలే ఆ చినిగిన బట్టలు. అలానేనడగటం, బాబా నీ కిష్టం లేదు. అందుకే నీకు కోపం వచ్చింది. బాబా, నేనేమడిగినా, నువ్వు చెప్పటానికి సిద్ధంగా ఉన్నావు కదా! అలాంటప్పుడు మరొకర్ని నేనడగటమెందుకూ? 'నీ మనసులో ఉన్న సంకల్పాల నన్నింటినీ నేను తీరుస్తాను. ఇతరులనుండి అపహరించిన సమాచారమంతా వ్యర్థమై పోతుంది' అని నాకు తెలియజేయటానికే నువ్వలా ప్రవర్తించావు" అని దేవ్ తనలో తాను వితర్కించుకున్నాడు.

"బాబా నాకు కేవలం చదవమనే చెప్పి ఊరుకోలేదు. 1914, ఏప్రిల్ 2, గురువారం తెల్లవారుజామున నాకు కలలో సాయి దర్శనం ఇచ్చాడు. 'జ్ఞానేశ్వరీ బాగా అర్థమయిందా' అని అడిగాడు. నేను కాలేదని జవాబిచ్చాను. 'అయితే మరి ఎప్పటికి దీన్ని నువ్వు అర్థం చేసుకుంటావు?' అన్నాడు. 'బాబా, నీ అనుగ్రహం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రాప్తించనిదే, ఈ గ్రంథాన్ని చదవటం వ్యర్థకే దారి తీస్తుంది. ఇక అర్థం కావటం అంటావా, అది మరింత కష్టం అన్నాను. 'నువ్వు గ్రంథం చదువుతున్నప్పుడు, చాలా తొందర పడతావు. నా సమక్షంలో కూర్చుని చదువిప్పుడు' అని చెప్పాడు బాబా. నేను గ్రంథం తేవటానికి వెళ్లాను. అంతే నా కన్నులు తెరుచుకున్నాయి" అని దేవ్ చెప్పాడు.

హేమాడ్ భక్తిపూర్వకంగా సాయికి శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో
"భోజన వేళకు సాయి రావటం -జ్ఞానేశ్వరీ పారాయణం"
అన్న పేరుగల నలుబది ఒకటవ (41) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM





# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 42

## శ్రీ సాయినాథుని మహా సమాధి

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### శ్రీ సాయి అవతార సమాప్తి - కథ

శక సంవత్సరం 1840 (1918), దక్షిణాయనం - ప్రథమ మాసం, శుక్ల పక్షం, విజయదశమి నాడు బాబా తన దేహాన్ని విసర్జించాడు. ముస్లీం మొహర్రంలో అది తొమ్మిదవ రోజు. కత్తల్ రాత్రి.అది బుద్ధజయంతి రోజు. అది సాయిబాబా పుణ్యతిథి అయింది.పగలు 12.30 అయింది. దశమి ఘడియలు ముగిసాయి. ఏకాదశి ప్రవేశించింది. కాబట్టి బాబా నిర్వాణం ఏకాదశి రోజున జరిగింది. అది దసరాపర్వం. విజయదశమి ఉత్సవపు రోజు. అది మంగళవారం. ఆ రోజు సాయి మహాత్ముడు తన ఆత్మజ్యోతిని, పరంజ్యోతిలో ఐక్యం చేశాడు. వంగదేశంలో (బెంగాల్) అది దుర్గాపూజా సమాప్తి దినం. ఉత్తర హిందూస్థాన మంతా ఆ రోజు ఉత్సవ పర్వం.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## రెండు సంవత్సరాలకు ముందే సూచన

శక సంవత్సరం 1838, విజయదశమి నాడు, సాయంకాలం, చీకటి పడబోతుండగా, ఈ భవిష్యత్తును సూచన ప్రాయంగా తెలపటం జరిగింది. 1916వ సంవత్సరంలో, దసరా సీమోల్లంఘన[1] సమయంలో సాయంకాలం ఊరేగింపు తిరిగి వచ్చిన తర్వాత, ఈ సంఘటన జరిగింది. సాయిబాబా అందరూ చూస్తుండగానే, తన తలాపాగా ఊడదీశాడు. కఫనీ తీసేశాడు. కౌపీనం తొలగించాడు. పూర్తిగా దిగంబరంగా మారాడు. ఆ మూడింటిని, మండుతున్న ధుని మంటల్లోకి విసరి వేశాడు.

## బాబా అసలు ఎవరూ?

సాయి కన్నులు క్రోధంతో ఎర్రని నిప్పుకణాలే అయ్యాయి. బాబా భక్తులవైపు సూటిగా, తీక్షణంగా చూశాడు. "చెప్పండ్రా, ఇప్పుడు చెప్పండ్రా! నేనెవర్నో చెప్పండ్రా. నేను హిందువునా, ముస్లింనా చెప్పండ్రా" అని గర్జించాడు. "ఈ రోజు అటో ఇటో తేల్చివేసుకోండి. బాగా చూసి చెప్పండి. నేనెవడినీ? హిందువునా? యవనుడినా? పూర్తిగా పరిశీలించి స్పష్టంగా తెలుసుకోండి. మీ సందేహాల నన్నింటినీ తొలగించుకోండి" అని బాబా సింహంలా పెద్దగా గర్జించాడు. అక్కడున్న భక్తులంతా భయంతో కంపించి పోయారు. మహావ్యాధితో[1] బాధపడుతున్న భాగోజీ శిందే ధైర్యం కూడగట్టుకుని, నెమ్మదిగా బాబా వద్దకు వెళ్లాడు. అతను బాబాకు ప్రియమైన భక్తుడు. బాబా దగ్గరికి వచ్చి, భాగోజీ "బాబా, ఏమిటీ పిచ్చి పని. ఇవ్వాళ దసరా పండుగ, సీమోల్లంఘనం కదా!" అన్నాడు. అది విని బాబా సటాకాతో భూమిపై గట్టిగా కొడుతూ, "ఇదే నా సీమోల్లంఘనం" అని చెప్పాడు.

ఆ రోజు చావడి ఊరేగింపు ఉంది. అది ఎలా జరుగుతుందో నని అందరూ కంగారు పడుతున్నారు. చావడి ఊరేగింపు సాధారణంగా రాత్రి తొమ్మిదింటికి జరగాలి. కాని అప్పటికే పది దాటిపోయింది.రాత్రి పదకొండు దాటింది. బాబా కొంతవరకు శాంతించాడు. కొత్త లంగోటి, లుంగీ కట్టుకున్నాడు. కొత్త కఫనీ వేసుకున్నాడు. చావడి గంట మ్రోగింది. పల్లకీని పువ్వులతో అలంకరించారు. బాబా అనుజ్ఞతో దానిని సభా మంటపంలోకి తెచ్చారు.ఊరేగింపు బయలు దేరింది. బాబా, ఒక శుభ్రమైన మంచి తెల్లని గుడ్డను తీసుకుని, తలకు చుట్టుకున్నాడు. తన చిలుం గొట్టం, పొగాకు, సట్కా తీసుకున్నాడు. అదే సుముహూర్తం అన్నట్లుగా అతను బయలు దేరాడు.

ఈ రీతిగా, ఈ నెపంతో భవసాగర సీమోల్లంఘనం చేయటానికి దసరా యే సుముహూర్తమని బాబా సూచించాడు. ఆ పిదప బాబా మరొక్క దసరా పర్వాన్నే

1. పెద్ద రోగం = కుష్టు వ్యాధి
2. కౌపీనం = గోచిగుడ్డ



ఆనందించ గలిగాడు.ఆ తర్వాతి దసరాను సుముహూర్తంగా సంకల్పించుకుని, బాబా తన దేహాన్ని ధరణీమాతకు సమర్పించుకున్నాడు. తన దేహమనే శుద్ధ వస్త్రాన్ని ఆ రోజు యోగాగ్నిలో బాబా ఆహుతి ఇచ్చాడు. 1918వ సంవత్సరంలో, దసరా పర్వదినాన, పరమాత్మలో తన ఆత్మను ఐక్యం చేశాడు.

## రామచంద్రా దాదా జబ్బు

శిరిడీ వాస్తవ్యుడు పాటిల్ రామచంద్ర దాదా. అతనికి ఒకసారి తీవ్రంగా జబ్బు చేసింది. ఒక అర్ధరాత్రి పూట. అతనికి బాబా కనిపించాడు.పాటిల్ వెంటనే బాబా కాళ్లను చుట్టేసుకున్నాడు. "బాబా, నాకు చావు ఎప్పుడు వస్తుందీ?" అనడిగాడు "నువ్వేం ఆందోళన చెందకు నీ మృత్యుగండం తప్పిపోయింది. కాని తాత్యా[1] గురించే నా చింత అంతాను. అతన్ని రక్షించే మార్గం నాకు కనిపించటం లేదు. విజయదశమినాడు తాత్యాకు అక్షయపదం సిద్ధిస్తుంది. కాని, అతనికి ఈ విషయం చెప్పవద్దు."అని బాబా చెప్పాడు.

## తాత్యాకు జబ్బు

ఇంకా రెండు సంవత్సరాలున్నాయి. రామచంద్ర గాభరా పడసాగాడు. తాత్యాకు ఈ విషయం చెప్పలేదు.ఆ క్షణం నుండి రామచంద్ర ఆరోగ్యవంతు డయ్యాడు.తాత్యాకు జబ్బు చేసింది. ఒక వైపు తాత్యా జ్వర తీవ్రతతో ఇంటి వద్ద బాధపడిపోతున్నాడు. ఇక్కడ మశీదులో బాబా శరీరం వణికిపోతున్నది. మూలుగులు-వణుకులు పెరిగాయి.

## తాత్యా బ్రతకటం-బాబా వెళ్లిపోవటం

బాబా సూచించిన రోజూ రానే వచ్చింది. తాత్యా నాడీ చలనం మందమై పోయింది. అతను మృత్యు మూర్ఛలో స్పృహ కోల్పోయి ఉన్నాడు.అప్పుడొక పరమాద్భుతం జరిగిపోయింది. తాత్యా మరణ ప్రమాదం తప్పిపోయింది. తాత్యా పునర్జీవితుడయ్యాడు. బాబా దేహాన్ని వదలి వెళ్లాడు. పరస్పరం స్థానాలను మార్చుకున్నట్లు అనిపించింది. తాత్యా మృత్యు క్షణంలోనే బాబా దేహాన్ని వదిలాడు. బాబా తన భవిష్యత్తును ఇలా ముందే సూచించాడు. ప్రాణం ఇచ్చి, బాబా స్వయంగా ప్రాణాలు కోల్పోయాడని జనులంటారు. కాని వాస్తవం ఏమిటో బాబాకు మాత్రమే తెలుసు.

## దాసగణూకు దర్శనం

రాత్రివేళ బాబా తన మర్త్యదేహాన్ని వదలి పెట్టాడు. ఆ మర్నాడు తెల్లవారు జామున బాబా ఫండరిపురంలో దాసుగణూకు స్వప్నదర్శనం ఇచ్చాడు. "మశీదు

1. తాత్యా గణపత్ పాటిల్ కోతే

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కూలిపోయింది. శిరిడీలోని కిరాణా వర్తకులు తైల వర్తకులందరూ నన్నెంతగానో బాధలు పెట్టారు. అందుకే నేను ఆ శిరిడీని వదలి వెళ్లిపోతున్నాను.అని చెప్పాడు. అప్పుడే శిరిడీ నుండి అతనికో ఉత్తరం వచ్చింది. దానిలో బాబా మహాసమాధి వార్త ఉంది. ఆ కబురందుకుని గణూ వెంటనే శిరిడీకి వెళ్లిపోయాడు.

## లక్ష్మీకి దానం-నిర్యాణంలో బాబా వర్తనం

ఉదయం 9.30 లేదా 10 గంటలప్పుడు నిర్యాణ సమయం ఆసన్నమైంది. అప్పుడు బాబా లేచి కూర్చున్నాడు.బాబా తన కఫనీ జేబులో కుడిచేయిని పెట్టాడు. లక్ష్మి అనే సులక్షణురాలు ఉంది. ఎంతో జాగ్రత్తగా ఆమె చేతిలో కొంత పైకం దానం చేశాడు.

## లక్ష్మీ, బాబాకు అనన్య భక్తురాలు

దినంలో సాయిదర్బారు, అందరికీ తెరచి ఉండేది. సాధారణంగా ఎవరినీ వద్దనేవారు కాదు. కాని రాత్రివేళ మాత్రం గట్టి నియమాలుండేవి. సాయం సభ ముగియగానే, అందరూ తమ ఇండ్లకు వెళ్లేవారు. తర్వాత మర్నాడు సూర్యోదయం వేళలోనే మశీదుకు వచ్చేవారు. అయితే భగత్ మహాళ్సాపతీ, దాదా కేల్కర్, లక్ష్మి – ముగ్గురూ అనన్య భక్తి కారణంగా, రాత్రి కూడా వారు మశీదులో ఉండేవారు. అందుకు బాబా అభ్యంతరం ఉండేదికాదు. ఈ లక్ష్మి ప్రేమతో బాబాకు ప్రతీ రోజూ భాక్రిలు, కూరలు సమయానికి పంపించేది.ఒకరోజు సాయంకాలం బాబా గోడకు ఆనుకుని, తన ఎదను కట్టడాకు ఆనించి కూర్చున్నాడు. అప్పుడే లక్ష్మి అక్కడికి వచ్చింది.ఆమెతో "లక్ష్మీ, నాకు ఆకలిగా ఉందమ్మా" అన్నాడు బాబా.ఆమె వెంటనే భాక్రీలు తయారు చేసుకుని వచ్చింది. బాబా ముందు పెట్టింది. బాబా ఆ భోజనం పళ్లేన్ని తీసుకుని, దానిని ఒక కుక్క ముందు పెట్టాడు. "బాబా, ఇదేం పనీ?" అని లక్ష్మి అడిగింది. "నేను పరుగు పరుగున వెళ్లి, కష్టపడి త్వరగా తయారు చేసుకొచ్చిన భాక్రీలను కుక్కకు పెడుతున్నావా? ఇదేం పని బాబా?" అని అడిగింది.

## జీవులన్నింటి ఆకలే, బాబా ఆకలి

అదంతా విని బాబా,"ఈ కుక్క ఆకలి తీర్చటం, నా ఆకలి తీర్చినట్లే సుమా! అన్ని ప్రాణులకు ఆకలి బాధ ఉంటుంది.ఆకలితో బాధపడే వారికి అన్నం పెట్టి ఎవరు వారి ఆకలిని చల్లారుస్తారో, వారు నిజంగా నా ఆకలి తీర్చినవారే అవుతారు" అన్నాడు బాబా.లక్ష్మి భాకర్ తేవటంలో ఆలస్యం చేస్తే, అది భోజన సమయం మించినా, బాబా తన నోట ఒక ముద్దను కూడా పెట్టుకునే వాడు కాదు.

ప్రతీరోజూ బాబా 'సేమ్యా' కోసం చూసేవాడు. లక్ష్మి ప్రతిరోజు మధ్యాహ్నం సేమ్యా చేసి తెచ్చేది.బాబాకు పెట్టి తాను కూడా తినేది. బాబా చాలా కొద్దిగానే తినేవాడు. మిగిలినదంతా రాధాకృష్ణబాయికి పంపించేవాడు.



## లక్ష్మికి తొమ్మిది రూపాయలు

బాబా తన అంతిమ శ్వా వదలబోతున్న క్షణమది. ఆ స్థితిలో బాబా తన జేబునుండి ఒకసారి ఐదు రూపాయలు రెండవసారి నాలుగు రూపాయలు ఆమె చేతుల్లో పెట్టాడు. ఇది బాబా చివరి కార్యం. బాబా ఈ తొమ్మిది రూపాయలతో శిష్యుడు, పరమార్థాన్ని సాధించాలంటే ఎలా ప్రవర్తించాలో, ఆ విషయాన్ని సూచించాడు.1 అమాని – 2 దక్షుడు – 3 మాత్సర్యం లేనివాడు – 4 మమత్వం లేనివాడు – 5 గురుసేవా పరుడు – 6 పరమాత్మ జిజ్ఞాసా తత్పరుడు – 7 నిశ్చలుడు – 8 అసూయ లేనివాడు – 9 వాచాలత్వం లేనివాడు – ఈ తొమ్మిది లక్షణాలు శిష్యుని కుండాలి. ఇదే సాయి మహారాజ్ ఉద్దేశం.

## అందరినీ పంపివేసి, వెళ్లినబాబా

అలా అందరినీ అప్రమత్తం చేసి, బాబా మధ్యాహ్న భోజనం కోసం తనకు దగ్గరైన వారిని పిలిపించాడు. అయితే వచ్చిన గ్రామస్థులలో ఒకరిద్దర్ని మాత్రం ఉండమని మిగతావారిని పంపించివేశాడు. వారు అన్యమనస్కంగానే వాడాకు వెళ్లిపోయారు. తినటానికి కూర్చున్నారు. అయితే వెంటనే వారిని తిరిగి రమ్మని పిలుపు వచ్చింది. వారు తమ భోజనాలను మధ్యలోనే వదలి వేసి, పరిగెత్తి వెళ్లారు. కాని అప్పటికే బాబా స్వస్థానానికి వెళ్లిపోయాడు. వారు బాబాను తుదిసారి చూడలేక పోయారు.బాబా శరీరం బయాజీ (అప్పాకోటే) ఒడిలో విశ్రాంతి తీసుకుంటోంది.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "శ్రీ సాయినాథ నిర్యాణం"
అన్న పేరుగల నలుబది రెండవ (42) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 43

## అంత్యక్రియల సమస్య, లక్ష్మణ్ మామ స్వప్నం , పూజ

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాధాయ నమః ॥

### బాబా అంత్యక్రియల గురించి తగాదా

బాబా దేహానికి అంత్యక్రియల గురించి గ్రామస్థులు, భక్తులందరూ చర్చించుకోసాగారు. అంత్యక్రియలు ఏ రకంగా చేయాలన్నది వారికేర్పడిన సమస్య. బాబా దేహాన్ని ఎక్కడ సమాధి చేయాలీ? అన్న విషయం గురించి 36 గంటలు చర్చిస్తూ కూర్చున్నారు. హిందువులు బాబా శరీరాన్ని తాకకూడదని కొందరన్నారు. ఆ శరీరాన్ని ఊరేగింపుగా తీసుకవెళ్లి, ఒక ముసల్మాను దర్గాలో పెట్టాలని అన్నారు. మరికొందరు బాబా శరీరాన్ని, బయలు ప్రదేశంలో ఖననం చేయాలని, దానిపైన అందమైన సమాధి కట్టాలని అన్నారు. కాని బాబా, ఈ దేహాన్ని వాడాలో పెట్టండి అన్నాడు కదా! రామచంద్ర పాటిల్ నిక్కచ్చి మనిషి. అతను గ్రామాధికారి. అతను గ్రామస్థులతో "మీ అభిప్రాయాలు ఏవైనా సరే, మేము వాటిని అంగీకరించము. సాయి శరీరాన్ని వాడాలో తప్ప మరెక్కడా ఉంచకూడదు" అన్నాడు.



### లక్ష్మణ్ మామ పూజ

లక్ష్మణ్ మామా ఇంట్లో గాఢంగా నిద్రపోతున్నాడు. తెల్లవారుజామున అతనికి ఒక కల వచ్చింది. బాబా అతని చేయి పట్టి, 'లే, లే, వెంటనే రా' అని చెప్పాడతనికి. "బాపూ సాహెబ్ ఈ రోజు రాడు. నేను చనిపోయినానని అతను నమ్ముతున్నాడు. కనీసం నాకు కాకడ ఆరతి నువ్వయినా ఇవ్వు, పూజచేయి" అని చెప్పాడు బాబా. వెంటనే, ఎప్పటి మాదిరే పూజాసామాగ్రినంతా తీసుకుని లక్ష్మణ్ మామా సరి అయిన సమయానికి వచ్చాడు, పూజకు సిద్ధమయ్యాడు. ముందుగా సాష్టాంగ దండప్రణామం చేశాడు. బాబా ముఖానికున్న వస్త్రాన్ని తొలగించాడు. బాబా చేతులను-పాదాలను కడిగాడు. ఆ పాద తీర్థాన్ని గ్రహించి ఆచమనం చేశాడు. తర్వాత యథావిధిగా పూజ చేశాడు. అక్కడున్న మౌలీలు, ముస్లీంలు అతను బాబా శరీరాన్ని ముట్టకూడదంటూ నిరోధించారు. కాని మామవారిని పట్టించుకోలేదు. బాబా కుడిచేతి పిడికిలిని మామ తెరిచాడు. ఆ చేతిలో పాన్‌బీడా-దక్షిణలు పెట్టాడు. మొదటి లాగే బాబా శరీరాన్ని వస్త్రంతో కప్పివేశాడు. తర్వాత వెళ్లిపోయాడు. తర్వాత, బాబాకు ఎప్పటిలాగే బాపుసాహెబ్ జోగ్ మధ్యాహ్న ఆరతి నిచ్చాడు.

దీన హేమాడ్ బాబాకు అనన్య శరణాగతుడౌతున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "శ్రీ సాయినాథ నిర్యాణం"

అన్న పేరుగల నలుబది మూడవ (43) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥

॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥

॥శుభం భవతు ॥ హరిః ఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

...మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 44

**బుట్టీవాడాలో మహాసమాధి - ఇటుక విరుగుట - మూడురోజుల యోగసమాధి - బాబా అసలు ఎవరు?**

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాధాయ నమః ॥

## బుట్టివాడాలో బాబా సమాధి

చిట్టచివరికి బాబా దేహాన్ని బుట్టివాడాలోని పవిత్రమైన పెద్ద గదిలో సమాధి చేయటానికి నిశ్చయించారు. అక్కడ భగవాన్ కృష్ణుని (మురళీధరుని) విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనుకున్నారు.

బాబా స్వయంగా మురళీధరుడయ్యాడు.హిందువులు, ముస్లీంలందరూ కూడా, ఈ నిర్ణయానికి ఆనందించారు.



## ఇటుక విరుగుట

బాబా తన దేహాన్ని విసర్జించే ముందుగా కొన్ని అపశకునాలు కనిపించాయి. అవి రాబోయే మరణాన్ని సూచించాయి. వాటిలో ఒక్కటి మాత్రం చెబుతాను. బాబావద్ద చాలా సంవత్సరాలుగా ఒక పాత ఇటుక ఉండేది. దానిపైన అతను చేతిని ఆనించి, ఒక యోగముద్రలో కూర్చునేవాడు.అనుకోకుండా ఈ సాధనకు అంతరాయం ఏర్పడింది. బాబా మశీదులో లేని సమయంలో, ఒకరోజు ఒక కుర్రవాడు మశీదునేలను శుభ్రంగా ఊడుస్తున్నాడు. ఇటుక క్రింద ఉన్న చెత్తను ఊడ్చటానికి, ఆ అబ్బాయి, ఒక చేతితో ఆ ఇటుకను పైకి ఎత్తాడు. ఆ ఇటుక పిల్లవాని చేతినుండి జారిపడిపోయింది. పెద్ద చప్పుడుతో టప్‌మంటూ అది రెండు ముక్కలైంది. ఇటుక విరిగిన చప్పుడు విని, “ఇటుక కాదయ్యా, నా ప్రారబ్ధం ముక్కలైంది” అన్నాడు బాబా. అలా అని, బాబా చాలా ఆందోళన చెందాడు.

“దాని సహకారంతో నేను ధ్యానంలో ఉండేవాడిని. అది నాకుప్రాణం కన్నా ఎంతో ప్రియం. నాకు తోడూ నీడా లాంటి, నా సహవాసి అయిన ఇటుక విరిగిపోయింది. ఇక నేను కూడా ఉండను. అంటూ, బాబాశోకిస్తూ ఉండి పోయాడు.

MOHANPUBLICATIONS.COM

## మూడు రోజుల బాబా సమాధి

మార్గశీర్ష శుద్ధ పౌర్ణిమ (32 సంవత్సరాల క్రితం) రోజున 48వ ఏట బాబాకు ఆస్త్మా జబ్బు పట్టుకుంది.ఈ శారీరక బాధను భరించటానికి, బాబా తన ప్రాణాన్ని పైకి లేపి, సమాధి స్థితుడయ్యాడు. “నేటి నుండి మూడు రోజుల వరకు నేను నా ప్రాణాన్ని పైకి లేపి, సమాధి స్థితుడనౌతున్నాను. నన్ను ఎవరూ లేపవద్దు” అని బాబా చెప్పాడు. “ఈ సభా మంటపంలో ఆ మూలలో గోయి త్రవ్వండి- అందులో నన్ను పెట్టండి” అని బాబా తన చూపుడు వ్రేలితో చూపించాడు. మహాళ్సాపతిని చూస్తూ, “మూడు రోజులవరకు నువ్వు నన్ను నిర్లక్ష్యం చేయవద్దు” అని ఆదేశించాడు. “ఆ స్థలంలో రెండు జెండాలను, దీనికి సూచనగా పాతిపెట్టు” అని చెప్పి, బాబా తన ప్రాణాన్ని పైకి లేపాడు. చూస్తుండగానే, బాబా మెలికలు తిరిగి, చివరికి బాహ్యస్పృహ కోల్పోయాడు. మహాళ్సాపతి బాబాను తన ఒడిలో పెట్టుకున్నాడు. ఇతరులంతా ఆశను కోల్పోయారు.

మహాళ్సాపతి అప్రమత్తుడై ఉండి పోయాడు. రాత్రీ-పగలూ సాయి శరీరాన్ని జాగ్రత్తగా కాపాడసాగాడు. సాయి స్వయంగా ఆదేశించినప్పటికీ, సమాధి గొయ్యిని త్రవ్వటానికి ఎవరికీ ధైర్యం చాలలేదు.

రెండు రోజులు అలా గడిచిపోయాయి. బాబా స్పృహలోకి రాలేదు. మౌలీలు, మౌలానాలు, ఫకీర్లు వచ్చారు. అప్పాకులకర్ణీ, కాశీరాం కూడా వచ్చారు. బాబా తన పరమ స్థానానికి చేరుకున్నాడని నిర్ణయించారు. కాబట్టి బాబా దేహానికి చిరవిశ్రాంతిని కలిగించాలని అనుకున్నారు. “బాబా చూపించినచోట సమాధి గొయ్యి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



త్రవ్వండి. అందరినీ పిలవండి. సమయానికి అంత్యక్రియలు చేయండి. అన్ని ఏర్పాట్లు చేయండి" అన్నారు.

అలా అంత్యక్రియలు చేయాలీ, చేయకూడదు – అంటూ చర్చలు కొనసాగుతూ పోయాయి. అంతలో మూడు రోజుల సమయం కూడా అయి పోయింది. ఆ తెల్లవారు జామున, మూడు గంటలప్పుడు, శరీరంలోకి ప్రాణం తిరిగివస్తున్న సూచనలు కనిపించాయి! నెమ్మది నెమ్మదిగా బాబా కన్నులు తెరచు కున్నాయి. శరీరంలో పులకింతలు కలిగాయి. అవయవాలు కదలి విరుచుకున్నాయి. శ్వాస మరల ఆడటం మొదలైంది. కడుపు కదల సాగింది. బాబా ముఖంలో చిరుమందహాసం వెలిగింది. కనురెప్పలు టపటపలాడాయి. స్పృహరహిత స్థితి పోయింది, మెలకువ స్థితి రాసాగింది. తాను విస్మరించిన దేహాన్ని మరల స్మృతికి తెచ్చుకుంటున్నట్లుగా బాబా కనిపించాడు. సాయి పూర్తిగా స్పృహలోకి వచ్చాడు. అది చూసి అందరికీ పరమానందమైంది. భక్తులు ఆశ్చర్య చకితులయ్యారు. భగత్ బాబా ముఖాన్ని కుతూహలంగా చూశాడు.

MOHANPUBLICATIONS.COM

## సాయిబాబా అసలు ఎవరు?

బాబా అంటే ఎవరని మీరనుకుంటున్నారూ? రక్తమాంస అస్థియుతమైన ఈ స్థూల శరీరమే బాబా అనుకుంటున్నారా? మూడున్నర మూరల ఈ పంచభూతాత్మక దేహసంఘాతాన్నే బాబా అనుకుంటున్నారా? ఈ ఇంద్రియాలతో కూడిన తనువునే బాబా అనుకుంటున్నారా? అయితే ఈ అభిప్రాయాలను శాశ్వతంగా తొలగించుకోండి. బాబా ఈ దేహం కాదు. అతను ఈ దేహం నుండి, ఈ దేహేంద్రియ సుఖాల నుండి సర్వదా ముక్తుడై ఉన్నాడు. బాబాకు ఒక రూపం అంటూ లేదు. బాబా నామరూపాలకు అతీతుడు.

## సాయికి ఏం కావాలి?

సాయి ఈ విశ్వమంతా వ్యాపించి ఉన్నాడు, అందరి హృదయాల్లో నిండి ఉన్నాడు. సాయి మన అంతరంలో – బాహ్యంలో కూడా ఉన్నాడు. సాయి మన అంతర్యామిగా సదా సర్వదా ఉంటాడు. సాయికి 'పరమప్రేమ' కావాలి. అదే అతని ఆకలి. సాయి నిత్యుడై సనాతనుడై ఉన్నాడు.

## మసీదులో బాబా ఫోటో

మశీదులో, అత్యంత ప్రేమానురాగాలతో బాబా ఫోటోను పెట్టారు. అది రంగుల చిత్రం. బాబా మామూలుగా ఎలా కూర్చునేవాడో, అలా చిత్రించారు. **ఈ సజీవచిత్రాన్ని శ్యామ్‌రావ్ జయ్‌కర్** చాలా శ్రద్ధతో చాలా అందంగా చిత్రించాడు.



## జోగ్ వైరాగ్య కథ – బాబా బోధ

"బాబా, నేనింకా మామూలు స్థితిలోనే ఉన్నానేమిటీ? నేను స్వస్థితిని ఎప్పుడు పొందగలను?" అని ఒకసారి జోగ్ బాబాను అడిగాడు. "దేవా, నేను అనేక సంవత్సరాలుగా అనన్య చిత్తంతో నిన్ను సేవించాను. కాని ఈ చపల మనసు శాంతించటం లేదు. ఎందుకు బాబా?అని ప్రశ్నించాడు. సాయి సమర్థుడు, అతని భక్తినివేదనను విన్నాడు. ఎంతో ప్రేమతో జోగ్‌ను సమాధాన పరిచాడు. "నీ దుష్ట సంస్కారాలు నాశనమవుతాయి. నీ పుణ్య–పాప కర్మలు భస్మమౌతాయి. నువ్వు చంకలో జోలె కట్టుకుని, భిక్ష మెత్తటం చూసినప్పుడు, నిన్ను భాగ్యవంతునిగా భావిస్తాను. ఉపాధిగతమైన విఘ్నాల నన్నింటినీ దాటి, భగవంతుని ధ్యానంలో సదా లీనమైనప్పుడు, సర్వ ఆశాపాశాలను, రాగాదులను త్రెంపివేసుకున్నప్పుడు, నిన్ను నేను భాగ్యవంతునిగా భావిస్తాను. నువ్వు సర్వ విషయాసక్తులనూ త్యాగం చేయాలి. ద్వైతభావాన్ని విసర్జించాలి. జిహ్వా–ఉపస్థలపైన నియంత్రణ కలిగి ఉండాలి. అప్పుడు నిన్ను నేను భాగ్యవంతునిగా భావిస్తాను" అని బాబా చెప్పాడు.

కొంతకాలానికి బాబా మాటలు నిజమయ్యాయి. సద్గురువు అనుగ్రహం వల్ల, జోగ్ విరక్తుడయ్యాడు. అతనికి పిల్లలెవరూ లేరు. కాబట్టి అతనికి సంతానాసక్తి ప్రశ్నేలేదు. అతని భార్య దివంగతురాలైంది. అతను సన్యాసం గ్రహించాడు. సన్యస్థుడై అతను బ్రహ్మములో లీనమైపోయాడు.

## బాబా బోధ

బాబా దీనదయాళుడు. భక్త కళ్యాణ తత్పరుడు. అతను నిరంతరం తన భక్తులకు, శిరిడీలో బోధామృతాన్ని పంచిపెట్టాడు."నన్ను అనన్యంగా ప్రేమించే వారు, నన్నెప్పుడూ తమ ఎదుట దర్శిస్తూనే ఉంటారు. నిరంతరం వారు నన్నే చింతన చేస్తుంటారు. నాలో పూర్తిగా లయించిపోతారు.

అలాంటి వారుండే చోట నేనుంటాను. నన్ను పూర్తిగా శరణాగతి చేయాలి. నన్ను నిరంతరం స్మరించాలి. అప్పుడు నేనతనికి ఋణగ్రస్తుడనౌతాను. అతన్ని ఉద్ధరించి, నేను ఋణవిముక్తుడ నౌతాను. నా కోసమే పరితపించే నా భక్తుల యోగ క్షేమాలను నేనే చూసుకుంటాను. వారికన్నా మించిన భక్తులు నా కెవరూ ఉండరు. నేను వారి ఆధీనంలో వర్తిస్తాను. తల్లీ– తండ్రీ–బంధువులు–స్నేహితులు– ఆప్తులు–ఆత్మీయులు–భార్య– బిడ్డలు–వీరందరి నుండి పరాఙ్ముఖులైన వారే నా పాదాలయందు అనురక్తు లౌతారు.

అన్ని రకాల అహంకారాలను వదిలిపెట్టి నన్నే శరణు పొందాలి. నేను మీ హృదయాంతర్యామిని. అప్పుడు మీ అజ్ఞానం శీఘ్రమే నశిస్తుంది. అవిద్య కారణంగా దేహబుద్ధి జనిస్తుంది. దేహబుద్ధి కారణంగా ఆధివ్యాధులు ప్రాప్తిస్తాయి. ఈ అవిద్యయే విధినిషేధానికి దారితీస్తుంది. ఈ అవిద్యయే ఆత్మసిద్ధికి ఆటంక మౌతుంది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నేను మీ హృదయాంతరవాసినై ఉన్నాను. మనం అప్రయాసంగా కలుసుకోగలం.మీరు నా తత్త్వాన్ని శరణువేడాలి. 'నీవు-అతడు' అనేదంతా 'నేనే' నని గ్రహించాలి. ఈ 'నేను'ను సృష్టిలోని సర్వప్రాణులయందు చూడాలి. ఈ 'నేనే' స్వాత్మ. 'నేను' తప్ప ఈ లోకంలో మరేది లేదు.ప్రాపంచిక కర్మకలాపాల ద్వారా ఉదయించే అహం-అభిమానాలనే బంధాలకు జ్ఞానులు దూరంగా ఉంటారు. అవి వారిని ప్రలోభపరచవు. స్వస్వరూప ధ్యానం నిరంతరం నిశ్చలంగా చేసే వారికి చిత్తాన్ని సుస్థిరంగా ఉంచే వారికి సమాధిలోకి వెళ్లటం-రావటం అనేది అవసరం లేదు" అని బాబా చెప్పేవాడు.

బాబా, "ఒకర్ని ఎవరైనా నిందిస్తే, అతను నన్నే నిందించిన వాడౌతాడు. నా గుండెల్ని చీల్చిన వాడౌతాడు" అంటూ పదే పదే చెప్పేవాడు. "ఎవరైనా, మరొకర్ని అనరాని మాటలంటూ తిడితే, అతను నన్నే బాధపెట్టిన వాడౌతున్నాడు. అవమానాలను సహించి ఉండే వారంటే, నా కెంతో ఇష్టం" అనేవాడు బాబా. ఇది పరమ బోధామృతం. ఎంతో శ్రేయోదాయకం.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "శ్రీ సాయినాథ నిర్యాణం"
అన్న పేరుగల నలుబది నాలుగవ (44) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥



# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 45

## శ్రీ గురు చరణ మహిమ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### సాయి భజన-భక్తి-పూజ

మన చిత్తవృత్తి సంసార నివృత్తం కానట్లయితే, మన మనసులు భగవంతుని యందు ప్రీతివంతం - భక్తిమయం కానట్లయితే, ఇక అంతకన్నా దుర్గతి మనకేం ఉంటుంది? ఎవరైనా నిజంగా సాయి చరణాసక్తు లౌతారా? నిత్యం సాంసారిక జీవితంలోనే సహకరించేవారు, మనకు పారమార్థిక జీవితంలో ఏం సహకరిస్తారు? వారు భార్య కావచ్చు, భర్త కావచ్చు, మామ కావచ్చు, తండ్రి కావచ్చు, కుమారుడు కావచ్చు, ఎవరైనా సరే, పారమార్థిక మార్గంలో మనకెవరూ ఏ విధంగానూ సహకరించరు. మాతా పితలు మమతావాత్సల్యాలు చూపుతారు. కుమారులు విత్తాన్ని-వారసత్వాన్ని కోరుకుంటారు. తన భార్య తన సుమంగళిత్వాన్ని కాపాడుకోవాలనే చూస్తుంది. ఇలా ఎవరికి వారు తమ తమ స్వార్థాలనే చూసుకుంటారు. ఎవరు కూడా మనకు పారమార్థిక మార్గంలో సహకరించరు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## పారమార్థిక సాధన

పారమార్థిక మార్గంలో మనకు మనమే సహకరించుకోవాలి. వేరుగతి లేదు. నిత్యానిత్య వివేకం చేసుకోవాలి. ఐహిక ఆముష్మిక ఫలభోగాలను త్యాగం చేయాలి. శమదమాది షట్క సంపత్తిని సాధించాలి. ముముక్షుత్వం కలిగి ఉండాలి. ఇదే మోక్షానికి ఏకైక సాధనం. ఈ సాధనా చతుష్టయం గలవారు ధన్యులు. ఇతరులపై ఆధారపడి ఉండకూడదు. దృఢమైన ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి.

## నవనాథులు

కాకా దీక్షిత్, నిత్యం నియమంగా భాగవతాన్ని పారాయణ చేసేవాడు. నిత్యనియమాను సారంగా ఒక రోజు దీక్షిత్ భాగవత పారాయణ చేస్తున్నాడు. ఋషభ దేవుని వంశపు నవ దీపాల (నవనాథుల) గురించి కథ నడుస్తోంది.

## కాకా ఆవేదన - శ్యామ సమాధానం

"ఈ భక్తిని ఆచరణలో పెట్టటం ఎంత కష్టమో కదా! మనలాంటి మూఢులకు అంతటి భక్తి శక్తి ఉంటుందా? భక్తి ఎప్పుడైనా కలుగుతుందా? నాకిక తరుణోపాయం ఏదీ?అని కాకా చెప్పాడు. కాకా సాహెబ్ ప్రేమగల భక్తుడు. అతని మనసు స్థిమితం కోల్పోయి, అశాంతి పాలయింది. ఆ నవనాథుల భక్తి ప్రపత్తులు ప్రబలంగా - శక్తిమంతంగా ఉండవచ్చు. మనది మాత్రం ఏమైనా తక్కువా? మనకు బాబా యందుప్రేమ - భక్తి లేవంటావా? అని మాధవరావు చెప్పాడు.

## ఆనందరావు కల

కాని కాకా ఆ నవయోగుల భక్తి చాలా ఉత్కృష్టమైనదని తన కంత భక్తి లేదని మధన పడసాగాడు. ప్రాతఃకాలమే ఆనందరావ్ పాఖాడే వచ్చాడు. ఆనందరావు మాధవరావు ప్రక్కనే కూర్చుని తాను కన్న ఒక అద్భుతమైన కల గూర్చి చెప్పాడు. ఒక వైపు పారాయణ కొనసాగుతోంది. మరోవైపు వీరిద్దరూ గుసగుస లాడుకుంటున్నారు. వీరి మాటల కారణంగా, పారాయణానికి భంగం ఏర్పడింది. పారాయణాన్ని ఆపివేశారు. కాకాసాహెబ్ వారిద్దరి వైపు చూశాడు. "మీరిద్దరూ ఇంత సంతోషంగా ఏ విషయం గూర్చి మాట్లాడుకుంటున్నారు. ఏమిటా అద్భుత విషయం? మాకూ చెప్పండి. మేమూ విని ఆనందిస్తాం" అని అన్నాడు వారితో. అప్పుడు మాధవరావు, "నిన్న నీకో సంశయం కలిగింది కదా! ఇదిగో దానికి జవాబు ఇప్పుడు ఇక్కడ లభించింది. మోక్షానికి కావలసిన భక్తి లక్షణాలు మన కిలా అతి శీఘ్రంగా తెలిసాయి" అన్నాడు కాకాతో. "పాఖాడే స్వప్న కథ విను. అతనికి బాబా తన దర్శనం ఎలా ఇచ్చాడో తెలుసుకో. నీ సంశయం తీరుతుంది. గురుపదవందన భక్తి ఒక్కటే చాలు" అన్నాడు మాధవరావు.



## కలలో బాబా

తన కలను వివరించసాగాడు. "నేను సముద్రంలో నడుము లోతు నీటిలో నిలబడి ఉన్నాను. అప్పుడు హఠాత్తుగా సాయి సమర్థుడు నాఎదుట ప్రత్యక్షమయ్యాడు. సాయి ఒక రత్నఖచిత సింహాసనంలో విరాజమానుడై ఉన్నాడు. అతని చరణాలు నీటిలో మునిగి ఉన్నాయి. అక్కడ అప్పుడు మాధవరావు కూడా ఉన్నాడు. "ఆనందరావ్, బాబా పాదాలకు వందనం చేయి" అన్నాడు అతను భావావేశంతో. "నాకూ వందనం చేయాలని తీవ్రేచ్ఛ ఉంది. కాని బాబా పాదాలు నీటిలో మునిగి ఉన్నాయి కదా! మరి నేను పాదాలంటి నమస్కారం ఎలా చేయనూ?" అని ప్రత్యుత్తర మిచ్చాను. "దేవా,[1] కాస్త నీ పాదాలకు పైకి తీయి. అవి నీటిలో మునిగిపోయి ఉన్నాయి" అని బాబాను అడిగాడు. బాబా తన పాదాలను నీటిలో నుండి బయటికి తీశాడు. నేను ఆ పాదాలను స్పర్శించి, వందనం చేశాను. బాబా నన్ను ఆశీర్వదించాడు. "పట్టు అంచున్న ధోవతీని నా శ్యామాకు ఇవ్వు. నీకు సుఖశాంతులు కలుగుతాయి" అని బాబా మరల నాకు చెప్పాడు. నేను బాబా ఆజ్ఞను శిరసావహించాను. పట్టు అంచు ధోవతీని తెచ్చాను. కాకా సాహెబ్ నువ్వు దీనిని మాధవరావుకు ఇవ్వు అన్నాడు ఆనందరావు.

## చీటీలతో నిర్ణయం

కాకాసాహెబ్ ఆ ధోవతీని ఇచ్చాడు. కాని మాధవరావు దానిని స్వీకరించలేదు. "బాబా (కలలోని) మాటలను సత్యంగానే భావించుదాం. దీనిని స్వీకరించటం ఉచితమో, అనుచితమో చీటీలు వేసి చూద్దాం. చీటిలో ఏది తేలితే, దానిని బాబా ఆదేశంగానే స్వీకరించుదాం" అన్నాడు కాకాసాహెబ్. అలాగే బాబా పాదాల ముందు చీటీలు వేశారు. కాకాసాహెబ్ అన్ని విషయాల్లో తన భారమంతా సాయీ పైన పెట్టాడు. సాయీని సంప్రదించిన తర్వాత, ఏ పనైనా అతను చేస్తాడు. అప్పుడే సత్ఫలితమిస్తుందని అతని నమ్మకం. బాబా సజీవంగా ఉండగా, ఇదీ అతని కార్యక్రమం. తర్వాత కూడా అతను దీనిని అలాగే కొనసాగించాడు. అతను చీటీలు వేసేవాడు. అలా బాబా అనుమతి గ్రహించేవాడు. దాని ప్రకారమే నడుచుకునేవాడు. ఆ పని పెద్దదైనా సరే, చిన్నదైనా సరే, అతను మాత్రం చీటీలు తప్పక వేసేవాడు. చీటి ఇచ్చిన ఆదేశం ప్రకారం పని చేసేవాడు. అది అతనికి ప్రాణాంతకమైన ఆదేశమైనా సరే! బాబా ఆదేశమే అతనికి పరమ ప్రమాణం! **ఒకసారి మనం బాబాకు శరణాగతి అయిపోతే చాలు, ఈ దేహం కూడా మనది కాదు. ఇక దాని కదలికలు - వర్తనాల పైన మనకేం అధికారముంటుందీ?** ఈ విశ్వాసాన్నే అతను సుస్థిరంగా నమ్ముకున్నాడు. ఈ విశ్వాస కారణంగానే అతను లక్షలు సంపాదించే అవకాశాలను వదలు కున్నాడు. కాని తన జీవితాంతం ఈ

1. మాధవరావు దేశ్‌పాండే శ్రీసాయి బాబాను 'దేవా' అనే ఎప్పుడూ సంబోధించేవాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



విశ్వాసాన్ని ఆశ్రయించి ఉన్నాడు. "నీ విశ్వాసమే నీకు ఫలం ఇస్తుంది. నీకు నేనో విమానాన్ని పంపిస్తాను. దానిలో నిన్ను తీసుకు వెళ్తాను. నువ్వు నిశ్చింత మనస్కుడవై ఉండు". అనేవాడు బాబా. బాబా ఈ ప్రసాదోక్తులు అక్షరమక్షరం సత్యమయ్యాయి. అతని అంతిమ యాత్రను స్మరణం చేసుకుంటే, నిజంగానే అది విమాన ప్రయాణమే అని అనిపించక మానదు. అతనెంత ఆనందంగా మరణించాడో! గురునామాన్ని జపిస్తూ అంతిమ శ్వాస వదిలాడాతను.

ఆనందరావు, మాధవరావు ఇద్దరూ చీటి పద్ధతిని అంగీకరించారు.ఒక చీటిలో "ధోవతిని తీసుకో" అని, రెండవ చీటిలో "ధోవతిని తీసుకోవద్దు" అని రాశారు.బాబా చిత్రం క్రింద పాదాల వద్ద పెట్టారు. అక్కడ ఉన్న ఒక చిన్న పిల్లవాడిని పిలిచారు. ఆ చీటీలో ఒక చీటీ తీయమన్నారు. ఆ పిల్లవాడు తీసి ఇచ్చాడు. అందులో "తీసుకో" అని వచ్చింది. అంటే మాధరావు ధోవతిని స్వీకరించమని బాబా ఆదేశమన్నమాట! అప్పుడు పట్టు అంచున్న ధోవతిని శ్యామా చేతుల్లో పెట్టేశారు.

## గురువచనాలు

గురు పాదాల్లో ఒకసారి శరణాగతి చేస్తే, ఇక గురూపదేశాలను పాటించవలసిందే! మన విషయం మనకన్నా గురువుకే చక్కగా తెలుస్తుంది. గురువును అనుకరించవద్దు. గురూపదేశాలను ఆదరించాలి. ఆచరణలో పెట్టాలి. గురువు యెడల వినయ విధేయతలను కలిగి ఉండాలి. గురువు మాటల యెడల చిత్తాన్ని ఏకాగ్రం చేయి. వాటి గురించి నిరంతరం మననం చేయి. ఆ మాటలు నిన్ను ఉద్ధరిస్తాయని సదా స్మరిస్తూ ఉండు.

## చెక్కబల్ల కథ

ఒకరోజు మశీదులో బాబా, మహాల్సాపతితో ఉన్నాడు. అప్పుడు బాబాకు అకస్మాత్తుగా తన చెక్కశయ్య జ్ఞాపకానికి వచ్చింది. దాన్నంతా నెమరు వేసుకున్నాడు. ఒకసారి బాబా ఈ చెక్కబల్ల మాహాత్మ్యం గురించి చెబుతున్నాడు. అప్పుడు కాకా సాహెబ్ దీక్షిత్ మనసులో ఒక ఆలోచన పుట్టింది. "బాబా నీకు ఇలా చెక్క బల్లపైన పడుకోవటం ఇష్టంగా ఉంటే, నేను హృదయపూర్వకంగా ప్రేమతో మరొక మంచి బల్లను వ్రేలాడ దీయిస్తాను. దానిపైన నువ్వు సుఖంగా సౌకర్యంగా పడుకోవచ్చు" అన్నాడతను బాబాతో. "బాగుంది. మహాల్సాపతిని క్రింద ఉంచి, అతనికి పైన బల్లపైన నేనెలా పడుకోగలనూ? నాకు నేలమీదే బాగుంది" అని బాబా ప్రత్యుత్తర మిచ్చాడు. "అలా అయితే, నేను మరొక బల్లను కూడా వ్రేలాడ దీస్తాను. నువ్వు ఒక బల్లపైన శయనించు. మహాల్సాపతి రెండవ దానిపైన నిద్రిస్తాడు" అని అతి ప్రేమతో కాకా చెప్పాడు. "బాగుంది. అతను బల్లపైన ఎలా పడుకుంటాడు? ఈ చెక్కబల్లపై పడుకోవటం అంత సులభం కాదు. నేను తప్ప మరెవ్వరు దీనిపైన శయనించ గలరు? కనులు తెరచుకుని నిద్రపోగల వారు మాత్రమే, దీనిపై



పడుకోగలరు. నేను శయనించే ముందు 'నీ చేతిని నా ఎదపై పెట్టు. నా ప్రక్కనే కూర్చో' అని మహాల్సాపతికి చెబుతాను. అతను ఈ మాత్రం పని కూడా చేయలేడు. నా ప్రక్కన కూర్చుని నిద్రమత్తుతో జోగుతూ తూలిపోతూ ఉంటాడు. ఈ చెక్కబల్ల ఇతని కెంతమాత్రం పనికిరాదు. ఇది శయ్యగా నాకు మాత్రమే సరిపోతుంది. నా హృదయంలో నామస్మరణ జరుగుతూ ఉంటుంది. నీ చేతిని నా హృదయం పై పెట్టి, ఆ నామస్మరణాన్ని గమనిస్తూ ఉండు. నేను నిద్రపోతే, నన్ను లేపు' అని నేను ఇతనికి చెప్పాను.

## మహాల్సాపతి స్వభావం

ఇంతగా హెచ్చరించినా, ఇతను మొద్దు నిద్రలోకి పడిపోతాడు. అతని చేయి పెద్ద బండరాతిలా చాలా బరువుగా అయిపోతుంది. నేనే అతన్ని 'ఏయ్, భగత్' అని పిలుస్తాను. అతను తన కన్నులను రెప రెపలాడిస్తాడు. మరల కన్నులు మూసుకుని నిద్రావశు డౌతాడు. నేలమీదనే స్థిరంగా కూర్చోలేనివాడు, నిద్రా తమస్సుకు కింకరుడైన వాడు, ఇక ఉన్నత స్థానంలో (పైన) ఎలా పడుకోగలడు? అందుకని, మాది ఏదో అది మాకే సరిపోతుంది. మరొకరిది ఏదో, అది అతనికే సరిపోతుంది". అని బాబా చాలా సందర్భాలలో చెప్పేవాడు.

MOHANPUBLICATIONS.COM

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత విరచితం,

శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "శ్రీ గురుచరణ మహిమ"

అన్న పేరుగల నలుబది ఐదవ (45) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥

॥శ్రీ సద్గురు సాయినాధార్పణ మస్తు ॥॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 46

## బాబా కాశీ - గయాల యాత్ర - మేకల పూర్వజన్మ కథ

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### బాబాకు ఆహ్వానం

బాబు, కాకాసాహెబ్ దీక్షిత్ పెద్ద కుమారుడు. నాగపూర్‌లో అతనికి ఉపనయన సంస్కారం చేయాలని నిశ్చయించారు. నానాసాహెబ్ చాందోర్కర్ పెద్ద కుమారుడి వివాహం కూడా నిశ్చయమైంది. ఆ పెండ్లికి గ్వాలియర్ వెళ్లాలి. నానా ముందుగా ఉపనయన సంస్కారానికి వెళితే, గ్వాలియర్ వెళ్లటానికి ఆలస్యమౌతుంది. నానా ఆలోచనలో పడ్డాడు. కాకా శుభకార్యం, తన శుభకార్యం రెండూ నెరవేరాలి. రెండింటికీ అందరూ రావాలి. కాకా నాగపూర్ నుండి, గ్వాలియర్‌కు అనాయాసంగా రాగల్గాలి. అలా ఇరువురికీ వీలుగా నానా పెండ్లి ముహూర్తాన్ని సవరించాడు. అలా సవరించి సాయికి అనన్య భక్తుడైన నానా శిరిడీకి వెళ్లాడు. ఎంతో ఉత్సాహంతో సాయిని దర్శించి, అతన్ని పెండ్లికి స్వయంగా ఆహ్వానించాలను కున్నాడు. అతను మశీదుకు వెళ్లేసరికి, కాకాసాహెబ్ కనిపించాడు. అంతకు ముందే కాకా అక్కడికి వచ్చి ఉన్నాడు. నానా మశీదులోకి వెళ్లి, బాబాను దర్శించాడు. నమస్కరించాడు. చేతులు కట్టుకుని బాబా ముందు నిలచి, బాబాను వివాహానికి ఆహ్వానించాడు. బాబా ఆ ఆహ్వానాన్ని అంగీకరించాడు. "సరే, అలాగే వస్తాను" అన్నాడు "ముందుగా



శ్యామాను తీసుకుని వెళ్లు" అని చెప్పాడు. రెండు రోజుల తర్వాత కాకాసాహెబ్ కూడా బాబాను ఆహ్వానించాడు. "మా కుమారుని ఉపనయన సంస్కారానికి రమ్మ"ని. సరేనని బాబా "శ్యామాను తీసుకుని వెళ్లు" అని కాకాకు చెప్పాడు. "బాబా, నువ్వు తప్పక రావాలి" అని కాకా బాబాను ప్రార్థించాడు. అదివిని, "కాశీ-ప్రయాగ యాత్ర ముగించుకుని వస్తాను. అని చెప్పాడు.

### శ్యామా యాత్ర

మాధవరావు భోజనం చేశాడు "ముందు నేను గ్వాలియర్ వెళ్తాను, తర్వాత కాశీ వెళ్లవచ్చు. అది ఎంత దూరమేమిటి?" అని అనుకున్నాడు. ప్రయాణ ఖర్చుల కోసం నందరామ్ వద్ద నూరు రూపాయలు అప్పు తీసుకున్నాడు. తర్వాత బాబా అనుమతి కోసం మాధవరావు మశీదుకు వెళ్లాడు. "బాబా నేను గ్వాలియర్ వెళ్తున్నాను. ఉపనయనం, పెండ్లి చూసుకుని, ఆ తర్వాత కాశీ గయ వెళ్లి రావాలనుకుంటున్నాను. సాయినాథా, నీ పాదాలకు నమస్కారం. నువ్వు అనుమతి ఇస్తే కాశీ గయలకు యాత్ర చేస్తాను" అని ప్రార్థించాడు మాధవరావు. బాబా "సరే, అలాగే వెళ్లిరా" అని తన అంగీకారం తెలిపాడు. "ఇందులో అడగవలసిన అవసరమేముంది? అప్రయత్నంగా మనకు ప్రాప్తిస్తున్న వాటిని అనుభవించటంలో తప్పేమీ లేదు. తప్పక వెళ్లి, పుణ్యక్షేత్ర దర్శనం చేసుకో వెళ్లు" అని బాబా తన అనుజ్ఞ ఇచ్చాడు. బాబా అనుమతి లభించింది. మాధవరావు వెంటనే బండి ఏర్పాటు చేసుకున్నాడు. బండిలో కోపర్‌గావ్ వెళ్లాడు. అక్కడ అప్పా కోతేను కలుసుకున్నాడు. అతను వెళ్లేసరికి అప్పా కూడా ఎక్కడికో ప్రయాణ మవుతున్నాడు. మనుమరాలిని తీసుకురావటానికి అతను చాంద్‌వాడ్‌కు వెళుతున్నాడు. టాంగాలో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాడు. మాధవరావు కాశీ యాత్ర గురించి అతనికి చెప్పాడు. వెంటనే అతను టాంగాలో నుండి క్రిందికి దూకేశాడు. అతని వద్ద అప్పుడు కాశీకి వెళ్ళటానికి తగినంత పైకం లేదు. కాని మాధవరావులాంటి స్నేహితుని సాంగత్యాన్ని వదులుకోలేకపోయాడు. మాధవరావు అంతా వివరించి చెప్పాడు. డబ్బు తాను సర్దుతానన్నాడు. అప్పా అది విని సరే నన్నాడు. ఆ సదవకాశాన్ని వదులుకోదలచలేదతను. వెంటనే అతను మాధవరావు ఎడ్ల బండీలోకి ఎక్కి కూర్చున్నాడు.

### శ్యామాతోపాటు అప్పాకోతే

కాశీ యాత్రాఫలం అతనికి కూడా దక్కాలన్న సదభిప్రాయంతో మాధవరావు అతన్ని తనతో పాటు తీసుకువెళ్లాడు. వారు నాగపూర్ వెళ్లారు. అక్కడ ఉపనయన కార్యాన్ని ముగించుకున్నారు. కాకా సాహెబ్ మాధవరావు కాశీయాత్ర విషయం తెలుసుకుని, అతనికి రెండు వందల రూపాయలు ఖర్చులకోసం ఇచ్చాడు. తర్వాత అక్కడి నుండి వారు గ్వాలియర్‌కు చేరారు. వివాహ శుభ కార్యాన్ని సుసంపన్నం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చేశారు. నానా యాత్ర విషయం తెలుసుకున్నాడు. అతను కూడా మాధవరావుకు వంద రూపాయలు ఇచ్చాడు. శ్రీమత్ జఠార్ పెళ్లి కూతురు తండ్రి. అతను కూడా మాధవరావుకు వందరూపాయలిచ్చాడు. ఇలా శ్యామాకు గురుబంధువు లంతా ప్రేమగా ధన సహాయం చేశారు. ఆ ధనం చాలినంత సమకూడింది. కాశీలో మంగళ్‌ఘాట్ వద్ద లక్ష్మీనారాయణ దేవాలయం ఉంది. ఆ ఆలయం అందమైన శిల్పసంపదతో, చెక్కడాలతో వెల్లివిరుస్తూ ఉంటుంది. 'జాదవ్' అనే శిల్ప నైపుణ్యంతో సుందరంగా ఉంటుంది. ఆ ఆలయం ఈ జఠార్ పెద్ద మనిషిదే. అంతే కాదు, అయోధ్యలో ఒక రామాలయం ఉంది. అదీ ఇతనిదే. ఈ రెండు ఆలయాలను కూడా అతని మునీం చూసుకుంటాడు. అక్కడికి వచ్చే యాత్రికుల – అతిథుల ఆదర సత్కారాలు అతనే చేస్తుంటాడు.

## గయలో ప్లేగు

మాధవరావు, అప్పాకోతె గ్వాలియర్ నుండి మధురకు వెళ్లారు. ఓ ఝూ, బినీవాల్, పెండార్కర్ అనే వారు కూడా వారి యాత్రలో పాల్గొన్నారు. అయితే ఈ ముగ్గురు పెద్దమనుషులు మధ్యలోనే ఆగి పోయారు. తర్వాత మాధవరావు అప్పాకోతెలు ప్రయాగ వెళ్లారు. అక్కడ తీర్థ స్నాన దర్శనాదులు ముగించుకుని, శ్రీరామనవమి నాటికి అయోధ్య చేరుకున్నారు. అయోధ్యలో 21 రోజులున్నారు. తర్వాత కాశీ వెళ్లారు. అక్కడ వారు రెండు నెలలు గడిపారు. శ్రీమత్ జఠార్ మునీం వారికన్నిఏర్పాట్లు చేశాడు. సూర్యగ్రహణం – చంద్రగ్రహణం ముగిసిన తరువాత, వారు గయకు బయలు దేరారు. అయితే వారు వెళ్లేసరికి, అక్కడంతా ప్లేగు వ్యాధి వ్యాపించి ఉంది. మనుషులంతా కలవరం చెందుతూ భయాందోళనలకు లోనై ఉన్నారు. ఈ వార్త వారికి రైలులోనే తెలిసింది. రాత్రివేళ రైలు గయ చేరుకుంది. రైలుదిగి వారు ఆ రాత్రి దగ్గరిలోనున్న ఒక ధర్మసత్రంలో గడిపారు. విశ్రమించారు. తెల్లవారింది. గయా వ్యక్తి ఒకరు వారిని కలిశాడు. "త్వరత్వరగా బయలుదేరండి. యాత్రికులంతా వెళుతున్నారు" అని హెచ్చరించాడు. మాధవరావు మనసు చెదిరిపోయి ఉంది. అశాంతితో ఉంది. భయపడుతున్నాడు. "మీ ప్రాంతంలో ప్లేగు వ్యాధి లేదు కదా! లేదంటే, వస్తాం" అని చెప్పాడు ఆ గయా వ్యక్తికి. అదివిని గయావ్యక్తి "ఆ ప్రాంతంలో ఆ వ్యాధి వ్యాపించలేదు. మీరేం భయపడనక్కర్లేదు. సందేహించకండి. నాతో రండి. వచ్చి చూస్తే మీకే నిజం తెలుస్తుంది" అని చెప్పాడు.

## గయలో వ్యక్తి వృత్తాంతం – సాయిపటం

గయావ్యక్తి మాటల్లో వారు విశ్వాసముంచారు. అతనివెంట వారు అతనింటికి వెళ్లారు. అతనిది చాలా పెద్ద భవంతి. సువిశాలమైంది. ఆ భవనాన్ని చూసి వారెంతో ఆనందించారు. ఆ భవనంలో వారికి మరొక విశేషం ఎదురైంది. వారు కూర్చున్న స్థలానికి ఎదురుగా, గోడపైన ఒక చిత్రపటం ఉంది. ఆ పటంలోని వ్యక్తిని చూసి



వారు పరమాశ్చర్యం చెందారు. అది సాయిబాబా చిత్రపటం! ఆ గయావ్యక్తి ఇంట్లో సాయిదర్శనం కలగగానే, శ్యామాకు అపరిమిత ఆనందం కలిగింది. శిరిడీకి వారు ఎంతో దూరంలో ఉన్నారు. గయలో ఉన్నారు. ఇంతటి దూరంలో కూడా వారికి బాబా దర్శనం కలిగింది. అది వారు కలలో కూడా ఊహించలేదు. బాబా దర్శనంతో వారు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. మాధవరావు హృదయం ప్రేమతో భక్తి భావంతో ఉప్పొంగింది. అతని కన్నుల నుండి ఆనందాశ్రువులు రాలిపడ్డాయి. గయా వ్యక్తికి ఏమీ అర్థం కాలేదు. "ఎందుకేడుస్తున్నారు?" అని అమాయకంగా అడిగాడు. గయలో ప్లేగు వ్యాధి వీరవిన్యాసం చేస్తోంది. అట్టి స్థితిలో గయా తీర్థాన్ని దర్శించటం కుదరదేమో, ఇంత శ్రమ వృథాఅవుతుందేమో అన్న సంశయంతో శ్యామా ఏడుస్తున్నాడని గయా వ్యక్తి భావించాడు. "మీరెందుకు బాధపడుతున్నారో, నా కర్థం కావటం లేదు. ఇక్కడ ప్లేగు వ్యాధి వ్యాపించలేదని, ఇందాకే మీకు చెప్పాను కదా! అయినా మీరెందుకేడుస్తున్నారూ! నాకంతా అయోమయంగా ఉంది. మీకు నా మాటలపైన విశ్వాసం లేదా? అయితే ఇక్కడున్న వారిని అడిగి నిజమేమిటో తెలుసుకోండి. మీరు ఎంత మాత్రం భీతి చెందవలసిన అవసరం లేదు. కన్నీరు పెట్టుకోవలసిన అక్కర కూడా అంతకన్నా లేదు" అని గయా వ్యక్తి వారికి ధైర్యం చెప్పాడు.

MOHANPUBLICATIONS.COM

## సాయి పటం కథ

కాసేపటికి శ్యామా "అన్నట్లు ఈ బాబాపటం నీ కెలా లభించిందో చెప్పు" అనడిగాడు. గయా వ్యక్తి ఆ ప్రశ్న విని కుదట బడ్డాడు. అతనికి పన్నెండేండ్ల క్రితం జరిగిన ఒక అద్భుత సంఘటన జ్ఞాపకం వచ్చింది. గయావ్యక్తి వద్ద దాదాపు మూడు వందల మంది పనిచేసేవారు. వారు మన్మాడ్, పుణ తంబేలో ఉండేవారు. గయకు వచ్చే యాత్రికులకు సదుపాయాలను చూడటం, ఇతర పనులు చేయటం వారిపని. యాత్రికుల అవసరాలు చూడటం, వారికి కావలసినవన్నీ ఏర్పాట్లు చేయటం గయా వ్యక్తి చూసుకునేవాడు. అతను అవకాశం దొరికినప్పుడొకసారి శిరిడీ వెళ్లాడు. మశీదులో శ్రీసాయిని దర్శించాడు. పాదాలకు తలవంచి నమస్కరిం చాడు. బాబా చిత్రపటం ఒకటి తనకు కావాలని అడిగాడు. ఆ చిత్రపటమే ఇది. అప్పుడు బాబా అనుమతితోనే, మాధవరావు ఈ చిత్రపటాన్ని ఈ గయా వ్యక్తికి ఇచ్చి ఉన్నాడు. మాధవరావుకు కూడా అప్పుడంతా జ్ఞాపకానికి వచ్చింది. అసలు విషయం తెలిసి, ఆ గయావ్యక్తి కూడా అపరిమితా నందాన్ని పొందాడు.

## ఏనుగు మీద శ్యామా

ఇలా వారు పరస్పరం గుర్తించుకొన్నారు. మాధవరావు సహాయం తాను పొందటం, తానిప్పుడు మాధవరావుకు సహాయపడటం, చూసి గయావ్యక్తి ఆశ్చర్యపోయాడు. దానితో ఆ గయావ్యక్తి, గయలో శ్యామా కన్ని ఏర్పాట్లు చక్కగా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చేశాడు. అతను పల్లకీలో కూర్చుని, శ్యామాను ఏనుగు అంబారిపై ఎక్కించాడు. మాధవరావు విష్ణు పాదాన్ని దర్శించాడు. శాస్త్రోక్తంగా పూజలు చేశాడు. దేవతలందరికీ అభిషేకాలు చేయించాడు. చివరికి తమ పితృదేవతలకు పిండ ప్రధానం కూడా చేసేశాడు. బ్రాహ్మణులకు తృప్తిగా భోజనం పెట్టించి, దక్షిణలతో తృప్తి పరిచాడు. అలా గయా యాత్ర శుభప్రదంగా సఫలమైంది. బాబాయే స్వయంగా పూర్తి చేయించాడు.

## మేకల పూర్వజన్మల కథ

ఒకసారి బాబా రెండు మేకలను 32 రూపాయలిచ్చి కొన్నాడు. అంత ధర పెట్టి కొనేసరికి, అందరికీ ఆశ్చర్యం కల్గింది. అవి ఒకప్పుడు మానవ శరీరాలు ధరించి, మరల అలా జంతువులలోకి పతనమైన జీవులు. వాటి దుస్థితి చూసిన బాబాకు వాటిపైన దయ కలిగింది. ప్రేమ పొంగింది. వాటిని దగ్గరగా లాక్కున్నాడు. వాటి మెడ చుట్టూ తన చేతులు వేసి కౌగిలించుకున్నాడు. సాయినాథు నికి వాటి పూర్వజన్మలు జ్ఞాపకం వచ్చాయి. పూర్వజన్మల్లో వాటిని తానెంతో ప్రేమించి ఉన్నాడు.

## బాబాను తప్పుపట్టటం

శ్యామా, తాత్యాలు "బాబా, ఇదేమిటి? మాకేమీ అర్థం కావటం లేదు. నీ జాలికి, కరుణకు అర్థం పర్థం అంటూ ఉండాలి కదా! నాలుగు రూపాయల మేకలకు నువ్వు 32 రూపాయలిచ్చావు. ఎందుకు మనమిలా తెలిసి, తెలిసి నష్టపోవాలి?" అనడిగారు.

## ధనమే అంతా కాదు

బాబా వారి మాటలు విన్నాడు. వీరికి డబ్బు తప్ప మరొకటి కనిపించదు కదా! అని అనుకుని, వారి అజ్ఞానానికి చిన్నగా నవ్వుకున్నాడు అతని చిత్తం ఏ మాత్రం చలించలేదు. ఇదే నిజంగా శాంతస్థితి. ఇదే నిజమైన శాంతి. చుట్టూ అశాంత వాతావరణం ఉన్నా, ప్రశాంతంగా ఉండటమే, నిజమైనశాంతి.

## డబ్బును ఎందుకు దాచాలి?

"ఔను, అంత ధర ఇచ్చాను. ఇప్పుడేమంటారూ? ఇంతకీ డబ్బును దాచిపెట్టుకుని నేనేం చేయాలి? నాకు ఇల్లూవాకిలి పెండ్లాం పిల్లలు ఇవేమీ లేవు కదా! ఇక డబ్బును ఎందుకు దాచి పెట్టుకోవాలి? సరే, అయిందేదో అయింది. ముందు దుకాణంలో శేరు ధాన్యం కొని, ఈ మేకలకు పెట్టండి. వీటి కడుపు నింపండి. తృప్తిగా తిన్న తర్వాత వీటిని మరల ఆ యజమానికే ఇచ్చివేయండి" అని బాబా చెప్పాడు. బాబా ఆజ్ఞకు తిరుగులేదు. వెంటనే అతను చెప్పినట్లు చేశారు. ఆ మేకలకు కడుపునిండా తిండి పెట్టారు. అవి తిన్న తర్వాత వెంటనే వాటిని తిరిగి మందలో చేర్చారు. కాని బాబా చేష్టలు ఎవరికీ అంతుపట్టలేదు. ముఖ్యంగా మాధవరావు, తాత్యాలకు అసలు అర్థం కాలేదు. మేకలను అసలే ఎక్కువ ధరకు కొన్నాడు. కొని వాటిని కడుపునిండా మేపాడు. మేపి ఊరుకున్నాడా అంటే, మరల వాటిని మందలోనే చేర్పించాడు. డబ్బూ పోయిందీ! మేకలూ పోయాయి! అంతా వృథా అయిపోయింది! ఏమిటో బాబా ఆంతర్యం! వారికసలే అంతుచిక్కలేదు. వారి స్థితి చూసి, బాబా వారికి అసలు విషయం చెప్పాడు. ఆ మేకల పూర్వజన్మ వృత్తాంతం వివరించాడు.

## నరజన్మ నుండి పతనం

"ఈ మేకలు పూర్వజన్మలో దుర్లభమైన నరజన్మ లెత్తాయి. అప్పుడు వారు నాతోపాటే ఉండేవారు. పూర్వజన్మల్లో వీరిద్దరూ స్వయాన అన్నదమ్ములు. కాని ఒకరంటే మరొకరికి అసలు పడేది కాదు. ఎప్పుడూ దెబ్బలాడుకునేవారు. మొదట్లో ఇద్దరూ బాగానే ఉండేవారు రెండు శరీరాలు, ఒకే ప్రాణం అన్నట్లుగా ఒకటిగా జీవించేవారు. కాని ధనం ఎలాంటి వారినైనా విడదీస్తుంది. ధనలోభం కన్నా శత్రువు మరెవ్వరూ ఉండరు. ఇద్దరికీ ధనాశ పెరిగింది. ఈ ధనాశే వారి మధ్య పగ-వైర భావాలను కలిగించింది. ఈ ఇద్దరిలో అన్న మహాసోమరిపోతు. కష్టమంటే గిట్టనివాడు. తమ్ముడు మాత్రం కష్టజీవి. అహర్నిశలు శ్రమించి పనిచేసేవాడు. దానితో అతనికి చాలా ధనంచేకూరింది. అతను శ్రీమంతు డయ్యాడు. తమ్ముని ఉన్నత స్థితిచూసి, అన్నకు కన్ను కుట్టింది. ఈర్ష్య పుట్టింది. తమ్ముడిని తుదముట్టించి, అతని ధనాన్నంతా కాజేద్దామన్న దురాశ కలిగిందతనికి. ఈ ధనాశ కారణంగా, అతను తమ్ముని చంపటానికి రకరకాల కుట్రలు పన్నాడు. లోభం మనిషిని అంధుడిని చేస్తుంది. ఈ అన్నను కూడా ఆ లోభం గ్రుడ్డివానిగా మార్చివేసింది. ఆ గ్రుడ్డితనంలో అన్నదమ్ముల ఆత్మీయత కూడా కనుమరుగై పోయింది. స్వంత తమ్ముడినే మట్టుపెట్టాలనుకున్నాడు అన్న. ఎవరి ప్రారబ్ధాన్ని వారనుభవించకతప్పదు. ప్రారబ్ధం రీత్యా వచ్చే కష్టాలు ఎంత కఠినంగా ఉన్నా, భోగించవలసిందే, ఈ జన్మలో చేసుకున్న పాపాలను తప్పించలేము. వంచన- కపటం-క్రోధం-ఈర్ష్య-ఇలాంటి దుర్గుణాలన్నీ మనిషిని వెన్నాడుతూ ఉంటాయి. ఒకరోజు తమ్ముడు గొడ్డలితో కర్రలు నరుకుతున్నాడు. ఆ సమయంలో చాటుగా వచ్చి, అన్న ఒక దుడ్డు కర్రతో తమ్ముని తలను పగల గొట్టాడు. దెబ్బతిన్న వెంటనే తమ్ముడు కూడా కోపంతో చేతనున్న గొడ్డలితో అన్న తలను నరికేశాడు. క్షణాల్లో ఇద్దరి ప్రాణాలూ ఎగిరిపోయాయి.

## మనిషి మేకజన్మ ఎత్తాడు

అలా చనిపోయిన ఆ అన్నదమ్ములే, వారి కర్మవశాన ఇప్పుడిలా మేకలుగా పుట్టారు. మందలో వారిని చూడగానే, నాకు వారి మానవ జన్మలు జ్ఞాపకం వచ్చాయి. వారి అధమస్థితి చూసి కరుణ కలిగింది. జాలి వేసింది. కాసేపు వారితో కలిసి ఉండి, వారికి కాస్త విశ్రాంతిని, శాంతిని ఇవ్వాలనిపించింది. అందుకే డబ్బును

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



లెక్క చేయక అంత ధర పెట్టి వాటిని కొన్నాను. కొంతసేపు అయినా వాటికి శాంతి-సుఖాన్ని ఇవ్వగల్గాను. ఈ మేకల జన్మలను వారనుభవించక తప్పదు.ఎవరి ప్రారబ్ధాన్ని వారనుభవించక తప్పదు.అవి తమ కర్మలను అనుభవించాలి కాబట్టి, మరల వాటిని మందలో చేర్చాను. ఇదీ ఈ మేకల కథ" అని బాబా సవివరంగా చెప్పాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "కాశీ గయాగమనం - అజా జన్మకథనం"
అన్న పేరుగల నలుబది ఆరవ (46) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥



MOHANPUBLICATIONS.COM

# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 47

## వీరభద్రప్ప - చెన్నబసవప్పల కథ

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### శ్రీ సాయీ కథనం

"ఒక రోజు ఉదయం ఎనిమిదౌతుంది. అలా వాహ్యాళికి బయలుదేరాను. ఒక నదీతీరంలో ఆగాను. నదిలో స్నానం చేశాను. బడలిక దూరమైంది. విశ్రాంతిగా అక్కడే కూర్చున్నాను. గుడ్డతో, హుక్కాను శుభ్రం చేస్తున్నాను. అంతలో 'ఘర్-ఘర్' అనే శబ్దం వినిపించింది. అది 'కప్ప' గొంతు అంతలో ఒక బాటసారి నా వద్దకు వచ్చాడు. వినయంగా నాకు నమస్కరించాడు. ప్రక్కన కూర్చున్నాడు.

అప్పుడు కప్ప బెక-బెకలు పెద్దగా వినిపించాయి. ఆ అరుపులో దాని రోదన-బాధ వ్యక్తమయ్యాయి. అది చాలా దీనావస్థలో ఉందనిపించింది. "అంత పెద్దగా అరుస్తున్నదేమిటీ?" అన్నాడా బాటసారి. "ఆ కప్ప పెద్ద కష్టంలో ఉంది. అది తన పూర్వజన్మ కర్మలను ఇప్పుడనుభవిస్తోంది. నేను దీని కథ చెబుతాను విను" అన్నాను నేను. గతజన్మల్లో మనం ఎలాంటి కర్మలాచరిస్తామో, ఈ జన్మలో ఆ కర్మల ఫలితాలను అనుభవిస్తాం. కాబట్టి అందరూ, తమ తమ కర్మల ఫలాలను అనుభవించటానికి సిద్ధంగా ఉండాలి. ఇప్పుడేడిస్తే లాభమేమిటీ? అన్నాను.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ మాటలు విని ఆ బాటసారి 'నేను వెళ్లి చూస్తాను' అంటూ అటువైపు వెళ్ళాడు.'వెళ్ళువెళ్ళు ఒక కప్ప ఒక పాము నోట్లో చిక్కుకుంది. చిత్రవధననుభవిస్తూ ఏడుస్తోంది.పూర్వజన్మలో ఇవి మనుషులు. వీరిద్దరూ అప్పుడు ఘోర పాపాలు చేశారు. దెయ్యాల్లా వర్తించారు. ఆ పాపఫలాలను ఇప్పుడు ఈ శరీరాల్లో అనుభవిస్తున్నారు. కప్ప–పాములుగా జన్మించటానికి పూర్వం, వీరు ఇలాంటి అనేక నీచజన్మలెత్తారు'. అని నాలో నేను అనుకున్నాను.ఈలోగా అతను వెళ్ళి చూసి వచ్చాడు. 'బాబా మీరు చెప్పింది నిజమే.పాము దాన్ని తినటానికి ప్రయత్నిస్తోంది. విధి ఎంత విచిత్రమైందీ! ఇంకా కొన్ని క్షణాల్లో కప్ప ప్రాణాలు పోతాయి' అని చెప్పాడు. 'నేను బాబాను నేనిక్కడ ఉండగానే, ఆ పాము కప్పనెలా చంపుతుందో చూస్తాను నేను కప్పను విడిపిస్తాను చూడు' అన్నాను నేను.

అతన్ని తీసుకుని నే నటువైపు వెళ్ళాను.ఆ బాటసారి, ఆ పెద్ద పామును చూసి భయపడి పోయాడు. 'అమ్మో ఎంత భయంకర సర్పం' అన్నాడు.

నేను వాటిని సంబోధించాను. 'ఒరేయ్ వీరభద్రప్పా, నువ్వు పాముగా జన్మించావు. ఈ బసప్ప కప్పగా జన్మించాడు. ఇంత నీచజన్మలెత్తినా, నువ్వు శత్రుత్వాన్ని వదలలేదు. ఇంకా ఎందుకురా, ఈ పగలూ? వైరాలూ? సిగ్గులేదా? ఈ వైరాన్ని వదిలివేయి, శాంతుడవుకా' అన్నాను. నా మాటలు వినగానే, పాము వెంటనే ఆ కప్పను వదలి వేసింది. కప్ప నీటిలో దూకి కనుమరుగైంది. దాని మృత్యువు తప్పింది. ఆ బాటసారి వింతగా విస్మయంగా చూస్తున్నాడు. 'బాబా, ఇదంతా నాకేం అర్థం కావడం లేదు.అసలు ఈ వీరభద్రప్ప – బసప్పలు ఎవరూ? వారి మధ్య శత్రుత్వం ఎందుకేర్పడిందీ? వివరంగా చెప్పండి' అని ఆ బాటసారి అడిగాడు. 'సరే, ఆ కథంతా చెబుతాను అన్నాను నేను.

MOHANPUBLICATIONS.COM

"దట్టంగా ఉన్న చెట్టు నీడలో ఇద్దరం కూర్చున్నాం. నేనతనికి ఆ వీరభద్రప్ప – బసప్పల వైరం కథ చెప్పసాగాను". నేనో చోట ఉండేవాడిని. అక్కడికి ఐదారు మైళ్ళదూరంలో ఒక దేవాలయం ఉంది. అది చాలా పాతది. అది శివాలయం. శిథిలావస్థలో ఉంది. ఆ ప్రాంతంలోని భక్తులు ఆ దేవాలయాన్ని పునరుద్ధరించాలనుకున్నారు. దానికోసం పెద్ద మొత్తంలో చందాలు సేకరించారు. తమందరిలో అధిక ధనవంతుడిని, ఆలయ ధర్మకర్తగా ఎన్నుకున్నారు. చందా డబ్బునంతా అతనికిచ్చారు. మరమ్మత్తు పనులు చేయించమని ఆ ధనికుడు పరమలోభి. తన చేతినుండి ఒక్క కాని కూడా ఖర్చు పెట్టకుండా పనులకు పూనుకున్నాడు. కానీ ఆలయ మరమ్మత్తు కార్యం పూర్తి కాలేదు. డబ్బంతా ఖర్చయింది. మరమ్మత్తులు ఇంకా సగం మిగిలిపోయాయి.

"కొన్ని రోజుల తర్వాత భక్తులంతా ఆ షావుకారు వద్దకు వచ్చారు. మేం మరల చందాలు ప్రోగు చేసి, ఇస్తాం. దానితో ఎలాగైనా పునరుద్ధరణ పూర్తి చేయి



అని చెప్పారు. వారు మరల చందాలు వసూలు చేసి, అతనికిచ్చారు. కాని లాభం లేకుండా పోయింది. ఆ శ్రీమంతుడు మరమ్మత్తు పనులు పూర్తి చేయలేదు. చివరికి భగవంతుడే ఏదో ఒకటి చేయాలనుకున్నాడు. అతని భార్యకు స్వప్న దర్శనంఇచ్చాడు."అమ్మా, ఇప్పటికైనా మేలుకుని ఆలయంలో కలశస్థాపన చేయండి. నువ్వు ఖర్చుపెట్టిన సొత్తుకు వందరెట్లు నీలకంఠుడు ఇస్తాడు" అని చెప్పాడు.

మర్నాడు ఆమె ఈ స్వప్న వృత్తాంతం తన భర్తకు తెలియజేసింది.'నీ కలను నేను నమ్మను. అంతా నీ మతిభ్రమ' అని ఆమెను పరిహసించాడు.ఆ శివుడు స్వయంగా నన్నే అడగవచ్చు కదా! నేనేమైనా అతనికి అందనంత దవ్వులో ఉన్నానా? అని అన్నాడు అతను.

ఆమెకు మరల స్వప్నంలో ఈశ్వరుని దర్శనమైంది. ఆలయంకోసం నీ భర్తను ధనం అడగకు. నీకు నాయందున్న భక్తి విశ్వాసాలుచాలు. నీవు యివ్వదలచుకున్నదే, ఇవ్వు అని చెప్పాడు.

ఆమె వద్ద, ఆమె తండ్రి ఆమెకిచ్చిన ఆభరణాలున్నాయి. వాటినమ్మి ఆలయ మరమ్మత్తుకు ధనం ఇవ్వాలని ఆమె అనుకుంది. ఆమె తన నిర్ణయాన్ని భర్తకు చెప్పింది. అతని మనసు అశాంతి పాలయింది. అతను ఆమె నగలకు తానే ధర కట్టాడు.ఆడబ్బుతో పొలం కొన్నాడు. నిజానికి ఆ పొలం అతను కొన్నదే. దానినే భార్యపేరు మీద మార్చాడు. అది వట్టి బీడుభూమి. వర్షాకాలంలో కూడా ఆ నేలలో ఏమీ పండదు. అలాంటి పొలాన్ని భగవంతునికి అర్పించమని అతను భార్యకు చెప్పాడు.ఎంతో ప్రేమతో ఆ పొలాన్ని ఆమె ఈశ్వరునికి సమర్పించింది.

"ఆ స్థలం నిజానికి దుబాకీది. ఈ స్థలాన్నామె ఆ షావుకారు వద్ద రెండు వందల రూపాయలకు తాకట్టు పెట్టింది.

ఆ శివాలయ పూజారి మాత్రం, దైవానికి అర్పితమైన ఆ భూమిని చూసి ఆనందించాడు. కొన్ని రోజులు గడిచాయి. అప్పుడొక విచిత్రం జరిగింది. హఠాత్తుగా పిడుగుపడి, ఆ లోభి ఇల్లు నేల మట్టమైంది. ఆ లోభి–అతని భార్య ఇద్దరూ చనిపోయారు. దుబాకీ కూడా చనిపోయింది. ఆ షావుకారు మధురలో ఒక బ్రాహ్మణుని ఇంట్లో మరల జన్మించాడు. అతని భార్య, ఆ పూజారి ఇంట్లో జన్మించింది. ఆమెకు గౌరీ అని పేరు పెట్టారు. దుబాకీ, 'గురవ' వంశంలో మగపిల్లాడుగా జన్మించాడు. ఆ అబ్బాయికి 'చెన్నబసప్ప' అని నామకరణం చేశారు. షావుకారు పేరు ఈ జన్మలో 'వీర భద్రప్ప'. ప్రారబ్ధ కర్మ అంతా అనుభవించాలి. అప్పుడే విశ్రాంతి సుమా!

"పూజారికి నేనంటే ఎంతో ప్రీతి. రోజూ నా వద్దకు వచ్చేవాడు.మేం రాత్రంతా కబుర్లు చెప్పుకునే వాళ్ళం. కాలాంతరంలో గౌరీకి యుక్త వయస్సు వచ్చింది. పూజారి, ఆ అమ్మాయిని కూడా తనతోపాటు నా వద్దకు తీసుకుని వచ్చేవాడు. ఆ అమ్మాయి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నన్ను పూజించేది. ఒక రోజు పూజారి, 'గౌరికి సంబంధాలు వెదుకు తున్నాను. కాని కుదరటం లేదు.నాకేం తోచడం లేదు' అన్నాడు. అతని నిరాశను చూసి, 'నువ్వేం దిగులు పడకు. వరుడు తానే వస్తాడులే. నీ కూతురు అదృష్టవంతురాలు. గొప్పధనవంతు రాలవుతుంది. అని నేను చెప్పాను.

వీరభద్రప్ప దుర్భర దారిద్ర్యంలో ఉన్నాడు.ధనసంపాదనకోసం ఉన్న ఊరును వదిలాడు. భిక్షమెత్తుకుంటూ, ఊరూరూ తిరగసాగాడు. అప్పుడప్పుడు కాయకష్టం కూడా చేసేవాడు.అలా అతను తిరుగుతూ, తిరుగుతూ, ఈ పూజారి ఇంటికి వచ్చాడు.అతను అందరికీ నచ్చాడు. పూజారికతను ప్రీతిపాత్రుడయ్యాడు. అతనికి తన కూతురు గౌరీని ఇచ్చి వివాహం చేయాలనుకున్నాడు.

అతను వీరభద్రప్పకు తన కూతురు నిచ్చి వివాహం చేశాడు. పెండ్లి అయిన తర్వాత, వీరభద్రప్పకు ముప్పూటలా చక్కని భోజనం దొరకసాగింది. దానితో సుఖాల వైపు అతని దృష్టి మళ్ళింది.త్వరలోనే అతను స్వంత ఇల్లు కట్టుకున్నాడు. ఈ ధనం ఒక పిశాచి. ధనికులు, గొప్పవారు ఎవరూ ఈ పిశాచి బారి నుండి తప్పించుకోలేదు. క్రమంగా వీరభద్రప్ప కూడా దానివలలో పడిపోయాడు. డబ్బు ఆటలిలాగే ఉంటాయి.

అతను, 'నా భార్య ధనం పైన బ్రతకడం నా కవమానంగా ఉంది. ఆ ధనం నాది కావాలి. అంతవరకూ నాకు శాంతి ఉండదు అన్నాడు. అంతలో ఒక అద్భుతం జరిగింది.ఆమె పేరన ఉన్న స్థలాలకు మంచి ధర పలికింది.

ఒక సంపన్నుడు, ఆమె భూమిని లక్ష రూపాయలకు కొనడానికి ముందుకు వచ్చాడు. సగం డబ్బు వెంటనే చెల్లిస్తాడు. మిగతా సగం వాయిదాల్లో చెల్లిస్తాడు. ఇలా ఒప్పందం కుదిరింది. వాయిదాల్లో సగం ఏడాదికి రెండు వేల చొప్పున – వడ్డీతో సహా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అలా ఇరవై అయిదు సంవత్సరాలలో మొత్తం అంతా వసూలవుతుంది. ఇలా గౌరికి చాలా లాభం వస్తుంది. ఈ ఒప్పందం అందరికీ నచ్చింది. కానీ గురువు చెన్నబసప్ప మాత్రం అభ్యంతరం చెప్పాడు. 'శివార్పణ సంపదకంతా గురువే హక్కుదారు. ఏడాది వడ్డీలో సగం నాకు రావాలి. అది నాకిస్తేనే, నేనీ ఒప్పందాన్ని అంగీకరిస్తాను" అన్నాడు. దానికి వీరభద్రప్ప అంగీకరించలేదు. 'నీకు ఒక్క కానీ కూడా ఇచ్చేది లేదు' అని ఖండితంగా చెప్పేశాడు. ఇద్దరూ వాదులాడు కున్నారు. చివరికి నా వద్దకు వచ్చారు.

"నేను వారి కథంతా విన్నాను" ఈశ్వరుడే ఈ స్థలానికి అసలు యజమాని. కాబట్టి ఈశ్వరుని ధనం పట్ల వ్యామోహపడకండి.ఈశ్వరుని ప్రతినిధిగా గౌరియే దానికి అసలు యజమానురాలు.ఈ సంపదంతా గౌరిదే. కాబట్టి మీరిద్దరూ ఆమె అంగీకారం తీసుకోండి. ఆమె ఎలా చెబితే అలా చేయండి. వీరభద్రప్పకు స్వయంగా ఏమీ చేసే అధికారం లేదు". అని చెప్పాను. అది విని వీరభద్రప్ప నా మీద నిప్పులు చెరిగాడు. నిందించాడు. 'బాబా, ఇదంతా నీ స్వార్థపుటాలోచన. మొత్తమంతా



నువ్వే కాజేయాలనుకుంటున్నావు' అన్నాడు. అది విని నేను విస్తు బోయాను.ఆ తర్వాత వీరభద్రప్ప ఇంట్లో అందరిపైనా విరుచుకు పడ్డాడు. భార్యను తెగ తిట్టేశాడు.

గౌరికి కలలో శివదర్శనం అయింది. "అమ్మా గౌరీ! ఈ సంపదంతా నీదే! నువ్వు ఎవరికీ ఏమీ ఇవ్వకు. చెన్నబసప్ప అన్నట్లు ఆలయ మరమ్మత్తుకు కొంత ధనం ఇవ్వు. అతన్ని నమ్మవచ్చు. మశీదులో బాబాకు చెప్పి, అతని ఆజ్ఞ ప్రకారం ఆచరించు' అన్నాడు. గౌరి తన స్వప్న వృత్తాంతమంతా నాకు చెప్పింది. ఆ కల సత్యమేనని, దాని యెడల నమ్మకం కలిగి ఉండమని నేనామెకు చెప్పాను. నీ అసలు ధనం నువ్వు తీసుకో. సగం వడ్డీ చెన్నబసప్పకివ్వు. వీరభద్రప్పకు దీనితో ఏమీ సంబంధం లేదు' అని సలహా ఇచ్చాను.

అంతలో వీరభద్రప్ప చెన్న బసప్పలిద్దరూ, పరస్పరం తిట్టుకుంటున్నారు. నేను వారికి నచ్చ చెప్పే ప్రయత్నం చేశాను. గౌరీ స్వప్న వృత్తాంతాన్ని వారికి వివరించాను. అది విని వీరభద్రప్ప నా మీద మండిపడ్డాడు. చెన్నబసప్పను అనరాని మాటలు అన్నాడు. ఆ మాటలు వినలేక బసప్ప భయభీతుడయ్యాడు.

'చెన్న బసప్పా', చూడు నిన్నేం చేస్తానో! నువ్వెక్కడున్నా సరే, నిన్ను సర్వనాశనం చేస్తాను' అని బెదిరించాడు.బసప్ప భయపడిపోయాడు. రక్షించ మంటూ నా కాళ్ళు పట్టుకున్నాడు. 'భయపడకు. 'నేనున్నంత వరకూ నిన్నెవరూ ఏమీ చేయలేరు' అని నేనతనికి అభయమిచ్చాను.పిచ్చి పట్టిన వీరభద్రప్ప కొంత కాలానికే మరణించాడు. ఇప్పుడిలా పాముగా పుట్టాడు. చెన్నబసప్ప కూడా మరణాంతరం, కర్మవశాత్తు మరల ఇప్పుడిలా కప్పగా జన్మించాడు. ఇదీ వీరి కథ!

"గత జన్మ వైరం కొద్దీ పాముగా ఉన్న వీరభద్రప్ప, కప్పగా నున్న బసప్పను వెంటాడి చంపబోయాడు. నేనతన్ని రక్షిస్తానని మాట ఇచ్చాను కదా! ఆ మాట ప్రకారం నేనిప్పుడు ఆ కప్పను ఆ పాము బారి నుండి రక్షించాను.

నేను తిరిగి నా మశీదుకు వచ్చేశాను. నా హృదయం పూర్ణతృప్తితో నిండి పోయింది.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో
"శ్రీ సాయి చెప్పిన వీరభద్రప్ప – చెన్నబసప్పల కథ"
అన్న పేరుగల నలుబది ఏడవ (47) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥
॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥
॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 48

## సందేహగ్రస్త భక్తుడిని అనుగ్రహించుట

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### సపట్‌ణేకర్ కథ

అతని పేరు సపట్‌ణేకర్. అతను వకీలు పరీక్షకు చదువుతున్నాడు. అప్పుడతనికి 'శేవడే' అనే మరో విద్యార్థి పరిచయమయ్యాడు. అధ్యయన సమయంలో శేవడే అన్నీ తప్పుడు జవాబులు చెప్పేవాడు. "నీవు ఎలా ఉత్తీర్ణుడవ వుతావు? నీవు సరిగ్గా చదవటం లేదు కదా!" అని తోటి విద్యార్థులు అనేవారు. శేవడేకు మాత్రం సంపూర్ణ విశ్వాసం ఉండేది. "నేను తప్పక ఉత్తీర్ణుడనౌతాను" అనుకునేవాడు. "మా సాయిబాబా నన్ను తప్పక ఉత్తీర్ణుని చేయిస్తాడు. నేనెందు కింకా భయపడాలీ?" అని చెప్పాడు.

అతని మాటలు విని సపట్‌ణేకర్ ఆశ్చర్యపోయాడు. "ఈ సాయిబాబా ఎవరూ? అతని గుణగణాలేమిటీ? అతన్నెందుకింతగా నమ్ముతున్నావు? అత నెక్కడుంటాడూ?" అని శేవడేను అడిగాడు. శేవడే అతనికి సాయిబాబా గురించి వివరించాడు.

పది సంవత్సరాలు గడిచాయి. సపట్‌ణేకర్‌ను దురదృష్టం పట్టుకుంది. అతన్ని దుఃఖాలు-కష్టాలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. 1913లో డిఫ్తీరియా జబ్బుతో అతని ఏకైక కుమారుడు మరణించాడు. దానితో అతని హృదయం ముక్క చెక్కలైంది.



అతనికి సంసారం అంతా నిస్సారంగా తోచింది. అతను తీర్థయాత్రలు చేయసాగాడు. కాని అతనికి శాంతి లభించ లేదు. ఆ స్థితిలో అతనికి శేవడే చెప్పిన సాయి బాబా గుర్తుకు వచ్చాడు.

పండిత్‌రావు అతని చిన్న తమ్ముడు. అతన్ని వెంటబెట్టుకుని, కుటుంబంతో సహా సపట్‌ణేకర్ శిరిడీ వెళ్ళాడు. బాబా దర్శనం చేసుకున్నారు. సపట్‌ణేకర్ తన కొబ్బరి కాయను సమర్పించగానే, బాబా తీవ్రంగా కోపగించుకున్నాడు. "ఫో. ఇక్కడి నుండి వెళ్ళిపో" అని కేకలేశాడు.

సపట్‌ణేకర్ చింతాగ్రస్తుడయ్యాడు. బాబాకు ఎందుకు కోపం వచ్చిందో అతనికి అర్థం కాలేదు. బాబా చిత్రపటం కొనుక్కున్నాడు. మర్నాడు బాబా దర్శనానికి వెళ్ళాడు. బాలాశింపీ కూడా అతనితో పాటు వచ్చాడు. బాలా, సపట్‌ణేకర్‌ను కొన్న బాబా ఫోటోను బాబాకు ఇచ్చాడు. "త్వరగా బాబా దర్శనం చేసుకో" అని మరోవైపు అతను సపట్‌ణేకర్‌ను త్వర పెట్టాడు. సపట్‌ణేకర్ నమస్కారం చేయటానికి వంగబోయాడు. "వెళ్ళిపో ఇక్కడి నుండి వెళ్ళిపో" అన్నాడు బాబా వెంటనే తన గ్రామానికి వెళ్ళిపోయాడు సపట్‌ణేకర్. సంవత్సరం గడచిపోయింది అలా. అయినా సపట్‌ణేకర్ మనసు ఉపశమనం పొందలేదు. అతని భార్యకు ఒక కలవచ్చింది. ఆ కలలో ఆమె ఒక కుండను తీసుకుని నీటికోసం బావికి వెళ్ళింది. అక్కడ ఒక ఫకీరు, వేపచెట్టు నీడలో కూర్చుని ఉన్నాడు. అతనులేచి నెమ్మదిగా ఆమె వద్దకు వచ్చాడు. "అమ్మా, ఎందుకు తల్లీ నీకీ కష్టం? నేను నీ కుండను నీటితో నింపుతాను" అన్నాడు. ఆ ఫకీరును చూసి ఆమె భయపడింది. ఖాళీ కుండతో ఇంటి వైపు నడిచింది. ఆ ఫకీరు ఆమె వెనకే వెళ్ళాడు.

అంతే, అంతటితో కల చెదిరిపోయింది. తన కలనంతా ఆమె సపట్‌ణేకర్‌కు చెప్పింది. ఆ కలను విని అతను శిర్డీకి వెళ్ళాలనుకున్నాడు. భార్యా భర్తలిద్దరూ వెంటనే శిర్డీ చేరారు. మశీదుకు వెళ్ళారు. సపట్‌ణేకర్ భార్య బాబాను చూసి ఆశ్చర్యపోయింది. ఆమెకు కలలో కనిపించిన ఫకీరు రూపమే అది! ఆమె పాద నమస్కారం చేసింది. బాబాను కనురెప్ప వేయక తిలకించసాగింది. ఆమె అలా నిశ్చలంగా కూర్చోవడం చూసి బాబా ఆనందించాడు. కాని సపట్‌ణేకర్‌కు మాత్రం ఏ మాత్రం సమాధానం లభించలేదు. అతినికి "వెళ్ళిపో" అన్నమాటే వినిపించింది. "నా దోషమేమిటో కదా! బాబా నన్నిలా ఎందుకు తరిమి వేస్తున్నాడో మొదట్లో బాబాను సంశయించాను. కుతర్కం చేశాను, అందుకే బాబా నన్ను నిరసిస్తున్నాడా?"

ఇలా అనుకున్నాడు సపట్‌ణేకర్. బాబా ప్రసన్నుడయ్యే వరకూ శిరిడీలోనే ఉండి పోదలిచాడు. బాబానే స్మరిస్తూ, ధ్యానిస్తూ గడపసాగాడు. ఎవరూ లేని సమయం చూసి, బాబా పాదాలు పట్టుకోవాలనుకున్నాడు. ఒకరోజు అతనికి అలాంటి అవకాశం దొరికింది. వెంటనే అతను బాబా పాదాలు పట్టుకున్నాడు. బాబా అతని తలపై తన చేతినుంచాడు.

MOHAN PUBLICATIONS

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సపట్‌ణేకర్ వైపు వ్రేలితో చూపిస్తూ "ఇతని కుమారుడిని నేను చంపానని ఇతను నాపై నిందారోపణ చేస్తున్నాడు. నేను పిల్లల ప్రాణాలను హరించేవాడినా? నా వద్దకు వచ్చి ఇతను ఏడుస్తున్నాడేమిటీ? సరేలే ! ఆ పిల్లవాడిని మరల ఇతనికి కుమారునిగా జన్మింప చేస్తాను అన్నాడు బాబా.

సపట్‌ణేకర్ అంతా విన్నాడు. బాబానే చూస్తూ కూర్చున్నాడు. బాబా అతని తలపై తన చేతి నుంచి, ఓదార్చాడు. సపట్‌ణేకర్ ఆనందంగా తన ఊరికి వెళ్ళిపోయాడు.

పన్నెండు నెలలు గడిచాయి. అతనికి ఒక బాబు పుట్టాడు. ఎనిమిది నెలల పసివాడిని తీసుకుని వారు బాబా దర్శనానికి వచ్చారు.

ఆ బాలుని పేరు మురళీధర్. ఆ తర్వాత అతనికి మరిద్దరు కుమారులు జన్మించారు. భాస్కర్, దినకర్. సపట్‌ణేకర్ పరమానందం చెందాడు.

స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీస్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీసాయి సమర్థ సచ్చరితంలో, "సందేహగ్రస్త భక్తుని అనుగ్రహించుట"
అనే నలభై ఎనిమిదవ (48) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం
శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు
శుభం భవతు హరిః ఓమ్ తత్సత్

MOHANPUBLICATIONS.COM



# శ్రీ సాయీ సచ్చరిత్ర - అధ్యాయం - 49

## సాధుపుంగవుల పరీక్ష - మనో నిగ్రహం

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

హరి కాన్హోబా అనే వ్యక్తి తన స్నేహితులతో పాటు సాయీని పరీక్ష చేయటానికి, శిరిడీకి బయలు దేరాడు.

### హరిభాఊ కథ

కాళ్ళకు మంచి పాదరక్షలు వేసుకున్నాడు. తలకు జరీ తలపాగ చుట్టుకున్నాడు. సాయీ బాబాను దర్శించటానికి వచ్చాడు బాబా దగ్గరికి వెళ్లి నమస్కరించాలనిపించింది. కాని అతనికి పాదరక్షలు అడ్డుగా నిలిచాయి. అవి పోతాయేమోనని అతని భయం. వాటిని ఒక మూలలో జాగ్రత్తగా దాచాడు. మశీదు పైకి వెళ్లాడు. బాబాను దర్శించాడు. ప్రేమతో బాబా చరణాలకు వందనం చేశాడు. ఊది ప్రసాదం తీసుకున్నాడు. మరల తన వసతి వాడాకు వెళ్లటానికి బయలు దేరాడు. క్రిందికి వచ్చి చూస్తే, తన పాదరక్షలు కనిపించలేదు. ఎంతో వెదికాడు. అవి దొరకనే లేదు. ఎంతో ఖిన్నుడయ్యాడు. ఆశ వదులుకుని వాడాకు వచ్చేశాడు. ఆ పాదరక్షల నతను ఎంతో ఇష్టంతో కొన్నాడు. కాని వాటిని ఎవరో దొంగిలించారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## పాదరక్షల ధ్యానం

అతని మనసు మనసులో లేదు. చింతా మగ్నమై పోయింది. అతని మనసుకు అన్న పానీయాలు కూడా రుచించలేదు. చేతులు కడుక్కోవటానికి అతను అందరితోపాటు బయటికి వచ్చాడు. అంతలో, ఒక కుర్రవాడు అక్కడికి వచ్చాడు. ఒక కర్రకు పై చివరన చెప్పులు కట్టి, దానిని తీసుకుని అటు వచ్చాడు."నన్ను బాబా పంపించాడు. ఈ కర్రను పట్టుకుని వెళ్లమన్నాడు. "హరికా భేటా, జరీ కా ఫేటా (హరి కొడుకు, జరీ తలపాగా) అంటూ అరుస్తూ వెళ్లు. ఈ చెప్పులు నావే అని ఎవరు చెబుతారో, వారికి వీటిని ఇచ్చేయి. అని బాబా నన్ను ఆదేశించాడు" అంటున్నాడా కుర్రాడు.

ఆ కుర్రవాని అరుపులు విన్నాడు హరిభాఊ. తన చెప్పులను గుర్తించాడు. పరిగెత్తుకుని వెళ్లాడు.తన చెప్పులను చూసుకుని పరమానందం చెందాడు. "ఓరేయ్ కుర్రాడా ఇవి నావే, ఇచ్చేయి" అన్నాడు హరిభా ఊ. "అబ్బే, ఇలా ఊరికే ఎలా ఇస్తానూ? హరికా బేటా ఎవరో, జరీకా ఫేటా (తలపాగ) ఎవరు ధరిస్తారో ముందు తేల్చుకోవాలి కదా ! మరి నాకా గుర్తులు చూపించు' అన్నాడా కుర్రవాడు.అప్పుడు బాబా చెప్పిన గుర్తులన్నీ తనకున్నాయని ఆ పిల్లవానికి నిరూపించే ప్రయత్నం చేశాడు హరిభాఊ. "ఓరే, నాయనా, నేనేరా ఆ హరిని! నేనేరా ఆ కాన్హోబా కొడుకును ! నా మాటలన్నీ పచ్చి నిజంరా బాబూ ! నన్ను నమ్ము, నా చెప్పులు నా కిచ్చేయరా తండ్రీ!" అని దాదాపు బ్రతిమిలాడు తున్నట్లుగా వివరించాడు హరి. "ఇదుగో చూడు. ఇదే నా ఫేటా (తలపాగ) – జరీ కాఫేటా. బాగా చూడు. నీ అనుమానాలన్నీ పోతాయి. ఈ చెప్పులకు నేనే యజమానినని నువ్వే తెలుసుకుంటావు. ఇక ఇతరులెవ్వరూ వీటిని తమవి అని చెప్పలేరు" అని చూపించాడు హరి తన జరీ తలపాగాను.

అదంతా విని, చూసి, ఆ పిల్లవానికి సత్యం అర్థమయింది. అవి ఆ మనిషివేనని నమ్మేశాడు. వాటిని హరిభాఊకు ఇచ్చేశాడు. 'అబ్బా పోయిన చెప్పులు దొరికాయి" అని హరి హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు."సాయి నిజంగానే మహాత్ముడు" అన్న అనుభవం అతనికి కలిగింది. "నా తలపైన ఈ జరీకాఫేటా ఉంది. ఇది అందరికీ కనిపిస్తూనే ఉంటుంది. కాబట్టి 'జరీకాఫేట ధరించిన వాడను నేనే' నని అందరూ సులభంగా తెలుసుకోగలరు. మరి నా పేరు 'హరి' అని సాయికి ఎలా తెలిసిందో!? ఈ శిరిడీకి నేను ఇదే మొట్టమొదటిసారిగా వచ్చాను. మరి సాయిబాబాకు నేను 'ఫలానా' అని ఎలా తెలిసిందీ? నా పేరు 'హరి' అని బాబా ఎలా గ్రహించాడు? కాన్హోబా మా తండ్రి, అతని విషయం ఇక్కడ ఎవరికీ తెలియదు. "కా" అంటూ నన్నెలా సంబోధించాడు? నిజంగానే శ్రీసాయి గొప్ప మహానుభావుడు" అని అనుకున్నాడు హరిభాఊ.



## సోమదేవ స్వామి కథ

సోమ దేవస్వామి అనే ఒక స్వామి ఉన్నాడు. అతను సాయిని పరీక్షించాలనుకున్నాడు. అందుకని శిరిడీకి బయలు దేరాడు. క్రీ.శ. 1906లో భాఊజీ బద్రీ, కేదార్, ఉత్తరకాశీ మొదలైన యాత్రలు ముగించుకుని, తిరిగి వస్తున్నాడు. మార్గమధ్యంలో అతనికి ఈ స్వామి కలిశాడు.

వారి మధ్య ప్రేమ ఏర్పడింది."నేను హరిద్వారంలో ఉంటాను" అని స్వామి చెప్పాడు. "నేను నాగపూర్‌లో ఉంటాను" అని భాఊజీ తెలిపాడు. "మీరెప్పుడైనా నాగపూర్ వైపు వస్తే, తప్పక మాకు దర్శన మివ్వండి" అని భాఊజీ చెప్పాడు. "సరే, అలాగే చూద్దాం" అన్నాడు స్వామి. 1911లో స్వామీజీ నాగపూర్ వచ్చాడు. అక్కడ శ్రీసాయినాథుని పవిత్ర చరిత్ర విని, ఎంతో ఆనందించాడు. స్వామీజీ అడిగితే, భాఊజీ ఒక సిఫార్స్ పత్రం, (రికమండేషన్ లెటర్) అతనికి రాసి ఇచ్చాడు. "శిరిడీకి సుఖంగా ప్రయాణం చేయండి" అని చెప్పాడు.

### నిశానాలు – అనుమానాలు

MOHANPUBLICATIONS.COM

స్వామీజీ మన్మాడ్‌లో రైలు దిగాడు. దిగగానే, కోపార్‌గాంవ్‌గా వెళ్లే టాంగాలో ఎక్కేశాడు.స్వామీజీకి దూరం నుండే మశీదు 'నిశానాలు' (పతాకాలు) కనిపించాయి. అంతే, అతని మనసులో లేని పోనీ ఆలోచనలు ముసురుకున్నాయి.

"ఈ సాధువుకు పతాకాల యందు ఎందుకు ఆసక్తి ఉండాలీ? ఇదేనా సాధుత్వం? ఈ పతాకాలు ఈ సాయీ కీర్తి కండూతిని, హీనత్వాన్ని తెలియ చేస్తున్నాయి. ఇలాంటి వారిని 'సాధువు' అని ఎలా అంటాం? వీరు కేవలం లోకేషణులు. హీనులు "ఇలాంటి సాయీ అనుగ్రహం నాకక్కర్లేదు" అనుకున్నాడు ఆ స్వామీజీ.అక్కడినుండి అప్పుడే వెంటనే తిరిగి వెళ్లిపోవాలనుకున్నాడు.

అతనితో పాటు వచ్చిన భక్తులు అతన్ని తొందర పడవద్దని చెప్పారు. మశీదుపైన ఎగురుతున్న ఈ పతాకాలకు, ఆ సాధువుకు ఎలాంటి సంబంధం లేదు.ఇవి గ్రామస్థులు అలంకరించిన పతాకాలు అని సూచించారు. వారి మాటలు విని కాస్త శాంతించాడు స్వామీజీ.

సాయి సమర్థుని దర్శనం చేసుకున్నాడు. సాయిని చూడగానే బువా (స్వామీజీ) మనసు శాంతించింది. అతన్ని బాబా తీవ్రంగా తిట్టటం మొదలు పెట్టాడు."ఈ నకిలీ ప్రదర్శనలు మావి, మా వద్దనే ఉండనీ, నువ్వు వెంటనే వెళ్లిపో. ఖబర్దార్ ! నువ్వు ముందుకు వచ్చావంటే ! ఏ మాత్రం అడుగువేసినా, జాగ్రత్త ! మశీదులో పతాకాలు పెట్టుకునే సాధువును ఎందుకు దర్శించాలీ? ఇదేమైనా సాధువుల లక్షణమా? నువ్విక్కడ ఒక్కక్షణం కూడా ఉండవద్దు" అని హెచ్చరించాడు బాబా.బువా సిగ్గుతో కుంచించుకుని పోయాడు. మహారాజ్ నిజంగా అంతర్జ్ఞాని సుమా !

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సరే. ఆ క్షణం నుండి స్వామి బాబా వద్దే ఉండిపోయాడు. సాయి కృప వల్ల నిర్మలుడయ్యాడు.

### నానాకు కనువిప్పు

ఒకసారి భక్త మహల్సాపతీ, నానా సాహెబ్‌తో పాటు మశీదులో కూర్చున్నాడు. ఒక శ్రీమాన్ గృహస్థుడు పరివార సమేతంగా మశీదుకు వచ్చాడు. అతనితో పాటున్న స్త్రీలు ఘోష (ముసుగు) ధరించి ఉన్నారు. వారిని చూసి నానా మనసులో సంకోచం కలిగింది. నానా పైకి లేవబోయాడు. అప్పుడు బాబా అతన్ని వారించి, కూర్చోమని చెప్పాడు. "వచ్చేవారు వస్తారులే. నువ్వు నిశ్చితంగా కూర్చో" అన్నాడు. "వారు దర్శనార్థం వస్తున్నారు. రానీ, ఏం ఫర్వాలేదు" అని బాబా నానాను కూర్చోబెట్టారు. వారు పైకి వచ్చారు. బాబాకు వందనం చేశారు. వారిలో ఒక స్త్రీ ఉంది. ఆమె బాబాకు వందనం చేయటానికి వంగిది. దానితో ఆమె ముఖానికున్న ముసుగు (బురఖా) తొలగి పోయింది. అత్యంత సుందరమైన ఆమె ముఖాన్ని నానా చూశాడు. అతని మనసు చలించింది. మోహపూరితమైంది. నానా మనసులోనే కలవరం చెలరేగింది.

### సాయి బోధ

నానా మనసులోని అలజడిని, బాబా గ్రహించాడు."నానా, నీ మనసు ఇలా ఎందుకు కలవరపడుతోంది? ఇంద్రియాలు తమ ధర్మం ప్రకారం వర్తిస్తుంటాయి. వాటిని ఎందుకు అడ్డగించాలి? వాటివల్ల మనకు ఏ హానీ లేదు. బ్రహ్మదేవుడు సృష్టికర్త. అతని సృష్టిరచనను మనం కుతూహలంగా చూడాలి. అందులోనే రసికత ఉంది. లేకపోతే అంతఃకరణం శుద్ధంగా ఉంటేచాలు. ఎలాంటి సంకటాలు కలగవు. దృష్టి (కన్ను) దర్శనం అనే తన కర్తవ్యాన్ని చేయనీ! (కన్ను చూస్తుంది. అది దాని పని చూడనీ!) మధ్యలో ఈ మనసెందుకు రావాలీ?" అని చెప్పాడు బాబా.

స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీసాయి సమర్థ సచ్చరితంలో, "సాధు పరీక్షణ – మనోనిగ్రహం"

అనే నలుబది తొమ్మిదవ (49) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం.

శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు॥

॥శుభం భవతు॥ హరిః ఓమ్ తత్సత్॥



MOHANPUBLICATIONS.COM

## శ్రీ సాయి సచ్చరిత్ర – అధ్యాయం – 50

### అజ్ఞాన నిరసనం – గీతా శ్లోకార్థ వివరణం

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥

॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాథాయ నమః ॥

### గీతా శ్లోకానికి వివరణ

సాయి సచ్చరిత్రలోని 39వ అధ్యాయాన్ని మరొక్క మారు చదవండి. అప్పుడే ఈ అధ్యాయ విషయం అర్థమవుతుంది. శ్రీకృష్ణ ఉపదేశం భగవద్గీత. నాల్గవ అధ్యాయం జ్ఞాన యోగం. దానిలోని 34వ శ్లోకాన్ని చూడండి. "తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ! ఉపదేక్ష్యంతి తే జ్ఞానం, జ్ఞానినా తత్త్వ దర్శినః". ఇదీ ఆ మూలశ్లోకం. దీని మూడవ పాదంలోని 'జ్ఞాన' పదం ముందు అవగ్ర (ఽ) చిహ్నాన్ని ఉంచితే, అది 'అజ్ఞాన' మవుతుంది. ఈ చిహ్నాన్ని ఊహించకపోతే, అది 'జ్ఞాన' మే అవుతుంది. దీనిలో ఎట్టి సందేహం లేదు. ఇది అందరూ గ్రహిస్తున్న అర్థమే. 'జ్ఞానదేవతు కైవల్యం' అని శృతి వాక్యం. ఇది అందరికీ ఆమోదయోగ్యమే. అయితే తత్త్వదర్శులకు అదే (జ్ఞానమే) బోధించవలసిన అవసరం లేదు. నేను పాపిని, దీనుడను, దురదృష్టవంతుడను – అనుకోవటమే అజ్ఞానం".

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## అజ్ఞానం

నామరూపాలన్నీ భ్రమలు – మాయాజనితాలు. మాయయే కల్పన లన్నింటికీ నివాస స్థానం. మాయవల్లనే బంధ మోక్షాది కల్పనలు కూడా స్ఫురిస్తాయి. పాప (పుణ్య) కర్మలన్నీ క్షయమైతే తప్ప జ్ఞానం ఉదయించదు. ఇట్టి శుద్ధ పరమ జ్ఞానికి కోరికలు – సంకల్పాలు ఏవీ ఉండవు. అతన్ని మాయ ఇక బంధించ లేదు. అతనిలో ఏ వికారాలుండవు. మనసులో ఎలాంటి వికల్పం కలిగినా, మనిషి అహంభావి అవుతాడు. దీనికి అజ్ఞానమే కారణం. ఈ అజ్ఞానాన్ని తొలగిస్తే చాలు, మనసు నివృత్తమవుతుంది. అప్పుడు జ్ఞానోదయ మవుతుంది. నిరవధిక సమాధి ఏర్పడుతుంది.

## అజ్ఞానం నుండి ముక్తి

నిరంతరం సంపద – వైభవాల గురించి చింతించే వారు, విషయ వాంఛల్లో మునిగి యుండే వారు, భార్యా బిడ్డలతో కాలం గడిపే వారు, వీరి జ్ఞానం నిజంగా అజ్ఞానమే. ఇలా ధన సుత దారా మోహితులు జ్ఞానులైనా, అతని ఆ జ్ఞానం అతనికి హితం చేయదు. అది అజ్ఞానావృతమే. ఈ అజ్ఞానం నుండి ముక్తులు కావాలి. దేహాభిమానం పోనంత వరకూ మనిషి మాయాధీనుడే సుమా. కర్తను, నేను భోక్తను – అన్న అహంకారాన్ని వదలాలి. అప్పుడే జీవులకు ముక్తి సాధ్యం. నిత్యానిత్య వస్తువివేకం – శ్రవణ, మనన, నిధి ధ్యాసనాలు – శమదమాది షట్క సంపత్తి కలిగి ఉండాలి. ఇవి కలవారు మాత్రమే అజ్ఞానం నుండి విముక్తులౌతారు. యుక్తి, ప్రయుక్తులతో అజ్ఞానాన్ని తొలగించుకోవాలి.

## జ్ఞానం

జ్ఞానమంటే స్వరూప ప్రాప్తి. దానికి కావలసినది అజ్ఞాన నివృత్తి. రాగద్వేషాలు, జీవుని నీరు లేకనే నీట ముంచుతాయి. నిప్పులేకనే కాల్చివేస్తాయి. శస్త్రాలు లేకనే చంపుతాయి. త్రాడులేకనే బంధిస్తాయి.

## ముక్తి

ఆత్మ స్వరూపంలో లీనమగుటే మోక్షం. ఇంతకు మించి మరే మోక్షం లేదు. స్వరూపంలో స్థితమగుటే మోక్షం.

## అహంకారమే అజ్ఞానం

మనసును, అమనస్కం, నివృత్తం చేస్తే మాయ భ్రమ నశిస్తుంది. సంసార మోహం తొలుగుతుంది. నా శరీరం నా ఇల్లు నా భార్యా మొదలైన భావాలన్నీ అర్థరహితాలు. పుత్ర పశు ఆది తృష్ణాపాశాలతో పండితులు కూడా బంధితులై ఉంటారు. వారికి సుఖం దొరకదు. తాము 'శాస్త్ర పారంగతులం' అన్న అహంకారం వారిలో ఉంటుంది. తమతో సాటి ఎవరూ లేరని గర్విస్తుంటారు. ఈ అహం –



గర్వం కారణంగానే వారు నిరంతరం అతృప్తులై ఉంటారు. ఇదే మాయ అజ్ఞానం – ప్రకృతి – ప్రధానం. జ్ఞానులు ఈ మాయను మొదట్లోనే త్రుంచి వేస్తారు. అప్పుడే జ్ఞానం సువ్యక్త మవుతుంది.

జ్ఞానం స్వయం ప్రకాశం. దానికి ఉపదేశం అవసరం లేదు. అజ్ఞానాన్ని నిరసిస్తే చాలు, జ్ఞానోల్లాసం ప్రకటితమవుతుంది. పాప కర్మలను నిత్యానిత్య వివేకం నాశనం చేస్తుంది. సత్త్వ శుద్ధిని కలిగిస్తుంది. ఈ వివేకం ద్వార జ్ఞానోదయమవుతుంది.

## సాయీ సచ్చరిత్ర ముగింపు

ఈ సాయి సచ్చరిత్ర ముగింపుకు వచ్చేసింది. అనన్యభావంతో ఈ హేమాడ్‌పంత్ సాయి చరణాలకు వినయంగా నమస్కరిస్తున్నాడు.

స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,

శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం,

శ్రీసాయి సమర్థ సచ్చరితంలో "అజ్ఞాన నిరసనం"

అనే యాభైయొవ (50) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం

శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు॥

శుభం భవతు॥ హరిఃఓమ్ తత్సత్॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

...వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర – అధ్యాయం – 51

## భక్తత్రయ వృత్తాంతము

॥శ్రీ గణేశాయ నమః॥
॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాధాయ నమః ॥

### కాకాసాహెబ్ దీక్షిత్ కథ

1909 వరకూ అతనికి సాయి అంటే ఎవరో తెలియదు. ఆ తర్వాతే అతను సాయి పరమ భక్తుడయ్యాడు. కాకాసాహెబ్ అప్పటికే తన యూనివర్సిటీ విద్యను ముగించుకున్నాడు. అప్పుడు అతనికి నానాసాహెబ్ చందోర్కర్ కలిశాడు. నానా, దీక్షిత్ చిరకాల మిత్రులు,తమ సుఖదుఃఖాలు చెప్పుకున్నారు. లండన్‌లో వాహనం ఎక్కుతుండగా, దీక్షిత్ కాలుజారిపడ్డాడు. దెబ్బతగిలింది. ఎంతో వైద్యం చేయించాడు. కాని కాలు మాత్రం బాగుపడలేదు.మాటల సందర్భంలో ఈ విషయాన్ని దీక్షిత్, నానాకు చెప్పాడు. అప్పుడు నానాకు బాబా స్మరణకు వచ్చాడు. "నీకీ కుంటితనం పూర్తిగా పోవాలని ఉందా? అయితే మా సద్గురువు సాయి బాబాను దర్శించు" అని నానా దీక్షిత్‌కు చెప్పాడు.

సాయిబాబా గూర్చి అతని మహిమ గూర్చి దీక్షిత్‌కు వివరించాడు. సాయిబాబా సత్పురుషుల్లో శ్రేష్ఠుడని తెలిపాడు.సాయిబాబా గురించి వినగానే, దీక్షిత్ అంతరంగం ఆనందంతో నిండిపోయింది. "అలాగే, వెంటనే బాబా దర్శనం చేసుకుంటాను" అన్నాడు. "ఈ కాలు బాగు కావటం అంత ముఖ్యం కాదు. నా మనసు కుంటితనం



పోవాలి. నాకు మోక్షం కావాలి. అందుకే గురు దర్శనం కోసం వెళతాను. అల్ప సుఖభోగాల కోసం కాదు.బ్రహ్మజ్ఞానమే పరమసుఖం. అంతకు మించిన సుఖం మరేదీ లేదు. నేను ఎన్నెన్నో పూజలు చేశాను. భజనలు చేశాను. అలసి పోయాను. ఈ మనసు మాత్రం నిశ్చలం కావడం లేదు. ఎంతో ప్రయత్నంతో నేను దీన్ని శాంతింపచేసినా, అది మరల నాకు తెలియకుండానే చపలమై పోతున్నది. మనసును ఎంతగానో, నిగ్రహిస్తున్నాను. అత్యంత జాగురూ కతతో ఉంటున్నాను. అయినా అది ఏ క్షణంలో చలించి పోతుందో తెలియనే తెలియదు. మనో చేష్టలు విడ్డూరంగా ఉంటాయి. నానా, నీ గురువైన బాబాను మనస్ఫూర్తిగా దర్శించుకుంటాను. నా మనసుకుంటితనాన్ని సరిచేయమని ప్రార్థిస్తాను" అని చెప్పాడు దీక్షిత్. నశ్వర శరీర సుఖాల యెడల ఉదాసీనుడై, అత్యంతిక సుఖాన్నే కోరుకునే ఇలాంటి భక్తుల యందు సాయికి ఎంతో ప్రేమ – ఉత్సాహాలుంటాయి.

MOHANPUBLICATIONS.COM

అప్పుడు విధానసభ ఎన్నికలు జరగబోతున్నాయి. కాకాసాహెబ్ కూడా తన ఎన్నికల ప్రచారంలో నిమగ్నుడయ్యాడు. ఆ ప్రచార సందర్భంలో అతను అహ్మద్‌నగర్ చేరాడు. అహ్మద్‌నగర్‌లో కాకాసాహెబ్ మీర్‌కర్ అనే ఒక పెద్ద సర్దారున్నాడు. అతను దీక్షితుని స్నేహితుడు. దీక్షిత్ అతని ఇంట్లోనే బస చేశాడు. ఆ సమయంలో అహ్మద్ నగర్‌లో గుర్రాల ప్రదర్శన జరుగుతున్నది. దాని కోసం చాలా మంది, చాలా కార్యాల్లో నిమగ్నులయ్యారు. బాలా సాహెబ్ మీర్‌కర్, కోపరఁగావ్ మామలత్‌దార్. అతను కూడా గుర్రాల ప్రదర్శన కోసం అహ్మద్ నగర్ వచ్చాడు. దీక్షిత్‌కు ఎన్నికల పని పూర్తయింది. శిరిడీ వెళ్ళాలను కున్నాడు. "నన్ను శిరిడీకి ఎవరు తీసుకు వెళ్తారూ? నాకు తోడుగా ఎవరు వస్తారూ?" అని ఆలోచించ సాగాడు.దీక్షిత్ ఈ శిరిడీ ప్రయాణం విషయమై మీర్‌కర్‌ను సంప్రదించాడు.

బాలాసాహెబ్, కాకాసాహెబ్ మీర్‌కర్ కుమారుడు. వారిద్దరూ దీక్షిత్‌తో పాటు శిరిడీకి ఎవరు వెళ్ళాలా అని ఆలోచన చేయసాగారు.అప్పుడు ఆశ్చర్యంగా మాధవ రావు అహ్మద్‌నగర్ వచ్చాడు. అతని అత్తగారి ఆరోగ్యం బాగాలేదంటూ, అతని మామగారు తంతి ఇచ్చారు.నానాసాహెబ్ ఫెన్సే – అప్పాసాహెబ్ గద్రే హఠాత్తుగా మాధవరావును చూశారు.దీక్షిత్‌కు ఇతనికన్నా మించిన తోడు మరెవ్వరుంటారు?" అనుకున్నారు వారు. వారు మాధవరావుతో "దీక్షిత్, కాకామీర్‌కర్ ఇంట్లో ఉన్నాడు. దీక్షిత్ మనకు పరమ ఆప్తుడు, ఆతనికి నిన్ను పరిచయం చేస్తాము. అతను శిరిడీ వెళ్ళాలని ఎంతో ఆతృతగా ఉన్నాడు. నిన్ను చూసి అతనెంతో ఆనందిస్తాడు" అని చెప్పారు.

వారు దీక్షిత్‌కు కూడా మాధవరావు విషయం చెప్పారు. దానితో దీక్షిత్ ఆందోళన పోయింది. సాయంత్రం వేళ మాధవరావు మీర్‌కర్ ఇంటికి వెళ్ళాడు. దీక్షిత్‌ను కలిశాడు. అది వారి మొదటి పరిచయం.రాత్రి 10 గంటల రైలులో శిరిడీ వెళ్ళటానికి వారు సిద్ధమయ్యారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అప్పుడో విచిత్ర సంఘటన జరిగింది. బాలాసాహెబ్ బాబా చిత్రంపై నున్న తెరను తొలగించాడు. అది మేఘా పూజించే బాబా పటం.ఆ ఫ్రేం అద్దం పగిలి పోయింది. శిరిడీ నుండి అహ్మద్ నగర్‌కు దాన్ని బాగు చేయించటానికి బాలా సాహెబ్ దాన్ని తీసుకు వచ్చాడు. అది బాగయింది. మీర్‌కర్ దాన్ని వస్త్రంతో కప్పి ఉంచాడు. అది దీక్షిత్ కోసమే ఎదురు చూస్తున్నది కాబోలు ! దాన్ని శిరిడీ తీసుకెళ్ళమని, దానిని మాధవరావుకు అప్పగించారు. "బాబాతో కలిసి సుఖంగా వెళ్ళండి" అని మీర్‌కర్ దీక్షిత్‌కు చెప్పాడు. ఆ బాబా పటాన్ని దీక్షిత్ మొట్టమొదటి సారిగా చూస్తున్నాడు. అదతని మనస్సును హరించింది. అతను బాబా ముందు మోకరించాడు.

బాబా పటంతో మాధవరావు దీక్షిత్‌లు శిరిడీకి బయలు దేరారు పది గంటలకు రైలు వచ్చింది. రెండవ తరగతి బోగి క్రిక్కిరిసి ఉంది. బోగీలోనికి ఎక్కటానికి వారిద్దరూ జంకారు.ఆ రద్దీని చూసి వారు ఇంటికి వెళ్ళి పోవాలను కున్నారు. అనుకోకుండా దీక్షిత్‌కు ఒక విషయం గుర్తుకు వచ్చింది. ఆ రైలు గార్డు తనకు తెలిసిన వాడే. దీక్షిత్ అతన్ని కలిసి, విషయం చెప్పాడు. ఆ గార్డు వారిని మొదటి తరగతిలో సుఖంగా కూర్చోబెట్టాడు.వారు సుఖంగా, సునాయాసంగా ప్రయాణం చేశారు. కోపర్‌గాంవ్ స్టేషన్‌లో రైలు దిగారు. స్టేషన్‌లో నానాసాహెబ్ కనిపించాడు. అతన్ని చూసి దీక్షిత్ చాలా సంతోషించాడు. అతను కూడా బాబా దర్శనం కోసమే శిరిడీ వెళుతున్నాడు.

ఒక టాంగా మాట్లాడుకుని ముగ్గురూ ఎక్కి శిరిడీకి బయలుదేరారు. శిరిడీ చేరారు. దీక్షిత్ సాయి దర్శనం చేసుకున్నాడు.అప్పుడు సాయి "నేను కూడా నీ కోసమే ఎదురు చూస్తున్నాను. అందుకే శ్యామాను అహ్మద్‌నగర్ పంపాను" అన్నాడు స్పష్టంగా అది విని దీక్షిత్ పులకరించి పోయాడు. అలా సంవత్సరాలు దొర్లిపోయాయి. అతనికి సాయిచరణాల్లో నిశ్చల భక్తి స్థిరపడింది. సాయి కృపను పొందాడు. సాయి సేవకు దేహార్పణం చేశాడు.

### శ్రీసాయి

బాబాను సేవించటం కోసం, అతను శిరిడీలోనే ఇల్లు కట్టుకున్నాడు.దీక్షిత్‌కు సాయి, "నేను నిన్ను విమానంలో తీసుకువెళ్తాను" అని అభయమిచ్చాడు. నిజంగా అలాగే జరిగింది.నేను (శ్రీహేమాడ్‌పంత్) నా కన్నులారా చూశాను.

### దీక్షిత్‌కు ముక్తి

మేము ఇద్దరం రైలులో ప్రయాణం చేస్తున్నాం.అంతలో దీక్షిత్‌ను ఎవరో విమానంలోకి లాగినట్లనిపించింది.దీక్షిత్ నా భుజాలపై తలవాల్చి ఉన్నాడు. అనుకోని విధంగా అతనికి విమాన సిద్ధి లభించింది.మాట్లాడుతూ ఉండగానే అతని శరీరం నిశ్చలం - నిర్జీవం అయిపోయింది.1926 జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం ఏకాదశినాడు దీక్షిత్ ఈ కర్మభూమిని వదిలి వేశాడు.

### పుండరీకరావు కథ

గోదావరి తీరంలో రాజమహేంద్రవరమనే ప్రసిద్ధ నగరముంది. అక్కడికి స్వామి శ్రీవాసుదేవానంద సరస్వతిగారు ఒకసారి వచ్చారు. పుండరీకరావు అనే వకీలు మరికొందరు వారి దర్శనం చేసుకుందా మనుకున్నారు. అంతా రాజమహేంద్రానికి వచ్చారు. స్వామిని దర్శించారు. స్వామి వారి కుశలం అడిగారు. మాటల సందర్భంలో శిరిడీ ప్రసక్తి వచ్చింది. సాయినామం వినగానే స్వామి రెండు చేతులు జోడించి నమస్కరించారు. "అతను మా సోదరుడే. నిష్కాముడు. అతనంటే మాకెంతో ప్రేమ" అని చెప్పారు. ఒక కొబ్బరికాయను పుండరీకరావుకు ఇచ్చాడు. "మీరు శిరిడీ వెళ్ళినప్పుడు, ఈ కొబ్బరికాయను మా సోదరుని పాద పద్మాల్లో సమర్పించండి. నాకు మారుగా మీరు వినయంగా నమస్కరించండి.మరచిపోవద్దు సుమా! ఈ కొబ్బరికాయను తప్పక నా సోదరునికి అర్పించండి అని చెప్పారు. పుండరీకరావు అలాగే నంటూ స్వామి పాదాలకు నమస్కరించాడు.

ఒక నెల తర్వాత పుండరీకరావు, స్నేహితులతో కలసి సాయి దర్శనానికి బయలు దేరాడు. స్వామి ఇచ్చిన కొబ్బరికాయను కూడా తనతో తీసుకువెళ్ళాడు. పరగడుపున నీరు త్రాగడం మంచిది కాదని ఎవరో అన్నారు. అందుకని వారు 'చుడువా' తిన్నారు. అది చాలా కారంగా ఉంది. కొబ్బరి ఉంటే ఆ కారానికి విరుగుడు అవుతుంది. అప్పుడు వారికి కొబ్బరి ఎక్కడ దొరుకుతుంది? "మన వద్ద ఒక కొబ్బరికాయ ఉంది కదా ! దాన్ని పగలకొడదాం. చుడువాలో కలుపుకుందాం. అప్పుడుకారం తగ్గుతుంది" అని ఒకరన్నారు. అలాగే వారు తొందరలో ఆలోచన లేకుండా ఆ కొబ్బరికాయను పగుల గొట్టి దానిని 'చుడువా' లో కలుపుకుని తిన్నారు.కోపర్‌గాంవ్‌కు చేరేలోగా, పుండరీకరావుకు 'కొబ్బరికాయ' విషయం తట్టింది. అతను ఆందోళన చెందాడు. "అయ్యో, స్వామి వారు ఇచ్చిన కొబ్బరికాయనే, తెలియకుండా అనాలోచితంగా వాడేసుకున్నామే ! ఇప్పుడెలా?" అని వాపోయాడు.

స్వామికి నేనిచ్చిన మాట వ్యర్థమై పోయిందే" అని కలవర పడ్డాడు. "సాయికి సత్యం చెబుతాను. జరిగింది జరిగినట్లు చెబుతాను. నారికేళాన్ని తిన్నామని చెబుతాను. సాయి సర్వసాక్షి. బాబాకు అసత్యం ఎలా చెప్పగలనూ?" అనుకున్నాడు.

చివరికి వారంతా సాయి దర్శనం చేసుకున్నారు. పుండరీకరావును చూసి, బాబా "ఔనూ, నా సోదరుడు పంపిన కొబ్బరికాయను ఇవ్వవా?" అనడిగాడు.

బాబా మాటలు విని, పుండరీకరావు ఒక్కసారిగా గాభరాపడ్డాడు. వెంటనే బాబా పాదాలు పట్టుకున్నాడు. "బాబా నన్ను దయతో క్షమించు బాబా ! నేను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మహాపచారం చేశాను. ఆకలితో ఉన్న మేము ఆ కొబ్బరికాయను తినివేశాం. అప్పుడు మాకు 'అదెవరిదీ?' అన్న ఆలోచన రాలేదు. బాబా, నేనింకొక కొబ్బరికాయను సమర్పించుకొంటాను. నన్ను అనుగ్రహించు" అని వేడుకొన్నాడు.

## సాయి బోధ

సాయి సమర్థుడు అంతా విన్నాడు. చిన్నగా నవ్వాడు. "జాగ్రత్తగా కాపాడ లేనప్పుడు, అసలు ఆ కొబ్బరి కాయనెందుకు తీసుకున్నావు? దీనికి బదులుగా నువ్వు ఎన్ని వేల కాయలు ఇచ్చినా, అవి దానితో సాటి వస్తాయా? సరే, జరిగిందేదో జరిగింది. నిజానికి నా సంకల్పం ప్రకారమే స్వామి నీకు కొబ్బరి కాయనిచ్చాడు. నాసంకల్పం ప్రకారమే మీరంతా దాన్ని తిన్నారు. అనవసరంగా 'నేను కర్తను' అని నువ్వనుకుంటున్నావు. అందుకే నువ్వు అపరాధివి అనుకుంటున్నావు. నేను కర్తను కాను అన్న నిరంహకృత భావాన్ని అలవర్చుకో. అప్పుడిక ఏ సమస్యా ఉండదు. జనులు పుణ్యం యెడల అభిమానం, పాపం యెడల వ్యతిరేకం కలిగి ఉంటారు. నిజానికి రెండూ సమానమే. నువ్వు నిరభిమానంతో ప్రవర్తించు చాలు. మీరంతా నా బిడ్డలే కదా ! మీరు తింటే ఒకటీ, నేను తింటే ఒకటీనా? మీరు తిన్నారంటే, నేను తిన్నట్లే లెక్క" అని ఓదార్చాడు.

## ఈ కథాసారం

అప్పటికిగాని, పుండరీకరావు మనసు చల్లబడలేదు. ఈ కథా సారాంశం ఏమై ఉంటుందీ? మనసు నిరహంకారం కావాలి. అప్పుడే పరమార్థం ప్రాప్తిస్తుంది. ఈ సంసార బంధాలు సులువుగా తొలగిపోతాయి. మనిషి తరిస్తాడు.

## ధురంధర్ సోదరుల కథ

'బాంద్రా' తాలూకాలో 'శాంతా క్రూజ్' అనే నగరముంది. అందులో 'ధురంధర్' అనే ఒక కుటుంబం ఉంది. వారు హరి భక్తులు. వారికి శ్రీరాముని యందు దృఢ భక్తి – ప్రపత్తులు. వారిలో బాలరాముడు విశల భక్తుడు. అతను సాయి పరమ భక్తుడు. అతను చాలా పిన్న వయసులోనే (1925ఏట) మరణించాడు.

ఆ సోదరులంతా, 1912 సంవత్సరంలో, ఒక శుభముహూర్తాన సాయి దర్శనం కోసం సాయి దర్బారుకు వెళ్ళారు. బాబాను కళ్ళారా చూశారు. అంతే, పరిగెత్తుకుని వెళ్ళి వారు బాబా పాదాలకు చుట్టుకుపోయారు.

"నీకూ – నాకూ గత అరవై జన్మల నుండి సంబంధం ఉంది" అన్నాడు. బాలరాముడు అతని సోదరులు చాలా వినమ్రులు. వారంతా చేతులు కట్టుకుని బాబా ఎదుట, బాబా పాదాలను చూస్తూ నిలుచున్నారు. సాయిదర్శనం అయింది.



## సాయి బోధ

బాలరాముని స్థితిని చూసి, సాయి సమర్థుడు ఆనందించాడు. వారందరికీ ప్రేమతో ఉపదేశం చేశాడు. "నన్ను పూజించే వారు– నాకు ప్రపత్తి చేసేవారు – తమ మనోవృత్తులనన్నింటినీ నాలో లయం చేసేవారు – నా శరణు కోరేవారు నిజంగా ధన్యులు. వారు భవసాగరాన్ని దాటివేస్తారు" అని చెప్పాడు.

ఆ తర్వాత వారంతా 'వాడా'కు వచ్చారు. భోజనం చేశారు. కాసేపు విశ్రమించారు. సాయంకాలం నాలుగున్నర ప్రాంతంలో మరల మశీదుకు వెళ్ళారు. బాబాకు వినయంగా నమస్కరించారు. బాలా ఎంతో వినయంతో బాబా పాదాలు వత్తసాగాడు. బాబా తన చిలుమును అతనికిచ్చాడు. పీల్చమని సైగ చేశాడు. బాలరామునికి అదసలు అలవాటే లేదు. అయినా అది బాబా ప్రసాదంగా భావించి, ఎంతో కష్టంతో దాన్ని పీల్చాడు. తర్వాత ఎంతో గౌరవంతో పూజ్యభావంతో దానిని బాబా కిచ్చాడు. నిజంగా బలరామునికి అది అదృష్టదినం. ఆ రోజు నుండి అతని ఆస్తమా జబ్బు పూర్తిగా తగ్గిపోయింది !

అయితే ఒకరోజు మాత్రం అతను విపరీతంగా దగ్గసాగాడు. అందరూ విస్మితులయ్యారు. ఎవరికీ ఏమీ అర్థం కాలేదు. కారణం విచారణ చేస్తుండగా, ఒక విషయం తెలిసింది. ఆ రోజు బాబా తన దేహాన్ని త్యాగం చేశాడు. ఇలా తన భక్తునికి ఆ విషయాన్ని సూచించాడు. అయితే మరల ఆ దగ్గు అతన్ని దరి చేరలేదు. చనిపోయేవరకూ అతను ఆరోగ్యంగానే ఉన్నాడు.

హేమాడ్‌పంత్ సాయి చరణాల్లో శరణు వేడుకొంటున్నాడు.

॥స్వస్తి శ్రీ సంత సజ్జన ప్రేరితం, భక్త హేమాడ్‌పంత్ విరచితం,
శ్రీ స్వామి అచలానంద సరస్వతి అనూదితం,
శ్రీ సాయి సమర్థ సచ్చరిత్రలో "భక్తత్రయ వృత్తాంతం"
అన్న పేరుగల యాభై ఒకటవ (51) అధ్యాయం (సంక్షిప్తం) సంపూర్ణం ॥

॥శ్రీ సద్గురు సాయినాథార్పణ మస్తు ॥

॥శుభం భవతు ॥ హరిఃఓమ్ తత్సత్ ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





# శ్రీ సాయి సచ్చరిత్ర - అధ్యాయం - 52

## ఉపసంహారము - గ్రంథ సమాప్తి

॥శ్రీ గణేశాయ నమః॥

॥ శ్రీ సరస్వత్యై నమః ॥ శ్రీ గురుభ్యోనమః ॥ శ్రీ కుల దేవతాయై నమః ॥
॥ శ్రీ సీతారామచంద్రాభ్యాం నమః ॥ శ్రీ సద్గురు సాయినాధాయ నమః ॥

చివర ఒకసారి గ్రంథాన్నంతా సింహావలోకనం చేస్తాను. నేను సాయి మహిమను, గాథలను, అతని నిర్యాణానంతరం రచించాను. అదే సాయి సచ్చరిత్ర అనే ఈ గ్రంథం.

### శ్రీసాయి సచ్చరిత్ర సమాప్తం - ఎలా చదవాలి?

ముందుగా పవిత్ర స్నానం చేయాలి.అప్పుడు ఈ సాయి సచ్చరిత్రను శ్రవణం చేయాలి.

### సగుణ ధ్యానం

సాయి కథలను శ్రవణం చేసిం తర్వాత, సాయి సగుణ స్వరూపాన్ని ధ్యానించాలి. ఆ ధ్యానంలో క్రమంగా సగుణ స్వరూపం అంతర్ధానమై పోతుంది. నిర్గుణ సూక్ష్మ ఆత్మ స్వరూపం గోచరిస్తుంది. ముందు సగుణ ధ్యానం అత్యవసరం.

### సాయిని ఏమి కోరాలి?

సాయినాథా! నేనిప్పుడు అందరికీ వినయంగా నమస్కరిస్తున్నాను. నిన్ను ఒకే ఒక కోరిక కోరుతున్నాను. “నిన్ను మించి నాకు మరే వాంఛలూ ఉండ కుండును గాక”.

సజ్జన శ్రోతలారా ! భక్త ప్రవరులారా ! మీ కందరికీ నమస్కారము. మిత్రులారా, మీకు నాదో విన్నపం. శ్రద్ధగా వినండి. మీరింత వరకు బాబా లీలలు విన్నారు. ఆ కథలను క్షణమాత్రం కూడా మరచిపోవద్దు సుమా! మీరు ప్రేమ పూరిత చిత్తంతో సాయి కథలను వినాలి.

### అసలు ప్రార్థన

మన సద్గురువు సాయి సమర్థుడు. భవాబ్ధి నుండి మనలను తరింప చేసే నావ. తనకు శరణాగతి చేసిన వారినంతా, అతను ఆవలికి తరింప చేస్తాడు. సాయి చరణాల్లో భక్తి, నయనాల్లో సాయి మూర్తి ఉండాలి. సర్వప్రాణుల్లో సాయిని దర్శించాలి. సాయి భక్తుల కంతా ఇలాంటి స్థితి కలగాలి. కనీసం ఈ జన్మలోనైనా నేను సంగనిర్ముక్తిని పొందుదును గాక ! సద్గతిని చేరుకొందును గాక !

MOHANPUBLICATIONS.COM

### పారాయణం ఎలా చెయాలి?

ఈ ‘సచ్చరిత్ర’ అందరి ఇళ్ళల్లో నిత్యపారాయణ గ్రంథమవ్వాలి. ప్రేమతో దీనిని నిత్యం పారాయణం చేయాలి. అలాంటి వారి కష్టాలు తీరిపోతాయి. స్నానం చేసిన తర్వాత, ప్రేమ - శ్రద్ధ - భక్తులతో సచ్చరిత్రను పారాయణం చేయాలి. ఏడు రోజుల్లో మొత్తం పారాయణాన్ని ముగించాలి. ఈ సాయి సచ్చరిత్రను ప్రతిదినమూ చదవాలి. లేదా వినాలి.ధనార్థులకు ధనం లభిస్తుంది. యశోకాములకు యశస్సు ప్రాప్తిస్తుంది. ఎవరు ఏది కోరితే, అది వారికి దొరుకుతుంది. శ్రద్ధాభక్తులు లేకపోతే మాత్రం ఏ ‘అనుభవం’ సంభవం కాదు.

ఈ గ్రంథాన్ని ఆదరంతో పఠించండి. సాయి సమర్థుడు సుప్రసన్నుడౌతాడు. అజ్ఞాన దారిద్ర్యాన్ని నిర్మూలనం చేస్తాడు. జ్ఞాన సంపదను ప్రసాదిస్తాడు.సమాహిత చిత్తంతో, నియమనిష్ఠలతో సచ్చరిత్రలో ప్రతిరోజూ కనీసం ఒక అధ్యాయమైనా చదవాలి.తమ హితాన్ని కోరుకునే వారు ఈ గ్రంథాన్ని శ్రద్ధగా పఠించాలి. సాయి ఆనందిస్తాడు. జన్మజన్మాంతరాల వరకు వారు సాయి స్మరణలో ఉంటారు. గురు పూర్ణిమ, గోకులాష్టమి, మహాసమాధి దినం, శ్రీరామనవమి మొదలైనవి సాయి ఉత్సవ దినాలు. ఈ పర్వదినాల్లో తప్పనిసరిగా నియమపూర్వకంగా, తమ గృహాల్లో ఈ గ్రంథాన్ని పఠించాలి.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## మౌనం

ఈ జన్మలో చిత్తం ఏది కోరుకుంటుందో, అదే మరుజన్మలో ప్రాప్తిస్తుంది. మరణ సమయంలో మనసు దేనిని భావిస్తుందో, మరుజన్మలో, ఆ భావనే ఫలిస్తుందని శాస్త్రాలు కూడా చెబుతాయి. నేనింకా ఏమి రాయాలి? మౌనంగా ఉండటమే మంచిది.

## ప్రార్థన

ఓ సద్గురువర్యా ! నేను చనిపోయేదాకా, నన్ను దండించు. నా అహంకారాన్ని సమూలంగా ఛేదించి వేయి. నాకిక మరుజన్మ ఉండకుండా, నన్ను హింసించు. గురుదేవా, నా కర్మ అకర్మలను దహించి వేయి. నాగుణ అవగుణాలను నాశనం చేయి. మాయా జనిత ఈ సంసార సుఖాలను నష్టం చేసి వేయి. సద్గురూ, నాలోని సంకల్ప వికల్పాలను తొలగించు. నాకు నిర్వికల్ప భక్తిని ప్రసాదించు. నాకు పుణ్యపాపాలు వద్దు. ఈ నిరవర్థక వ్యర్థా పూరిత జన్మలిక చాలు. గురుదేవా, నేను నీ పాదాల్లో సంపూర్ణ శరణాగతి పొందే ప్రయత్నం చేస్తున్నాను.సాయిదేవా, ఈ హేమాడ్‌పంత్‌ను పరికరంగా గ్రహించావు. అసంఖ్యాకమైన నీ భక్తులను ఉద్ధరించే నిమిత్తం, ఈ పరికరంతో నీ స్వీయగాథలను రచింప చేసుకున్నావు. ఇది నీ అద్భుత లీలయే సుమా !

## సాయియే రచయిత

శ్రీసాయితో నా సహవాసం అంత ఎక్కువేమీ కాదు. అతని నిజతత్త్వం నేనసలు ఎరగను. నిజానికి నా మనసులో అవిశ్వాసమే ఉంది. నిర్భయంగా, పరిశోధనాత్మకంగా పరిశీలించే దృష్టి నాకు లేదు. నేను అనన్య భావంతో ఉపాసన చేయలేదు, క్షణమాత్రం కూడా నేను 'భజన' చేసింది లేదు. అయినా ఈ నా చేతులతో తన చరిత్రను సాయి తానే రాయించుకున్నాడు. ఇదంతా సాయికీ నాపై నున్న అవ్యాజ్య కరుణయే సుమా! సాయినాథుడు తన కార్యాన్ని ఫలవంతం చేసుకోవటానికి, నన్ను వాడుకున్నాడు. నా ద్వారా తన ఈ గ్రంథాన్ని వ్రాయించుకున్నాడు. నన్ను ధన్యుడిని చేశాడు. ఈ హేమాడ్‌పంత్ కేవలం నామమాత్రపు ఉపకరణమే సుమా!

## అందరికీ వందనాలు - ఫలశృతి

శ్రోతల్లారా, మీ కందరికీ నమస్కారాలు. ఈ గ్రంథం ముగిసింది. ఈ సాయి గ్రంథాన్ని సాయి చరణాల్లోనే సమర్పించు కుంటున్నాను. చిన్నవారికి - పెద్దలకు, శ్రోతలయిన ప్రతి ఒక్కరికీ పేరు - పేరున వందనాలు. సర్వాభిమానాలకు మూలం ఈ అహంకారమే. దీన్ని త్యాగం చేస్తాను. మనోజ్ఞ - ప్రబోధపూర్ణ ఈ జ్ఞానయజ్ఞాన్ని ఇక పరిసమాప్తి చేస్తాను. ఈ పుస్తకం ఇంతటితో సమాప్తం. ఈ గ్రంథాన్ని సంపూర్ణంగా చదివితే, చదివిన వారి మనోకామనలు నెరవేరుతాయి. ఈ గ్రంథ పఠనం వల్ల రోగులు, స్వస్థులౌతారు. దరిద్రులు, శ్రీమంతులౌతారు. సంకల్పవికల్పాలు నశిస్తాయి. శాంతి - స్థైర్య ఔదార్యాలు చేకూరుతాయి. ఈ సచ్చరిత్రను అనేకమార్లు పారాయణం చేస్తే, భూత పిశాచ బాధలు తొలగుతాయి. మూర్ఛవ్యాధి నశిస్తుంది. మూగ - కుంటి - చెవిటి వికలాంగులు సుఖం పొందుతారు.

ఈ గాథలను వింటే తరిస్తారు. అసుర ప్రవృత్తి గలవారు, మానవ జన్మల నెత్తి సంసార సుఖాలే సత్యం - నిత్యం అని, శాంతిప్రదం అని తలచే వారు కూడా, ఈ కథలను శ్రవణం చేస్తే ఉద్ధరణ పొందుతారు. ఈ హేమాడ్‌పంత్ సాయిచరణ సేవకుడు. సాయి చరణాల్లో, చివరిసారిగా నా కలాన్నీ, తలను కూడా నిస్సంకోచంగా సమర్పించుకుంటున్నాను.

శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు॥ శుభం భవతు॥ హరిఃఓమ్ తత్సత్

## సమాప్తో అయం గ్రంథాః

ఈ 52వ అధ్యాయంతోనే నిజంగా శ్రీసాయి సచ్చరిత్ర సమాప్తమవుతుంది.

MOHANPUBLICATIONS.COM

శుభం భవతు

సర్వేషాం శాంతిర్భవతు

సర్వేషాం పూర్ణం భవతు

సర్వేశ్రోతాః వక్తాః చ సుఖినో భవంతు.

హరిః ఓమ్ తత్సత్॥

సర్వం బ్రహ్మార్పణమస్తు॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

# మావద్ద లభించు గ్రంథములు

## 1. వ్రతకథలు - పూజలు

| | |
|---|---|
| శ్రీ వినాయక వ్రతం | వెల రూ.5 |
| శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం | 20 |
| శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో) | 9 |
| లక్ష్మీగణపతి పూజాకల్పం | ... |
| వరలక్ష్మీ వ్రతం | 5 |
| కేదారేశ్వర వ్రతం | 5 |
| త్రినాధ వ్రతం(కలర్) | 5 |
| త్రినాధవ్రతం(సాదా) | 3 |
| క్షీరాబ్ధి వ్రతం | 5 |
| మంగళ గౌరీవ్రతం | 9 |
| వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో | 15 |
| శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో) | 15 |
| కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో) | 15 |
| సంతోషీమాతా వ్రతం | 15 |
| ఏడు శనివారాల వ్రతం | 15 |
| సత్యనారాయణవ్రతం | 15 |
| శ్రీ సువర్చలాహనుమద్దీక్ష | 15 |
| శివదీక్ష | 9 |
| మార్గశిర లక్ష్మీవారాలవ్రతం | ... |
| శ్రీ వేంకటేశ్వర (దీక్ష) గోవిందమాల | ... |
| కాత్యాయనీ వ్రతం | 15 |
| సౌభాగ్య గౌరీవ్రతం | 15 |
| తిరుప్పావై (ధనుర్మాసవ్రతం) | 30 |
| స్త్రీల వ్రతకథలు | 25 |
| స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి(నేదునూరిగంగాధరరావుగారి) | 45 |
| స్త్రీలపాటలు (కామేశ్వరీపాటతో) | 27 |
| సర్వదేవతా పూజావిధానం | 15 |
| ఆరువ్రతాలు | 25 |
| ధన్వంతరీ వ్రతకల్పం | 9 |
| రాహుకాలంలోదుర్గాదేవీపూజా | 9 |
| పార్వతీ నిత్యపూజ | 9 |
| తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు | 9 |
| శ్రీ చక్రపూజ | 9 |
| శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్ | 30 |
| శ్రీచక్ర పూజావిధానం(పెద్దది) | 30 |
| లక్ష్మీ - గౌరీ నిత్యపూజ | 9 |
| శ్రీలలితా నిత్యపూజ(లలితాసహస్రనామస్తోత్రంతో) | 9 |
| శ్రీ గాయత్రీ నిత్యపూజ | 9 |
| అన్నపూర్ణ నిత్యపూజ | 9 |
| శ్రీ బాలాత్రిపురసుందరీ నిత్యపూజ | 9 |
| శ్రీ సరస్వతీ నిత్యపూజ | 9 |
| మహిషాసుర మర్ధనీపూజ | 9 |
| రాజరాజేశ్వరీ నిత్యపూజ | 9 |
| శ్రీ దుర్గానిత్యపూజ | 9 |
| కాలభైరవ నిత్యపూజ | 9 |
| శివపూజ | 9 |
| వీరభద్ర పూజ | 9 |
| ఆంజనేయ నిత్యపూజ | 9 |
| నాగేంద్ర స్వామి పూజ | 9 |
| సుబ్రహ్మణ్య నిత్యపూజ | 9 |
| రామదేవుని కథ | 9 |
| శివదేవుని కథ | 9 |
| విష్ణుపూజ (విష్ణుసహస్రనామస్తోత్రసహితం) | 9 |
| శ్రీకృష్ణ పూజ, గోపూజ | 9 |
| లక్ష్మీనరసింహపూజ | 9 |
| రాఘవేంద్రపూజ | 9 |
| విశ్వకర్మపూజ | 9 |
| శనైశ్చరపూజ | 9 |
| వేంకటేశ్వరపూజ | 9 |
| బ్రహ్మంగారి నిత్యపూజ | 9 |
| సూర్య నిత్యపూజ | 9 |
| నవగ్రహ నిత్యపూజ | 9 |
| సకలదేవతా అష్టోత్తర శతనామావళీపూజ | 9 |
| పంచాయతన పూజ | 45 |
| రుక్మిణీ కల్యాణం | 15 |
| అష్టనాగపూజ | 30 |
| ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి? | 30 |
| ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి? | 30 |
| ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి? | 30 |
| ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ? | 30 |
| సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం | 20 |
| పంచముఖ ఆంజనేయనిత్యపూజ | 15 |
| హనుమద్ వ్రతం | 30 |
| 28 వ్రతములు | 99 |
| పూజలు ఎందుకుచేయాలి ? | 30 |
| కలశపూజలు (9ఒకేసారి) | 150 |
| కలశపూజలు (విడివిడిగా) | 150 |
| ఉమామహేశ్వర వ్రతం | 30 |

## 2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

| | |
|---|---|
| శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు | 31 |
| సర్వదేవతా స్తోత్రమంజరి | 99 |
| సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63) | 20 |
| విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్) | 20 |
| లలితా సహస్రనామ స్తోత్రమ్(క్రౌన్) | 30 |
| లలితా సహస్రనామములు | 18 |
| లక్ష్మీ సహస్రనామములు | 18 |
| దుర్గా సహస్రనామములు | 18 |
| ఆంజనేయ సహస్రనామములు | 18 |
| శివ సహస్రనామములు | 18 |
| విష్ణు సహస్రనామములు | 18 |
| గణపతి సహస్రనామములు | 18 |
| సుబ్రహ్మణ్య సహస్రనామములు | 18 |
| గాయత్రి సహస్రనామములు | 18 |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు | 18 |
| శ్రీరామా సహస్రనామములు | 18 |
| లక్ష్మీనృసింహసహస్రనామములు | 18 |
| సరస్వతి సహస్రనామములు | 18 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| లక్ష్మీగణపతి సహస్రనామములు | 18 |
| సూర్యసహస్రనామములు&ఆదిత్యహృదయం | 18 |
| శ్రీవేంకటేశ్వరసహస్రనామములు | 18 |
| మణిద్వీపవర్ణన (పెద్దది) | 18 |
| సంధ్యావందనం | 18 |
| మంత్రపుష్పమ్ | 18 |
| హనుమాన్ చాలీసా | 7 |
| (పాకెట్) మణిద్వీపవర్ణన | 7 |
| ఆరు చాలీసాలు | 9 |
| శివారాధన (శివస్తోత్రాలు) | 7 |
| వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్) | 7 |
| ఆరుదండకాలు | 5 |
| వేంకటేశ్వర గోవిందనామములు | 5 |
| అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్ | 7 |
| దేవీఖడ్గ మాలాస్తోత్రమ్(మహిషాసురమర్దనీ స్తోత్రంతో) | 7 |
| నమశ్శివాయ గేయామృతం | 5 |
| బాలాత్రిపుర సుందరీ స్తోత్రకదంబం | 81 |
| సుందరకాండ (పాకెట్) | 9 |
| భగవద్గీత మూలం | 18 |
| రామరక్షాస్తోత్రమ్ | 18 |
| స్తోత్ర రత్నావళి | 30 |
| పురాణపండలలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్ (మినీ) | 8 |
| పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్ (మినీ) | 8 |
| పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్ | 8 |
| పురాణపండ ఆదిత్య హృదయం | 8 |
| మంత్రపుష్పం (మినీ) | 8 |
| శివానందలహరి-సౌందర్యలహరి | 30 |
| కుజదోషం | 9 |
| కాలసర్ప దోషం | 9 |
| మీ అప్పులు తీరాలా? | 9 |
| దృష్టిదోషాలు నివారణ | 9 |
| సర్వదేవతా ధ్యానశ్లోకములు | 9 |
| పంచసూక్తములు | 9 |
| సంధ్యావందనం | 9 |
| శ్రీరామదూతంశిరసానమామి(తాత్పర్యంతో) | 9 |
| రుద్రనమకమ్-చమకమ్ | 9 |
| మన్యుసూక్త-మంత్రపారాయణం | 9 |
| గాయత్రీమంత్రాలు | 9 |
| పంచరత్న స్తోత్రాలు | 9 |
| కరావలంబ స్తోత్రాలు | 9 |
| దశావతార స్తోత్రాలు | 9 |
| అష్టోత్తర శతనామస్తోత్రాలు | 9 |
| భుజంగ స్తోత్రాలు | 9 |
| ప్రాతఃస్మరణాలు | 9 |
| జపమంత్రాలు | 9 |
| సర్వదేవతా సుప్రభాతములు | 9 |
| ద్వాదశ నామస్తోత్రాలు | 9 |
| కుమారస్వామి స్తోత్రమాల | 9 |
| సుదర్శన స్తోత్రమాల | 9 |
| హయగ్రీవ స్తోత్రమాల | 9 |
| దక్షిణామూర్తి స్తోత్రమాల | 9 |
| పంచముఖఆంజనేయస్తోత్రమ్ | 9 |
| దండక రత్నాలు | 9 |
| ద్వాదశ జ్యోతిర్లింగాలు-పంచారామాలతో | 9 |
| శ్రీసూక్తం పురుష సూక్తం | 9 |
| పంచ అథర్వణ శీర్షములు | 9 |
| ప్రార్థనా శ్లోకములు | 9 |
| గణపతి స్తోత్రమాల | 9 |
| శ్రీ గురుగీత | 9 |
| సర్వదేవతా కవచములు | 9 |
| సర్వదేవతా అష్టకములు | 9 |
| హిందూ సంస్కృతిసంప్రదాయాలు | 9 |
| విష్ణు స్తోత్రమాల | 9 |
| దేవీ స్తోత్రమాల | 9 |
| శివస్తోత్రమాల | 9 |
| విష్ణు స్తోత్రములు | 9 |
| భర్తృలహరి సుభాషితాలు | 9 |
| నవవిధ భక్తిమార్గాలు | 9 |
| నవదుర్గలు | 9 |
| దశమహావిద్యలు | 9 |
| తిరుపతి వెళదాం | 9 |
| నవగ్రహస్తోత్రమాల | 30 |
| మహాన్యాసమ్ | 30 |
| సుందరకాండ గానామృతం | 30 |
| సంధ్యా వందనం (పెద్దది) | 30 |
| పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం | |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,, | 36 |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,, | 36 |
| స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్) | 81 |
| మూకపంచశతీ | 81 |
| పురాణపండవారి సౌందర్యలహరి (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) | 108 |
| గోమాతపూజావిధానము | 7 |
| ఆనందసిద్ధి - శ్రీదేవీ స్తోత్రమాల | 108 |

### 3. శ్రీ సాయి దత్త గ్రంథములు

| | |
|---|---|
| శ్రీ సాయిబాబా సచ్చరిత్ర | 99 |
| సంపూర్ణ శ్రీ గురు చరిత్ర | 99 |
| బొమ్మల గురుచరిత్ర | ... |
| బొమ్మల సాయిచరిత్ర | ... |
| బాలలబాబా శ్రీ సాయిచరితం | 9 |
| శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం | 99 |
| శ్రీసాయీసన్నిధిద్వారకామాయిలీలలు | .... |
| శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్) | 50 |
| శ్రీ గురుచరిత్ర (క్రౌన్) | 50 |
| దాసగణకృత శ్రీసాయి చరిత్ర | 30 |
| నవనాథ చరిత్ర | 90 |
| శ్రీ సాయిచరిత్ర(బైండు)ప్రయాణపుపారాయణగ్రంథం | 50 |
| శ్రీ గురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 50 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| సత్యదత్తవ్రతం దత్తాత్రేయ పూజాకల్పం,సహస్రంతో | 15 |
| అనఘాదేవీ వ్రతం | 15 |
| శ్రీ సాయిసచ్చరిత్ర గానామృతం | 15 |
| శ్రీ గురుచరిత్ర గానామృతం | 45 |
| భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు | 25 |
| మనసులోనిప్రశ్నకుశ్రీసాయిబాబాజవాబులు | 25 |
| అక్షరక్రమములో శ్రీసాయిసూక్తులు | 25 |
| శ్రీసాయి అష్టోత్తరశతనామావళీమాహాత్మ్యం | 25 |
| శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో) | 15 |
| శ్రీ సాయిభజనమాల | 15 |
| శ్రీ సాయి భజన్స్ | 15 |
| శ్రీ సాయిభక్తి గీతాలు | 15 |
| శిరిడిహారతులు (భావంతో) | 15 |
| ప్రతిగురువారంసాయినిత్యపూజ | 8 |
| “శ్రీసాయి”కోటి | 15 |
| “శ్రీసాయిరామ్”కోటి | 12 |
| ద్వారకామాయి భక్తిగీతాలు | 9 |
| శ్రీ సాయిబాబా భక్తిమాల | 9 |
| శ్రీలక్ష్మీ సాయిభక్తిమాల | 9 |
| శ్రీ ద్వారకామాయిభక్తిమాల | 9 |
| శ్రీ శిర్డీభక్తిమాల | 9 |
| శ్రీ సాయిబాబా భక్తిమాల | 9 |
| శ్రీ సాయినాథ స్తోత్రమంజరి | 9 |
| శ్రీ సాయివేయినామాలు | 4 |
| శ్రీ సాయి సహస్ర నామావళి | 9 |
| శ్రీ సాయి చాలీసా-సుప్రభాతం | 9 |
| శ్రీ సాయినాధ చాలీసా | 9 |
| శ్రీ సాయి హారతులు (పాకెట్) | 9 |
| శ్రీ సాయి నిత్యపూజ (పాకెట్) | 9 |
| శ్రీ దత్తాత్రేయ నిత్యపూజ F | 9 |
| శ్రీ సాయి సూక్తులు | 9 |
| శ్రీ సాయి స్తవనమంజరి | 9 |
| శ్రీసాయి నక్షత్రమాలిక | 9 |
| హిందీ శ్రీ సాయి హారతులు | 10 |
| భక్తుల సందేహాలకుబాబా సమాధానాలు | 45 |
| శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం | 45 |
| శ్రీ షిర్డీసాయి లీలామృతం (VG) | 25 |
| ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు | 10 |
| షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం | 90 |
| సాయిపూజావిధి | 30 |
| సాయిమహిమ | .... |
| సాయిసత్యవ్రతం | 15 |
| సాయి అనుగ్రహమ్ | 116 |
| నవగురువారాల వ్రతకల్పము | 12 |
| శ్రీదత్తలీలామృతము | 72 |
| హృదయంలో సాయి | 12 |
| శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర) | 81 |

**4. జ్యోతిషాలు**

| | |
|---|---|
| ‘శుభసమయ’ గంటల పంచాంగం | 30 |
| సనాతన వైదిక బ్రాహ్మణ పంచాంగం (వంగిపురపువారి పత్రికసైజ్‌పంచాంగం) | 69 |
| ‘కాలచక్రం’ గంటలపంచాంగం (గార్గేయ) | 50 |
| చిత్రాలగురుమూర్తిగుప్తాపంచాంగము | 50 |
| గ్రహభూమి పంచాంగము (గార్గేయ) | 116 |
| శ్రీచక్ర పంచాంగము(రాష్ట్రతొలిమహిళపంచాంగకర్త) | 30 |
| వేంకట్రామా&కో సిద్ధాంతుల రేలంగితంగిరాలవారి గంటలపంచాంగము | 30 |
| తంగిరాల పెద్దపంచాంగం | 39 |
| కాలచక్రం జ్యోతిష క్యాలండర్ | 20 |
| గ్రహబలం క్యాలండర్(శ్రీనివాసగార్గేయ-భక్తిటివి) | 20 |
| శుభలగ్నం (తంగిరాల) క్యాలండర్ | 20 |
| శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్ | 20 |
| సాదా క్యాలండర్ | 5 |
| పాకెట్ క్యాలండర్ | 10 |
| తాజకనీలకంఠీయమ్ | 100 |
| 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి | 207 |
| 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి | 150 |
| కేరళ జ్యోతిష రహస్యాలు | 150 |
| జ్యోతిష బ్రహ్మ రహస్యాలు | 150 |
| మానసాగరి జాతకపద్ధతి | 150 |
| వరాహమిహిర జాతకపద్ధతి | 150 |
| వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు | 81 |
| సింపుల్ రెమిడీస్ | .... |
| హోరాసార | ..... |
| శంభు హోరప్రకాశిక | ..... |
| పూర్వ పరాశరి | 100 |
| పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం | 200 |
| 1940-60వరకు పాతపంచాంగములు | 225 |
| ప్రశ్న సింధు | 90 |
| నక్షత్ర విశేష ఫలితాలు | 36 |
| సర్వార్థ ఫలచంద్రిక | 90 |
| సూర్యసిద్ధాంత పంచాంగగణితంచేయడంఎలా? | 150 |
| దృక్సిద్ధాంత పంచాంగగణితం చేయడంఎలా? | 150 |
| ఆయుర్దాయ నిర్ణయం | 36 |
| పంచప్రాచీన జ్యోతిషాలు | 36 |
| జాతక గణిత ప్రవేశిక | 30 |
| భృగు సూత్రాలు | 36 |
| జ్యోతిషమర్మబోధిని | 45 |
| జ్యోతిష ప్రశ్నోత్తరమాల | 45 |
| ముహూర్తం నిర్ణయించడంఎలా? | 45 |
| జాతక మకరందం | 30 |
| జ్యోతిష సరస్వతి | 30 |
| మీజననకాల విశేషాలు | 30 |
| ముహూర్త విజ్ఞాన భాస్కరం | 30 |
| జ్యోతిష స్వయంబోధిని | 30 |
| శుభముహూర్త శిరోమణి | 30 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| నక్షత్ర ఫలమంజరి | 30 |
| పంచాంగం చూసే విధానం | 30 |
| సర్వార్థ జ్యోతిషం | 30 |
| ప్రాథమిక జ్యోతిషం | 30 |
| నవరత్నములు శుభయోగములు | 30 |
| జ్యోతిషభావఫలచంద్రిక-1 | ... |
| శుభశకునాలు | 20 |
| హస్తరేఖాఫలితాలు | 30 |
| సంఖ్యల్లో భవిష్యత్ | 30 |
| ముహూర్త దీపిక | 81 |
| పుట్టుమచ్చలు ఫలితాలు | 20 |
| కలలు ఫలితాలు | 20 |
| నిత్యజీవితంలో అదృష్ట సంఖ్యలు | 9 |
| నిత్యజీవితంలో నక్షత్రాలు | 9 |
| జాతక చక్రం వేయడం ఎలా? | 30 |
| మానసాగరి(ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు | 250 |
| జ్యోతిషశాస్త్ర చిట్కాలు | 90 |
| గుప్తా శతాబ్ది పంచాంగం(1940-2050) | 900 |
| ప్రశ్నచండేశ్వరమ్ | 45 |
| జాతకాలంకారం | 36 |
| జ్యోతిష వైద్య రత్నావళి | 36 |
| ద్వాదశభావ ఫలచంద్రిక | 250 |
| జాతకచక్రం మీరే వేసుకోవచ్చు | 30 |
| జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు) | 90 |
| అంగసాముద్రికం | 30 |
| హస్త సాముద్రికం | 40 |
| వధూవర గుణ సమ్మేళనం | .... |
| లాల్ కితాబ్ | 81 |
| జాతకరాజము | 36 |
| శకునశాస్త్రం | 36 |
| ఆధునికప్రశ్నశాస్త్రం | 100 |
| పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం | 150 |
| అష్టకవర్గు | 45 |
| బృహత్‌జాతకం(ప్రాచీనప్రతికిపునర్ముద్రణ) | 200 |
| లగ్నరత్నాకరం | 36 |
| షట్పంచాశిక | 120 |
| 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం | 150 |
| 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు | 207 |
| కె.పి.జ్యోతిషం (పరిచయం) | 45 |
| ముహూర్తచింతామణి | 81 |
| సూర్యచంద్ర గ్రహణములు | 45 |
| ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప) | 150 |
| అదృష్టరెమెడీస్ | 99 |
| ములుగువారిరాశిఫలితాలు(12రాశులువారికి) | 36 |
| ములుగువారిరాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి | 10 |
| గ్రహసంచార ఫలనిర్ణయదీపిక | 36 |
| జ్యోతిష రెమిడీస్ | 300 |

| | |
|---|---|
| జాతక రహస్యాలు | 250 |
| జాతకమార్తాండం (కొండపల్లి) | 250 |
| జ్యోతిషవిద్యాప్రకాశిక (కొండపల్లి) | 250 |
| గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ | 90 |
| శనిగ్రహరెమిడీస్ | 90 |
| జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని | 90 |
| నాడీజ్యోతిషం | 45 |
| వివాహజ్యోతిషమంజరి | 45 |
| గార్గేయం మీ గ్రహబలం రెమిడీస్ | .... |
| మీ పుట్టినతేదీనిబట్టి మీ జీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) | 81 |
| నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 45 |
| లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 45 |
| గౌతమసంహిత | 45 |
| హోరారత్నమాల | 45 |
| **బి.వి.రామన్ గారి గ్రంథములు** | |
| జ్యోతిష విద్యారంభం | 50 |
| గ్రహభావ బలములు | 50 |
| కాలచక్రదశ | 50 |
| అనుభవ ప్రశ్నాజ్యోతిషం | 50 |
| జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు | 50 |
| పురోగామి జాతకం | 50 |
| భావార్థరత్నాకరం | 75 |
| భారతీయజ్యోతిష సర్వస్వం | 75 |
| అష్టకవర్గ పద్ధతిః | 75 |
| జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు | 75 |
| ప్రశ్నతంత్ర | 75 |
| ముహూర్తం | 75 |
| విశిష్ట జాతకములు | 125 |
| భారతీయఫలితజ్యోతిషం | 125 |
| 300 ముఖ్యమైన యోగములు | 125 |
| జాతకంపరిశీలించడంఎలా ? | 250 |
| **రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు** | |
| బృహత్‌పరాశరహోరాశాస్త్రము-1 | రూ.200 |
| బృహత్‌పరాశరహోరాశాస్త్రము-2 | 200 |
| బృహత్‌పరాశరహోరాశాస్త్రము-3 | 200 |
| బృహత్‌పరాశరహోరాశాస్త్రము-4 | 200 |
| భావార్థరత్నాకరము | 75 |
| ముహూర్త చింతామణి | 150 |
| స్వప్న శాస్త్రము | 30 |
| శతయోగమంజరి | 75 |
| వ్రతనిర్ణయకల్పవల్లి | 250 |
| వాస్తుశాస్త్రవివేకము-1 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-2 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-3 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-4 | 150 |
| అనుభవసులభవాస్తు - 1 | 75 |
| అనుభవసులభవాస్తు - 2 | 125 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

## 5. వాస్తులు

| | |
|---|---|
| 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి | 180 |
| వాస్తుశాస్త్ర రహస్యములు (బైండు) | 108 |
| వాస్తునుబట్టి మీ ఇల్లు | 30 |
| మీరూ మీ వాస్తు | 30 |
| గృహవాస్తు చిట్కాలు | 30 |
| వాస్తు పూజ | 30 |
| వాస్తు సూత్రములు | 30 |
| వాస్తుశాస్త్ర రహస్యాలు | 30 |
| వాస్తు సూక్తులు | 10 |
| గృహవాస్తు వర్గులు | 90 |
| డోలనవిద్య ఉపయోగాలు (డౌజింగ్) | 36 |
| విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు | 45 |
| విశ్వకర్మ వాస్తు శాస్త్రరీత్యా మీ ఇండ్ల ఆయములు | 81 |
| విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాల) | .... |
| ప్రాచీన వాస్తుశాస్త్రములు | 36 |
| ఆధునిక గృహవాస్తు | 81 |
| శుభవాస్తు | 207 |
| శుభవాస్తు సలహాలు | 36 |
| వాస్తుయంత్ర రత్నావళి | 90 |
| వాస్తుశాస్త్రం | 45 |
| హౌస్ ప్లాన్లు | 30 |
| గృహవాస్తుసారం | 30 |
| గృహవాస్తు చంద్రిక | 30 |
| గృహవాస్తు దర్పణం | 30 |
| జ్యోతిష - గృహవాస్తు చంద్రిక | .... |
| వాస్తురత్నాకరం (కొండపల్లి) | ... |
| వాస్తు శిరోమణి ,, | ... |
| శ్రీకృష్ణవాస్తు ,, | .... |
| పంచవాస్తు పారిజాతం ,, | 90 |
| వాస్తుడిండిమమ్ ,, | 45 |
| వాస్తుదుందిభి ,, | 90 |
| విశ్వకర్మవాస్తుశాస్త్రము ,, | ... |
| కృష్ణవాస్తుశాస్త్రము | 45 |
| శల్యవాస్తు,జలవాస్తు(దంతూరిపండరీనాథ్) | 81 |
| మయవాస్తు (గోరసవీరభద్రాచార్య) | 120 |

## 6. మంత్రశాస్త్రాలు

| | |
|---|---|
| శ్రీ లక్ష్మి తంత్రమ్ | 360 |
| శ్రీ గురు తంత్రం | 108 |
| సర్ప (నాగ)తంత్రం | 250 |
| మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్) | 360 |
| మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్) | 360 |
| శ్రీ దుర్గ తంత్రమ్ | 200 |
| మంత్రసిద్ధి | 90 |
| మంత్రసాధన | 45 |
| తంత్రజాలం | 45 |
| యక్షిణీ తంత్రం | 45 |
| పాశుపత తంత్రం | 90 |
| మంత్రానుష్ఠాన చంద్రిక | 45 |
| సర్వదేవతా మంత్రకవచములు | 45 |
| మంత్రాక్షరాలరహస్యం(బీజాక్షరనిఘంటువు) | 45 |
| సర్వదేవతా మంత్రరత్నావళి | 45 |
| దత్తాత్రేయ మూలికాతంత్రమ్ | 45 |
| సదాచార దీపిక | 45 |
| గాయత్రీ తంత్రమ్ | 108 |
| గుప్త సాధన తంత్రం | 45 |
| యంత్రసిద్ధి | 333 |
| మంత్రశక్తి | 45 |
| దత్తాత్రేయ తంత్రవిద్య | 45 |
| మంత్రశాస్త్రం (గ్రంథము) | 250 |
| తాంత్రిక పంచాంగం | 45 |
| హవన తంత్రం | 250 |
| పంచదశ మహాఖడ్గ తంత్రం | 90 |
| మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు | 150 |
| ప్రత్యంగిరాకృత్యాతంత్రం | 360 |
| షోడశనిత్యతంత్రం | 250 |
| శాక్తేయతంత్రం | 250 |
| యోగినీ-వామకేశ్వరతంత్రం | 45 |
| రుద్రయామళతంత్రం | 250 |
| ప్రపంచసారతంత్రం | 45 |
| బదనిక తంత్రమ్ | 45 |
| ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్ | 45 |
| రుద్రాష్టాధ్యాయః | 90 |
| పరశురామతంత్రమ్ | 108 |
| లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| గంధర్వ తంత్రమ్ | 45 |
| హిరణ్యశూలినీ తంత్రమ్ | 250 |
| మాయాప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| కామధేనువు తంత్రం | 360 |
| శూలినీదుర్గాతంత్రం | 360 |
| సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి) | 45 |
| మహామంత్రశాస్త్రసంగ్రహః | 150 |
| యంత్ర మంత్ర తంత్ర | 45 |
| శూలినీదుర్గాతంత్రం (చిన్నది) | 100 |

## 7. గ్రంథాలు - ఆరాధనలు

| | |
|---|---|
| భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం | 45 |
| గణేశ ఆరాధన 1 | 90 |
| గణేశోపాసన 2 | 90 |
| నవగ్రహారాధన | 144 |
| నవగ్రహవైభవం | 90 |
| నవగ్రహ రెమెడీస్ | 90 |
| నవగ్రహ వేదం | 90 |
| శనిగ్రహారాధన | 90 |
| ఆదిత్యారాధన | 90 |
| సుబ్రహ్మణ్యారాధన | 90 |
| శ్రీ శివ ఆరాధన | 90 |
| లక్ష్మి ఆరాధన | 90 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| హనుమదారాధన | 90 |
| లలితారాధన | 90 |
| శ్రీ చక్రారాధన | ... |
| గాయత్రీ ఆరాధన | 90 |
| వీరభద్రారాధన | 90 |
| కాలసర్ప యోగం | 90 |
| నిత్య జీవితములో రుద్రాక్షలు | 90 |
| నిత్య జీవితములో నవరత్నాలు | 90 |
| సుందరకాండ వచనం | 90 |
| వేదసూక్తములు | 90 |
| అష్టాదశపురాణములు | ... |
| వేమన పద్యసారామృతం | 90 |
| పండగలు పర్వదినాలు | 90 |
| కుజగ్రహారాధన | 90 |
| భైరవారాధన | 90 |
| సూక్తిరత్నాలు | 90 |
| మనుధర్మ శాస్త్రం (వచనంలో...) | 144 |
| పురాణపండ రామాయణం | 90 |
| పురాణపండ భారతం | 90 |
| పురాణపండ భాగవతం | 90 |
| శ్రీ లక్ష్మీసన్నిధి | 90 |
| సర్వదేవతా స్వరూపుడు వేంకటేశ్వరుడు | 90 |
| హనుమచ్చరిత్ర | 90 |
| పంచముఖ హనుమత్ వైభవం | 45 |
| శ్రీ దేవీ సప్తశతి | 90 |
| మానవధర్మాలు | ..... |
| గరుడపురాణం | 36 |
| మాఘపురాణం | 30 |
| శివపురాణం | 30 |
| వైశాఖపురాణం | 30 |
| స్థూలాక్షరి మాఘపురాణం | 45 |
| స్థూలాక్షరి శివపురాణం | 45 |
| స్థూలాక్షరి వైశాఖపురాణం | 45 |
| కార్తీక పురాణం | 25 |
| సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ | 45 |
| మహామృత్యుంజయఅమృతపాశుపతమ్ | 150 |
| పెద్దబాలశిక్ష | 36 |
| గాయత్రీ మహిమ | 30 |
| మత్స్య యంత్ర మహిమ | 45 |
| పురాణనామ చంద్రిక | ...... |
| వేదమంత్ర సంహిత | 108 |
| వృక్షదేవతలు | 36 |
| హనుమద్విజయం | 30 |
| హనుమద్వైభవమ్ | 30 |
| యాజుష స్మార్త సంస్కార చంద్రిక | 150 |
| సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్ | 150 |
| నవగ్రహ దర్శనమ్ | 90 |
| నిత్యజీవితంలో నవగ్రహాలు | 90 |
| సాలగ్రామములు | 90 |

| | |
|---|---|
| చతుర్వేదములు | 108 |
| సహస్రలింగార్చన | 120 |
| బృహత్ శివ స్తోత్ర రత్నాకరము | 200 |
| బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము | 200 |
| బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము | 200 |
| కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు | 36 |
| పంచమవేదం మహాభారతం | 81 |
| దేవుళ్ళు డాట్ కామ్ | 81 |
| తాళపత్ర సమాహార గోపురం | 144 |
| శ్రీ హయగ్రీవ ఆరాధన | 90 |
| శ్రీలక్ష్మీనరసింహ ఆరాధన | 90 |
| దైవారాధన | 90 |
| (సూరి) వాల్మీకి రామాయణం | 90 |
| గణపతిభాష్యం | 90 |
| దక్షిణావృత శంఖములు | 45 |
| 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని | 30 |
| ధర్మసింధువు(కేస్‌బైండింగ్) | 240 |
| గీతారాధన | 90 |
| యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి | 90 |
| శ్రీ శివగీత | 108 |
| భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని | 100 |
| చిలుకూరి బాలాజీచరిత్ర | 30 |
| నవయోగులు | 90 |
| ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు | 90 |
| సకలదేవతా అష్టోత్తరశతనామావళి(పెద్దది) -(108 అష్టోత్తరశతనామావళులతో) | 90 |
| భగవత్‌స్తుతి | 90 |
| సూర్యోపాసన | 30 |

**8. వైద్య గ్రంథాలు**

| | |
|---|---|
| ఆహారం ఆరోగ్యం | 30 |
| మూలికావైద్య చిట్కాలు | 30 |
| ఆయుర్వేద వైద్య చిట్కాలు | 20 |
| ఆయుర్వేద వైద్యం | 30 |
| గృహవైద్య రహస్యాలు | 30 |
| ఆయుర్వేద వైద్యచింతామణి - సెట్ | ... |
| గృహవైద్యసారం | 30 |
| హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స) | 45 |
| ప్రకృతివైద్యం | 30 |
| ఆహారం-వైద్యం | 81 |
| సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం | 81 |
| ఆయుర్వేదమ్ | 30 |
| అనుపానతరంగిణి | .... |
| ఆయుర్వేద మూలికావైద్యదీపిక | 90 |
| దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు | |
| వాకడం - ఉపయోగాలు | 90 |
| ఆకుకూరలు | ... |
| వనమూలికావైద్యం | 300 |
| ఏకమూలికావైద్యం | 90 |
| అష్టాంగ హృదయం(4భాగాలు) | 1200 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| రహస్యసిద్ధయోగవైద్యసారమ్ | 90 |
| ప్రాథమిక హోమియోవైద్యం | 90 |
| ఒబెసిటి | 90 |
| హెల్త్‌గైడ్ | 90 |
| ఆయుర్వేదం-జీవనవేదం | 90 |
| ఫుడ్‌థెరపి | 90 |
| న్యాచురల్‌థెరపి | 90 |
| సంపూర్ణఆరోగ్యానికి 20సి॥ | 90 |
| కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... | 90 |
| యోగామంత్ర | 90 |
| యోగా సండే టు మండే | 90 |
| హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే | 90 |
| హెల్త్‌ఫైల్ | 108 |

### 9. అయ్యప్ప - భవానీ రకాలు

| | |
|---|---|
| శ్రీ అయ్యప్ప లీలామృతం | 25 |
| శ్రీ అయ్యప్ప ఆరాధన | 45 |
| శ్రీ అయ్యప్ప యాత్రా విశిష్టత | 45 |
| శ్రీ అయ్యప్ప భజనపాటలు | 45 |
| శ్రీ అయ్యప్ప పూజాకల్పం | 15 |
| శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు | 15 |
| శ్రీ అయ్యప్ప దీక్ష F | 9 |
| శ్రీ అయ్యప్ప భజనమాల F | 9 |
| శ్రీ అయ్యప్ప నిత్యపూజ P | 9 |
| శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P | 6 |
| శ్రీ భవానీ లీలామృతం(దుర్గాభవానీదీక్ష) | 25 |
| దేవీలీలామృతం | 81 |
| శ్రీ దేవీ పూజాకల్పం | 15 |
| దేవీ భక్తిగీతాలు | 15 |
| జై భవానీదీక్ష F | 9 |
| భవానీదీక్ష P | 6 |
| దేవీ భక్తిమాల | 9 |
| శ్రీ అయ్యప్ప భజనావళి | 99 |
| అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో) | 15 |

### 10. భజనలు - కీర్తనలు

| | |
|---|---|
| అన్నమయ్య కీర్తనలు (బిగ్) | 15 |
| అన్నమయ్య కీర్తనలు (చిన్నవి) | 9 |
| శ్రీరామదాసు కీర్తనలు (బిగ్) | 15 |
| శ్రీరామదాసు కీర్తనలు(చిన్నవి) | 9 |
| త్యాగయ్య కీర్తనలు | 9 |
| సర్వదేవతా మంగళహారతులు | 20 |
| వసుంధర మంగళ హారతులు | 20 |
| సర్వదేవతా భజనలు | 30 |
| జానపదగీతాలు | 20 |
| చిట్టి పొట్టి పాటలు | 9 |
| జాతీయ గీతాలు | 9 |
| శివభక్తి మాల | 9 |
| విష్ణు భక్తిమాల | 9 |
| దేశభక్తి గీతాలు | 30 |
| సౌభాగ్య దేవతా మంగళహారతులు | 30 |
| పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు | 30 |
| గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు | 30 |
| గానవిద్యాబోధిని | 90 |
| అన్నమయ్య సంకీర్తనలు | 90 |
| పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు | 30 |
| భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్) | 30 |
| సర్వదేవతాభక్తిమణిమాల | 30 |
| బతుకమ్మ ఉయ్యాల పాటలు(జానపదగీతాలు) | 30 |

### 11. హిట్స్ సాంగ్స్

| | |
|---|---|
| ఘంటసాల భగవద్గీత | 15 |
| ఘంటసాల సుమధురగీతాలు | 90 |
| పి. సుశీల సుమధురగీతాలు | 90 |
| ఎస్.పి. బాలు సుమధురగీతాలు | 90 |
| ఎస్.జానకి సుమధురగీతాలు | 90 |
| వేటూరి సుందరరామమూర్తిహిట్స్ | 90 |
| సిరివెన్నెల సీతారామశాస్త్రి హిట్స్ | .... |
| సినీభక్తిగీతాలు | 90 |

### 12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

| | |
|---|---|
| శ్రీకాంతామణి వంటలు (వెజ్) | 45 |
| శాకాహార వంటలు | 20 |
| మాంసాహారవంటలు | 20 |
| చిట్టిచిట్కాలు | 20 |
| అందానికి చిట్కాలు | 20 |
| పిల్లల పేర్లు (పెద్దది) | 20 |
| పిల్లల పేర్లు (చిన్నది) | 9 |
| లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్ | 30 |
| లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్ | 30 |
| చిన్నారులకు చిరుతిళ్ళు | 20 |
| పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు | 20 |
| పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు | 20 |
| వేపుళ్ళు-ఇగుర్లు | 20 |
| శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్) | 45 |
| ఇంగ్లీషులోఆడపిల్లలపేర్లు | 36 |
| ఇంగ్లీషులో మగపిల్లలపేర్లు | 36 |
| బ్రేక్‌ఫాస్ట్ వంటలు | 20 |
| పండుగలలో చేసుకొనే పిండివంటలు | 20 |
| మైక్రోవోవెన్ వంటలు | 81 |
| సర్వదేవతాభక్తిమాల | 30 |
| పిల్లలపేర్లు (బాబు) | 30 |
| పిల్లలపేర్లు (పాప) | 30 |
| మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్) | 30 |

### వివిధ రకాలు

| | |
|---|---|
| ఎందరోమహానుభావులు | 150 |
| యోగాసనాలు | 30 |
| సూర్యనమస్కారములు | 30 |
| పొడుపుకథలు (పెద్దది) | 20 |
| పొడుపు కథలు (చిన్నవి) | 5 |
| కాలజ్ఞాన తత్త్వాలు | 20 |
| హిందీ-తెలుగు-స్వబోధిని | 15 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని | 15 |
| జనరల్ నాలెడ్జ్ | 15 |
| నూరు ఎక్కాలు | 7 |
| 1-100 టేబుల్ బుక్ | 7 |
| శ్రీరామకోటి | 25 |
| శ్రీశివకోటి | 25 |
| మేజిక్ | 20 |
| అంకెలతో గారడీ | 20 |
| ప్రేమకథలు | 20 |
| యువతరంగాలు (యువతరంకోసం) | 20 |
| ప్రేమా నీకు జోహార్లు (లవ్‌డిక్షనరీ) | 20 |
| హృదయస్పందన (కవితలు) | 20 |
| వాత్స్యాయన కామసూత్రాలు | 30 |
| ఎ.పి.టూరిస్ట్ గైడు | 30 |
| ఇంద్రజాల రహస్యాలు | 25 |
| మహేంద్రజాల రహస్యాలు | 25 |
| విజయం మీదే | 30 |
| కలిసి జీవిద్దాం | 30 |
| నాదబ్రహ్మోపాసన (ధ్యానం+సంగీతంమేలు కలయిక) | 90 |
| శరీరభాష (బాడీ లాంగ్వేజ్) | 90 |
| క్రియాయోగం | 30 |
| ఆనందంగా జీవిద్దాం | 81 |
| హరిశ్చంద్ర నాటకం | 45 |
| మ్యాజిక్‌గైడ్-ట్రిక్కులు,తమాషాలు-కపటిప్రపంచం | 90 |
| చదరంగం | 90 |
| వాత్సాయనకామసూత్రాలు | 90 |
| పంచసాయకం | 90 |
| రతిరహస్యాలు | 90 |
| అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్) | 90 |
| శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్) | 90 |
| మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి) | 90 |
| మంత్రశాస్త్రమహోదధి | 90 |
| అసతోమయ సద్గమయ | 36 |
| గాయత్రీవిజ్ఞాన్ | 90 |
| చింతామణి (నాటకం) | 50 |
| పాండవ ఉద్యోగం (నాటకం) | 45 |
| బాలనాగమ్మ (నాటకం) | 50 |
| కాళహస్తి స్త్రీల వ్రతకథలు | 30 |
| కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి) | 45 |
| కాళహస్తి గోవింద నామాల భగవద్గీత | 25 |
| కాళహస్తి గృహవాస్తు చింతామణి | 90 |
| కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు) | 45 |
| కాళహస్తి శివపురాణం | 90 |

| | |
|---|---|
| కాళహస్తి దేవీభాగవతం | 90 |
| కులార్ణవ తంత్రమ్ | 150 |
| ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం(ఒరిజనల్) | 250 |
| యోగాసనాలు (VG/TNL) | 30 |
| రామరాయ వాస్తుశాస్త్రం (ముద్రగడ రామారావు) | 90 |
| ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా | 9 |
| ఎం.ఎస్.ఆర్.సుందరకాండ | 70 |
| అష్టముఖ గండభేరుండతంత్రం | 75 |
| బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల) | 75 |
| తరిగొండవెంగమాంబవిరచిత-శ్రీవేంకటాచలమాహాత్మ్యం | 150 |
| శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం | 36 |
| గీతాంజలి (రవీంద్రనాథ్‌ఠాగూర్) | 45 |
| కాశీరామేశ్వర మజిలీ కథలు | 75 |
| శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం) | 500 |
| శ్రీదేవీభాగవతం బైండు | 261 |
| శ్రీశివపురాణం బైండు | 260 |
| ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము -ఫలితజాతక సూత్రములు | 595 |
| విశ్వకర్మ ప్రకాశము | 106 |
| ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన | 250 |
| గుప్తవాస్తు వాస్తువిజ్ఞానజ్యోతి | 150 |
| నారద సంహిత | 150 |
| రాహుకేతువులు సమస్త ప్రభావములు | 100 |
| అంగారకుడు (కుజుడు) | 45 |
| పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య) | 150 |
| విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,, | 225 |
| వాస్తు విజ్ఞాన చంద్రిక | ,,100 |
| మహాదశా పారిజాతం | ,,100 |
| 25సం॥ పంచాంగం (2000-2025) | ,,250 |
| Latitude - Longitude (English) | ,, 50 |
| జాతక నారాయణీయం(వాడ్రేవువారివి) | రూ.150 |
| వాస్తు నారాయణీయం ,, | 120 |
| యోగావళీఖండం ,, | 120 |
| ముహూర్త సింధువు ,, | 150 |
| జయభారతి (పురాణపండశ్రీనివాస్) | 21 |
| జయహే...జయహే... ,, | 27 |
| జయతు...జయతు... ,, | 27 |
| సాయి... ,, | 45 |
| శ్రీమాలిక ,, | 20 |
| ఆరతిసాయిబాబా ,, | 25 |
| అంగారకుడు | 45 |
| శుక్రుడు | 45 |
| రాహుకేతువుల సమస్త ప్రభావాలు | 100 |

తమకు ఏ బుక్స్ కావలసిన, మనియార్డర్‌ని, డి.డి.గాని క్రింది అడ్రస్‌కు పంపగలరు.
ఫోన్ : 2462565 (0883)
మోహన్ పబ్లికేషన్స్,
సహస్రాధిక తెలుగు ఫ్రీ ఇ-గ్రంథములకై వీక్షించండి.... అజంతా హోటల్ ఎదుట,
WWW.MOHANPUBLICATIONS.COM కోటగుమ్మం, రాజమండ్రి.

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.